
ఉప-వేదాంగాలు

సూత్ర+తాత్పర్య

వ్యాససిద్ధాంత మార్తాండము



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ హర్ష వాసవదత్తా గ్రంథమాల - 1

వ్యాససిద్ధాంతమార్తాండము

అనువాదము :

డాక్టర్. కానాలనలచక్రవర్తి
వ్యాకరణశిరోమణి, శిక్షాశాస్త్రి, విద్యావారిధి
M.A. (సంస్కృతము) M.A. (తెలుగు) M.Ed.,
రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠము,
తిరుపతి.

1993.

1000 ప్రతులు.

1993.

ప్రతులకు.

శ్రీమతి. శ్రీలక్ష్మీదేవి.
ఇంటినెం. 18-5-301/బి
శ్రీవేంకటాంబా నిలయము.
తిరుపతి - 517 507.

ముద్రణ :

శ్రీ సత్యసాయి ప్రింటర్స్
6-2-151సి టి. నగర్, తిరుపతి.

మూల్యము : 75/-

This book is Published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their scheme Aid to Publish Religious books.

प्रस्तावना

अखिलाण्डकोटिब्रह्माण्डनायकस्य श्रीवेंकटाचलनिवासिनः भगवतः कलियुगदैवतस्य श्रीनिवासस्य कृपाकटाक्षपात्रभूते तिरुपतिक्षेत्रे कौशिकगोत्र समुत्पन्ना प्रायो द्व्यशीतिवयःपर्यन्तं भुवमिमामलङ्कृतवन्तः महामहोपाध्यायेत्यादि बिरुदावलीभूषिताः वादिवावदूका ब्रह्मविदग्रेसराः कपिस्थल देशिकाचार्यस्वामिपादाः प्रायः अधुनातनैरपि सुविदित प्रभावा इति नातीव तानधिकृत्य प्रस्तोतव्यम् ।

एते महानुभावाः चतुश्शास्त्रपारदृश्वानः द्वैताद्वैतविशिष्टाद्वैतवेदान्तेषु अप्रतिमवैदुष्याः सभासु वादाहवकुतूहलिनः स्वीकृतस्वपक्षस्थापनधुरीणा व्यराजन्तेति बहूनां मतत्रयवृद्ध पण्डितानां सकाशात् अश्रौष्म । पञ्चाशद्वर्षेभ्यः पूर्वमेव दिवं गतानां तेषां दर्शनसौभाग्यं नाभून्मम । तथापि तैः कृतानां ग्रन्थानां पठनेन सुतरां प्रभावितोऽस्मि । तैः विशिष्टाद्वैतमतपोषणाय अधिकरणरत्नावली व्याससिद्धान्तमार्तण्डः इत्यादयो बहवो ग्रन्थाः व्यरच्यन्त । लोके विद्वांसः त्रिप्रकाराः अवलोक्यन्ते । केचन गभीरमपि विषयं सम्यक् अवगन्तुं प्रभवन्ति, परं तु अवगतो विषयः श्रोतृणां सुबोधो यथा स्यात् तथा वक्तुं लेखितु च न पारयन्ति, अपरे अवगन्तुं वक्तुं च शक्नुवन्ति न लिखितुम्, अन्ये अवगन्तुम् अवगमयितुं लिखितुं च शक्नुवन्ति । तत्र तृतीय प्रकारमास्थिता एव विद्वांसः सर्वो-

पजीव्या भवन्तीति निश्चप्रचम्। श्रीदेशिकाचार्यस्वामिनः तृतीयां कोटिमाटीकमानाः श्रीवैष्णवानां माध्वानाम् अद्वैतिनां च सभासु भूयसीः संमाननाः प्राप्नुवन्। उत्तरादिमाध्वमठाधीशानां तदात्वे प्रसृमरयशसां परमोदारस्वभावानां पण्डितपोषकानां श्रीसत्यध्यानतीर्थश्रीचरणानां बहुमानपात्रभूताः एते आचार्याः तन्मठीयास्थानविद्वत्पदमलंकृतवन्त इत्येतदेकमेवालमेतेषामाचार्याणां वैभवस्य प्रकाशने।

केनचिदद्वैतिविदुषा व्यासतात्पर्यनिर्णयनामा कश्चन प्रबन्धो व्यरचि। तत्र तेनैवं प्रत्यपादि—'यदिदमखिलजगदुज्जीवनकृते कृतावतरणेन भगवता बादरायणेन प्रणीतं वेदान्तोदिततत्त्वहितपुरुषार्थयाथात्म्यावबोधि शारीरकमीमांसाख्यं तन्त्रं तत्र विवदन्ते वादिनः—अविद्याकल्पितो जीवेश्वरभेद एव तत्सिद्धान्त इत्येके, उपाधिकृतस्स तत्सिद्धान्त इत्यन्ये, स्वाभाविकः तत्सिद्धान्त इत्यपरे। एवमादिवादिविप्रतिपत्त्या सन्दिग्धे तत्सिद्धान्ते अन्विष्यमाणे च तन्निर्णयोपाये तटस्थस्य कस्यचित् तत्सिद्धान्तानुवाद एव तन्निर्णयोपायः परिशिष्यते। ततश्च सांख्यतन्त्रकृता महर्षिणा कपिलेन स्वपक्षस्थेम्ने परपक्षान् प्रतिक्षिपता अविद्याकल्पितजीवेश्वरभेदस्यैव वेदान्तिमतत्वेनानूदिततया बादरायणादन्यस्य वेदान्तदर्शनकृतः कस्यचिददर्शनात् स एव बादरायणप्रणीतशारीरकमीमांसाख्यवेदान्तदर्शनसिद्धान्त इति निर्णीयते'—इति।

एतन्मतनिराकरणव्याजेन जीवेश्वरभेदगर्भं विशिष्टाद्वैतमेव व्याससिद्धान्त स्थापनार्थं व्याससिद्धान्तमार्तण्डनामायं ग्रन्थः देशिकाचार्यैः प्राणायि। तत्रायं सारांशः कस्यचिद्ग्रन्थस्य तात्पर्यं कुत्रेति संशये तदेकवक्तृकस्यतदेकार्थकस्य स्पष्टतात्पर्यकस्य वचनान्तरस्य सत्त्वेस्पष्टतात्पर्यकतद्वचनेन संदिग्धतात्पर्यकतद्वचनतात्पर्यं निर्णेयम्। न तु संदिग्धतात्पर्यकतद्वचनानुवादकस्य कस्यचिदन्यस्य स्पष्टतात्पर्यकतत्समानार्थकवचनविरुद्धार्थकेन वचनेन। इत्थं च प्रकृते भगवद्बादरायणप्रणीततत्त्वहितपुरुषार्थविबोधिशारीरकमीमांसातात्पर्यसंदेहे तत्प्रणीतमहाभारतान्तर्गततत्त्वहितपुरुषार्थयाथात्म्यनिर्णयैदंपर्यप्रवृत्तप्रकरणविशेषेण तत्तात्पर्यनिर्णयो न्याय्यः, न तु कपिलादिपुरुषान्तर ग्रन्थानुवादेन। अनुवादकपुरुषस्योत्सर्गतः प्राप्तायाः भ्रान्तेः संभावितत्वेन तात्पर्यभ्रमसंभावनाकलङ्कितस्य तस्य निर्णायकत्वायोगात्। तत्पुरुषीयपुरुषान्तरीयवचनयोर्मध्ये तत्पुरुषीयवचनस्य अन्तरङ्गत्वेन प्रबलत्वाच्च—इति।

इमां मूलयुक्तिमवलम्ब्य परिच्छेदचतुष्टयात्मायमुत्तमो ग्रन्थः विमर्शकसंतोषाधायकः अग्रन्थि। तत्र अशेषचिदचिच्छरीरकः श्रीमन्नारायण एव परतत्त्वमिति प्रथमे परिच्छेदे निरूपितम्। द्वितीये परिच्छेदे अर्चिरादिमार्गेण श्रीवैकुण्ठं गतस्य परमात्मयाथात्म्यानुभवरूपानवधिकातिशयान्यानन्द एव मोक्षरूपः परमः पुरुषार्थ इति निरणायि। तृतीये परिच्छेदे शारीरकमीमांसासूत्राक्षरस्वरससिद्धः सिद्धान्त एव महाभारते मोक्षधर्म-

पर्वणि स्फुटं प्रत्ययपादीति प्रदर्शितम्। चतुर्थे परिच्छेदे मतान्तरे व्यासस्य तात्पर्यं नास्तीति न्यरूपि।

गभीरार्थगर्भस्य ग्रन्थस्यास्य प्रतिपाद्यान् विषयान् सर्वेऽपि सुखं जानीयुरिति बुद्ध्या प्रेरितः श्रीनल्लचक्रवर्तीमहाशयः तेलुगुभाषया ग्रन्थमिमम् सम्यक् अन्ववादीत्। सश्रद्धमधीत्य कृतोऽयं आन्ध्रभाषामयः प्रबन्धः सर्वेषामुपकारकः स्यात् इति सुदृढं विश्वसिमः। एतादृशग्रन्थरचनेन दर्शनेषु समीचीनां व्युत्पत्तिं प्राप्य लोकस्याप्युपकारं कुर्वन् वर्धतां नल्लचक्रवर्तिमहोदय इत्याशास्महे।

आचार्य एन्. एस्. रामानुजताताचार्यः
अवपूर्व कुलपतिः
राष्ट्रियसंस्कृतविद्यापीठम्, तिरुपतिः

FOREWARD

The Upan shads, the Brahmasutrās and the Bhaga adgīta are the starting points of Indian Philosophy ie., Prasthanātrayi The Upanishads are the cream of this philosophy and they contain various statements about the world, self and Brahman which often appear to be mutually conflicting. These statements are knit together in a single string like flowers in a garland as right y stated by Sankaracharya'Vedanta-Vakya-Kusum grathanārthatvāt sutrānām" Different vedantic schools hold divergent views on fundamental ontological categories and try to establish the soundness of their systems which are poles as under onthe very basis of the Vedānts Sutrās For this they often employ dialectical method. This dialectics or logical cross examination has played a very important role in the evolution and development of Indian philosophical thought and systems. It is essentially a weapon to refute the views of the opponent and to defed and establish one's own views. It is thus both a defensive and offensive weapon. Its essence l es in the penetrating analysis of the subject under discussion, taking into consideration the terms and meanings thereof through method of examination of all possible logical alternatives. Its uitlity in India, wh ich has given birth to many philosophical systems

which have held diametrically oppsite and conflicting views on the fundamental metaphysical doctrines, is very considerabie. Every system tries to test and elucidate the soundness of its presuppositions and its conceptions of its ontological categories and their relations and definitions to confirm and enliven the revelations of tfe Sṭruti, in respect of the nature of Brahman and its relation to the world of matter and souls·

In the philosophical literature, Vedānta Sūtras accord a high place to this method in establishing the value of many philosphical tenents. The evolution of the principles of interpretation called tātparyalingās in the Mīmāmsāsāstra which includes both pūrva Mīmānsa and uttara Mīmānsā (ie vedanta) is itself triumph of logical and textual criticism The vario usAdhikarana-nyāyas embodied in the Brahma sūtras show clearly that sūtras discuss the various philosophical topics dialetcically· Except Sankaracharya othe r theistic Vedāntins like Ramānuja,Vallabha and others contend that both the Pūrua-Mīmāmsā &Uttar Mīmānsā are but two different ways of propounding the nature of Brahman, the two together with sixteen chapters, form one science. In the philosophical India that was in those days starting

from Vyasatirtha of Dwaita school (1460-1539); a series of brilliant dialectical classics were written, by the champions of the philosophical systems, perticularly Dwaita &Advaita Schools in brisk exchange' The same trend was seen in the Vishistadwaita school, propounded by Ramanujacharya and his great commentator vedanta desika and other brilliant advocates of the school

Pandit Mahamahopadhya K. Desikacharya, a great and distinguished author of the pressent classic work called "Vyāsa sidhānta Mārthanda" was an eminent authority on Nyaya and Visistadwaita Vedanta. He was a modern champion of the school who contested dialectically the tenets of Advaita school and its interpretation of Vedanta Sutras. He has taken pains to collect together from vast range of Advaita literature all the crucial points for discussion and arranged them on a novel yet thoroughly systamatic plan exhibiting the mastery over details with mainuteness of observation in refuting Advaitic interpretation and establishing his main stand of Visistadvaita as the true doctorine propoudded by Vyāsa (Bādarāyan) in the Brahmasūtra justifying the title of the work ie, the resplendent sun of Vyāsas' doctrine.

The original work which is in Sanskrit is trans

lated in Telugu by Dr. K. Nalachakravarthy, a senior Lecturer, R S.V., Tirupati, who is fully equipped with the task in hand, holdinghe as doesM A. Degree inboth sanskrit and Telugu his mother tongue apart from holding traditinal oriental titles viz 'Shiromani' He is a worthy product of both Sanskrit Vidyapeeth and the oriental college, Tirupati with rich back ground of traditiooal training inShastras particualarly' Vedānta Sāstra. He has been teaching Telugu methodlology to shikshastri teacher trainees for the last 7 years and has thus additional experience and proficiency in handling of the Telugu language day to day with ease and felicity. Transalation is an art wich demands a mastery over both languages. The beauty of translation lies in the fact that the translator has to go into the spirit of the target language and discover a corresponding idiom to suit the original language. Translation has to be idiomatic and not mer iteral. The present translation fulfills the said criteria and it is hoped that Telugu readers of philosophical literature would enjoy its reading The vast treasure of philosophical literature produced in Sanskrit needs to be made available to the common man interested in sūch literature in his language sothat he can enjoy his reading with enlightenment In this connection, the efforts of the T. T. D which has been encouraging such publications by its

financial aid are highty lāndable, Dr. K. Nalachakravarthy, the translator whose equipment in Sanskrit& Telugu is sound, whose enthusiasm is unbounded and whose devotion to work is single minded, whose presentation is lucid, deserves to be congratulated for enriching philosophical literature in Telugu, He has my warm well wishes for continuing such academic work. I hope that this work will be warmly welcomed by the Telugu readers.

(Sd) Dr. R. N. ARALIKATTI,
Retd. Reader & Head (Pedagogy)
& Registrar,
Rashtriya Sanskrit Vidyapeeth,
Tirupati

అవతారిక

భారతదేశమునకు తలమానిక మైనటువంటిది సంస్కృత భాష. చతుర్విధ పురుషార్థములు సంపాదించుటకు సంస్కృత భాషయే శరణ్యమని ప్రాచీనార్వాచీనుల యభిప్రాయము. చతుర్విధ పురుషార్థములలో చివరిదైన మోక్షపురుషార్థమును సంపాదించుటకు భగవద్గీత ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు ఆలవాలములు. ఈమూడింటికి సంబంధించిన విద్యయే బ్రహ్మవిద్య. అట్టి ఈ బ్రహ్మ విద్య నభ్యసించుటకు చాలాకాలము వరకు నాకు అవకాశములభించలేదు. ఎట్టకేలకు పదవాక్య ప్రమాణపారావారీణులు కాశీపండితులు, ద్వైతమతావలంబులునైన కీర్తిశేషులగు పండిత పద్మనాభాచార్యుల గారివద్ద అద్వైత వేదాంతమునభ్యసించడం జరిగినది. వేదాంత శాస్త్రమును అలవోకగా వారివద్ద అభ్యసించిన కారణముగా వేదాంత శాస్త్ర పఠనలేఖనములపైన చొరవగలిగినది. కాని వేదాంతము అందరికీ అందుబాటులో లేదు. కారణము అది సంస్కృతభాషలో నుండుటవలన కఠినతరమైనది. వేదాంతమును సామాన్య పాఠకులకు అందుబాటులో నుండునట్లు చేయవలయుననే జిజ్ఞాసబయలుదేరినది. ఫలితముగా మహామహోపాధ్యాయ కపిస్థలము దేశికాచార్యుల వారి వ్యాససిద్ధాంత మార్తాండమును ఆంధ్రభాష యందు అనువాదము గావించడం జరిగినది.

విద్వదగ్రేసరులగు దేశికాచార్యులను గూర్చి పాఠకలోకమునకు పరిచయముచేయవలసిన అవసరములేదు. పండితులలో తలమానికమనదగు వారినిగూర్చి ఎక్కువగా వ్రాయవలసినపనిలేదు. వ్యాససిద్ధాంతమార్తాండమను నీ గ్రంథమువారి పాండిత్యమునకు పరాకాష్ఠ. ఈ గ్రంథరాజమును వ్రాసి వారు త్రిమతాచార్యుల సరసన స్థానము సంపాదించినారనుటలో సంశయములేదు. వారు రచించిన ఈ గ్రంథము

విశిష్టాద్వైత వేదాంతమును ప్రతిపాదించు ప్రౌఢగ్రంథము. మొత్తము గ్రంథము నాలుగు పరిచ్ఛేదములుగా విభజింపబడినది. మొదటి పరిచ్ఛేదమున అశేషచిదచిచ్ఛరీరకుడగు శ్రీమన్నారాయణుడే పరతత్త్వమని నిరూపింపబడినది. రెండవ పరిచ్ఛేదములో అర్చిరాది మార్గమున వైకుంఠము వెళ్ళినవాడికి పరమాత్మయొక్క యథార్థానుభవ రూపానవధికాతిశయానందమే మోక్షరూప పరమ పురుషార్థమని నిర్ణయింపబడినది. మూడవ పరిచ్ఛేదమున శారీరకమీమాంసా సూత్రాక్షర స్వరససిద్ధాంతమే మహాభారత మోక్షధర్మపర్వమునందు స్పష్టముగా ప్రతిపాదింపబడినదని ప్రదర్శింపబడినది. నాలుగవ పరిచ్ఛేదమున మతాంతరమునందు వ్యాసుని తాత్పర్యము లేదని నిరూపింపబడినది. బ్రహ్మసూత్రములు ఉపనిషత్తులుమహాభారతము మొదలగు వాటిని ఆధారముగా చేసుకొనిసూత్రార్థములను శ్రుత్యర్థములను శ్లోకార్థములను చక్కగా వివరించి పరమతఖండనమును చేసి స్వమతమును పుష్టిగావించి వ్యాసులవారి మనోగతాభిప్రాయమును దర్పణగత ప్రతిబింబమునకువలె ప్రదర్శించడముజరిగినది.

నాచేగావించబడిన ఈ అనువాదము యథార్థానువాదము. ఆచార్యుల వారి భావమునకు ఏ మాత్రము భంగము కలుగకుండా పాఠకులకు అర్థమగు విధమున రచింపబడినప్పటికీ విషయము వేదాంతము గావున కొంత పదజాలము యథాతథముగా గ్రహించబడినది. ముద్రణసమయమున సహజమానవ సంబంధమయిన కొన్ని దోషములు జరిగినవి. సహృదయులగు పాఠకులు వాటిని మన్నించవలసినదిగా కోరుచున్నాను-

కానాల నలచక్రవర్తి

కృతజ్ఞతా నివేదనము

వ్యాస సిద్ధాంత మార్తాండము అనునీఅనువాద గ్రంథమునకు ధనసహాయము నందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానము, వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులనర్పించు కొనుచున్నాను.

ఈ గ్రంథమును అనువదించుటకు ఉత్సాహప్రోత్సాహముల నిచ్చిన వేదాంతరగురువరేణ్యులు కీ. శే. పండిత పద్మనాభాచార్యుల వారికి, మా అధ్యాపకులు సముద్రాల లక్ష్మణయ్య గారికి, ప్రొఫెసర్. S. B. రఘునాథాచార్యులవారికి,సమ్మాననీయులైనపతిరి రాఘవశర్మ గారికి మిత్రులు శ్రీనాగమునిరెడ్డి గారికి డా॥ రాఘవాచార్యుల వారికి కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.

అడిగినదేతడవుగా నాపై వాత్సల్యముతో ప్రస్తావనను రచించి ఇచ్చినచతుశ్శాస్త్ర పాండితీమండితులు రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠము భూతపూర్వకుల పతులు నైన ప్రొఫెసర్ రామానుజతాతాచార్యుల వారికి నావినతిపూర్వక కృతజ్ఞతాంజలులు.

ఈ గ్రంథమును పరిశీలించి ముందుమాటను వ్రాసిశిష్యవాత్సల్యముతో నిరంతరము ఎనలేనిప్రోత్సాహము నందించుచున్న మా గురువరేణ్యులు, శిక్షాశాస్త్రకోవిదులు, దేశవిదేశములందు ఖ్యాతినొందిన డా॥ ఆర్. యన్. అరశీకట్టి గారికి నామనః పూర్వకకృతాంజలులు.

ఈ గ్రంథమును ముద్రించుటలో సహాయసహకారములొనర్చిన శ్రీ సాయిప్రింటర్స్ అధినేత D. S. P. రామకృష్ణ గారికి. చి॥ ఈశ్వరయ్యకు కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.

కానాలనలచక్రవర్తి

శ్రీ వ్యాసిద్ధాంత మార్తాండము

వి షయ సూ చి క

ప్రథమపరిచ్ఛేదము

ద్వితీయపరిచ్ఛేదము

తృతీయ పరిచ్ఛేదము

చతుర్థ పరిచ్ఛేదము

వ్యాససిద్ధాంత మార్తాండము

ప్రథమ పరిచ్ఛేదము

లక్ష్మీధవుడైన నారాయణుడు పరబ్రహ్మ. అప్రాకృతదేశ విశేషమునందు ఆ పరబ్రహ్మసాయుజ్యప్రాప్తి మోక్షాఖ్య పురుషార్థ మని శారీరకమీమాంసా గ్రంధకర్తలును భగవత్స్వరూపులును అగు వేదవ్యాసులవారి సిద్ధాంతము. ఇది ఎట్లనగా జగత్కారణవాదములగు వేదాంతవాక్యలన్నియు ఆ పరమాత్మయందే పర్యవసానమగుటచే అట్లు సిద్ధాంతీకరించడం జరిగినది. ఆ విధమగు మోక్షపురుషార్థము అచట సిద్ధాంతీకరించినందువలన మేమిట్లు చెప్పుచున్నాము.

అదెట్లనగా "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అనుసూత్రముచే బ్రహ్మ విచారమును ప్రస్తుతీకరించియున్నాడు. "జన్మాద్యస్యయతః" అను రెండవసూత్రముచే ఎవనివలన జగత్తుయొక్క జన్మస్థితి లయములు ప్రవర్తిల్లుచున్నవోవాడు బ్రహ్మయని బ్రహ్మయొక్కపాప్తృపాయము ప్రదర్శింపబడియున్నది. వేదాంతవాక్యములందు జగత్కారణ నిరూపకవాక్యములు పరస్పరవిరుద్ధముగా నున్నందున ఆ వేదాంత వాక్యములలో ఏదేని వస్తువునుండి జగత్తుయొక్క జన్మస్థితిలయములు ప్రవర్తిచున్నవని ఎట్లు నిశ్చయింపదగును? అను ఆశంకను "సర్వ కారణవాక్యములను ఏక కంఠముగ సిద్ధాంతమున ప్రదర్శించి పరి-హరించడం జరిగినది. సాకాంక్షావాక్యములను నిరాకాంక్షావాక్యము లందు పర్యవసానచేయడం న్యాయమని అనుసంధాతయగు భగవంతు డగు సూత్రకర్త "ఈక్షత్యాది" అధికరణములను సమస్త కారణవాక్యము లను పుంసూక్తాది ప్రతిపన్నుడగు నారాయణునియందు పర్యవసాన-

మును ప్రదర్శించియున్నాడు. కారణవాక్యములు సాకాంక్షములని నిరాకాంక్షములని రెండువిధములు అందు కొన్ని సామాన్యశబ్దఘటిత ములై విశేషప్రతిపత్తి సాకాంక్షములుగా ఉన్నవి. ఉదా॥ "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం సేయం దేవతైక్షత" మొదలగునవి. కొన్ని అనువాదరూపకములైన పురోవాదసాకాంక్ష-ములు. ఉదా॥ "యతో వా ఇమాని భూతానిజాయన్తే" మొదలగునవి మరికొన్ని అయోగ్యార్థ ప్రతిపాదకములై యోగ్యార్థ పతిపత్తి సాకాంక్షములుగలవి. ఉదా॥ "సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశా దేవ సముత్పద్యంతే" మొదలగునవి. "మాముపాస్య ఏతదేవాహం మనుష్యాయ హితతమం మన్యే" మొదలగు ఇంద్ర వాక్యములుకూడా పైకోవకు చెందినవే. మరికొన్ని యోగ్యార్థ విశేషములను తెలుపు ఉదా॥ "ఏకోహవై నారాయణ ఆసీన్న బ్రహ్మేశానః" మొదలగునవి

ఈక్షత్యధికరణమునందు సాధారణ సచ్ఛబ్దమగు దేవతావిశేష శబ్దముచే ఘటితమయిన సద్విద్యయొక్క "తన్నిష్ఠస్యమోక్షోపదేశాత్" "గతిసామ్యానాత్" అను రెండు సూత్రములచే పుంసూక్తప్రతిపన్న మగు లక్ష్మీపతియందు పర్యవసానము ప్రదర్శింపబడినది. సూత్రము నందలి "తన్నిష్ఠస్య" అను తచ్ఛబ్దముచే వక్తృబుద్ధిస్థ విషయ వాక్యగత సచ్ఛబ్దవాచ్యము పరామర్శింపబడుచున్నది. అందువలన తన్నిష్ఠస్య = సదుపాసకునియొక్క, మోక్షోపదేశాత్=మోక్షోపదేశము వలన ప్రకృతసచ్ఛబ్దవాచ్యము ప్రధానముకాదని ప్రథమసూత్రము యొక్క అర్థము.

భావము : పురుషసూక్తమున మరియు ఉత్తరనారాయణమున "తమేవం విద్వానమృత ఇహభవతి. నాన్యఃపన్థా అయనాయ విద్యతే" అని "నాన్యః పన్థా విద్యతే అయనాయ" అని మోక్షోపాయోపాసన

విషయత్వము నారాయణునకే అని పఠించబడినది. ఇచటకూడా సద్విద్యా ప్రకరణమున "ఆచార్యవాన్ పురుషోవేద తస్యతావదేవచిరం యావన్న విమోక్ష్యే అథసంపత్స్యే" (ఛాం. 6-14-2) అని సదుపాసకునియొక్క మోక్షోపాయత్వము పఠింపబడినది.

ఆచార్యవాన్ = ఉపదేశించువాడు, వేద = ఆ పరమాత్మయే నీవు అను సదాత్మకమును తెలుసుకొనుచున్నాడు, తస్య = ఆచార్యోపదిష్ట సదాత్మకత్వానుసంధాన నిష్ఠునియొక్క తావదేవచిరం = అంతే ఆలస్యము, యావన్న విమోక్ష్యే = చరమశరీరము నుండి ఎంతవరకు విముక్తుడుగాడో విమోక్ష్యతి అని పురుషవ్యత్యయ ఛాందసము, అథ= చరమశరీర వియోగానంతరము, సంపత్స్యే = సచ్ఛబ్ద నిర్దిష్టమగు జగత్కారణమును పొందుచున్నాడు. ఇందునాకూడా పురుషవ్యత్యయ ఛాందసమున్నది. సదుపాసనానిష్ఠుడగు శరీరపాతావధికమోక్షప్రాప్తి యందు ఆలస్యము శరీరపతనానంతరముముక్తుడగునని ప్రత్యర్థము అందువలన మోక్షోపాసన మోక్షోపాయోపాసన విషయత్వ శ్రుత్యభిజ్ఞాపకముతో ఆ నారాయణుడే ఈ సత్పదార్థమని నిశ్చయింపబడినందున ప్రకృతము సత్పదార్థమనబడుటలేదు.

ఇచట ఈ అంశము గమనింపదగినది. "తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్ అశబ్దంన జగత్కారణవాది వేదాన్తవాక్యవేదమ్" అను అన్వయమువలన ఒకవేళ ప్రధానాది అర్థాంతకారణత్వ ప్రతిక్షేపమే శబ్దమువలన తెలియుచున్నదని భావించినచో అట్లయినప్పటికీ తావన్మాత్రముననే సూత్ర తాత్పర్యముగాదు. అట్లయినచో అది న్యూనతా ప్రసంగమగును. ముముక్షువుయొక్క మోక్షోపాయోపాసన కొఱకే నిర్విచికిత్స బ్రహ్మజ్ఞానోత్పాదన కొఱకే శాస్త్రారంభము

జరిగినది. జగజ్జన్మాదికారణము బ్రహ్మయని బ్రహ్మలక్షణమును తెలిపి ప్రధానాదికము జగజ్జన్మాదికారణముకాదన్న అభిదానమాత్రమునవే నిర్విచికిత్స బ్రహ్మజ్ఞానోత్పాదన సంభవముకాదు. బ్రహ్మరుద్రాదు లందు ఏమా? జగజ్జన్మాదికారణము అన్న ఆశంకా అనివృత్తికొఱకు. అందువలన ఇది జగజ్జన్మాదికారణం ఎంతవరకు నిర్ణయింపబడదో అంతవరకు నిర్విచికిత్స బ్రహ్మజ్ఞానోత్పాదాసంభవ న్యూనత దుర్వారమేకాగలదు. అందువలన జగత్కారణీభూత బ్రహ్మశబ్దవాచ్య దేవతా విశేష నిర్ధారణమునందు శాస్త్ర తాత్పర్యమున్నట్లే.

మరియు "తన్నిష్ఠసస్య మోక్షోపదేశాత్" అను హేతూక్తి స్వారస్యమునందును దేవతా విశేష నిర్ణయము చేయబడినదని తెలియుచున్నది. మోక్షోపాయోపాసన విషయత్వము ప్రధానాది ప్రతిక్షేపకమునందేకాదు. మరియు దేవతా విశేషసాధారణముచే దేవతావిశేషసాధకత్వమును తెలియుచున్నది. అది ఎట్లనగా "తమేవ విద్వానమృత ఇహభవతి నాన్యఃపన్థా అయనాయ విద్యతే వాసుదేవ మనారాధ్య కోమోక్షం సమవాప్స్యతి" మొదలయిన వాక్యములతో దేవతావిశేషసాధారణము అవగతమగుచున్నది. అందువలన

మోక్షహేతుత్వ లిఙ్గేన సత్పదార్థం వినిర్ణయన్।
సూత్రకారోభి సంధత్తే తత్పదార్థం శ్రియః పతిమ్।

మోక్ష హేతుత్వలింగముచేత సత్పదార్థమును నిర్ధారించుచూ ఆ పదార్థము శ్రియఃపతియగు మహావిష్ణువేయని సూత్రకారుడు నొక్కి వక్కాణించుచున్నాడు.

అందువలన ప్రకరాణానుసారముగా మోక్షోపాయోపాసనా విషయకుడు నారాయణుడే అని తెలియుటవలన ప్రధానము ప్రకృత

సచ్ఛబ్దవాచ్యముకాదని సూత్రార్థము. పూర్వోక్తాంశములచే ఇది ఉపలక్షక మగుచున్నది. పురుషసూక్తోక్త నారాయణుల "సర్వాణి రూపాణి విచిత్యధీరోనామాని కృత్వాభివదన్ యదాస్తే" అని చెప్పి నందువలన నామరూప వ్యాకర్తృత్వము అయిన సద్విద్యా ప్రకరణమునందున "సేయం దేవతా ఇమాస్తిస్రోదేవతా అనేన జీవేనాత్మ నాను ప్రవిశ్యనామరూపే వ్యాకరోత్" అని శ్రూయమాణమైనందున తద్వారా ఆనామరూప వ్యాకర్త్రిదేవత అని ప్రత్యభిజ్ఞాతమగుటవలన ప్రకృత సత్పదార్థము నారాయణుడే అని నిశ్చయింపబడినది.

యథార్థమున "ఈక్షతేర్నాశబ్దమ్" అనే సూత్రముచేతనే ఈ అర్థముసూచింపబడినది. అది ఎట్లనగా "నానుమానమతచ్ఛబ్దాత్ప్రాణ భృచ్చ రచనానుపపత్తేశ్చనానుమానః ప్రపత్తేశ్చ" మొదలగు వాటివలె "ఈక్షతేర్నా శబ్దమ్" అనున్యాసకరణమును అర్థాంతరవివక్షి తత్వముకూడా తెలియుచున్నది. అందువలన ఈక్షతేః నా ఆశబ్దమని ఛేదము. ఆశబ్దము = నామపర్యంతము, ఈక్షతేః = ఈక్షణశ్రవణము వలన, ప్రకృసచ్ఛబ్దవాచ్యుడు, నా = పురుషుడనియు సూత్రార్థము.

భావము : పురుషసూక్తమునందు "వేదాహమేతం పురుషం మహాన్తం, ఆదిత్యవర్ణం తమసిస్తుపారే సర్వాణిరూపాణి విచిత్యధీరో నామానికృత్వాభివదన్ యదాస్తే" అని పఠించుటవలన నామరూపము లను నిరూపించెడి సద్విద్యాప్రకరణమునందుకూడా "సేయందేవతైక్షత హన్తాహమిమాస్తిస్రోదేవతా అనేన జీవేనాత్మనాను ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" అని ఆరంభించి "సేయందేవతేమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనాను ప్రవిశ్యనామరూపే వ్యాకరోత్" అని పఠించుటవలన నామరూపవ్యాకర్త్రి ఈ దేవతయని అతడు పురుష

సూక్తశ్రుతుడగు పురుషుడే యని ప్రత్యభిజ్ఞాతమగుటవలన ప్రకృత సచ్ఛబ్దవాచ్యుడు పురుషసూక్తోక్త పురుషుడే యని తెలియుచున్నది. సూత్రములయొక్క అనేకార్థత్వము భూషణంకొఱకే "సారవద్విశ్వతో ముఖమ్" అనేతల్లక్షణముచేతనే తెలియుచున్నది. "గతిసామాన్యాదితి" సూత్రము. గతిః = ప్రవృత్తి లేక అర్థావబోధకము, తస్యసామాన్యా అనిన్యాత్ = సమానత్వావత్వావకాశమువలన సర్వకారణ వాక్యముల ఏకార్థత్వము అవశ్యకమని సూత్రార్థము.

భావము : కారణవాక్యములన్నింటియొక్క ఏకార్థత ఆవశ్యకము. అందువలన "అథపురుషోహ వై నారాయణోఽకామయత ప్రజాః సృజేయే యేతి", "ఏకోహవై నారాయణఆసీన్న బ్రహ్మానేశానేయే ద్యావాపృథివీ" మొదలగు వాక్యములందు శ్రీమన్నారాయణుని యొక్క కారణత్వశ్రవణమువలన, సర్వవిద్యాగతుల సామాన్యముల కారణవాచ్యుల నారాయణాఖ్య దేవతావిశేషమునందు పర్యవసానము లేక సమస్తకారణవాక్యములయొక్కఏకార్థతాసంభవమువలన ప్రకృత సచ్ఛబ్దదేవతా శబ్దద్వయము నారాయణునియందే పర్యవసించుట వలన ప్రధానము. ప్రకృత సచ్ఛబ్దవాచ్యముకాదని తెలియుచున్నది.

ఆనందమయాధికారమునందు ఆనందమయ విద్యాప్రకరణమునందు పఠించిన "సయశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః" అను వాక్యముచేత ఆనందమయాదిత్యమండలాన్తర్వర్తినుల ఐక్యోపదేశముచేత ఆదిత్య మండలాంతర్వర్తినుల అంతరధికరణమున నారాయణత్వమును చేయుటచే తద్వారా ఆనందమయమునందు

నారాయణత్వము వ్యవస్థాపితప్రాయమని ఆనందమయవిద్యయు నారాయణునియందే పర్యవసానసిద్ధిచే సూత్రకారులు విస్తరింపలేదు.

యథార్థమున "మాంత్రవర్ణికమేవ చ గీయతే" అనెడు సూత్రముచే ఆనందమయమునందు నారాయణత్వము వ్యవస్థాపితమే. "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" అను మంత్రమునందున్న యోగరూఢమను అనన్తరపదమును రూఢిచేత నారాయణుడు అను దానికే అనంతరవాక్యమునందలి ఆనందమయశబ్దవాచ్యత్వము ఈసూత్రము చేతనే వ్యవస్థాపితమగుచున్నది.

అంతరధికరణమునందు "అన్తస్తద్ధర్మోపదేశాత్" "భేదవ్యపదేశాచ్చాన్యః" అను నీ సూత్రద్వయముచే అంతరాదిత్యవిద్య యొక్క నారాయణ విషయత్వము స్పష్టముగానే చెప్పబడినది. ఆదిత్యమండలాంతర్వర్తి ఆదిత్యాదిజీవులకంటెభిన్నుడు. నారాయణుని యొక్క అసాధారణగుణములేవైతే యున్నవో ఆ గుణములన్నియు అతనియందు ఉపదిశ్యమానములై యున్నవని ప్రథమసూత్రార్థము తచ్ఛబ్దముచే నారాయణుడే తీసికొనబడుచున్నాడని ఎట్లు నిశ్చయింపదగును అని అన్నట్లయినచో ఈ పరికారము చెప్పబడుచున్నది. ఈ సూత్రమునందు తచ్ఛబ్దము ప్రకృత శబ్దపరామర్శము కాదు. అంతకుముందు సూత్రములతో ఒకదానిని కూడా విశేషించిచెప్పనందు వలన, మరియు వక్తృబుద్ధిస్థపరామర్శి. సూత్రములలో బుద్ధిగత పరామర్శి అనేక సర్వనామశబ్దములచే కనుపించుచున్నది. ఉదా॥ "శుగస్యతదనాదర శ్రవణాత్తదాద్రవణాత్ సూచ్యతేహి'' అనుచోట ఈ"ఇదమ్' శబ్దము వక్తబుద్ధియందుండెడి జానశ్రుతిని పరామర్శించు

చున్నది. తదనాదరము అనెడి తచ్ఛబ్దము వక్తయొక్క బుద్ధిగత మగువాడినే పరామర్శించుచున్నదని తెలిసికొనదగినది.

విషయవాక్యమునందు శ్రుతిపురాణములలో ఉపదిశ్యమానములగు ధర్మములలో ఏ అసాధారణము ప్రసిద్ధమో అదియే ప్రకృత తచ్ఛబ్ద వక్తృబుద్ధిగతమగువాడు అనియు యోగ్యతావశమున నిర్ణయింప దగినది. ఈ ప్రకారము విషయ వాక్యమునందు ఉపదిశ్యమానము లయిన పుండరీకాక్షత్వ అపగతపాప్మత్వాదుల వాదాయథా సాధా-రణ్యం శ్రుతిపురాణాలందు ప్రసిద్ధముగా శ్రవణము చేయుటవలన ఆ పరమాత్ముడే ప్రకృత తచ్ఛబ్దముచేత చెప్పబడుచున్నాడని నిశ్చయింపబడుచున్నది.

అది ఎట్లనగా "య ఏషోన్తరాదిత్యే హిరణ్మయో పురుషో-దృశ్యతే హిరణ్యశ్మశ్రు హిరణ్యకేశ ఆప్రణఖాత్సర్వ ఏవ సువర్ణస్తస్య యథాకప్యాసం పుండరీకమేవమక్షిణీ తస్యోదితినామ స ఏష సర్వేభ్య పాప్మభ్యః ఉదితః ఉదేతి హవై సర్వేభ్యో పాప్మభ్యో య ఏవం వేద తస్యఋక్ చ సామచగేష్ణౌ" అని ఛాందోగ్య ప్రథమ ప్రపాఠకమునందలి షష్ఠఖండ వాక్యమీ విషయము. ఇచట అతనియొక్క "యథాకప్యాంసం పుండరీకమేవమక్షిణీ" అనుచోట పుండరీక సదృశ నేత్రద్వయ విశిష్టుడగు ఆదిత్యుడు మండలాంతర్వర్తియనియు విధింపబడుచున్నది. ఇట్టి అక్షిద్వయ విశిష్టమనునది నారాయణుని యొక్క అసాధారణ ధర్మము శ్రుతీతహాసపురాణాదులయందు అతనికే తచ్ఛబ్ద ప్రతీతియున్నది. ఉదా॥

"బ్రహ్మణ్యః పుండరీకాక్షో బ్రహ్మణ్యో విష్ణురచ్యుతః।
సర్వభూతస్థమేకం నారాయణం కారణ పురుషమకారణం పరం
బ్రహ్మమ్॥" అని (ఆత్మబోధోపనిషత్)

"యదేత్పరమం బ్రహ్మ వేదవాదేషు పఠ్యతే।
దేవః పుండరీకాక్ష నమస్తే విశ్వభావన॥" అని
"జితం తే పుండరీకాక్ష నమస్తే విశ్వభావన।
నమస్తేఽస్తు హృషీకేశ" (శ్రీవరాహము)

అని ఈ ప్రకారము ఇతరత్రకూడా తత్ప్రసిద్ధి చూడదగినది.

ఇచట అక్షిద్వయవత విధానమునకూడా ప్రత్యక్షవావృత్తిసిద్ధించినది. ఈ ప్రకారము "స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత" అని అతని యొక్క సర్వపాపోన్మోదితత్వం వినబడుచున్నది. అది కర్మఫలాశ్లిష్టత్యము. అదికూడా నారాయణాసాధారణధర్మము. "ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యదేవో ఏకో నారాయణః" అని శ్రుతియున్నది. ఇతర వాక్యములందును "అనపహతపాప్మా నామాహమస్మి, నామ మేదేహి"అని స్వవాక్యములతోడనే అపహతపాప్మత్వాభావము స్పష్టమగుచున్నది.

అట్లే "ఉదేతిహవై సర్వభ్యోపాప్మభ్యోయ ఏవం వేద" అని సర్వ ఏనిర్ముక్తము, రూప ఫలకోపాసన విషయత్వం తత్ప్రకరణమునందున శ్రవణము చేసినప్పటికి అది అసాధారణ ధర్మము. "తమేవ విద్వానమృత ఇహభవతి. నాన్యః పన్థా అయనాయవిద్యతే" అని శ్రుతివాక్యము. అట్లే "తస్య ఋక్చసామచగేష్ణౌ" అనెడి అనంతర వాక్యశ్రవణమైన ఋక్సామగేయత్వాక్షిప్తము, సర్వాత్మగతత్వము కూడా నారాయణా సాధారణ ధర్మమేయగును.

అది ఎట్లనగా "తస్య ఋక్చసామచగేష్ణౌ" అన్నచోట గేష్ణౌ అను పదమునకు గానము అని అర్థము. అచట స్తుతియందు ఋక్ అనునది

సాక్షాత్తుసాధనము. సామమును ఋగక్షరాభివ్యక్తముద్వారా "సాక్షాత్తు సాధనము. అందువలన సామరూపగతి క్రియాభివ్యంగమైన ఋక్ సాధ్యగుణ నిష్టగుణాభిధానరూప స్తుత్యుపాయము ఉభయత్ర కూడి యున్నది. ఆదిత్యపురుషునియొక్క అగ్నీంద్రాది ప్రతిపాదకమైన ఋక్సామ్యసాధ్యస్తుతి విషయత్వము. అగ్నీంద్రాది అంతరాత్మవలె వాచ్యమని ఆ అగ్నీంద్రాది సార్వాత్మ్యము ఇచట అక్షేపించబడు చున్నది. ఆ సర్వాత్మతయే నారాయణునియొక్క ధర్మము.

"తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదుచంద్రమాః" "స బ్రహ్మ స శివస్సేంద్రస్సోక్షరః పరమస్స్వరాట్" "ఏష సర్వభూతాన్తరాత్మా పహతపాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః" అని శ్రుతివాక్యము. "తదేవాగ్ని" అనుచోట నారాయణుడు అనుపదము వినబడుటలేదే అని శంకించవచ్చును. "యదేకమవ్యక్తరూపం విశ్వం పురాణం తమసః పరస్తాత్" అని ప్రస్తావించినందువలన తచ్ఛబ్దముచేత పరామర్శ చేసినందువలన అందువా "తమసఃపరస్తాత్" అనువాక్యము చేతను "వేదాహమేతం పురుషం మహాన్తమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" అను ఉత్తర నారాయణ వాక్యప్రత్యభిజ్ఞానమువలన ఆ వాక్యమునందు లక్ష్మీపతియే ప్రతిపాదించుటవలన దానికే పూర్వ మంత్ర ప్రస్తుతత్వసిద్ధి యున్నది.

ఈ ప్రకారము ఉత్తరమంత్రమునందుకూడా "సర్వేనిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి" అనుచోట "విద్యుతః పురుషా" అనెడి వాక్యముచేత "విద్యుద్రూపాన్మహాత్మనః" అని ఉద్యోగపర్వము నందలి విశ్వరూప ప్రదర్శనము నందలి ఉప బృంహితముచే నారాయణునియందే ప్రత్యభిజ్ఞానము. వేయి మాటలేల? "అద్భ్యః సం

భూతో హిరణ్యగర్భో ఇత్యేష్టా" అనెడి వాక్యముచేత ఈ ప్రకరణము ఉత్తరనారాయణ సమాన ప్రకరణశ్రుతిచే ఆవిష్కృతము చేయబడి నందువలన ఈ సంపూర్ణ విషయమునందు నారాయణ విషయత్వ సిద్ధికి చోదనావశ్యకతలేదు.

ఆ ప్రకారము విషయవాక్యశ్రుతముల పుండరీకాక్షత్వాది ధర్మముల నారాయణా సాధారణత్వం వేరొకచోట సిద్ధించుటవలన తచ్ఛబ్దము ఈ నారాయణునే విషయీకరణ చేయుచున్నది. అటు తర్వాత పుండరీకాక్షత్వాది నారాయణా సాధారణధర్మములచే ఈ నారాయణత్వము అవగతమగుటవలన ఇతడు ఆదిత్యమండలాంతర్వ-ర్తిత్వముచే శ్రుతుడగుటవలన ఆదిత్యాది జీవుడు ప్రసిద్ధుడుకాడని సూత్రార్థము. పురుషశ్రుతి పుండరీకాక్షాది శ్రుతిద్వయముకూడా ఆదిత్య మండలాంతర్వర్తి నారాయణత్వాది అవగమమువలన సూత్రమునందు ధర్మోపదేశగ్రహణము ఉపలక్షణము. "య ఏషో అంతరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే" అనుచోట ఆదిత్య మండలాంతర్వర్తియందు పురుషశబ్దము వినబడుచున్నది. ఆ శబ్దము నారాయణవాచకము. ఇది ముందుగా చెప్పబడుచున్నది.

ఈ ప్రకారము "తస్యయథాకప్యాసం పుండరీకమేవమక్షిణీ" అనెడి విగ్రహవాక్యములో సమస్త పుండరీకాక్షపదము ఉపస్థాపింప బడుచున్నది. ఉదా॥ ప్రజానాం ఏతయోదృష్టాః పశూనాం బృహతామపి" మొదలగు వాటియందు "ప్రజానాం" "ఏతయః" మొదలగు వాటిచే ప్రజాపత్యాదిపదములు ఆ పుండరీకాక్షపదమును నారాయణ వాచకమే. "అమోఘః పుండరీకాక్షః" అని ఆ పేర్లలో పఠించుటవలన అది నారాయణవాచకమయినది. "దైత్యారిః పుండరీకాక్షః" అను

నైఘంటుకోక్తికూడా కలదు. అందువలన సూత్రమున లింగగ్రహణము శ్రుతియందుకూడా ఉపలక్షణము చూడదగినది. అంతర్యామి బ్రాహ్మణమునందు పరమాత్మకు ఆదిత్యాది జీవులకంటె అన్యుడని ద్వితీయ సూత్రార్థము. ఇచట అంతర్యామి బ్రాహ్మణముచేత జీవాతిరిక్త పరమాత్మత్వము సాధించు నారాయణుడే పరమాత్మయని స్పష్టీకృతమయినది. అంతర్యామి బ్రాహ్మణముయొక్క సుబాలోపనిషదైకార్థ్యముచేత నారాయణ విషయత్వము తెలుపబడినది.

ఈ ప్రకారము మూడు అధికరణములచే సదానందమయాది సామాన్య శబ్దఘటితములైన కారణవాక్యముల ప్రత్యభిజ్ఞాపక లింగ విశేషములచే పురుషసూక్తాది ప్రతిపన్నమైన నారాయణునియందు పర్యవసానము ప్రదర్శించి తదనంతరము "ఆకాశస్తల్లింగాత్" అనెడి అధికరణచతుష్టయముచేత అయోగ్యార్థములైన కారణవాక్యములచే నారాయణునియందు పర్యవసానము ప్రదర్శింపబడినది.

ఛాందోగ్యమునందిట్లు శ్రవణము చేయబడినది. "సర్వాణి హవా ఇమాని భూతాని ఆకాశాదేవసముత్పద్యంతే ఆకాశం ప్రత్యస్తం యంతి ఆకాశోహ్యేవైభ్యోజ్యాయానాకాశః పరాయణమ్" అని ఇచట పేర్కొనబడిన ఆకాశశబ్దము భూతాకాశముగా ప్రసిద్ధినొందగా "యతో వా ఇమాని భూతాని జాయన్తే" అనుచోట ఎచటినుండి ప్రాణులు పుట్టుచున్నవి? అనెడి ఆకాంక్షిత విశేష సమర్పణము చేయగా ఈ వాక్యముయొక్క అనురోధముచే ఆకాశమే జగత్కారణమని పూర్వపక్షమురాగా "ఆకాశస్తల్లింగాత్" అని సిద్ధాంతము చెప్పబడుచున్నది. ఇచట తచ్ఛబ్దముచేత బుద్ధిగత నారాయణుడే పరామర్శింపబడుచున్నాడని దానియొక్కలింగముచే ప్రత్యభిజ్ఞాపకమగుచున్నది

అది ఇచట పఠించుటవలన ఇచటనున్న ఆకాశశబ్దవాచ్యుడు నారాయ‌ణుడే యని సూత్రార్థము.

తాత్పర్యము : తాపనీయోపనిషత్ తృతీయఖండమున "సర్వేషాం వా ఏతద్భూతానామాకాశః పరాయణం సర్వాణిహవా ఇమాని భూతాన్యాకాశాదేవ జాయన్తే. ఆకాశేన జాతానిజీవన్తి ఆకాశం ప్రయన్త్యభిసంవిశన్తి" అని ఉపక్రమించి అదియే గొప్పదైనదని పఠింపబడినది. ఛాందోగ్యమునందు "సర్వాణిహవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్తే ఆకాశం ప్రత్యస్తం యంతి ఆకాశోహ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణమ్" అనుచోట అదే వాక్యము శబ్దతః అర్థతః ప్రత్యభిజ్ఞాతమగుచున్నది. తాపనీయోపనిషత్తునందు ఆకాశమే భగవానుడని పఠింపబడినది. అదియే ప్రకృతము. ఆకాశ శబ్దమునకు ఆకాశతే ఆకాశయతీతి అనువ్యుత్పత్తిచే భగవద్వాచిత్వమున్నది. అందువలన అతడే ఆకాశమని ప్రత్యభిజ్ఞాయమానమగుట వలన భగవానుడే ఆకాశశబ్దవాచ్యుడు.

యోగమునకంటె రూఢియే బలీయమగుటవలన ఆకాశశబ్దమునకు భూతాకాశమునందే రూఢియుండుటవలన రూఢ్యర్థ భూతాకాశ బోధకత్వమే ప్రకృతాకాశ శబ్దమని అది యుక్తమని చెప్పకూడదు. ప్రకృతాకాశ శబ్దమునకు భూతాకాశపర్వతమునందు అయోగార్థ ప్రసంగముండుటచే రూఢిబలీయతకు అకించిత్కరత్వము పాటిల్లుచున్నది. ఇచట "సర్వాణి హవా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యన్తే" అని సర్వభూతకారణత్వము ప్రకృతాకాశమునకే చెప్పబడుచున్నది. అదియును ప్రకృతాకాశశబ్దమునకు భూతాకాశపరత్వము చెప్పబడుటలేదు. భూతశబ్దము అచిత్సంసృష్టచేతనవాచి.

అందువలన ప్రసిద్ధాకాశమునకు అచేతనము ఎడల కారణత్వాసంభవ మున్నను చేతనముయెడల కారణత్వము కుదురుటలేదు.

భూతశబ్దమునకు అచేతనమాత్రపరతచే సంకోచకరమగుచే ఉక్తానుపపత్తి చెప్పదగినదికాదు. సంకోచమునందు ప్రమాణము లేనందువలన "సర్వాణిహవా" ఇతి "హవై"శబ్దముచే అనువాదద్యోతక మగుచున్నది. అనువాదముయొక్క యథాప్రాప్తి చెప్పబడుటచేత ప్రాపకవాక్యములందు "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, సన్మూలా స్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాః సప్రతిష్ఠాః" అను వాక్యములందు ప్రజాదిశబ్దములచే అచేతనవర్గముయెడల చేతన వర్గమునందుకూడా కారణత్వముయొక్క ప్రతిపన్నతచే తదనురోధముచే ప్రకృత భూతశబ్దమునకు అచిత్సంస్పృష్ట చేతనపరతయే అవశ్యముగా చెప్పబడుచున్నది. ఈ ప్రకారము సమస్తశుభ గుణములచేత నిరతిశయోత్కర్షవత్వరూపము సర్వభూతజ్యాయస్త్వము భూతాకాశమునందు కుదురుటలేదు.

జాయత్వశ్రుతిస్వరూపమహత్వముచే కుదురుచున్నదని చెప్పరాదు. సర్వవిధములమహత్వమునకే అసంకోచప్రతీతియుండుటవలన ఈప్రకారముగాకూడా చేతనములకు పరమప్రాప్యత్వరూప పరాయణత్వముకూడా భూతాకాశమునకు కుదురుటలేదు. అచేతనమగు దాని హేయత్వప్రాప్యత్వాయోగమువలన అది కుదురుటలేదు. ఇదియంతయు నారాయణునియందు కుదురుచున్నది. "నారాయణాత్ ప్రాణో జాయతే మనస్సర్వేంద్రియాణిచ ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ నారాయణా ద్బ్రహ్మాజాయతే నారాయణాద్రుద్రో జాయతే నారాయణాదిన్ద్రో జాయతే" మొదలగు వాక్యములచే చిద

చిదాత్మక ప్రపంచ కారణత్వమును "అతోజ్యాయాంశ్చ పురుషః" అను వాక్యముచే సర్వభూత జాయస్త్వమును "నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్" అనువాక్యముచే పరమప్రాప్యత్వమును శ్రుతి చెప్పుచున్నది. ఈ ప్రకారము ప్రకృతాకాశశబ్దము భూతాకాశ పరత్వ అయోగ్యార్థ ప్రసంగముచే రూడార్థగ్రహణాయోగముచేత చూపించబడిన ప్రత్యభిజ్ఞానబలముచేత యోగవ్యుత్పత్తిచేత భగవత్పరత్వమే యుక్తము.

ఒకవేళ తాపనీయోపనిషత్తునందు "సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ జాయన్తే" మొదలగు సందర్భమున "తస్మాదాకాశం బీజం విద్యాత్తదేవ జ్యాయః" అను ఉపసంహార వాక్య పర్యాలోచనచే అనుష్టుప్ బీజమంత్రాక్షర ప్రదర్శన పరత్వావగమము వలన, అచటి ఆకాశశబ్దమునకు వర్ణ విశేషపరత్వమే చెప్పదగినది. అయినప్పటికి వర్ణ విశేషమునకు జగజ్జన్మాది కారణముచేత అచట చెప్పబడిన దానికి బాధవచ్చియున్నను వాచ్యవాచకముల అభేదము నాశ్రయించి వాచ్యభూతమును భగవన్నిష్ఠమగు జగత్కారణము వాచకమునందలి వర్ణముతో అన్వయమగునని తెలుసుకోదగినది. అందువలన చెప్పబడిన వాక్యముయొక్క భగవత్పరత్వము అక్షత మనే ప్రత్యభిజ్ఞను చూపించుటవలన ఆ చాందోగ్యవాక్యముకూడ భగవత్పరత్వమనియే తద్ధ్యేయము.

"అత ఏవ ప్రాణః" అని వ్యాససూత్రమున్నది. చాందోగ్యమున "సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాబిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే సైషాదేవతా ప్రస్తావమన్వాయత్తేతి" అని పఠింపబడుచున్నది. ఇచట ప్రాణశబ్దమునకు ప్రాణవాయువునందు ప్రసిద్ధి

యున్నందువలన ప్రాణమే జగత్కారణమని సిద్ధించగా "అత ఏవ ప్రాణః" అని చెప్పబడుచున్నది. అతఏవ = తల్లింగాత్ = నారాయణ ప్రతిపాదకలింగముచే ప్రకృత ప్రాణశబ్దవాచ్యము ప్రాణవాయువు కాదని సూత్రార్థము. దీని భావము. కఠవల్లియందలి షష్ఠవల్లిలో....

యదిదం కించ జగత్సర్వం ప్రాణఏజతి నిస్సృతమ్।
మహద్భయంవజ్రముద్యతః య ఏత ద్విదురమృతాస్తేభవన్తి"

అని పఠింపబడినది. ఇచట సర్వజగత్తునకు ప్రవేశనిర్గమ స్థానత్వముచే ఒకానొక ప్రాణము పఠింపబడినది. ఇచటను చాందో-గ్యమునందువలెనే "సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి, ప్రాణమభ్యుజ్జిహతే" అని సర్వభూత ప్రవేశ నిర్గమస్థానముచే ప్రాణశబ్దము పఠించబడినది. అందువలన ఆప్రాణమే ఈ ప్రాణమని ప్రత్యభిజ్ఞానముచే తెలియుచున్నది. కఠవల్లియందు ప్రాణమే నారాయణుడని పఠింపబడినది. ముందుగా "సోధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్'' అని ప్రాణమునకే విషయ విచారణ జరుగుచున్నందున ''య ఏతద్విదురమృతాస్తే భవన్తి''అనెడి వాక్య శేషముచేత "తమేవ విద్వానమృత ఇహభవతి'' అను ఉత్తర నారాయణ వాక్య ప్రత్యభిజ్ఞానముచేత ప్రాణమే నారాయణుడని తెలియుచున్నది.

జ్యోతిరధికరణమునందు గాయత్రీవిద్యావేదునిపురుషసూక్తము ప్రతిపాదించి మహాపురుషరూపత్వమును స్పష్టముగనే ప్రతిపాదింపబడినది. అచటనే "అథ యదతః పరోదివోజ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషు లోకేష్విదం వావ తద్యదిదమంతః పురుషే జ్యోతిః" అని చాందోగ్య తృతీయప్రపాఠక త్రయో-

దశఖండమునందలి శ్రుతియందు జ్యోతిశ్శబ్దము నిర్దిష్టమస్తున. జ్యోతి-
శ్శబ్దము ఆదిత్యాదులయందు ప్రసిద్ధమైయుండుటవలన, కౌక్షేయ
జ్యోతిషముచే ఐక్యోపదేశమువలన ఆదిత్యాదులయందలి జ్యోతియే.
ఆదిత్యునియొక్క కౌక్షేయజ్యోతిసజాతీయతచే ఆఐక్యోపదేశ ఉపపత్తి
యని పూర్వపక్షముకాగా "తావానస్యమహిమా తతోజ్యాయాంశ్చ
పురుషః। పాదోఽస్య సర్వాభూతాని త్రిపాదస్యామృతందివి" అని
పూర్వమంత్రమున సర్వభూతపాదత్వముచే ఏది నిర్దేశింపబడినదో
అదియే ఇచట జ్యోతిశబ్దముచే నిర్దేశింపబడినదని ద్యుసంబంధ లింగ-
ముచే ప్రత్యభిజ్ఞాయమానమగుచున్నది. అందువలన పూర్వ
మంత్ర ప్రత్యభిజ్ఞాత పురుషసూక్తప్రతిపన్నుడు "ఆదిత్యవర్ణం
తమసస్తుపారే" అని నిరతిశయ దీప్తియుక్త దివ్య మంగళ
విగ్రహయుక్తునిగా అచట ప్రతిపాదింపబడిన పురుషోత్తముడే
ఇచట నిరతిశయయుక్తమగు జ్యోతియనినిర్దేశింపబడినదని"జ్యోతిశ్చ
రణాభిధానాత్" అనుసూత్రముచే సిద్ధాంతముచేయబడినది, సూత్రా-
ర్థము :- "అథయదతః పరోదివో జ్యోతిర్దీప్యతే"అనుచోట జ్యోతి
శబ్దనిర్దిష్టులు ఆదిత్యాదులుకారు. మరి ఆ పదముచే నారాయణుడే
నిర్దేశింపబడియున్నాడు. ఎందువలననగా చరణాభిధానాత్ = ఈ
జ్యోతికి పూర్వమంత్రమున సర్వభూతపాదత్వము చెప్పియుండుట
వలన నారాయణుడే నిర్దేశింపబడియున్నాడని తెలియుచున్నది.

ఈ భావము ఈప్రకరణమున మొదట "పాదోస్య సర్వభూతాని
త్రిపాదస్యామృతం దివి" అనెడి మంత్రముద్వారా పఠింపబడు-
చున్నది. దాని యర్థమిది. సర్వభూతాని = అచిత్సంస్పృష్టచేతనము
లన్నియు, అస్య = పూర్వప్రకృతముయొక్కపాదః = ఒక అంశము
(1/4 వంతు), అమృతమ్ = నిత్యము, అస్యత్రిపాత్ = మూడు

అంశములు(పాదత్రయము) భోగ్యభోగపకరణ భోగస్థానరూపములు, దివి = అప్రాకృతలోక విశేషమునందున్నదని వాక్యశేషము. అట్లే ప్రతిమండలమునందలి సంపూర్ణలోకమంతయు ఒకపాదము. అప్రాకృతములగు ప్రతిమండలోర్ధ్వదేశవర్తులగు భోగ్యభోగోపకరణభోగోపస్థానములు పాదత్రయమని పాదచతుష్టయమువలెనున్న ఒకానొక వస్తువు పూర్వమంత్రమునందలి ప్రకృతము. అదియే ఇచట దివమునకంటె పరమగు జ్యోతియని నిర్దేశింపబడుచున్నది. అందువలన సర్వభూతపాదవత్త్వముగ చెప్పబడిన ఇదిఆదిత్యాదిజ్యోతికాదు. దాని సార్వాత్మ్యపర్యవసితనిరుక్త సర్వభూత పాదవత్త్వాసంభవము వలన ఆదిత్యాదిజ్యోతికాదు. మరియు అట్లే పురుషసూక్త ప్రతిపన్నుడైన పురుషోత్తముడు నారాయణుడే అని తెలియుచున్నది. ఒకవేళ ఇది కారణవాక్యము కాకపోయినప్పటికీ కారణవాక్యముల ఆకాంక్షిత యోగ్యవిశేషమునందు ఇచట పర్యవసానము చేయబడినది. అట్లయినప్పటికీ నిరతిశయదీప్తిమత్త్వమునకు కారణత్వాక్షేపకమువలన కారణత్వాక్షేపకనిరతిశయదీప్తిమత్ప్రతిపాదకమగునిది కారణవాక్యమేననుటలో ఉక్తానుపపత్తిలేదు.

ఈ ప్రకారము అయోగ్యరూఢ్యర్థ ప్రతిపాదక వాక్యము లందు అచేతనరూపఘటితవాక్యములను యోగ్యార్థమైన నారాయణుని యందు పర్యవసానము చూపించి తదనంతరము అయోగ్యచేతన విశేషరూఢ పదఘటిత ప్రతర్దనవిద్యయొక్క ఇంద్రప్రాణాధికరణము నందు "నవక్తురాత్మోపదేశాదితిచే దధ్యాత్మ సంబంధభూమాహ్యస్మిన్" "శాస్త్రదృష్ట్యాతూపదేశోవామదేవవత్"అనుసూత్రములచేనారాయణుని యందు పర్యవసానము ప్రదర్శింపబడినది.

అది ఎట్లనగా కౌషీతక్యుపనిషత్తునందు "త్వామేవవరం వృణీష్వ, యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే" అని మనుష్యుడనగు నాహితతమమును నీవే తెలుసుకొనుచున్నావు. అందు వలన నాహితతమమును నీవే ఆలోచించియిమ్మని ప్రతర్దనునిఉద్దేశించి ఇంద్రుని వచనమిట్లున్నది. "మామేవ విజానీహి ఏతదేవాహం మనుష్యాయ హితతమంమన్యే, యన్మాం విజానీయాత్" అని పఠింప బడుచున్నది. ఇచట ప్రతివక్తయైన ఇంద్రునిచే స్వోపాసనయొక్క మోక్షసాధనత్వ లక్షణ హితతమోక్తిచే మోక్షసాధనోపాసన విషయత్వ కారణత్వవ్యాప్తిచే "నవక్తురాత్మోపదేశాదితిచేత్" అని చివర శంకించక "అధ్యాత్మ సంబంధ భూమాహ్యస్మిన్" అనుసూత్రముచే పరిహారము చేయబడినది. దాని అర్థమిది :- ఆత్మని = అధ్యాత్మయందు, పర-మాత్మనిష్ఠములగు తదసాధారణ ధర్మములేవైతేయున్నవో వాటికి, సంబంధభూమా = సంబంధ బహుళ్వము ఈ ప్రకరణమునందు పఠింపబడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఇచట ఉపక్రమమునందు "త్వమేవమేవరం వృణీష్వయంత్వం మనుష్యాయహితం మన్యసే" నీవే మనుష్యునకు ఏది హితతమముగా నుండునో ఆ వరమును నానుండి కోరుకొనుము. అని నన్నుపాసించుడు అనే ప్రశ్న ప్రతివచనములచే మోక్షోపాయో పాసన విషయత్వము ఇంద్రునిచే ఉచ్ఛరింపబడిన అస్మచ్ఛబ్దముచే తెలియుచున్నది. అది పరమపురుషుని సాధారణత్వము అని "తమేవ విద్వాన్ అమృత ఇహభవతి నాన్యః పంథా అయనాయవిద్యతే" అను వాక్యముచే తెలియుచున్నది. అందువలన దీనిచే పురుషసూక్తము ద్వారా చెప్పబడిన పరమపురుషుడు తెలియబడుచున్నాడు.

ఇట్లే ముందు ముందు "సవా ఏషప్రాణఏవ ప్రజ్ఞాత్మాఽనందోః

జగరోఽమృతేన సాధునా కర్మణా భూయాన్నో ఏవా సాదునాకర్మణా కనీయానేషహ్యేవ సాధుకర్మకారయతి తం యమధోనినీషతి” అని శ్రుతి అచట సత్కర్మచే ఆధిక్యముకాదని అసాధుకర్మచే కనీయమైనదని పఠించుటవలన పుణ్యపాపఫలాశ్రితమైన లక్షణము పాపములను పోగొట్టు తత్త్వమేదైతేయున్నదో అదియే సత్కర్మ చేయించుననెడి వాక్యముచే పఠింపబడి లోపల ప్రవేశించి ఆయా కర్మలందు సర్వనియన్తృరూప అంతరాత్మను సుబాలోపనిషత్తుయందు “ఏష సర్వ భూతాన్తరాత్మాఽపహత పాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః” అని అపహతపాప్మత్వమునందు అంతరాత్మచే చెప్పబడని నారాయణునే తెలుపుచున్నది. ఈ ప్రకారము సుబాలోపనిషత్తు పంచమఖండమందు “తదాత్మానముపాసీతఽజరమమృతమభయ మశోకమనన్తమ్” అని పఠింపబడిన అజరత్వామృతత్వముకూడా ఇచట ఆనందాజరామృతము అని చెప్పబడిన అతడే ఈ నారాయణుడు అని తెలియుచున్నది. ఈ ప్రకారము ఈ ప్రత్యభిజ్ఞధర్మములలో ప్రసిద్ధ ఇంద్ర సంబంధమున్నప్పటికీ నారాయణుడే ఇంద్రవాచి శబ్దములచే నిర్దేశింపబడుచున్నాడని ఇచట ప్రసిద్ధేంద్రుడు శచీపతి కాడనియు నిశ్చయింపబడుచున్నది.

అట్లయినచో “ఇంద్రునియొక్క నన్నుపాసించుము” అనుమాట ఏమిటి? ఇంద్రునిచే ఉచ్చరింపబడిన అస్మచ్ఛబ్దముచే ఇతరుల సంబోధన అసంభవముకాదా? అను ఆశంకరాగా దానిని పరిహరించుటకై ” శాస్త్రదృష్ట్యాతూపదేశో వామదేవవత్” అనెడి సూత్రముచేత ఇంద్రోచ్చారిత అహంశబ్దముచే ఇంద్రునియొక్క అంతరాత్మబోధ సంపవమును చూపించుచూ తద్విద్యద్వారా నారాయణునియందే పర్యవసానము ప్రదర్శింపబడినది. “ఏష సర్వభూతాన్తరాత్మాపహత పాప్మాదివ్యో దేవ ఏకో నారాయణః” మొదలగు వేదాంతశాస్త్ర-

వాక్యముచే నారాయణునియొక్క సర్వాంతరాత్మత్వమును తదనంత-రము తన అశరీరత్వమును తెలుసుకొని తన శరీరవాచకశబ్దమునకు స్వపర్యంతవాచకమువలె పరమాత్మ శరీరభూత స్వవాచకశబ్దము కూడా తత్పర్యంతవాచకమని తెలిసికొని స్వశరీరక నారాయణబోధ తాత్పర్యముచే "వామదేవునివలె నన్నుపాసించుము" అని పలికెను. వామదేవుడు పరమాత్మను తన ప్రత్యాత్మత్వమును సాక్షాత్కారము చేసుకొనుచున్నవాడై నేను మనువుగానుంటిని. సూర్యునిగానుంటిని. అనెడి స్వవాచకమగు "అహమ్" శబ్దముచే పరమాత్మను తెలిపి యున్నాడు. అట్లే శ్రుతియున్నది, "తద్ధైతత్పశ్యన్నృషిర్వామ-దేవః ప్రతిపేదే అహమ్మనురభవం సూర్యశ్చ" అని సూత్రార్థము. ఇది వామదేవుని నిమిత్తముగా చేసికొని చెప్పిన ఉదాహరణము.

సర్వగత్వాదనంతస్య ఏవాహమవస్థితః।
మత్తస్సర్వమహం సర్వంమయి సర్వం సనాతనే॥

మొదలగు ప్రహ్లాదవ్యపదేశముకూడా ఉపలక్షితమైయున్నది. ఇచట "శాస్త్రదృష్టి" అనుచోట జీవుడును పరుడును అను రెండింటి యొక్క స్వరూపైక్యబోధక "తత్త్వమసి" అను శాస్త్రదృష్టిచే చెప్ప-బడిన ఈ భావము విడువదగినది. పూర్వోత్తరసూత్రములలో "పర-మాత్మ జీవాత్మకంటె భిన్నము" అని ఉపనిషదర్థము చెప్పుచున్న సమయమున సూత్రకారుడు మధ్యలో వాటియొక్క ఐక్యమే తద-ర్థోక్తి యనడం మిక్కిలి యుక్తమయినది.

ఇంతకుముందు ఆనందమయాధికరణమునందు "భేదవ్యపదేశాచ్చ" అనియు అంతరధికరణమునందు "భేదవ్యపదేశాచ్చాన్యః" అనియు వాటిమధ్యభేదముగనే ఉపనిషదర్థము చెప్పబడినది. తర్వాతకూడ

అంతర్యామి అధికరణమునందు "ఉభయేపిహిభేదనైననమధీయత" అని అదృశ్యత్వాది గుణకాధికరణమునందు "విశేషణ భేదవ్యపదేశాభ్యాం నేతరౌ" అనియు ద్యుభ్వాద్యధికరణమునందు "భేదవ్యపదేశాత్" అనియు అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణమునందు "సుషుప్త్యుత్క్రాంత్యోర్భేదేన" అనియు ఇతర వ్యపదేశాధికరణమునందు "అధికం తు భేదనిర్దేశాత్" అను మొదలగు సూత్రములందు జీవునకు పరునకు భేదమే ఆయా ఉపనిషదర్థములనియు ఎలుగెత్తి చెప్పబడినది. ఈ సూత్రములలో వాటిమధ్య కల్పితభేదము ప్రతిపాదించుమనుట అత్యంతహేయము. మొదటనే మోముహ్యమానమగు పురుషునుద్దేశించి అతని మోహశాంతికొరకు పరమార్థోపదేశముకొరకు ప్రవృత్తుడైన పరమాప్త సూత్రకారుడు మరల బహుతర సందేహములను తొలగించుటకై మోహమును ద్విగుణీకృతము చేయుటకై ఆ పరమార్థమగు అర్థమునుఉపదేశించుచున్నాడనుట అత్యంతాసంగతమైనందున జీవపరగతభేదము కాల్పనికతాగమక సూత్రమును ఇందులేదు. అందువలన ఇది వేరొకచోట మాచే స్పష్టీకరింపబడినది. ముమ్ముందు కూడా స్పష్టీకరింప చేయబడును.

సూత్రములో "శాస్త్రదృష్టిచే" అని చెప్పినందువలన కేవలము అనేక పూర్వోక్త సూత్రములకు విరుద్ధమే. వామదేవునివలె అనిస్వావాక్యైక్యదేశవిరోధమును ఉండవచ్చును. ఎందువలననగా వామదేవుని ఆ వ్యవహారము బ్రహ్మసాక్షాత్కారనిబంధనము అని శ్రుతియందున్నది. "తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే" అనుచోట "చూచుచూ" అనెడి శతృప్రత్యయమును చూపించుటవలన హేతుత్వబోధనమైనది. అద్వైతబ్రహ్మ సాక్షాత్కారమునందును సకలభేద దర్శననివృత్తికొరకే "ఎక్కడైతే సర్వము ఆత్మ అయినచో ఎవనిచే

ఎవడు చూడబడును" అనే శ్రుత్యర్థము మీ అభిమతమైయుండుట-వలన అది అంతయు విదేహముక్త్యభిప్రాయము. కాని జీవన్ముక్తు-డగు వామదేవునకు ఇట్టి వ్యవహారము అనుపపన్నము. అద్వైత బ్రహ్మ సాక్షాత్కారమునందుకూడా ప్రారబ్ధకర్మవశముచే భేదలేశ ప్రతిభాసానువృత్తియని ఉన్నచో లెస్సగా తపించుచున్ననూ ప్రచండమార్తాండ మండలమునందు తిమిరానువృత్తి వచనమువలె ఉపహాస్యము ఏమనగా-

సర్వగత్వాదనంతస్య స ఏవాహమవస్థితః।
మత్తస్సర్వమహం సర్వంమయి సర్వంసనాతనే॥

అనెడి ప్రహ్లాదవచనమునందు పరమాత్మ తన ఆత్మయందు వ్యాపించియున్నాడని నిబందనముచేసుకొన్నాడని తెలిసినందువలన అట్టి వ్యవహారము ఇచటకూడా వామదేవుని వచనమునందును తద్వై-కార్థ్యముచే పరమాత్మను తదాత్మయందు అంతరాత్మగా వ్యాప్తి సాక్షాత్కారనిబంధనత్వముచేసుకొన్నాడని వ్యవరించడం న్యాయము. అంతేగాని శ్రుతిస్మృత్యుపపత్తి విరుద్ధ జీవపరైక్య నిబంధనత్వము కాదు. పరమాత్ముడన్నచో జీవాత్మయందు అంతరాత్మగా వ్యాపించి యున్నట్లు అనేక స్మృతులలో చెప్పబడినది. "అంతః ప్రవిష్టః శాస్తాజనానాం సర్వాత్మా" "య ఆత్మానమంతరో యమయతి సత ఆత్మాంతర్యామ్యమృతః" "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారా-యణః స్థితః"అని యున్నది. లోపల ప్రవేశించి నియంతగా ఆత్మగా ఉంటున్నాడు. తత్ప్రతిసంబంధత్వం శరీరమని సర్వానుగతత్వ-మును శరీరాత్మయొక్క లక్షణముగా చెప్పి అదే నిబంధనమునందు తత్త్వదృష్టిచే పరమాత్మయందు అహంబుద్ధిశాబ్దములని శ్రుతిస్మృతు-

లలో ఎలుగెత్తి ఘోషించినప్పటికీ వాటియొక్క స్వరూప ఐక్యనిబంధనోక్తి అనేక ప్రమాణములకు విరోధముగా నున్నందున ఇది నిరాదరింపదగినది. అందువలన "శాస్త్రదృష్ట్యా" అనుదానికి శాస్త్రముచే పరమాత్మునికి తన ఆత్మనుద్దేశించి అంతరాత్మదృష్టి అని అర్థము చెప్పబడుచున్నది.

అంతరాత్మ దృష్టిచేతనే ఈ ఇంద్రోపదేశము. అది అట్లుండనిమ్ము. అయినప్పటికి తదంతరాత్మ నారాయణుడే అని దేనివలన సిద్ధించినది. "సర్వోవై రుద్రః" "సర్వో హ్యేషరుద్రః" మొదలగు వాక్యములందు రుద్రునియొక్క సార్వాత్మ్యము పఠించినందువలన రుద్రుడే తదంతరాత్మయని ఎందుకుండకూడదు. కాని "పురుష ఏవేదం సర్వమ్" "విశ్వమేవేదం పురుషః" అను వాక్యములలో నారాయణునకే సార్వాత్మ్యము పఠించినందువలన, ప్రతివాదును రుద్రుడు అనెడి సర్వాంతరాత్మ నారాయణుడే రుద్రాత్మ యని అర్థము సిద్ధించగా అది అట్లుకాదని చెప్పనగును. వినిగమనావిరహముచే పురుషుడే ఇది అంతయనెడి సర్వాంతరాత్మ రుద్రుడే నారాయణాత్మ అనెడి అర్థము దుర్నివారమగుచున్నదే అనగా నిట్లు చెప్పబడుచున్నది. అథర్వశిరస్సునందు దేవతలనుద్దేశించి రుద్రుడు తన సర్వాత్మోపదేశమునకు పరమాత్మాత్మకతా నిబంధనచే సర్వజ్ఞుడైన అతనిచేతనే కంఠరవముగా చెప్పబడినందున రుద్రాసార్వాత్మ్యవాదినుత్తైన స్మృతులకు అన్యథాసిద్ధి కలుగుచున్నందున దానికి ఇంద్రాంతరాత్మత్వాసిద్ధి కలుగుచున్నది.

అది ఎట్లననగా అథర్వశిరస్సునందు ఇట్లు పఠింపబడినది. "దేవావై స్వర్గం లోకగమన్। తేదేవారుద్రమపృచ్ఛన్। కోభవాన్ ఇతి।

సోఽబ్రవీత్, అహమేకః ప్రథమమాసం వర్తామి భవిష్యామిచ, నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్తః"అని పఠింపబడినది. "సోంతరాదంతరం ప్రావిశద్దిశశ్చాంతరం సప్రావిశత్। సోఽహం నిత్యోఽనిత్యోహం బ్రహ్మాహం ప్రాంచః ప్రతంచోఽహమ్" మొదలగు వాక్యములుకూడా కలవు. ఇచట దేవతలచే ఎవరు నీవు? అని అడుగబడిన రుద్రుడు "భూత భవిష్యద్వర్తమానములు సర్వమును నేనే. నాకంటె భిన్నుడ్వొడును లేడు" అని మొదటనే సంగ్రహముగా చెప్పి మరల విస్తారముగా చెప్పియున్నాడు. చెప్పబోవు తన వాక్యములలో "నేను" అనెడి శబ్దార్థ వివరణ మధ్యలో ఇట్లు పలికియున్నాడు. అతడు అంతరాంతరము ప్రవేశించియున్నాడు. దిశాంతరములకుకూడా "సోఽహమ్" అని ప్రవేశించియున్నాడు. ఇచట తచ్ఛబ్దము ప్రసిద్ధపరామర్శమై యున్నది. "తమాదేశమప్రాచోయేనాశ్రుతమ్" మొదలగువాక్యము లందలి తచ్ఛబ్దమువలెనున్నది. అందుచలననే అతడు "అంతః ప్రవిష్టః శాస్తాజనానాం సర్వాత్మా" "అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః" "ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్య దేవ ఏకో నారాయణః" అనువాక్యములందు ప్రసిద్ధుడు నారాయణుడు అంతరాత్ = దేహస్యాంతమునందు ప్రవేశించిన ప్రాణేంద్రియ వర్గమువలన, అంతరమ్ = దానియందు ప్రవేశించిన జీవాత్మను, ప్రావిశత్ = అంతరాత్మగా ప్రవేశించియున్నాడు. అందువలన, అహంసః = "అహమేకః ప్రథమమాసమ్" నేనొక్కడనే తొల్లియుంటిని అనెడి నాచే చెప్పబడిన వాక్యమునందలి అహంశబ్దార్థము నాయందు ప్రవేశించిన ఆ నారాయణుడే యని దాని అర్థము.

తాత్పర్యము : ప్రతివస్తువునందును పరమాత్మ అంతరాత్మగా ప్రవేశించినందున సమస్తవస్తువు తచ్ఛరీరభూతమని తద్వాచకశబ్దము

తతంతరాత్మ పర్యంతవాచకము. అందువలన నాచే చెప్పబడిన "అహమ్" శబ్దార్థముకూడా మదన్తరాత్మ నారాయణుడే నేను కానని చెప్పబడినది. కాని "నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్తః" అనుచోట ఇతి శబ్దముచేత రుద్రవాక్యముయొక్క సమాప్తిద్యోతనమువలన అతడు అంతరమునుండి అంతరమున ప్రవేశించెను. అనుచోట ఉన్నది రుద్రవాక్యముకాదు. మరి శ్రుతివాక్యమే. అందువలన నేనొక్కడనే మొదట యుంటిని అనెడి రుద్రోక్తం అతని సర్వాత్మయని అతని సర్వాను ప్రవేశనిబంధమని శ్రుతిచేతనే రుద్రునియొక్క సర్వాంత-ర్యామిత్వము ఇచటకూడా చెప్పనగునని చెప్పదగినది. అతడు అంతరమునుండి అంతరమునకు ప్రవేశించెను అనువాక్యానంతరము కూడా నిత్యుడను నేను, అనిత్యుడను నేను, ప్రాంచుడను నేను, ప్రత్యంచుడను నేను మొదలగు రుద్రవాక్యానువృత్తి దర్శనముచే మధ్యలో రుద్రవాక్యమునకు సమాప్త్యాసిద్ధి యున్నందువలన, రుద్రవాక్యమధ్యమమున నున్న ఈ రుద్రవాక్య నిశ్చయత్వము వలన "సోన్తరాదన్తమ్" అను శ్రుతివాక్యమునందు తదనంతరము "సోఽహం నిత్యోఽహం అనిత్యాఽహమ్" అనుచోటకూడా మొదట సోఽబ్రవీత్ అనెడి వాక్యాధ్యాహార ప్రసంగమువలన, ఇతిశబ్దమును స్వస్థానమున తొలగించి రుద్రవాక్యాంతమునందు చేర్చవలయును.

ఇది వ్యవహితాన్వయి కల్పన ప్రసంగమని చెప్పరాదు. ఇతి శబ్దమునకు స్వస్థానాన్వయమునందును మరల రుద్రవాక్యారంభము నందును "సోఽబ్రవీత్" అను రుద్రవాక్యాంతమున "ఇతి" అనెడి పదత్రయాధ్యాహార ప్రసంగమున దానికంటె ఒక ఇతిశబ్దమును స్వస్థానమునుండి తొలగించి ఉత్తరత్ర అన్వయంగీకారము చేయుట ఉచితముగా నున్నందువలన వాస్తవముగ "ఇతి" అను శబ్దము

సమాప్తివచనము కాదు. మరియు హేతువచనముకూడా. నాకంటే వేరెవ్వడును వ్యతిరిక్తుడు కాడన్న వాక్యార్థమునకు నేనొక్కడనే ప్రథముడను అనెడి పూర్వవాక్యార్థము యెడల హేతుత్వము ఇతి శబ్దముచే చెప్పబడుచున్నది. తదనంతరము నాకంటె భిన్నుడెవ్వరూ లేనందున నేనొక్కడనే భూతభవిష్యద్వర్తమాన సర్వాత్మకుడనని పిండితార్థము.

ఈ ప్రకారము ఇతిశబ్దమునకు స్వస్థానాదుత్కర్షకల్పనాగౌరవము రాదు. "సోన్తరాదన్తరమ్" అనెడి రుద్రవాక్యమధ్యపతిత స్వారస్య సిద్ధ రుద్రవాక్యత్వహానియుకాదు.

"సర్వగత్వాదనన్తస్య స ఏవాహమివస్థితః" అనెడి ప్రహ్లాద వచనమునందును ఏ ప్రకారమైతే పరమాత్మ తనయందు ప్రవేశించి యున్నాడను హేతూక్తిని పురస్సరము గావించుకొని ప్రహ్లాదునిచే పరమాత్మను నేనని నిర్దేశింపబడినది. ఈ ప్రకారమిచటకూడా రుద్రునిచే పరమాత్మ తనయందు ప్రవేశించి యున్నాడన్న హేతూక్తిని పురస్కరించుకొని పరమాత్మ నేనేనని నిర్దేశము చేయడం సుసంగతముగా యున్నది.

ఇచటగల విశేషమిది. ప్రహ్లాదవచనమునందు హేతూక్తి-పూర్వకముగా పరమాత్మ నేనేనని నిర్దేశింపబడినది. ఇచట రుద్ర-మహిమాతిశయము దర్శనముచే అతనితత్వము తెలిసికొనవలెననెడి దేవతలకు ప్రశ్నప్రతివివక్షచే సాక్షాత్కృత పరమాత్మతత్వముచే రుద్రునిచేత మొదట అంతర్యామిదృష్టిచేత నేనొకడనే అనెడి యుక్తి యున్నది. అనంతరము తనచే ఉచ్చరించబడిన "అహమ్" శబ్దము చేత తనకే సార్వాత్మ్యత్వం చెప్పుకొనియున్నాడని దేవతలకు

భ్రమకాకూడదని పరమాత్మ తనయందు అనుప్రవిష్టుడైయున్నాడనే హేతువుచే అతనికే అహం శబ్దనిర్దేశమని ఈ ఉక్తి

అట్లయినచో ఎవరు నీవు? అనెడి దేవకృత ప్రశ్నకు "మదన్తరాత్మా సర్వాత్మా" అనెడి ప్రతివచనా సంగతియున్నది. ఎవరునీవు? అని అడుగబడగా స్వస్వరూపాభిధానముచే ప్రతివచనముకూడా యుక్తమే అని చెప్పదగినది. ఎందువలననగా ఇచట ప్రతివచనానుసారముగా ప్రశ్నాశయమునుఎత్తిచూపుటచే తదున్నీతమైన ప్రశ్నకు ఇట్టి ప్రతివచనము యుక్తమే. ఇచట సర్వాత్మ విషయ ప్రతివచన దర్శనముచే ఎవరు తమరు? అని దేవకృత ఈ ఆశయమవగతమగు-చున్నది. తమరు సర్వాంతరాత్మనా? లేక పరమాత్మయా? లేక మావలె జీవమాత్రుడవా? అని పలుకగా నా అంతరాత్మ సర్వాత్మ యని రుద్రునిచే చెప్పబడినది. దానిచే నేను పరమాత్మనుకాను మరియు జీవుడనే అని ఫలితార్థమగుటవలన అసంగతికాదు.

ఒకవేళ ఈ ప్రతివచనముచే రుద్రుడు తనకే సార్వాత్మ్యమును చెప్పుకొన్నాడని స్వరతగా ప్రతీయమానమగుచున్నదన్నచో అట్ల-యినప్పటికి అంతరమునుండి అంతరమునకు ప్రవేశించియున్నాడనే అనంతరవాక్యవిరోధాపత్తిచే రుద్రసార్వాత్మ్యపరత్వము ఈ వాక్యమునకు యుక్తంకాదు. "సోన్తరాదన్తరమ్" అనెడి శ్రుతివాక్యత్వమును అంగీకరించి రుద్రోక్తమయిన స్వసార్వాత్మ్యమును శ్రుతి తెలుపుచున్నదని ఆ నిర్వాహణమునందు నేనొక్కడనే అని ఆరంభించి ధర్మమును ధర్మముతోతర్పణము చేయుచున్నాను ఆ తేజస్సుకొఱకే అనెడి చివరి రుద్రవాక్యస్వారస్యభంగ ప్రపంగమున్నది. "సోన్తరాదన్తరం ప్రావిశద్దిశశ్చాంతరం సప్రావిశత్సోహమ్" అనుచోట

అంతిమశబ్దమునకు వైయర్థ్య ప్రసంగమున్నదని "సోఽబ్రవీత్"అనెడి రుద్ర వాక్యాంతమున పదత్రయాధ్యాహార ప్రసంగమున్నది. నారాయణ సార్వాత్మ్యపరములైన అన్యధాసిద్ధ బహుతర శ్రుత్యంతర విరోధ ప్రసంగమున్నట్లయితే దానిని వేరొకచోట చూపించియున్నాం అది చూడదగినది.

అది రుద్రునిచే "తన సార్వాత్మ్యోపదేశ అంతర్యామి దృష్టిచే" అని అథర్వశిరస్సునందు సిద్ధమయినదని ఈ అర్థము సూచింపబడినది. "శాస్త్రదృష్ట్యాతూపదేశోవామదేవవత్" అని వామదేవశబ్దముచే వామదేవుడను ఋషిని ఇంద్రుని తత్వముగా స్వీకరింపబడిన సూత్రకారునిచే ఈ అర్థము సూచింపబడినది. ఇదియే ఈప్రకారము ఈక్షత్యాది ఏడు అధికరణములచే సదానందమయాది సామాన్యశబ్ద ఘటితము అయోగ్యార్థ ప్రసిద్ధాకాశాది అచేతన వాచిపదఘటితములచే కారణత్వాయోగ్యేంద్రాదిచేతని విశేష ప్రసిద్ధేంద్రాదిపదఘటితములచే కారణవాక్యములను కారణత్వాన్వయయోగ్యుడను నారాయణవిశేషము నందు పర్యవసానము ప్రదర్శింపబడియున్నది. తత్త్వద్విద్యా విచారముద్వారా ముముక్షువుల ఉపాసన ఉపాసిషోపజననము నారాయణునియందే పరమపురుషార్థ ప్రాపకత్వము, పరమపురుషార్థతచే పొందదగినదియు చూపించదగినది.

అది ఎట్లనగా ఈక్షత్యధికరణముచే పరమపురుషార్థ భూతమోక్ష ప్రదత్వరూపము ప్రాపకత్వము. ఆనందమయాధికరణాంతరాధికరణత్వములచే పరమపురుషార్థముగా ప్రాప్యత్వోపయికమనవధికాతిశయానందాది కల్యాణ గుణవత్వా ప్రాకృత స్వసాధారణాకర్మకృతాతి రమణీయ దివ్యమంగళ విగ్రహవత్వ ప్రయుక్తభోగ్యతా ప్రకర్ష-

వత్వము ఆకాశాధికరణముచే అట్టి భోగ్యతా ప్రకర్షప్రయుక్తము (పరమప్రాప్యత్వము జ్యోతిరధికరణముచే నిత్యనిరతిశయ విభూతి మత్తా ప్రయుక్తభోగ్యత్వం ఇంద్రప్రాణాధికరణముచే ఇంద్రాదు-లకుకూడా నియంతృత్వరూపమగు జగదైశ్వర్యము ప్రాప్యత్వోప యుక్తముగా ప్రతిపాదింపబడినది.

అదియే ఇచట ప్రథమపాద నిర్గలితార్థము. స్వరూపరూపగుణ విభూతులచే నిరతిశయభోగ్యతచే పరమపురుషార్థతచే నారాయణుడే పొందదగినవాడు. తత్ప్రాప్త్యుపాయమును కూడా అతడే యని ముముక్షువులచే ఉపాసింపదగినవాడని తెలిసికొనదగినవాడయు తెలియుచున్నది.

ఈ ప్రకారము చిదచిద్విలక్షణ కారణసద్వారూపాయోగవ్యవచ్ఛేదపరమగు ప్రథమపాదముచే సామాన్య శబ్దఘటితములును-అర్థాంతర ప్రసిద్ధ శబ్దఘటితములును, కారణవాక్యములును యోగ-విశేషప్రతిపత్తి సాకాంక్షములును నారాయణ విశేషమునందు పర్య-వసానము ప్రదర్శింపబడినది. అన్యయోగ్యవచ్ఛేదపరమైన త్రిపాది కూడ కారణవాక్యములను నారాయణునియందు పర్యవసానము చూపించియున్నది.

అది ఎట్లనగా త్రిపాదియందును ఆయా అదికరణములలో సాధ్యవాచకపదములను ప్రయోగించక త్రిపాదియొక్క మధ్యమ పాద మధ్యమాధికరణమునందు "ఈక్షతికర్మవ్యపదేశాత్సః" అనుచోట అతడే అన్న సాధ్యవాచకపదము ప్రయోగించిన సూత్రకారుని ఈ ఆశయము స్పష్టపడుచున్నది. త్రిపాదియొక్క పూర్వోత్తరాధికరణము లందు ఇదియే అతడన్న పదము సాధ్యవాచిచే పొందదగినదని

తెలియుచున్నది. కాని ఎట్లు ఈ మధ్యమపాద మధ్యమాధికరణము అనిఅన్నట్లయినచో ఇట్లు తెలుసుకోదగును. తృతీయపాదమునందలి దేవతాధికరణాది అధికరణత్రయమునకు ప్రాసంగికముగా గర్భాధికరణముగా ఏడింటికి ప్రకృతార్థపరత్వముచే నాలుగవదైన ఈక్షతికర్మాధికరణమునకు మధ్యమత్వమని తెలియుచున్నది.

అయినప్పటికీ ద్వితీయపాదమునందు "అత ఏవ చ సబ్రహ్మ" అనేసూత్రమున బ్రహ్మయనెడు సాధ్యనిర్దేశముచే చతుర్థపాదమున వదతీతిచేన్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్" అనుచోట ప్రాజ్ఞుడనెడి సాధ్య నిర్దేశమువలన ఈక్షతికర్మాధికరణమునందున అతడే యనుదానికి ప్రతిపాదినందు సాధ్యసమర్పకత్వము అభిమతమని ఎట్లు నిశ్చయింప బడునన్నచో ఈ సమాధానము చెప్పబడుచున్నది. "అత ఏవ చ స బ్రహ్మ" అనుచోట బ్రహ్మశబ్దము "వదతీతి చేన్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్" అనుచోట ప్రాజ్ఞశబ్దమును అచటచట ప్రాకృతాక్షేపక పరిహారశేషత్వమువలన తదధికరణములకుకూడా సాధ్యసమర్పకము లేదు. మరియు ప్రతిపాదిచే అన్యయోగ్యవ్యవచ్ఛేదార్థకముచే అచట ఒకచో సాధ్యనిర్దేశకము సాధ్యనిర్దేశముచేతనే అన్యయోగ్యవ్యవచ్ఛేద సిద్ధివలన ప్రతిపాదమునందును సాధ్యనిర్దేశము ఉచితముకాదు.

అందువలననే ప్రథమపాదమునందలి అయోగ్యవ్యవచ్ఛేద పరమునందు "భేదవ్యపదేశాచ్చ" అని ఒకచోటనే సాధ్యనిర్దేశము చేయబడినది. అందువలన మధ్యమపాద మధ్యమాధికరణమునందు ఇచటనే సాధ్యనిర్దేశమునకు ఉచితమైనందునే అచటనున్న అతడు అనుపదమే సాధ్యసమర్పమని అంగీకరించుట యుక్తము.

మరియు "జన్మాదస్య యతః" అని బ్రహ్మలక్షణము చెప్పబడగా దేనివలన ఈ భూతములు పుట్టుచున్నవి? అని ఆశంకరాగా

దాని నివృత్తియందు నిర్విచికిత్స బ్రహ్మజ్ఞానానుదయముచే బ్రహ్మ శబ్దవాచ్యవ్యక్తి విశేషనిర్ధారణము అవశ్యకర్తవ్యముకాగా అది చేయక పోయినచో న్యూనతా ప్రసంగమురాగా దానిని తొలగించుటకై కారణ వాక్యములను ఒకచో విశేషమునందు పర్యవసానముయొక్క అవశ్య-వాచ్యముకాగా బ్రహ్మప్రాజ్ఞశబ్దములకు విశేషసమర్పకత్వాసంభవము కాగా విశేష సమర్పణక్షమముయొక్క ఈక్షతి కర్మాధికరణస్థానకు అతడే అనుపదమునకే త్రిపాదియందు సాధ్యసమర్పకత్వం సూత్ర-కారాభిమతమని అవశ్యం అంగీకరింపదగినది.

బ్రహ్మశబ్ద ప్రాజ్ఞశబ్దములకే విశేషసమర్పణాక్షమత్వమున్నచో సర్వనామ తచ్ఛబ్దముయొక్క వృత్తాంతమేమని శంకించరాదు. చెప్పబోవు విధముగా దానికి విశేషసమర్పకత్వ సంభవమున్నది. కావున "అత ఏవ చ స బ్రహ్మ" అనుచోట ద్వితీయపాదమునందును సర్వాధికరణములందును సాధ్యనిర్దేశమున్నది. "వదతీతిచేన్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్" అనుచోట ప్రాజ్ఞుడనెడి నాల్గవపాదమంతటా సాధ్య నిర్దేశమని ఈక్షతికర్మాధికరణ శ్రుత ప్రకాశికావిరోధమని ఈ ప్రకారము చెప్పకూడదు. ప్రసిద్ధాధికరణములందంతట ప్రకారాంతరముగా సాధ్యలాభము శ్రుత ప్రకాశికయందు చెప్పబడినందున బ్రహ్మ శబ్దమునకు సాధ్యసమర్పకత్వమువందు శ్రుతప్రకాశికా కృతియందు వైర్భర్యాభావమున్నందువలన పారాశర్య విజయమునందు ఇది స్పష్టము చేయబడినది. ఈక్షత్యధికరణమునందలి "అతడు" అను పదమే త్రిపాదియందు సాధ్యసమర్పకమని సిద్ధించినది.

ఆ అతడే అనుపదము పురుషసూక్తనారాయణానువాకసుబాలో-పనిషత్తు మొదలగు వాటిలో ప్రసిద్ధమగు నారాయణాఖ్యమగు

దేవతయే పరామర్శింపబడినది. తదధికరణవిషయవాక్యశ్రుతలింగము లచే అతనినిగూర్చియే ప్రత్యభిజ్ఞాతమగుచుండుటవలన, అతనికే పరామర్శౌచిత్యమున్నందువలన "యః పునరేతం త్రిమాత్రేణోమిత్యనేనైవాక్షరేణపరం పురుషమభిధ్యాయీత। స తేజసి సూర్యేసంపన్నో యథాపాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవంహైవ సపాప్మనా వినిర్ముక్త సామభిరున్నీయతే బ్రహ్మలోకం స ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీక్షతే॥ ఈ రెండు శ్లోకములు ఇచట గలవు.

"తిస్రోమాత్రా మృత్యుమత్యః ప్రయుక్తా
అన్యోన్యసక్తా అనవిప్రయుక్తాః।
క్రియాసు బాహ్యాభ్యన్తర మధ్యమాసు
సమ్యక్ ప్రయుక్తాసు న కమ్పతేజ్ఞః॥

ఋగ్భిరేతం యజుర్భిరంతరిక్షం
స సామభిర్యత్తత్కవయో వేదయన్తే।
తమోంకారేణైవాయనేనాన్వేతి విద్వాన్
యత్తచ్ఛాన్తమజరమమృతమభయం పరంచ॥"

అని తదధికరణ వాక్యవిషయము.

ఇచట ఈక్షణకర్మ పురుషసంబంధమువలన శ్రుతులచే పురము లందు శయనించెడి పరాత్పరత్వము ముక్తోపసృప్యత్వం శాంతత్వ మజరత్వమమృతత్వమనెడి నారాయణుడే ప్రత్యభిజ్ఞాతమగుచున్నాడు పురములో శయనించడమనునది హృదయపుండరీకోదరవర్తిత్వము అది ఎట్లనగా నారాయణానువాకమునందు నారాయణుని గూర్చి పఠింపబడినది.

యథా :-

"యచ్చ కించిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేఽపివా।
అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః" అని ఆరంభించి
పద్మకోశ ప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్
అధోనిష్ట్యా వితస్త్యాంతు నాభ్యాముపరితిష్ఠతి"
హృదయం తద్విజానీయాత్ విశ్వస్యాయతనం మహత్ అని పలికి
తస్యాః శిఖాయాః మధ్యే పరమాత్మా వ్యవస్థితః" అని యున్నది.

ఈ ప్రకారము సుబాలోపనిషత్తుయందలి సప్తమఖండమున "అంతః శరీరే నిహితో సహాయామజ ఏకోనిత్యః। యస్య పృధివీశరీరమ్ యః పృధివీ మన్తరే సంచరన్ అని ప్రారంభించి "ఏష సర్వభూతాన్త రాత్మాఽపహతపాప్మా దివ్యోదేవ ఏకోనారాయణః" అని యున్నది.

కఠవల్లులలోని తృతీయవల్లియందు

ఋతం పిబన్తౌ సుకృతస్యలోకే గుహాం ప్రవిష్టౌ పరమేరాపర్ధే ఛాయాతపౌ బ్రహ్మవిదోవదన్తి" అనెడి వాక్యముచేత రెండు ఆత్మలకు హృదయగుహావస్థితిని తెలిపి

విజ్ఞానసారధిర్యస్తు మనః ప్రగ్రహవాన్ నరః।
సోధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్"

అని ఉత్తరమంత్రముచే హృదయ గుహావస్థితమైయున్న జీవాత్మ పరమాత్మలనెడు రెండు ఆత్మలలో ఒకటి ఉపాసకుడైన ప్రాప్తాజీవుడు మరొకటి ఉపాస్యుడు పొందదగిన విష్ణువనియు స్పష్టము చేయబడినది. భగవద్గీతలందుకూడా—

"సర్వస్యచాహం హృదిసన్నివిష్టోమత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ" అని పద్మపురాణమునందలి నామనిర్వచనాధ్యాయమునందు

"పూస్సంజ్ఞేతు శరీరేఽస్మిన్ శయనాత్పురుషో హరిః।
శకారస్యషకారోఽయం వ్యత్యయేన ప్రయుజ్యతే॥"

అని ఈ ప్రకారము వేఱొకచోటకూడా చూడదగినది. అట్లే హృదయ పుండరీకోదరవర్తిత్వరూపము:చే పురిశయనము అనెడి లింగముచే ఇచట ప్రతిపాదింపబడిన పురుషుడు నారాయణుడే అని నిశ్చయింపబడుచున్నది. ఈ విధము:గా "సపాప్మనా వినిర్ముక్తః పరాత్పరం పురుషమీక్షత" అనే వాక్యముచే నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్" అనెడి ముండోపనిషత్తు తృతీయ ముండక ద్వితీయ ఖండవాక్యము స్మరింపబడుచున్నది. అచట ముక్తోపసృప్య పురుష:డు నారాయణుడని ద్వితీయముండక ప్రథమ ఖండవాక్యముద్వారా తెలియుచున్నది.

"దివ్యోహ్యమూర్తః పురుషస్సబాహ్యాభ్యన్తరోహ్యజః
అప్రాణోహ్యమనాః శుభ్రోహ్యక్షరాత్పరతః పరః।
ఏతస్మాజ్జాయతే ప్రాణోమనస్సర్వేంద్రియాణి చ
ఖం వాయుర్జోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ।
అగ్నిర్మూర్ధాచక్షుషీ చంద్ర సూర్యౌ
దిశః శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః।
వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య
పద్భ్యాం పృథివీహ్యేష సర్వభూతాన్తరాత్మా" అని మంత్ర

సందర్భముద్వారా తెలియుచున్నది.

అది ఎట్లనగా "దివ్యోహ్యమూర్తః పురుషః"అనుచోట శ్రుతులు దివ్యుడును పురుషుడును అగు అతడే ఇతడని "పరాత్పరం పురుష

ముపైతి దివ్యమ్" అని చెప్పబడిన దివ్యుడగు పురుషుడు నారాయణు డని ప్రత్యభిజ్ఞాతమగుటలో వివాదములేదు. "దివ్యోహ్యమూర్తః పురుషః" అని శ్రుతియున్నందున ఇచట పేర్కొనన్న దివ్యపురుషుడు నారాయణుడేయని తదనంతరము పఠించిన "ఏతస్మాజ్జాయతే ప్రాణః" అనెడి మంత్రముచే తెలియుచున్నది. ఈమంత్రమునకే నారాయణో పనిషత్తుయందు "ఏతస్మాత్" అనుచోట "నారాయణాత్"అనుపదమును ఘటనచేయుటచేత "నారాయణాత్ ప్రాణోజాయతే। మనస్సర్వేంద్రి-యాణి చ। ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ" అని పఠించినందున ఇచట నున్న ఏతచ్ఛబ్దార్థ నారాయణుడని స్ఫుటీ-కరించడమయినది. ఈవిధముగ "అగ్నిర్మూర్ధాచక్షుషీ చంద్రసూర్యౌ" అని తదనంతర మంత్రముచే చెప్పబడిన ద్యుమూర్ధాత్వాది విశిష్టరూప విశేషణముచేకూడా నారాయణుడే ఇతడని నిశ్చయింపబడుచున్నది. ఆ పరమాత్ముని రూపమిది.

"యస్యాగ్నిరాస్యం ద్యౌర్మూర్ధా ఖం నాభిశ్చరణౌక్షితిః।
సూర్యశ్చక్షుర్దిశః శ్రోత్రం తస్మైలోకాత్మనే నమః॥

మొదలగు స్మృతివాక్యములలో నారాయణుడే స్మరింపబడి-యున్నాడు. ఈ ప్రకారము "అగ్నిర్మూర్ధా" అను మంత్ర చతుర్థ-పాదముచే "ఏష సర్వభూతాన్తరాత్మా" అనెడి వాక్యముతోను "ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః" అను చోటనున్న ఈ సర్వభూతాన్తరాత్మ ప్రత్యభిజ్ఞానముచే ఈ పురుషుడు నారాయణుడేయని నిర్ధారింపబడుచున్నాడు. ఆ ప్రకారముగా "దివ్యోహ్యమూర్తః పురుషః"అనుమంత్రమునారాయణపరముగానున్నందున ఆఏకార్థము. "పరాత్పరం పురుషముపైతి దివ్యమ్" అనుమంత్రము కూడా నారాయణపదమే. తదేకార్థతచే "పరాత్పరుని పురమునందు

శయనించెడి పురుషుడు చూచుచున్నాడు" అను మంత్రోక్తపురుషుడు నారాయణుడేయని నిర్ణయింపబడుచున్నది. ఈవిధముగా ఉత్తర శ్లోకమునందలి "యత్తత్పదం కవయోవేదయన్త" అనువాక్యము చేతను తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః" అనెడి సుబాలోపనిషత్తు వాక్యముద్వారా ప్రత్యభిజ్ఞానుడైన విద్వాంసులచే ఎల్లపుడును చూడబడుచున్న వైష్ణవపదస్థత్వ లింగముచేకూడా ఈ పురుషుడు నారాయణుడేయని నిర్ధారింపబడుచున్నది. అట్లే "యత్త-చ్ఛాన్తమజరమమృతమభయమ్" అని పఠించియున్న శాంతత్వా-దికముకూడా నారాయణునియొక్క ప్రత్యభిజ్ఞాపకము. శాంతత్వ-మనునది అశనాయాదిరహితత్వము. ఇట్టి శాంతత్వాజరత్వామృతత్వం అపహతపాప్మత్వనిబంధమని అపహత పాప్మత్వస్మారకములగు వీటిచే అపహతపాప్మదిప్యుడైన దేవుడు నారాయణుడే యని స్మరింపబడు-చున్నది.

ఈ ప్రకారముహృదయపుండరీకోదరవర్తిత్వపరాత్పరత్వముక్తోపసృ ప్యత్వసూరిదృశ్యమానవైష్ణవపరమపదమునందలి అపహతపాప్మత్వ తత్కృత సత్యసంకల్పాదులచే ఈ విషయవాక్యములందు వ్యప-దేశింపబడిన లింగములచే నారాయణునియొక్క ప్రత్యభిజ్ఞాయమాన-ముచే సూత్రసంబంధమయిన అతడు అనుపదము పరమాత్మయందే పరామర్శకమైయున్నది. అందువలన పరాత్పరపురమునందు శయ-నించియున్న పురుషుని ఈక్షించెను అనెడి ఈక్షణకర్మచే పఠింపబడిన పురుషుడు అతడే = పురుషసూక్త నారాయణానువాకాది ప్రసిద్ధుడగు నారాయణుడు. నారాయణానువాకాదులందు తద్ధర్మముచే పఠింపబడిన పురశయనాదులకుకూడా ఇచట వ్యపదేశమున్నది. ఇచట వ్యపదిశ్య-మానములైనధర్మములచే చెప్పబడిన నారాయణుడే ఇతడని ప్రత్యభి

జ్ఞానమవడమే సూత్రార్థము. ఈ ప్రకారము ఇతడే అతడని ప్రతిపాదా ద్యధికరణము లందు సాధ్యసమర్పణచే ప్రతిపాదియందుకూడా కారణ వాక్యములతో నారాయణునియందే పర్యవసానము చూడబడినదని సిద్ధించినది.

ఇంకను విశేషముగా ఆయా అధికరణములందు ఆయా కారణ-వాక్యములచే అతనియందే పర్యవసానము వివక్షితమని ఆ సూత్రము లచే చెప్పబడిన హేతువిశేషములచే తెలియుచున్నది. అది ఎట్లనగా ప్రసిద్ధ్యధికరణమునందంతటను "సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్" అని సూత్రమున్నది. "సర్వం ఖలిద్వం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపా-సీత, సక్రతుం కుర్వీత, మనోమయః ప్రాణశరీరో భారూపాస్సత్య సంకల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వగంధస్సర్వరసస్సర్వమిదమభ్యాత్తోఽ వాక్యనాదరః" అనిఛాందోగ్యతృతీయ ప్రపాఠకచతుర్థఖండముయొక్క విషయము. ఇచట "సర్వమిదం బ్రహ్మ"యనెడి సామానాధికరణము చేత సర్వాత్మత్వముచే ప్రతిపాద్యమానమగు బ్రహ్మ జీవుడా? లేక పరమాత్మయా? అని సంశయమురాగా "సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్" అని సిద్ధాంతముచెప్పబడుచున్నది. ఇచట సర్వత్ర అని పక్షనిర్దేశము అతడు యనెడి సాధ్యవాచకము ఈక్షతికర్మ వ్యపదేశముచే అతడు అని సూత్రముచే గ్రహింపబడుచున్నది.

అట్లయినచో దాని అర్థమిది. "సర్వం ఖల్విదం బ్రహ్మ" అను చోట సర్వశబ్దనిర్దిష్టమయిన జగత్తునందు తదాత్మచే ప్రతిపాద్యమాన మగు బ్రహ్మ అతడే = నారాయణానువాకాదులయందు ప్రసిద్ధుడగు నారాయణుడే, ప్రసిద్ధోపదేశాత్ = ప్రసిద్ధముగా ఉపదేశముచేయుట వలన అతడు నారాయణుడే.

తాత్పర్యము :- "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనుచోట ఇదియంతయు బ్రహ్మయని సమానాధికరణ్యముచేత నిర్దేశింపబడిన సార్వాత్మ్య వ్యపదేశమువలన పురుషుడే అందు ప్రసిద్ధముగా ద్యోతనుడగుటవలన ఎవరియొక్క సార్వాత్మ్యము ఉపనిషత్తులలో ప్రసిద్ధమైయున్నదో అతడే ఇచట బ్రహ్మశబ్దముచే నిర్దిష్టుడని స్పష్టమగుచున్నది. ఉపనిషత్తులలో అంతట నారాయణునియందే సారాత్మ్యము ప్రసిద్ధమయినది. నారాయణానువాకమునందు "విశ్వమే వేదం పురుషః" అని ఉదాహరణగా చెప్పబడినది. ఇచటనున్న ఈపురుషుడు నారాయణుడే. పూర్వాపరవాక్యములందు అతని ఎడలనే ప్రకృత విషయమున్నందువలన ఈ పురుషుడు నారాయణుడే. ఈ ప్రకారము నారాయణోపనిషత్తునందుకూడా "నారాయణ ఏవేదం సర్వం యద్భూతం యచ్చ భవ్యమ్" అనియున్నది. అట్లే సుబాలోపనిషత్తుయందు "చక్షుశ్చ ద్రష్టవ్యం నారాయణః" అని ఆరంభించి "సర్వం నారాయణః పురుష ఏవేదం సర్వం యద్భూతం యచ్చభవ్యమ్" అని యున్నది. మహోపనిషత్తుయందుకూడా "సహస్ర శీర్షం దేవం సహస్రాక్షంవిశ్వశంభువమ్। విశ్వతః పరమం నిత్యం విశ్వం నారాయణం హరిమ్। విశ్వమే వేదం పురుషస్తద్విశ్వముపజీవతి అని యున్నది.

మరియు "సర్వం ఖల్విదం బ్రహ్మ" యని బ్రహ్మకు సార్వాత్మ్యమును చెప్పి అచట "తజ్జలాన్" అని హేతువుకూడా చెప్పబడినది. అందువలన తజ్జత్వమువలన అందు లీయమానమగుటవలన తదధీన స్థితికత్వమున్నందువలన హేతువుయొక్క సర్వమును బ్రహ్మార్థకత్వమని వాక్యార్థము పొందుచున్నది. ఈ హేతూక్తిచే ఇదంతయు బ్రహ్మయని సామానాధికరణము ఉపాదానోపాదేయ భావనిబంధ-

నము శరీరాత్మ భావనిబంధనమని తెలియుచున్నది. తదధీనస్థితి-కత్వమునకు తచ్ఛరీరత్వము పర్యవసానమైయున్నది.

జగదుపాదానత్వము నారాయణునకే చెప్పబడినది. "ఏకో హవై నారాయణ ఆసీన్న బ్రహ్మనేశానః" అనువాక్యమువలన జగ-చ్ఛరీరత్వము అతనికే చెప్పబడినది. "యస్యపృధివీశరీరమ్। యః పృథివీమంతరే సంచరణ్యం పృథివీ న వేదే" అని ఆరంభించి "ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యదేవో ఏకో నారాయణః" అని చెప్పబడినది. అట్లే జగదుపాదానత్వమునకు జగచ్ఛరీరకత్వమునకు రెండింటియందును నారాయణుడే ప్రసిద్ధుడైనందున ఉభయనిబంధనమును సార్వాత్మ్యమును ఇచట చెప్పబడినందువలన, సర్వాత్మత్వ-ముచే ఉపదిశ్యమానమగు బ్రహ్మయే నారాయణుడని తెలియుచున్నది.

అట్లయితే అచటనే ద్వితీయసూత్రము "వివక్షితగుణోపపత్తేశ్చ" అని చెప్పబడినది. వివక్షితానాం = తాత్పర్యవిషయీభూతములగు, గుణానాం = మనోమయత్వాదులకు అచటనే ఉపపత్తియున్నందువలన నారాయణుడే "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనుచోట బ్రహ్మశబ్దార్థమని సూత్రార్థము.

తాత్పర్యము: "సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలానితి శాంత ఉపాసీత" అని బ్రహ్మోపాసనము తెలిపి ఉపాస్యగుణ విధానమునకై "స క్రతుం కుర్వీత" అని ఉపాసనము తెలిపి "మనోమయః ప్రాణ శరీరో భారూపః" అనెడి వాక్యముచేత ఉపాస్యగుణములు తెలుప-బడినవి.

అచట విశుద్ధమనో గ్రాహ్యత్వార్థకమగు మనోమయుమను దానిచే భాస్వరరూపార్థమగు భారూపమను దానిచే పై గుణములు తెలుప-

బడినవి. "య ఏషోఽన్తర్హృదయ ఆకాశః తస్మిన్నయం పురుషో మనోమయః। అమృతోహిరణ్మయః" అని శ్రుతియున్నది. "న సం-దృశే తిష్ఠతిరూపమస్య న చక్షుషాపశ్యతి కశ్చనైనమ్। హృదామనీషా మనసాభిక్లృప్తోయఏనం విదురమృతాస్తే భవన్తి" అను శ్రుతియును ప్రత్యభిజ్ఞాయమానమగుచున్నది. అచట హిరణ్మయ పురుష విషయ త్వాదంతరాదిత్య విద్యావేద్యపుండరీకాక్ష విషయిణీ అని ప్రథమ శ్రుతి. రెండవది ఉత్తరనారాయణైకార్థ లక్ష్మీపతి విషయగతమయి-నది. "న సందృశే తిష్ఠతి" అనెడి మంత్రము అనంతరము పఠించు-టచే "అద్భ్యః సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టౌ" అనెడి ఉత్తర నారాయణత్వముచే ఏకసమ ప్రకరణత్వము శ్రుతిచే జ్ఞాపకము చేయ బడినది. "న సందృశేతిష్ఠతి" అను మంత్రపఠనాంతరము "అద్భ్యః సంభూతః"అనెడి అనువాకముహిరణ్యగర్భము మొదలగు అష్టర్చము కూడా చదువదగినవని దాని యర్థము.

ఇందువలన "నసందృశే తిష్ఠతి" అను వాక్యమునకు "అద్భ్యః సంభూతః" అనెడి అనువాకమునకు ఏకార్థత ప్రకరణపాఠముచే సిద్ధించినది. ఈప్రకారము ముందు చెప్పిన రీతిగా ప్రత్యభిజ్ఞాతము లైన చెప్పబడ్డ శ్రుతులచేత ఈవాక్యములకు నారాయణవిషయత్వము చెప్పబడినది. ఈవిధముగ అచట పఠించిన సత్యసంకల్పమనెడి తత్సహచరితములయిన అపహతపాప్మత్వగుణములు స్మరింపబడు చున్నవి. "అపహతపాప్మావిజరోవిమృత్యుర్విశోకోవిజిఘత్సోఽపిపాసా స్సత్యకామ సత్యసంకల్పమనెడి అపహత పాప్మత్వాదులగు సత్య-సంకల్పత్వాంతములైన గుణములుతోడనే పఠింపబడినవి. కేవలము సహపఠితత్వమాత్రముచే తదుపస్థితికాదు. సత్యసంకల్పముయొక్క

అకర్మవశ్యత్వలక్షణాపహతపాప్మత్వం అనుపపద్యమానత్వము లేకున్నను అది ఉపస్థాపించబడుచున్నది. ఆ అపహతపాప్మత్వం నారాయణాసాధారణమని దానిచేతనే ఈ నారాయణ విషయత్వము నిశ్చయింపబడుచున్నది. ఈప్రకారము ఇతడు నా అంతరాత్మ హృదయుడని అనంతరముచెప్పబడిన హృదయపుండరీకాక్షవస్థానముచేకూడా మనోమయత్వాదిగుణకుడు ఈ నారాయణుడేనని నిశ్చయింపబడుచున్నది.

అది ఈప్రకారముగా యున్నది. సర్వత్ర ప్రసిద్ధ్యధికరణముచే "సర్వం ఖల్విదం బ్రహ్మ" అని పఠింపబడిన కారణవాక్యము నారాయణునియందే పర్యవసానము ప్రదర్శింపబడినదని సిద్ధించినది. అత్త్రధికరణమునందు "ప్రకరణాత్"అనుసూత్రముచే కృత్స్నమైన కఠవల్లియొక్క పూర్ణభగవత్పరత్వము చెప్పబడినది.

"యస్య బ్రహ్మచ క్షత్రం చ ఉభే భవత ఓదనః।
మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థావేద యత్రసః॥"

అని కఠోపనిషత్తునందలి ద్వితీయవల్లి చరమమంత్రవిషయము అచట "యస్య" అనెడి యచ్ఛబ్దముచే పఠింపబడిన మోదనోపసేచనములచే యచ్ఛబ్దార్థగతమగు ఒక భోక్త కనబడుచున్నాడు. ఆభోక్త జీవుడా? లేక పరమాత్మయా? అని సంశయమురాగా ఈపై సూత్రము పరమాత్మ విష్ణువే అతడని సిద్ధాంతీకరింపబడుచున్నది. పూర్వమంత్రములందు పరమాత్మకు ప్రకృతత్వమున్నందువలన ఉత్తరమంత్రములందు అతనికి అనువృత్తియున్నందున యచ్ఛబ్దముచే నిర్దిష్టమైనవాడు విష్ణువే అని సూత్రార్థము.

తాత్పర్యము : మొదట

"తం దుర్దర్శంగూఢమను ప్రవిష్టం గుహహితం గహ్వరేష్ఠం పురాణమ్।
అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వాధీరో హర్షశోకౌజహాతి॥"

అనియు

"అశరీరం శరీరేష్వనవస్థేష్వవస్థితమ్।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరోన శోచతి॥"

"నాయమాత్మా ప్రవచనేనలభ్యో న మేధయా న బహునా శ్రుతేన।
యమేవైషవృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మావివృణుతే తనూం స్వామ్"

అని పరమాత్మ ప్రస్తుతించబడియున్నాడు.

ఉత్తరత్రకూడా

ఋతం పిబన్తౌ సుకృతస్యలోకే గుహాంప్రవిష్టౌ పరమేపరార్ధే।
ఛాయాతపౌ బ్రహ్మవిదోవదన్తి పంచాగ్నయోయే చత్రిణా చికేతాః॥"

అని పరమాత్మ అనుక్రాంతుడై యున్నాడు. తదనంతరముకూడా.

"విజ్ఞానసారధిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్॥"

అని వశీకృత శరీరేంద్రియునియొక్క ఉపాసకుని ప్రాప్యత్వముచే పరమాత్మచే చెప్పబడియున్నాడు. ఆ పరమాత్మ విష్ణువనియే స్పష్టీకృతమయినది. అందువలన తన్మధ్యపతితముకూడా నారాయణ పదమే యని తెలుచున్నది.

అంతరాధికరణమునందు "స్థానాదివ్యపదేశాచ్చేతి" అనెడి సూత్రముచే ఛాందోగ్యగత ఉపకోసలవిద్యకు నారాయణ విషయత్వము నిర్ధారింపబడినది. స్థానమ్ = స్థితి ఆదిపదముచే అమృతత్వముకూడా తీసికొనబడుచున్నది. చక్షుషి అనెడి విషయవాక్య పర్యాలోచనచే అధ్యాహార్యము. అందువలన చక్షుషిస్థిత్యమృతత్వాదులు అంతర్యామి బ్రాహ్మణమునందు పరమాత్మయగు నారాయణునియందే వ్యపదిశ్యమానములై యున్నవి. అందువలవ అక్ష్యంతరస్థుడగు అమృత పురుషుడు నారాయణుడే యని సూత్రార్థము.

దీని ఆశయమిది. "య ఏషో అక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతిహోవాచ। ఏతదమృతమేతదభయమేతద్బ్రహ్మ" అనుచోట ఎవరైతే ఈ అక్షిగతపురుషుడు అనుదానిచేతను ఏతదమృతము అను దానిచేతను "యశ్చక్షుషితిష్ఠం శ్చక్షుషోఽన్తరోయం చక్షుర్న వేద యస్యచక్షుః శరీరం యశ్చక్షురంతరోయమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృత" అని అంతర్యామి బ్రాహ్మణమునందలి పురుషుడు ఎవడైతే నేత్రమునందుంటూ ఇది అమృతమని ప్రత్యభిజ్ఞాయమగుచున్నాడో అతడు సుబాలోపనిషత్తుయొక్క ఏకార్థతచే నారాయణ విషయముగనే చెప్పబడియున్నాడు. అందువలన ఆ ఏకార్థతచే ఈ వాక్యముకూడా నారాయణాఖ్య పరమాత్మ విషయమే యని తెలుచున్నది. "సుఖ విశిష్టాభిధానాదేవ చ" అని తదధికరణ సూత్రాంతరముచే కూడా ఈ వాక్యమునకు నారాయణపర్వతము నిరూపింపబడినది. "కం బ్రహ్మ ఖం బ్రహ్మ" అనెడి పూర్వమునందుకూడా సుఖవిశిష్టుడగు బ్రహ్మకు అభిధానమున్నందున ఎవడైతే ఈ అక్షిగత పురుషుడుగా కనబడుచున్నాడో అనుచోట అక్ష్యంతరమునందున్నట్లు చెప్పబడిన పురుషుడు నారాయణుడే యని తదర్థము.

తాత్పర్యము : "కం బ్రహ్మ ఖం బ్రహ్మ"అనెడి పూర్వవాక్యము నందు ప్రస్తుతింపపడిన ఏ బ్రహ్మయితే ఉన్నాడో ఆ బ్రహ్మనే ఇచట "య ఏషో అక్షిణి పురుషో దృశ్యతే" అనుచోటకూడా యచ్ఛబ్దముతో పరామర్శింపబడియున్నాడని బ్రహ్మశబ్ద ప్రత్యభిజ్ఞానము ద్వారా తెలియుచున్నది. పూర్వవాక్యమునందును "కం ఖం"అను నీరెండును అన్యోన్యవిశేషముచే అపరిచ్ఛిన్న సుఖవిశిష్టమగు బ్రహ్మయే యని తదర్థము. ఇదియును "యద్వావ కం తదేవ ఖం యదేవ ఖం తదేవ కమితి। ప్రాణం చహాస్మై తదాకాశం చోచురితి" అని తదనంతర వాక్యముచేతనే స్పష్టీకృతమయినది. ఇచట ఆకాశవాచియైన "ఖ" శబ్దముచే ఆకాశశబ్దముచేత అపరిచ్ఛిన్నత్వ లక్షణోస్థాపనము చేసి, ఆ సుఖముయొక్క విశేషణమువలన ఆనందవిశేషలక్షణముచే అపరి-చ్ఛిన్నత్వము స్థాపనచేయు ఆకాశశబ్దముచే ఘటితమయిన "యదేష ఆకాశ ఆనందోనస్యాత్" అనెడి విద్యానందమయ విద్యావాక్యము ప్రత్యభిజ్ఞాయమానమగుచున్నది. అది ఆదిత్య మండలాంతర్వర్తి పుండరీకాక్ష విషయమని తదేకార్థతచే ఈ వాక్యమునందుకూడా అతడే పుండరీకాక్షుడగు నారాయణుడని "కం బ్రహ్మ ఖం బ్రహ్మ" అని అతడే చెప్పబడుచున్నాడనినిశ్చయింపబడినది. అందువలన అతనికే ఇచట "య ఏషో అక్షిణి పురుష" అని పరామృశ్యమానము చేయుటచే ఆ నారాయణుడే ఈ అక్ష్యంతరపురుషుడని తెలియుచున్నది.

అంతర్యామ్యధికరణమునందు అంతర్యామ్యదిదైవతాదిలోకము లందు "తద్ధర్మవ్యపదేశాత్" అనుసూత్రముచేత అంతర్యామి బ్రాహ్మ ణముయొక్క నారాయణవిషయత్వము సమర్థితమైనది. ఇచట "తద్ధర వ్యపదేశాత్" అనుచోట తచ్ఛబ్దముచే సుబాలోపనిషత్తునందు ప్రసిద్ధ

డగు నారాయణుడు పరామర్శింపబడుచున్నాడు. తస్యధర్మాః = సర్వచేతనాచేతన శరీరకత్వస్వాభావికామృతత్వాదులను వాటిని ఇచట వ్యపదేశముచేసినందున అంతర్యామి బ్రాహ్మణమునందున సర్వాంతర్యామిత్వముచేత పఠింపబడిన అంతర్యామి ఆ నారాయణుడే యని సూత్రార్థము.

తాత్పర్యము : సుబాలోపనిషత్తుయందు "యస్య పృథివీ శరీరమ్। యః పృథివీమంతరే సంచరణ్యం పృథివీ న వేద" అనెడి శ్రుతివాక్యములచేత పృథివ్యాది శరీరకత్వ పృథివ్యాది అంతరస్థితత్వ తత్తరవేద్యత్వాదులను అట్లే చెప్పబడుటచే తద్దైకార్థ్యము అంతర్యామి బ్రాహ్మణము తెలియుచున్నది. అందువలన సుబాలోపనిషత్తునందున్న పృథివ్యాది శరీరకత్వముచేత అభిహితుడైన నారాయణుడే ఈ అంతర్యామి బ్రాహ్మణమునందలి సర్వాంతర్యామిత్వముచే అభిధీయమానుడని నిశ్చయింపబడుచున్నది.

అదృశ్యత్వాది గుణకాధికరణమునందు "అదృశ్యత్వాది గుణకో ధర్మోక్తేః" అనెడి సూత్రముచే ముండకోపనిషత్తుయందు "అథ పరా యయా తదక్షరమధిగమ్యతే। యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణ మచక్షుః శ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః" అని పఠించినందువలన కారణవాక్యమునందు నారాయణ విషయత్వం ప్రదర్శితమయినది. సుబాలోపనిషత్తుయందుపఠింపబడిన నారాయణ ధర్మములు ఇచట చెప్పబడినందున అదృశ్యత్వాదిగుణకుడు నారాయణుడే యని సూత్రార్థము.

తాత్పర్యము : సుబాలోపనిషత్తుయందలి తృతీయఖండమున "అసద్వా ఇదమగ్ర ఆసీదజాతమభూతమప్రతిష్ఠితమ్"అని ఆరంభించి "అప్రాణమసుఖమ శ్రోత్రమవాగమనోఽతేజస్కమచక్షుష్కమనామగోత్రమశిరస్కమపాణిపాదమ్" మొదలగు వాటిచే అమృతములయిన అగోత్రత్వా చక్షుః శ్రోత్రత్వాపాణిపాదత్వాఽవ్యయత్వాదులను ఇచట పఠించినందున సుబాలోపనిషత్ప్రతిపన్నుడే ఈ అక్షర శబ్ద నిర్దిష్టుడని ప్రత్యభిజ్ఞాయమాన మగుచున్నది. ఈ ప్రకారము మున్ముందు "యేనాక్షరం పురుషం వేదసత్యం ప్రోవాచ తాం తత్వతో బ్రహ్మవిద్యామ్" అనెడి అక్షరశబ్దముచే పూర్వప్రకృత అదృశ్యత్వాదిగుణకమక్షరమును ప్రత్యభిజ్ఞాపకము చేయించి అతనికి పురుషత్వమును చెప్పించి—

"దివ్యోహ్యమూర్తః పురుషస్సబాహ్యాభ్యంతరోహ్యజః।
అప్రాణోహ్యమనాః శుభ్రోహ్యక్షరాత్ పరతః పరః॥

అని తదుత్తరమంత్రమున అతడు అన్న తత్పదముచే ఆ అక్షరపురుషుడే పరామర్శించి అతనికి దివ్యత్వం అజత్వం మొదలగు ధర్మములనుపదేశించి దానిచే "అంతః శరీరేనిహితో గుహాయమానుజ ఏకోనిత్య" అని "దివ్యోదేవో ఏకో నారాయణః" అనియు సుబాలోపనిషత్తునందు పఠించిన అజత్వ దివ్యత్వములును ప్రత్యభిజ్ఞావ్యముచేసి తదనంతరము—

"ఏతస్మాజ్జాయతే ప్రాణోమనస్సర్వేంద్రియాణిచ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ॥ అనియు

నారాయణాత్ప్రాణోజాయతే మనస్సర్వేన్ద్రియాణి చ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ॥"

అనియు నారాయణోపనిషన్మంత్రమునకే నారాయణపదస్థానమున ప్రక్రాంత పరామర్శకములచే తచ్ఛబ్దఘటిత పదనముచే నారాయణుడే ఈ ఏతచ్ఛబ్ద పరామృష్టుడని పూర్వసందర్భ ప్రకృతాక్షర దివ్యపురుషుడని నిశ్చయింపబడుచున్నది.

"ఈపోపన్యాసాచ్చ" అని తదధికరణీయ నారాయణ విషయత్వము ఈ వాక్యముగ ప్రదర్శితము. "అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ" అనువాక్యముచే ఈ అక్షరపురుషునియొక్క త్రైలోక్యశారీరకత్వోపన్యాసమువలన ఈ అక్షరపురుషుడు నారాయణుడే యని సూత్రార్థము. ఏ ప్రకారమైతే ఈ రూపమునకు నారాయణ గమకత్వమున్నదో అట్లే ముందుకూడ చెప్పబడినది.

వైశ్వానరాధికరణమునందు "స్మర్యమాణమనమానంస్యాత్" అనెడిసూత్రముచేత వైశ్వానరవిద్యయొక్క నారాయణవిషయత్వము వ్యవస్థాపితమైయున్నది. స్మర్యమానమ్ = అదియే ఇదని ప్రత్యభిజ్ఞాయమానము, రూపమనుమానమ్ = నారాయణత్వగమకం ఉండునని భావము.

తాత్పర్యము : "అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ" అనుచోట శ్రుత్యంతరమునందు స్వర్గము మొదలు పృథివ్యంతమువరకు నారాయణునియొక్క మూర్ధాది పాదావయతత్వముచే ఉపదిష్టమైయున్నది. వైశ్వానరవిద్యా ప్రకరణమునందుకూడా "మూర్ధైవ సుతేజా" అనెడి వైశ్వానరాత్మయొక్క ద్యుప్రభృతి పృథివ్యంతము మూర్ధాదిపాదాంతావయవత్వముచే ఉపదేశించబడినది. అందువలన ఆ రూపమే ఇదియని ప్రత్యభిజ్ఞాతమగుటచే తాదృశరూపవత్వమగు లింగముచే వైశ్వానరాత్మ నారాయణుడే యని నిశ్చయింపబడినది.

ఈ ప్రకారము శబ్దాదిభ్యోఽన్తః ప్రతిష్ఠానాచ్చ నేతిచేన్న తథాదృష్ట్యుప దేశాద సంభవాత్పురుషమపి చైనమధీయత" అనేసూత్రముచే "పురుషమపి చైన మధీయత" అనే సూత్రముచేకూడా దీనిని నారా-యణపరత్వము సిద్ధాంతము చేయబడినది. వాజసనేయియుయిన ఈ వైశ్వానరుడను పురుషని తెలుసుకొనుడని సూత్రార్థము. వాజసనేయ వైశ్వానర విద్యా ప్రకరణము నందు కూడా "సఏషోఽగ్ని ర్వైశ్వానరో యత్పురుషః" అనెడి పురుష శ్రుతిచే "సహస్రశీర్షాపురుషః" "పురుష ఏ వేదం సర్వమ్" అథపురుషోహవై నారాయణోఽకామయత" అను శ్రుతియందుండెడి పురుషశబ్ద ప్రత్యభిజ్ఞాపకముచే తత్సమానాధికరణ వైశ్వానరాత్మ యొక్క నారాయణత్వము నిశ్చయింపబడినదని తదాశయము.

పురుష శ్రుతిచే అచేతనమై అగ్నియొక్కవ్యావృత్తిని ప్రదర్శించుట కై చేతనత్వమే వైశ్వానరమనెడి ఈ సూత్రఖండముచే ప్రదర్శితమని తెలియుచున్నదన్నచో అంతమాత్రముననే ఎట్లు నారాయణత్వ సిద్ధియని చెప్పరాదు, ఒక వేళపురుష శ్రుతిచే వైశ్వాన-రుని యొక్క చేతనత్వము మాత్రమే ఇచట సాధింపదగినదైయుండ వచ్చును. అప్పుడు తదనంతర సూత్రము నందు "అతఏవనదేవతా భూతంచ" అనుదానిలో "అతఏవ" అను ఏతచ్ఛబ్దముచే పురుషశ్రుతిని పరామర్శించి దానిచే అగ్న్యభిమాన దేవతావ్యావృత్తియను సాధనా సంగతి యున్నది. దేవతయొక్క చేతనత్వానపాయమువలన, అందువలన పురుషశ్రుతిచే అగ్న్యభిమాన దేవతారూప జీవవిశేషము వలన వ్యావృత్తిని సాధించుచూ భగవంతుడగు సూత్రకర్త పురుష సూక్తనారాయణాను వాకాది ప్రత్యభిజ్ఞానమే ఇచట హేతువుచే వివక్షితమని అంగీకరింపదగినది. అందువలన నారాయణత్వమే ఈ సూత్రఖండముచే సాధింప బడినదని సిద్ధించినది.

వాస్తవముగ "పురుషమపి చైనమధీయత" అను సూత్రఖండము చే పురుషశ్రుతిచే వైశ్వానరాత్మయొక్క నారాయణత్వ సాధనమే సూత్రకారాభిమతమని పురుషశ్రుతిరూప హేతూక్తి బలముచే అవగతమగుచున్నది. పురుషశబ్దము నారాయణ వాచియే.

"పురాణ పురుషోయజ్ఞః
పురుషః పురుషోత్తమః"

అని నారాయణ పర్యాయ పదములలో నైఘంటుకోక్తి గలదు.

"పూస్సంజ్ఞేతు శరీరేఽస్మిన్
శయనాత్ పురుషోహరిః" అని

పూర్ణత్వముచే పురుషుడు విష్ణువనియు తెలియుచున్నది.

"సఏవ వాసుదేవోయం
సాక్షాత్ పురుష ఉచ్యతే" అని

భగవానితిశబ్దోయం
తథాపురుష ఇత్యపి॥

నిరుపాధీచ వర్తేతే
వాసుదేవే సనాతనే" అనియు

సర్వలోకపతి స్సాక్షాత్
పురుషః ప్రోచ్యతే హరిః॥"

"తం వినాపుండరీకాక్షం
కోఽన్యః పురుషశబ్దభాక్॥"

అనియు మహర్షులు ఘోషించినందువలన

"యథాపురుష శబ్దోఽయం
వాసుదేవేఽవతిష్ఠతే
తథాశంకర శబ్దోఽయం
మహాదేవేఽవతిష్ఠతే॥"

అను స్కాందవచనము నందు శంకర శబ్దమునకు మహాదేవైక వాచిత్వము నందు పురుషశబ్దమునకు వాసుదేవైకవాచకతలయొక్క దృష్టాంతీకరణము చేయుటవలన, పురుషసూక్త శబ్దార్థవివరణ కొరకు ప్రవృత్తమయిన "పురుషస్య హరేస్సూక్తమ్" అని శౌనకవచనము నందు పురుషశబ్దమునకు హరి శబ్దవ్యాఖ్యానమున్నందు వలన.

బ్రహ్మాకమల గర్భాభో
రుద్రః కాలాగ్ని సన్నిభః।
పురుషః పుండరీకాభో
రూపం తత్పరమాత్మనః॥

అని త్రిమూర్తులను విభజించి వర్ణకథ నావసరము నందు నారాయణ శబ్దస్థానమందు పురుషశబ్దప్రవృత్తినిమిత్తములకు హృదయ పుండరీకోదరవర్తులకు అందేసద్భావముండుటవలన ఇచట పురుషశ్రుతిరూప ప్రమాణోపన్యాసముచే నారాయణత్వమే సాధింపదలిచితిమని సుస్పష్టముగా తెలియబడుచున్నది.

అదే ఈ ప్రకారము ద్వితీయపాదము నందు ఆరు అధికరణములచే అస్పష్టజీవలింగములచే జీవపరముగా యథాశ్రుతముగ ప్రతీయమానములగు కారణవాక్యవిశేషములునారాయణుని యందేపర్యవసానము నిర్ధారణమని సిద్ధమయినది. ఇచట సర్వత్ర ప్రసిద్ధ్యధికరణముల వలన అత్త్రధికరణములచే భగవంతుని యొక్క ఉపాసకానుగ్రహ

ణమునకై హృదయాయతనము నందు సన్నిహితత్వనిరూపణచే సర్వసమాశ్రయణీయత్వోప యుక్తమగు సౌలభ్యము, అంతరాదికరణ మువలన అపరిచ్ఛిన్న ఆనందస్వరూపతచే ప్రాప్యత్వోపయుక్తము నిరతిశయభోగ్యత్వము, అంతర్యామ్యధికరణముచే స్వేతరసర్వని యంతృత్వముచే తన యొక్క నియంత్రణాభావముచే ఆశ్రితరక్షణోప యోగి వలన సమాశ్రయణీయత్వోపయుక్తము అప్రతిహతసంకల్ప త్వము, అదృశ్యత్వాది గుణకాధికరణముచే ఆశ్రితరక్షణోపయుక్తత వలన సమాశ్రయణీయత్వోపయుక్తము, సర్వజ్ఞత్వము, వైశ్వానరా ధికరణముచే స్వోపాసకుల విశ్వము నందుగల సర్వపురుషార్థప్రాపక త్వమును ఆశ్రయణీయత్వోపయుక్తమును నిరూపితమయినది.

తృతీయపాదమునందలి "ద్యుభ్వాద్యధి కరణము" నందు "ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్" అను సూత్రముచే ముండకోపనిష త్తు యొక్క భగవత్పరత్వము వ్యవస్థాపితమయినది? ఇచట "ఈక్షతి కర్మవ్యపదేశాత్సః" అనెడి సూత్రమునందలి "సః" అను సాధ్య వాచకపదము తీసికొనబడుచున్నది. అందువలన స్వశబ్దము నారా- యణా సాధారణ శబ్దము వలన "ద్యుపృథివ్యాది" ఆధారములచే పఠింపబడినవాడు నారాయణుడేయని శబ్దార్థము. తాత్పర్యము :- "యస్మిన్ ద్యౌః పృథివీచాంత రిక్షమోతం మనస్సప్రాణైశ్చ సర్వై స్తమేవైకం జానథాత్మానమన్యా వాచోవిముంచత। అమృతస్యైష- సేతుః" అనుచోట "ఏషః" యనెడి ఏతచ్ఛబ్దముచే ద్యుపృథివ్యాది ఆధారత్వముచే పూర్వప్రస్తుత ఆత్మను పరామర్శించి "అమృతస్య- సేతుః" అనిఅతనికి మోక్షప్రాపకత్వము చెప్పబడినది, సేతురివసేతుః నద్యాదిసేతువుకూల ప్రాపకము అట్లే ఈ సేతువు సంసార పతితుల యిన వారికి తత్పారభూతమోక్షప్రాపకమని అర్థము. ఈ అమృత

సేతువుచే "తమేవ విద్వాన్ అమృత ఇహ భవతినాన్యః పంథా అయ-నాయ విద్యతే" అనుస్మృతి కూడ స్మరింపబడుచున్నది, అట్లే ఈ శ్రుతి కూడా.

"యథానద్యః స్యందమానా స్సముద్రే
అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ।
తథా విద్వాన్నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥"

అనుచోట "దివ్యం పురుషమ్" అను వాక్యముచేతను "పురుష ఏవేదం సర్వమ్" అని అరంభించి "పాదోఽస్యవిశ్వాభూతాని, త్రిపాద స్యామృతం దివి" అనుచోట దివ్యుడగు పురుషుడే స్మరింపబడుచు-న్నాడు. అందువలన ద్యుపృథివ్యాద్యాధారత్వము పఠింపబడిన ఈ ఆత్మ పరమాత్మ నారాయణుడే అని తెలియుచున్నది.

భూమాధికరణము నందు-"ధర్మోపపత్తేశ్చ" అనుసూత్రముచే భూమ విద్యావేద్యుడు నారాయణుడే అనిస్పష్టీకృతమయినది. భూమ సంబంధమయిన శ్రుతులఅమృతత్వసార్వాత్మ్యాదులు ఆనారాయణత్వ ఉపపత్తికే భూమశబ్దవాచ్యుడగు నారాయణుడే యని సూత్రార్థము,

ఇచటి యభిప్రాయమిది :- భూమ విద్యా ప్రకరణము నందు భూమను ప్రస్తావించి"సఏవఅధస్తాత్స ఉపరిష్టాత్సపశ్చాత్సపురస్తాత్స దక్షిణతస్స ఉత్తరతస్సఏవేదం సర్వమ్"అని పఠింపబడుచున్నది. ఇచట అదియే ఈ సర్వము అని తచ్ఛబ్దముచే ఈ భూమాత్మను పరామర్శను చేసి, అతనికి సార్వాత్మ్యము ఉపదేశము చేయబడినది. ఈ సార్వా త్మ్యోపదేశముచే "పురుష ఏవేదం సర్వమ్" అని మొదలగు ప్రత భిజ్ఞాయమానములచే తత్ప్రతిపాద్యుడు నారాయణుడే ఈ భూమగుణ

విశిష్టసర్వాత్మయని నిర్ణయింపబడినది.

ఇది ఉదాహరణము :- "భూమా త్వేవ సుఖమ్। యో వై భూమా తత్సుఖమ్। యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా" అని భూమాత్మయొక్క అపరిచ్ఛిన్నసుఖరూపతా ప్రతిపాదనచే "రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి, యదేష ఆకాశో ఆనందో న స్యాత్" అని ఆనందమయ విద్యావాక్య ప్రత్యభిజ్ఞానముచే తదైకార్థ్యావగమముచే ఇతనికి నారాయణత్వం నిశ్చయింపబడుచున్నదని సూత్రకారాశయము తెలుసుకోదగినది.

అక్షరాధికరణమునందు "అన్యభావవ్యావృత్తేః" అనెడిసూత్రముచే "ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి, అస్థూలమనణ్వహ్రస్వ" అనెడి ఆమ్నాతాక్షర విద్యావేద్యుడు నారాయణుడని నిర్ణీతమయినది, ప్రకృతాక్షరశబ్దనిర్దిష్టుడగు పరమాత్మకు నారాయణునకంటె అన్యభావమును అన్యత్వము యొక్క వ్యావృత్తికిని వ్యావర్తనము కూడా ప్రకృతాక్షరశబ్ద వాచ్యుడగు నారాయణుడేయని సూత్రాక్షరము.

తాత్పర్యము :- గార్గి బ్రాహ్మణమునందు "తద్వా ఏతదక్షరం గార్గి అదృష్టం ద్రష్టృ, అశ్రుతం, శ్రోతృ, అమృతం మన్తృ అవిజ్ఞాతం విజ్ఞాతృ నాన్యదతోఽస్తి ద్రష్టృ, నాన్యదతోఽస్తి శ్రోతృ, నాన్యదతోఽస్తి మన్తృ, నాన్యదతోఽస్తి విజ్ఞాతృ, ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గి ఆకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి" పఠింపబడుచున్నది. ఇచట అద్రష్టదృష్ట అనుచోటఅదృష్టా ద్రష్టాఇత్యాదులకంటెవేరెవ్వడునులేడు.ద్రష్టాఅనుదానిచే ఇతనికంటె వేరొకద్రష్టఎవ్వరును లేరు అనెడి అంతర్యామి బ్రాహ్మణముయొక్క మరియు సుబాలోపనిషదైకార్థ్యముచేత నారాయణ

పరత్వమునకంటెముందే వ్యవస్థాపన చేయుటచే అంతర్యామి బ్రాహ్మణ ప్రతిపాద్యుడు నారాయణుడేయనిగార్గిబ్రాహ్మణ ప్రతి ప్రతిపాద్య అక్షరమని నిర్ణయింప బడినది.

ఉదా॥ సుబాలోపనిషత్తు తృతీయఖండము నందు "అప్రాణమ ముఖమశ్రోత్రమ వాగమనోఽతేజస్కమచక్షుష్కమనామగోత్ర-మశిరష్కను పాణిపాదమస్నిగ్ధమ లోహితమప్రమేయ మహ్రస్వమ దీర్ఘమస్థూల మనణ్యనల్పమపార మనిర్దేశ్యమనపావృత్తమప్రకాశ్య మసంవృతమనంతరమబాహ్యం నతదశ్నాతి కించన నతదశ్నాతి కశ్చనేతి" అనిపఠింపబడిన అప్రాణత్వాదులు గార్గిబ్రాహ్మణమునందు కూడ "అస్థూలమనణ్వ హ్రస్వమదీర్ఘమలోహితమస్నేహమచ్ఛాయ మతమోఽవాయనాకాశమ సంగమరస మగంధమచక్షుష్కమశ్రోత్ర మవాగమనోఽతేజస్కమ ప్రాణమ సుఖమమాత్ర మనన్తరమబాహ్యం నతదశ్నాతి కించన నతదశ్నాతి కశ్చన" అనుచోట కొంచెముపౌర్వాపర్యముచే అట్లే పఠించినందున సుబాలోపనిషత్తు నందలి అస్థూలత్వాది గుణవిశిష్టముచే ఆమ్నాతమైన నారాయణుడే అస్థూలత్వాది గుణవిశిష్టతచే ఆమ్నాయమానమగునది ఈ అక్షరమేయని ప్రత్యభి-జ్ఞాయమానమగుచున్నది, అందువలన కూడా గార్గిబ్రాహ్మణోక్తమక్షరము నారాయణుడేయని నిశ్చయింపబడుచున్నదని గమనింపద-గినది. ఈక్షతికర్మాధికరణ ప్రశ్నోపనిషత్తు యొక్క నారాయణ పరత్వ వ్యవస్థాపనే పరత్వము ఇంతకు ముందే స్పష్టీకృతమయినది.

దహరాధికరణము నందు "దహర ఉత్తరేభ్యః" "గతిభ్యాం తథాహి దృష్టం లింగంచ" అను సూత్రద్వయమువలన ఛాందోగ్యాష్టమ ప్రపాఠకము నందు ఆమ్నాతమయిన దహర విద్య నారాయణునియందే పర్యవసానము ప్రదర్శించి యున్నది. ఉత్తరేభ్యః =

ఉత్తర వాక్యపరితములగు గుణవంతమగు హేతువులవలన, "అథయ దిదమస్మిన్ దహరపురేదహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మిన్నంతర ఆకాశస్తస్మి న్యదంతరస్తదన్వేష్టవ్యమ్" అనుచోట పఠించిన దహరా-కాశ శబ్దవాచ్యుడు నారాయణుడు అని ప్రథమసూత్రార్థము.

తాత్పర్యము :- చాందోగ్యాష్టమ ప్రపాఠకమునందలి దహరవిద్యా ప్రకరణము నందు "దహరోఽస్మిన్నంతర ఆకాశః" అని దహరాకాశ మును ప్రస్తుతించి "ఏష అపహతపాప్మా విజరోర్విమృత్యుర్విశోకో విజిఘిత్సోఽపిపాసస్సత్యకామ స్సత్యసంకల్పః" అని తదుత్తర వాక్య మునందు "ఏషః' అనిఏతచ్ఛబ్దముచే ఆదహరాకాశమే పరామర్శింప బడి అతనికి ఆత్మత్వాపహత పాప్మత్వాదిగుణములు ప్రతిపాదింప-బడినవి. ఇచట "ఏషఆత్మ" అని ఆత్మశబ్ద సంకోచకా భావమువలన సర్వాంతరత్వమును పలికియున్నాడు, అందువలన సర్వాంతరా త్మత్వవాచ్యాత్మ శబ్దాపహత పాప్మశబ్ద సమభివ్యాహారముచేత "ఏషస ర్వభూతాన్తరాత్మాపహతపాప్మా" అని సుబాలోపనిషద్వాక్య ప్రత్య భిజ్ఞానముచే చెప్పబడ్డ సుబాలోపనిషద్వాక్యముచే నారాయణా సాధా రణతచే అవగతమయినసర్వభూతాంత రాత్మత్వాఽపహత పాప్మత్వాది లింగమువలన ఇతడు దహరాకాశ సుబాలోపనిషత్తు ప్రతిపన్నుడగు నారాయణుడే యని నిర్ణయింపబడుచున్నది.

ఈ ప్రకారము "యఇహ ఆత్మానమను విద్యవ్రజంత్యేతాశ్చ సత్యాన్కామాంస్తేషాం సర్వేధలోకషు కామచారోభవతి"అనిఆరంభించి "యం యం కామయతే సోఽస్యసంకల్పాదేవ సముత్తిష్టతి తేన సంపన్నో మహీయత" అనెడిచివరిప్రకృతదహ రాకాశవేదనయొక్క సత్యసంకల్పత్వాది గుణకావిర్భావ లక్షణామృతత్వ ప్రాప్తిసాధ నత్వం ప్రతిపాదించు "తమేవంవిద్వానమృత ఇహభవతి" అనుపుంసూ

క్తవాక్య ప్రత్యభిజ్ఞానమువలన కూడా ప్రస్తుత దహరాకాశుడు నారాయణుడేయని నిర్ణయింపబడుచున్నది.

అదిఎట్లనగా "హిరణ్యనిధిం నిహితమక్షేత్రజ్ఞా ఉపర్యుపరి సంచరన్తోన విందన్తిఏవమేవేమాస్సర్వాః ప్రజాః అహరహర్గచ్ఛన్త ఏతం బ్రహ్మలోకం విందన్తి అనృతేన హి ప్రత్యూఢా" యని ప్రస్తుతదహరాకాశ విషయవాక్యము నందు ప్రతిపాద్యమాన అంతరాత్మావస్థితుని ప్రకృతదహరా కశము పైని తన్నియమితములు తమజానతులగు సర్వప్రజలకు అహరహర్గతిచే ఆవాక్యము నందలి ప్రాకృత దహరాకాశ విశేషముచే బ్రహ్మలోకశబ్దము చేతను ఈదహరాకాశుడు నారాయణుడే యని నిశ్చయింపబడుచున్నది.

అదిఎట్లనగా వేరొకచోట అంతర్యామి బ్రాహ్మణము నందు అంతర్యామిత్వమున్న వానియొక్క నారాయణుని పైనితన్నియతము లయిన తెలియజాలని అహరహర్గమనము చూడబడినది అన్యత్రదర్శనములేదు. స్వయముగనే ఆ హిరణ్యనిధి దృష్టాంతావగతమయిన పరుమ పురుషార్ధ భావము యొక్క గహరాకాశము పైన తథారమైన అహరహము ప్రజలఅజానతములగతియొక్క నారాయణత్వమునందు పర్యాప్తలింగమని ద్వితీయసూత్రార్థము.

తాత్పర్యము :- అదిఎట్లనగా "హిరణ్యనిధిం నిహితమ్" అని ఉదాహృతమయినదహర విద్యాగత వాక్యముచే ఏప్రకారముకాసైతే ఒకానొక క్షేత్రమునందు నిహితమైన హిరణ్యనిధిని తక్షేత్రానభిజ్ఞములు పైని ఎల్లప్పుడు సంచరించు చున్నప్పటికి పొందబడుటలేదు. అట్లే సర్వాంతర్యామి వలన స్థితమైన ఈదహరాకాశము పైన ఎల్లప్పుడు సంచరించుచున్నప్పటికి అవి పొందుటలేదని తెలిసికొనడంలేదు అనే

అర్థముచే "యస్సర్వేషుభూతేషుతిష్ఠన్ సర్వేభ్యోభూతేభ్యోఽన్తరోఽయం సర్వాణి భూతాని నవిదుర్యస్య సర్వాణిభూతాని శరీరం యస్సర్వాణి భూతాన్యన్తరోయమయతి ఏషత ఆత్మాన్తర్యామ్యమృత" అని అంతర్యామి బ్రాహ్మణవాక్యార్థ ప్రత్యభిజ్ఞానముచే అతనికిని సుబాలోపనిషదైకార్థ్యముచే నారాయణ విషయత్వమువలన ప్రతిపాద్యుడు ఈ ఉదాహృత వాక్య ప్రతిపాద్యుడు దహరాకాశమని నిశ్చయింపబడినది.

ఉదా॥ "అదయదస్మిన్ బ్రహ్మపురే దహర పుండరీకం వేశ్మదహరోఽస్మిన్నంతర ఆకాశః" అనెడి ఉదహృతదహర విద్యావాకముచే.

"దహ్రం విపాప్మం పరవేశ్మభూతం
యత్పుండరీకం పురమధ్య సంస్థమ్।

తత్రాపి దహ్రం గగనం విశోక
స్తస్మిన్ యదన్త స్తదుపాసితవ్యమ్॥

అనెడి తైత్తిరీయ వాక్యప్రత్యభిజ్ఞానమువలనదానికి తదుత్తర నారాయణాను వాకముచే"పద్మకోశ ప్రతీకాశ" అనెడివాక్యావగతతదేకార్థతచే నారాయణ పరత్వమువలన తైత్తిరీయ దహరవిద్యావేద్యుడు నారాయణుడే ఈ దహరవిద్యాకాశుడని నిర్ణయింపదగినదని తెలుసుకోదగినది.

ప్రమితాధి కరణమునందు "శబ్దాదేవ ప్రమితః" "కమ్పనాత్" అను సూత్రద్వయముచేత కఠవల్లియొక్క

"అంగుష్ఠ మాత్రః పురుషః
మధ్యఆత్మని తిష్ఠతి।

ఈశానో భూత భవ్యస్య
న తతో విజుగుప్సతే॥"

అను సందర్భమున నారాయణత్వము ప్రదర్శితమయినది. "ఈశానో భూతభవ్యస్య" అనుశబ్దమువలెనే పఠింపబడిన పురుషుడు నారాయణుడే యని ప్రథమసూత్రార్థము. తాత్పర్యము :- "అంగుష్ఠమాత్రః" అను ఉదాహృత మంత్రమందు "ఈశానో భూతభవ్యస్య" అనిపఠింపబడుచున్నది. "తేనపతిం విశ్వస్యేతి" అను నారాయణానువాక ప్రత్యభిజ్ఞానమువలన తత్ప్రతిపాద్యుడు నారాయణుడేయనిఈ అంగుష్ఠప్రమిత మంత్ర ప్రతిపాద్య పురుషుడని నిర్ణయింపబడుచున్నది.

"యదిదం కించ జగత్సర్వం
ప్రాణ ఏజతి నిస్సృతమ్।

మహద్భయం వజ్రముద్యతం
య ఏనం విదురమృతాస్తే భవన్తి॥

భయాదస్యాగ్నిస్తపతి
భయాత్తపతిసూర్యః।

భయాదిన్ద్రశ్చవాయుశ్చ
మృత్యుర్ధావతి పంచమః॥"

అని ప్రకృత అంగుష్ఠప్రమిత విషయమంత్రమున చెప్పినందువలన ప్రకృతాంగుష్ఠప్రమిత పురుషభయముతో సమస్తప్రాణులకు కంపనాలింగముచే ఈ అంగుష్ఠ ప్రమిత పురుషుడే నారాయణుడని ద్వితీయసూత్రార్థము. ఇచటి అభిప్రాయము :- ఉదాహృత మంత్ర

ములో పెండవదానిచే "భీషాస్మాద్వాతః పవతే। భీషోదేతిసూర్యః।భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ। మృత్యుర్ధావతి పంచమః" అని తైత్తిరీయానందవల్లీవాక్య ప్రత్యభిజ్ఞానముచే ఆదిత్యమండలాన్తర్వర్తి పుండరీకాక్ష మహాపురుష విషయత్వమువలనతదైకార్థ్యముచే ఈ మంత్రము నారాయణపరమని నిశ్చయింపబడినది.

ఉదా:- "యఏతద్విదుతమృతాస్తే భవన్తీత్యనేతనమేవంవిద్వానమృత ఇహభవతి" అనెడి పురుష వాక్యప్రత్యభిజ్ఞానముచే కూడా ఈ మంత్రము నారాయణపరమే అని కూడా నిర్ణయింపబడుతున్నదని తెలిసికొనదగును.

అర్థాన్తరత్వాది వ్యపదేశాధి కరణము నందు "ఆకాశోర్థాంతరత్వాది వ్యపదేశాత్" అనెడి సూత్రముచే "ఆకాశోహవై నామరూపయోర్నిర్వహితా తేయదన్తరాతద్బ్రహ్మ తదమృతం సఆత్మా" అనుచాందోగ్యశ్రుతివలన నారాయణత్వ పరత్వము ప్రదర్శితము "నామరూపవ్యాకర్తృత్వార్థకేన నాను రూపయోర్నిర్వహితా" అను వాక్యముచే,

"సర్వాణి రూపాణి విచిత్యధీరో
నామాధికృత్వాభివదన్యదాస్తే"

అనే పురుషసూక్త వాక్యప్రత్యభిజ్ఞానముచే తదమృతంఆ ఆత్మఅనుటచే అజరము అమృతమునైన ఆత్మను ఉపాసించుము" అను సుబాలోపనిషత్తు ప్రత్యభిజ్ఞానము వలన తత్ప్రతిపాద్యుడు నారాయణుడే ఈ ఆకాశశబ్దమని సూత్రార్థముచే నిర్ణయింపబడుచున్నది, ఈ ప్రకారముగా తృతీయపాదమున్దతలి ద్యుభ్వాద్యధికరణము మొదలుఏడు అధికరణములగు స్పష్టజీవలిఙ్గములన్నే జీవపరమును ఆపాతముగా ప్రతీయమానములగు కారణవాక్యములు నారాయణుని యందే పర్యవసానము అని నిర్ధారింపబడినదన్ని సిద్ధమైనది.

ఇచట దుష్వాద్యధికరణము నందు "సఏషోన్తశ్చరతే బహుధా జాయమానః" అనువాక్యార్థనిరూపణచే దేవ తిర్యఙ్మనుష్యాదుల అవ తారముఖముచే స్వయముగా చేతనోజ్జీవన ప్రవృత్తిచే భగవంతుని యొక్క సమాశ్రయణీయత్వోపయుక్తం సూపసదత్వము భూమాధి కరణము నందు "ఏషతువాఅతివదలి" అనువాక్యార్థనిరూపణచే భగ వంతుని యొక్కపరమ పాప్యత్వోపయుక్తం స్వేతర సకల పురుషా ర్థాశయిత్వం అక్షరాధికరణమునందు "యోవాఏతదక్షరం గార్గ్యవిది త్వాదస్మిన్‌లోకే జుహోతి యజతే తపస్తప్యతే బహూని వర్ష సహస్రా న్యన్తవదేవాస్య తద్భవతి" అను వాక్యార్థనిరూపణచే భగవదుపాసనా తిరిక్తము యొక్క ముక్త్యనుపాయత్వ ఆవిష్కరణమువలన భగవ దుపాసన ప్రవృత్త్యోపయుకమును ముక్తియొక్కఅనన్యలభ్యత్వము ఈక్షతి కర్మాధికరణమునందు "పరాత్పరం పురిశయం పురుషమీక్షత" అను వాక్యార్థనిరూపణముచే రక్ష్యుడగు జీవునితోసహ తదీయశరీరా వస్థానావిష్కరణము వలన భగవంతుని సమాశ్రయణీయత్వోపయి కం రక్షావసర ప్రతీక్షత్వము, దహరాధికరణమునందు "తద్యథాహిర ణ్యనిధింనిహితమ్" అను వాక్యార్థనిరూపణముచే భగవంతునియొక్క పరమ పురుషార్థ ప్రాప్యత్వోపయికం కల్యాణగుణములచే నిరతిశయ భోగ్యత్వము, ప్రమితాధికరణమునందు "ఈశానోభూతభవ్యస్యనతతో విజుగుప్సతే" అను వాక్యార్థనిరూపణచే జుగుప్సమైన కళేబరము నందు జుగుప్సామన్తరావస్థాన కథనముచే జీవులలో భగవంతుని యొక్క నిరతిశయ వాత్సల్యము ఆశ్రయణీయత్వోపయుక్తము నిరూపితమయినది.

అనుమానికాధికరణము నందు "ఆనుమానిక మప్యేకేషా మితి చేన్న శరీరరూపక విన్యస్తగృహీతే దర్శయతిచ" అనుసూత్రముచే

కరవల్లిచే భగవత్పరత్వం వ్యవస్థాపితమైనది. కొన్ని శాఖలయందున్న వారికి

ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః।
మనసస్తు పరాబుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్పరః॥

మహతః పరమవ్యక్తమవ్యక్తాత్పురుషః పరః।
పురుషాన్న పరం కించిత్సా కాష్ఠాసా పరాగతిః॥

అను శ్రుతియందు ఆనుమానికమైన ప్రధానముకూడా కారణత్వముచే ఆమ్నాతమైనదని అనుకున్నచో అట్లుకాదు, మందు పఠింపబడిన అవ్యక్తశబ్దముచే శరీరాఖ్య వశీకార్యత్వ జ్ఞాపనముచే రథరూపక విన్యస్తమయిన రథత్వముచే రూపిత గృహీత గ్రహణము వలన అదే వశీకార్యత్వము అనంతర మంత్రమున చూపించుచున్నాడు.

"యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేత్ జ్ఞానఆత్మని।
జ్ఞానమాత్మనిమహతి నియచ్ఛేత్తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని॥"

అని సూత్రార్థము.

తాత్పర్యము :- ఈ ప్రకరణమునందు

ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ।
బుద్ధిన్తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ॥ అను

మంత్రముచే ఆత్మశరీరాదులకు రథిరథాది భావరూపణచే వారి వాటియొక్క సంసారాధ్వపారగ మనోపాయ భూత ఉపాసనోప కరణతను ప్రదర్శించి "యస్త్వవిజ్ఞానవాన్ భవతి" అనేఉపాసన నిష్పత్తికొరకు వాటియొక్క వశీకార్యతయొక్క అవశ్యకతను ప్రదర్శించి వశీకార్యత

యందు ఏది ప్రధానమో అచట ప్రయత్నా ద్యతిశయసిద్ధికై వశీ కార్యత యందు ప్రధానా ప్రధానవివేచనము 'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థాః" అనుసి మంత్రముచే చేయబడుచున్నది.

అచట ఇంద్రియములకు గుఱ్ఱముచే రూపితము చేయబడి నందున రూపితములకు శబ్దాది విషయములు వశీకార్యత యందు ప్రధానభూతములయినవి. వాటికిని ప్రగ్రహత్వముచే రూపితమగు మనస్సు ప్రధానము. దానికంటె సారధిత్వముచే రూపితమయినబుద్ధి అధ్యవసాయరూపముచే ప్రధానభూతమయినది. దానికంటెకర్త ఆత్మ రథిత్వముచే రూపితమై ప్రధానభూతమయినది. దానికంటెరథత్వముచే రూపితమయినఅవ్యక్త పరిణామభూతమగు శరీరము ప్రధానభూతము దానికంటెను సర్వాంతర్యామి సర్వప్రేరకుడు "సోధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్" అని ప్రాగుప్త సంసార భూతుడగు పురుషోత్తముడు ప్రధాన భూతమని తెలియుచున్నది. ఇంద్రియాది పురుషోత్తమ పర్యంతములువశీకార్యతయందు ఉత్తరోత్తర ప్రాధాన్యమని అనంతర "యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞః" అనే మంత్రము చేతనే ప్రదర్శించబడుచున్నది.

ఈ మంత్రమున కర్థము :- ప్రాజ్ఞః = ఉపాసనోపకరణ వశీకరణకుశలుడు. వాక్=వాక్పూర్వకములైన జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను మనసి=మనస్సునందుసంధానము చేయవలపినది,మనోనుగుణ ప్రవృత్తి విముఖులను చేయునని అర్థము. "తన్మనః ఆత్మని" అని విషయసప్తమి. ఆత్మవిషయకజ్ఞానమునందు అధ్యవసాయానుగుణ ప్రవృత్తిచేయునని సూత్రార్థము. జ్ఞానమధ్యవసాయం మహతి = వశీకార్యతచేత అధ్యవసాయమునందు కూడ పరమగు ఆత్మయందు, నియచ్ఛేత్ = ఆత్మవిషయముచేయదగుననిఅర్థము. తత్ తం ఆత్మానం

శాన్తే = స్వతః అశనాయాదిరహితమగు, ఆత్మని = పరమాత్మ యందు, నియచ్ఛేత్ = ఉంచును. పరమాత్మయందు స్వ రక్షాభార మును సమర్పించునని తెలియుచున్నది.

అట్లే "వదతీతిచేన్న ప్రాజ్ఞోహి ప్రకరణాత్" అనే సూత్రము నందుకూడా కరవల్లిచే భగవత్పరత్వము ప్రదర్శితమైయున్నది.

"అశబ్దమస్పర్శమరూపమవ్యయం
తథాఽరసం నిత్యమగంధ వచ్చ వత్
అనాద్యనన్తం. మహతః పరం ధ్రువం
నిచాయ్యతంమృత్యు ముఖాత్ ప్రముచ్యతే॥"

అనునీమంత్రసిద్ధమగు ప్రధానమును జ్ఞేయత్వముగా చెప్పు చున్నదన్నచో అట్లు కానేకాదు. ప్రాజ్ఞః = పరమాత్ముడే అచట గ్రహింపబడువానిగా చెప్పబడుచున్నాడు. దానికే ప్రకృతత్వమని సూత్రార్థము.

తా॥ "అశబ్దమస్పర్శమరూపమ్" అను మంత్రవాక్యముచే శబ్ద స్పర్శాది శూన్యావస్థావన్నమవ్యక్తం ప్రధానముగా చెప్పబడు చున్నది. దానికి గ్రాహ్యత్వమని జ్ఞేయత్వమని ఈమంత్రముచే చెప్ప బడు చున్నదన్నచో ఇది యుక్తం కాదు.

"విజ్ఞాన సారధిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోధ్వనః పరమాప్నోతి తద్విష్ణో పరమం పదమ్॥"

అను విష్ణుశబ్దముచే ప్రకృత పరమాత్మకే ఈ అర్థమున నిచా య్యత్వము, అని దీనిద్వారా జ్ఞేయత్వము చెప్పబడుచున్నది. అంతే గాని కాపిల తంత్రసిద్ధ ప్రధానము చెప్పబడుట లేదు.

చమసాధి కరణమునందు-

"జ్యోతిరుపక్రమాత్తు తథాహ్యధీయత ఏకే" అను సూత్రము చే శ్వేతాశ్వతరోపనిషత్తుయందు "అజామేకాంలోహిత శుక్లకృష్ణాంబహ్వీః ప్రజాస్సృజమానాం సరూపాః। అజోహ్యేకో జుషమాణోనుసేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యే" అను మంత్రమునకు భగవంతుని యొక్క కారణత్వపరత్వము ప్రదర్శితమయినది. ఈ మంత్రము నందు అజాశబ్దముచే జ్యోతిరుపక్రమావర బ్రహ్మభూతభగవత్కారణికమగు ప్రకృతి చెప్పబడుచున్నది. కొందరు తైత్తిరీయ శాఖకు చెందినవారు భగవత్కారణత్వముచే "ఏనామజామధీయతే" అని సూత్రార్థమును చెప్పుచున్నారు.

భావము :- తైత్తిరీయోపనిషన్నారాయణమునందు "అణోరణీయాన్మహతో మహీయానాత్మాగుహాయన్నిహితోఽస్యజన్తోః। తమక్రతుం పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదాన్మహిమాన మీశమ్" అను మంత్రముచే పరమాత్మను ప్రారంభించి "సప్తప్రాణా ప్రభవన్తితస్మాత్" అనే ప్రాణసముద్ర పర్వతాదులను తస్మాదుత్పత్త్యభిధాన ప్రకరణమునందు-

"అజామేకాం లోహిత శుక్లకృష్ణాం
బహ్వీం ప్రజా జనయన్తీ సరూపామ్।
అజోహ్యేకో జుషమాణోనుశేతే
జహాత్యేనామ్భుక్తభోగామజోఽన్యః॥

అని మంత్రము చెప్పబడుచున్నది. అది ప్రాసదాహృతశ్వేతాశ్వతర మంత్రముతో సమానము. పరమాత్మ కార్యవర్గ ప్రపంచ ప్రకరణపఠితమైన ఈ మంత్రమునందు ప్రతిపాద్యమానమగు ఈ పరమాత్మకూడా పరమాత్మకార్యముచే ప్రతిపాదించుట కిషపడు

ఙున్నదని ప్రకరణపాఠముచేఅవగతమగుచున్నది. అచటప్రక్రాంతుడగు పరమాత్మ నారాయణుడే యనియు "అణోరణీయాన్మహతో మహీయానాత్మాగుహాయాంనిహిత ఇతి"అనువాక్యముచేఅంతశ్శరీరమునందు నిహితుడగు గుహయందుండెడి అజుడొక్కడే నిత్యుడని సుబాలోపనిషత్ప్రత్యభి జ్ఞానముచే తెలియుచున్నది. అట్లేముండకోపనిషత్తు నందుకూడా

"దివ్యోహ్యమూర్తః పురుషస్సబాహ్యాభ్యన్తరోహ్యజః।
అప్రాణోహ్యమనాః శుభ్రోహ్యక్షరాత్పరతః పరః॥

అని దివ్యుడగు పురుషుని ఆరంభించి

"ఏతస్మాజ్జాయతే ప్రాణోమనస్సర్వేన్ద్రియాణిచ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ॥"

అను మంత్రముచే

"నారాయణాత్ప్రాణో జాయతే మనస్సర్వేంద్రియాణిచ।
ఖంవాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ॥"

అనునారాయణోపనిషన్మన్త్ర ప్రత్యభిజ్ఞాపకముచే ప్రక్రాంతుడగు దివ్య పురుషుడు నారాయణుడే అని స్పష్టీకరించి అతనిద్వారా ప్రపంచోత్పత్తిని పలికి ఆ ప్రకరణమునందు "సప్తప్రాణాః ప్రభవన్తి తస్మాత్" "అతస్సముద్రాగిరయశ్చ సర్వే" అను తైత్తిరీయుపఠిత మంత్ర ద్వయముచే ఈ మంత్రద్వయమునందు తదాదిశబ్ద నిర్దిష్టం జగత్కారణమగు నారాయణుడేయని స్ఫుటీకృతమయినది. అందువలన తైత్తిరీయక అజామంత్రమున ప్రతిపన్నమయిన అజము నారాయణ కార్యతచే తదాత్మికమగు ప్రకృతియనిసిద్ధించినది

అందువలన తదేకార్థ్యమువలన శ్వేతాశ్వతరోపనిషద గా మంత్రమైన కూడా అదేవిధముగు ప్రకృతి వివక్షింపబడినదని నిశ్చయింపబడు చున్నది. సంఖ్యోప సంగ్రహాధి కరణమునందు "న సంఖ్యోప సంగ్రహాదపి నానాభావాదతిరేకాచ్చ" అను సూత్రము నందలి ఇంద్రియములకును భూతములకును నారాయణాత్మకత్వము వ్యవస్థాపిత మయినది సంఖ్యోప సంగ్రహాదపి = యస్మిన్ పంచ పంచజనాః అను మంత్రమునందు "పంచ పంచ జనాః" అను దానిచే పంచ వింశతి సంఖ్యాగ్రహణమున కూడా కాపిలతన్త్రసిద తత్వములేదు. కాపిలతన్త్రసిద్ధతత్వములకంటెవిలక్షణమున్నందువలన వీటికి ఆకాశాత్మలగు అతిరిక్తము ఇచట పఠించడమే సూత్రార్థము.

తాత్పర్యము :- "యస్మిన్ పఞ్చ పఞ్చ జనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః" తమేవమన్య ఆత్మానం విద్యాత్ ; బ్రహ్మమృతోఽమృత"

అను ఈ మంత్రము నందు పంచశబ్దవిశేషిత పంచజనశబ్దములు దేని యందు ప్రతిష్ఠితములో అనెడిచోట యచ్ఛబ్దనిర్దిష్ట బ్రహ్మశ్రీతత్వ కధనముచే బ్రహ్మాత్మకత్వము ప్రతీయమానమగు చున్నది. అందువలన ఇచట కాపిల తంత్రసిద్ధ తత్వములకు ప్రత్యభిజ్ఞలేదు. అవి అబ్రహ్మాత్మకత్వముచే వాటివలన అభ్యుపగమమువలనకాని"ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షుః శ్రోత్రస్యశ్రోత్రమన్నస్యాన్నం మనసోయే మనోవిదుః" అనుతర్వాత మంత్రముచే పూర్వమంత్రము నందు పంచజన శబ్దనిర్దిష్టములు త్వగాదులగు ఇంద్రియములని తెలియు చున్నది. అచటనే ప్రాణశబ్దముచే వాయుసంబంధిస్పర్శనేంద్రియము చెప్పబడుచున్నది. "అన్నం" అనెడిఅన్నశబ్దవాచ్య పృధివీ సంబంధి ఘ్రాణేంద్రియమని చెప్పబడుచున్నది. ఆ అన్నశబ్దమూ చేతనే

"అద్యతే అనేన" అనే వ్యుత్పత్తి తంత్రముచే రసనేంద్రియము కూడా చెప్పబడుచున్నది. అవశిష్టములగు ఇంద్రియములు స్వశబ్దముచేతనే చెప్పబడుచున్నవి. ఈ ప్రకారము ఇంద్రియములు పంచజనశబ్దార్థములని నిశ్చయింపబడినప్పటికీ "చక్షుశ్చ ద్రష్టవ్యంచ నారాయణః శ్రోత్రఞ్చ శ్రోతవ్యం చ నారాయణః "అను సుబాలోపనిషత్తు సామానాధికరణ్యముచే చెప్పబడ్డ ఇంద్రియములకు నారాయణాత్మకత్వమిచట వైయధికరణ్యముచే చెప్పబడుచున్నదని తెలియుచున్నది అందువలన ఈ శ్రుతి కాపిలతంత్ర సిద్ధతత్వ ప్రతిపాదన పరకము కదని తెలియుచున్నది.

కారణత్వాధికరణము నందు "కారణత్వేనచాకాశాదిషు యథా వ్యపదిష్టోక్తేః" అను సూత్రముచేత తదేనం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామ రూపాభ్యాం వ్యాక్రియతే" అనేకారణ వాక్యములచే నారాయణ పరత్వము ప్రదర్శింపబడినది. "న సంఖ్యోప సంగ్రహాదపి" అనే పూర్వసూత్రముచే "న" అనుపదము అను షజ్యమగుచున్నది. సాంఖ్యాభిమతమగు ప్రధానము జగత్కారణముగా వేదాంతములలో ప్రతిపాదింప బడలేదు. యథావ్యపదిష్టమగు జన్మాద్యధికరణము మొదలగు అధికరణములందు ప్రతిపాదిత ప్రకారము వలననారాయణునకేఆకాశాది కారణత్వముచే చాలా సృష్టివాక్యములలో ఉక్తియున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఆనంద వల్లియందు "తస్మాద్వా ఏతస్మా దాత్మనః ఆకాశస్సంభూతః" అనెడి ఆకాశాదికారణముచే ప్రకాంతమగు ఆత్మ "తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ అన్యోన్తర ఆత్మాఽనందమయః" అని ఉపసంహారముచేయబడినది. అచట "అంతర ఆత్మా" అను "ఏష సర్వ భూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః"అని సుబాలోపనిషత్ ప్రత్యభిజ్ఞానము వలన ఆకాశాది కారణత్వముచే

చెప్పబడిన ఆత్మ నారాయణుడు అనినిర్ణయింపబడినది. అట్లే "సదేవ సోమ్యేదమగ్రఆసీత్ తదైక్షత తత్తేజోసృజత" అనువాక్యముచే ఛాందోగ్యమునందు తేజః ప్రభృతి కారణత్వముచే ప్రక్రాంతమై "సేయం దేవతా ఇమాస్తిస్రోదేవతాఅనేనజీవేనాత్మనాఽను ప్రవిశ్యనామరూపే వ్యాకరోత్" అను అనంతర వాక్యముచే "సర్వాణిరూపాణి విచిత్యధీరో నామాని కృత్వాఽభివదన్యదాస్తే" అనుపురుషసూక్తవాక్య ప్రత్యభిజ్ఞాపకముచే నారాయణుడని సమర్థింపబడినది. "అథపురుషోహవై నారాయణోఽకామయత ప్రజాస్సృజేయేతినారాయణాత్ప్రాణోజాయత"అను నారాయణోపనిషత్తు నందు సాక్షాత్తుగా నారాయణునికే జగత్కారణత్వము తెలుపబడినది, అందువలన "భూయసాం స్యాత్సబలీయస్త్వం" అను న్యాయముచే నారాయణకారణతావాది బహుశ్రుత్యనురోధము చేతను, "తద్వేదం తర్హ్యవ్యాకృత మాసీత్" అనుచోటకూడా అవ్యాకృత శబ్దముచే నామరూప విభాగశూన్యత్వరూప సూక్ష్మావస్థాపన్న ప్రధాన శరీరకుడు నారాయణుడే కారణత్వముచే ప్రతిపాదింపబడుచున్నాడు.

జగద్వాచిత్వాధికరణము నందు "జగద్వాచిత్వాత్" అను సూత్రముచేత "యోవై బాలక ఏతేషాం పురుషాణాం కర్తాయస్యవై తత్కర్మ సవై వేదితవ్యః" అను కౌషీతక వాక్యముచే నారాయణ పరత్వము ప్రదర్శితమైనది. "యస్యవా ఏతత్కర్మ" అనుచోట కర్మ శబ్దము "క్రియత ఇతి కర్మ" అను వ్యుత్పత్తిచే కార్యవాచి.కాని పుణ్యాపుణ్యరూపక కర్మవాచికాదు, అందువలన ఈ ఆదిత్యాది పురుషాదులకు ఎవరైతే కర్తయో వేయిమాటలేల సంపూర్ణ జగత్తును ఎవడు కార్యరూపముగా చేసెనో అతడు తెలిసికోదగిన వాడని శ్రుత్యర్థము. అందువలన కృత్స్న జగత్కారణత్వముచెప్పి అతని యొక్క వేదితవ్యత్వం ఇచటవిధింపబడుచున్నది. అందువలన"తమేవ విద్వాన్అమృతఇహభవతి"అనిఅమృతత్వము తెలిసికొనుటకై చెప్పబడిన మహాపురుష ప్రత్య

భిజ్ఞానముచే ఇచటతెలిసికోదగిన వాడనిచెప్పబడినవాడు నారాయణుడే అని సూత్రార్ధము.

వాక్యాన్వయాధికరణమునందు"వాక్యాన్వయాత్" "అవస్థితేరితి కాశకృత్స్నః" అను సూత్రములచేత మైత్రేయీ బ్రాహ్మణముచే నారాయణపరత్వమే వ్యవస్థాపితమైనది. ప్రాకరణిక వాక్యావయవముల పరస్పరసామంజస్య అన్వయముచే "ఆత్మావాఅరేద్రష్టవ్యః" అనుచోట ద్రష్టవ్యత్వముచే పఠింపబడిన ఆత్మ నారాయణుడే అని ప్రథమసూత్రార్థము.

తాత్పర్యము :_ "యేనాహం నామృతాస్యాం కిమహంతేన కుర్యాం యదేవ భగవాన్వేద తదేవ మేబ్రూహి" అను అమృతత్వ ప్రాప్తిఉపాయము అడుగబడగా "ఆత్మావాఅరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యోనిధిధ్యాసితవ్యః" అనువాక్యమునందు అమృతత్వసిద్ధికొరకు ద్రష్టవ్యతచే ఉపదిశ్యమానమగు ఈ ఆత్మ యద్దర్శన అమృతత్వ సాధనచే వేదాంతములందు ప్రసిద్ధుడో అతడు అని నిర్ణయింపబడు చున్నది. ఆనారాయణుడే"తమేవం విద్వానమృత ఇహభవతీత్యాదిషు" తద్వేదనమునకే అమృతత్వసాధన పఠించుటవలన. ఈ ప్రకారము ఈ ప్రకరణమునందే ఉత్తరత్ర "అస్యమహతో భూతస్య నిశ్వసిత మేతదృగ్వేదోయజుర్వేదసామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాస్సూత్రాన్యనువ్యాఖ్యానాన్యస్యైవైతాని సర్వాణి నిశ్వసితాని" అనిప్రకృతాత్మగత వాక్యముచే "తస్యైతస్య మహతో భూతస్యనిశ్వసితమేతదృగ్వేదో యజుర్వేద సామవేదఽథర్వ వేదశ్శిక్షా కల్పోవ్యాకరణంనిరుక్తంఛన్దో జ్యోతిషామయనంన్యాయో మీమాంసా ధర్మశాస్త్రాణి వ్యాఖ్యానాన్యుపవ్యాఖ్యానానీతి" అనుసుబాలో పనిషత్తు ప్రత్యభిజ్ఞానముచే తత్ప్రతిపాద్యుడు నారాయణుడే ఈ ఆత్మ యని నిశ్చయింపబడుచున్నది "స్వశరీరభూతేజీవాత్మతయాఽవస్థానా

జీవవాచినా విజ్ఞాన ఘనఏషై తేభ్యో భూతేభ్యస్సముత్థాయతా న్యేవాను వినశ్యతి"అను చోటవిజ్ఞానఘనశబ్దముచేపరమాత్మా భిధానమని ద్వితీయ సూత్రార్థము.

తాత్పర్యము :- యః ఆత్మనితిష్ఠన్నాత్మ నోన్తరోయము మా త్మానవేదయస్యాత్మాశరీరం మోక్షరమన్తరే సంచరన్య స్యాక్షరం శరీరమ్"అను వాక్యము నందు పరమాత్మ నారాయణు నకు జీవాత్మయందు అన్యతరాత్మచే అవస్థానమై జీవాత్మలకు తచ్ఛరీ రత్వ అభిధానమువలన శరీరవాచకములగు శబ్దములకు శరీరపర్యంత వాచకతచే లోకవేదములందు దృష్టత్వము వలన ఇచట జీవవాచియగు విజ్ఞానఘనశబ్దముచేతచ్ఛరీరకుడు నారాయణుడే ఇచట చెప్పబడు చున్నాడు.

ప్రకృత్యధికరణమునందు "ఆత్మకృతేః యోనిశ్చహి గీయత" అను సూత్రములచే నారాయణునకే జగన్నిమిత్త ఉపాదానత్వము వ్యవస్థాపితము స్వయముగా స్వాత్మయొక్క బహూకరణము వలన నారాయణుడే జగత్తుయొక్క అనిమిత్త ఉపాదానమని ప్రథమ సూత్రార్థము. ఆనంద వల్లియందు "సోకామయత బహుస్యాం ప్రజా యేయేతి" అను ఆనందమయాత్మను ప్రకృతముగాచేసి "అసద్వా ఇదమగ్రఆసీత్" అను అసచ్ఛబ్దముచే సూక్ష్మావస్థావిశిష్టవాచిచే ఆ ఆనందమయాత్మనే తీసుకొని "తదాత్మానం స్వయమకురుత" అని అతకినికి స్వయముగా స్వాత్మయొక్క జగద్రూపముచే బహూకరణ ప్రతిపాదనమువలన అవస్థాశ్రయమువలన ఉపాదానత్వము అవస్థా ప్రయోజక సంకల్పాశ్రయత్వము వలన నిమిత్వతము సిద్ధమని భావము.

ఇచట ఆదిత్యమండలాంతర్వర్తి పుండరీకాక్షుని యొక్కఅనన్యా నందమయ విషయశ్రుతిచే బ్రహ్మకంటె భిన్ననిమిత్తోపాదానత్వసమ ర్థనమువలన నారాయణుడే జగత్కారణమగు బ్రహ్మయని సూత్ర కారాభిప్రాయ సిద్ధము.

"యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మ యోనిమ్

తదా విద్వాన్పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్య ముపైతి"

అను శ్రుతిచే బ్రహ్మకు జగద్యోనిత్వ ప్రతిపాదనమువలన ఉపాదానము కర్తృత్వ ప్రతిపాదనమువలవ నిమిత్తత్వమును సిద్ధమని సూత్రార్థము. ఇచటకూడా రుక్మవర్ణత్వ ప్రత్యభిజ్ఞాపితముచే ఆదిత్య వర్ణమహాపురుష విషయశ్రుతిచే బ్రహ్మకు నిమిత్తోపాదానత్వవ్యవస్థా పనమువలన నారాయణుడే జగత్కారణమని సూత్రకారాభిప్రాయము స్పష్టము, అట్లేసమన్వయాధ్యాయమునందు కారణవాక్యములన్నింటికి ఆయా ప్రత్యభిజ్ఞాపక లింగములచే నారాయణుడే సమన్వయముగా ప్రదర్శించుటచే నారాయణుడే జగత్కారణత్వ లక్షణలక్షిత పరతత్వా పరాభిధానము పరంబ్రహ్మయిని శారీరక మీమాంసా ప్రణేతయగు వేదవ్యాసుని సిద్ధాంతమని సిద్ధించినది.

శ్రీ వ్యాససిద్ధాంతమార్తాండము నందు
ప్రథమపరిచ్ఛేదము
సమాప్తము.
శ్రీః

శ్రీమతే హయగ్రీవాయ నమః

వ్యాస సిద్ధాంత మార్తాండమునందు ద్వితీయపరిచ్ఛేదము॥

ప్రథమ పరిచ్ఛేదమునందు నారాయణుడే పరబ్రహ్మయని శారీరక మీమాంసాప్రణేతయగు భగవంతుడగు వేదవ్యాసుని సిద్ధాంత మనెడి ఈ అంశము ఉపపాదితమయినది. ఇప్పుడు అప్రాకృతదేశ విశేషమునందు తత్సాయుజ్యప్రాప్తియే అపునరావృత్తిలక్షణమగు మోక్షాభిధపురుషార్థము తత్సిద్ధాంతమని ఈ అంశము ప్రతిపాదింప బడుచున్నది.

శారీరక మీమాంస యందలి ఫలాధ్యాయ పాదమునందు వాగధికరణము మొదలగు నాలుగు అధికరణములచే ఇంద్రియములతో గూడిన సప్రాణమగు జీవునియొక్క ఉత్క్రాంతి ప్రకారము చెప్పి ఆసృత్యుపక్రమాధికరణమునందు బ్రహ్మవేత్త మరియు తదితరుని యొక్క గత్యుపక్రమభూతనాడీవిశేష ప్రవేశమునకు అట్టివిధమగు ఉత్క్రాంతి ప్రకారమును చెప్పి విదుషోత్క్రాంతి ప్రతిషేధశంకను పరిహరించితదోకోఽధికరణమునందు బ్రహ్మవేత్తకు మూర్ధన్యనాడి వలన నిష్క్రమణము, అబ్రహ్మవేత్తలకు వేరొకవాటిచే గమనమనెడి ఈ విశేషమును నిరూపించి తృతీయపాదమునందలి అర్చిరాద్యధికరణమునందు మూర్ధన్యనాడిచే నిష్క్రాంతునకుఅర్చిరాది మార్గముచే ప్రస్థానమును వ్యవస్థాపనము, ఆతివాహికాధికరణమునందు అర్చిరాది యొక్క అమానవస్యాతివాహికతను, వైద్యుతపరాభిధానమునకు అమానవావ్యవధానముచే బ్రహ్మప్రాపకత్వమునుచెప్పి, కార్యాకరణము నందు అర్చిరాది ప్రస్థితుడైన వానికి చతుర్ముఖలోక ప్రాప్తి పక్షప్రతిక్షేపపూర్వకమును పరంజ్యోతి శబ్దితపరమగు వాసుదేవాఖ్య

బ్రహ్మప్రాప్తిని సిద్ధాంతీకరించి చతుర్థపాదమునందు సంపద్యావిర్భావాధికరణమునందు అర్చిరాదిచే ప్రస్థితుడైన బ్రహ్మవిద్యానిష్ఠునకు పైన పరంజ్యోతి శబ్దిత ఆదిత్యవర్ణదివ్యమంగళ విగ్రహవిశేష విశిష్టవాసుదేవాఖ్య పరబ్రహ్మోప సంపత్తిచే కర్మకృత స్వరూపతిరోధాన నివృత్తిని చెప్పి, అవిభాగాధికరణమునందు తిరోధాననివృత్తిచే పరమాత్మునకు వేరేసిద్ధవిశేషణత్వరూప సాత్మ్యానుభావమును తెలిపి, బ్రాహ్మాధికరణమునందు ప్రాక్సంసారదశయందు పరమాత్మ సంకల్పముచే తిరోహితమగు అపహతపాప్మత్వాది సత్యసంకల్పత్వాన్త గుణాష్టక ఆవిర్భావమును తెలిపి, సంకల్పాధికరణమునందు ఆవిర్భూతస్వరూపుడగు ఆ ఈశ్వరునికే సంకల్ప మాత్రముచే అభిమతసర్వార్థ ప్రాప్తిని తెలిపి, జగద్వ్యాపారవర్జాధికరణమునందు సత్యసంకల్పునకు కూడా ఆజగతో సృష్ట్యాది కర్తృత్వములేదని అది పరమపురుషునికేయని, ముక్తునకు పరంబ్రహ్మసామ్యశ్రుతికూడా పరిపూర్ణబ్రహ్మానుభవరూప భోగమాత్రవిషయమని ప్రతిపాదించి "అనావృత్తిః శబ్దాత్" అను సూత్రోక్తరీతిచే పరంజ్యోతిరుపసంపద్యావిర్భూతస్వరూపునకు పరిపూర్ణ బ్రహ్మానుభవమువలన మరల ఎన్నటికిని సంసార ప్రాప్తి యుండదని ఉపసంహృతమయినది.

అందువలన ప్రకృతమండలముపైన అప్రాకృత పరమ పదాఖ్య స్థాన విశేషావస్థిత పరంజ్యోతి శబ్దవాచ్యాదిత్యవర్ణ విగ్రహ విశిష్ట వాసుదేవ ప్రాప్త్యనంతరభావిని కర్మకృత స్వరూపతిరోధాన నివృత్తి పూర్వక తత్సాయుజ్య ప్రాప్తియే అపునరావృత్తి లక్షణమోక్షశరుషార్థమని శారీమీమాంసా ప్రణేతుడగు భగవంతుడగు వేదవ్యాసుని సిద్ధాంతమని నిశ్చయింపబడుచున్నది.

అట్లయినచో చతుర్థాధ్యాయ ద్వితీయ పాదమున ఆసృత్యుపక్రమాధికరణమునందు సూత్రము "సమానాచాసృత్యుపక్రమాద

మృతత్వం చానుపోష్య" అనియున్నది. బృహదారణ్యకము నందలి షష్ఠాధ్యాయ చతుర్థపాదము నందు "యథా సర్వే ప్రముచ్యన్తే కామా యే౽స్య హృది శ్రితాః। అథ మర్త్యో౽మృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే" అను మంత్రముచే బ్రహ్మవేత్త ఇచటనే అమృతత్వబ్రహ్మప్రాప్తి ఆమ్నాతము చే బ్రహ్మవేత్తకు ఉత్క్రాంతి లేదని పూర్వపక్షము ప్రాప్తించగా ఈ సూత్రముచే సిద్ధాంతము చేయబడుచున్నది.

ఇచట ప్రకరణము వలన ఈ ఉత్క్రాంతి అసృత్యుపక్రమాత్ = అగత్యుపక్రమము వలన నాడీప్రవేశమున కంటె ముందుగ యని, సమానా = బ్రహ్మవేత్తకు తదితరునకు విశేషము లేనందున భిన్నక్రమము అవధారణార్థము. అనుపోష్య చ = అనుపోష్యైవ = దేహేంద్రియాది సంబంధము దగ్ధము చేయకుండగనే అని అర్థము. ఉపపూర్వమైన "ఉష దాహే" అను ధాతువు వలన ల్యబంతరూపము. ఏదైతే అమృతత్వమున్నదో అది శ్రుతుల యందు అమృతశబ్దముచే వివక్షింప బడినదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఛాందోగ్యమునందలి సద్విద్యాప్రకరణము నందు "అస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి సంపద్యతే మనః ప్రాణే ప్రాణస్తేజసి" అను శ్రుతిచే ఉత్క్రాంతి బ్రహ్మవిద్యానిష్ఠునకు తదితరునికిని నాడీప్రవేశము వలన ప్రాగవశిష్టమై యున్నది కఠవల్లులలో షష్ఠవల్లి యందు "శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిఃసృతైకా। తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తి" అని శ్రుతియందు బ్రహ్మవేత్తకు మూర్ధన్యనాడిచే ఊర్ధ్వోత్క్రమణశ్రవణము వలన బ్రహ్మవేత్తకు కూడా ఉత్క్రాంతి యున్నదని అచట ప్రతిషేధింపబడుచున్నది. అంతేగాని జీవునియొక్క శరీరము నుండి ఉత్క్రాంతి కాదు. అందువలన బ్రహ్మవిదునకు కూడా శరీరము నుండి ఉత్క్రాంతి కలదు.

బృహదారణ్యకము నందలి పంచమాధ్యాయ ద్వితీయ బ్రాహ్మణమున "యత్రాయం పురుషో మ్రియత ఉదస్మాత్ ప్రాణాః క్రామన్త్యాహో నేతి" అను ఆర్తభాగ ప్రశ్నమునకు "నేతి హోవాచ యాజ్ఞవల్క్యోఽత్రైవ సమవలీయన్తే స ఉచ్ఛ్వయత్యాధ్మాయత్యాధ్మాతో మృతశ్శేతే" అని ఈరూపమగు యాజ్ఞవల్క్య ప్రతివచనము నందు "నేతి హోవాచ" అను వాక్యముచేత ప్రాణములకు ఉత్క్రాంతిని ప్రతిషేధించి "స ఉచ్ఛ్వయతి" అను తదనంతర వాక్యమునందు "స" అను దానిచే దేనినుండి ఉత్క్రాంతి ప్రతిషిద్ధమైనచో దానిని పరామర్శించి అతని ఉచ్ఛ్వయనాధ్మానాదికథనమువలన వాటి యొక్క శరీర ధర్మముల వలన శరీరమునుండే ప్రాణములయొక్క ఉత్క్రాంతి అచట ప్రతిషిద్ధమైనదని స్ఫుటముగా తెలియుచున్నది. అందువలన తద్వైకార్థ్యతచే "న తస్య ప్రాణా ఉత్క్రామన్తి" అను ఉదాహృత కాణ్వశాఖ షష్ఠాధ్యాయ వాక్యమునకూడా తచ్ఛబ్దముచే పరామృష్టవిద్వత్సంబంధ ప్రాణములకు శరీరమునుండి ఉత్క్రాంతియే ప్రతిషిద్ధమగుచున్నదని ఆశ్రయించుట యుక్తము. అట్లే మాధ్యందిన శాఖయందుకూడా "న తస్మాత్ ప్రాణా ఉత్క్రామన్తి" అనుచోట ఆత్మను పరామర్శించినప్పటికి తచ్ఛబ్దముచే అభేదోపచారశరీరమునే ప్రతిపాదించి ప్రాణములకు శరీరమునుండి ఉత్క్రాంతియే ప్రతిషేధింపబడినదని తెలియను కోవలసినదిగా చెప్పదగినది పైజూపబడిన ఉపదర్శితార్తభాగప్రశ్నతత్ప్రతివచనసందర్భమునకు బ్రహ్మవిద్విషయత్వముచే బ్రహ్మవిద్విషయములలో చెప్పబడిన కాణ్వమాధ్యందిన శాఖావాక్యములకు తదేకార్థముయొక్క అనాశ్రయణీయతచే ఉక్తకాణ్వశాఖావాక్యమువలన ఉదాహృత మాధ్యందిన శాఖావాక్యముచే సమముగా ఏకార్థతాన్యాయము ఉండుటవలన. అవిదుషుని యొక్కశరీరమునుండి ఉత్క్రాంతి యొక్క అవర్జనీయతచే తత్ప్రతిషేధాయోగమున అవిద్యావిషయ ఆర్తభాగ ప్రశ్నప్రతివ-

వసమునకు కూడా ప్రాణములనుండి శరీరమునకు ఉత్క్రాంతి ప్రతి షేధ పరత్వమును అవశ్య ప్రతిషేధ పరత్వమునే అవశ్యవక్తవ్యమని అంగీకరింపదగినది.

ఆర్తభాగప్రశ్న ప్రతివచనసందర్భమునకు అబ్రహ్మవిద్విషయత్వము ఎట్లు తెలియుచున్నదని అన్నచో చెప్పబడుచున్నది. "యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి వాతం ప్రాణశ్చక్షురాత్యమ్" అను వాక్యముచే "క్వాయం తదాపురుషోభవతి" అను చివరి వాక్యముచే ఆయా ఇంద్రియాభిమానిదేవతాపక్రమణదశ యందు పురుషుడు దేనినాశ్రయించి నివసించున్నాడు అను ఆర్తభాగ ప్రశ్నాంతరమును ఉపక్షిపించి "తౌహోత్క్రమ్యమన్త్రయాంచకాతే తౌహయదూచతుః కర్మహైవతదూచతుః అథయత్ప్రశశంసతుః కర్మహైవతత్ప్రశశంసతుః పుణ్యోవై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేనేతి" అను పుణ్యపాపరూప కర్మయే తదాశ్రయము. "ఆయా కర్మాగుణముచేతనే శరీరాంతరమును పొందుడు" అను యాజ్ఞవల్క్యుని ఆర్తభాగముచేతను రహస్యముగా నిశ్చితమైనదని ప్రతిపాదించి నందువలన పుణ్యపాపరూపకర్మ పరవశవిషయమే ఈ ఆర్తభాగ ప్రశ్నతత్ప్రతివచన సందర్భము పూర్ణమని తెలియబడు చున్నది. ఈ ప్రకారము ఆర్తభాగ ప్రశ్నతత్ప్రతివచనములందుఒకచోటకూడా బ్రహ్మవిద్యా ప్రసంగాదర్శనము వలన కూడా అవిద్వద్విషయమే ఈఆర్తభాగప్రశ్న ప్రతివచన సందర్భము పూర్ణముగా కూడాతెలియ బడుచున్నది.

అదిఎట్లన ఆర్తభాగప్రశ్నలు వెదింటిలో మొదట దానిచేత గ్రహములెన్ని? ఆగ్రహములెన్ని? అనుదానివలన ఎవనిచేఈ పురుషుడు వశీకరింపబడి సంసరింపబడుచున్నాడని అడుగబడినది. గృహ్ణాంతి

ఆత్మానం స్వవశం కుర్వంతీతి గ్రహాః అట్టి గ్రహములన్ని? ఏవి? అని ప్రశ్నార్థము. "ప్రాణోవై గ్రహః" అను ఎనిమిది ఘ్రాణాదింద్రియ ముల చేతను ఆ విషయములచేతను స్వవశీకృతుడయిన ఈపురుషుడు సంసరింపబడుచున్నాడను ప్రతివచనము చెప్పబడినది.

రెండవప్రశ్నచే "యదిదంసత్యం మృత్యోరన్నం కాస్విత్ సాదేవతా యస్యాః మృత్యురన్నమ్" అను ప్రశ్నవలన ఏమృత్యువుచే ఈసర్వము నశింపబడుచున్నది? ఆమృత్యునాశకుడు ఎవరు? అని అడుగబడినది. "అగ్నిర్వైమృత్యుః సోఽపామన్నమ్"అనువాక్యముచే ఈ సర్వనాశకమువలన అగ్నిమృత్యువు, ఆ అగ్నికి జలమేనాశకమని ప్రతి వచనము చెప్పబడినది.

మూడవప్రశ్నచే "యత్రాయం పురుషో మ్రియతే ఉదస్మాత్ ప్రాణాః క్రామన్తి. ఆహోనేతి" అనుప్రశ్నచే మరణింపబడుచున్న పురుషుని నుండి ప్రాణములు బయటకు పోవుచున్నవా? లేవా? అని ప్రశ్నించడం జరిగినది. "నేతిహోవాచ యాజ్ఞవల్క్యః" అనువాక్య ముచే ప్రత్యుత్తరమీయబడినది.

చతుర్థ ప్రశ్నచే "యత్రాయం పురుషో మ్రియతే కిమేనం న జహాతి" అనువాక్యముచే మ్రియమాణం పురుషంకిం న త్యజతి? అను ప్రశ్న వేయబడినది.

"నామేతి" అనుపదముచే మ్రియమానుడగు పురుషుని నామ ధేయమును వదలుటలేదు అని ప్రత్యుత్తరము చెప్పబడినది. పంచమ ప్రశ్న ప్రతివచన ప్రకారముముందుగనే వివరించబడినది. ఈప్రశ్న తత్ప్రతివచనములందు బ్రహ్మవిద్యా ప్రసంగము కనపడుట లేదు. అందువలన "యత్రాయం పురుషోమ్రియతే ఉదస్మాత్ ప్రాణాఃక్రామ

న్త్యాహోన" అను ప్రశ్న సర్వప్రాణి విషయమయినది. అందువలన ప్రాణుల మరణదశ యందు శరీరము నందలి ప్రాణములకు అన వస్థానాసందిగ్ధతచే ఇది శరీరము నందలి ఉత్క్రాంతి తదభావ విష. యకమగు ప్రశ్న కాదు. కాని శరీరసంబంధమయిన ఉత్క్రాంతి అను త్క్రాంతి విషయమే.

ఇది ఇచట అడుగబడువాని అభిప్రాయము. ప్రాణుల యొక్క మరణదశయందు ఏ ప్రకారమైతే వృక్షమునుండి పక్షులు ఉన్నవి ఉన్నట్లు ఎగిరి పోతున్నవో అదే విధముగా ఆత్మప్రాణ ములు ఉన్నవి ఉన్నట్లు పోవుచున్నవా? లేక శరీరము నుండి వెడలి ననూ ప్రాణములు ఆత్మనుండి విడిపోవుటలేదా? మరియు ఆత్మసంశ్లి ష్టములై దానితోనే వెళ్ళిపోవుచున్నవా? యని.

ఇచటసమాధానము చెప్పబడినది. "నేతిహోవాచ యాజ్ఞవల్క్యో ఽత్రైవ సమవలీయన్తే" అని ఆత్మనుండి ప్రాణములు ఉత్క్రమణ ములగుటలేదు. ఇచట ఆత్మయందే లీనమవుచున్నవని సంశ్లిష్యము లగుచున్నవని దాని యర్థము. "స ఉచ్ఛ్వయత్యాధ్మాయత్యాధ్మానో మృతఃశేతే" అని తదనంతర వాక్యము నందు దేహాత్మనోరభేదోపచా రముచే దేహధర్మములు ఉచ్ఛూనత్వాదులు ఆత్మ యందు వ్యవహృతములనుటలో విరోధములేదు. అతఃఉదాహృతార్తభాగప్రశ్న ప్రతివచన సందర్భఅవిద్యద్విషయముచే బ్రహ్మవిద్విషయములలో ఉపదర్శితమైన కాణ్వమాధ్యందిన వాక్యములయొక్కతదైకార్థ్యముల అనాశ్రయత్వము వలన అచట కూడ శారీరమువలననే ప్రాణముల యొక్క ఉత్క్రాంతి ప్రతిషిద్ధత్వమువలన "న తస్యప్రాణా ఉత్క్ర మంతి" అనుచోట ఏకార్థ్యముచే శరీరమువలనప్రాణముల ఉత్క్రాంతి

ప్రతిషేధము కాదు. మరియు "న తస్మాత్‌ప్రాణాః ఉత్క్రామన్తి" అను సమాన ప్రకరణస్థ మధ్యందిన శాఖావాక్యైకార్థ్యముచే శరీరసంబంధముననే ప్రాణముల యొక్క ఉత్క్రాంతి ప్రతిషేధము తెలియుచున్నది.

మరియు "ప్రతిషేధాదితిచేన్న శారీరాత్" అని "స్పష్టోహ్యేకేషామ్" అనియు రెండు సూత్రములు అందు మొదటిది పూర్వపక్ష సూత్రము. రెండవది సిద్ధాంత సూత్రము. "అథాకామయమానోయోఽకామోనిష్కామ ఆప్తకామ ఆత్మకామో నతస్య ప్రాణా ఉత్క్రామన్తి" అని బ్రహ్మవేత్త యొక్క శరీరము నుండి ఉత్క్రాంతి ప్రతిషేధము వలన బ్రహ్మవిదునియొక్క ఉత్క్రాన్తియన్నచో అదికాదు. శరీర సంబంధమయిన ఆత్మవలన ప్రాణములయొక్క ఉత్క్రాన్తి అచట ప్రతిషిద్ధమైనదేకాని శరీరమువలనకాదు. ఇది ఎట్లు తెలియబడుచున్నది అన్నచో సమాన ప్రకరణమాధ్యందిన శాఖయందు "నతస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి" అనుచోట "తస్మాత్" అను తచ్ఛబ్దముచే ఆత్మకాముడగు బ్రహ్మవిదుని పరామర్శించి ఆ ప్రాణముల యొక్క ఉత్క్రాన్తి ప్రతిషేధ దర్శనముచే తదైకార్థ్యమువలన "న తస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అనుచోటకూడా "తస్య" అనేషష్ఠీవిభక్తివలన అపాదానత్వార్థకత్వ నిశ్చయమువలన బ్రహ్మవిదునకుకూడా శరీరము నుండి ఉత్క్రాన్తి యున్నదని మొదటి సూత్రము యొక్కఅర్థము.

ఈ పూర్వపక్షము నందు "స్పష్టోహ్యేకేషామ్" అనుసిద్ధాంతము పలుకబడినది. దీనితోపైతే బ్రహ్మవిదునికికూడా దేహమునుండిఉత్క్రాన్తి ఉన్నదన్నచో ప్రతిషిద్ధమైన శరీరమువలన ప్రాణముల యొక్క ఉత్క్రాన్తి యున్నదనిచెప్పబడినచో అదికాదని తెలియుచున్నది. ఎందువలననగా దేహమువలెనే ఉత్క్రాన్తి ప్రతిషేధము ఒకానొక

ఆమ్నాయమువలన తెలియుచున్నది. అట్లయినచో ఆర్తభాగప్రశ్నయందు "యత్రాయంపురుషో మ్రియతే ఉదస్మాత్ ప్రాణాః క్రామన్తి; ఆహో న" అనుచోట "నేతిహోవాచ యాజ్ఞవల్క్యః" అని ప్రాణములయొక్క ఉత్క్రాన్తినిచెప్పి ప్రాణములయొక్క అనుత్క్రాన్తియందు అమృతత్వాభావశంకను శమింపచేయుటకు "అత్రైవసమవలీయన్తే" అని ప్రాణములకు ప్రవిలయమునుచెప్పి "సః ఉచ్ఛ్వయత్యాధ్మాయత్యాధ్మాతో మృతః శేతే" అనుఅనంతర వాక్యమునందు "స" శబ్దముచే ప్రకృత ఉత్క్రాన్తి అవధిని పరామర్శించి దాని యొక్క ఉత్క్రమణాదులగు ధర్మములు చెప్పబడినవి. అవి శరీరమునకు సంభవించునే కాని ఆత్మకు కావు. అందువలన ఇచట విద్వాంసుని యొక్క శరీరమునుండే ఉత్క్రాన్తి ప్రతిషేధము స్పష్టముగా ఉపలభ్యమగుచున్నది అందువలన తదైకార్థ్యముచే "నతస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి" అన్న మాధ్యందిన శాఖయందు కూడా దేహాత్మల యొక్క అభేదోపచారముచే దేహమునుండే ఉత్క్రాన్తిని ప్రతిషేధించి అంగీకరింపదగినది.

"నతస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అనే కాణ్వశాఖ వాక్యమునందు కూడా "తస్య" అనే షష్ఠ్యుపస్థాపిత సంబంధసామాన్యమునకు విశేషాకాంక్ష ఉపకరణోపకరణీ భావసంబంధమునకు "మనోమయః ప్రాణమయశ్చక్షుర్మయః" అను వాక్యముచే ముందుగ చెప్పబడినదానిచే శ్రీఘ్రోపస్థితికత్వముచేఆసంబంధము ఇచటకూడాతీసికొనడం ఉచితము అంతేగాని "నతస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి" అనుమాధ్యందిన శాఖాగత "తస్మాత్" అను పంచమ్యుపస్థాప్యాపాదానత్వం అత్యంత విలంబితోపస్థితికత్వముచే ఆ సంబంధము ఇచట తీసికొనగూడదు. "న తస్యప్రాణా ఉత్క్రామన్తి" అను ఉత్క్రాన్తి నిషేధాపాదాన జిజ్ఞాసయందు అయితే "చక్షుషోవా మూర్ధ్నో వాన్యేభ్యోవా శరీరదేశేభ్య

అను అవిద్వద్విషయు పూర్వవాక్యోక్తమ అగు శరీరావయువము లేఅవధి త్వము చే అడ్డుపడుచున్నవి. యుక్తమే. ఇది. ప్రాప్తించిన ఉత్క్రాంతికే ప్రతిషేధము న్యాయము. అంతేగాని అప్రాప్తోత్క్రాన్తికి కాదు. శరీరావధికోత్క్రాన్తియే పొందుచున్నదికాని శారీరావధికము కాదు. దానికే పూర్వము అవిద్వద్విషయము నందు ఉపదేశించుటవలన. అందు వలన అవిద్వాంసునకు వలె విద్వాంసునకు కూడా శరీరము వలన ప్రాప్తించిన ఉత్క్రాన్తి ఇచట ప్రతిషేధింపబడుచున్నది. శరీరము వలన ఉత్క్రాన్తి ప్రతిషేధాంగీకారము నందు అప్రాప్తప్రతిషేధ ప్రసంగము అగుచున్నది.

మరియు "నతస్యప్రాణా ఉత్క్రామన్తి" అను నీవాక్యము శరీరము నుండి ఉత్క్రమణమగుచున్న శరీరసంబంధ ప్రాణముల ఉత్క్రాన్తి ప్రతిషేధపరము అయినచో అప్పుడు వాక్యము సమంజసముగా ఉండవచ్చును. అవిద్వాంసుని యొక్క శరీరోత్క్రాంతిని సవివరము గా సప్రపంచముగా తెలిపి "ఇతితు కామయమానః" అను అవిద్వాంసుని కథను పరిసమాప్తముచేసి "అథాకామయమానః" అని విద్వాంస సంబంధ కథను ప్రారంభించి అతనికి ఏప్రకారము ఉత్క్రాంతి ప్రతిపాదించునో అదేవిధముగ అప్పుడు పృథగారంభ వైయర్థ్యముచే వాక్యము అసమంజసము గును. అర్ధభాగ ప్రశ్న ప్రతివచన విరోధమును అప్పుడుదుర్నిరోధము కావచ్చును. అందు వలన విద్వాంసుని శరీరోత్క్రాంతి ప్రతిషేధపరమే ఈ వాక్యము. అందువలన విద్వాంసునియొక్క శరీరోత్క్రాంతి లేదని సూత్రార్థము వ్యాఖ్యానము సూత్రాక్షరాననుగుణత్వము వలన అది అనాదర ణీయము.

అట్లయినచో "స్పష్టోహ్యేకేషామ్" అనుచోట హి శబ్దము చేత

ఈసూత్రార్థము యొక్క పూర్వసూత్రార్థోపపాదకత్వమే సహజముగా తెలియుచున్నది. తత్ప్రతిక్షేపకత్వము కాదు. ఇది పూర్వసూత్రార్థక ప్రతిక్షేపకవివక్ష యందునుకాదు. "తు" అనికాని ప్రయోగింపబడలేదు. అట్లుకూడా ప్రయుక్తమవలేదు అందువలన హిశబ్దానను గుణముగ చెప్పబడినదీవ్యాఖ్యానము. ఈ విధముగా "ఏకేషామ్" అను సూత్రము నందలి పదము ఆనంతరమునందలి వాక్యమే స్వారసము. అంతేగాని ఆశాఖాన్తర్గత ప్రకరణాంతర్గత వాక్యము నందు స్వారసము లేదు. శాఖాన్తరస్థవాక్యవివక్షాస్థలమే ఈశాస్త్రమునందు ఏకశబ్దమునకు ప్రయోగదర్శనము ఉన్నందువలన ఉదా॥ జ్యోతిరుప క్రమాత్తు తథాహ్యధీయతఏకే। జ్యోతిష్యైకేషామసత్యన్నే। అంశోనానా వ్యపదేశాదన్యథా చాపి దాశకితవాదిత్వమధీయత ఏకే। నిర్మాతారం చైకేపుత్రాదయశ్చ। అపిచైవమేకే। కామకారేణ చైకే" అనువాక్యము లందు అంతటా ఏకశబ్దము శాఖాంతరపరముగా కనబడు చున్నది. అందువలన సూత్రమునకు పూర్వ సూత్రార్థ ప్రతిక్షేప పరముగా హిశబ్దాను గుణముగా వ్యాఖ్యానమున్నది. ఆర్తభాగ ప్రశ్న ప్రతివచన వాక్యవిషయతచే వాఖ్యానము "ఏకేషామ్" అను పదమునకు అననుగుణముగా యున్నది. అందువలన నిరుక్త వ్యాఖ్యానము సూత్రాక్షరాననుగుణమని సిద్ధమయినది.

ఈ ప్రకారము "నతస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అను విద్వద్విషయమగు వాక్యము విద్వాంసుని శరీరమునుండి ప్రాణములకు ఉత్క్రాన్తి ప్రతిషేధమా? లేక నేరుగా శరీరము నుండి ప్రాణోత్క్రమణమా? పరమా? అని సంశయమురాగా "నేతిహోవాచయాజ్ఞవల్క్యః" అను ఆర్తభాగ ప్రశ్న ప్రతివచనైకార్థ్యతచే శరీరాదుత్క్రాన్తి

ప్రతిషేధపరమని సిద్ధాంత కథనమువలన ఈ సూత్రమునకువ్యాఖ్యా
నము అనుపపన్నమయినది. ఆర్తభాగ ప్రశ్న ప్రతివచన సంద
ర్భమునకు చెప్పిన అవిద్వద్విషయమునకు ముందే లెస్సగా ఉపపా
దించుటచే విద్వద్విషయమునకు ప్రకృత విప్రతిపత్తి విషయావాక్య
మునకు అవిద్వద్విషయతద్వాక్యార్థము అనపేక్షితమయినందు వలన.
దానికిని శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధపరత్వావశ్యవక్తవ్యతను ముందు
గనే ఉపపాదితమయినందువలన ప్రకృతము విద్వద్విషమే.

ఉదాహృతఆర్తభాగప్రశ్న ప్రతివచనములలోవిద్వద్విషయమే
ఉన్నది అది అట్లుండనిమ్ముగాక.అట్లున్నప్పటికీ "నతస్మాత్ప్రాణాః
ఉత్క్రామన్తి" అనుసమాన ప్రకరణము నందున్నట్టి స్పష్టార్థ
మాధ్యందిన శాఖయొక్క ఏకార్థతే శారీరమునుండి శారీరాత్ ఉత్క్రాన్తి
ప్రతిషేధపరము "నతస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అని విప్రతిపన్న
వాక్యమని చెప్పుచున్నట్టి పూరవక్షమునుద్దేశించి ఆర్తభాగ ప్రశ్న
ప్రతివచనైకార్థ్యముచే శరీరము ఉత్క్రాన్తి ప్రతిషేధపరమేయను
సిద్ధాంతకథనము అనుపపన్నమే ఏప్రకారమైతే ఉదాహృత
ఆర్తభాగ ప్రశ్న ప్రతివచనము నందు శరీరాదుత్క్రాన్తి ప్రతి
షేధముస్పష్టమో అట్లే ఇంతకుముందు చూపించిన మాధ్యందిన శాఖా
వాక్యము నందు శారీరాదుత్క్రాంతి ప్రతిషేధపరము స్పష్టము,

ఇది ఇట్లున్నచో ఆర్తభాగ ప్రశ్న ప్రతివచనైకార్థ్యమే ఆశ్రయ
ణీయము. మాధ్యందిన శాఖావాక్యైకార్థమిచట అణుమాత్రమై
నను వినిగమనము చూపుచుండుటలేదు. అందువలన పరస్పర
విరుద్ధమగు ఈవచనములలో విరోధమును శమింపజేయుటకు
చూపించిన మాధ్యందిన శాఖావాక్యమునందు దేహాత్మలకు గల అభేదో
పచారముచే దేహమునుండి ఉత్క్రాన్తియే ప్రతిషేధింపబడుచున్నదని

తీసుకొన్నట్లయితే, ఉపదర్శిత ఆర్తభాగ ప్రశ్న ప్రతివచనవాక్యమే శరీరాత్మల యొక్క అభేదోపచారముచే శారీరాదు త్క్రాన్తియే ప్రతిషేధింపబడుచున్నదని ఎందుకు ఆశ్రయించకూడదు? అందు వలన పూర్వపక్షమునకు చెందినఉక్తి ఎంతవరకు పరిహరింపబడదో అంత వరకు ఈసిద్ధాంతము ప్రతిష్ఠింపబడదు అని చెప్పుటలో అసంగతమే ఈ వ్యాఖ్యానము.

మరి కొందరు "ఏష ఆత్మాని ష్క్రామతి చక్షుషోవా మూర్ధ్నోవా అన్యేభ్యోవా శరీరదేశేభ్యః" అను వాక్యముచే అవిద్వాంసుని యొక్క శరీరాదుత్క్రాన్తి ప్రకారము సవివరముగా తెలియజేసి "ఇతితుకామయమానః" అని విద్వాంసుని వేరుగా ప్రస్తావించి "నతస్య ప్రాణా ఉత్క్రామన్తి" అను ఈ వాక్యము ఒకవేళ విద్వాంసుని యొక్క ఉత్క్రాన్తినే పొందింపచేసినచో అప్పుడుఈ వాక్యము పృథగారంభ వైయర్థ్యముచే అసమంజసమే కావచ్చునన్నచో అది అట్లుకాదు. విద్వదవిద్వాంసుల దేహోత్క్రాన్తి సమానమైనప్పటికి ఒకనికి పునరావృత్తిఉండడము మరొకనికి పునరావృత్తి లేక పోవడము అను విశేషప్రతిపాదనమునే తిరిగిమొదలిడిచెప్ప వ్యర్థమని చెప్పుటకు అవకాశము లేనందున వెనుకచెప్పినది కుదురుచున్నది.

అచటనే "ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయమ్। తస్మాల్లోకాత్పునరేత్యస్మైలోకాయ కర్మణే॥ ఇతితు కామయమానః" అను వాక్యముచే అవిద్వాంసుడు దేశమునుండి వెళ్ళిలోకాన్తరమును పొందిఅచట కర్మఫలభోగావసానానంతరం మరల ఈలోకమునకు తిరిగివచ్చుచున్నాడు అని పలికి "అథాకామయమానః" అని విద్వాంసుని ప్రస్తుతించి "నతస్యప్రాణాన్ ఉత్క్రామన్తి బ్రహ్మైవ

సన్ బ్రహ్మాప్యేతి" అని అతనికి బ్రహ్మప్రాప్తి చెప్పబడినది. ఎందు వలననగా బ్రహ్మప్రాప్తి అపునరావృత్తిలక్షణము "బ్రహ్మలోకమభి సంపద్యతే నచపునరావర్తతే" అని శ్రుతి. అందువలన (అవిదుషనకు వలె) అవిద్వాంసునికివలె విద్వాంసునకు కూడా దేహాదుత్క్రాన్తి ప్రతిపాదనము నందు కూడా వాక్యాసామంజస్య ప్రసంగములేదు పైపెచ్చు "న తస్యప్రాణాః ఉత్క్రామన్తి" అనుచోట విద్వాంసునకు దేహాదుత్క్రాన్తి ప్రతిషేధింపబడుచున్నది అనుపక్షమే తదుత్తర వాక్యము నందున్న ఆ బ్రహ్మవిదునకే అర్చిరాదిగతి ప్రతిపాదనము వలన పూర్వాపరవిరోధప్రసంగము వలన వాక్యమునకు గొప్ప అసామంజస్యము ప్రసక్తమగుచున్నది.

అది ఎట్లన "అథాకామయమానః" అను బ్రాహ్మణముచే ప్రక్రాంతమగు "బ్రహ్మవిదునకు బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" అని బ్రహ్మప్రాప్తిని ఉపదేశించి "తదేషశ్లోకోభవతి" అని ఆరంభించి

"యథాసర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృదిశ్రితాః।
అథమర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మసమశ్నుతే॥"

అని "తద్యదాహినిర్ల్వయనీ వల్మీకే మృతా ప్రత్యస్తాశయీత్తైవమేవేదం శరీరంశేతే, అథాయమ శరీరోఽమృతః ప్రాణోబ్రహ్మైవ తేజఏవసోఽహం భగవతేసహస్రం దదామీతిహోవాచ జనకోవైదేహః" అనిపలికి మరల "తదేతే శ్లోకాభవన్తి అని ఆరంభించి

అణుః పన్థా వితతః పురాణో
మాం స్పృష్టోఽనువిత్తోమయైవ।

తేన ధీరా అపియన్తి బ్రహ్మవిదః
స్వర్గం లోకమిత ఊర్ధ్వం విముక్తాః॥

తస్మిన్ ఛుక్లముత నీలమాహుః
పిఙ్గలం హరితం లోహితంచ

ఏష పన్థా బ్రహ్మణాహానువిత్త
స్తేనైతి బ్రహ్మవిత్పుణ్యకృత్తైజసశ్చ"

అని ఉపదేశింపబడుచున్నది. ఇచట అణుః పన్థా అను వానికి అర్థము. అణుః = దుర్విజ్ఞేయుడు శ్రుత్యేకశమధిగమ్యుడు అనిఅర్థము. వితతః = ఉపనిషత్తులలో విస్తరముగా ప్రతిపాదింప బడిన, పురాణః = అనాదియగు నన్ను స్పర్శించినది. చాందోగ్యాష్టను ప్రపాఠకమునందు "తద్యథా మహాపథ ఆతత ఉభౌ గ్రామౌ గచ్ఛతీమం చాముం చైవమేవైతా ఆదిత్యస్యరశ్మయ ఉభౌలోకౌ గచ్ఛన్తీమంచాముంచఅముష్మాదాదిత్యాత్ప్రతాయన్తే తేఽముష్మిన్నాడిత్యేసృప్తాః" అని చెప్పబడిన విధముగ అర్చిరాద్యుపక్రమ భూత సుషుమ్న నాడిద్వారా ఉపాసకుడగునన్ను స్పర్శించియున్నాడు = నాచేసంబద్ధుడై యున్నాడు. మయైవానువిత్తః = నావలెనె అనుసంహితుడై యున్నాడు, ఈ మార్గము అర్చిరాదిమార్గము.

ఆ అర్చిరాది మార్గముచే ధీరులును నిగృహితేంద్రియులును బ్రహ్మవిదులు విముక్తులై చరమ దేహముచే ముక్తులైన సత్పురుషులు తదనంతరము "అథయదతఃపరోదివో జ్యోతిర్దీప్యతే విశ్వత పృష్ఠేషు సర్వతః పృష్ఠేషు అనుత్తమేత్తషూత్తమేషు" అని చెప్పబడిన విధముగ ప్రకృతి మండలమునకంటె ఊర్ధ్వముగానున్న నిరతిశయ

సుఖాత్మకమును స్వర్గలోకమును అగు భగవల్లోకమునుపొందనున్నా రని అర్థము.

ఆ అర్చిరాది మార్గమునందు శుక్లనీలాదులచేమనుష్య రూప విశిష్టమగు ఆదిత్యుడేయున్నాడనిశాస్త్రవిదులుచెప్పియుండిరి. ఇచట శుక్లం నీలం అనువాటిచే ఆదిత్యుడే చెప్పబడుచున్నాడు. "అసౌ వా ఆదిత్యః పిఙ్గల ఏషశుక్ల ఏషనీల ఏష పీత ఏష లోహితః" అని ఆరంభించి "తావదాదిత్యం గచ్ఛత్యేతద్వైలోకద్వారం విదుషామ్, నిరోధోఽవిదుషామ్అనుఛాందోగ్యోపనిషద్గ్రపాఠకము నందలి షష్ఠ ఖండము నందుపఠించుట వలన అతడుఆదిత్యుడేయని చెప్పబడు చున్నాడు.

ఇచట "శుక్లముత నీలమ్" అను వాక్యముచే తదర్థప్రత్యభి జ్ఞాపనమైనందువలన ఇట్టి ఈమార్గము అర్చిరాది మార్గమని బ్రహ్మ పరముగా అనువిత్తప్రాపకముచే సంబద్ధమయినది. హ అను అవ యము ప్రసిద్ధమును తెలుపుచున్నది. ఈ అర్చిరాదిమార్గమువలన పుణ్యముచేసుకొన్నవాడు అనేక సహస్రజన్మలలో చేసుకొన్న పుణ్య కర్మ బలముచే బ్రహ్మవేత్తయయిన బ్రహ్మవిద్యానిష్ఠుడు తేజో సంబంధమయిన పంచాగ్ని విద్యానిష్ఠుడును బ్రహ్మను పొందుచు న్నాడని అర్థము. ఇచట తైజస శబ్దముచే పంచాగ్ని విద్యానిష్ఠుడే గ్రహింపబడుచున్నాడు.

పంచాగ్ని విద్యాప్రకరణము నందు "తద్య ఇత్థం యేచేమేఽ రణ్యేశ్రద్ధాంతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్తి" అనిపఠించినందు వలన. ఈ రెండు మార్గములకు జ్ఞానమార్గపరము అను వ్యాఖ్యానము

మరలతీసికొనకూడదు. జ్ఞానమార్గపరత్వమగు ద్వితీయ మంత్రము నందు "తస్మిన్ శుక్లమ్" అను వాక్యమును అనన్వయపరిసంగము వలన తత్వజ్ఞానమునందు శుక్లనీలాదివర్ణముల అన్వయము అసంభవ కాదుకదా. ముముక్షువులకు విప్రతిపత్తి ప్రదర్శనమిది. అందువలన ఆ మోక్షమార్గము నందలి కొందరు ముముక్షువులగు యోగులు శుక్లమును శుక్లవర్ణవిశిష్టమగు నాడియని చెప్పియుండిరి. మఱికొందరు నీలమును నీలవర్ణమగు నాడియని విప్రత్తిపత్తిప్రకారము పూర్వార్ధముచేత చెప్పబడుచున్నది. లేకపోయినచో శుక్లం నీలం అను వాక్యముచేఆదిత్యుడేచెప్పబడును. అతడే మోక్షద్వారమన్న విప్రతిపత్తి పూర్వార్ధమునందున్న సుషుమ్న మొదలగు శుద్ధనీలపీతాది రూపములు మోక్షసాధన మార్గములు కావు వాటికి సంసారప్రాపకత్వముండుట వలన. ఆదిత్యుడుకూడా మోక్షసాధన మార్గము కాడు. అతనికి చతుర్ముఖలోక ప్రాప్తియుండుటవలన మరియు ఈ సర్వకామమునకు జ్ఞానమువలన నాశనముకలుగగా గమనానుపపత్తి యందు ఇచటనే ప్రత్యగాత్మయందు కార్యకారణములకు ఏకీభావమున్నది. ఈదారికి మోక్షమార్గము అను అర్థవర్ణనముకూడా మరల అనుచితము. పూర్వమన్త్రము తత్వజ్ఞాన పరత్వముచే ఇతరులచే వ్యాఖ్యానింపబడినందున ఈ మంత్రమునందు "తస్మిన్" అనుదానిచే అజ్ఞానరూపమార్గము పరామర్శింపబడినందు వలన అచట నాడులకు ఆదిత్యునకు సద్భావము ఎవరిచేనైనా అభిధానముచూపుటకుఅసంభవమైనందు వలన "తస్మిన్ శుక్లమ్" అనుదానికి అనన్వయము దుష్పరిహారమగుచున్నది.

అందు వలన "తస్మిన్ శుక్లమ్" అను దానికి అన్వయోపపత్తి

యగు పూర్వమంత్రము నందు "అణుః పన్థా" అను వాక్యముచే అర్చి రాదిమార్గము ప్రతిపాదింపబడినదని తెలుసుకోదగినది. అట్లే అసత్యర్చిరాది మార్గమునందు ఆదిత్యావస్థానముయొక్క అనే శ్రుతి స్మృతుల సిద్ధిచే "తస్మిన్ శుక్లమితినీలమ్" అనుచోట "శుక్లం నీలమ్" అనుపూర్వోక్త రీతిచే ఆదిత్యోపస్థాపన సంభవము వలన అన్వయానుపపత్తి అవకాశమున్నది. ఈ ప్రకారము "అణుః పన్థాః" అను వాక్యముచే బ్రహ్మవిదునకు అర్చిరాదిమార్గమును ప్రస్తావించి "తస్మిన్ శుక్లమ్" అను వాక్యముచే అర్చిరాదిమార్గమును ఆదిత్యాధిష్ఠితత్వ రూపచిహ్నమును చెప్పి "ఏషఃపన్థాః" అనువాక్యముచే బ్రహ్మవిదులకు అర్చిరాదిమార్గమేగతియని పూర్వప్రస్తుతోపసంహారమును చెప్పుట సుసంగతముగానున్నదిది.

దీనిచే "తస్మిన్ శుక్లమ్" అనుపూర్వార్థముచే సుషుమ్నానాడి లేక ఆదిత్యుడేమోక్షద్వారమని వాదించువారికి విప్రతిపత్తిని చూపించి "ఏషఃపన్థాః" అను ఉత్తరార్థముచే సుషుమ్నకు సంసార ప్రాపకత్వమున్నందువలన మోక్షసాధనముకాదని ఆదిత్యునకు కూడా చతుర్ముఖ లోక ప్రాపకత్వమున్నందువలన మోక్షసాధకుడుకాడుఅని తెలియుచున్నది. జ్ఞాన మార్గమే మోక్షసాధనమని చెప్పెడి అర్థవర్ణనము నిరస్తమైనది. "అణుఃపన్థా" అను వాక్యమునందు అర్చిరాదిమార్గమునకు ప్రక్రాన్తమున్నందున "ఏషపన్థాః" అనెడుదానిచే దానికే చక్కగా ఉపపాదన చేసినందువలన ఆదిత్యాధిష్ఠితమైన వానికి అర్చిరాది మార్గరూపతచే అపునరావృత్తి లక్షణమోక్షమార్గము బహుశ్రుతిస్మృతి సిద్ధత్వముచే ఆదిత్యాధిష్ఠిత మార్గముగలవానికి మోక్ష మార్గతావాది పక్షము గలవానికి పూర్వపక్ష వాదికి అత్యంతానుచితత్వము ఉండుట వలన ఇది పొసగుటలేదు.

అర్చిరాదిగతునకు అపునరావృత్తి హేతుత్వంఅన్ని శ్రుతిస్మృతులలో పఠింపబడుచున్నది. ఉదా॥ ఛాందోగ్యచతుర్థ ప్రపాఠకమునందలి పంచదశఖండము నందు "అర్చిషమేవాభిసంభవన్త్యర్చిషోఽ అహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణ పక్షాద్యాన్షడుదఙ్ఞేతి మాసాంస్తాన్మాసేభ్యః సంవత్సరంసంవత్సరాదాదిత్యమాదిత్యాచ్చంద్రమసంచంద్రమసోవిద్యుతంతత్పురుషోఽమానవః స ఏనాన్ బ్రహ్మగమయత్యేష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే" ఇతి.

బృహదారణ్యకము నందలిషష్ఠమాధ్యాయ ద్వితీయ బ్రాహ్మణమునందు "తేర్చిషమభిసంభవన్తి" అనిఆరంభించి "పురుషోఅమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి, తేషు బ్రహ్మలోకేషు పరాః పరావతో వసన్తి తేషాంనపునరావృత్తిః" అనిఉన్నది. ప్రశ్నోపనిషత్తు ప్రథమ ప్రశ్నయందు "అథోత్తరేణతపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాత్మాన మన్విష్యాదిత్యమభిజయన్తే, ఏతద్వై ప్రాణానామాయతనమేతదమృతమేతదభయమేతత్ నారాయణమేతస్మాన్న పునరావర్తతే ఇత్యేష నిరోధః" అని తపసా = కాయకష్టముచే బ్రహ్మచర్యేణ = ఇంద్రియజయముచేత, శ్రద్ధయా = ఆస్తిక్యబుద్ధిచే, విద్యయా = జ్ఞానయోగముచే, ఆత్మానం = పరమాత్మను అన్వేషించడమను ఉపాయమునకు, ఉత్తరేణ = దేవయాన మార్గముచే అర్చిరాది మార్గస్థుడగు ఆదిత్యునిపొందుచున్నారు. ఈ ఆత్మనుఅన్వేషించుడనెడి ప్రస్తుత ఆత్మఆయతనం అనెడివాటిని అనుసరించుచున్నదనెడి దానిచే నపుంసకనిర్దేశము చేయుబడినది. ప్రాణములకు ప్రాణములను ధరించిన వారికి ఆయతనము ఆధారభూతుడు. నిత్యనిర్వికారుడు

పరాయణము. పరమ ప్రాప్య భూతుడు. ఈ పరమాత్మకు ల్యబ్లోపము నందు పంచమీ. అర్చిరాది మార్గమున పరమాత్మను పొందిఅటనుండి మరలి రాకుండెదని శ్రుత్యర్థము.

భగవద్గీత అందునుకూడా.

శుక్లకృష్ణేగతీహ్యేతే జగతః శాశ్వతే మతే।
ఏకయా యాత్యనావృత్తిమన్యయావర్తతేపునః॥

అనియున్నది.

అందు వలన "అణుః పన్థాః' అనెడి మంత్ర ద్వయముచే పూర్వ ప్రస్తుతాధికారికి అర్చిరాదిగతియే విధింపబడుచున్నది. అందు వలన "నతస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అను పూర్వవాక్యము వలన విద్వాంసుని శరీరము నుండి ప్రాణోత్క్రాన్తి ప్రతిషేధ పరత్వ మఃగాగా అతనికి అర్చిరాదిగతి ప్రతిపాదక దర్శితోత్తరమంత్రద్వయ విరోధప్రసంగము దుష్పరిహారము. "నతస్య ప్రాణాఉత్క్రామన్తి" అనుచోట విద్వాంసుని శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పరత్వము కేవల ముదాహృతోత్తర మంత్రద్వయ విరోధము మరియు బ్రహ్మవిదుడే ఉత్క్రాన్తి లోకాంతర విరోధమును కాదు.

అది ఎట్లన్నచో కఠోపనిషత్తు యొక్క షష్ఠవల్లి యందు.

శతం చైకా చహృదయస్య నాడ్య
స్తాసాం మూర్ధానమభి నిఃసృతైకా।
తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి
విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తి॥

అని యున్నది. ప్రశ్నోపనిషత్తు నందలి పంచమ ప్రశ్న యందు "యపునరేతం త్రిమాత్రేణోమిత్యేతేనై వాక్షరేణపరంపురుష మభిధ్యాయీత సతేజసి సూర్యే సంపన్నోయధా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతేఏవంహైవ స పాప్మనావినిర్ముక్తః స విసామభిరున్నీయతే బ్రహ్మలోకంసఏతస్మాజ్జీవఘనాత్‌పరాత్పరంపురిశయం పురుషమీక్షతే" అనియున్నది.

ముండకోపనిషత్తుయొక్క ప్రథమముండకమున

తపః శ్రద్ధేయే హ్యుపవసన్త్యరణ్యే
శాన్తా విద్వాంసో భైక్ష్య చర్యాం చరన్తః।

సూర్య ద్వారేణ తే విరజాః ప్రయాన్తి
యత్రామృతః స పురుషోహ్యవ్యయాత్మా॥

అనియు అచటనే తృతీయముండకమునందలి ప్రథమ ఖండమున

సత్యమేవ జయతే నానృతం
సత్యేన పన్థా వితతో దేవయానః।

తేనాక్రమన్త్యృషయో హ్యాప్తకామా
యత్రతత్సత్యస్య పరమం నిధానమ్॥

అనియు తైత్తిరీయోపనిషత్తు యొక్క శిక్షావల్లి యందు "అన్తరేణ తాలుకే। యఏషస్తన ఇవాలమ్బతే, సేంద్రయోనిః యత్రాసౌకేశాన్తో వివర్తతే। వ్యపోహ్య శీర్షవ కపాలే। భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి"

మొదలగు అచటనే ఆనంద వల్లియందు "ఉతావిద్వానముం లోకం ప్రేత్య। కశ్చనగచ్ఛతి। ఆహో విద్వానముం లోకం ప్రేత్య। కశ్చిత్ సమశ్నుతా ఉ"అను ప్రశ్నకు ప్రతివచనము "స య ఏవం విత్। అస్మాల్లోకాత్ ప్రేత్య। ఏతమన్నమయం ఆత్మాన ముప సంక్రామతి" అని ఆరంభించి "ఏతమానన్దమయమాత్మాన ముపసంక్రామతి" అని యున్నది. భృగువల్లి యందు "స య ఏవం విత్। అస్మాల్లోకాత్ప్రేత్య। ఏతమన్నమయమాత్మానముపసంక్రమ్య" అని ఆరంభించి "ఏతమానన్దమయమాత్మానముపసం క్రమ్య। ఇమాన్‌లోకాన్ కామాన్నీకామరూప్యనుసంచరన్। ఏతత్ సామగా యన్నాస్తే" అని యున్నది.

చాందోగ్యమునందలి అష్టమప్రపాఠక షష్ఠఖండమున "అథయ త్రైతస్మాచ్ఛరీరాదుత్క్రామయత్యథైతైరేవరశ్మిభిరూర్ధ్వమాక్రమతేస ఓమితి వాహోద్వామీయతే స యావత్ క్షిప్యేన్మనస్తావదాదిత్యం గచ్ఛ త్యేతద్వైఖలు లోకద్వారం విదుషాం ప్రపదనం నిరోధోఽవిదుషామ్। తదేషశ్లోకః "శతం చైకాచ హృదయస్య నాడ్యః" అనునది కలదు. అచటే ద్వాదశఖండమునందు "ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే" అని యున్నది.

ఐతరేయోపనిషత్తునందలి తృతీయాధ్యాయము నందు "స య ఏవం విద్వానము ష్మాచ్ఛరీరభేదాదూర్ధ్వముత్క్రమ్యాముష్మిన్ స్వర్గేలోకే సర్వాన్ కామానాప్త్వామృతః సమభవత్ సమభవత్" అని యున్నది. ఈ శ్రుతులందుకూడా బ్రహ్మవిదునకుకూడా దేహము నుండి ఉత్క్రాన్తి లోకాన్తర ప్రాప్తియు ప్రతిపాదింపబడినది. ఈ ప్రకారము అర్చిరాది గతి ప్రతిపాదిత శ్రుతులందు కూడా ఆ ప్రతి

పాదనమే కనిపించుచున్నది. ఈ ప్రకారము దాహరింపబడిన అనేక శ్రుత్యంతరముల విరోధము వలన ఉత్తర మంత్ర విరోధము వలనను "న తస్య ప్రాణా ఉత్క్రామన్తి"అను శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పరత్వపక్షమే యుక్తమయినది. ఈ విధముగా అప్రాప్త ప్రతిషేధ ప్రసంగము న్యాయప్రాప్తియొక్క ప్రతిషేధమువలనకాదు

అది ఎట్లనగా "అథాకామయమానః" అనెడి శ్రుతివాక్యముచే ప్రకాన్తమగు బ్రహ్మవిదునకు బ్రహ్మప్రాప్తిని తదుపయోగినియగు అర్చిరాదిగతిని ప్రతిపాదించెడి భగవత్స్వరూపమగు అర్చిరాదిగతి యొక్క చంద్రుడు సంవాదాదిగర్భయొక్క శరీరేంద్రియాదిసాధ్యతచే తత్సంబంధమైనదానియొక్క కర్మనిమిత్తతచేవిద్వాంసునియొక్క చరమ శరీర వియోగదశయందే కర్మలనిశ్శేషనివృత్తికి సాంపరాయాధికరణన్యాయసిద్ధతచేనిమిత్తాపాయమున నైమిత్తికాపాయన్యాయముచే బ్రహ్మవిదునకు అర్చిరాదిగతి శరీరేంద్రియాది సంబంధము ఎట్లు సాధ్యమగునని ఆశంకను తొలగింపదలచి విద్యామాహాత్మ్యము వలన విద్వాంసుని చెంత నుండి ప్రాణములు తొలగిపోవని మొదటనే ప్రతిపాదించు చున్నాడు. తదనంతరము కూడా "బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" అని అతనికి బ్రహ్మప్రాప్తినిచెప్పి "అణుః పన్థాః" అను శ్రుతివాక్యముచే తదుపయోగినియగు అర్చిరాదిగతిని పలికి యున్నాడు. అందువలన అప్రాప్త ప్రతిషేధ ప్రసంగములేదు. అందువలన "న తస్య ప్రాణాః ఉత్క్రామన్తి" అను శ్రుతివాక్యము శరీరాదుత్క్రాన్తికూడా విద్వాంసుని యొక్క ప్రాణములును అతని నుండి తొలిగిపోవుటలేదు మరైతే అతనితోటే పోవుచున్నవని అర్థము.

ఈ ప్రకారము "యథాసర్వే ప్రముచ్యన్తే" అను ఉత్తర పంక్తియందు "ఇచట బ్రహ్మను పొందుచున్నాడు" అను వాక్యము చే ఇచట కూడా బ్రహ్మవిదునకు బ్రహ్మప్రాప్తి చెప్పబడుటలేదు. మరైతే ఉపాసన కాలికబ్రహ్మానుభవమే "అథమర్త్యో ఽమృతో భవతి" అను శ్రుతివాక్యముచే ఉత్తర పూర్వాఘశ్లేష వినాశ రూప అమృతత్వము చెప్పబడుచున్నదే కాని మోక్షముకాదు. "తద్యథాహినిర్ల్వయినీ" అనెడి ఉత్తర వాక్యమునందు కూడా ఉపాసన నిష్పత్తికాలికమే అతిశయముగా వివక్షింపబడినది.

దానిఅర్థమిది.ఉదా:- అహినిర్ల్వయినీ = సర్పనిర్మోకమువల్మీకము నందు, ప్రత్యస్తా = సర్పముచేవదలబడినది అందువలనే మరణించినది. ప్రాణముపోయినదైనప్పటికీ దూరము నుండి చూచుటకు సర్పమువలె అవభాసమానమై నిద్రించును. ఏ విధముగాబ్రహ్మవిదుని యొక్క ఈ శరీరముఅతనిచేవిడువబడినప్పటికిచూచుటకు బ్రహవిదుని యొక్కశరీరము అవభాసమానమైశయనించుచుండును. అటనుండి ఉపాసనానిష్పత్త్యనంతరము ఈ బ్రహ్మవేతమరణించి నప్పటికి శరీరముతేనివాడై మరణమున కంటె ముందుకూడాశరీరాభిమానవిరహముచే శరీరరహితతుల్యుడే ప్రాణి ప్రాణము ధరించినప్పటికి బ్రహ్మయే బ్రహ్మతుల్యుడే. = ఆ విర్భూతబ్రహ్మగుణాత్మకతుల్యుడే. తేజఏవ = నివృత్తాజ్ఞానమేయని. ఈ ప్రకారము "నతస్య ప్రాణా ఉత్క్రామన్తి" అను ఆర్తభాగ ప్రశ్నప్రతివచనఏకార్థ్యముచే శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పరత్వపక్షమునందు బహుతర దోష ప్రసంగము వలన "న తస్మాత్ ప్రాణా ఉత్క్రామన్తి" అను సమానప్రకరణమునందలి వాక్యాన్తరైకార్థ్యముచే శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పరత్వ పక్షమునందు దోషలేశా సంస్పర్శవలన శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పక్షము యొక్క సిద్ధాంత పక్షత్వమే యుక్తము

అందువలన వాటి వ్యత్యాస మాశ్రయించి "స్పష్టోహ్యేకేషాం" అను సూత్ర వ్యాఖ్యానము అనుపపన్నమని సిద్ధించినది.

మరియు "సమానాచాసృత్యుప క్రమాదమృతత్వంచానుపోష్య" అని పూర్వసూత్రమునందు సూత్రకారులచేతనే బ్రహ్మవేత్తమరియు తదితరుల యొక్క నాడీ ప్రవేశమునకంటె ముందు ఉత్క్రాన్తి అవిశిష్టయని సిద్ధాంతీకరించినందువలన ఈ సూత్రమునందు బ్రహ్మవిదునకు ఉత్క్రాన్తిలేదనేసిద్ధాంతీకరణయందువిప్రతిషిద్ధార్థకథనముచే సూత్రకారులకు ఉన్మత్తత్వము ఆరోపింపబడిన ప్రసంగవ్యాఖ్యానము అనుపపన్నము. పూర్వసూత్రమ నందు సగుణ బ్రహ్మవిద్యానిష్ఠుని యొక్క ఉత్క్రాన్తి సిద్ధాంతీకరించలేదు, ఇచట నిర్గుణ బ్రహ్మవిద్యా నిష్ఠస్యోత్క్రాన్త్యభావము సిద్ధాంతీకరింపబడినది అనివిప్రతిషిద్ధార్థకథన ప్రసంగమనిచెప్పకూడదు. సగుణ బ్రహ్మవిద్యా నిర్గుణబ్రహ్మ విద్యా అనునీబ్రహ్మవిద్యా ద్వైవిధ్యము ఎచటను అనుపలంభము కానందువలనఅంతేగాక బ్రహ్మమీమాంసా తృతీయాధ్యాయమునందు గుణోపసంహారపాదమునందుఆనందాద్యధికరణమునందుఆనన్దాదయః ప్రధానస్య ఇతరేత్వర్థసామాన్యాత్" అనుసూత్రద్వయముచేసమస్త బ్రహ్మవిద్యలందుకూడా సత్యత్వజ్ఞానత్వానన్తత్వానన్దత్వాదుల అనుసంధేయములచే సిద్ధాంతీకరించినందువలన సర్వబ్రహ్మ విద్యలకు సగుణబ్రహ్మవిషయమే సిద్ధించుట వలన వ్యాసవచనము సార్థకము.

అచటనే సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ" అనుచోట పఠింపబడిన సత్యత్వజ్ఞానత్వము మొదలయినగుణములుసర్వబ్రహ్మవిద్యలందును ఉపసంహరింపదగినవా? లేవా? అను సంశయము రాగా ఒక విద్య యందు పఠించిన వాటిని వేరొకవిద్యయందు ఉపసంహారము చేయుట

యందు ప్రమాణములేనందువలన సత్యత్వజ్ఞానత్వాదిగుణములు ఉపసంహరింపదగవు అని పూర్వపక్షము ప్రాప్తించగా "ఆనన్దాదయః ప్రధానస్య" అని సిద్ధాంతము చెప్పబడుచున్నది. "సర్వాభేదాదన్యత్రేమే" అనుపూర్వసూత్రము యొక్క అభేదముచే అనుషజ్యమానమగుచున్నది. అందువలన ప్రధానముయొక్క గుణయుత బ్రహ్మకు అభేదైక్యముచే ఆనందాదులగు గుణములు సర్వబ్రహ్మవిద్యలందును ఉపసంహరింపదగినవి. అన్ని బ్రహ్మవిద్యలందును అనుసంధేయమగు బ్రహ్మకు ఐక్యముచే ఆనందాదులగు బ్రహ్మగుణములు అన్నిటి యందు అనుసంధేయములని అర్థము.

అట్లే సంయద్వామత్వాదులకు కూడా బ్రహ్మగుణత్వావిశేషము వలన వాటికి కూడా అంతట ఉపసంహర్తవ్యత ఉండును. నీవుచెప్పి నట్లేకానిమ్ము అన్ననదికాదు బ్రహ్మగుణత్వాదుల ఆనన్త్యముచేసర్వోపసంహారముల యొక్క అశక్యత్వము కలుగదా? అని ఆశంకించగా "ఇతరేత్వర్థసామర్థ్యాత్" అని చెప్పబడినది. సంయద్వామత్వాదిగుణములు ఏవైతే అచటపఠింపబడినవో అవి అచటనే వ్యవతిష్ఠమానము లగుచున్నవి. ఇతరములయినఆనందాదులగుగుణములు సర్వబ్రహ్మవిద్యలందును అనువర్తమానములగుచున్నవి. ఎందువలననగా అర్థ సామాన్యాత్ = అర్థేన = ధర్మిస్వరూపముచేత సామాన్యాత్ = సమానత్వమువలన ధర్మప్రతీతి దశయందు ధర్మివలె నియమముగా ప్రతీయమానమగుచున్నదని అర్థము.

తాత్పర్యము :- స్వరూపనిరూపక ధర్మములు, నిరూపితస్వరూప విశేషణధర్మములని ధర్మములు రెండు విధములు. వేటిచే ధర్మిస్వరూపము నందుఇతర జాతీయత్వశంకా వ్యావర్తమగుచున్నచో

అవిస్వరూపనిరూపక ధర్మములు. ఉదా॥ ఆవులకు గంగడోలు, మొదలి గునవి. అతథావిధము లగు ధర్మము లనిరూపితస్వరూపవిశేషణధర్మములు ఉదా॥ ఆవులయొక్క శుక్లత్వాది ధర్మములు. ప్రకృతము నందు సత్యత్వజ్ఞానత్వాదులచే బ్రహ్మకు అచిత్ జీవజాతీయత్వ శంకావ్యావర్తనము వలన అవి బ్రహ్మయొక్క స్వరూపనిరూపకధర్మములు. అందువలన అవి సర్వవిద్యలందును అనువర్తించుచున్నవి. ఇతరము లయిన సంయద్వావత్వాదులు అతథావిధత్వము వలన ఆయా విద్యలందు వ్యవతిష్టము లగుచున్నవి. ఈ సూత్రము ఈ విధము గనే. ఇతరులచే గూడ వ్యాఖ్యానింపబడినది.

ఆనందాదులగు శబ్దములు సర్వములయిన పరవిద్యలందుపసంహర్తవ్యములు అని నిరుక్త సూత్రార్థమునందు కొందరు చెప్పెదరు. "ఆనన్దః సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ" అను పదజాతమయిన సమానాధికరణము సర్వ శాఖలందును ఉపసంహరింపజేయదగినదని అభిప్రాయము. తదుపసంహారము ఎందలకని శంకించరాదు. సత్యాది పదములలక్షణముచే స్వరూపమాత్ర ప్రతిపత్యర్థము వలనతదుపసంహారమనకని పరకీయ భాష్యవ్యాఖ్యాతల చేచెప్పబడినది. పూర్వోత్తరాధికరణములందు గుణోపసంహారమే నిరూప్యమాణముగుట వలన ఇచటగూడాస్వాభావికముగాతెలియుచుండుట వలన తత్పరత్వ పరిత్యాగమునందు మానాభావముండుటవలన అదియుక్తంగాదు. సమానాధికరణవాక్యము నందుకూడా తత్తత్పదప్రవృత్తినిమిత్తాపరిత్యాగము చేతనే వాక్యార్థవర్ణనావశ్యకత యొక్క ఆకరమునందుఅనేక విధముల వ్యవస్థాపనచే సమానాధికరణఅను అధ్యాహారమునందుకూడా అభిమతార్థసిద్ధిఅసంభవముగుచున్నది. "ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుప

చయాసచయాహి భేదే" అను అనంతరసూత్రముచే ప్రియశిరస్త్వాది ధర్మములకూడ ఉపసంహార్యతాప్రసక్తి నాశంకించి నిరాకరణచేసి పూర్వసూత్రమునందుకూడా ధర్మ విశేషణములకుకూడా ఉపసంహార వ్యవస్థాపనము వివక్షితమైనదని తెలియుటవలన ఇది నిరస్తమైనది.

ఆనందాధికరణము నందు ఆనందాదిగుణములకే ఉపసంహారము అనిసూత్రకారులచేవివక్షచేయబడినదని సిద్ధించినది. అందువలన సర్వబ్రహ్మవిద్యలుకూడా సగుణబ్రహ్మవిషయములే అని సూత్రకారుని ఆశయము మరియు "సమానాచాసృత్యుపక్రమాత్"అనుసూత్రముచే రెండు అధికరణముల నాడీ ప్రవేశమునకంటెముందు ఉత్క్రాన్తి విశిష్టమని ప్రతిపాదించగా ఏవి ఆ రెండు అధికరణములు అని జిజ్ఞాస రాగా "తదోకో గ్రజ్వలనం తత్ప్రకాశిత ద్వారో విద్యాసామర్థ్యాత్ తచ్ఛేషగత్యనుస్మృతి యోగాచ్చ హార్దానుగృహీతః శతాధికయా"అను ఉత్తర సూత్రమునందు బ్రహ్మవిద్యానిష్ఠునకు నాడీ ప్రవేశదశయందే విశేషాభిధానముచే బ్రహ్మవిద్యానిష్ఠుడును తదితరుడును ఆ అధికరణద్వయమనే అంశము మాత్రముతెలియుచున్నది. అంత కంటె ఎక్కువకాదు.

ఇట్లుండ సగుణ బ్రహ్మవిద్యానిష్ఠునకే అచట ఉత్క్రాన్తి చెప్పబడినదని ఎట్లు తెలుసుకోదగినది. "స్పష్టోహ్యేకేషాం" అను ఉత్తర సూత్రమునందు నిర్గుణబ్రహ్మవిదునకు ఉత్క్రాన్తి ప్రతిషేధమువలన అవగతమయినదన్నచో అన్యోన్యాశ్రయణము వలన అదికాదని తెలియుచున్నది."స్పష్టోహ్యేకేషామ్" అనుచోట నిర్గుణ బ్రహ్మవిదునకు ఉత్క్రాన్తి ప్రతిషేధ పరత్వము సిద్ధించగా "సమానాచ" అను సూత్రముయొక్కసగుణబ్రహ్మవిత్పరతచేసంకోచసిద్ధియున్నది.లేనిచో

సంకోచకాభావముచే బ్రహ్మవిత్సామాన్యపరత్వము దుర్వారమగు చున్నది. "సమానాచ" అను ఉత్తరసూత్రముచే సగుణబ్రహ్మవిత్పరత్వము సిద్ధించగా "స్పష్టోహ్యేకేషామ్" అను సూత్రముచే నిర్గుణబ్రహ్మవిదునకు ఉత్క్రాన్తిప్రతిషేధపరత్వసిద్ధి ఉన్నది. లేనిచో పూర్వసూత్ర విరోధముచే తత్పరత్వాసిద్ధియని తెలియుచున్నది.

అనంతరముచెప్పబడుచున్నది. గుణోపసంహారపాదమున గతేరర్థవత్వముభయథాన్యథా హి విరోధః, ఉపపన్న స్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్" అనుసూత్రద్వయముచే నిర్గుణబ్రహ్మవిద్విషయమున అర్చిరాదిగతునకు ప్రయోజన విరహముచే అతనికితదభావవ్యవస్థాపనమువలన "సమానాచ' అనుసూత్రముచేచెప్పబడినగత్యర్థఉత్క్రాన్తి సగుణబ్రహ్మ విద్విషయమునందే అనితెలియుచున్నది.

అదిఎట్లన సర్వబ్రహ్మవిద్యలందును అర్చిరాదిగతిఉన్నదా? లేదా? అని సంశయుమురాగా కొన్ని బ్రహ్మవిద్యలందు అర్చిరాదిగతి వఠించినందువలన బ్రహ్మవిద్యాత్వా విశేషమువలన సమస్తబ్రహ్మవిద్యలందుఅర్చిరాదిగతియున్నదని పూర్వపక్షము ప్రాప్తించగా "గతేరర్థవత్వమ్" అనుసూత్రద్వయముచే సిద్ధాంతముచెప్పబడు చున్నది. కొన్నివిద్యలందు అర్చిరాదిగతిఉన్నది 'కొన్నింటియందు లేదు అని రెండువిభాగములుచేయగా గతికిఅర్చిరాదిగమనఅర్థవత్వము ప్రయోజనము సంభవించుచున్నది. లేనిచోగతికి సార్వత్రికమునందు విరోధముండును. "తదావిద్వాన్ పుణ్యపాపేవిధూయ నిరంజనః పరమం సామ్యముపైతి" అనువాక్యముచే శ్రుతి విరోధముున్నదని ప్రథమసూత్రార్థము.

తాత్పర్యము :- "తదా విద్వాన్ పుణ్యపాపేవిధూయనిరంజనః పరమం సామ్యముపైతి" అను శ్రుతి విద్వాంసుని యొక్క పరమ సామ్యరూపఫలప్రాప్తిని చూపుచున్నది. పరమసామ్యమనగా బ్రహ్మ భావము. ఆ ప్రాప్తికి స్వాభావిక స్వరూపత్వమున్నందువలన అది దేశాంతరగమనసాపేక్షకాదు. అయితే ప్రారబ్ధకర్మలను పూర్తిగా పోగొట్టుకొనడమే అచటఅపేక్షితమయినది. అందువలన అచటఅర్చి లాదిగత ఉపయోగముకాదు. అందువలననే అర్చిరాదిగతికి సార్వత్రి కమునందు ఆ విధమగు శ్రుతివిరోధమనితెలియుచున్నది. సగుణ బ్రహ్మవిద్యలందు పరత్వముఎచటగాని అపేక్షయనగా ఇట్లుచెప్పబడి నది."ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్"అనిచెప్పబడినది.కానిసగుణ విద్యలందు అర్చిరాది మార్గము ఉపపన్నము. అది దేశాంతరగమన లక్షణకారణముదేనియొక్క ఆ లక్షణము దేశాంతరగమనముసాధ్యమైన ఏఅర్థము ఉన్నదో అదిఅచట ఉపలబ్ధియగుచున్నదనిసూత్రార్థము. పర్యంకవిద్యాదులందు పర్యంకారోహణాదిరూపమగు ఫలముప దేశింపబడుచున్నది. తత్ప్రాప్తియు దేశాంతరగమనసాపేక్షయని వాటి యందే అర్చిరాదిగతి ఉపయోగమనినిర్గుణవిద్యలందు కాదనితెలియు చున్నది. ఎందువలననగా గ్రామప్రాప్తియందు అపేక్షితమార్గము ఆరోగ్యప్రాప్తియందుకూడా అపేక్షింపబడుచున్నది దానివలెకాదని సూత్రాశయము. సూత్రాక్షరానుగుణమువలన అనుపపన్నతవలన "గతేరర్థవత్త్వమ్" అను సూత్రోక్తార్థపరత్వాయోగమువలన ఇది యుక్తముకాదు.

అదిఎట్లనగా "గతేరర్థవత్త్వము" భయధా అనుయుక్తియందు గతియొక్క ప్రయోజనవత్తకు ప్రయోజనద్వయము చెప్పబడినదని

స్వరసతగా తెలియుచున్నది. ఉక్తయోజనలో సగుణ విద్యలందు దేశవ్యవహిత ఫల ప్రాప్త్యర్థతచే గతికి ప్రయోజనవత్వము అను ఒక ప్రకారము ప్రయోజనవత్తకు ఉండుగాక! నిర్గుణ విద్యలందు ఫలమునకు దేశవ్యవధాన విరహముచే గతికి నిష్ప్రయోజనవత్వమున్నది. కాని ప్రయోజనవత్తకు ప్రకారాంతరము కాదు. అందువలన ప్రకార ద్వయలాభముచే సూత్రాక్షరాననుగుణఅర్థము అనుపపన్నము. "గతేరర్థవత్వముభయథాన్యథా హి విరోధః" అనుచోట లేకపోయినచో అర్చిరాదిగతికిసార్వత్రికమునందు "తదావిద్వాన్‌పుణ్యపాపేవిధూయ నిరంజనఃపరమంసామ్యముపైతిఅనిశ్రుతివిరోధమున్నది.నిరంజనునకు నిర్ధూతనిఖిలఉపాధిఆత్మయొక్క గన్తృత్వాయోగమువలనపరబ్రహ్మచే ఐక్యరూప పరమసామ్యమునకు దేశాంతరగమన నిరపేక్షమువలనను విద్వాంసునియొక్క తథావిధ ఫలప్రతిపాదక నిరుక్తశ్రుతివిరోధమను అర్థము ఇతరులచే వర్ణింపబడినది. అచట ఐక్యరూపము కాదు సామ్యశబ్దస్యైక్య ప్రసిద్ధ్యభావము వలన శ్రుతిచే ప్రతిపాదింపబడిన సామ్యము సమశబ్దమునకు "సమకాలికః" అనుచోటఒకానొకచో ఐక్యార్థ ప్రయోగ సత్వమునందుకూడా అచట ప్రసిద్ధిలేదు. మరియు సాదృశ్యమే అనుచోట్ల అవివాదము. అందువలన ప్రకృత శబ్దమునకు ప్రసిద్ధార్థ పరిత్యాగమానాభావముచే సాదృశ్యమే అర్థమని ప్రతిపత్తి చేయుట యుక్తము.మరియు ఈమంత్రమునకు పూర్వాపరమంత్రములలో జీవబ్రహ్మభేదమే ప్రపంచితమైనందున తన్మధ్యపతితమైన ఈ మంత్రమునందే సామ్యశబ్దైకార్థకత్వము పూర్వోత్తరసందర్భవిరుద్ధము అట్లయినచోముండకోపనిషత్తునందలితృతీయముండకములోనిప్రథమ ఖండము నందలి ఈ మంత్రము.

ద్వా సుపర్ణా సయుజా సఖాయా
సమానం వృక్షం పరిష్వజాతే।

తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి
అనశ్నన్ అన్యో అభిచాకశీతి॥

సమానే వృక్షే పురుషోనిమగ్నః
అనీశయా శోచతి ముహ్యమానః।

జుష్టంయదా పశ్యత్యన్యమీశమస్య
మహిమానమితి వీతశోకః॥

అను మంత్రద్వయానంతరము పఠింపబడుచున్నది. అందు ప్రథమ మంత్రమునకర్థమిది. "ద్వాసుపర్ణాసయుజాసఖాయా" అనుచోట "జా" విభక్తియొక్క ఆకారముఛాందసము. సయుజౌ = అపహతపాప్మత్వాది సమానగుణయుక్తులిరువురు సఖాయౌ = సహచరులు ద్వౌసువర్ణౌ = రెండు పక్షులు ఇచట జీవాత్మపరమాత్మలకు పక్షిత్వము నిగీర్యాధ్యవసానముచేచెప్పదగినది. పరిష్వజాతే = ఆశ్రయించియుంటున్నవి. తయోః = జీవాత్మపరమాత్మలలో అన్యః = ఒకడేమో జీవుడు. పిప్పలమ్ = కర్మఫలము, సుఖదుఃఖరూపం, రుచికరమెట్లయితే అట్లు అత్తి = భుజించుచున్నాడు. అన్యస్తు = తదితరుడయిన పరమాత్మ, అనశ్నన్ = శరీరసంబంధమున్నప్పటికీ సుఖదుఃఖరూపమగు తత్సంబంధ ప్రయుక్తమగు కర్మఫలమును భుజించక, అభిచాకశీతి = ప్రకాశించుచునే ఉన్నాడు ఎల్లప్పుడు అసంకుంచిత జ్ఞానుడే అని అర్థము.

కానిద్వితీయమంత్రము. పురుషోజీవః = పురుషుడగుజీవుడు అనీశయా = అస్వతంత్రచే ప్రకృతిచేఅనిఅర్థము. తయ్యానిమిత్త భూతయా ముహ్యమానః దేహాత్మభ్రమస్వతంత్రాత్మభ్రమలక్షణ మోహమును పొందుచూ, సమానే = ఉభయసాధారణమైన వృక్షే = శరీరమునందు, నిమగ్నఃసన్ = నేనుస్థూలుడను, నేనుచిక్కిపోయిన వాడను అనెడి తాదాత్మ్య బుద్ధిచే బురదనీరువలె తదేకతనుపొందుచూ, శోచతి = తత్సంసర్గకృతఅనేకదుఃఖములను అనుభవించుచున్నాడు, అట్టి ఈ పురుషుడు, యదాఅన్యమ్ = తనకంటె అత్యంతవిలక్షణమగు జుష్టమ్ = స్వనిష్ఠితో పాసనచే తనయందు నిరతిశయ ప్రీతియుక్తమగు ఈశమ్ = సర్వమును నియంత్రించు ఇట్టిపరమాత్మని అస్య = ఈ పరమాత్మయొక్క, మహిమానమ్ = సకలజగన్నియంతృత్వ లక్షణ మాహాత్మ్యమును, ఇచట ద్రష్టవ్యద్వయోక్తిచే "చ"శబ్దమును ప్రయోగించినప్పటికీ అర్థముసిద్ధముపశ్యతి =సాక్షాత్కారముచేయుచున్నాడు అనవరతభావనచే తద్విషయదర్శనసమానాకారజ్ఞానవంతుడగుచున్నాడని భావము. తత్ అనుశబ్దమును అధ్యాహారముగా తీసికొనదగును. అప్పుడు వీతశోకముగలవాడగుచున్నాడని అర్థము.

ఇచట "వీతశోకః" అనువాక్యముచేత "ఏషఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోవిజిఘత్సోఽపిపాసః సత్యకామఃసత్యసంకల్పః" అను ప్రజాపతివిద్యోక్తగుణాష్టకమధ్యగతమయిన వీతశోకత్వము స్మరింపబడుచున్నది. దానిచేతత్సహచరితమైన అపహతపాప్మత్వాది గుణములు ఆక్షేపింపబడుచున్నవి.దానిచే"పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్య బంధవిపర్యయౌ" అను సూత్రోక్తరీతిచే అనాదియైన ప్రకృతి సంసర్గమయిన తిరోహితాపహత పాప్మత్వాది గుణాష్టకరూప

స్వస్వరూపుడయిన ఈజీవుడు నిరతిశయమహిమవిశిష్టపరమేశ్వర నిధిధ్యాసజనిత పరమేశ్వర ప్రీతిచేఆవిర్భూతగుణాష్టకుడగుచున్నాడను అర్ధము ఫలించినది.

ఇచట ప్రధమమంత్రము శారీరక మీమాంసా ప్రధమాధ్యాయ తృతీయపాదమునందలి ద్యుభ్వాద్యధికరణమునందు "స్థిత్యదనాభ్యాంచ" అను సూత్రము చే జీవేశ్వరులకర్మఫలభోక్తృత్వతదభోక్తృత్వలక్షణవైలక్షణ్య ప్రతిపాదనపరముగా వ్యాఖ్యానింపబడినది. స్థితిః = కర్మఫలభోక్తృత్వము లేక కేవలముదీప్యమానతచేశరీరమునందుఅవస్థానము, అదనమ్ = కర్మఫలభోక్తృత్వము,ఆ రెండింటిచే చెప్పబడిన మంత్రమునందు అభిధీయమానములయిన ద్యుభ్వాద్యాయతన ఆత్మపరమాత్మగా నిర్ణయింబబడుచున్నదనిసూత్రార్థము.

తాత్పర్యము :- "ద్వాసువర్ణా"అనుమంత్రమునందురెండింటికి ఒకే శరీరమునందవస్థానమున్నప్పటికీ ఒకటేమో కర్మఫలమగుసుఖదుఃఖాదికమునునుభవించుచున్నది. మరియొకటేమోసుఖదుఃఖాదికమునునుభవింపక ఎల్లప్పుడూ ప్రకాశవంతుడై యుంటున్నాడని చెప్పబడుచున్నాడు. అచటకర్మఫలమునునుభవించువాడు జీవుడు. దానిని అనుభవించనివాడు పరమాత్మ. అచటే పూర్వమస్త్రోక్త సర్వజ్ఞత్వాది ధర్మములకు అన్వయయోగ్యత్వముండుటవలన అతడే పూర్వప్రకృతద్యుభ్వాద్యాయతనపరమాత్మయై యుండనోపును.

ద్వితీయ మంత్రముకూడా వాటియందలిభేదకధర్మరూపోపపత్తి ప్రదర్శనపూర్వకముగా భేదప్రదర్శనపరతచే ఆఅధికరణమునందే "భేదవ్యపదేశాచ్చ" అనుసూత్రముచే వ్యాఖ్యానింపబడినది సూత్రము

నందలి భేదశబ్దము భేదకధర్మమును భేదమునుతం త్రముచేపలికెను అందువలననే "సమానేవృక్షేపురుషోనిమగ్నః" అనే ప్రాకరణికమంత్ర మున భేదకధర్మ ప్రదర్శనపూర్వకముగా భేదము వ్యపదిశ్యమాన మగుటవలన ద్యుభ్వాద్యాయతనము పరమాత్మయనియేనిశ్చయింప బడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఉదాహృత మంత్రము "జుష్టం యదా పశ్యత్యన్యమీశమ్" అనుఈశత్వ ఈశితవ్యత్వాది రూపభేదక ధర్మ ప్రదర్శనపూర్వకం జీవేశ్వరులయొక్క భేదమును చూపించుచూజీవుని శోకనివృత్యర్థ దృష్టికర్త యగు ఈశ్వరునితత్కర్తుకతథావిధదృష్టి విషయము ఉపదేశించుచున్నది. అచటశోకనివృత్తికొఱకు దృశ్యత్వ ముచే చెప్పబడిన పరమాత్మయే "తమేవైకం జానథాత్మానమ్"అని శోకనివృత్తికై జ్ఞాతవ్యత్వముచే చెప్పబడిన ద్యుభ్వాద్యాయతనాత్మ అయి యుండనోపును. అందువలనఉక్తమంత్రములలో నోపపత్తిక మగు భేదము ప్రదర్శితమైనదని సిద్ధించినది.

ఆప్రకారము అతృతీయముండకము నందలి ద్వితీయ ఖండమున

యథానద్యః స్యన్దమానా స్సము ద్రే
అస్తం గచ్ఛన్తి నామరూపేవిహాయ।
తథా విద్వాన్నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥

అను మంత్రము పఠింపబడుచున్నది. దీని అర్థమిది.

ఏప్రకారముగా యథా = ఏప్రకారముగా, నద్యః = గంగాదినదులు స్యన్దమానాః = ప్రవహించుచు, నామరూపే = గంగాది నామముల భేదకాకారమును, విహాయ = వదలి, అస్తమ్ = కనుపించకుండా, గచ్ఛన్తి = పోవుచున్నవో, తథా = అప్రకారముగా, విద్వాన్=బ్రహ్మ వేత్త, నామరూపాత్ = దేవుడుమనుష్యుడు అనుపేర్లయొక్కప్రవృత్తి నిమిత్తరూపమువలన, విముక్తస్సన్ = విముక్తుడై, పరాత్ =సమష్టి పురుషునకంటెకూడా మిక్కలిఉత్కృష్టమగు, దివ్యుడగు = "ఆదిత్య వర్ణం తమసః పరస్తాత్" అనుఉక్తరీతిచేత అప్రాకృతదివ్యమంగళ విగ్రహవిశిష్టతచే ద్యుశబ్దితమగు తమస్సు పారవర్తిని దేశవిశేషమున అస్థితుడగు పురుషుని

భగవానితి శబ్దోఽయం తథాపురుష ఇత్యపి।
నిరపరాధీచ వర్తేతే వాసుదేవే సనాతనే॥

అనుచెప్పబడినరీతిచే నిరుపాధికపురుషశబ్దవాచ్యము వాసు దేవునిపొందుచున్నదని యున్నది. వాసుదేవునే చెప్పుచున్నది. ఇచట "ఏ ప్రకారముగానైతే గంగాది నదులు ఇది గంగ ఇదియమున అను వ్యావహారికరూపమునువదిలిసముద్రమును ప్రవేశించుచున్నాయో ప్రవేశించి విభాగానర్హ సంశ్లేష విశేషమును పొందుచున్నాయో అట్లే బ్రహ్మవేత్తకూడా దేవమనుష్యాది వ్యపదేశార్హరూపమునువదలి పరమాత్మను పొందుచున్నాడని తెలియుచున్నది.

అందువలన చెప్పబడినదృష్టాంతబలమున్నందువలననే స్వరూపభేదములు ముక్తిదశయందే జీవాత్మపరమాత్మల విభాగానర్హ సంశ్లేషమాత్రమే కాని స్వరూపైక్యమని తెలియబడుటలేదు. దృష్టాంత

జలమునందు జలాంతర(సముద్రమునందు) ప్రవేశమునందు వాటి స్వరూపైక్యతోలనమునందు అధికపరిణామాభావ ప్రసంగనుచేఅధిక పరిమాణోపలంభవిరోధమువలన కాదు. అందుచే సూత్రకారులచేతనే ఈ శ్రుతిముక్తులకును పరమాత్మకు స్వరూపభేదనియతప్రాప్య అప్రాప్యభావప్రతిపాదనపరతచే ఆ అధికరణమునందే "ముక్తోప సృప్యత్వవ్యపదేశాచ్చ"అనుసూత్రముచేవ్యాఖ్యానింపబడినది.ముక్తైః =సంసారబంధ వినిర్ముక్తులచే, ఉపసృప్యత్వవ్యపదేశాత్=ప్రాప్యత్వ వ్యపదేశమువలనను ద్యుభ్వాద్యాయతనము పరమాత్మయే యని నిశ్చయింపబడినదని సూత్రార్థము. అట్టిపూర్వమంత్రమునందలిజీవ బ్రహ్మలయొక్కభేదమునకే సోపపత్తికముగా చెప్పినందువలన ఉత్తరమంత్రమునందును విశేపించి ముక్తిదశయందు భేదముప దిష్టమైనందువలన తన్మధ్యపతితమైన "నిరంజనః పరమం సామ్యము పైతి" అను శ్రుతివాక్యమునందుకూడా సామ్యశబ్దైకార్థపరత్వం పూర్వో త్తరశ్రుతి విరుద్ధము, అందువలన సాదృశ్యార్థకత్వమే ఆశ్రయింప బడినది. ఇచటచెప్పబడినదే అత్యంతసాదృశ్యము ఉత్తరత్ర "సయోహైతత్పరం బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" అని ఉపసంహ రింపబడుచున్నది.

యధర్తుష్వృతు లింగాని నానారూపాణి పర్యయే।
దృశ్యన్తే తాని తాన్యేవ తధాభావా యుగాదిషు॥

మొదలగు వాటికివలె అత్యంతసాదృశ్య వ్యంజనకొఱకై అట్టి వ్యవహా రముకూడా అంగీకరింపదగినది. ఈ ప్రకారమున్నట్టి "యథోదకం శుద్ధేశుద్ధమాసిక్తం తాదృగేవభవతి। ఏవంమునేర్విజానత ఆత్మాభవతి

గౌతమ" అను కరవల్లులందలి చతుర్థవల్లిమంత్రముచే మోక్షదశాప్రతి పాదన పరముచే ఏకార్థత ఒప్పుచున్నది.

ఈ మంత్రార్థమిది. శుద్ధోదకమునందు యోజితమయిన శుద్ధోదకము ఏ ప్రకారముగా అట్టిసాదృశ్యమే యగుచున్నదో అదేవిధముగా భేదమునొందుటలేదు. ఈ ప్రకారము ఎట్లయితే ఈ సిద్ధాంతము అట్లు తెలుసుకొనబడుచున్న బ్రహ్మజ్ఞమునియొక్క మననశీలమేఆత్మయగుచున్నది. పరమాత్మజ్ఞానముచే విశుద్ధుడై విశుద్ధమైన పరమాత్మతోనే సమానుడగుచున్నాడని అర్థము. ఇచటనో జలమునందు జలాంతర యోజిత జలమునకు తత్సదృశత్వమే చెప్పబడినది. ఆ దృష్టాంతమే మోక్షము నొందబడుచున్న జీవునకుకూడా ప్రదర్శింపబడినది అందువలన జీవబ్రహ్మల ముక్తిదశయందు సాదృశ్యమే ఈ మంత్రముచే ప్రతిపాదింపబడినది. మహాభారతమునందు మోక్షధర్మపర్వమునందు వశిష్ఠకరాళజనకసంవాదమునందు త్రయోదశాధికశతతమాధ్యాయమునందు ఈ ప్రకారముగా చెప్పబడినది.

"సోఽయ మేవం విముచ్యేత నాన్యథేతి వినిశ్చయః।
పరేణ పరధర్మాచ భవత్యేషసమేత్యవై॥

విశుద్ధ ధర్మా శుద్ధేన బుద్ధేన చ స బుద్ధిమాన్।
విముక్త ధర్మాముక్తేన సమేత్య పురుషర్షభ॥

వియోగధర్మణా చైవ వియోగాత్మా భవత్యథ।
విమోక్షిణా విమోక్షశ్చ సమేత్యేహ తథాభవేత్॥

శుద్ధ ధర్మణాశుచిశ్చైవ భవత్యమిత దీప్తిమాన్।
విమలాత్మాచ భవతి సమేత్య విమలాత్మనా॥

కేవలాత్మా తదాచైవ కేవలేన సమేత్యవై।
స్వతంత్రశ్చ స్వతంత్రేణ స్వతంత్రత్వమవాప్నుతే॥"

అని ముక్తునకు బ్రహ్మతో సాదృశ్యప్రాప్తి ప్రతిపాదకస్మృత్యైకార్థ్యముకూడ పరమ సామ్యశ్రుతియొక్క సాదృశ్య ప్రతిపాదకత్వమే ఒప్పుచున్నది. అందువలన "పరమం సామ్యముపైతి" అను శ్రుతి వాక్యమునందలి సామ్యశబ్దము స్వపారస్యమువలన స్వారసికార్థపరిత్యాగమునందు మానాభావముండుట వలన పూర్వోత్తర శ్రుత్యనురోధమువలన శ్రుత్యన్తరైకార్థ్యమువలన స్మృత్యైకార్థ్యమువలన సాదృశ్యపరమే కాని ఐక్యపరముగాదు.

వేయిమాటలేల? సూత్రకారులచే జగద్వ్యాపార వర్జాధికరణమునందు "భోగమాత్రసామ్యలింగాచ్చ" అను సూత్రముచే పరమసామ్య శ్రుతినందలి సామ్యశబ్దమునకు సాదృశ్యార్థమే అంగీకరించి సాదృశ్యమునకు భోగమాత్రవిషయతచే వ్యవస్థాపితమగుటవలన ఉక్తశ్రుతి నందలి సామ్యశబ్దైకార్థకత్వవర్ణనం సూత్రకారాభిప్రాయవిరుద్ధమే భోగమాత్రే = బ్రహ్మయాథాత్మ్యానుభవరూపభోగ మాత్రమున, యత్సామ్యమ్ = ముక్తునకు బ్రహ్మచే సామ్యం, తల్లింగాత్ = తత్జ్ఞాపక శ్రుతివాక్యమువలనముక్తునకుసృష్టిస్థిత్యాదిజగద్వ్యాపారవ్యతిరిక్త విషయమే ఐశ్వర్యమని సూత్రార్థము నిశ్చయింపబడినది.

తాత్పర్యము :- "పరమం సామ్యముపైతి" అని యున్నది. ఒకవేళముక్తునకు బ్రహ్మచే పరమసామ్యాపత్తి వరింపబడినప్పటికి బ్రహ్మానుభవరూప భోగమాత్రమే తత్సామ్యము. "సోశ్నుతే సర్వాన్ కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా" అని ముక్తునకు బ్రహ్మచేసమానభోగ

పతనముండుటవలన సామాన్యముగా పఠింపబడిన సామ్యమునకు విశేషించి ఒక అంశమునందలి సామ్యశ్రవణమున అచట పర్యవసాన మునకే న్యాయమున్నది. ఈ ప్రకారము ముక్తునకు బ్రహ్మచే పరమ సామ్యప్రాప్తి వరించినప్పటికీ జగత్సృష్ట్యాదికర్తృత్వములేదు సః= బ్రహ్మోపాసకుడు బ్రహ్మతో కలిసి, సర్వాన్ కామాన్=కామ్యంత ఇతికామాః కమనీయగుణములు, ఆ కమనీయగుణములను పొందు చున్నాడు. బ్రహ్మతోకలసి తదీయకల్యాణగుణములను అన్నింటిని అనుభవించుచున్నాడని శ్రుత్యర్థము.

ఉదాహృత సూత్రం పరమసామ్య శ్రుతియొక్క భోగసామ్యము నందు పర్యవసానప్రదర్శనముగాదు. మరైతే "తేనోఏతస్యై దేవతా యై సాయుజ్యం సమానలోకతాం జయతి" అనుబృహదారణ్యక తృతీ యాధ్యాయ పంచమబ్రాహ్మణమునందలి శ్రుతివాక్యముచే భోగ మాత్రసామ్యప్రతిపాదనా లింగమువలన ముక్తునకు జగద్వ్యాపార మనునది ప్రదర్శనపరమని చెప్పకూడదు. అంతమాత్రముననే ముక్తునకు బ్రహ్మసమానభోగత్వవ్యవస్థాపరనముచేపరమసామ్యశ్రుతి నందలి సామ్యశబ్దముయొక్క ఐక్యార్థత్వ వ్యావర్తన సిద్ధిచే మాఅభి మతసిద్ధియున్నది.

ఉక్తశ్రుత్యర్థము. తేన=పూర్వోక్తోపాసనచే ఉ అనేఅవధారణ యందు ఈ దేవత కొఱకుఅని విభక్తివ్యత్యయముఛాందసము. ఈ ఉపాస్యమానదేవతయొక్క సాయుజ్యము = సమానభోగతను. సమానలోకతనుజయతి=ప్రాప్నోతికొందఱిచటసాయుజ్య శబ్దమునకు ఐకాత్మ్యమర్థమని చెప్పినచో అది అట్లుకాదు సహయుజ్తే ఇతి సయుక్ తస్యభావఃసాయుజ్యమితి హివ్యుత్పత్తిఃఅందువలనఐకాత్మ్యార్థకత్వము

చెప్పబడినవ్యుత్పత్తి విరుద్ధము. సామరస్యం హి సాయుజ్యం వదన్తి బ్రహ్మవాదినః" అను శాకటాయనుని ఉక్తి విరుద్ధముకూడా. ఒకవేళ ఈ శ్రుతి బ్రహ్మవేత్తృవిషయము కాకపోయినప్పటికీ ప్రాణోపాసన విషయమనుకున్నచో అట్లయినను తుల్యన్యాయముచే బ్రహ్మవిదునకుకూడా ఆ శ్రుతిచే బ్రహ్మసమానభోగత్వ సిద్ధి అనివార్యమై యున్నది.

ఉదాహృతసూత్రము సగుణబ్రహ్మవేత్తయొక్క సమాన భోగత్వ ప్రతిపాదనపరము కాదన్నచో నిర్గుణబ్రహ్మవిదునకు నిర్గుణ బ్రహ్మవిద్విషయముయొక్క పరమసామ్యశ్రుత్యైక్య పరత్వమున విరోధములేదనియు చెప్పదగినది. నిర్గుణబ్రహ్మకే అప్రామాణికత్వముచే చెప్పబడిన విభాగాసిద్ధి. పరమసామ్యశ్రుతికి నిర్గుణవిషయత్వమునకు దుర్వచనమున్నందువలన, "యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తార మీశం పురుషం బ్రహ్మయోనిమ్" అని రుక్మవర్ణత్వ జగన్నిమిత్తత్వ నిఖిలనియన్తృత్వ విశిష్టబ్రహ్మవేదనను తెలిపి. "తదా విద్వాన్పుణ్య పాపేవిధూయనిరంజనం పరమం సామ్యముపైతి" అని తథావిధ వేదనకే పరమసామ్యముపదేశింపబడినది. దీనికెట్లు నిర్గుణబ్రహ్మ విద్విశేషము? పరమసామ్యశ్రుతినందలి సామ్యశబ్దము సాదృశ్య పరమేకాని ఐక్యపరముకాదని సిద్ధించినది. అందువలన "గతేరర్థవత్త్వ ముభయథాన్యథా హి విరోధః" అనుచోట "అన్యథాహి విరోధః" అను దానియొక్క పరమసామ్యశ్రుతివిరోధముఅనేఅర్థవర్ణనముఅసంగతమే పరమసామ్యశ్రుతిచేచెప్పబడిన సాదృశ్యమునకు సమానభోగవత్త్వ రూప సాయుజ్యపర్యవసితచే అగ్న్యాది దేవతాసాయుజ్యమునకు వలె పరదేవతాసాయుజ్యమునకుకూడా దేశాంతరగతి సాధ్యత్వము

నందు విరోధాభావముండుటవలన "పరమేవ్యోమన్ సోశ్నుతే సర్వాన్ కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా" అనే పరమ వ్యోమశబ్దిత ప్రాకృత దేశవిశేషమే పరమబ్రహ్మసాయుజ్యప్రాప్తియొక్క అభిహితముచే పరబ్రహ్మసాయుజ్యమునకుకూడా దేశాంతరగమన సాధ్వతయేచెప్పి యుండుటవలన. అందువలన పరులచే చెప్పబడిన సూత్రార్థము అనుపపన్నమని సూత్రమింకొక విధముగా వాఖ్యానింపదగినది.

అదిఎట్లనగా కౌషీతకులఉపనిషత్తునందు "సఃఏతందేవయాన పంథానమాపద్య," అని ఆరంభించి "స ఆగచ్ఛతి విరజాం తాం మనసాత్యేతి తత్సుకృతదుష్కృతే విధూనత" అనే దేవయాన మార్గ మధ్యమున సుకృతదుష్కృతముల త్యాగము వరింపబడుచున్నది, కాని ఛాందోగ్యమున "అశ్వ ఇవరోమాణి విధూయ పాపం చంద్రఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య। ధూత్వాశరీరమకృతం కృతాత్మా బ్రహ్మ లోకమభిసంభవామి" అని శరీరవియోగ కాలమునందు వాటియొక్క త్యాగము వరింపబడుచున్నది. ఈ ప్రకారము ఉభయధాశ్రవణము వలన సుకృతదుష్కృతములలో ఏకదేశమునకు దేహవియోగకాలము నందుత్యాగమా? శేషాధ్వని యందా? లేక దేహవియోగకాలమే వాటి యొక్క నిర్విశేషహానమా? అనుసందేహములో ఉభయధా త్యాగమని పూర్వపక్షము సిద్ధించగా విద్వాంసుని యొక్క చరమదేహ వియోగో త్తరము సుకృతదుష్కృతఫలభోగాభావముచే సుకృతదుష్కృత శేషానువృత్తియందు ప్రయోజనవిరహముచేదేహవియోగకాలమేసుకృ తదుష్కృతముల నిర్విశేషముహానమని "సామ్పరాయే తర్తవ్యాభా వాత్" అనే సూత్రముచే సిద్ధాంతము చెప్పబడినది. సామ్పరాయము నందు దేహావసానమే సుకృతదుష్కృతములయొక్క నిర్విశేషము

హానమేతర్త్వాభావాత్=సుకృతదుష్కృతములచే ప్రాప్తవ్యఫలాభావ మని సూత్రార్థము.

అట్లయినచో దేహవియోగకాలమునందు మార్గమునందును వాటి యొక్క త్యాగపరనము ఎట్లకుదురునని ఆశంకచేయగా కౌషీతకుల ఉపనిషత్తుయందు "తత్సుకృతదుష్కృతే దూనత" అనువాక్యము "సఏతం దేవ పంథానమాపద్య" అనుఅను వాక్యావయవమునందే పఠింపదగినది. అందువలన మొదటసుకృతదుష్కృతహానము తర్వాత దేవయానమార్గముగుండాప్రయాణముచేయడం అనే అర్థ లాభమునకు విరోధములేదని "ఛందతః ఉభయావిరోధాత్" అను సూత్రముచే తెలియుచున్నది. ఉభయావిరోధాత్ = చూపించబడిన రెండువిధములగు శ్రుతివిరోధాభావ నిర్వాహముకొఱకు, ఛందతః = ఇష్టానుసారము వాక్యములకు అన్వయము చెప్పదగినదని సూత్రార్థము.

ఈ ప్రకారము చూపించదగిన శ్రుతిద్వయవిరోధశమనమునకూడా సుకృతదుష్కృతములకు రెండువిధముల హానాభ్యుపగమములందు బ్రహ్మవిదునకు దేవమార్గమున గమనశ్రుతివిరోధము దుర్నిరోధము అను ఆశంకనివారింపదగినదిఆయీ శంకను "గతేరర్థవత్త్వము" అను సూత్రద్వయముచేత చెప్పిపరిహరించుచున్నాడు. అచటప్రథమ సూత్రమున పూర్వపక్షమును ఆశంకించిచెప్పబడు చున్నది. రెండవ దానిచేపరిహరింపబడుచున్నదని వివేకము. సుకృత దుష్కృత లక్షణకర్మకు ఉభయథాఏకదేశ దేహవియోగకాలమునందు వినాశము శేషాధ్వనియందు నాశము అనే రెండు విధములనాశము ఉండగా

గతేః = గతి శ్రుతి యొక్క అర్థవత్వమబాధితార్థకత్వము సంభవించు చున్నది. లేనిచో దేహవియోగకాలమునందు కర్మలనిశ్శేషలక్ష్యము నందు విరోధము, అర్చిరాది మార్గమున గమన శ్రుతి విరోధము ప్రసజ్యమని ప్రథమసూత్రార్థము.

దీని ఆశయమిది. ఈ విద్వాంసులయొక్క దేహవియోగకాలమే కర్మలయొక్క నిశ్శేష క్షయమైయుండగా "నిమిత్తాపాయేనైమిత్తికాపాయము" అను న్యాయముచే కర్మారబ్ధమునకు స్థూలసూక్ష్మశరీర రూప వివిధదేహమునకు కూడానాశప్రసంగముచేత దేహవిశేషమును పొంది చంద్రునియొక్క సంవాదాది గర్భ దేవయాన మార్గగత్యసంభవముచే విద్వాంసునకు ఆ విధమగుగతి ప్రతిపాదకమనే శ్రుత్యర్థము శూన్యత్వమేయని ప్రసజ్యమగుచున్నది. అందువలన రెండువిధముల నాశమని అంగీకరించదగినదే అనితెలియుచున్నది. ఈశంకను తొలగించుచున్నాడు "ఉపపన్నః తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్" అను సూత్రముచే ఈశంకను తొలగించుచున్నాడు. విద్వాంసునకు దేహవియోగకాలమునందు కర్మలయొక్క నిశ్శేషక్షయము యుక్తమే. తల్లక్షణః దేహసంబంధరూపమగు, యో అర్థః = వస్తువు, తస్యోపలబ్ధేః ఉపలభ్యమానమువలనలోకమునకు వలెనది సూత్రార్థము.

తాత్పర్యము :- నిశ్శేషక్షీణకర్ముడగు ముక్తునికికూడా "స ఏకధా భవతి, త్రిధాభవతి, పంచధా భవతి సప్తధా" అను శ్రుతులందు దేహ సంబంధసద్భావముయొక్క ఉపలభ్యమానముండుటచే క్షీణకర్మునికి శరీరమేలేదు అనెడి అర్థము అనంగీకారమయినది. అందువలన

విద్వాంసునియొక్క దేహవియోగకాలమే కర్మలయొక్కనిశ్శేష క్షయమునందుకూడా విద్యామాహాత్మ్యస్థాపిత సూక్ష్మశరీరసంబంధ సంభవముచే ఆశరీరముచేతనే విద్వాంసునియొక్క అర్చిరాదిమార్గ గమనోపపత్తికి అట్టిగతివిరోధములేదు ఏ ప్రకారముగానైతేలోకము నందు సస్యముకొరకు ఇతరునిచేనిర్మింపబడినచెరువుసస్యాదిప్రయో జనాభావమునకూడా గ్రామముకొరకు ఇతరునిచేసెలకొల్పబడుచున్నదో అట్లే సుఖదుఃఖోపభోగములకొరకు కర్మలచే ఆరంభింపబడిన శరీరము నకు బ్రహ్మవిద్యచే స్వఫలభూతార్చిరాదిమార్గగమనోపపత్తికొరకు స్థాపనసంభవమునకు లోకన్యాయసిద్ధత్వముండుటవలన అన్వియింగ వలయును.

ఈ ప్రకారము "గతేరర్థవత్త్వముభయథా అన్యథా హి విరోధః" అను సూత్రముయొక్క నిర్గుణబ్రహ్మవిద్యార్చిరాదిగత్యభావవ్యవ స్థాపనపరత్వాభావముచే దానిఆధారములేకుండా"సమానానాసృత్యుప క్రమాత్" అను సూత్రముయొక్క సగుణబ్రహ్మవిన్మాత్ర విషయ తాసిద్ధియని ఆ సూత్రముయొక్కసామాన్యబ్రహ్మవిదుడు మరియు ఇతరులయొక్క నాడీప్రవేశమునకంటె ముందరఉత్క్రాన్తిఅవశిష్ట మను ఇలాంటిఅర్థవ్యవస్థాపనపరతయొక్క దురపహ్నవతచే "స్పష్టోహ్యేకేషామ్" అను సూత్రముచే బ్రహ్మవిదునకు ఉత్క్రాన్తి ప్రతి షేధ పరత్వమునందు సూత్రమునందు చేయబడిన విప్రతిషిద్ధార్థ కథన ప్రసంగము దుర్వారమే అగుచున్నది.

మరియు బ్రహ్మవిద్యానిష్టులందు ఎవని ఉత్క్రాన్తి నిషేధింప బడినదని తెలిసికోదగినది? అని అన్నచో సద్విద్యానిష్టునికికాదని తెలి యుచున్నది. ఛాందోగ్యమునందు సద్విద్యాప్రకరణము నందు 14వ

ఖండమునందు "ఆచార్యవాన్ పురుషోవేద, తస్య తావదేవచిరం యావన్న విమోక్ష్యేఅథ సంపత్స్యే" అనిసద్విద్యానిష్ఠునకు ప్రారబ్ధావసానమునందు బ్రహ్మసంపత్తిని చెప్పి తదుత్తరఖండమున "యథా స్వవాఙ్మనసి సంపద్యతేమన, ప్రాణే ప్రాణస్తేజసి తేజః పరస్యాం దేవతాయామ్" అను బ్రహ్మసంపత్యర్థముచే ఉత్క్రాన్తిని ప్రతిపాదించుటచే తదుత్క్రాన్తికి ప్రతిషేధాయోగముండుట వలన. అది అవిద్వద్విషయమని చెప్పుట యుక్తముగాదు "వాఙ్మనసిదర్శనాచ్ఛబ్దాచ్చ" మొదలగు సూత్రములచే దానియొక్క ఉత్క్రాన్తి స్వరూపమును విశోధించి "సమానాచాసృత్యుపక్రమాత్" అనుసూత్రముచే దానికి విద్వత్వము అవిద్వత్వము రెండింటిసాధారణ్యమును సూత్రీకరించినందువలన, ఇతరులచేకూడా ఉక్త శ్రుతివ్యాఖ్యానావసరమునందు సంసారిణుల ఏమరణక్రమమున్నదో అదియే ఈవిద్వాంసునికూడా సత్సంపత్తి క్రమము ఇట్లుచెప్పబడినదనే ఉక్త శ్రుతియొక్కఅవతారితమువలన ఆనందమయుడు సవిద్యానిష్ఠునిచేకూడాఇది పొందదగినది కాదు. తైత్తిరీయోపనిషత్తునందు "బ్రహ్మవిదాప్నోతిపరమ్" అను వాక్యముచే ఆనందమయవిద్యను ప్రస్తుతీకరించి"సత్యంజ్ఞానంఅనన్తం బ్రహ్మ" అను శ్రుతి వాక్యముచే బ్రహ్మనుతెలుసుకొనడం పొందడం మొదలగువాటియొక్క స్వరూపమును సంగ్రహముగా వివరించిమరల "తస్మాద్వాఏతస్మాద్వా ఆత్మన ఆకాశః సంభూతః" అను శ్రుతివాక్యముచేవిస్తరముగావాటియొక్కస్వరూపనిరూపణావసరమునందు"బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను ఉపక్రమోపక్షిప్త బ్రహ్మ స్వరూపవిశదీకరణకొరకు "అథాతోఽనుప్రశ్నాః" అను ప్రాప్తిస్వరూపజిజ్ఞాసచే ప్రశ్నను ఉంచి దానికి సమాధానమునిచ్చుసందర్భమున "స య ఏవంవిత్ అస్మాల్లోకాత్ ప్రేత్య,ఏతమన్నమయమాత్మానముప సంక్రా

మతి” అనుశ్రుతివాక్యారంభముచే “ఏతమానన్దమయమాత్మానముప సంక్రామతి” అనుచివరిశ్రుతివాక్యముచేత బ్రహ్మప్రాప్తిస్వరూపమును విశదముగా ఉపదేశించి మరలదానియొక్క ప్రాప్తి స్వరూపమును విశదతమప్రతిపత్తి కొరకు భృగువల్లిలో చెప్పబడినది “స య ఏవం విత్ అస్మాల్లోకాత్ ప్రేత్యఏతమన్నమయమాత్మానముపసంక్రమ్య” అని ఆరంభించి “ఏతమానన్దమయమాత్మానముపసంక్రమ్యఇమా ల్లోకాన్ కామాన్నీ కామరూప్యనుసంచరన్,ఏతత్సామగాయన్నాస్తే” అను వాక్యముచే ఆనందమయవిద్యానిష్ఠునకు ఈలోకము నుండి లోకాంతర ప్రాప్తిపూర్వక ఆనందమయాత్మ ప్రాప్తికొఱకు తత్సంబంధ అనుభవ పూర్వకమగు తద్విభూతిభూతసర్వలోక సంచారమునుచెప్పి యుండుటవలన సూత్రార్థముస్పష్టమగుచున్నది.

ఇచట కొందరు జలూకాదులవలె సంక్రమణంచెప్పబడటంలేదని తెలియజేయుచున్నారు. ముఖ్యమైన సంక్రమణమే “ఉపసంక్రామతి” అని ఇచట పఠింపబడుచున్నదనిఅన్నచో అన్నమయాది కోశ ములు కనిపించక పోవుటవలన అచట ఆయర్థము. అందువలన ప్రాప్తి సంక్రమణముకాదని ఇతరులచేచెప్పబడినదన్నచో అదికూడా కాదు. “బ్రహ్మవిదాప్నోతిపరమ్” అని ఉత్క్రాన్తియొక్కయు “రసంహ్యే వాయంలబ్ధ్వానందీ భవతి” అనిమధ్యనఅభ్యస్తమైన ఆనందమయము వలన అనన్యబ్రహ్మప్రాప్తికి “ఏతమానన్దమయాత్మానముపసంక్రామతి” అనే ఈ ఉపసంహారమునకు స్వరసతగా ప్రతీయమానమగుటచే స్వరసతయొక్క ప్రతిపన్నతాదృశార్థమును వదలి అర్థాంతర కల్ప నకు అన్యాయముండుటవలన. “విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్ పరంపురుషముపైతి దివ్యమ్” అనుశ్రుతియందలి ప్రాప్యతను ప్రాప్త్య

ర్థకముచే "ముక్తోపసృప్యవ్యపదేశాచ్చ" అనే సూత్రముచే వ్యాఖ్యానము చేయుచూ సూత్రకారుడగు వ్యాసభగవానునిచే ముక్తిప్రకరణస్థానములను పొందదగం పొందుచున్నది అను ఉపసంక్రమతుల ప్రాప్త్యర్థకములను స్పష్టీకరించినందువలన ముక్తోపసృప్యత్వము కుదురుచున్నది.

మరియు ఆనందమయుడు కానివాడు పరమాత్మ కాడు అచట ప్రవేశించడం సంక్రమణము కాదు. అయితే అవిషయబ్రహ్మాత్మజ్ఞానముచే ఆనందమయాత్మ భ్రాంతిచే తెలియజేయబడినబాధ ఇచటవివక్షితమైయున్నదని మీ ఆశయము. అట్లను కొనుటమిక్కిలి అయుక్తము. ఎందువలననగా అది సూత్రకారాభిప్రాయవిరుద్ధమగుటవలన. ఆనందమయాధికరణమునందు "ఆనందమయోఽభ్యాసాత్" అనెడి ఎనిమిది సూత్రములచే ఆనందమయునియందే పరమాత్మతత్వము వ్యవస్థాపితమైనదని భగవంతుడగు సూత్రకారుని యొక్క అభిప్రాయము.

అది ఎట్లనగా తైత్తిరీయోపనిషత్‌నందలి ఆనందవల్లిలో "తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తర ఆత్మాఽనన్దమయః" అని పఠింపబడుచున్నది. ఇచట ప్రతిపాదింపబడిన ఆనందమయుడు జీవుడా? లేక పరమాత్మనా? అనిసంశయమురాగా "తస్యైష ఏవ శారీర ఆత్మా, యః పూర్వస్య" అని ప్రకృతానన్దమయునకే శారీరత్వశ్రవణము. శారీరత్వముండుటవలన శరీరసంబంధిత్వరూపమునకు జీవధర్మముండుటవలన జీవుడు ఆనందమయుడు అను పూర్వపక్షము ప్రాప్తించగా "ఆనన్దమయోఽభ్యాసాత్" అను సూత్రముచే సిద్ధాంతము చెప్పబడుచున్నది. ఇచట "భేదవ్యపదేశాచ్చ" అనే అంతరాధికరణసూత్రము వలన "అన్యః" అను పదము ఆకృశ్యమానమగుచున్నది. అభ్యస్యతే

గుణ్యత ఇత్యభ్యాసః దీనికిఅభ్యస్యమానమని అర్థము. అట్లీశతగుణి తోత్తర క్రమముచే అభ్యస్యమానములగు ఆనందరూపాలింగము వలన ఈ ఆనందమయుఁడు జీవునకంటె భిన్నుఁడనిసూత్రార్థము.

తాత్పర్యము :- "అన్యోఽన్తరః ఆనన్దమయః"అని పఠించినందు వలన ఆనన్దమయాత్మునకు ఆనందముయొక్క ఇయత్తాను నిర్ణయించు టకై "సైషాఆనన్దస్య మీమాంసాభవతి" అనిఆరంభించి "యువా స్యాత్ సాధు యువాధ్యాయకః" అనెడి వాక్యముచే "సఏకోమానుష ఆనన్దః" అనుఅంత్యవాక్యముచేతను మనుష్యులందు అసంభావితమను ఒకానొక ఆనందమును మనుష్యానందత్వముచే పరికల్పించి మనుష్య గంధర్వులుమొదలు చతుర్ముఖబ్రహ్మపర్యంతము శతగుణితమైన పూర్వపూర్వానందమునకు ఉత్తరోత్తరైకానందతను పరికల్పించి శత గుణితమైనచతుర్ముఖానందమునకుఆనందమయాత్మసంబంధఏకానంద తనుపలికిఆనందమయాత్మకునియొక్కఆనందముఇంతయనినిరతిశయ ప్రకర్షముగాబోధించిఅట్టిఆనందమునకుయథావదుక్తతనుచూడక 'యతో వాచోనివర్తన్తే,అప్రాప్యమనసాసహ, ఆనందంబ్రహ్మణోవిద్వాన్"అని ప్రకృత ఆనన్దమయాత్మయగు ఆనందమునకు వాఙ్మనసాగోచరతను పలికి విరమింపజేయుడమైనది.

ఈ మీమాంసచే "అన్యోఽన్తర ఆత్మానన్దమయః"అనుచోట ఆనంద మయము అనెడి మయదర్థప్రాచుర్యము అపరిచ్ఛిన్నత్వరూపమని చెప్పబడుచున్నది. ఈ ప్రకారము ఉక్తమీమాంసావధారితాపరిచ్ఛే ద్యతాకము ఉపాధ్యనుక్తిసిద్ధనిరుపాధికతాకమైనఈ ఆనందమే జీవా త్మలందు ఎట్లు అయినమూ అసంభవమగుచూ స్వాశ్రయమైన ప్రకృ

కానందమయం జీవునకంటెఅతిరిక్తమయినదని జ్ఞాపకము చేయు చున్నది.

మరికొందరు "అన్యోఽన్తరఆత్మానన్దమయః తస్యప్రియమేవ శిరః మోదో దక్షిణః పక్షః, ప్రమోదఉత్తరః పక్షః ఆనన్ద ఆత్మా బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" అనుచోట ఆనందమయావయవత్వముచే బ్రహ్మము ప్రతిపాదింపబడియున్నదా? లేక "బ్రహ్మపుచ్ఛమ్" అనెడి పదముచేత బ్రహ్మకు ఆనందమయపుచ్ఛత్వము చెప్పబడినందున ఆనందమయావయత్వముచేతనే బ్రహ్మము ప్రతిపాదింపబడినదా? అనిపూర్వపక్షమురాగా "ఆనన్దమయోఽభ్యాసాత్" అనుసూత్రముచే సిద్ధాంతముచెప్పబడుచున్నది. ఆనందమయవాక్యమునందలి బ్రహ్మ పుచ్ఛమని వాక్యమున వరింపబడిన బ్రహ్మ ప్రధానముగా ప్రతి పాదింపబడినది. "అసన్నేవసభవతి, అసద్బ్రహ్మేతి వేదచేత్, అస్తి బ్రహ్మేతిచేద్వేద సన్తమేనం తతో విదురితి" అని బ్రహ్మశబ్దము యొక్క అభ్యాస దర్శనమువలననిసూత్రార్థము.

తాత్పర్యము :-"అన్యోఽన్తర ఆత్మానన్దమయః" అనుఆనందమయ పర్యాయమునందలిఆనందమయపదము ప్రధానముగా ప్రతిపాదించ బడలేదు దానిని ప్రధానముగా ప్రతిపాదించినట్లయితే అనంతర శ్లోకమునందు ఆనందమయము అనుకృశ్యమానమగుచున్నది. అన్న మయాది పర్యాయగత శ్లోకములకువలె అన్నమయాదిత్వము ప్రతి పాదించబడినదా? అన్నచోఅదిఅట్లు ప్రతిపాదించబడలేదు. అనుకృశ్య మానమగుచున్న బ్రహ్మమరలపుచ్ఛత్వముచే చెప్పడిబడియున్నది అందువలన ఆనందమయపర్యాయమునందు పుచ్ఛత్వముచే చెప్ప బడిన బ్రహ్మయే ప్రధానముగా ప్రతిపాదింపబడియున్నాడు. ఆనంద

మయుడన్నచో అన్నమయాదులకువలె తత్ప్రతిపత్త్యుపాయముచే ప్రతిపాదింపబడియున్నాడు. అందువలన ఆనందమయుడు పరమాత్మ కాడు, మరియు "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" అని చెప్పబడినదే పరమాత్మయని వ్యాఖ్యానము. ఆ బ్రహ్మ "ఆనన్దమయః" అనివరించబడిన ధర్మికి హానము పరించబడని ధర్మికి కల్పనము. పూర్వోత్తర అధికరణములందు అనువృత్తునకు ప్రధానజీవవైలక్షణ్యరూపసాధ్యునకు హానము అందులోను చూడబడిన సాధ్యమునకు కల్పనము మొదలగు బహుదోషదుష్టత్వమువలన అనుపాదేయము.

"ఆనన్దమయః" అనుధర్మివాచకపదము పూర్వోత్తరాధికరణము లందు సాధ్యసమర్పణకై అంతరధికరణమునందు "భేదవ్యపదేశాచ్చాన్యః" అని సూత్రమునందు అన్యపదము ధర్మ్యుపస్థాపకానందమయపదోపస్థాపితచే అవిలమ్బితోపస్థితికునకు అభ్యాసహేతుతాలాభమునకై "ఆనన్దమయోఽభ్యాసాత్" అని ఆనన్దమయ పదావ్యవహితోత్తర మభ్యాసపదమును ప్రయోగించెడి భగవానుడగుసూత్రకారుడుమరల ఆనందమయునకేయధోక్తరీతిచే పరమాత్మత్వమును అంగీకరించుచున్నాడు. అందువలననే ఆనందాద్యధికరణమునందు ఆనందత్వాదులకు బ్రహ్మధర్మత్వముచే సర్వబ్రహ్మవిద్యలందను ఉపసంహార్యతను "ఆనన్దాదయః ప్రధానస్య" అనుసూత్రముచే పలికి "ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హిభేదే" అని అనంతరసూత్రమునందు ఆనందమయమును పరికృత్యామ్నాతములను ప్రియశిరస్త్వాదులకు కూడా బ్రహ్మధర్మత్వావిశేషమువలన సమస్తబ్రహ్మవిద్యలందు ఉపసంహార్యత యుండునని ఆశంకించి నిరాకరించియున్నాడు. ఒకవేళ సూత్రకారుడు ఆనందమయునకు అబ్రహ్మత్వమును

అభిసంధించినచోఎట్లుప్రియశిరస్త్వాదులగుఆ బ్రహ్మధర్మములకుఆంతట ప్రాప్తిని ఆకాంక్షించవచ్చుకాదా? శ్రుతికూడా ఆనన్దమయునకే పరమాత్మత్వమును స్ఫురపతగాఅంగీకరించుచున్నది.

అదిఎట్లనగా ముముక్షుజనానుజిగృక్షు శ్రుతి "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అని ఆరంభించుచూ బ్రహ్మయనుపరతత్త్వమును, విత్ అనెడి పరమహితమును పరమునుపొందుచున్నాడని పరమప్రాప్యమును ఉపదేశించి "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" అనువాక్యముచే బ్రహ్మ స్వరూపమును "యోవేదనిహితం గుహాయామ్"అనువాక్యముచే వేదన స్వరూపమును "సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణావిపశ్చితా" అనే వాక్యముచే ప్రాప్యస్వరూపమును సంగ్రహముగావివరించిమరల సవిస్తరముగావాఖ్యానించదలచినవాడై పరబ్రహ్మయొక్క సకలేతర పరి త్యాగపూర్వకముగా ప్రాప్యత్వోప పాదనకై "తస్మాద్వాఏతస్మాదా త్మనః ఆకాశః సంభూతః" అ ఈ బ్రహ్మయొక్కసమస్తనిరుపాధికాత్మ త్వమును పలికి, తదభిధానవ్యంజిత నిరుపాధికశేషత్వముచే అతని యొక్క పరమప్రాప్యత్వమును ఉపపాదనచేసి మరల అదే పరమ ప్రాప్యత్వమును తదుపయుక్తగుణవిభూతి ప్రకర్షప్రయుక్త పరమ భోగతాప్రదర్శనచే ఉపపాదించుటకు పరమ పురుషార్థసాధనానుష్ఠానో పయోగికరణ కలేబరప్రధానపూర్వకముగా సకలచేతనాంతరాత్మతయా వస్థానకథన ముఖముగా అపరమశేషియొక్క సకలచేతనో జ్జీవనము నందు స్వతః ప్రవృత్తమయిన దానిచే అతనియొక్క సూపాసతను వ్యంజనముచేయుటకు ముందుచెప్పబడిన ఆత్మత్వము సర్వాంతర త్వముచే ఉపపాదించుటకును "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" అనుఆదిమవాక్యముచే "అన్నాత్పురుషః" అనుచివరివాక్య ముచేతత్కృతభూతభౌతికసృష్టినిచెప్పిలోకము నందు ఏవప్రకారముగా

సూక్ష్మారుంధతిని చూపించెడిపురుషుడు సన్నిహితమగుస్థూలనక్ష త్రమునుచూపించి మొదట ఇది అరుంధతియనిపలికి అచటఅరుంధ తిని బుద్ధియందు ప్రతిష్ఠింపజేసి మరలకూడాఅచటఅబుద్ధిని నివర్తింప జేసిసమీపముగను సూక్ష్మముగను సూక్ష్మతమముగనున్న నక్షత్ర మును చూపించి క్రమముగా తాత్వికారుంధతిని ప్రదర్శించుచున్నాడు అట్లే మొదట స్థూలశరీరమును "స వా ఏష పురుషో అన్నరసమయః అని ప్రదర్శించి అటుతర్వాత ప్రాణవృత్తిప్రచురమగు ప్రాణమయ మును "ఏష స ఆత్మా" అని ప్రదర్శించి అచటప్రకాశితాన్తాత్మబుద్ధి యందు ప్రతిష్ఠించి ఆతర్వాత మననవృత్తిప్రచురమగు మనోమయ మును "ఏష స ఆత్మా" అని ప్రదర్శించి పూర్వముపేర్కొన్న ప్రాణ మయమునందు ప్రక్రాంతాత్మబుద్ధిని నివర్తింపజేసి మరలతదనంత రము విజ్ఞానమయమగు జీవాత్మను "ఏష సఆత్మా" అని ప్రదర్శించి ఆతర్వాత ఆనందప్రచురఆనందమయమును "ఏషసఆత్మా" అని ఉపదేశించి విరమించడమైనది.

మరలకూడా "ఆనందమయః" అనుచోట మయడర్థము ప్రాచు ర్యము, ఆనందమును గుణవిభూతిప్రకర్షప్రయుక్తమని వ్యంజనము చేయుటకు "సైషానన్దస్యమీమాంసా భవతి" అనిఆరంభించి "యువా స్యాత్ సాధు యువాధ్యాయకః" అనుగుణవిభూతి ప్రకర్షప్రయుక్త మనుష్యానందమునుపలికి ఉత్తరోత్తరస్థానమున అట్టి ఆనందము శత గుణమైనదనిపలికి "సఏకో బ్రహ్మణ ఆనన్దః" "యతోవాచోనివర్తన్తే" అని గుణవిభూతిప్రకర్షప్రయుక్త బ్రహ్మానందముయొక్క వాఙ్మనసా పరిచ్ఛేద్యతను పలికియున్నాడు. దీనిచే గుణవిభూతిప్రకర్షప్రయుక్త నిరతిశయానందవత్తచే ముందుచెప్పబడిన ఆనందమయాత్మకుడగు

బ్రహ్మయొక్క సకలేతరపరిత్యాగ పూర్వకపరమప్రాప్యత్వోపయుక్త భోగ్యతాప్రకర్షమును తేటపరచడమైనది. ఆరంభమునందు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అనుచోట పరమప్రాప్యతచే పరంబ్రహ్మము చెప్పబడినది. ఉపసంహారమునందుకూడా "ఏతమానన్దమయ మాత్మానముపసంక్రామతి" అనిఆనందమయశబ్దముచే ప్రాప్యవాచిచే ఉపదేశింపబడుచున్నది, ఇచట ఉపసంక్రామతి అనే అతిక్రాంత్యర్థమును చెప్పడం శక్యము కాదు. ఎందుకనగా దానికి తదర్థముచేతనే అవ్యుత్పన్నత్వముండుటవలన. అయితే లక్షణాకల్పమునందును అదియేదోషము. మధ్యలోను "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి" అనుచోట అతడేయని ప్రకృతానందమయునే పరామర్శించి అతనికే జగత్కారణత్వము చెప్పబడినది ఒకవేళఆనందమయుడు పరమాత్మకాకపోయినచో అతనికిచెప్పబడుచున్న జగత్కారణత్వమును అనుపపన్నమగును.

"సోఽకామయత"అనుచోట తచ్ఛబ్దముచే ఆనందమయుడు పరామర్శింపబడుటలేదన్నచో "తస్మాద్వా ఏతస్మాదాత్మనః" అని ప్రకృత ఆత్మపరామృశ్యమగుచున్నదని చెప్పుటలో అనుపపత్తిలేదని చెప్పకూడదు. సర్వనామ్నవ్యవహిత ప్రధాన పరామర్శిత్వమునకే స్వారసికతచే "తస్మాద్వాఏతస్మాదాత్మనః" అనుచోట వ్యహితాఽప్రధాన పరామర్శిత్వము అయుక్తమై యుండుటవలన. అందువలనఉపక్రమము మొదలు ఉపసంహారమువరకు ఆనందవల్లి యొక్క స్వరసతగాపర్యాలోచనచేయగా ఆనందమయుడు పరమాత్మయేయని శ్రుతియొక్క ఆశయము అని స్పష్టముగా తెలియుచున్నది.

ఆనందమయమునకుపరమాత్మమునందుబంధకము ఏమియును

లేదు. కొందరు "ఆనందమయః"అనుచోట మయట్ వికారవాచియని చెప్పుదురు. వికారార్థకమయట్ ప్రత్యయము ప్రవాహపతితమగుట వలన అట్లు చెప్పబడుచున్నది, అందువలననే ఆనందవికారుడైన ప్రస్తుతఆనందమయుడుపరమాత్మపదమునకు అర్హుడుకాడని తెలియుచున్నది. ఎందుకనగా పరమాత్మకు నిర్వికారత్వముండుటవలన. ఇచటనో యతనికి వికారరూపత్వముండుటవలన అది అట్లుకాదు.అన్నమయః, ప్రాణమయః మనోమయః, విజ్ఞానమయః "అని అంతట మయట్‌నకు ప్రాచుర్యార్థత్వముచే వికారార్థముండుట వలన. ఆనందమయునకు పరమాత్మత్వమునందు బాధకము లేకున్నది.

మఱికొందరు "తస్యప్రియమేవ శిరః" అను వాక్యముచే శిరః పక్షపుచ్ఛాదిమత్త్వావయవత్వముచే చెప్పబడిన ఆనందమయునకు పరమాత్మత్వముసంభవించడం యుక్తముకాదనిభావించుచున్నారు ఎందుకనగా పరమాత్మకుఅవయవిత్వా సంభావముండుటవలన అని అన్నట్లయితే అదియునుకాదు పరోక్షమగు ఆనందమయునకు ప్రతిపత్తృబుద్ధ్యారోహ సౌకర్యమునకై ప్రియమోదాదులగు ఆనందవిశేషములకు శిరస్సు మొదలగువాటిచే రూపణమాత్రమున అచట వివక్షితమయిన ఆనందమయునకుపరమార్థతవలన అవయవిత్వమునకు అచట అవివక్షితముండుటవలన.

ఆనందపదపర్యాయమునందు "తదప్యేషశ్లోకోభవతి" అను శ్లోకమునందు ఆనందమయమును అననుకృశ్యముచేసి బ్రహ్మశబ్దాభ్యస్యతచే ఆనందమయపర్యాయమునందు పుచ్ఛత్వముచే నిర్దిష్టముచేయడమే ప్రకాంతమైన బ్రహ్మగా తెలియబడుచున్నదని అన్నచో అదియునుంగాదు. ప్రకరణమునందున్నట్టి బ్రహ్మాత్మానందమయశబ్దముల

ఏకార్థతచే అందులోని మరొకశ్లోకముచే నిర్దేశింపబడిన ఆనందమయు నకు పరమాత్మత్వాబాధకత్వాభావముండుట వలన అట్లుచెప్పబడినది

ఇది మరల వివేచనీయమయినది. ఆనందమయుడు పరమాత్మ కాకపోయినచో "సైషాఆనన్దస్యమీమాంసాభవతి" అనుస్థలములలో ఎవరి ఆనందమీమాంసః అని తెలుసుకోదగినది ఇందుబ్రహ్మనుగూర్చి కాదు. బ్రహ్మయొక్క ఆనందవత్త మా పక్షమున ముందు చెప్పక పోయినందువలన బ్రహ్మానందమీమాంసయొక్క అప్రసక్తత్వముచే "సైషానన్దస్యమీమాంసాభవతి" అని మొదలయినవాటికిమీమాంసాత్వ ప్రసంగమువలన "స ఏకో బ్రహ్మణ ఆనన్దః" అనునిగమన విరోధ మువలనఆనందమయునకుకూడాఆనందత్వము లేదుఅందువలననిరుక్తా నంద మీ మాంసాऽవిరోధము నకై ఆనందమయుడే ప్రకాంతమగు బ్రహ్మయని ఇదే శ్రుతిఆశయమని అకామముచేతనే అంగీకరింప దగినది.

ఈ ప్రకారము ఆనందమయవిద్యానిష్ఠునకు తద్విద్యాఫల వాక్యమునందు "స య ఏవంవిత్, అస్మాల్లోకాత్ ప్రేత్య, ఏత మానందమయమాత్మానముపసంక్రమ్య,ఇమాన్‌లోకాన్‌కామాన్నీ కామ రూప్యను సంచరన్ ఏతత్సామ గాయన్నాస్తే" అనుచోట ఈ లోకమునుండిలోకాన్తర ప్రాప్తి పూర్వకఆనందమయాత్మప్రాప్త్యభిధా నము చే తద్విద్యానిష్ఠునకు కూడా దేహాదుత్క్రాన్తి సిద్ధిచేఅతనికి కూడా ఉత్క్రాన్తి ప్రతిషేధము సంభవించుటలేదు బృహదారణ్యకమునందలి షష్ఠాధ్యాయ చతుర్థబ్రాహ్మణమున"సవాఏషమహానజ ఆత్మాయోऽయం విజ్ఞానమయఃప్రాణేషుయ ఏ షోన్తర్హృదయ ఆకాశస్తస్మిన్‌శేతేసర్వస్య వశీ సర్వస్యేశానః" మొదలగు వాటిచేఆమ్నాతహార్దవిద్యానిష్ఠునకు

గుణోపసంహారపాదమునందు కామాద్యధికరణమునందు ఉదాహృత బృహదారణ్యకోక్తహార్దవిద్యయొక్క చాంద్యోగ్యోక్తదహర విద్య యొక్క ఐక్యతను వ్యవస్థాపించుటచే చాందోగ్యమునందలి దహర విద్యా ప్రకరణమునందు తద్విద్యానిష్ఠునకు "అథయత్రైతదస్మాచ్ఛరీ రాదుత్క్రామ యత్యథైతైరేవరశ్మిభిరూర్ధ్వమాక్రమతే స ఓమితి వాహ ఉద్వామీయతే స యావత్క్షిప్యేన్మనస్తావదాదిత్యం గచ్ఛత్యే తద్వైఖలు లోకద్వారం విదుషాం ప్రపదనం నిరోధోఽవిదుషాంతదేషః శ్లోకః శతం చైకా చహృదయిస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృ తైకా। తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తి" అను వాక్యములచేదేహాదుత్క్రమ్యమూర్ధన్యనాడులఊర్ధ్వలోక ప్రాప్తిపూర్వకమమృతత్వప్రాప్తిశ్రవణముచే బృహదారణ్యకగత హార్దవిద్యానిష్ఠునకుకూడాఅట్లే ఉత్క్రాన్త్యాదిసిద్ధిచేఅతనికూడా ఉత్క్రాన్తి ప్రతిషేధాయోగముండుటవలన దేహాదుత్క్రాన్తి ఉభయులకుకుదురు చున్నది.

అదిఎట్లనగా ఛాందోగ్యమునందలి అష్టమప్రపాఠకమునందు "అథయదస్మిన్నంతర ఆకాశస్తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్" అని పఠింపబడుచున్నది. అట్లేవాజసనేయకమునందును షష్ఠాధ్యాయచతుర్థ బ్రాహ్మణమున "సవా ఏష మహానజ ఆత్మాయోఽయం విజ్ఞానమయః ప్రాణేషుయ ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మిన్శేతే సర్వస్యవశీసర్వ సర్వస్యేశానః" మొదలయినవి. అచట ఈ రెండింటి మధ్యన విద్యా భేదమా? విద్యైక్యమా? అనుసంశయమురాగా ఒకచోట వశిత్వాది గుణవిశిష్ట ఆకాశమునందుశయనించినఉపాస్యుడు, మరొకచోట అపహతపాప్మత్వాదిగుణ విశిష్టఆకాశుడనిరూప భేదము వలన విద్యా

భేదముకూడా ఉన్నదని పూర్వపక్షము ప్రాప్తించగా “కామాదీతరత్ర తత్రచాయతానాదిభ్యః” అనిసిద్ధాంతము చెప్పబడుచున్నది. ఇతరత్ర తత్రచ = ఛాందోగ్యమునందును. వాజసనేయకమునందును; కామాది= సత్యకాముడు ఇత్యాదికరూపమే, ఆయతనాదిభ్యః = హృదయాయతనత్వసేతుత్వ విధరణాదులు ప్రత్యభిజ్ఞాపకములువాటివలనయని అట్టిదే ఈ విద్యయని ప్రత్యభిజ్ఞాయమగుటవలన ఇదియే సూత్రార్థమని తెలియుచున్నది.

తాత్పర్యము :- అథయదస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకంవేశ్మ దహరోఽస్మిన్నంతర ఆకాశః” అనుచోట దహరాకాశమునకు పరమాత్మాసాధారణ యోగమువలన పరమాత్మత్వము దహరాధికరణమున నిర్ణీతమయినది. వాజసనేయకమునందు “య ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మిన్‌శేతే సర్వస్యవశీ” అనుచోట ఆకాశమున శయనించు పరమాత్మాసాధారణ ధర్మశ్రవణమువలన పరమాత్మత్వము నిశ్చయింపబడుచున్నది. ఈ ప్రకారము రెండుచోట్ల పరమాత్మయే ఉపాస్యుడు. ఆ ఛాందోగ్యమునందు శ్రుతుడైనహృదయాయతనవాచ్యుడు కూడా వాజసనేయమున పఠింపబడుచున్నాడు. అట్లే “య ఆత్మా స సేతుర్విధృతి రేషాం లోకానామసంభేదాయ” అని ఛాందోగ్యమున పఠించిన సేతుత్వం విధరణత్వ్వముకూడా “ఏషసేతుర్విధరణ ఏషాం లోకానామ సంభేధాయ” అనివాజసనేయకమునందుకూడా పఠింపబడుచున్నది. అందువలననే ఇలాంటి ప్రత్యభిజ్ఞాపకములచే విద్యైక్యము నిశ్చయింపబడుచున్నది. రూపము ఉభయత్ర అపహతపాప్మత్వాది గుణాష్టకమే. వాజసనేయకము నందు శ్రుతివశిత్వాదులకు ఛాందోగ్య శ్రుతాపహత పాప్మత్వాది గుణాష్టకాంతర్గత సత్యసంకల్ప విశేషరూ

వతచే పత్యసంకల్పతయే ఉపాస్యతాలాభముచే సత్యసంకల్పత్వము చేతనే తత్సహచరితములయిన అపహతపాప్మత్వాదులకు కూడా సిద్ధి యున్నది.

వస్తుతః ఇచట అపహతపాప్మత్వమే వినబడుచున్నది. అది కర్మఫలాశ్లిష్టరూపము. అదిఇచట "స న సాధునా కర్మణాభూయాన్నో ఏవాసాధునా కనీయాన్" అనివరించబడుచున్నది. అందువలనతత్పూర్వకములయిన విజరత్వాదులకు ఇచటసిద్ధియున్నదని చూడదగినది. వాజసనేయకమునందు నిర్గుణ విద్యవివక్షితమయినదని ఛాందోగ్యము నందు సగుణవిద్యయని అందువలన విద్యైక్యము లేదన్నచో అట్లయి నప్పటికి వాజసనేయకమందు శ్రుతావశిత్వాదులు ఛాందోగ్యమునందు ఉపాసనార్థముప సంహార్యములు. ఛాందోగ్యమున పఠింపబడిన సత్య కామత్వాదికము స్తుత్యర్థము వాజసనేయకమునందుఉపసంహార్యము. రెండుచోట్లను హృదయాయతనత్వమే సామ్యమని సూత్రాశయ వర్ణనము. అది యుక్తముకాదు సూత్రము నందు "సంబధ్యతే" అను అధ్యాహారముచే కామాది సత్యకామత్వాదికమును వశిత్వాదికమును అచట ఇచట వాజసనేయకమునందును చాందోగ్యమునందును "సంబంధ్యతే" అనే అర్థమునకు సూత్రముచే లాభసంభవమున్న ప్పటికీ వాజసనేయకమునందు స్తుత్యర్థము, చాందోగ్యమునందుఉపా సనార్థము అని ఈ సూత్రాసంస్పర్శిత్వమువలన తెలియుచున్నది. గుణోపసంహార పాదోపక్రమమునందు "ఉపసంహారోఽర్థాభేదాద్విశేష వత్ సమానేచ" అని సూత్రమునందు అన్యత్రామ్నాత గుణములకు అన్యత్రోపసంహారమునందువిద్యైక్యమును ప్రయోజకమును పలుకు చున్న సూత్రకారునకు ఈ సూత్రమునందు విద్యైక్యవిరహమున

కూడా గుణోపసంహార విధానాభిప్రాయ కల్పనకు సందర్భవిరుద్ధత్వ మండుటవలన సర్వవేదాంతములందును వైశ్వానరాద్యుపాసన యందును సమానాభిన్నమైయుండ విధిశేషమువలె ఒకే వేదాంతము నందు వైశ్వానరాదితత్తద్విద్యావిధిశేషగుణములకువలె వేదాంతాంతర మునందు పఠించినప్పటికి గుణముల యొక్క అర్థభేదమువలన ఆయా విద్యోపకారకత్వ రూపప్రయోజనైక్యమువలన ఉపసంహారము అను సంధానము చేయవలసినదని తత్సూత్రార్థము.

ఈ ప్రకారము వేదాంతాంతరమున ఆమ్నాతమ యిన గుణము లను వేదాంతాంతరమున ఉపసంహారమునవిద్యైక్యముయొక్క ప్రయో జకతను తెలిపిఎచటవిద్యైక్యమున్నది? ఎచట విద్యైక్యములేదు? అను విచారముకొఱకై ప్రవృత్తుడయిన భగవానుడగు సూత్రకారుడు ఈ అధికరణము నందు విద్యైక్యవిరహమునకూడా ఉపసంహార్యతనుదేని వలె ఎట్లుచెప్పగలడు? ఉక్తప్రయోజన సూత్రమును వ్యాఖ్యానించెడి ఇతరులచేతనే "యదిహి విజ్ఞానభేదో భవేత్ తతో విజ్ఞానాన్తరనిబద్ధత్వా ద్గుణానాం ప్రకృత విప్రకృతి భావాభావాచ్చన స్యాదుపసంహారః" అనే సూత్రాశయము వర్ణింపబడినది.అందువలనఇచటవిద్యైక్యవిరహము నకూడా ఉపసంహార్యతాభిప్రాయకల్పనము సందర్భవిరుద్ధమే మఱియు ఇచట విద్యైక్యవిరహమున విద్యాంతరామ్నాతగుణములకు విద్యాంతరోపసంహారమునకు నిర్నిమిత్తత్వాపాతమైనప్పటికి చెప్ప బడిన ఆశయవర్ణనము మంచిదికాదు.

హృదయాయతనసేతుత్వ విధరణత్వాదులను ఉభయత్ర పఠించినందున సామ్యమువలన పరస్పర గుణోపసంహారము కాదని నిర్నిమిత్తతా ప్రసంగము కాదని చెప్పకూడదు. ఒకానొక ఆధారముచే

సామ్యమునకు విద్యాంతరములందును సులభత్వముచే వాజసనేయోక్త హార్దవిద్యయందు చాందోగ్యోక్తహార్దవిద్యాగుణములకే ఉపసంహారముఅనునెడ నియామకాభావ ప్రసంగముండుటవలన, మరల ఆకారములచే సామ్యమునకు నియామకత్వానుసరణమునకూడా శాండిల్యవిద్యయందుకూడా ఆవిధమగు సామ్యముండుటవలన తద్గుణములకుకూడా ఉపసంహార్యతయొక్క దుర్నివారత్వముండుటవలన, "మనోమయోఽయం పురుషో భాః సత్యం తస్మిన్నంతర్హృదయే యథా వ్రీహిర్వా యవో వాస ఏషసర్వస్యవశీసర్వస్యేశానః సర్వమిదం ప్రశాస్తియదిదం కించ" అని ఆమ్నాతమైన ఆ హృదయాయతనత్వ సర్వవశిత్వ సర్వేశానత్వాదులైన అనేకాకారములచేసామ్యముండుటవలన సూత్రార్థముపొసగుచున్నది,

మరియు "సర్వ వేదాంత ప్రత్యయః చోదనాద్యవిశేషాత్" అను సూత్రముచేత సంయోగరూపచోదనాఖ్యములకు అవిశేషముచే విద్యైక్యముగా వ్యవస్థాపనచేసి "ఉపసంహారేఽర్థాభేదాద్విధిశేషవత్ సమానేచ" అను సూత్రముద్వారా విద్యైక్యముచే గుణోపసంహారమును వ్యవస్థాపనచేయు సూత్రకారునియొక్క విద్యైక్య ప్రయోజకమునకు సంయోగరూపచోదనాఖ్యానములకు అవిశేషముండుటవలన తన్నిబంధనైక్యమునకే గుణోపసంహార హేతుత్వాభిప్రాయవర్ణనోచితమువలన ప్రకృతమునందలి సంయోగాదులఅవిశేషమునకు విద్యైక్యహేతువు యొక్కఅక్షతచే తన్నిబంధనవిద్యైక్యమునుపేక్షించి సూత్రకారునిచే చెప్పబడని అతి ప్రసక్తమయిన ఒకానొక ఇతరమయిన గుణోపసంహారమునందు హేతుత్వము సూత్రకారాభిమతమనే యుక్తి అత్యంతాసమంజసమే.

అట్లయినచో ఫలసంయోగమనునది రెండుచోట్ల అవిశిష్టమే "అభయం వై బ్రహ్మభవతి య ఏవం వేద" అని వాజసనేయకము నందు "అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే" అను చాందోగ్యమునందుకూడా బ్రహ్మప్రాప్తికే దహర విద్యాఫలత్వముండుటవలన బ్రహ్మఅగుచున్నాడు స్వరూపావిర్భావముచే బ్రహ్మసదృశుడగుచున్నాడని శ్రుత్యర్థము. రూపము కూడా ఉభయులకు మున్ను చెప్పినట్లుగా అపహతపాప్మత్వాది గుణాష్టక విశిష్టమగు బ్రహ్మయే. చోదనయు "తమేవధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః" అని వాజసనేయకమునందు" తస్మిన్ యదనవస్తద్న్వేష్టవ్యమ్" అని ఛాందోగ్యమునకూడా అవిశిష్టమై యున్నది. ఆఖ్యయును రెండుచోట్ల హార్దవిద్యాఅని అవిశిష్టమై యున్నది. అందువలనసంయోగాదులకు అవిశిష్టత్వముచే విద్యైక్యం దురపహ్నవము వాజసనేయకమునందు ఏ నిర్గుణవిద్యవివక్షితమైనదో చాందోగ్యమునందు అది సగుణవిద యుని ఆరెండికి విదైక్యము లేదన్నచో అట్లుకూడాయుక్తమే వాజసనేయకమునందుకూడా గుణకు విశిష్టవేదనమునకేవిధిత్వితత్వావగమత్వముండుటవలన ఉభయవిద్య సామ్యమున్నది. అదిఎట్లనగా అచట "తమేవధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" అను ఉపాసనను విధించి "సవా ఏష మహానజ ఆత్మా" అని ఉపాస్యగుణములనారంభించి "ఏష సర్వస్యవశీ సర్వస్యేశానః" అను వాక్యముచే అతనికి సత్యసంకల్పత్వమును "ఏషనసాధునా కర్మణా భూయాన్" అనువాక్యముచే అపహత పాప్మత్వమునుఉపదేశించడ మయినది ఇచట అవహతపాప్మత్వాది సత్యసంకల్ప త్వాంతములందు ఆద్యంతములను స్వీకరించుటవలన తన్మధ్యపతితములయిన విజర త్వాదులు కూడా వివక్షితములయినవని తెలియుచున్నది. అందువలన

అపహత పాప్మత్వాది గుణాష్టక విశిష్టతచే ఇచట ఉపాసనము విధిత్సి తమైనదని నిశ్చయింపబడుచున్నది.

తర్వాతదైన "స ఏష నేతినేత్యాత్మా" అను గుణనిషేధమువలన నిర్గుణమే ఇచట ప్రతిపాదింపనిచ్ఛగలగినదని తెలియుచున్నది. ఆ ప్రక్రాంత ఆత్మయే "నేతినేతి" అనే పూరోక్త ప్రకారవిశిష్టముగా తదర్థము కాదని తెలియుచున్నది "సఏషనేతి నేతి" అనే ఉక్తార్థత్వము నందు పరమాత్మయొక్క ప్రమాణాంతరా ప్రాప్తములు సర్వవశిత్వములగుణములు స్వయముగావిధించి మరలస్వయముగా తత్ప్రతిషేధముచే శ్రుతియొక్క ఉన్మత్తత్వ ప్రసంగమువలన కుదురుటలేదు. మరియు ఉపక్రమోపసంహారముల విరోధమున ఉపక్రమా విరోధముచే తీసికొనబడు ఉపక్రమాధి కరణన్యాయసిద్ధిచే ప్రకృతమున "సర్వస్యవశీ" మొదలగు గుణవిధాయక ఉపక్రమ వాక్యవిరోధముచే ఉపసంహారగతమయిన "నేతి నేతి" మొదలగువాక్యగుణనిషేధార్థకత్వమునుపపన్నము.

ఆ ఉపక్రమభూతముచేతనే "మనసైవ ద్రష్టవ్యమ్, నేహ నానాస్తి కించిన, మృత్యోస్సమృత్యుమాప్నోతి యఇహనానేవపశ్యతి" అనువాక్యముచే బ్రహ్మయందు కృత్స్న విశేషనిషేధమువలన "సర్వస్యవశీ" మొదలగువాటికి గుణవిధాయకతా సంభవముకాదని "సఏష నేతి నేతి" అను నిషేధ్యసమర్పరత్వమే దానికి ఆశ్రయణీయమనిచెప్ప దగినది. "నేహనానాస్తి కించిన" అను వాక్యమునకు బ్రహ్మయందు విశేషనిషేధకత్వాభావముండుటవలన దానిచేఅబ్రహ్మాత్మకమగు వస్తువు నిషేధింపబడుచున్నది. ముందట "యస్మిన్ పంచ పంచ జనాః

ఆకాశశ్చ ప్రతిష్ఠితః। తమేవ మన్యమాత్మానం విద్వాన్ బ్రహ్మామృతో ఽమృతమ్" అనేమంత్రమునందు ఇంద్రియములకు ఆకాశోపలక్షితము లయిన భూతములకు బ్రహ్మాశ్రితత్వ కథనముచే బ్రహ్మకు నియతాధారత్వము ప్రపంచమునకు నియతాధేయత్వమును చెప్పబడినది దానిచే ప్రపంచమునకు బ్రహ్మశరీరత్వముచే బ్రహ్మాత్మకత్వము ప్రదర్శింపబడినది. ఈ ప్రకారము సర్వమునకు బ్రహ్మాత్మకత్వమును ప్రదర్శించి లోకము ఆయావస్తువు అన్యాశ్రితము అనాశ్రితముగా కనుపించుచున్నది. అదియెట్లు సమస్త బ్రహ్మాశ్రితత్వము అనేఆశంకను తొలగించుటకీ మంత్రము ప్రవృత్తమయినది.

అర్థము :- మనోయోగపరిశుద్ధిచే మనసుచేతనే ఇదిచూడదగినది సాక్షాత్కరింపదగినదనియు ప్రత్యక్షాది ప్రమాణాంతరగమ్యము కాదనియుదీని అర్థము. దానిచే ప్రత్యక్ష విరోధము పరిహృతమగుచున్నది. ఇహలోకమునందుకూడా కొంచెము కొంచెమయినప్పటికీ అనేకమునందలికొంచెముస్వనిష్ఠమయినదికొంచెము బ్రహ్మేతరనిష్ఠము అనునీనానా ప్రకారములేదు సమస్తమును బ్రహ్మైకాశ్రితమగుటచేతను బ్రహ్మాత్మకమని అర్థము. ఏ పురుషుడు ప్రపంచమున అనేకమువలన స్వనిష్ఠత్వముచే బ్రహ్మాన్యనిష్ఠత్వముచేతగానిచూచుచున్నాడో అతడు ఇచట ఇవ శబ్దముచే అబ్రహ్మార్థకత్వముయొక్క పారమార్థ్యచే సూచింపబడుచున్నాడు అతడీ మృత్యువుయొక్కమృత్యువును సంసారమునుండి సంసారమును పొందుచున్నాడని అర్థము "నేహనానాస్తి" మొదలయిన వాటికి ప్రపంచమిథ్యాత్వపరము నందుగానిలేకబ్రహ్మకు నిర్విశేషపరత్వమునందుగాని "యస్మిన్ పఞ్చ పఞ్చజనాః" మొదలగు వాటి యందు పూర్వమంత్రవిరోధము దురుద్ధరమయినది. దానిచే

బ్రహ్మకు సకల ప్రపంచాధారత్వ ప్రతిపాదనము ఉండుటవలన ప్రత్యక్షాది ప్రమాణాంతరానవగతము బ్రహ్మకు సకల ప్రపంచాధారత్వముకాదని శ్రుతిస్వయముగా పలికి మరల స్వయముగా దానిని ప్పుడు ప్రతిషేధించుచున్నదని విధిని షేధము లయొక్కవైయర్థ్య ప్రతిషేధము ండుటవలన తెలియుచున్నది. అందువలన పూర్వసందర్భము నకు బ్రహ్మయందు గుణనిషేధకత్వాభావముండుటవలన దానికి తోడు "ధృతేశ్చ మహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః" అని సూత్రకృత మహిమత్వము చే కొనియాడబడిన జగద్విధరణ రూపగుణ ప్రతిపాదన వలన "సర్వస్యవశీ" మొదలగు వాటియొక్క గుణవిధాయకత్వమునకు నిర్బాధచే "స ఏష నేతి నేతి" మొదలగు వాటియొక్క గుణనిషేధకత్వముప పవన్నమే.

వేయిమాట లేల? బృహదారణ్యకచతుర్థాధ్యాయమునందలి తృతీయ బ్రాహ్మణమునందు "ద్వేవావ బ్రహ్మణోరూపే మూర్తంచైవా మూర్తంచ" అనిఆరంభించి "తస్యహైతస్య పురుషస్య రూపం యథా మాహారజతం వాసోయథా పాండ్వావికం యథేంద్రగోపో యథాగ్న్యర్చిర్యథా పుండరీకం యథా సకృద్విద్యుత్తం సకృద్విద్యుత్తేవహవా అస్య శ్రీర్భవతి, య ఏవం వేద అథాత ఆదేశోనేతినేతిన హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి" అనుచోట "అథాత ఆదేశోనేతినేతి" అనువాక్యము చేత పూర్వప్రకృతమగు మూర్తామూర్తాత్మకరూప ద్వయము "తస్యహైతస్యపురుషస్యరూపమ్" మొదలగువాక్యములచేచెప్పబడ్డ ఆకాశవిశేషమును ప్రతిషేధించుడుఅని ఆశంకచేసిఇచటపూర్వప్రకృత ప్రకృతమగు రూపద్వయాకార విశేషమును ప్రతిషేధించుట లేదు.అట్లయినప్పటికీ మూర్తామూర్తాత్మక ప్రపంచమునకు బ్రహ్మరూపత్వమును

ప్రిమాణాంతరావగతమును స్వయముగా తెలిపి మరలస్వయముగా తత్ప్రతిషేధమునందు శ్రుతియొక్క ఉన్మత్త ప్రసంగముండుటవలన మరియు రూపద్వయకథనముచే ఏ ఇయత్తా ప్రకటింపబడినదో దానిని "ఇతి" శబ్దముచే ప్రక్రాంత ప్రకారవాచిచే పరామర్శించి దానిని "నేతి నేతి" యని శ్రుతి నిషేధించుచున్నది. అట్లే "ఇతిన" అను ఏతావత్ప్రకారమాత్ర విశిష్టము నుకాదని తదర్థము అను శ్రుతిఅభిప్రాయము ను "ప్రకృతైతావత్వం హి ప్రతిషేధతి, తతో బ్రవీతి చ భూయః" అను సూత్రముచే విశదీకరించుచూ భగవానుడగు సూత్రకారుడుతుల్య న్యాయముచే ప్రకృత శ్రుతికూడా ప్రకృతాకార ప్రతిషేధార్థత్వమును ప్రతిషేధించుచున్నది. హి = ఎందువలనగా విహితమునకు ప్రతిషేధము సంభవించుటలేదుఅందువలన. ప్రకృతైతావత్వమ్ = ప్రకృతముయొక్కఏతావత్వము=ఇయత్తాదానిని ప్రతిషేధించుచున్నది "అథాత ఆదేశోనేతి" అని శ్రుతి. అటుతర్వాత మరల బ్రహ్మగుణజాతమును చెప్పుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- "అథాత ఆదేశోనేతి నేతి" అని తదనంతరము ఈ విధముగా పఠింపబడుచున్నది. "న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి అథనామధేయం సత్యస్య సత్యం ప్రాణా వై సత్యం తేషామేషసత్యమ్ అని అర్థము :-అది కాదని ఈ బ్రహ్మకేదయితే చెప్పబడినదో పరం స్వరూపగుణ విభూతులచేఅత్యుత్కృష్టము ఏదియును లేదు అనంతరము ఇతని నామధేయము సత్యస్యసత్యమని "ప్రాణా వై సత్యమ్"అనిశ్రుతి వ్యాఖ్యానించియున్నది. ప్రాణసాహచర్యముచే ప్రాణములు అనిజీవాత్మలు లక్ష్యములు కలవగుచున్నవి. అవి సత్యముగా ఏకరూపసత్తావంతములే. ఎందుకనగా వాటికి స్వరూపాభావ

పడుటవలన ఆ జీవులకు కూడా ఈ పరమాత్మ సత్యస్వరూప స్వభావములకు అన్యథాభావము లేదని యర్థము. అట్లే "ద్వేవావ బ్రహ్మణో రూపే" అనువాక్యముచే మహాపరికరబంధనముచే విహితముయొక్క మూర్తామూర్తాత్మకరూపద్వయ ఆకారవిశేషమునకు నిషేధాయోగముండుటవలన "నేతి నేతి" యనుదానియొక్క గుణనిషేధార్థత్వమునందు తదుత్తరమగు పునర్భూపతర గుణవిధానాయోగము వలన "నేతి నేతిఅనే" ఈ నిషేధము గుణవిభూతివిషయముకాదు. మరైతే రూపద్వయాభిహితమునందు దీనిరూపమింతయని ఈ రూపమునకే ఇయత్త ప్రాప్తించినదోతద్విషయము అగునుఅందువలననేదానితర్వాతది పరత్వాది బహుతరగుణ విధానమును పొందుచున్నదని తెలియుచున్నది.

మరియు "ద్వే వావ బ్రహ్మణోరూపే" అను వాక్యముచే రూపమునకుఅట్టి బ్రహ్మకువ్రికృతత్వావిశేషమువలన"అధాత ఆదేశోనేతినేతి" అను వాక్యముచే తదుభయమునకు కూడా ప్రతిషిధ్యత యుండుననే ఆశంకను "ప్రకృతైతావత్త్వమ్" అనుదానిచే తొలగించుచున్నాడు. ప్రకృతం ఏదైతే ఇట్టి పరిచ్ఛిన్నమును మూర్తామూర్త లక్షణమును అగు బ్రహ్మరూపము ను అది కాదు కాదనే శబ్దము ను ప్రతిషేధించుచున్నది. ఆ ప్రతిషేధమున కంటె మిక్కిలి మరల మరొక పరమున్నదని సూత్రార్థము చెప్పుచున్నాడు ఇదియే సూత్రార్థము.

తాత్పర్యము ;.. ఆ విధముగా రెండిటికి ప్రతిషేధము యుక్తముగాదు ఎందుకనగా శూన్యవాదముండుట వలన బ్రహ్మ ప్రతిషేధము కాదు. మహాపరికరబంధనమున "బ్రహ్మవిదాప్నోతిపరమ్"

"సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ" అను వాక్యములచే వేదాంతములందు బ్రహ్మను ప్రతిపాదించి ఆ బ్రహ్మకే మరల అభావము కూడా కలిగించుచున్నాడు. "ప్రక్షాలనాద్ధి" అను న్యాయముచే బ్రహ్మానువ దేశమునకే యుక్తత్వముండుటవలన ఇదియునుకాదు. అందువలన మూర్తామూర్త లక్షణ ప్రపంచమే ప్రత్యక్షావగతమనిచెప్పబడి ప్రతిషేధింపబడుచున్నది, ఎందువలననగా ప్రతిషేధార్హముండుటవలన. మరియు "నేతి నేతి" అను నిషేధానంతరము "నహ్యేతస్మాదితి నేత్యన్యత్పర మస్తి" అని శ్రుతిలోపలికియున్నాడు నేతి అనే ఆదిష్టము వలన ఈ బ్రహ్మకంటె అన్యుడు లేనేలేడు పరంబ్రహ్మయే ఉన్నాడు అని అర్థము. అందువలన ఉత్తరవాక్యమునందు బ్రహ్మయొక్కఅస్తిత్వాభిధానమునకూడా "నేతి నేతి" అనే ప్రపంచమునకే నిషేధమని తెలుపుచున్నదని యువాఖ్యానము కాని అదికాదు. సూత్రాక్షరానను గుణత్వమువలన అనుపపన్నత్వమగుట వలన అట్లగుటలేదు.

అదిఎట్లనగా సూత్రమున "ప్రకృతైతావత్త్వంహి ప్రతిషేధతి" అనుచోట ఇట్టిపదోత్తరము అప్రత్యయశ్రవణముచే ఇట్లాంటిఇయత్తారూపమునకు ప్రతిషేధము శ్రుతిచేచేయబడుతున్నదనుఅర్థములభించుచున్నది. అంతేకాని ఏతావతకు ప్రతిషేధముచేయబడుచున్నదని కాదు ఈ ప్రకారము ప్రకృతం ఏ ఏతావత్ ఇయతాపరిచిన్నమము మగు మూర్తా మూర్త లక్షణమగు బ్రహ్మయొక్క రూపమును ఆవాక్యము ప్రతిషేధించుచున్నదా? లేదా? అను వాక్యము సూత్రాక్షరానను గుణమే. రూప ప్రతిషేధమునకు వివక్షితత్వమునందు ప్రకృత ఏతావత్ అనునది ప్రతిషేధింపబడుచున్నదని చెప్పవచ్చును అంతే కాని తథోక్తముకాదు అయితే ఏతావత్త్వమనునది ప్రతిషేధింపబడు

చున్నదని, అందువలన సూత్రాక్షరాననుగుణత్వము స్పష్టము.

ఈ విధముగాపట్టుదలచేఉపదేశింపబడిన బ్రహ్మయొక్క ప్రతిషేధము "ప్రక్షాలనాద్ధి" అను న్యాయముచే అనుపపన్నమని "నేతి నేతి" అనుదానియొక్క తత్ప్రతిషేధపరత్వము ఎట్లయితే నివారింపబడినదో అట్లే "ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తం చామూర్తంచ" "యః పృథివ్యాంతిష్ఠన్ యస్య పృథివీశరీరంయోప్సుతిష్ఠన్యస్యాపః శరీరం యస్తేజసి తిష్ఠన్ యస్యతేజః శరీరమ్" "యస్యపృథివీ శరీరం యః పృథివీమంతరే సంచరన్ యస్యాపః శరీరం యోఽపామన్తరే సంచరన్ యస్యతేజః శరీరం యస్తేజసోఽన్తరే సంచరన్" అనుదానిచే విస్తారముగా వేదాంతములలో ప్రతిపాదితమైన బ్రహ్మకు మూర్తామూర్తశబ్దిత పృథివ్యాది ప్రపంచముచేరూపవత్వమునకు మానాన్తరాప్రాప్తత్వముచే అనువాదానర్హతయగు శ్రుతిచే విధిత్సితత్వము అవశ్యాభుపగంతవ్యమగు అన్యాయముచేతనే ప్రతిషేధముకూడా అనుపపన్నమని తత్ప్రతిషేధ పరత్వముకూడా "నేతి నేతి" అనుదానికి అనుపపన్నము. అందువలన శ్రుతిమూర్తామూర్తాత్మక బ్రహ్మరూపమును ప్రతిషేధముచేయుచున్నదన్న సూత్రార్థవర్ణనముకూడా అనుపపన్నము. అందువలన మునుపుచెప్పినదే సూత్రార్థము.

"అథాత ఆదేశోనేతినేతి" అనుచోట ఇయత యే ప్రతిషేధింపబడుచున్నదికాని ప్రకృతాకారము కాదని వ్యాఖ్యానముచేయుచున్న సూత్రకారుని తుల్యన్యాయముచే "స ఏష నేతి నేత్యాత్మా" అనుచోటకూడా "ఇతిన"అనేదానియొక్క ప్రకృతాకార ప్రతిషేధార్థకత్వము నిషిద్ధమే అందువలన "స ఏష నేతినేతి నేత్యాత్మా" అనుచోట "ఇతిన"

అను శ్వేక్తాకార విశిష్టము కాదని అర్థముకాదు మరైతే అతడే ఈ పర మాత్మ అని అతడు ఇట్టివాడుకాడని అర్థముకాదు. ఇతి శబ్దముచే పరి దృశ్యమానమగు ప్రపంచాకారమును పరామర్శించిపరమాత్మయొక్క తాదృశాకార విశిష్టత ప్రతిషేధింపబడుచున్నది దానిచే పరమాత్ముని యొక్క ప్రపంచ విలక్షణత్వము ప్రతిపాదితమగుచున్నది. అదే ప్రపంచ విలక్షణత్వము "అగృహ్యోన హిగృహ్యతే" అనే ఉత్తర వాక్యముచే స్పష్టీకరింపబడుచున్నది. ఇంద్రియ గ్రాహ్య విజాతీయ త్వాధి ఇంద్రియములచే గ్రహింపబడలేదు విశరణస్వభావప్రపంచ విజాతీయత్వముచే విశీర్ణమునొందడం లేదనిభావము.

ఒకవేళ "అథాత ఆదేశోనేతి నేతి" అనుచోట "నేతి నేతి" అను వాక్యముయొక్క ఇయత్తానిషేధార్థకత్వం సూత్రకారులచే చెప్పబడినది అయినప్పటికి ప్రకృతమునందు ప్రపంచ వైజాత్య ప్రతిపాదన పరోత్తర వాక్యసందర్భపర్యాలోచనయందు "స ఏష నేతి నేతి నేత్యాత్మా" అనుచోట ఇతి నేతి యొక్క ప్రపంచప్రకారనిషేధ పర త్వము అవసీయమానమగుచున్నదన్న తదర్థకత్వమే యుక్తము. ఈ ప్రకారము 'వాజసనేయకోక్త హార్దవిద్యయొక్క నిర్గుణ విద్యాత్వం దూరోత్సారితమని విద్యైక్యమే ఇచట పరస్పరగుణోపసంహారమును చెప్పుచుండెడిసూత్రకారులచేవివక్షితమయినది. ఈప్రకారముఛాందోగ్య వాజసనేయక గతహార్ద విద్యానిష్ఠునకు ఛాందోగ్యోక్త ఉత్క్రాన్తి ప్రతిషేధము అనుపపన్నము. చాందోగ్యసప్తమ ప్రపాఠకామ్నాత భూమ విద్యానిష్ఠస్యోత్క్రాన్తి ప్రతిషేధముకాదు అప్రకరణమునందలి శ్లోకమిది.

న పశ్యో మృత్యుం పశ్యతి నరోగం నోత దుఃఖతామ్।
సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః॥

స ఏకధా త్రిధా భవతి పఞ్చధా
సప్తధా నవధా చైవ పునశ్చైకాదశః స్మృతః"

అను శ్లోకముచే తద్విద్యానిష్ఠునకు ముక్తిదశయందు సత్యసంకల్పత్వా విర్భావమునకు ప్రజాపతి విద్యయందు "అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్యస్వేనరూపేణాభినిష్పద్యతే" అనుచోట శరీరము నుండి నిష్క్రమించి పరంజ్యోతిరుపసంపత్యనంతరభావితయొక్క పరనముచేత తద్విద్యానిష్ఠునకు కూడా శరీరా దుత్క్రాన్తియందుఉక్త శ్రుత్యర్థాపత్తిస్సిద్ధతచే దానికికూడా ఉత్క్రాన్తిప్రతిషేధాయోగము ఉన్నది.

భూమవిద్యయొక్క నిర్గుణ విద్యాత్వమువలన నిర్గుణవిద్యయొక్కయు బ్రహ్మభావైకఫలత్వమువలన "సఏకధా భవతి"అను వాక్యముచే పఠింపబడిన అనేక శరీరపరిగ్రహరూపమైశ్వర్యం తత్ఫలము కాదు. కాని భూమవిద్యా స్తుతియందలి ఆ ప్రకరణమునందు దాని ఉక్తియన్నచో అదిఅట్లు కాదు "స ఏకధా భవతి"అనే శ్రుతి మాత్రత్వమున ఫలపాదమునందు అభావాధికరణమున ఉక్తశ్రుతి ప్రమాణమ చే అనేక శరీరపరిగ్రహలక్షణైశ్వర్యమునకు బ్రహ్మవిద్యాఫలత్వవ్యవస్థాపనా సంగతి ప్రసంగముండుటవలన, దహరాది సగుణవిద్యా ఫలముచే భూమవిద్య చెప్పబడుటలేదు. ఈప్రకారము దానికి విద్యాఫలత్వవ్యవస్థాపనము సగుణవిద్యాభిప్రాయమని ఉక్తాధికరణాసంగతికాదని చెప్పదగినది. అయినప్పటికితదధికరణసిద్ధాంతాసంగతికి దుర్వారమగుటవలన అచట ముక్తునకు శరీరమున్నదా?

లేదా? అనేచింతయందు "న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోః అపహతిరస్తి, అశరీరం వావసన్తంనప్రియా ప్రియే స్పృశతః" అని ముక్తిదశయందే అశరీరత్వ శ్రవణముండుటవలన ముక్తునకు శరీరములేదనిబాదరి మతము "అభావం బాదరిరాహ హ్యేవమ్" అనే సూత్రముచే చెప్పిన తర్వాత "స ఏకధాభవతి త్రిధా భవతి"అనిముక్తునకు అనేకధాభావశ్రవణమువలన భేదనాద్యనర్హ ఆత్మయొక్కఅనేకధాభావమునకు శరీరముద్వారానే వక్తవ్యత్వముండుటవలన శరీరము ఉన్నది అని జైమినిమతము. "భావం జైమిని వికల్పామననాత్" అనే సూత్రోక్తిచే ఇచ్ఛయందున్నప్పటికి శరీరముగ్రహింపబడుచున్నది ఇచ్ఛావిరహమునందు అశరీరము నిలబడుచున్నదని ద్వాదశాహవదుభయ విధం బాదరాయణోఽతః" అనేసూత్రముచే సిద్ధాంతముచెప్పబడినది. అచట ఒకవేళ సగుణముక్తి నిర్గుణముక్తి యనిముక్తి రెండు విధములు.అచట నిర్గుణముక్తి అశరీతత్వరూపము.కాని సగుణముక్తియందు శరీరమున్నదని ఇది ఉపనిషత్తుల అభిప్రాయమని సూత్రకారుల ఆశయము ఉండవచ్చును. అప్పుడు అశరీరత్వశ్రుతి నిర్గుణముక్తి విషయముసశరీరత్వశ్రుతిసగుణముక్తివిషయమనేశ్రుతిద్వయ విషయవ్యవస్థచే సిద్ధాంతమునకు సువచతచే సశరీత్వాశరీరత్వములకు ఐచ్ఛికత్వముచే ఉభయవిధశ్రుతి సంగమనం సూత్రకృతానుచితముండవచ్చునుఅందువలన ముక్తిఏకవిధమే. దానియందును సశరీరత్వాశరీరత్వ శ్రుతుల ఐచ్ఛికశరీరతదభావవిషయతచే ఉపపత్తి చెప్పదగినదనే సూత్రకారాశయము స్పష్టముగా అవగమమగుచున్నది.

అందువలన భూమవిద్యానిష్ఠునకు చెప్పబడిన ఉక్తశ్రుత్యర్థాపత్తిచే శరీరరాదు త్రాన్నిసిద్ధికి దానియొక్క ఉత్పాన్నిప్రతిషేధము

సంభవించుటలేదు. కఠవల్లియందు చెప్పబడిన విద్యానిష్ఠునకు కూడా లేదు. అందునా తృతీయవల్లియందు

"విజ్ఞాన సారధిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోధ్వనః పారమాప్నోతి తద్విష్ణోఃపరమం పదమ్॥"

అనేమంత్రమున తద్విద్యానిష్ఠునకు వైష్ణవపరమపదప్రాప్తిఅభిధానముచే తత్పదప్రాప్తికి దేహదుత్క్రాన్తి సాధ్యతచే అతనికి కూడా ఉత్క్రాన్తి సిద్ధియే ఉన్నది ఈవిధముగా కఠవల్లి చివరన

"శతం చైకా చహృదయస్యనాడ్యస్తాసాంమూర్ధానమభి నిస్సృతైకా।
ద్వయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణేభవన్తి"
అనే మంత్రముచే తద్విద్యానిష్ఠునకు కంఠమునుండే శతాధిక నాడ్యోత్క్రాన్త్యభిధానముఅని పైరీతిగతెలియుచున్నది.

ఏదైతే చతుర్ముఖలోకభాజమును సగుణబ్రహ్మవిదులకు మూర్ధన్య నాడ్యోత్క్రాన్తిలోకాన్తరగతియునుఇచటఅభిధీయమానముగుచున్నదో అట్లు నిర్గుణబ్రహ్మవిదునకు కాదు. అతనికి "యదాసర్వే ప్రముచ్యన్తే కామా యేஉస్యహృదిశ్రితాః। అథమర్త్యోஉమృతోభవత్యత్ర బ్రహ్మసమశ్నుతే" అను తత్పూర్వమంత్రమునందు ఇహలోకమునందే బ్రహ్మప్రాప్త్యభిధానముండుటవలన అది అట్లుకాదు. "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అనే శతాధికనాడిచే నిష్క్రమణమునకు అమృతత్వశబ్దితా పునరావృత్తి లక్షణ మోక్షసాధనత్వ ప్రతిపాదనమువలన చతుర్ముఖలోకమును పొందిన వానికికూడా "ఆబ్రహ్మభువనాల్లోకాః" మొదలగు శ్రుతివాక్యములచే పునరావృత్తిస్మరణముఉండు

వలన అపునరావృత్తి సాధనచే పఠింపబడిన శతాధికనాడీనిష్క్ర మణమునకు చతుర్ముఖలోకప్రాప్తి విషయత్వాయోగముండుటవలన ఉత్క్రాన్తి తెలియుచున్నది.

"తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అని చెప్పబడ్డ అమృతత్వము మోక్షము కాదు మరైతే" ఆభూతసంప్లసంస్థానమమృతత్వం హి భాష్యతే" అను పరిభాషితమాపేక్షితమమృతత్వము చిరకాలావస్థాయిత్వరూపమున్నచో అది అట్లుకాదు. బాధకములేక పోయినను అమృతత్వశబ్దమునకు ముఖ్యార్థమువదలి గౌణార్థకల్పనాన్యాయ్యత్వముండుట వలన అమృతత్వము మోక్షముకాదు.

"యధాసర్వే ప్రముచ్యన్తే" అను పూర్వమంత్రము నందు బ్రహ్మవిదునకు ఇచటనేఅమృతత్వముచెప్పబడుటచేఅతనికి గత్యభావసిద్ధియుండుట వలన ఈ మంత్రమునకు తద్విషయత్వాసంభవముచే చతుర్ముఖలోక ప్రాప్తివిషయతచే అవశ్యవక్తవ్యతచేఅమృతత్వశబ్దమునకు గౌణామృతతార్థకత్వము అవశ్యము ఆశ్రయణీయమని చెప్పకూడదు. "అధమర్త్యోఽమృతోభవతి" అనే పూర్వమంత్రమున పఠింపబడిన అమృతత్వశ్రవణ మాత్రమున గమనాభావసిద్ధియుండువలన "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి"అనుచోటపఠింపబడిన అమృతత్వమునకు అధికార్యాంతర విషయతయొక్క గౌణతకు అన్యాయ్యత్వముండుటవలన గౌణత్వములేదు.

ఉక్తసూత్రమునందు సూత్రకారులచే "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అనుచోట పఠింపబడిన అమృతత్వమునకు గౌణత్వము

చెప్పబడలేదు "అథమర్త్యోఽమృతోభవతి" అనచోట చెప్పఁబడిన అమృతత్వమునకు గౌణత్వము లేదు. అచట "వాఙ్మనసి సంపద్యతే" అను శ్రుతివాక్యముచే పఠింపబడినభూతాశ్రయావిశిష్టోత్క్రాన్తి ఆ విద్వాంసునకా సగుణబ్రహ్మవిదునకు కూడా సమానమా? లేక విశేషమా? అను సంశయమురాగా విద్వాంసునకు "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అను మోక్షప్రాప్తిశ్రవణముచేత పునర్భవాసిద్ధికి పునర్భవార్థము భూతాశ్రయవిశిష్టోత్క్రాన్తి లేదని పూర్వపక్షము రాగా "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అని పఠింపబడిన అమృతత్వమునకు చతుర్ముఖలోకమునందు ఆభూతసంప్లవావస్థానరూప గౌణామృతత్వరూపతచే తత్ప్రాప్తికే భూతాశ్రయ విశిష్టోత్క్రాన్తి సగుణబ్రహ్మవిదునకు కూడా కలదని సిద్ధాంతితమైనదని చెప్పనగును "శతంచైకాచ" అను శ్రుత్యుపబృంహణభూతచే.

ఊర్ధ్వమేకః స్థితస్తేషాం యో భిత్వా సూర్యమణ్డలమ్।
బ్రహ్మలోకమతిక్రమ్య తేన యాతి పరాం గతిమ్॥

అను స్మృతిచే శతాధికనాడిచే నిష్క్రాంతుడైనవాడు చతుర్ముఖలోకమున తిక్రమించిపరగతిశబ్దితమోక్షప్రాప్తి అభిదధానముచేనిరుక్త శ్రుతియందుండెడి అమృతత్వ శబ్దమునకు మోక్షపరక వివృతత్వమయిన తద్విరోధప్రసంగముచే సూత్రముయొక్క ఉదాహృతశ్రుతిస్థామృతత్వశబ్దమునకు చతుర్ముఖలోకమునందు చిరకాలావస్థానరూప గౌణార్థపరత్వాభిప్రాయ కల్పనాయోగముండుటవలన,పూర్వశ్లోకములో చెప్పబడిన కాంతి సంబద్ధనాడులకు ఒకటిగాని వేరొకటిగాని ఏరశ్మి యొక్క నాడిపైన యుండినట్టి ఆ సుషుమ్నాఖ్యరశ్మిచే సూర్యమండ

లమునుభేదించి బ్రహ్మలోకమును చతుర్ముఖలోకమును పరాగతిని మోక్షమును పొందుచున్నాడని ఉక్తస్మృతియొక్క అర్థము. ఇచట స్మృతియందు సుషుమ్నా నాడియందు చతుర్ముఖలోకాతిక్రమణోక్తి విరోధమువలనకూడా "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అను అమృతత్వశబ్దమునకు చతుర్ముఖలోకమునందు చిరకాలావస్థానరూపగౌణామృతత్వ పరక్త్వోక్త్యసంభవముచూడదగినది.

ఈ ప్రకారముగా "సమానాచాసృత్యుపక్రమాదమృతత్వంచాను పోష్య" అను సూత్రమునందు "అథమర్త్యోమృతోభవతి" అనుచోట నుండెడి అమృత శబ్దమునకే గౌణామృతత్వపరతయొక్క వ్యవస్థాపితత్వము చెప్పబడుటచే "తయోర్ధ్వమాయన్నమృతత్వ అనుచోట పఠింపబడిన అమృతత్వము మోక్షరూపమే యని తత్సాధనతచే పఠింపబడిన శతాధికనాడిచే నిష్క్రమించిన నాడికి చతుర్ముఖలోక ప్రాప్త్యవిషయాత్వాసంభవముండుటవలన ప్రకృత బ్రహ్మవిద్యానిష్ఠా విషయత్వముగలవానికే వాచ్యతఉండుటవలనఉక్త శ్రుతిచే బ్రహ్మవిద్యానిష్ఠునకు దేహాదుత్క్రమణ సిద్ధియొక్క నిష్ప్రత్యూహతచే దానికి కూడా ఉత్క్రాన్తి ప్రతిషేధము సంభవించుటలేదు. వేయిమాటలేల? అనియమాధికరణమునందు సూత్రకారులచే సమస్త బ్రహ్మవిద్యానిష్ఠులకు అర్చిరాదిగతియొక్కవ్యవస్థాపితచే"స్పష్టోహ్యేకేషామ్" అనే సూత్రముచే బ్రహ్మవేత్తలందు కొందఱికి ఉత్క్రాన్తి ప్రతిషేధకత్వము అనుపపన్నమే అచట కొన్నిబ్రహ్మవిద్యలందు అర్చిరాగతి పఠింపబడుచున్నది. కొన్నింటియందు పఠింపబడుటలేదు అందువలన అర్చిరాదిగతి సర్వబ్రహ్మ విద్యాసాధారణియా? కాదా?అని సంశయము.రాగా ఏ బ్రహ్మవిద్యయందు అర్చిరాదిగతి పఠింపబడినదో

తన్నిష్ఠులయిన వారికే అట్టిగతిగాని ఇతరములకు కాదు మానోభావ కుండుటవలన అను పూర్వపక్షమునకు "అనియమః సర్వేషామ్" అను సూత్రముచే సిద్ధాంతము చెప్పబడినది. సమస్త బ్రహ్మవిదులు అర్చిరాదిగతిద్వారానే వెళ్ళుచున్నందున ఏచోట అర్చిరాదిగతి పఠింపబడినదో తన్నిష్ఠములకే ఆగతియనినియమము లేదు. అట్లున్నప్పటికి శబ్దానుమానములవలన శ్రుతిస్మృతులకు కూడా విరోధము మరొకవిధముగ తద్విరోధమే ఉండవచ్చునని సూత్రార్థము.

తాత్పర్యము :- పంచాగ్ని విద్యా ప్రకరణమునందు "తద్య ఇత్థం విదుర్యేచామీ అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేఽర్చిషమభిసంభవన్తి" అను వాక్యముచే పంచాగ్ని విదులకు ఇతర బ్రహ్మవిదులకును అర్చిరాదిగతి పఠింపబడుచున్నది. తత్ = పూర్వ ప్రకృతాత్మస్వరూపము, ఇత్థమ్ = అచిద్వివిక్తతచే ఎవరైతే ఉపాసించుచున్నారో, ఇతరులెవరైతే ఈ అరణ్యమున శ్రద్ధను పురస్కరించుకొని సత్యమును పరముగా అగు బ్రహ్మమును ఉపాసన చేయుచున్నారో ఆ ఇరువర్గముల వారును అర్చిషమునే పొందుచున్నారని తదర్థము ఇచట ఏవకారముచే ఇతర యానగతియు వ్యవచ్ఛిద్యమగుచున్నది.

ఈ ప్రకారముగ

"య ఏవమేనం జానన్తి యే చారణ్యక మాశ్రితాః।
ఉపాసతే తపః సత్యం శ్రద్ధయా పరయా యుతాః।
క్రమాత్తే సంభవన్త్యర్చిరహః శుక్లం తథోత్తరమ్॥"

అను వాక్యముచే వారిరువురికిని అర్చిరాదిగతి స్మరింపబడుచు

న్నది. దానివలన ఒకవేళ అర్చిరాదిగతి వ్యవస్థితమైనచో ఉక్త శ్రుతి స్మృతి విరోధము కూడా యుండవచ్చును అందువలన అర్చిరాదిగతి సర్వ బ్రహ్మవిద్యాసాధారణి కలది.

ఉక్త సూత్రమునందు సగుణ బ్రహ్మవిద్యానిష్ఠులకు అందరికిని అర్చిరాదిగతి వ్యవస్థాపితమయినది. నిర్గుణ బ్రహ్మవిదునకుకూడా సూత్రాభిప్రాయము కాదన్నచో అదిఅట్లుకాదు సూత్రమునందలి అందరికిని అనుసగుణ బ్రహ్మ విద్యానిష్ఠ పరతచేసంకోచమునందు మానాభావముండుటవలన. సూత్రకారులచేఒకచోటనిది నిర్గుణ బ్రహ్మవిద్య మరియు ఏతన్నిష్ఠునకు అర్చిరాదిగతిచే గమనము అని స్ఫుటముగా వ్యవస్థాపితముకాగా చెప్పబడిన సూత్రమునందలి అందరికిని అను పదము యొక్క సగుణవిద్యానిష్టతచేసంకోచము యుక్తమే ఎచ్చటను అట్టివ్యవస్థాపనముకనబడుటలేదు"స్పష్టోహ్యేకేషామ్"అనునిర్గుణ బ్రహ్మవిదునియొక్క ఉత్క్రాన్తి ప్రతిషేధము వలననేసంకోచకల్పనయందు మరల అన్యోన్యాశ్రయము తత్సూత్రమునందలి బ్రహ్మవేత్తలంగు కొందరికి ఉత్క్రాన్తి ప్రతిషేధకత్వము సిద్ధించగాఅనియమసూత్రము నందు సర్వశబ్దసంకోచసిద్ధిసిద్ధించిన తత్సంకోచమున ఉక్తసూత్రము యొక్క కొందరి ఉత్క్రాన్తి ప్రతిషేధకత్వసిద్ధియని తెలియు చున్నది.

ఈ విధముగా "స్పష్టోహ్యేకేషామ్" అనుసూత్రమునందు పక్ష విపరివృత్తి ద్యోతకమునకుఏదేనిఅభావముండుటవలన పైపెచ్చు "హి" శబ్దముచే పూర్వోక్తార్థదృఢీకరణ పరత్వమునకే స్వరసత ప్రతీతిచే "ప్రతిషేధాదితిచేన్నశారీరాత్" అని చెప్పబడ్డ అర్థమునకు దృఢీకర

ణము దీనిచేచేయబడుచున్నదని అవగతమగుటవలన "నతస్య ప్రాణా ఉత్క్రామన్తి" అను ఆర్తభాగ ప్రశ్న ప్రతివచనైకార్థ్యముచే శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పరత్వపక్షమునందు బహుతర దోష ప్రసంగమువలన "న తస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి" అను సమాన ప్రకరణస్థ వాక్యాంతరైకార్థ్యముచే శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పక్షమునందు దోషలేశాసంస్పర్శవలనను, శరీరాదుత్క్రాన్తి ప్రతిషేధ పక్షసిద్ధాంత పక్షతయే యుక్తతగా నాటియొక్క వ్యత్యయాశ్రయణయుక్తత్వమువలన "సమానా చాసృత్యుపక్రమాత్" అను సూత్రమునందు సూత్రకారులచే అవిద్వాంసులకువలె విద్వాంసుల ఉత్క్రాన్తికూడాసిద్ధాంతీకరించినందున తద్విరోధ ప్రసంగమువలన "గతేరర్థవత్వముభయథాన్యథా హి విరోధః" అను సూత్రము యొక్క నిర్గుణబ్రహ్మవేత్తయందు వైయర్థ్యమువలన గతిలేదనే వ్యాఖ్యానమునకు బహుతరదోషదుష్టతచే తత్సూత్రముయొక్క అర్థాంతరపరతచేతను ముందుగనే చక్కగా నిరూపితమగుటవలన నిర్గుణ విద్యాత్వముచే పరాభిమతవిద్యానిష్ఠులకుకూడా ఉత్క్రాన్తియందు అర్చిరాదిగతికి ఆయా శ్రుతిసూత్రసిద్ధతచే ప్రదర్శితమయిన ఏ బ్రహ్మవిదునకయిన ఉత్క్రాన్తి ప్రతిషేధాసంభవముండుటవలనఅనియమ సూత్రమునందుబ్రహ్మవిదులందరికీ అర్చిరాదిగతియొక్కవ్యవస్థాపితత్వముచేతద్విరోధమువలన"స్పష్టో హ్యేకేషామ్" అని బ్రహ్మవిదునకు దేహాదుత్క్రాన్తి ప్రతిషేధపరతచే వ్యాఖ్యానమనుపపన్నమని ముందు చెప్పబడినదియే తత్సూత్రార్థము.

ఆసృత్యుపక్రమాధికరణమునందు బ్రహ్మవిదునకు తదితరునకు నాడీప్రవేశమునకు ముందే ఉత్క్రాన్తి ప్రకారఅవిశిష్టము అని పలికి

శాస్త్రమున ప్రతిషేధశంక పరిహృతమయినదని సిద్ధించినది. "తదో కో౽గ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యాత్ తచ్ఛేషగత్యను స్మృతి యోగాచ్చ హార్దానుగృహీతః శతాధికతయా" అనునీసూత్రము నందు విద్వాంసునకు శతాధికతచే మూర్ధన్యనాడిచే నిర్గమనమని విశే షముగా విద్వాంసుడు ప్రదర్శింపబడియున్నాడు బ్రహ్మవేత్తయగు విద్వాంసుడు విద్యాసామర్థ్యముచే ఆవిద్యయొక్క శేషభూతఅంగభూ తము ఏదో ఒకదానియొక్క గత్యనుస్మృతికూడ అర్చిరాదిగతివినంతనే రూపయోగమున్నది. దానివలన ప్రసన్నహార్ద హృదయాకాశస్థిత మైన పరమపురుషునిచే అనుగృహీతుడగుచున్నాడు.

అందువలన ఆ విద్వాంసునియొక్క స్థానము హృదయాగ్రము నందలి జ్వలనదీప్తి ఎట్లుండునో ఆ విధముగా ఉండును. దానిహార్దాను గ్రహజనితస్ఫురణచే ప్రకాశితమగుద్వారము సుషుమ్నాఖ్య మూర్ధ న్యనాడీద్వారము ఏదైతే ఉన్నదో అట్టిదానివలెనున్న శతాధికనాడిచే శరీరమునుండి నిష్క్రమణనొందుచున్నాడని సూత్రార్థము. నాడుల యొక్కఅతిసూక్ష్మతచేస్వతహాగాదుర్వివేచత్వమున్న కూడాపరమపురుషా రాధనరూపతయుండుటచేస్వానుష్ఠితబ్రహ్మవిద్యచేప్రీతముయినహార్దపర మపురుషానుగ్రహముచే ఉపాసకాధిష్ఠానభూతహృదయాగ్రమునందు స్ఫురణముఅగుచున్నది. ఆ స్ఫురణముచే. ప్రకాశితమయిన మూర్ధ న్యనాడీద్వారముచే ఈవిద్వాంసుడు దేహమునుండి వెడలుచున్నాడని సూత్రాశయము. "తస్యహైతస్య హృదయస్యాగ్రం ప్రద్యోతే తైష ఆత్మానిష్క్రామతి" అను శ్రుతియందు కూడ వివక్షితమయినది.

ఈ విధముగామూర్ధన్యనాడీచేనిష్క్రమించుచున్నవిద్వాంసునకు

అర్చిరాది మార్గమున ప్రస్థానమున్నదని అర్చిరాద్యధికరణమునందు వ్యవస్థాపితమయినది. అదే విధముగ "అర్చిరాదినా తత్ప్రథితేః" అనుసూత్రము ఒక్కఅర్చిరాది మార్గముననే బ్రహ్మవిదులకు గమన మని తత్ప్రథితికే సర్వోపనిషత్తులందు దానికే ప్రత్యభిజ్ఞానముండుట వలన అదియే సూత్రార్థమని తెలియుచున్నది. అర్చిరాదులుకూడా మార్గగమయితలగు అగ్న్యాద్యభిమాన దేవతా విశేషములని ఆతివాహి కధికరణమునందు "ఆతివాహికాస్తల్లింగాత్" అను సూత్రముచే వ్యవ స్థాపితమయినది. అర్చిరాదులగు ఆతివాహికములు మార్గగమయిత ములు. మార్గగమయితృజ్ఞాపకములు తల్లింగమందుండుట వలన ఈ అర్థము తెలియుచున్నదని సూత్రార్థము. అర్చిరాదులందలి అంతిమ మానవునకు "తత్పురుషోమానవః స ఏనాన్ బ్రహ్మగమయతి"అను మార్గగమయితృత్వ శ్రవణమువలన ఇతర అర్చిరాదుల మార్గమున కూడా గమయితృత్వమే సంబంధము అని తెలియుచున్నదనిభావము "వైద్యుతేనైవ తతచ్ఛ్రుతేః" అనుసూత్రముచేఅమానవునకేసాక్షాత్తు బ్రహ్మగమయితృత్వము స్థాపితమయినది. తతనంతరమువైద్యు తాదువరి వైద్యుతాతివాహకముచే బ్రహ్మప్రాప్తిగమనము "తత్పురు షోమానవః స ఏవాన్ బ్రహ్మగమ యతి" అనుచోట దానియొక్క అర్థశ్రవణమువలనయ్యని సూత్రార్థము. ఈ విధముగా అర్చిరాదిగతిన వెళ్ళినట్టి బ్రహ్మవిదునకు చతుర్ముఖలోక ప్రాప్తివక్షమును ప్రతిక్షేపించి పరబ్రహ్మప్రాప్తి కార్యాధికరణమునందు సిద్ధాంతితమయినది.

అదిఎట్లనగా "స ఏనాన్ బ్రహ్మగమయతి" అనుచోటమానవో పాసికులను బ్రహ్మనుపొందింపజేయుచున్నదని చెప్పబడినది. అచట గల సంశయమిది, అర్చిరాదిఅమానవానంతఆతివాహికగణమ్మయొక్క

కార్యమేమి? హిరణ్యగర్భుని ఉపాసించువారలను అర్చిరాదులు కొని పోవుచున్నవా? లేక పరం బ్రహ్మనుపాసించువారలను తీసికొనిపోవు చున్నవా? లేక పరంబ్రహ్మోపాసనముల ప్రకృతివియుక్త స్వాత్మను బ్రహ్మాత్మకముగా ఉపాసనముచేయువారలనా? అని సంశయము. అచట "కార్యంబాదరిరస్యగత్యుత్పత్తేః" అను ఐదు సూత్రములచే బాదరిమత మిట్లుచెప్పబడియున్నది. కార్యమనునిచట విషయవాక్యము నందు "ఏనాన్" అను ఉపాసితులకు ప్రతిపన్నత్వముండుటవలన సూత్రమునందు "ఉపాసీనమ్" అనునదే అధ్యాహార్యము "అప్రతీ కాలమ్బకాన్నయతీతి" అనే సిద్ధాంతసూత్రమునుండి నయతి అనునది ఆకర్షణీయము. అందువలన కార్యమును హిరణ్యగర్భో పాసీనమును అర్చిరాదివాహికగణమును తీసికొనిపోవుచున్నదని బాదరి ఆచార్యుడు తలపోయుచున్నాడు అచట అస్యగత్యుపపత్తేరితి అని హేతువుచెప్పబడి నది. ఈ కార్యభూతహిరణ్యగర్భోపాసకునకుగత్యుపత్తేః = స్వప్రాప్య ప్రాప్తికి గమనోపపత్తియని సూత్రార్థము.

తాత్పర్యము :- పరం బ్రహ్మయొక్క సర్వవ్యాప్తిచే అతని నిత్యప్రాప్తతచే తదుపాసకునకు తత్ప్రాప్తికై దేశాంతరగమనము కుదు రుటలేదు. కాని హిరణ్యగర్భునకుపరిచ్ఛిన్న దేశవిశేషవర్తిచేకుతదుపాసకు నకు తత్ప్రాప్తికై గమనము కుదురుచున్నది. విశేషితత్వమువలన అర్చిరాదిచే లభించిన పరబ్రహ్మకు వ్యావర్తితత్వము ఉండుటవలన కార్యము ఉపాసీనునే కొనిపోవుచున్నదనిసూత్రార్థముద్వారాతెలియు చున్నది.

తాత్పర్యము :- "తత్పురుషోఽమానవః సఏత్యబ్రహ్మలోకాన్‌గమ

'నుతి" అని పఠింపబడుచున్నది. అచట బ్రహ్మలోకాన్ అనేపదము యొక్క "ఏష బ్రహ్మలోకః సమ్రాడితిహోవాచ" ఇత్యాదులకు వలె బ్రహ్మైవలోకో బ్రహ్మలోకః అను కర్మధారయముచే పరబ్రహ్మ పరత్వము యుక్తముకాదు. ఎందువలననగా లోకాన్ అనుబహువచన శ్రవణ విరోధముండుటవలన. పరబ్రహ్మమునకు అసాధారణలోక విశేషము ప్రామాణికముకాదు. హిరణ్యగర్భునకే ప్రామాణికము. అందువలన ఇచటఅమానవునకుకార్యభూతహిరణ్యగర్భలోకప్రాపకత్వ శ్రవణముచేఅమానవప్రాపణీయంఅందున్నకార్యభూశముహిరణ్య గర్భాఖ్యము బ్రహ్మమేయనితెలియుచున్నది.ఈ ప్రకారము "ప్రజాపతేఃసభాం వేశ్మ ప్రపద్యే"అనేఅర్చిరాదిచేప్రస్థితమయినప్రజాపతిశబ్దితచతుర్ముఖ సభావేశ్మ ప్రాప్త్యభిసంధి శ్రవణముచేగూడా ఈ అర్థము తెలియుచున్నది. అందువలన అమానవీయ కార్యము హిరణ్యగర్భోపాసనమే అని తెలియుచున్నది.

అట్లయినచో "స ఏనాన్ బ్రహ్మగమయతి" అనేవ్యపదేశము యుక్తముకాకున్నది.ఎందువలననగా బ్రహ్మనేపొందింపచేయుచున్నదన్నచో అప్పుడు ఉపదేశింపదగినది. పుంలింగ బ్రహ్మశబ్దమునకే హిరణ్యగర్భవాచిత్వమువలనఆదిత్యాశంకచే "సామీప్యాత్తుతద్వ్యపదేశః" అని పలికియున్నాడు. సామీప్యమువలన ప్రథమజత్వము హిరణ్యగర్భునకు పరబ్రహ్మ సన్నిహితత్వముండుటవలన అవ్యపదేశము నపుంసక శబ్దముచేవ్యపదేశమున్నది. బ్రహ్మకార్యత్వమువలన బ్రహయన్నియే అర్థనిర్దేశము. కార్యముసందుకారణోపచారమనిభావము ఈ ప్రకారము అర్చిరాదిచే ప్రస్థితులయినవారికి హిరణ్యగర్భప్రాప్తి పక్షమున వారికి "శతంచైకాచ హృదయస్యనాడ్యస్తాసాం మూర్ధానమ

బినిస్సృత్తైకాంతయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అని "స ఏనాన్ బ్రహ్మ గమయత్యేష దేవపథో బ్రహ్మపథఏతేనపథా ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే" అని అమృతత్వప్రాప్తిపునరావృత్తుల శ్రవణం విరుద్ధమగుచున్నది. కార్యభూతమగు హిరణ్యగర్భలోకము నకు మహాప్రళయమునందు నాశావర్జనముచే తల్లోకమును పొందిన వారికి పునరావృత్తి ఆవశ్యకతయుండుటవలన"ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోర్జున" ఇత్యాదులందు చతుర్ముఖలోకమును పొందినవారి అమృతత్వపునరావృత్తుల అసంభవమున్నదను ఆశంకను "కార్యా త్యయే తదధ్యక్షేణసహాతః పరమభిధానాత్" అని పరిహరించుచున్నాడు కార్యమైనహిరణ్యగర్భలోకమునకు నాశముకాగాతదధ్యక్షుడైనహిరణ్య గర్భునితోసహా అచట అధిగత విద్యుడైనందువలన కార్యభూత హిరణ్య గర్భలోకమునుకడిపరం బ్రహ్మనుపొందుచున్నాడు.అర్చిరాదిచేహిరణ్య గర్భుని పొందింపబడిన పురుషుడనివాక్యశేషము. "తే బ్రహ్మలోకేతు పరాన్తకాలే పరామృతాత్ పరిముచ్యన్తిసర్వే" అను అభిధానముచే ఈ అర్థము తెలియుచున్నదని సూత్రార్థము. బ్రహ్మలోకముయగు చతుర్ముఖలోకమునందలి యతులందరు పరాన్త కాలమున పరమగు బ్రహ్మయుషాంతకాల అవసానవేళయందు పరామృతమును పొందు చున్నాడు అనిల్యబ్లోప పంచమిద్వారా చెప్పుచున్నాడు. పరిముచ్యన్తి =ముక్తులగుచున్నారు. శ్రుత్యర్థమని పూర్వపక్షాభిప్రాయము. ఉక్త శ్రుతియందు అచట అధిగతవిద్యా అని పఠించినలదువలన తల్లాభము కొఱకై "స్మృతేశ్చ" అను శ్రుతివచనమునుకూడా ఉక్తార్థమునందు ప్రమాణముగా పలికి యున్నాడు. "బ్రహ్మణాసహ తే సర్వేసంప్రాప్తే ప్రతిసంచరే। పరస్యాంతే కృతాత్మనః ప్రవిశన్తిపరం పదమ్" అను శ్రుతియొక్క ఈ అర్థముద్వారా తెలియుచున్నదని సూత్రార్థము.

చతుర్ముఖలోకమును పొందినవారందరును కృతాత్ములై అధిగత పర విద్యులై వరుడగు చతుర్ముఖాయుష్యనియొక్క అంతావసాన కాలము నందు ప్రతిసంచరమానమగు మహాప్రళయమును ప్రాప్తించగా పరంపదమును పరమాత్మ స్వరూపమును ప్రవేశించుచున్నారని ఉక్తస్మృతి వచనార్థమని పూర్వపక్షియులయొక్క అభిమతము. ఈ ప్రకారము పంచసూత్రములచే బాదరివక్షము ప్రదర్శింపబడినది.

అచట ప్రథమసూత్రమున అర్చిరాదిమార్గగాములకు చతుర్ముఖ లోక ప్రాప్తిపక్షమున గత్యుప పత్త్యుపన్యాసముచే పరబ్రహ్మ ప్రాప్తిస్వీకారపక్షప్రతిక్షేపమునందు దానియొక్క ప్రబలహేతుత్వము ప్రధానహేతుత్వము అభిమతమని తెలియుచున్నది. ద్వితీయసూత్రమున "బ్రహ్మలోకాన్ గమయతి" "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అను శ్రుతివాక్యములందు అర్చిరాదిచే వెళ్ళిన చతుర్ముఖలోకతత్సభా వేశ్మాది ప్రాప్తి ప్రతిపాదనరూప స్వపక్షసాధక రూపహేతువు చెప్ప బడినది. తృతీయ సూత్రమున స్వపక్షమందు గతిశాస్త్రములలో పర బ్రహ్మమువ్యావృత్తనపుంసక బ్రహ్మశబ్దముచే పొందిననిర్దేశానుపపత్తి పరిహృతమయినది. చతుర్థపంచమసూత్రములందు - స్వపక్షమున అర్చిరాదిన వెళ్ళినవారికి అమృతత్వప్రాప్తి అపునరావృత్తిరూపము అనుపపత్యంతరము పరిహృతమయినది. ఇచట ప్రథమ సూత్రము నందు పరపక్షమున ఈ ప్రకారము అనుపపత్తి అభిప్రేతమయి యున్నది అప్రాప్తమగువస్తువును పొందడమే ఒకానొకప్పుడు అగమనము. సర్వగతుడగు బ్రహ్మకు నిత్యప్రాప్తత్వముచే తత్ప్రాప్తి యందు అట్టి క్వచద్గమనము యుక్తమగుటలేదు. బ్రహ్మవిద్యకూడా బ్రహ్మప్రాప్త్యర్థముకాదు బ్రహ్మప్రాప్తికిసాధనమే అది అ విద్యాని

వృత్త్యర్థము. ఆ అవిద్యకు ఇచటనే నివృత్తి అవకాశము ఉండుటవలన
"భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః, క్షీయన్తే చాస్య
కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥" మొదలగు వాక్యమందు విద్యాగ్రంథి
భేదమునకు బ్రహ్మసాక్షాత్కార మాత్రసాధ్యత్వాభిధానము వలన
అర్థముకూడా క్వచిద్గమనాపేక్షితము కాదు. అందువలన పరబ్రహ్మ
ప్రాప్తిపక్షమున గతిశాస్త్రానుపపత్తియని తెలియుచున్నది. ఈ
ప్రకారము పరపక్షమున అనుపపత్తియును స్వపక్షమున ఉపపత్తిని
చెప్పుచున్న బాదరి ఆచార్యునియొక్క ఆశయము తెలియుచున్నది
"పరబ్రహ్మ స్వరూపప్రాప్తి పరవిద్యాఫలము కాదు. దానికి సర్వగత
త్వము సర్వదా ప్రాప్తత్వము ఉండుటవలన. లోకవిశేషమునందు శరీర
విశేషావచ్ఛిన్న పరబ్రహ్మ ప్రాప్తి జక్షణక్రీడనాది స్వేచ్ఛావిహార
సిద్ధిపర్యంతము తత్ఫలము కాదు. లోక విశేషశరీరవిశేషాదుల సన్ని
వేశ విశేషరూపతచే ఒకానొకప్పటికికూడా తన్నాశముయొక్క అవర్జనీ
యత్వముచే పరవిద్యాఫలముయొక్క మోక్షరూప నిత్యపురుషార్థతచే
వాది సర్వశాస్త్రవ్యాకోపప్రసంగము వలన పరవిద్యాఫలముయొక్క
సంసారమువలెనే అవిశేషప్రసంగము వలనమరియు భ్రాంతివిశేషరూపా
విద్యానివృత్తియే ఆఫలము. భ్రాంతికి తత్వజ్ఞాన బాధ్యతల ఉత్పన్న
తత్వసాక్షాత్కారమునకు బ్రహ్మవిదునకు స్వదేశమే భ్రాన్తినివృత్తి
సంభవముచే తదర్థము క్వచిత్‌గమనాపేక్షితము కాదు. అందువలన గతి
శాస్త్రము పరవిద్యావిషయము కాదు కాని అది అపరవిద్యావిషయము.
హిరణ్యగర్భప్రాప్తిరూపతత్ఫలమునకు సాధ్యత్వము ండటవలన అందు
వలన పరవిద్యాఫలస్వరూపనిరూపణసిద్ధపరబ్రహ్మప్రాప్తిపక్షీయ గత్య
నుపపత్తిసహకృత చతుర్ముఖప్రాప్తి పక్షీయగత్యుపపత్తిరూపలింగము
నకు స్వపక్షసాధకపరం ప్రథమసూత్రము. ద్వితీయ సూత్రమునందు
"విశేషితత్వాచ్చ" అను అర్చిరాది మార్గప్రాప్యునకు విశేషితత్వమును

చెప్పుచున్నది ఈ అభిప్రాయము. "తత్పురుషోఽమానవః స ఏత్య బ్రహ్మలోకాన్గమయతి" అను అర్చిరాదిమార్గప్రాప్యాభిధాయి శ్రుతి యందు బహువచనాంత బ్రహ్మలోకశబ్దమునకు నిషాదస్థపతి న్యాయ యుచే బ్రహ్మయేలోకము బ్రహ్మలోకము అను కర్మధారయాశ్రయణ ముచే పరబ్రహ్మపరత్వము బహువచన విరోధమువలన సమాన ప్రక రణమునందు "పురుషోఽమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి తేషు బ్రహ్మలోకేషు పరాః పరావతో వసన్తి" అనుబృహదారణ్యకశ్రుతియందు అర్చిరాదిచే పొందబడిన బ్రహ్మలోకమునకు తన్నివసత్పురుషవాసస్థాన త్వోక్తి విరోధమువలన షష్ఠీసమాసమే ఆశ్రయణీయము.

అచట బ్రహ్మశబ్దమునకు చతుర్ముఖపరబ్రహ్మోభయసాధారణ్య మునకూడా పరబ్రహ్మయొక్క అసాధారణ లోకమునకు అప్రామాణి కత్వముండుటవలన సమాన ప్రకరణమునందు "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అనే అర్చిరాది మార్గశమ్యాభి సంధిశ్రుతియందు చతు ర్ముఖరూఢ ప్రజాపతిశబ్దఘటితమందు చతుర్ముఖసభావేశ్మప్రాప్తికి స్పష్టముగనే ప్రతిపాదితమైన తద్దైకార్థ్యతచే చతుర్ముఖ పరత్వమే యుక్తము. ఈ ప్రకారము అర్చిరాది మార్గమున వెళ్ళువానికి ఉక్త శ్రుతిద్వయముచే చతుర్ముఖలోక తత్సభావేశ్మాదికమే పొందదగినదని ఉపదేశింప బడుచున్నది. అందువలన చతుర్ముఖలోకప్రాప్తిరూప లింగముచే స్వపక్ష సాధనపరము ద్వితీయసూత్రము. ఈ ప్రకారము అన్యథాసిద్ధనిరుక్తలింగ ద్వయముచేఅర్చిరాదిమార్గగాములకుహిరణ్య గర్భప్రాప్తి నిశ్చయమైనందున "స ఏనాన్ బ్రహ్మగమయతి" అను పరబ్రహ్మముఖ్యవృత్తి నపుంసక బ్రహ్మ శబ్దమునకు గౌణవృత్తిచే నిర్వాహ్యత్వప్రదర్శనపరముతృతీయసూత్రము. అచట గౌణవృత్తిన

చెప్పబడుటలోని అభిప్రాయమిది. సతిసంభవమునందు శబ్దమునకు ముఖ్యార్థము గ్రాహ్యము. అసంభవమున కూడాకాదు. ప్రకృతము నందును అసంభవము ప్రదర్శితము. అందువలన ప్రకృత బ్రహ్మ శబ్దము గౌణవృత్తిచే నిర్వహింపజేసి అర్చిరాదిచే వెళ్ళిన వారికి అమృతత్వప్రాప్తి అపునరావృత్తి శ్రుతులకు స్మృత్యంతర తదుపబృంహణ స్మృత్యను రోధముచే క్రమముక్తి పరతచే నిర్వాహ్యత్వ ప్రదర్శనపరములు చతుర్థపంచమసూత్రములు.

ఇచ్చట బాదరి పక్షము నిర్గలితార్థము. అర్చిరాదిగతి వాహికగణము అర్చిరాదిచేవెళ్ళినవారినిపరబ్రహ్మను పొందింపజేయుచున్నదన్న పక్షమున సర్వగతత్వముచే నిత్యప్రాపుడును అగు పరబ్రహ్మ యొక్క గంతవ్యత్వానుపపత్తి సమాన ప్రకరణమునందు "బ్రహ్మలోకాన్ గమయతి" అను బహువచనానుపత్తియొక్క సన్నివేశవిశిష్ట భోగభూమి ప్రసిద్ధలోకశబ్దసామంజస్యానుపపత్తికి "తేషుబ్రహ్మలోకేషు పరావతోవసన్తి" అనే శ్రుత్యంతరోక్తాధికరణమునందు భావానుపపత్తికి లోకవిషావచ్ఛిన్నమగు పరబ్రహ్మయొక్క ప్రాప్యత్యోపగమసన్నివేశ విశేషరూపమగులోకమునకు ఎప్పటికప్పుడు నాశముయొక్క అవర్జనీయతచే పరవిద్యాఫలముయొక్కనిత్యత్వానుపపత్తికిఅతివాహికగణము పరబ్రహ్మనుపొందింపజేయుచున్నదన్న పక్షము యుక్తముగాదు, హిరణ్యగర్భునిపొందింపజేయుచున్నదన్న స్మృతిపక్షమునపరిచ్ఛిన్న దేశవర్తియగు హిరణ్యగర్భుని గంతవ్యత్వోపపత్తికి బహువచనాంత లోకశబ్దము యొక్క సామంజస్యోపపత్తికితల్లోకముయొక్కఅధికరణత్వోపపత్తికిచతురు ్సభావేశ్మప్రాప్తికివిశిష్యశ్రవణాదర్చిరాదిమార్గగామి ప్రాప్యవాచియగు నపుంసక బ్రహశబ్దత్తిమ నకు గౌణవృత్తిచేచతుర్ముఖ

పరత్వసంభవమువలన అర్చిరాదిన వెళ్ళినవారికి అమృతత్వప్రాప్తి అపునరావృత్తి శ్రుతికిక్రమముక్తిపరత్వ ఉపపత్తికిఅపక్షమేయుక్తము అనితెలియుచున్నది. ఇచట "వరం జైమినిర్ముఖ్యత్వాత్"అనుసూత్ర ద్వయముచే జైమిని అడ్డుపడుచున్నాడు.

తాత్పర్యము :- "స ఏనాన్ బ్రహ్మగమయతి" అనుచోటగమయితవ్యవాచియగు నపుంసకశబ్దబ్రహ్మమునకు పరబ్రహ్మయందు ముఖ్యప్రవృత్తిచే ముఖ్యార్థమును వదలిలక్షణతచేఆ చతుర్ముఖపరత్వ కల్పనము అయుక్తము. లక్షణయందు మానాభావముండువలన పరబ్రహ్మకుసర్వగత గంతవ్యత్వానుపత్తి అచటమానము కాదు. దేశ విశేషవిశిష్టునకు అతని యొక్క గంతవ్యత్వానుపత్తియుండుటవలన. సమాన ప్రకరణమునందు "బ్రహ్మలోకాన్ గమయతి" అనుచోట గంతవ్యపరమగు బ్రహ్మలోకశబ్దబహువచనానంతమునకు అనుపపత్తి అచట మానముకాదు. "ఏష బ్రహ్మలోకః సమ్రాడితిహోవాచఅహరహ ర్గచ్ఛన్త్య ఏతం బ్రహ్మలోకం న విన్దతి" అనువాటివలె ప్రకృతము నందుకూడా బ్రహ్మలోక శబ్దమునకు నిషాదస్థపతిన్యాయముచే సమానాధికరణ సమాసయుక్తతచే ప్రధానభూత ప్రకృత్యర్థమున న్యాయముచే నిశ్చితమయిన తదనురోధముచే అప్రధానభూతమయిన బహువచన ప్రత్యయమునకు "అదితిః పాశాన్ ప్రముమోక్తు" అనుచోట పాశపదోత్తర బహువచనమునకే నేయత్వముండుటవలన. "బ్రహ్మలోకాన్" అనుచోట.షష్ఠీసమాసమే ఉండనిమ్ము. పరబ్రహ్మయొక్క స్వేచ్ఛాకల్పిత అప్రాకృతాకాలకాల్యలోక విశేషణములకు శ్రుతీతిహాస పురాణాదులచే అనన్యథాసిద్ధములచే ప్రతిపన్నత్వముండుటవలన, అదియెట్లన ఛాందోగ్యాష్టమ ప్రపాఠకమునందలి పంచమఖండమున

"అరశ్చహ వై ణ్యశ్చార్ణవౌ బ్రహ్మలోకే తృతీయస్యామితోదివి, తదైరమ్మదీయంసరః, తదశ్వత్థః సోమసవన స్తదపరాజితా పూర్బ్రహ్మణః ప్రభువిమితంహిరణ్మయమ్" ఇతి। ఇచటపరబ్రహ్మయొక్కలోకవిశేషపుర విశేషాదికము ప్రతి పాదితమయినది. ఇచట బ్రహ్మఅనుపదమునకు చతుర్ముఖపరత్వముచేత అన్యథాసిద్ధిసువచము కాదు. పరమైన బ్రహ్మమునకు ప్రకృతత్వముచే ప్రకృత చతుర్ముఖ పరత్వమునకు దుర్వచత్వమున్నందువలన, ఇచట వి ప్రకరణమునందు మొదట తృతీయఖండమున "య ఏషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభి నిష్పద్యతే ఏష ఆత్మేతిహోవాచ ఏతదమృత మేతదభయమేతద్బ్రహ్మ" అని శరీరాదుత్క్రాంతమయిన విద్వాంసునిపరజ్యోతిరుపసంపత్తిచే స్వరూపావిర్భావము చెప్పిపరంజ్యోతి పొందదగినదని అమృతత్వాభయత్వాది గుణకమగు పరంబ్రహ్మయనిస్ఫుటీకరించి "తస్యహవాఏతస్య బ్రహ్మణో నామస త్యమితి" అను వాక్యముచే సత్యనామ నిర్వచనముచే అతనికి చేతనాచేతన నియంతృత్వమును తెలిపి చతుర్థఖండము నందు "అథ య ఆత్మా స సేతుర్విధృతిరేషాం లోకానామసంభేదాయ నైనం సేతుమహో రాత్రేతరతోన జరా నమృత్యుర్న శోకోనసుకృతందుష్కృతం సర్వేపాప్మానోఽతోనివర్తన్తే అపహతపాప్మా హ్యేష బ్రహ్మలోకే" అనుఅంతిమవాక్యముచే అతనికే సర్వలోకసేతుత్వ విధరణత్వాహోరాత్ర పరిచ్ఛేదరహితత్వ కర్మఫలాశ్లిష్టవాదమును పలికి తదుపపాదకునిచే అతనికి స్వతహాఅపహతపాపత్వమును ప్రతిపాదించి "తస్మాద్వా ఏతం సేతుం తీర్త్వాంధః సన్ననంధో భవతి" అనువాక్యముచే "ఏతం సేతుం తీర్త్వాఽపినక్తం మహరేవాభినిష్పద్యతే" అను చివరివాక్యముచే తత్ప్రాప్తునకు సకలక్లేశ

నివృత్తిని నిత్యాసంకుచిత జ్ఞానత్వమును పలికి "తద్య ఏవైతం బ్రహ్మలోకం బ్రహ్మచర్యేణానువిన్దన్తి తేషామేవైష బ్రహ్మలోకః" అను వాక్యముచే బ్రహ్మచర్యపూర్వకము ఆచార్యోపదేశాదిచే తెలియునట్టి ఇట్టి బ్రహ్మప్రాప్తిని పలికి యజ్ఞేష్టసత్రాయణ మౌనానాశకాయనారణ్యాయనాఖములగు కర్మలను బ్రహ్మచర్యమేయని ప్రకృత బ్రహ్మప్రాప్తిసాధన బ్రహ్మచర్యస్తుతిప్రసంగమువలన"అరశ్చ హ వై ణ్యశ్చ" అనువాక్యముచే ఇది చెప్పబడినది. ఈ ప్రకరణము చతుర్ముఖపరత్వముచే యోజన చేయుటకు శక్యముగానిది నపుంసక బ్రహ్మశబ్ద విరోధమువలన అమృతత్వాభయత్వనాచేతన సకలచేతననియంతృత్వసేతుత్వ విధరణత్వములకు అచట అసంభవత్వముండుట వలన. "నిజేనతస్యమానేనఆయుర్వర్షశతంస్మృతమ్ ఆ బ్రహ్మస్తంభపర్యన్తా జగదనంతర్వ్యవస్థితాః ప్రాణినః కర్మజనితసంసార వశవర్తినః" అను వాక్యములచే పరిమిత కాలవర్తిత్వ కర్మవశ్యత్వాదులచే ప్రతిపన్నమయిన దానియొక్క అహోరాత్రి పరిచ్ఛేదాభావ కర్మఫలాశ్లిష్టతాద్యసంభవమువలన ప్రకరణతత్పరతచే శంకించుటకుకూడా అనర్హమైయుండుటవలన పుంలింగబ్రహ్మశబ్దముగ్రాహ్యముకాదు. ఉక్తశ్రుత్యర్థమో ఇటునుండి ఈ మనుష్యలోకమునకంటె మూడవదైన మనుష్యలోకము, అంతరిక్షలోకము, ద్యులోకము అనేలోకగణనయందు మూడవదానియందు దేవలోకమునందు ద్యులోకాత్మకముందు బ్రహ్మలోకమునందు పరబ్రహ్మయొక్క అసాధారణలోకమనందు అరము ణ్య యుని సంజ్ఞలతో నొప్పారు జలాశయములు కలవు అచట "ఐరమ్మదీయమ్" అనుపేరుగల సరస్సుగలదు అచట సోమవసనాఖ్యము అను అశ్వత్థ వృక్షము కలదు. అచటఅపరాజితాఖ్యా అను బ్రహ్మముకంటె పరమైన

నగరము కలదు. తత్రఅని అధ్యాహార్యము. ప్రభువగు పరబ్రహ్మచే అధిష్ఠితమగు హిరణ్మయమువలె స్పృహణీయమగు ఆయతనము కలదని శేషము. ఇచట పరబ్రహ్మకు లోకవిశేషము హ్రదసరోవృక్షాది విశేషమున్నదని పురివిశేషము ఆయతన విశేషములును కలవని పర బ్రహ్మదానిని అధిష్ఠించుచున్నాడని సిద్ధమయినది. అధిష్ఠానోక్తిచే శరీరవిశేషమును సిద్ధము. ఈ ప్రకారము కౌషీతకుల ఉపనిషత్తు యందు ఈ అర్థము సిద్ధించినది. అచటనే ప్రథమాధ్యాయమందు "స ఏతం దేవయానం పంథానమాపద్యాగ్ని లోకమాగచ్ఛతి సవాయు లోకం సవరుణలోకం స ఆదిత్యలోకం స ఇన్ద్రలోకం స ప్రజాపతి లోకం సబ్రహ్మలోకం తస్య హ వా ఏతస్య బ్రహ్మలోకస్యారో హ్రదో ముహూర్తా యష్టిహా విరజానదీ ఇల్యోవృక్షః సాలజ్యం స్థానమపరాజిత మాయతనమిన్ద్రప్రజాపతీ ద్వారగోపౌ విభుప్రమితం విచక్షణాసన్ధీ అమితౌజాః పర్యఙ్క" అని ఆరంభించి అతని నీ ప్రకారముచేరుకొను చున్నాడనితెలియుచున్నది. ఆ బ్రహ్మను అలంకారముచే అలంకరించు చున్నారు. ఆ బ్రహ్మఅలంకారముచే అలంకృతుడగుచున్నాడు. బ్రహ్మ విద్వాంసుడు బ్రహ్మనే పొందుచున్నాడని పలికి "స ఆగచ్ఛత్యమితౌ జసం పర్యఙ్కం" అని ఆరంభించి "తస్మిన్ బ్రహ్మాస్తే తమిత్థంవిత్పా దేనైవాగ్రఆరోహతి" అని చెప్పబడినది. ఇచట అర్చిరాదిచే వెళ్ళిన వానికి అగ్నిలోకాది ప్రజాపతి లోకానంతలోకగమనమును పలికి అటు పైకి గంతవ్యతచే చెప్పబడినబ్రహ్మలోకచతుర్ముఖలోకముఅని చెప్పుట యుక్తము కాదు. ప్రజాపతి లోకశబ్దిత చతుర్ముఖలోకమున కంటె అత నికి పృథగుక్తియున్నందువలన. చతుర్ముఖున కంటె అన్యుడగు ఒకొ నొక ప్రజాపతి శబ్దిత అతివాహక కోటియందు ప్రవేశములేదు. దానిచే ప్రజాపతి లోకశబ్దమునకు తల్లోక పరతచే నిర్వాహము ఉండవచ్చును.

అందువలన ప్రజాపతిలోకమున కంటె వేరుగా చెప్పబడిన బ్రహ్మలోకమే అందువలననే ముందుగా తల్లోకమును పొందినవానికి పరబ్రహ్మ ప్రాప్తి "బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవాభిప్రైతి" అని ఆమ్రేడితముగా చెప్పబడినది. అచట బ్రహ్మశబ్దనపుంసకమునకు చతుర్ముఖపరత్వము సంభవించుటలేదు అతనికి తదవాచకత్వముండుట వలన, లక్షణచే తత్పరత సువచముగా లేదు. ప్రకాంతమగు బ్రహ్మమునకు "తస్మిన్ బ్రహ్మాస్తే" అను అగ్రేతన వాక్యమునందు పర్యఙ్కస్థితత్వవిశిష్టు నకు నపుంసక బ్రహ్మశబ్దముఖ్యార్థమునకు గంతవ్యత్వానుపపత్తి విరహముచే లక్షణయందు మానాభావముండుట వలన అందువలన ఈ కౌషితకీ ఉపనిషత్తుచే పరబ్రహ్మయొక్క అసాధారణ హ్రదనదీ తటాకాది పరిష్కృత లోక విశేష దివ్యాయతన దివ్యపర్యఙ్కవిశేషతదధిష్ఠాతృదివ్యమంగళ విగ్రహ విశేషాసిద్ధి దురవపహ్నవమయినది. ఈ విధముగా శ్రుత్యంతరము లందు ఇతిహాసపురాణాదులందు తత్ప్రపంచము చూడదగినది. ఈ ప్రకారము అర్చిరాదిమార్గమున వెళ్ళినవారికి లోకవిశేషస్థితాయతన విశేషమునందు శరీరవిశేషముచే పర్యఙ్కవిశేషమునధిష్ఠితమైన పరబ్రహ్మప్రాప్తిని తెలుపునట్టి ఈ కౌషితకి ఉపనిషత్తుచే "ఏసనాన్ బ్రహ్మగమయతి" మొదలగు అర్చిరాదిగతిశ్రుతులందు పఠింపబడిన అమానవబ్రహ్మగమయితృత్వము ఉక్తపర్యఙ్క విశేషావస్థిత శరీర విశేష విశిష్టబ్రహ్మగమయితృత్వరూపమని వివృతముగుచున్నది. ఈ విధముగ ఉక్తశ్రుత్యర్థము వివరించు ఈ పర బ్రహ్మయొక్క గంతవ్యత్వానుపపత్తి బహువచనానంత బ్రహ్మలోక శబ్దానుపపత్తి లోకశబ్దసామంజస్య అనుపపత్త్యధికరణ అధికరణాభావానుపపత్తిచతుష్టయము పరిహృతమగుచున్నది. ఏద్దై తేమరలలోకవిశేషమునందు శరీరవిశావచ్ఛిన్న పరబ్రహ్మప్రాప్తికిపరవిద్యాఫలత్వము

నందు లోకవిశేష శరీర విశేషములకు సన్నివేశ విశేషరూపములకు ఒకప్పుడుకూడా నాశము యొక్క అవర్జనీయతచే పరవిద్యాఫలమునకు నిత్యత్వానుపపత్తి చెప్పబడినది, దానికికూడా "తాన్ వైద్యుతాత్ పురుషోఽమానవ ఏత్య బ్రహ్మలోకాన్గమయతీ తేషు బ్రహ్మలోకేషుపరాః పరావతో వసన్తి తేషాం న పునరావృత్తిః" అను బృహదారణ్యక అష్టమాధ్యాయ ద్వితీయ బ్రాహ్మణమనందలి శ్రుతియే నిరాకరించుచున్నది. అచట ఆర్చిరాదిమార్గమునవెళ్ళిన బ్రహ్మవిదలు అమానవునిచే బ్రహ్మలోకమునకు కొనిపోబడుచున్నారు అతనిచే తీసికొని పోబడినవారు ఆయాలోకములలో నివసించుచున్నారు. అచట నివసించు వారికి పునరావృత్తి లేదని చెప్పబడుచున్నది. ఒకవేళ ఆలోకమునకు నాశమున్నట్లయితే తల్లోకవాసులకు తల్లోకనాశదశయందే పునరావృత్తి అవర్జనీయము. ఉదా॥ చతుర్ముఖలోకలోకవాసులకు ద్విపరార్థావసానమందు తల్లోక నాశమువలనపునరావృత్తి. అందువలననే "ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున" అని భగవద్గీతలో గానముచేయబడినది. ఇక్కడైతే ఉక్తలోకములందు నివసించువారికి పునరావృత్తి ప్రతిషేధమగుచున్నది. అందువలన తల్లోకముయొక్క అవినాశమువలన పునరావృత్తి లేదనే శ్రుతిఅవయము తెలియుచున్నది. స్థానానిత్యత్వమునందు స్థానులకు నిత్యత్వం అంగీకరింపబడుటలేదు. ఆ ఈ భగవల్లోకముల నిత్యత్వం "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః" అను శ్రుత్యంతరమునకూడా ఇదిసిద్ధమయినది అచటనే వైష్ణవపదముయొక్క విద్వాంసులచే ఎల్లప్పుడు దృశ్యమానత్వం చెప్పబడునటువంటి నిత్యత్వము లేకుండగనే చెప్పబడుచున్నది. స్థానముయొక్క అనిత్యత్వమునందు ఒకానొకప్పుడు దర్శనవిచ్ఛేదముండువలన. పదశబ్దమునకు స్వరూపపరతచే అన్యథాసిద్ధిశంకించుట లేదు. విష్ణువుయొక్కఅనే

షష్ఠీపిభక్తిచే స్వరసతగా వ్యతిరేక ప్రతీతియగుటచే. తాపనీయోపనిషత్తునందు "తద్వా ఏతత పరంధామ మన్త్రరాజాధ్యాపకస్య యత్రన సూర్యస్తపతి యత్ర న వాయుర్వాతి యత్రన చన్ద్రమాభాతియత్రన నక్షత్రాణిభాన్తి యత్రనాగ్నిర్దహతి యత్ర న మృత్యుః ప్రవిశతి యత్రన దుఃఖం సదానన్దం శాన్తంశాశ్వతంసదాశివం బ్రహ్మాదివన్దితం యోగిధ్యేయం పరం పదం యత్రగత్వా న నివర్తన్తేయోగినః తదేదృచా భ్యుక్తం తద్విష్ణోః పరమం పదం సదాపశ్యన్తి సూరయః" అనుచోట మంత్రరాజముచేపరమాత్మోపాసకునకు ప్రాప్యస్థానవిశేషమును ప్రస్తుతించి సకలేతర వ్యావృత్త త్వప్రభావమును వివరించి "తదేదృచాభ్యుక్తమ్" అను తథావిధస్థాన విశేషవిషయితయొక్క ఋక్కులయొక్క అవతారితత్వమువలన ఈ దివ్యాత్మస్వరూపపరత యొక్క అన్యథాసిద్ధి సువచముకాదు శ్రీమద్వైష్ణవ పురాణమునందు.

"ఏకాన్తినః సదా బ్రహ్మధ్యాయినో యోగినో౽హియే।
తేషాం తత్పరమం స్థానం యద్వైపశ్యన్తి సూరయః॥

అను ఉపబృంహణవిరోధమువలన ఇతరనిస్స్వరూపపరతయుక్తము గాదు. ఉక్త తాపనీయోపనిషత్తునందు "శాశ్వతమ్" అనుధామము యొక్క విశేషణము నుపలికి "యత్రగత్వాన నివర్తన్తే" అనుఅభిధానమువలన అస్థానమునకు నిత్యత్వముండుట వలన దానినిపొందిన వారలకు కూడా అపునరావృత్తి అను అర్థముస్పష్టీకృతమయినది. మహాభారతమునందలి అరణ్యపర్వమునందు 262 అధ్యాయమునందు ఈ అర్థముస్పష్టము. అచటనే "ఆబ్రహ్మభవనాదేతేదోషాః సన్తి మహామునే" అను వాక్యమునందు దేవమాతచే చెప్పబడినచతుర్ముఖలోకపర్యంతములగు లోకములలో దోషములను విని "మహద్దోషేణ మే కార్యం న

స్వర్గేణ సుఖేనవా। యత్రగత్వానశోచన్తి నవ్యథన్తి చలన్తిచ। తదహం స్థానమత్యన్తం మార్గయిష్యామి కేవలమ్॥" అని మనసావిమర్శించి "మహాన్త ఏతే దోషాస్తుత్వయా స్వర్గస్య కీర్తితాః। నిర్దోషఏవ యస్త్వన్యో లోకం తం ప్రవదస్వమే॥" అని ముద్గలునిచే అడుగబడిన దేవ దూత ఇట్లు పలికి యున్నాడు.

"బ్రహ్మణః సదనాదూర్ధ్వం తద్విష్ణోః పరమం పదమ్।
శుద్ధం సనాతనం జ్యోతిః పరం బ్రహ్మేతి యం విదుః॥"

అని ఇచట నశ్వరత్వాది దోషరహితలోక ప్రశ్నకు భగవల్లోకముచే ప్రతివచనమువలన అతనికినిత్యత్వముసిద్ధము ఈ విధముగా అచటచట ప్రమాణాంతరముగా ఉదాహృతములయినవి. చూడదగినవి అందువలన వైష్ణవపరమపదాఖ్య లోకవిశేషముయొక్క నిత్యత్వము సిద్ధమయినది. సావయవమ్మునకుకూడా ఈశ్వరేచ్ఛా విశేష వశమున అవినాశిత్వోపపత్తి ఇది యుక్తమే. సావయవత్వమే అర్థములకు వినాశిత్వమునందు ప్రయోజనములేదు. మరియు ఈశ్వరుని యొక్క సంజిహీర్షారూపసంకల్పవిశేషమే. లేకపోతేసావయవములందు కొన్నింటికి కొంతకాలపర్యంతము స్థితి కొన్నింటికి అవాంతర ప్రలయము కొన్నింటికి అప్రాకృతప్రలయమని స్థితితారతమ్యమునందు నియామకాభావప్రసంగముండుట వలన. అందువలన పరమాత్మ సంకల్ప విశేషమునకే వినాశిత్వమునందు ప్రయోజకతచే లోకవిశేష విషయమునందు ఈశ్వరుని సంజిహీర్షా విరహమువలన అతనికి ఎల్లప్పుడు స్థితియున్నది ఉపపన్నమగునే. ఈ మార్గముచేతనే తల్లోకస్థిత భగవద్విగ్రహ విశేషాదులకు కూడానిత్యత్వముచే ప్రమాణప్రతిపన్న

ములకు ఎల్లప్పుడు స్థితిఉపపత్తిచెప్పదగినది. ఏదైతే చతుర్ముఖసభా వేశ్మప్రాప్త్యభిసంధ్యనుపపత్తి రూపమనుపపత్త్యంతరముగా చెప్ప బడినదో అదికూడా వెంటనే పరిహరింపబడుచున్నది. అందువలన "సఏనాన్ బ్రహ్మగమయతి"అనుచోట బ్రహ్మశబ్దముఖ్యార్థపరిగ్రహము నందు అనుపపత్తిగంధాభావముచే లక్షణయొుక్క అన్యాయ్యత్వము వల్ల పరంబ్రహ్మోపాసీనులతే అర్చిరాది అతివాహికగణము తీసు కొని పోవుచున్నదచే విషయము యుక్తమయినది. ఈ ప్రకారము ప్రథమ సూత్రముచే పరమగు బ్రహ్మముయొుక్క గతికర్మత్వోపపా దక శ్రుత్యంతర సాపేక్షమును పలికి తన్నిరపేక్షహేతువును కూడా "దర్శనాచ్చ" అని పలికి యున్నాడు. మూర్ధన్యనాడిచే నిష్క్రమించి అర్చిరాదిన వెళ్ళినవానికి విగ్రహవిశేషవిశిష్టపరబ్రహ్మప్రాప్తికి శ్రుతిద్వారానే ప్రదర్శించినందువలన పరంబ్రహ్మఉపాసకులనే తీసు కొనిపోవుచున్నాడని జైమినిఆచార్యుడుతలంచుచున్నాడనిసూత్రార్థము

తాత్పర్యము :- ఛాందోగ్యమునందలి అష్టమప్రపాఠక తృతీయ ఖండమునందలి ద్వాదశఖండమున "ఏషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపపద్య స్వేనరూపేణాభి నిష్పద్యతే" అని పఠింపబడుచున్నది, ఈ సంప్రసాదము "అహరహర్వాపదంవిత్ స్వర్గం లోకమేతి" అను పూర్వప్రస్తుత ఉపాసకజీవము ఈ శరీరము నుండి లేచి మూర్ధన్యనాడిచే బయటకు వెడలి పరంజ్యోతి "భారూపః సత్యకామః సత్యసంకల్పః," "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" అను శ్రుత్యంతర ప్రసిద్ధప్రకృతి మండలోర్ధ్వదేశవర్త్యప్రాకృత దివ్య తేజోమయ విగ్రహ విశేష విశిష్టమగు పరంబ్రహ్మనుపొందితన రూప ముచే అపహతపాప్మత్వాది స్వాభావికాకారముచేఆవిర్భవించుచున్నది ఆవిర్భూతమగు తథావిధ ఆకారము అగుచున్నదని ఉక్తశ్రుత్యర్థము.

ఇచట "శరీరాదుత్థాయోపపద్యతే" అనువాక్యము చెప్పబడినప్పటికీ ఉత్తరత్ర షష్ఠ ఖండమునందు "అథయత్రైతదస్మా చ్ఛరీరాదుత్క్రా మత్యథై తైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమతే స యావత్క్షిప్యేన్మనస స్తావదాదిత్యంగచ్ఛ త్యేతద్వై ఖలు లోకద్వారమ్" అను దానిచేఅధిత్యోప లక్షిత అర్చిరాదిగతి అభిధానమువలన ఇచటకూడా అర్చిరాదిచేఉప సంపత్తి కూడా వివక్షితమయినది. ఇచట పరశబ్ద విశేషితమగుజ్యోతి శ్శబ్దము స్వేతర సర్వజ్యోతిషములయొక్కఅభిభావకము వాటియొక్క అనుగ్రాహమునకే జ్యోతిని పలికియున్నాడు. "నతత్ర సూర్యోభాతి నచన్ద్రతారకం నేమా విద్యుతోభాన్తి కుతోఽయమగ్నిః। తమేవభాన్త మనుభాతిసర్వం తస్యభాసా సర్వమిదంవిభాతి" అని "యస్యాదిత్యో భాముపయుజ్య భాతి అనియుశ్రుతి అందువలన ఇచట పరశబ్ద విశేషితమయిన ఈ జ్యోతిశబ్దము అట్టివిధజ్యోతిర్మయాది దివ్యమంగళ విగ్రహ విశిష్టమగు పరబ్రహ్మనే తెలుపుచున్నది. అదియును పర వాసుదేవునే "నారాయణ పరోజ్యోతిః" అని శ్రుతిఅచట నారాయణాను వాకమునందు పరవిద్యలందు పఠింపబడిన శంభుశివ పరబ్రహ్మపర తత్వపరంజ్యోతి పరమాత్మాది శబ్దవాచ్యోద్దేశ్యముచేత నారాయణత్వ విధానమునకై ప్రవృత్తమైనప్రకృత పరజ్యోతి శబ్దవాచ్యోద్దేశము చేత నారాయణత్వవిధానమువలన ప్రజాపతివిద్యయందుఈ వాక్యము నకు పరిగననముచేత "స ఉత్తమః పురుషః" అను వాక్యమువే ప్రకృతజ్యోతి శబ్దార్థఉత్తమ పురుషుడనివివరించినందువలనఉత్తమ పురుషడన వాసుదేవుడే, "అతోఽస్మిలోకే వేదేచ ప్రథితఃపురుషోత్తమః ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః" అనుగీతావాక్యము వలన "తస్యాఃశిఖాయామధ్యే పరమాత్మా వ్యవస్థితః" నారాయణాను వాకములందు పరమాత్మయని ఎవరు ఉదాహరింపబడియున్నారో

అతడే ఉత్తమపురుషుఁడు. అతడు అబద్ధుడగుటవలన ముక్తుడగుట వలన జీవునకంటె అన్యుడని తదర్థము. మరియు "అథయదతః పరో దివోజ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషూత్తమేషులోకేషు" అనుచోట సమస్తవ్యష్టిసమిష్టిబహిర్భూతలోకములలో దీప్యమానత్వముచే పఠింపబడిన ఏ జ్యోతిర్మైతేయున్నదో అదే ఈ పరంజ్యోతి అగుటకర్హమైనది. దానికే సర్వస్మాత్పరత్వోపపత్తి ఉన్నది. అది "పాదోఽస్య సర్వాభూతాని త్రిపాదస్యామృతందివి" అను తత్పూర్వవాక్యముచే పురుషసూక్తప్రత్యభిజ్ఞ జ్ఞాపనమువలన పురుషసూక్తోక్త తనుస్స్పారవర్తియగు ఆదిత్యవర్ణ మహాపురుషుడే యని ముందుగనే వ్యవస్థాపితము చేయబడినది. అందువలన ఈ పరంజ్యోతి నిరతిశయ దీప్తిమద్విగ్రహ విశిష్టమగు పరంబ్రహ్మయే యని అర్చిరాదినవెళ్ళిన వానికితత్ప్రాప్తిని శ్రుతిచేదర్శితమయినందు వలన పరముపాసీనులనే తీసికొనిపోవుచున్నదని తెలియుచున్నది. ఉక్త శ్రుతిచే అర్చిరాదిన వెళ్ళినవానికి పరంబ్రహ్మప్రాప్తిని వ్యవస్థాపనచేయు ఈ సూత్రముచే "తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి. స ఏనాన్ బ్రహ్మగమయతి, ఏష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమంమానవమావర్తం నావర్తన్తే"అను శ్రుతిచే అర్చిరాదిన వెళ్ళిన వానికి ముక్తిప్రాప్తి అపునరావృత్తి ప్రతిపాదికలకు క్రమముక్తి పరతచే నిర్వాహము బాదరిచే చెప్పబడినది ప్రత్యక్తమగుచున్నది. ఉదాహృతశ్రుతి యందు బ్రహ్మవిదునకు శరీరాదుత్థానము తదనంతరము వ్యవధానముచేపరబ్రహ్మప్రాప్తితదుత్తర స్వరూపము అభినిష్పత్తి రూపమగు ముక్తియునిశరీరమునుండినిష్క్రాంతమైనదాని యొక్క వ్యవధానముచే పరబ్రహ్మప్రాప్తిముక్తుల ప్రతిపాదనచే అతనికి చతుర్ముఖలోకమునందు ఆబ్రహ్మప్రలయమువస్థా

ననుః అటుశర్వాత ముక్తియని కల్పనయొక్క ఉక్తశ్రుతి విరుద్ధ త్వాపు వలన "తే బ్రహ్మలోకే తు పరామృతాత్ పరిముచ్యన్తిసర్వే" అను శ్రుతి బ్రహ్మయేలోకము బ్రహ్మలోకము అనిచెప్పుచున్నది. ఆలోకమునందు న్నట్టి బ్రహ్మనిష్ఠులు అని అర్థము. పూర్వముపేర్కొన బడిన ఆయతులు పరాంతకాలమున చరమ దేహావసానమున పరమగు బ్రహ్మయొక్క ఉపాసనప్రీతమైన హేతువువలన మోక్షమునొందుచు న్నారని తదర్థము "బ్రహ్మణాసహ తే సర్వే" అను వచనము సుకృత విశేషముచే చతుర్ముఖలోక ప్రాప్త్యధికారి విశేషవిషయమని జైమిని యొక్క అభిప్రాయము ఈ ప్రకారము సూత్రద్వయముచే అర్చిరాది గతిన వెళ్ళినవానికి పరబ్రహ్మప్రాప్తి వ్యవస్థాపితమయినది. ఇప్పుడు అర్చిరాదిన వెళ్ళినవానికి చతుర్ముఖసభా వేశ్మ ప్రాప్తిఅభిసంబంధి దర్శనమువలన చతుర్ముఖుడే ప్రాప్యుడని బాధించే ఏదైతేచెప్పబడి నదో అది "న చకార్యేప్రత్యభిసంధిః" అను సూత్రముచే ప్రతిక్షేపింప బడుచున్నది. ప్రత్యభిసంధి "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అను అర్చిరాదిగతునకు అభిసంధి కార్యమునకాదు. హిరణ్యగర్భాఖ్యకార్య బ్రహ్మవిషయము కాదని సూత్రార్థము. భావము ప్రజావతేః సభాం వేశ్మప్రపద్యే" అను మంత్రమునందు ప్రజాపతిశబ్దము చతుర్ముఖ పరముకాదు. పూర్వోత్తర సందర్భను చాందోగ్యాష్టమ ప్రపాఠకము నందు త్రయోదశఖండము నందు "అశ్వఇవరోమా విధూయ పాపం చంద్రఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య! ధూత్వా శరీరమకృతంకృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామ్యభిసంభవామి" అని త్రయోదశ ఖండమును సమాప్తిచేసి "ఆకాశో హ వై నామ రూపయోర్నిర్వహితా" అను వాక్యముచే చతుర్ముఖ ఖండమును ఆరంభించి "ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా తేయదన్తరా తద్బ్రహ్మతదమృతం స ఆత్మా ప్రజాపతే

సభాం వేశ్మ ప్రపద్యే యశోఽహం భవామి బ్రాహ్మణానాం యశో రాజ్ఞాం యశో విశాం యశోఽహమను ప్రాపత్సి సహాఽహం యశసాం యశః"అని పఠింపబడుచున్నది, దాని అర్థము గుఱ్ఱపురోమములవలె పాపము సుకృతదుష్కృతరూపమగు కర్మను వదలి చంద్రుడు రాహువుముఖము నుండివదలబడిన వానివలె శరీరమునువదలిశరీరము నుండి ముక్తుడై అకృత నిత్యమును బ్రహ్మకంటె పరమగులోకము బ్రహ్మలోకము అనుచోట సమానాధికరణ సమాసము నకు న్యాయ మున్నప్పటికి "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అనుఉత్తరత్ర కూడా సభావేశ్మాది శ్రవణమునేలోకవివక్షకు ఉచితత్వమున్నందువలన షష్ఠీసమాసమే ఇచట ఉచితమయినది. అట్లయినప్పటికి అకృతత్వ విశేషణముకూడా సాధువగుచున్నది. కృతాత్మాసన్ = కృతార్థాత్మయై, అభిసంభవామి = పొందుచున్నాను. ఆసమన్తాత్ కాశత ఇత్యాకాశః ఆకాశమనగా పరమాత్మ హ వై అనుపాదపూరకాక్షరములు ప్రసిద్ధిద్యోత కము నామరూపములయొక్కవ్యాకర్తయనిఅర్థము. ఏదైతేపరమాత్మ స్వరూపమో ఆ రెండును నామరూపములు మధ్యఉన్నటువంటి వాటిచే అస్పృష్టమని అర్థము. ఆ ఆకాశము ఆత్మపర్వములకు అత్మ భూతమై ప్రజాపతియొక్క సభను పొందుచున్నాడను నేను బ్రాహ్మ ణులయొక్క కీర్తియందు ఆత్మను అగుచున్నాను ఇచట యశఃశబ్దము ఆత్మపరము. రాజులయొక్క క్షత్రియులయొక్క కీర్తినిఅగుచున్నాను వైశ్యుల యొక్క కీర్తిఅగుచున్నాను నేనుకీర్తియొక్క పరమాత్మను పొందుచున్నాను సర్వాంతరాత్మత్వముచేఅవగతవంతుడనగుచున్నాను ఆ పరమాత్మాత్మకుడనగునేను యశోవంతములగు సర్వాత్మల కీర్తియొక్క ఆత్మభూతుడనగుచున్నాను ఇచట "అశ్వ ఇవరోమాణి" అను ప్రథమమంత్రముచే ఉపాసకునకు స్వప్రాప్యప్రాప్తి సంక ల్పము చెప్పబడుచున్నది.ఈ సంకల్పము చతుర్ముఖలోక విషయము

కాదు. అకృతము అనులోక విశేషణ విరోధమువలన సర్వకర్మవినిర్మోక పూర్వకప్రాప్తి శ్రవణవిరోధముండుటవలన "ఆకాశోహవై" అను తదనంతర వాక్యముచేపూర్వ ప్రస్తుతదహరాకాశశబ్దవాచ్య పరమాత్మకు నామరూప వాక్యర్నృత్వోపలక్షితమగు జగత్కారణత్వము నామరూపములచే అస్పృష్టత్వమును బ్రహ్మత్వమునుఅమృతత్వమునుఅన్నింటిని గూర్చి ఆత్మత్వము చెప్పబడినది. అనంతరము "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అను వాక్యముచే "యశసాంయశః" అను అంతిమ వాక్యముచె పూర్వప్రస్తుత సంకల్పమే విస్తారముగా చెప్పబడుచున్నది. మొదట సామాన్యముగా బ్రహ్మలోకప్రాప్తి విషయతచే చెప్పబడిన సంకల్పమే ఇచట సభావేశ్మప్రాప్తి విషయమున చెప్పబడినది. అనంతరము "యశోఽహమ్"అనువాక్యముచే"తద్ధైతత్పశ్యన్" అను ఉక్తవామదేవ న్యాయ బ్రహ్మసాక్షాత్కారముచే తనయొక్క సర్వాత్మభావాభిసంధి చెప్పబడినది. అందువలన ఈ సపూర్వసందర్భమునకు పరమాత్మ విషయతచే తన్మధ్యపతితమయిన "ప్రజాపతేః సభాం వేశ్మప్రపద్యే" అను దానికి చతుర్ముఖ విషయత్వము అప్రామాణికమే. ప్రజాపతిశ్రుతిచే "ప్రజాపతేః సభాం వేశ్మప్రపద్యే" అను వాక్యముచే దుర్బలప్రకరణమునకు బాధవలన "ప్రజాపతేః" అనుమంత్రము చతుర్ముఖ ప్రాప్తి విషయమే ఉండనిమ్ము అనిశంకించరాదు "యశోఽహం భవామి బ్రాహ్మణానామ్"అనువాక్యవిశేషవిరోధము వలన చతుర్ముఖుని పొందునట్టి సర్వాత్మభావాభిసంధి యుక్తము కాదు. అందువలన ఉక్త శ్రుతివాక్యముల అభాసత్వముచే వాటిం ప్రకరణ బాధ యుక్తముకాదు. కాని ప్రజాపతిశబ్దము "ప్రజాపతిశ్చరతి గర్భేఅన్తః"అను ప్రయోగము వలన పరమాత్మ యొక్క అసంకుచిత ప్రజాపతిత్వమునకు"పతింవిశ్వస్యాత్మేశ్వరమ్"మొదలగు

శ్రుతిసిద్ధత్వమువలన పరమాత్మయందుపపన్నము సభాప్రేప్త్యాదిక మును అతనికి అనన్యథాసిద్ధప్రత్యాది సిద్ధమని ముందుగనే వ్యవస్థా పితమయినది. అందువలన "ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే" అను నీఅభిసంధిచతుర్ముఖవిషయము కాదు. ఈ ప్రకరణ సూత్రత్రయము చే జైమినిపక్షము ప్రదర్శితమైయున్నది. అచట అర్చిరాదిగతిశాస్త్రము లందు పరబ్రహ్మకు సర్వవ్యాప్తునకు గంతవ్యత్వానుపపత్తిచే అర్చి రాదిగతి గన్తవ్యత్వవాచి బ్రహ్మశబ్దము లక్షణచే హిరణ్యగర్భాఖ్యకార్య బ్రహ్మపరమను పూర్వపక్షమునకు పరబ్రహ్మయొక్క విశిష్టరూపముచే ముఖ్యార్థమును వదలి లక్షణాశ్రయణమయుక్తమను యుక్తిచే ప్రతి క్షేపపరం మొదటిసూత్రముఅర్చిరాదిగతినవెళ్ళునవానికిఅవ్యవధానము చేశరీరవిశేషవిశిష్ట పరబ్రహ్మప్రాప్తి శ్రుతిచే ప్రదర్శితత్వ హేతువుచే తత్ప్రతిక్షేపపరము ద్వితీయ సూత్రము. అర్చిరాది మార్గమున వెళ్ళునట్టి వానికి అభిసంధి విశేషరూపలింగ పూర్వపక్షోపష్టంభనిరాస పరం తృతీయసూత్రమని వివేకము.

ఇప్పుడు భగవంతుడగు బాదరాయణుడు స్వసిద్ధాంతమును చెప్పుచున్నాడు"అప్రతీకాలమ్బనాన్నయతీతిబాదరాయణఃఉభయథా చ దోషాత్ తత్క్రతుశ్చ" అని ప్రతీకముగు అవయవము ఏకవస్తు ఏకదేశము చిదచిద్విశిష్ట బ్రహ్మరూప విశిష్టములు విశేషణాంశమని తెలియుచున్నది. తదాలంబనములు తదుపాసకములు ఆ ఉపాసనము రెండువిధములు స్వరూపముచే బ్రహ్మదృష్టిచే యనిరెండువిధములు. అందువలన స్వరూపముచే గాని బ్రహ్మదృష్టిచేగాని చిదచిదుపాసకులు అని ఫలితార్థము. తద్వ్యతిరిక్తములగు అప్రతీకాలమ్బనలు వాటిని అర్చిరాదివాహికగణము వాటిని తీసికొని పోవుచున్నదని భగవానుడగు

బాదరాయణాచార్యుడు తలంచుచున్నాడు. ఎందువలననగా రెండు విధముల దోషముండుటవలన. కార్యము ఉపాసీనులను తీసికొనిపోవు చున్నదను పక్షమున పరంబ్రహ్మ ఉపాసీనులనే తీసికొను పోవుచున్న దన్న పక్షమున రెండింటియందు దోషసంభవముండుటవలన. ఉభయత్రతు న్యాయముకూడా ఇచటసాధక మగుచున్నదనిసూత్రార్థము.

తాత్పర్యము :- కార్యం హిరణ్యగర్భమున ఉపాసీనులను తీసుకొనుపోవుచున్నదన్న పక్షమున "అస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే" అను శ్రుతివిరోధమగు చున్నది. ఆ అర్చిరాదిచే వెళ్ళినవానికి అవ్యవధానముచే పరబ్రహ్మ ప్రాప్తి ప్రతిపాదనచేయుటవలన అబ్రహ్మవిదునకు బ్రహ్మప్రాప్త్యంగీకారమునతత్క్రతుశ్రుతివిరోధమువలనపరముపాసీనులనేతీసికొనుపోవుచున్న పక్షమున "తద్య ఇత్థంవిదుర్యేచేమేఽరణ్యే శ్రద్ధాతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్తి" అను శ్రుతివిరోధమగుచున్నది. ఆ పూర్వప్రస్తుతమగు ప్రత్యగాత్మ వస్తువు ఈ ప్రకారము అచిద్వివిక్తత్వముచే ఏవరు ఈ ప్రకారము తెలిసి ఉపాసించుచున్నారో ఇతరములుఏవైతే ఈ అర, ణ్య అనురెండింటియందు యోగ్యదేశమున ఉండి శ్రద్ధను ఆస్తిక్యమును ప్రాప్యవస్తువునందు శీఘ్రతను పురస్కరించుకొని యని శేషము "శ్రద్ధా"యనుచోట ద్వితీయా విభక్తిలోపముఛాందసము. తపస్సు బ్రహ్మను ఉపాసించుచున్నది. ఇచట ఇతిశబ్దము అవివక్షితార్థము. ఆ రెండను అర్చిషమును పొందుచున్నవని ఉక్తశ్రుతియొక్క అర్థము. దీనిచే ప్రకృతి వియుక్త ప్రత్యగాత్మోపాసకునకు కూడా అర్చిరాదిగతి విధానము కాన పరము పాసీనులనే తీసికొనిపోవుచున్నదను పక్షమున నిరుక్తశ్రుతివిశేషము ప్రసజ్యమగుచున్నది. అందువలన ప్రతీకాలమ్బన వ్యతిరిక్తులను తీసికొని పోవుచున్నాడని

అంగీకరింపదగినది. అట్లు అయినప్పటికి ప్రతీకాలమ్బన వ్యతిరిక్త త్వాకారముచేసంగ్రహించి సంపూర్ణముతీసుకొనుటవలన అసంగ్రాహ్య వ్యావృత్తియొక్క సంగ్రహమువలన సంభావనుండుటవలన,ప్రకృతి వియుక్త ప్రత్యగాత్మోపాసనరూప ప్రపంచాగ్ని విద్యానిష్ఠునకు కూడా పూర్వోక్త ప్రతీకాలమ్బనత్వాక్రాన్తతచే ప్రతీకాలమ్బనవ్యక్తి త్వాభావముచే తత్సంభవగ్రహణముకాదని చెప్పరాదు. పంచాగ్ని విద్యానిష్ఠునకుకూడా ఉక్తశ్రుతిచే బ్రహ్మప్రాప్తికి ప్రతిపాదనత్వ ముండుట వలన బ్రహ్మ ప్రాప్తి బ్రహ్మ పాసములేకుండా అసిద్ధికి తత్క్రతున్యాయ సిద్ధత్వమువలన శ్రుతిబ్రహ్మప్రాప్త్య న్యథానుపత్తిచే పంచాగ్ని విద్యానిష్ఠునకుకూడా బ్రహ్మోపాసకత్వ కల్పనచే అప్రతీకాలమ్బనచే తత్సంగ్రహ సంభవముకలదు.

ఈ ప్రకారము పంచాగ్ని విద్యానిష్టునకు కూడా బ్రహ్మోపాస కత్వమునందు బ్రహ్మోపాసకులను తీసికొనిపోవుచున్నాడని జైమిని మతమునకు అవిశేషప్రసంగము చెప్పరాదు. పంచాగ్ని విద్యానిష్ఠ నకు కూడా తత్క్రతు న్యాయముచే బ్రహ్మోపాసకత్వము సిద్ధించగా "తద్య ఇత్థంవిదుర్యేచేమేరణ్యేశ్రద్ధాతప ఇత్యుపాసతే"అనిపంచాగ్ని విదులకు ఇతరులకును బ్రహ్మవిదులకును విభజనచేసి నిర్దేశించినందు వలన అన్యథానుపత్తిచే పంచాగ్నివిదులయొక్క పరమాత్మాత్మక స్వాత్మోపాసకులు ఇతరులు స్వాత్మశరీరక పరమాత్మోపాసకులనే ఉపా సనవైచిత్ర్య అంగీకారముచే బ్రహ్మవిశేష్యకోపాసన నిష్ఠులను తీసి కొనిపోవుచున్నాడను అనుజైమిని మతమువలన విశేషసిద్ధియున్నది. ఇచట ప్రత్యగాత్మ విశేషతచే తద్విశేషణచే గాని పరమాత్మోపాసకు లను ఆతివాహికగణము తీసికొనిపోవుచున్నది. హిరణ్యగర్భోపాసకు లను తీసికొనిపోవుటలేదు అనే సిద్ధాంతీ కరణవలన అర్చిరాదిగతినవెళ్ళిన

వారికి చతుర్ముఖ ప్రాప్తిపక్షమునునిరాకరించి పరబ్రహ్మప్రాప్తిపక్షము సిద్ధాంతితమయినదని సిద్ధించినది. "కార్యంబాదరిః" అనే అష్టసూత్రి ఒక అధికరణము. అప్రతీకాలమ్బన సూత్రము వేరొక అధికరణము. రెండున్ను. ఇచటనున్నవి చెప్పబడిన అష్టసూత్రిచేకూడా పూర్వపంచ సూత్రిసిద్ధాంతపక్షము; అనంతర త్రిసూత్రి పూర్వపక్షమనివాఖ్యానము అని అన్నట్లయినచో సూత్రకారశైలివిరోధమువలన అది అట్లుకాదు. పంచసూత్రిచే పూర్వపక్షిసూత్రత్యాగాహక సూత్రస్వరస విరోధమువలను మరియు శ్రుతిస్మృతుల విరోధమువలన అది అట్లుకాదు అదిఎట్లనగా ఈ శాస్త్రమునందు ఉపన్యస్తమయిన ఋష్యన్తరమత వ్యావృత్తి వివక్ష ఎచట యున్నదో అచటనే బాదరాయణ మతమునకు పృథక్కథనము అనునియమము చెప్పబడినది. ఉదా "మధ్వాదిష్వసంభవాదనధికారం జైమినిః భావంతు బాదరాయణోఽస్తిహి॥" ధర్మం జైమినిరతఏవ। పూర్వంతు బాదరాయణో హేతువ్యపదేశాత్। శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః। అధికోపదేశాత్తు బాదరాయ ణస్యైవం తద్దర్శనాత్॥ పరామర్శం జైమిని రచోదనాచ్చాపవదతి హి। అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః। బ్రాహ్మేణ జైమిని రుపన్యాసాదిభ్యః। చిన్మాత్ర మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః। ఏవమప్యుపన్యాసాత్పూర్వ భావాదవిరోధం బాదరాయణః। అభావం బాదరిరాహ హ్యేవమ్। భావం జైమినిర్వికల్పామననాత్। ద్వాదశాహవదు భయవిధం బాదరాయణోఽతః" అని ఇచట అంతట పూర్వసూత్రోపన్యస్త ఋష్యన్తరమతద్వ్యావృత్త్యర్థంబాదరాయణపృథక్కథనమునకుస్పష్టము ఎచట ఋష్యన్తరమతవ్యావృత్తికి అవివక్షతయుండునో అచట బాదరాయణ మతమునకు పృథక్కథనము కనుపించదు. ఉదా॥ "సంపత్తేరితి జైమినిః తథాహి దర్శయతి అవస్థితేరితి కాశకృత్స్నః। సుకృత

దుష్కృతే ఏవేతితు బాదరిః ఆర్త్విజ్యమిత్యౌడులోమిః, తస్మైహి పరి క్రియతే" అనువాటియందు. అందువలన అన్వయ వ్యతిరేకములచే బాదరాయణ మతకథనమునకు పూర్వసూత్రోపన్యస్త మతవ్యావృత్త్యర్థమేయని నిశ్చయింపబడుచున్నది. అందువలన ప్రతీకాలమ్బన సూత్రమునకు పృథగధికరణత్వం సూత్రకారశైలీ విరుద్ధమని సిద్ధమయినది ఈప్రకారముబాదరిపక్షీయ పంచసూత్రియందు "విశేషతత్వాచ్చ" అను సూత్రోపన్యస్తమునకు అర్చిరాది మార్గగాములకు కార్యబ్రహ్మప్రాప్త్యభిసంధిలింగమునకు జైమిని త్రిసూత్రియందు "న చ కార్యే ప్రత్యభిసంధిః" అనుసూత్రముచే ప్రత్యాఖ్యానము వలన బాదరి పక్షమునకు పూర్వపక్షత్వము జైమినిపక్షమునకు ఉత్తర పక్షత్వము సూత్రస్వరసతచేసిద్ధమయినది. ఒకవేళ బాదరి పక్షీయ పంచసూత్రియందు జైమినిపక్ష ప్రతిక్షేప పరమగు ఒకానొకసూత్రము కనిపించినట్లయితే అప్పుడేబాదరిపక్షమునకుఉత్తర పక్షత్వముండును ఈ విధముగా కనుపించుటలేదు. పై పెచ్చు బాదరిపక్ష ప్రతిక్షేపకపరములే సమస్తజైమిని పక్షీయసూత్రములుగ కనబడుచున్నవి. అది ఎట్లనగా "పరంజైమినిర్ముఖ్యత్వాత్" అను సూత్రముచే "సామీప్యాత్తు తద్వ్యపదేశః" అనిబాదరిసూత్రార్థము ఆక్షేపింపబడుచున్నది "దర్శనాచ్చ" అను సూత్రముచే "కార్యాత్యయేతద ధ్యక్షేణసహా పరమభిధానాత్" అను సూత్రార్థముప్రత్యాఖ్యాయమానమగుచున్నది "న చ కార్యే ప్రత్యభిసంధిః" అను సూత్రముచే "విశేషితత్వాచ్చ" అను సూత్రార్థము నిరాకరింపబడుచున్నది. అందువలనబాదరిపక్షమునకు పూర్వపక్షత్వము జైమిని పక్షమునకు ఉత్తరపక్షమే సూత్రస్వరసత చే సిద్ధించినది. ఏదైతే జైమిని పక్షమునకు అనుపపత్తిదోష

ఉ ష్టతయున్నదో ఆ పక్షముపూర్వ పక్షతచే వ్యాఖ్యాతమని లేకపోయి నప్పటి ఉన్నట్లు చెప్పడం ముఖ్యార్థమునకే గ్రిహణమని ఒకానొకని మతము. సర్వవ్యాప్తుడగు పరబ్రహ్మకు గన్తవ్యతాసంభములేదని తెలియుచున్నది.

ఇచట ఇది తిరిగి చెప్పుకోదగినది :- అర్చిరాదిగతిశ్రుతులందు అర్చిరాదిగతి గన్తవ్యవాచి నపుంసక బ్రహ్మశబ్దమునకు పరబ్రహ్మ యందు ముఖ్యవృత్తిని అవలంభించి స్వపక్షమున ప్రవర్తిల్లుచూ జైమిని ఆచారార్యుడుముఖ్యార్ధసంభవమునుమనస్సునందుంచుకొనియే స్వపక్ష మును ప్రవర్తింపజేయలేదు. అనున్మత్తుడు ఒకడు గంగా శబ్దప్రవా హమునందు ముఖ్యవృత్తము అని భావించి"గంగాయాం ఘోషః"అను చోట గంగాశబ్దమునకు ప్రవాహపరతను చెప్పవచ్చును. అందువలన ప్రకృత బ్రహ్మశబ్దము ముఖ్యవృత్తినవలంభించి స్వపక్షమునుప్రవర్తి ల్లచేయుచూ జైమిని ముఖ్యార్థమును మనస్సు నందుంచుకొనియే స్వపక్షమును ప్రవర్తింప జేసినాడు అని చెప్పడంబాగుగలేదు.సంభవ ప్రకారమును ముందుగనే చూపబడినది. అందువలన జైమిని పక్షము నకే ఉత్తరపక్షత్వము సూత్రస్వరస సిద్ధమని సిద్ధించినది. ఈ ప్రకా రము అర్చిరాదిచే ప్రస్థితునకు అవ్యవధానముచే పరబ్రహ్మప్రాప్తికి శ్రుతిస్మృతులలో అభిధానముండుటవలన అతని చతుర్ముఖలోకము నందే ఆప్రళయము అవస్థానము. అనంతరమే బ్రహ్మప్రాప్తియను పక్షమున శ్రుతస్మృతుల విరోధము:దుష్పరిహారము అర్చిరాదిచేప్రస్థితు డయినవానికి అవ్యవధానముచె పరబ్రహ్మప్రాప్తియని చెప్పబడుచు న్నదికదా। "ఏవమేష సంప్రసాదో౽స్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభి నిష్పద్యతే" "తస్య తావదేవచిరం

యావన్న విమోక్ష్యే అథసంపత్స్యే" అని శ్రుతులందు "ఊర్ధ్వమోకః స్థితస్తేషాం యోభిత్వా సూర్యమణ్డలమ్। బ్రహ్మలోకమతిక్రమ్యతేన యాతి పరాం గతిమ్" అను స్మృతులందును కూడా కలదు. ఒకవేళ ఉదాహృత శ్రుతులలో అర్చిరాదిగతి కంఠోక్తము కాకపోయినప్పటికి శరీరాదుత్థాయోపసంపత్తివచనమువలన గతివిశేషము సిద్ధము. అది అర్చిరాదియేకావచ్చును. బ్రహ్మప్రాపకత్వమువలన సమాన ప్రకరణమునందు శతాధికనాడిచే అర్చిరాది ఉపక్రమభూతములగు ఊర్ధ్వగమనాభిధానము ఉండుటవలన. శరీరమునుండి ఉత్థానము అనగా శరీరమునుండి ఆత్మయొక్క వివేచనము అను అర్థవర్ణనము మరల అనుపాదేయము దానియొక్క అర్థమునకు అశబ్దలభ్యత్వము వలనశబ్దస్వరసలభ్యార్థ పరిత్యాగమునందు మానాభావముండుటవలన మరల అనుపాదేయము "యావన్న విమోక్ష్యేఽథ సంపత్స్యే" అనుచోట ఉక్తశ్రుత్యైకార్థమువలన అర్చిరాదిగతిసిద్ధిచెప్పదగినది. ఈ ప్రకారముగా ప్రశ్నోపనిషత్తుయందు "స యో హ వైతద్భగవన్మనుష్యేషు ప్రాయణాన్తమోంకారమభిధ్యాయీత కతమంవాన స తేనలోకం జయతి" అనుసత్యకామ ప్రశ్నకు సమాధానమందు "యఃపునరేతం త్రిమాత్రేణోమి త్యేతేనైవాక్షరేణ పరం పురుషమభిధ్యాయీత సతేజసి సూర్యేసంపన్నో యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హైవ స పాప్మనా వినిర్ముక్తః స సామభిరున్నీయతే బ్రహ్మలోకం స ఏతస్మా జ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీక్షతే" అనుచోట పరపురుష శబ్దితం పరమాత్మను అభిధ్యానముచేయుచున్న సర్వపాపవినిర్మోక పూర్వకమును సూర్యసంపత్త్యుపలక్షిత అర్చిరాది మార్గముచే అవ్యవధానమున పరబ్రహ్మలోకప్రాప్తి. అచట జీవఘన శబ్దసంగృహీతము

వలన చతుర్ముఖునకంటెవరమయిన పరమపురుషునియొక్క సాక్షాత్కారము ప్రతిపాదింపబడుచున్నది. ఇచట బ్రహ్మలోక శబ్దమునకుచతుర్ముఖ లోక పరత్వము సువచముకాదు. సర్వ కర్మవినిద్వోక పూర్వకమగు ప్రాప్యత్వ శ్రవణ విరోధముండుటవలన ప్రకృతి బ్రహ్మలోక విషయముచే "స సామభిరున్నీయతే బ్రహ్మలోకం" అనుశ్లోకముచేత "తద్విష్ణోః పరమంపదం సదాపశ్యన్తి సూరయః" అనే శ్రుతిప్రత్యభిజ్ఞానజ్ఞాపకముచే అతనిలోకమునకు వైష్ణవపరమ పదత్వావగమ విరోధముండుటవలన. ఈ ప్రకారము ముండకోపనిషత్తుయందు ప్రథమ ముండకమునందలి ద్వితీయ ఖండమున "తపః శ్రద్ధేయేహ్యుపవసన్త్యరణ్యేశాన్తా విద్వాంసో భైక్షచర్యాం చరన్తః। సూర్యద్వారేణ తే విరజాః ప్రయాన్తి యత్రామృతః సః పురుషో హ్యవ్యయాత్మా"అను అర్చిరాదిమార్గమున వెళ్ళినవానికి పరమపురుషస్థానమే సాక్షాత్తుప్రాపక స్థానముగా పఠింపబడుచున్నదేకాని చతుర్ముఖలోకముకాదుఅమృతత్వావ్యయాత్మత్వ విశేషిత పురుషాధిష్ఠిత స్థానవిశేషముననేఇచటఅర్చిరాది మార్గప్రస్థిత పురుషప్రాపత్వ శ్రవణము ఉండటవలన అమృతత్వావ్యయ త్వాత్మలకువరి మితాయుష్షునందు సంకుచిత జ్ఞాన చతుర్ముఖమునందు అసంభావితత్వమువలన పరమపురుషస్థానమే ప్రాప్యస్థానముగోచరింపబడుచున్నది ఈ ప్రకారము కౌషీతకులఉపనిషత్తునందలి ప్రథమాధ్యాయమున "స ఏతం దేవయానం పన్థానమాపద్య" అని ఆరంభించి "స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకమ్ "అను అర్చిరాదిచే ప్రస్థితుడయిన వానికి చతుర్ముఖలోకమును అతిక్రమించి బ్రహ్మలోక ప్రాప్తి స్పష్టమే యని ప్రతిపాదింపబడినది. ఇదియును బ్రహ్మలోకశ్ఛాందోగ్య ప్రపాఠకము నందలి పంచమఖండమునే "అరశ్చహ వై ణ్యశ్చార్ణవౌ బ్రహ్మలోకతృతీయస్యామితోదివి" అనుచోట

చెప్పబడిన బ్రహ్మలోకమే అర్చాఖ్య బ్రహ్మదాపరాజితాయతనాది ప్రత్య భిజ్ఞాయమానమగుచున్నది. ఆబ్రహ్మలోకము చతుర్ముఖలోకముకాదు, మరియు పరబ్రహ్మలోకమేయని ముందుగనే చక్కగా నిరూపింపబడి నది. ఈ ప్రకారముగా అర్చిరాదిచే ప్రస్థితుడు చతుర్ముఖలోకము నందు ఆ బ్రహ్మ ప్రలయము నివసించునను బాదరిపక్ష ఉదాహృత శ్రుతిస్మృతి విరుద్ధమని సిద్ధించినది. అందువలన అప్రతీకాలమ్బన సూత్రము పృథగధికరణము. "కార్యం బాదరి" అనిచెప్పబడినబాదరి పక్షమే సిద్ధాంతపక్షము, "పరంజైమినిః" అనిచెప్పబడిన జైమిని పక్షము పూర్వపక్షమను వాఖ్యానము అయుక్తమని సిద్ధమయినది. ఈ ప్రకారము "కార్యం బాదరి" అను దశసూత్రి ఒక అధికరణము. అచట కూడా ప్రతీకాలమ్బనసూత్రమే సిద్ధాంత సూత్రమనుట యుక్తమే. అచటకూడా ప్రతీకాలమ్బన వ్యతిరిక్తత్వోపాధిచే బ్రహ్మముఖ్యవిశేష్య కోపాసన నిష్ఠులు తద్విశేషణకోపాసననిష్ఠులని రెండువిధములగు అధికారులను సంగ్రహించి అట్టివిధమగు ద్వివిధాధికారులకుఅర్చిరాదిచే బ్రహ్మప్రాప్తియని సిద్ధాంతముచేయుటవలన అర్చిరాదిచే వెళ్ళినవాడు హిరణ్యగర్భుని పొందుచున్నాడనే బాదరి పక్షముఅన్నివిధముల ప్రతిక్షిప్తమయినదిపరబ్రహ్మముఖ్యవిశేష్యకోపాసనానిష్ఠులనేఅర్చిరాది వాహకగణము తీసికొనిపోవుచున్నదను జైమిని పక్షమునందు అన్యవిధ బ్రహ్మోపాసన నిష్ఠులను తీసికొని పోవుచున్నదను సిద్ధాంతకరణము వలనబ్రహ్మముఖ్యవిశేషకోపాసననిష్ఠులనేఅనునియమాంశము ప్రతిక్షిప్త మయినది. బ్రహ్మోపాసన నిష్ఠులనుబ్రహ్మమును పొందించుచున్నదను నది అంగీకరింపబడినది. అందువలనకార్యాధికరణమునందు అర్చిరాది మార్గమున వెళ్ళిన బ్రహ్మవిదులకు చతుర్ముఖప్రాప్తి పక్షమునుఆక్షేపించి పరబ్రహ్మప్రాప్తి పక్షము సిద్ధాంతమైనదని సిద్ధించినది ఇచట ఇదిగమ

నింపదగినది. చతుర్థాధ్యాయమునందు ఉత్క్రాన్తిపాదమునందు శరీరమునుండి ఉత్థితమయినవానికి అతనియొక్క మార్గవిశేషముకు బ్రహ్మోప సంపత్తియొక్క ఫలపాదమునందు బ్రహ్మోపసంపన్నునకు స్వరూపావిర్భావ తత్పూర్వక వ్యవహార విశేషములకు క్రమనిరూపణ "ముండుటవలన సంపద్యా విర్భావః స్వేనశబ్దాత్" అనుఫలపాదోపక్రమ సూత్రమునందు పొందుచున్నాను అనదానిచే "పరంజ్యోతిరుపసంపద్య" అనుశ్రుతిప్రత్యభిజ్ఞాపనముచే ఈ త్రిపాద్విభూతి"ఏషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే" అను శ్రుత్యర్థనిరూపణ పరమని తెలియుచున్నది. చతుర్థపాదమునందు "సంపద్యావిర్భావః" అనుదానిచే బ్రహ్మోపసంపత్త్యనంతరం భావి ఫలనిరూపణచే కార్యాధికరణము "పరంజ్యోతిరుపసంపద్య" అనుచోట ల్యప్ ప్రత్యయ ప్రకృతి పర్యంతార్థ నిరూపణపరమనియు స్పష్టముగా తెలియుచున్నది. అందువలన కార్యాధికరణము "అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య" అనుశ్రుత్యుక్త పరంజ్యోతిరుపసంపత్తి నిరూపణపరము. అచటనా శ్రుతియందు పరంజ్యోతిశబ్దార్థము ప్రకృతిమణ్డలమునకు పైన అప్రాకృత దేశవిశేషమునందు దీప్యమానాదిత్య వర్ణదివ్య మంగళ విగ్రహవిశేష విశిష్టుడువాసుదేవుడని ముందుగనే చక్కగా నిరూపించుటచే కార్యాధికరణమునందు అర్చిరాదిచే ప్రస్థితమయిన ప్రాకృతదేశ విశేషావస్థిత పరవాసుదేవ ప్రాప్తియే సిద్ధాంతితమైనదని సిద్ధించినది. చతుర్థపాదమునందుసంపద్యావిర్భావస్స్వేన శబ్దాదితి" అను సూత్రముచే అర్చిరాదిమార్గముచే ప్రకృతి మండలమునపైన అప్రాకృత దేశవిశేషమునందు ఆదిత్యవర్ణ దివ్యమంగళ విగ్రహ విశేషవిశిష్ట వాసుదేవాఖ్య పరంజ్యోతిరుపసంపన్నునకు తదుపసంపత్తిచే కర్మకృతస్వరూపతిరోధాననివృత్తిరూపమగు

ముక్తి చెప్పబడినది. సంపద్య = పరంజ్యోతి నిపొంది. ఆవిర్భావః = తనరూపముచే కనుపించుచున్నాడుఅని శ్రుతియందలి "అభినిష్పద్యత" అనేదానిచే ప్రతిపాద్యమానమగుచున్నది. స్వేనఅను శబ్దముచే స్వేన అను రూపవిశేషణముచే ఇది తెలియబడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఈ శరీరమునుండిలేచి పరంజ్యోతిపొంది స్వరూపముచే కనుపించుచున్నాడు అను శ్రుతియందు పరజ్యోతి యొక్క ఉపసంపత్త్యనంతరము అభావితచే చెప్పబడెడి అభినిష్పత్తి పూర్వసిద్ధస్వరూపముయొక్క ఆవిర్భావమే. అంతేకాని అపూర్వాకారోత్పత్తి కాదు. "స్వేనరూపేణాభి నిష్పద్యత" అనుచోట "స్వేన" అనెడి రూపవిశేషణమైయర్థ్యప్రసంగమువలన,ఆగంతుకాకారోత్పత్తి పక్షమున ఉత్పద్యమాన రూపము యొక్క స్వకీయార్థసిద్ధతచే రూపమునందలి తనదైనయునే విశేషణము అనర్థకమగుచున్నది.అందువలన "స్వేన" అనే రూపవిశేషణసార్థక్యము యొక్క అన్యథానుపపత్తిచే పూర్వసిద్ధస్వరూపావిర్భావమే తనరూపముచే ఆవిర్భవించుచున్నాడు అను వాక్యముచే చెప్పబడుచున్నాడు, అనునది గమనింపదగినది. పూర్వసిద్ధస్వరూపమునకు ఏమి ఇప్పటి ఆవిర్భావమను పేరుగలది అన్నట్లయినచో తిరోధాన నివృత్తియే అని పలుకుచున్నాము. ఎందువలననగా ప్రత్యగాత్మ స్వరూపము స్వతహాగా అపహతపాప్మత్వాది గుణాష్టకవిశిష్టమని బ్రహ్మాధికరణమునందు చెప్పబడును. అట్టివిధమగు అతనిస్వరూపముసంసారదశయందే తిరోహితమయినది.అట్టిపితద్విశిష్ట వాచకం"పరాభిధ్యానాత్తుతిరోహితం తతోహ్యస్య బంధ విపర్యయావితి" అను సూత్రమున ప్రతిపాదితము ఈ సూత్రమునందు తత్ అను పదము అధ్యాహార్యము.తచ్ఛబ్దముచే"మాయామాత్రం తు కార్త్స్న్యే

నానభివ్యక్తస్వరూపత్వాదితి"అనుపూర్వసూత్రమునందు ప్రస్తుతమగు స్వరూపము పరామర్శించబడుచున్నది. అందువలన ఇతనియొక్క తత్స్వరూపము పరమాత్మ సంకల్పమువలన తిరోహితమయినది హి = ఎందువలననగా జీవునియొక్క బంధవిపర్యయములగు సంసార బంధమోక్షములు ఆపరమాత్మసంకల్పము వలన అగుచున్నవని సూత్రార్థము. అపహతపాప్మత్వాదులస్వాభావికాకారముయొక్క తిరోధానము అను తత్కార్యాదర్శనము సత్యసంకల్పత్వముఇచ్ఛావిషయ వస్తువుకంతకు వెంటనే సిద్ధిప్రయోజక శక్తిమత్వముకలదు. తత్కారణభూతమైన ఇచ్ఛావిషయ సర్వసిద్ధిసంసారదశయందే జీవాత్మకుకన బడుటలేదు.అందువలన అది తిరోహితత్వమని చెప్పబడుచున్నది. తిరోహితత్వమని చెప్పబడుచున్నది. తిరోధాయకముకూడా అనాదికర్మమూలక భగవన్నిగ్రహసంకల్పః. తన్నివృత్తియందు సత్యసంకల్పత్వాదులయొక్క కార్యకరతచే కార్యదర్శన రూప తిరోధాననివృత్తి అగుచున్నది. అదియే స్వరూపావిర్భావమని చెప్పబడుచున్నది. ఈ న్యాయముజ్ఞానాదిగుణాంతరములందుకూడా తెలుసుకోదగినది. ఎందువలననగా జ్ఞానముకూడా సంసారదశయందే కర్మచే సంకుచితమగుచున్నది. కానిముక్తియందు సంకోచకకర్మనిగమమువలన స్వతస్సిద్ధవికాసావస్థను పొందుచున్నది.జ్ఞానముయొక్క సంకోచమునగా పరిమితవిషయత్వమే. వికాసశ్చ = సర్వమునుచూచుచుచూచుచున్నాడనుఅనే శ్రుతిసిద్ధము యథావస్థితసర్వవస్తుసాక్షాత్కారము ఆ ప్రకారము అట్టి పరంజ్యోతి ఉపసంపన్ననకు కర్మకృత స్వరూప తిరోధాన నివృత్తి రూపమగు ముక్తి చెప్పబడినది. తిరోధాన నివృత్తికే సాక్షాత్కృతసర్వ వస్తుయాథాత్మ్యమునకు పరబ్రహ్మపృథక్సిద్ధ విశేషణత్వరూపతత్పర శంత్రతచే స్వాత్మానుభవఅవిభాగాధికరణమునందుసిద్ధాంతితమయినది

ఎందువలననగా అచట పరంజ్యోతిఉపసం పన్నముక్తుడు తన ఆత్మను పరమాత్మగాపృథగ్భూతముచేయుచున్నాడు. అంతేగాని అతని కంటె అవిభక్తునిగాలేడు. అవిభాగముయొక్క భేదరూపత్వము నందు "సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ బ్రహ్మణా విపశ్చితేతి" ముక్తుని యొక్క బ్రహ్మసాహిత్యశ్రవణమువలన అతనియొక్క భేదగర్భితచే తద్విరోధాపత్తియున్నది. అవిభాగముయొక్క అపృథక్సిద్ధవిశేషణత్వ రూపత్వమునందు "నిరంజనః పరమం సామ్యముపైతీతి" అను పరమసామ్య శ్రుతివిరోధప్రసంగమువలన. ప్రకార ప్రకారి భావముచే వైషమ్యమునందే పరమసామ్యము విరోధమునొందుచున్నది అని పూర్వపక్షము సిద్ధించగా "అవిభాగేనదృష్టత్వాదితి" అను సూత్రము చే సిద్ధాంతము చెప్పబడుచున్నది. అవిభాగేన = బ్రహ్మపృథక్సిద్ధ విశేషణత్వముచే స్వాత్మనుపొందుచున్నాడు ముక్తుడు స్వాత్మస్వరూప యాథాత్మ్యమునకు సాక్షాత్కృతత్వమని సూత్రార్థము.

తాత్పర్యము :- "య ఆత్మనితిష్ఠన్నాత్మనోఽన్తరోయమాత్మా న వేద యస్యాత్మా శరీరమిత్యాది" అను శ్రుతులచే జీవాత్మయొక్క స్వరూపము పరమాత్మ శరీరముచే అతని యొక్క పృథక్సిద్ధ విశేషణమని అవగతమయినది. అందువలన సంసారదశయందు ప్రతిబంధక విగమముచే యథాప్రకారము అనుభవ సంభవమువలన ముక్తాత్మను పరమాత్మా పృథక్సిద్ధ విశేషణచే అనుభవించుచున్నాడు ముక్తునకు పరమాత్మా సిద్ధ విశేషణత్వమున్నప్పటికి పరమసామ్య మునకు అచటవివక్షతముండుట వలన ఉదా॥ తులాధృత స్వర్ణశిలా శకలములకు పరమసామ్యోక్తి సర్వాంశసామ్యమున తాత్పర్యముకాదు మరైతే పరిమాణ మాత్రమునందు దానివలె అనితాత్పర్యము. ఏదైతే అవిభాగముచే బ్రహ్మభేదముచే ముక్తుడుఉంటున్నాడో అనితాత్పర్యము

తత్త్వమస్యాది శ్రుతులందు ఆవిధముగా చూడడంవలన అని సూత్రార్థవర్ణనముఉన్నది. అది అనుపాదేయము. జీవబ్రహ్మలయొక్క ఐక్యమునకు "తత్త్వమసి" అను శ్రుత్యర్థతను మొదటనే నిరాకృతముచేసెడి సూత్రకారునిచే ఇచట అతనికి తదర్థతావర్ణన అసంభవముచే సూత్రసంబంధమయిన "దృష్టత్వాత్"అనుపదముయొక్క "తత్త్వమసి"అను శ్రుతులందు జీవబ్రహ్మైక్యములకు దృష్టత్వాత్ అనుదానికి అయుక్తత ఉండుటవలన ముందుగనే ద్వితీయాధ్యాయ ప్రథమపాదమునందు ఇతరవ్యపదేశాధికరణమునందు "తత్త్వమసి" అను శ్రుతులందు జీవబ్రహ్మలకు అభేదశ్రవణమువలన బ్రహ్మకు జగత్కారణత్వమునందు అతనికి స్వహితాకరణాది దోషప్రసంగముచే బ్రహ్మయొక్క జగత్కారణత్వ పక్షము అనుపపన్నము అని ఆశంకించి జీవబ్రహ్మల అభేదమునకే శ్రుతులందు ప్రతిపాదనచేయుటవలన ఉక్తదోషములేదనిసిద్ధాంతముచేయబడినది. అట్లే ఆ అధికరణమునందలి సూత్రములు "ఇతరవ్యపదేశాద్ధితా కరణాదిదోష ప్రసంగః" "అధికన్తుభేదనిర్దేశాత్" "అశ్మాదివచ్చ తదనుపపత్తిరితి" ఇచట మొదటిది పూర్వపక్షసూత్రము. ఇతరలు సిద్ధాంతసూత్రములు ఇచట ప్రథమ సూత్రమునందు ప్రకరణమువలన బ్రహ్మయొక్క అని ఆధ్యాహారము. అట్లే బ్రహ్మయొక్క ఇతరవ్యపదేశమువలన అనిఅర్థము. ఇతరవ్యపదేశము అనగాజీవత్వవ్యపదేశమువలన అని అర్థము. హితాకరణాది దోషప్రసక్తితన యొక్కహితాకరణము ఆహితకరణము అనుదోషద్వయము ప్రసజ్యమగుచున్నదని ప్రథమసూత్రార్థము.

తాత్పర్యము :- "తత్వమసీ" "అయమాత్మా బ్రహ్మ" అను శ్రుతులందు జీవబ్రహ్మలకు అభేదము ప్రతిపాదింపబడుచున్నది.

అందువలన బ్రహ్మ జగత్స్రష్టృత్వాభ్యుపగమమునందు తన స్వహితాకరణము స్వాహితకరణమని దోషద్వయము ప్రసజ్యమగుచున్నది. ఇదియే జగదాధ్యాత్మికాదిబహుతరదుఃఖహేతుతచేజీవాత్మకు అత్యంత ప్రతికూలము ఉపలభ్యమగుచున్నది. అందువలన ఇట్టి జగత్సృష్టి బ్రహ్మయొక్క తనదైన అహితసృష్టిరూపము. తనదైన జీవత్వము వలన ఒకానొక బుద్ధిపూర్వకారి స్వయముగా తనయొక్క అనర్థమును ఉత్పాదించుచున్నదని చెప్పడం యుక్తముకాదు. అజ్ఞానము వలన తత్సృష్టికాదు. బ్రహ్మయొక్క సర్వజ్ఞత్వాభ్యుపగమమువలన. పారతంత్ర్యమువలన కూడాకాదు. అతనికి స్వతంత్రతాభ్యుపగమవిరోధముండుటవలన. ఇట్లు పూర్వపక్షముండగా ఈ విధముగా "అధికన్తు భేదనిర్దేశాత్" అని సిద్ధాంతము చెప్పబడినది. ఇచట బ్రహ్మయని జీవమువలన అనిఅధ్యాహారము తీసుకొనవలయును. బ్రహ్మజీవునకన్న అధికమగు అర్థాంతరము "జ్ఞా జ్ఞౌద్వావజావీశనీశౌ" "సకారణం కరణాధిపాధిపః" "ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః"అను శ్రుతులందు జీవబ్రహ్మల యొక్క భేదనిర్దేశము వలన అనిసూత్రార్థము. దీని అభిప్రాయము ఒకవేళ బ్రహ్మ జీవ భిన్నమైనచో అప్పుడు ప్రాగుక్తరీతిచే బ్రహ్మకు జగత్స్రష్టృత్వము అనుపపన్నమగును. కాని బ్రహ్మజీవునకంటెభిన్నమగువస్తువు. అందువలన సర్వజ్ఞుడు, సర్వశక్తి సత్యసంకల్పుడు అగుపరంబ్రహ్మ క్షేత్రజ్ఞులకువారియొక్కకర్మానుగుణ్యముచేహితమును అగుజగత్తును సృష్టించుచున్నాడని అందులో ఏ మాత్రముఅనుపపన్నము లేదని తెలియుచున్నది. ఉదాహృతశ్రుతులందు జీవబ్రహ్మలకు ఏ ప్రకారముభేదము ఉపదేశింపబడుచున్నదో అదేప్రకారము పూర్వోదాహృతశ్రుతులందు వాటియొక్క అభేదముకూడా ఉప

దేశితపఱడుచున్నది. ఈ విధముగా శ్రుతులందు భేదాభేదములు ప్రతిపాద్యములగుచుండగా జీవునకంటె అర్థాంతరమే పరబ్రహ్మ యని ఎందుకు నిశ్చయింపబడుచున్నది. భేదశ్రుతివిరోధముచే అభేద శ్రుతియొక్క అన్యథానేయతచే ఆ విధముగా నిశ్చయింపబడుచున్నదని చెప్పరాదు అభేదశ్రుతి విరోధముచే భేదశ్రుతికి అన్యథానయన ప్రసంగమునకుదుర్వారత్వమువలనఅనేఆశంకనుపరిహరించుచున్నది. "అశ్మాదివచ్చతదనుపపత్తిరితి" అశ్మాదివత్ అని షష్ఠ్యంతవతి ప్రత్యయము ఇచట యున్నది."తదనుపపత్తి" అనుచోటతచ్ఛబ్దము చేతపూర్వపక్ష సూత్రమునందు ఇతరవ్యపదేశమువలనఅనేవివక్షితము జీవునకు బ్రహ్మతో కలసి స్వరూపైక్యము పరామర్శింపబడుచున్నది. అందువలన అశ్మాదులవలెపాషాణలోష్టాదులవలె జీవునకూడా బ్రహ్మతో కలసి స్వరూపైక్యము అనుపపన్నమని సూత్రార్థము.

తాత్పర్యము :- ఏ ప్రకారముపాషాణాదులకు బ్రహ్మతోసమముగా స్వరూపైక్యము జడాజడములయొక్క ఐక్యభావము అనుపపన్నమో అదే విధముగా జీవాత్మలకుకూడా బ్రహ్మతో సమముగా స్వరూపైక్యము అనుపపన్నము. కర్మఫలభోగార్హతదనర్హములకు స్వరూపైక్యాయోగముండుట వలన జీవబ్రహ్మలకు కర్మఫలభోగార్హతవి మున కూడా వాటిలో ఒకటి కర్మఫలమును చక్కగా భుజించుచున్నది, ఇతరమయినది కర్మఫలమునుభుజించక ప్రకాశించు చున్నది అని శ్రుతిసిద్ధములే. అందువలన ఏ ప్రకారమైతే "సర్వం ఖల్విదంబ్రహ్మ"అనుసామానాధికరణ్యముచే కాష్టలోష్టపాషాణాదులను జగత్తునకు ఆపాదించుచూ బ్రహ్మస్వరూపైక్యావగమమునందు కూడా శ్రుతియొక్క తదర్థకత్వమునందు బాధితార్థకత్వ ప్రసంగముచేఅన్య పరత్వముఆశ్రయింపబడుచున్నది. అట్లే "తత్త్వమసి"అనువాక్యముచే

జీవబ్రహ్మలకు స్వరూపైక్యపరత్వమునందు బాధితార్థకత్వప్రసంగమున అన్యపరత్వమే ఆశ్రయణీయము. ఈ ప్రకారము అభేదశ్రుతుల అన్యపరత్వముచే భేదశ్రుతియొక్క నిష్ప్రతిద్వంద్వితచే జీవబ్రహ్మముల భేదసిద్ధి నిర్బాధమేయని తెలియుచున్నది. ఏదైతే జీవేశ్వరుల యొక్క కల్పితభేదము ఇచట సూత్రకారులచే చెప్పబడుచున్నదో అది తాత్త్వికభేదము కాదనే సూత్రాభిప్రాయ వర్ణనము అనాదరణీయము. అపరమార్థభేదమునకు ప్రసక్తాక్షేప ప్రతిక్షేపకత్వాయోగముచే సూత్రమునకు తత్పరత్వా సంభవముండుటవలన జీవునకంటె అనన్యమయిన బ్రహ్మయొక్క జగత్స్రష్టృత్వమునందు స్వాహితకరణాది దోషప్రసంగమను ఆక్షేపము ప్రసక్తము. జీవునకంటె బ్రహ్మకు భిన్నత్వముచే ఉక్త దోషప్రసంగమను తత్పరిహారము ఈ సూత్రముచే చెప్పబడుచున్నది. ఆ భేదము ఒకవేళ పరమార్థమైనచో అట్టిచో వాటియొక్క అభేదమునకే పారమార్థ్య ప్రసంగముచే ప్రసక్తాక్షేపమునకు ఎట్లు ప్రతిక్షేపసిద్ధి. అటుతర్వాత జీవేశ్వరులయొక్క అవిద్యచే కల్పితములయిన బింబ ప్రతిబింబకువలె ధర్మము వ్యవస్థితము. అందువలన హితాహితాది యోగ్యము జీవునియొక్క ధర్మమే. అతనికి జగత్కర్తృత్వం లేదు. కాని ఈశ్వరునకు హితాహితయోగములేదు అతనికే జగత్కర్తృత్వం మనము అంగీకరించుచున్నాము అందువలన ఉక్తచోద్యావకాశమనే సూత్రాశయము అన్నట్లయినచో అది యుక్తము కాదు. ఎందువలననగా దృష్టాంతమున బింబప్రతిబింబముల యొక్క అచేతనములకు పరస్పర జ్ఞానాభావమున కూడా దార్ష్టాంతికమునందు ఈశ్వరునియొక్క సర్వజ్ఞతకు "యస్సర్వజ్ఞస్సర్వవిది" అను శ్రుతిసిద్ధతచే సమస్త శాస్త్రయోని భూత ఈశ్వరునకు శాస్త్రమునకంటె అధిక విషయజ్ఞానవత్త్వయొక్క ఆవశ్యకత్వముచే సర్వజ్ఞతయొక్క ఇతరము లేశాస్త్రయోనిత్వాధికరణము

నందు శమ్ధితమగుటవలనవస్తుతః తనకంటె ఇతరమగుజీవునకుతనకంటె అనన్యత్వముచే జ్ఞానము సర్వజ్ఞమగు ఈశ్వరునకు దురపహ్నవము. ఈ ప్రకారముగనే దుఃఖితమగుజీవాత్మకు తనకంటె అనన్యత్వముచే తెలుసుకొను ఈశ్వరునకు తద్దుఃఖత్వ హేతుభూత జగత్సృష్టిస్వాహిత కరణమేయను జీవేశ్వర భేదముయొక్క పరమార్థత్వము నందు ఈశ్వరునకు స్వాహిత కరణాది దోషప్రసంగమునకుదురద్దరతావత్తిచే సూత్రమునకు ఆ ప్రకారమగు భేదపరత్వము దుర్వచము. ఏదైతే జీవునకు కూడా హితా హితయోగము పరమార్థముకాదో అదికల్పితము అందువలన సర్వజ్ఞుడయిన ఈశ్వరునకు జీవాత్మయందు పరమార్థ మగహితా హితాదిలేపాభావము జగత్స్రష్టృత్వమున కనిపించినప్పటికీ స్వహితకరణాదిదోషప్రసక్తికాదనిపరిహారవర్ణనము. అదిఅత్యంతానుచితము. అట్లయినప్పటికి హితాదుల యొక్క పరమార్థత్వము వలన దోషప్రసక్తిలేదనియే సూత్రయితవ్యత్వప్రసంగము. ప్రసక్తాక్షేపపరిహార క్షమమగు హేతువునుపేక్షించి తదక్షమహేతుకథనముచే సూత్రకృతమగు అజ్ఞానాతిశయ ప్రసంగమువలన. మరియు హితాహితాదియోగలక్షణమగు సంసారబంధమునకు ఈశ్వరానుగ్రహ నివృత్తిని సూత్రీకరించుచున్న సూత్రకారునకు సంసారబంధ మిథ్యాత్వాభిప్రాయ కల్పనము అత్యంతానుపపన్నము. మిథ్యాత్వము నందు జ్ఞాననివారణమే ఉండును. దేవతాప్రసాదనివారణకాదు. జ్ఞానేతర నివర్త్యమునకు మిథ్యాత్వాయోగముండువలన. సంసారబంధమునకు ఈశ్వరాను గ్రహ నివర్త్యత్వమే సూత్రితము అట్లేసంధ్యాధికరణము నందు సూత్రము "పరాభిధ్యానాత్తు తిరోహితంతతోహ్యస్యబంధవిపర్యయావితిస్వప్న సంబంధమయినపదార్థసృష్టిజీవకర్తృకమా? లేకఈశ్వర కర్తృకమా? అనుసంశ యమురాగా జీవాత్మకర్తృకమని పూర్వపక్షము

ప్రాప్తించగా స్వప్న పదార్థములకు సంకల్పమాత్రముచే సృష్టి చెప్పబడగా జీవాత్మయొక్క సంసారదశయందు సత్యసంకల్పత్వాది స్వాభావిక రూపమునకు తిరోహితత్వమువలన అతనికి ఆదశయందే సంకల్పమాత్రముచే సృష్టియొక్క అసంభవముచే స్వప్నపదార్థసిద్ధి ఈశ్వరకర్తృకమేయని సిద్ధాంతముచేసి జీవాత్మయొక్క స్వాభావిక రూపమునకు దేనివలన తిరోధానము అనిశంకయందు జీవాత్మయొక్క సంసార మోక్షములకు ఈశ్వరసంకల్పకారితచే సంసారాంతర్గతమగు స్వరూపతిరోధానము కూడా తత్సంకల్పకారితమనిసమాధానమిచ్చుటకై ఈ సూత్రము ప్రవృత్తమయినది. ఇచట తుశబ్దము శంకావ్యావృత్త్యర్థము. ప్రకరణమువలన స్వరూపము అనుపదమునుఅధ్యాహారము చేసుకొనవలయును అందువలన ఈ జీవాత్మయొక్క స్వరూపము పరాభిధ్యానాత్ = పరమాత్మ సంకల్పముచే తిరోహితము ఎందువల ననగా ఈ బంధవిపర్యయములయిన సంసారమోక్షములు అటతర్వాత పరమాత్మ సంకల్పముచేతనే 'అగుచున్నవని సూత్రార్థము. ఇచట అభిధ్యానశబ్దముచే సంకల్పమే స్వీకరించబడుచున్నదని "అభిధ్యోపదేశాచ్చ" తదభిధ్యానాదేవతుతల్లింగాత్సః" మొదలగు వాటియందు అభిధ్యభిధ్యానశబ్దములకుసంకల్పమునందుప్రయోగాదర్శనముండుట వలన పరమాత్మ సంకల్పము తిరోహితము.

తాత్పర్యము :- శ్వేతాశ్వతరోపనిషత్తుయందు ఈశ్వరు నుద్దేశించి పఠింపబడుచున్నది "ప్రధానక్షేత్రజ్ఞ పతిర్గుణేశస్సంసార మోక్షస్థితిబంధహేతురితి" ప్రధానక్షేత్రజ్ఞులగు ప్రకృతి జీవులకు భర్తయగు సంసార మోక్షస్థితిబంధహేతువు అనగాక్షేత్రజ్ఞునకుసంసార బంధాది మోక్షము ఏదైతే సంసారానువృత్తిరూపమగు బంధమో

అదితదుభయహేతువని అర్థము ఇచట ప్రధానక్షేత్రజ్ఞులకు ఈశితృత్వమును చెప్పిక్షేత్రజ్ఞబంధమోక్షహేతుత్వాభిధానముచే ఏ ప్రకారము లౌకికఈశ్వరుడు ఈశితవ్యచేతనునకు బంధమోక్షహేతువగుచున్నాడో దానివలెనే ఈ జగదీశ్వరుడు అని తెలియబడుచున్నది. లౌకికేశ్వరునకు బంధమోక్షహేతుత్వం కోపప్రసాదద్వారకము కనిపించినది. అందువలననే ఏ ప్రకారమైతే లౌకికుడగు ఒకానొక ఈశ్వరుడు ఈశితవ్యమగు చేతనుని కృతాపరాధుని కుపితుడై స్వీయ కారాగారమునందుబంధించుచున్నాడో అతర్వాతఅతనియెడల ప్రసాదితుడై బంధనాగారమునుండి ముక్తునిచేయుచున్నాడో అదే విధముగా జగదీశ్వరుడు కృతాపరాధుడగు క్షేత్రజ్ఞుని యెడల కోపగించి తన ప్రకృతియనెడికారాగారములో బంధించుచున్నాడు తదనంతరము ప్రసన్నుడై ప్రకృతిబంధము నుండి అతనికి ముక్తిని ప్రసాదించుచున్నాడని తెలియుచున్నది. గుణేశుడు సత్త్వరజస్తమములగు గుణములకు ఈశుడని నియంతయని ప్రవర్తకుడని అర్థము. అచేతనేశ్వరునకుక్షేత్రజ్ఞబంధమోక్షహేతుత్వముతత్తదనుగుణగుణప్రవర్తనచేతనేయని లభించుచున్నది. అందువలననే కృతాపరాధుడగు క్షేత్రజ్ఞుని విషయములందు లోభమోహ జనకరజస్తమః ప్రవర్తనచే బంధించుచున్నాడని తెలియుచున్నది. అనుష్ఠితప్రసదనోపాయము తత్త్వజ్ఞాన హేతువుయొక్క సత్వగుణప్రవర్తనముచే సంసారబంధములనుండి విడిపించుచున్నదని తెలియుచున్నది. ఈఅర్థమే భగవద్గీతాదులందు స్పష్టముగా ఉపదిష్టమయినది.

తానహం ద్విషతః క్రూరాన్సంసారేషు నరాధమాన్।
క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు॥

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసార సాగరాత్।
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్॥

మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి।
తత్ప్రసాదాత్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్॥

ఇత్యాదులచే స్పష్టమయినది అందువలన సంసార మోక్షము లకు ఈశ్వరసంకల్పకృతత్వము వలన సంసారాంతర్గతం జీవాత్మ స్వరూప తిరోధానము కూడా ఈశ్వరసంకల్పముచేతనేచేయబడినదని తెలియుచున్నది. ఒకవేళ సామాన్య సత్యసంకల్పానకు బంధమోక్ష హేతుత్వము సూత్రమున చెప్పినప్పటికి ఔచిత్యాభిన్న నిగ్రహ సంక ల్పనకు బంధహేతుత్వము అనుగ్రహ సంకల్పమునకు మోక్ష హేతుత్వ మనునది వ్యవస్థాప్యము. విశేషముగా తదోకోఽగ్రజ్వలనము తత్ప్రకా శితద్వారము విద్యాసామర్ధ్యతచ్ఛేష గత్యనుస్మృతి యోగమువలన హార్దానుగృహీత శతాధికయా అనుసూత్రమునందు హార్దపరమపురుషాను గ్రహముచే ఉపాసకునకు మోక్షోపక్రమభూత మూర్ధన్యనాడీ ప్రవేశకధనముచే ఈశ్వరానుగ్రహసంకల్పమునకు మోక్షహేతుత్వము స్ఫుటీకృతమయిన్నది. ఏదైతే ఈజీవాత్మయొక్కతిరోహితమైశ్వర్యము పరాభిధ్యానమువలన పరమేశ్వర నిదిధ్యాసనమువలన ఆవిర్భవించు చున్నది. అందువలన పరమాత్మకు ఈ బంధవిపర్యములగుబంధ మోక్షములుంటున్నవి. ఆపరమాత్మకుఅజ్ఞానమువలనబంధము. అజ్ఞా నమువలన మోక్షమనే సూత్రార్ధవర్ణనము అయుక్తము. శ్రుతహానా శ్రుతకల్పనాధ్యాహారాది బహు దోషగ్రస్తమగుటవలన.

తథాహి = పరాభిధ్యానమువలన తిరోహితమన్నచోట పరాభి

ధ్యానమునకు తిరోధానమువలన హేతుత్వమన్నది పఠింపబడినది. ఆవిర్భావముయెడలకాదు. అందువలన పరకీయవ్యాఖ్యానమునందు శ్రుతిహానము అశ్రుతకల్పనము అధ్యాహారమనుదోషత్రయము ప్రసజ్యమగుచున్నది. తిరోహితమగు ఐశ్వర్యము పరాభిధ్యానముచే అవిర్భావమగుచున్నదను అర్థవర్ణనము నందుజీవునకస్వాప్న పదార్థ సృష్ట్యుపయుక్తైశ్వర్య తిరోధాయకమే ఉత్కట జిజ్ఞాసోదయముచే తదవభిధ్యానమువలన అవశ్యవక్తవ్యానుక్తిదోష ప్రసంగమున్నది. అందువలన ఈ బంధ విపర్యములనుచోట అటు తర్వాత అను తచ్ఛబ్దముచే పరాభిధ్యానమనెడి పూర్వప్రస్తుత ప్రధాన అభిధ్యానమునకు పరామర్శముయొక్క స్వారసికతచే సమానోప సర్జనచే అప్రధానపరమాత్మ పరామర్శకతను ఆశ్రయించి అర్థవర్ణనమునందు స్వారసికార్థ పరిత్యాగముఅస్వారసికార్థకల్పనము పరమాత్మాజ్ఞానముచేబంధము. తత్ జ్ఞానముచే మోక్షము అను అర్థమునకు సూత్రాక్షరములచే లభించనందువల్ల ఉదక్షరత కలదు. తదోకోగ్రజ్వలనము తత్ప్రకాశిత ద్వారము అను సూత్రములందు సూత్రకారులచే ఈశ్వరానుగ్రహ మృత్యుప్రక్రమభూత మూర్ధన్యనాడీ ప్రవేశకథనముచే ఈబంధ విపర్యయములనెడి ప్రకృతి సూత్రఖండోపాత్తముల బంధమోక్షములలో ఒకటియైన మోక్షముయెడల ఈశ్వరానుగ్రహము యొక్క హేతువుచే స్ఫుటీకృతత్వముచే తద్విరోధప్రసంగము. అందువలన "పరాభిధ్యానాత్" అను సూత్రమునకు మందు చెప్పబడినదే సూత్రకారుని యొక్క అభిప్రేతార్థము. ఈ విధముగా ఇచట సంసారబంధమునకు తత్వజ్ఞానేతర నివర్త్యత్వాభిధానముచే ఆటిగీ పరమార్థత్వమే సూత్రకారాభిమతమైయున్నది మిథ్యాత్వంకాదు. అట్లే జీవాత్మయొక్క సంసారబంధమోక్షములకు ఈశ్వరనిగ్రహానుగ్రహాధీనత్వఅభిధానముచే

జీవేశ్వర భేదమునకుకూడా పరమార్థత్వమేతదభిమతమని నిశ్చయింప బడుచున్నది. నిగ్రాహ్యనిగ్రాహకములకు అనుగ్రాహ్యానుగ్రాహకము లగానిఇతరత్రఉన్నత్త్వము వలనస్వరూపైక్యమనునదియుక్తము కాదు. అందువలన హితా హితాదియోగ లక్షణమునకు సంసారము యొక్క అపరమార్థత్వమువలన అభిప్రాయ కల్పనచేజీవాభిన్నమగు ఈశ్వరునకు జగత్స్రష్టృత్వమునందు స్వాహితకరణాది దోషప్రసంగ పరిహార వర్ణనము అయుక్తమే. అందువలన జీవేశ్వరభేదమునకు పరమార్థత యొక్క అంతరాప్రసక్తాక్షేప పరిహారాసంభవముచే వాటికి పరమార్థభేదమే చెప్పబడుచున్నదని గమనింపదగినది. మరియు ఇచట చెప్పబడువానియొక్క జీవేశ్వరభేదముయొక్కఅపరమార్థత్వము వాటియొక్క స్వరూపైక్యము ఉండి యుండవచ్చును. వాటి యొక్క స్వరూపైక్యము అనుపపన్నమని సమనంతర సూత్రము నందు అశ్మాదులకువలె తదనుపత్తియనచోట సూత్రకారులచేతనే ప్రతిపాదింపబడినది అందువలన వాటియొక్క భేదమునకు పరమార్థత్వమే సూత్రకారునియొక్క అభిమతము అఖండైకరూప బ్రహ్మయందు జీవేశ్వర వైచిత్ర్యము ఎట్లు అను ఆశంకను దృష్టాంతములచే పరిహరించుటకు ఈ సూత్రము నిర్దేశింపబడినది. పృథివీత్వ సామాన్యాన్వితము లయిన అశ్మములకుకూడా వజ్రవైడూర్యసూర్యకాంత కేవల పాషాణాది వైచిత్ర్యము వలె బ్రహ్మకుకూడా జీవేశ్వరవైచిత్ర్యము ఒప్పుచున్నది. అందు వలన తదనుపపత్తి. పరపరికల్పిత దోషానుపపత్తియును అశ్మాదులవలె మొదలగు సూత్రముయొక్క అర్థవర్ణనము అయుక్తము. "అధికన్తు భేదనిర్దేశాత్" అను పూర్వసూత్రము నందు జగత్కారణమగుబ్రహ్మ జీవునకంటె అధికము అనునదే ప్రతిపాదిత్వ

అఖండైక బ్రహ్మయొక్క జీవేశ్వర భేదముచే వైచిత్ర్యమునకు అచట చెప్పబడిన ఉక్తశంకయొక్క అనుత్థానమువలన అది అయుక్తము జీవేశ్వర వైచిత్ర్యోపాదనకు ప్రసక్తాక్షేప ప్రతిక్షేపకత్వాసంభవముచే తద్వైయర్థముండుటవలన. స్వఅనన్యత్వముచే జ్ఞాయమానమగు జీవునకు దుఃఖోత్పాదనచేఈశ్వరునకు స్వాహితకరణ దోష ప్రసంగమనే ఆక్షేపము ప్రసక్తమయినది. ఈశ్వరునియొక్క జీవదుఃఖోత్పాదనకు స్వాహితకరణరూపత్వము దుఃఖించువారికి దుఃఖోత్పాదకమునకు అనన్యత్వజ్ఞాన నిబంధనమున్నది. కాని వాటియొక్క వైచిత్ర్యనిబంధనమునకు లేదు. అవైచిత్ర్యమునకు అచట అవైచిత్ర్యముండుటవలన. ఈ ప్రకారమిచట ప్రకృత జీవేశ్వరులయొక్క అనన్యత్వమునందు తద్వైచిత్ర్యఉపపాదనము అనుపయుక్తమే. మరియును సూత్రమునందలి వైచిత్ర్యమను పదము అధ్యాహార ప్రసంగము. తదనుపత్తియనుదానికి పరోక్తదోషానుపపత్తి అను అర్థ అంగీకారము నందు అశ్మాదులకు వలె అనుఇదియే దోషముయొక్క ఉద్ధృతత్వముచే శేషవైయర్థ్యము. అందువలన ముందుచెప్పినదే పూర్వసూత్రార్థము "అతోఽధికంతుభేదనిర్దేశాత్" అను సూత్రద్వయముచే జీవేశ్వరులకు పరమార్థభేదమే ప్రతిపాదింపబడుచున్నది.అంతేకాని అవిద్యాకల్పిత అపరమార్థ భేదముకాదు. మరియునిచ్చట సూత్రకారులచే వాటికి కల్పితభేదము ప్రతిపాదింపబడుచున్నదని ఎట్లుతెలియుచున్నది. ఈ శాస్త్రమునందు వాటియొక్క స్వరూపైక్యప్రతిపాదకమగుఒకానొక సూత్రము ఉపలభ్యమాన మగుటలేదు. ఏబలముచే ఈ సూత్రము యొక్క కల్పితభేదము ప్రతిపాదకత్వ ఆశ్రయణీయమగుచున్నది. ఏద్దైతే "శాస్త్రదృష్ట్యాతూపదేశో వామదేవవత్" అనేసూత్రమునందు

జీవేశ్వరులయొక్క స్వరూపైక్యమే శ్రుత్యర్థము అని సూత్రీకరించ బడినదో అదికాదు. వాటియొక్క స్వరూపైక్యము అంగీకరించుటలో మధ్యలో ఆ సూత్రమునకు అనుపన్నతలేదు. అర్థాంతర పరతవలన దానికి అనుపపత్తి. అర్థాంతరము ఇంతకుముందే ప్రదర్శింపబడినది.

ఏదైతే "ఆత్మేతితూపగచ్ఛన్తి గ్రాహయన్తి చేతి" అనుసూత్రము నందు వాటికి స్వరూపైక్యము శ్రుత్యర్థమని సిద్ధాంతితమైనదన్నచో అదియును కాదు. ఆ సూత్రమునకు వాటియొక్క ఈశ్వరాత్మభావ రూపతాదాత్మ్య ప్రతిపాదనపరతచే వాటియొక్క స్వరూపైక్యమునకు సిద్ధాంతత్వాసిద్ధి అచట ఉపాస్యుడు పరమాత్మ తనకంటె బిన్నుడైన ఉపాస్యుడా? లేక నేనా? అను సంశయము నందు జీవాత్మ పరమాత్మల యొక్క స్వరూపభేదమునకు బహు శ్రుతిసిద్ధతచే తనకంటె బిన్నుడైన నేను అనుఉపాసనయందు అతనికి భ్రాన్తిత్వా పాదనతమువలన భిన్నమాత్మకోపాసనకు మోక్షసాధనత్వాయోగముం డుటవలన పృథగాత్మను ప్రేరితునిగాదలంచి జుష్టము. అటుతర్వాత దానిచే అమృతత్వము పొందుచున్నదని ఈశ్వరునియొక్క తనకంటె అన్యుడేఉపాస్యుడనిపూర్వపక్షము.ఇట్లుపూర్వపక్షంప్రాప్తించగాఆత్మే తితూప్పగచ్ఛన్తిగ్రాహ యన్తిచ" అనుసూత్రముచే సిద్దాంతముచెప్ప బడుచున్నది. ఆత్మయని అహమని పూర్వఉపాసితులు ఉపాసించు చున్నారు. పరమాత్మయొక్క జీవవాచిని శాస్త్రములు గ్రహించుచు ఉపాసించుచున్నవని సూత్రార్థము.

తాత్పర్యము :- త్వంవా అహమస్మిభగవోదేవతే అహంవైత్వ మసి భగవోదేవతే తద్యోఽహం సోసౌ హమితి పూర్వైరుపాసిత్వృభిఃఅని

పరమాత్మకు అహం అను ఉపాసితత్వశ్రవణము ఉండుటవలన. ఎవ రైతే ఆత్మయందు ఉంటూ ఆత్మయందుండెటిఅంతరాత్మ తెలిసికొనడో ఎవనియొక్క ఆత్మశరీరమును ఎవరైతే ఆత్మలోనుండి నియమనము చేయునో ఇదియే అంతర్యామిఅమృతము. అనుశాస్త్రములచే జీవాత్మ పరమాత్మల యొక్క శరీరాత్మ భావమును ప్రతిపాదించెడివాటిచే పరమాత్మ జీవవాచ్య అహం శబ్దవాచ్యతచే ఉపపాదితత్వమైన ఉపాసకుడగు జీవునిచే పరమాత్మ అహం శబ్దమే ఉపాస్యము. ఉదాహృత జీవాత్మపరమాత్మలకు శరీరాత్మభావ ప్రతిపాదన మాత్రముచే ఎట్లు పరమాత్మకు జీవవాచియగు అహం శబ్దవాచ్యతచే ఉపపాదిత్వసిద్ధియని చెప్పరాదు. శరీరవాచకశబ్దములకు శరీరిపర్యంత వాచకతయొక్క దేవుడేమనుష్యుడు పురుషుడే స్త్రీ యను శబ్దములకు వ్యుత్పత్తిసిద్ధత్వముండుటవలన జీవాత్మకు పరమాత్మశరీరత్వము ప్రతిపాదితముచే యుగా జీవవాచిశబ్దములకు పరమాత్మ పర్యంతవాచకతయొక్క ఉపపాదిత్వసిద్ధి. ఉన్నది. ఇలాంటి ఉపాసనకు భ్రాంతిత్వ ప్రసంగము లేదు జీవేశ్వరులయొక్క స్వరూపైక్య విషయకత్వమువలన ఇచట ఉపాసనముందు పరమాత్మ స్వశరీరకత్వముచేతనే ఉపాసింపబడుచున్నాడు. పృధగాత్మను ప్రేరితుని అనుశ్రుత్యంతర విరోధములేదు. శరీరశరీరిభావమునకు భేదనియతత్వముచే పరమాత్మోపాసనందు పృధక్త్వానుసంధానసిద్ధియని తెలియుచున్నది.

ఇచటనిది గమనింపదగినది. అతత్వవిదులగు లౌకికులకుఅహం బుద్ధి స్వాత్మమాత్ర విషయిణి. తత్త్వవిదులకు మరల స్వాత్మద్వారా పరమాత్మ పర్యవసాయిని. జీవాత్మక పరమాత్మ పృథక్సిద్ధ విశేషణైక స్వరూపతచే యధావస్థితస్వ స్వరూపాను సంధానవమున

పరమాత్మా పృథక్సిద్ధ విశేషణతచే అను సంధేయత్వముండుటవలన జీవాత్మకు పరమాత్మాపృథక్సిద్ధ విశేషణత్వైకస్వరూపత్వం మరల ఏదైతే ఆత్మయందుండి ఆత్మకులోపలనుండెడి ఆత్మనుతెలిసికొనడో ఎవనియొక్క ఆత్మశరీరమోఅనునది శ్రుతిసిద్ధము. ఇచటనే జీవాత్మకుపరమాత్మునియెడల శరీరత్వముచెప్పబడుచున్నది.అదిచేతనము యెడల పృథక్సిద్ధ ద్రవ్యత్వము. అన్యాదృశ శరీరలక్షణములకు అవ్యాప్త్యాది గ్రస్తత్వముండువలన. ఏ ప్రకారమైతే ఇదియున్నదో ఈ విధముగనే వేరొకచోట కూడా ప్రపంచితమైనది.అపృధక్సిద్ధియును దేహాత్మలగు గుణగుణిలకు క్రియా తద్వతములకు సంబంధ విశేషము అదేవిధముగ తత్వవిదులకు అహంబుద్ధి అహంతత్వముచే స్వాత్మను తెలుసుకొనునద్వైత పృథక్సిద్ధ విశేష్యము పరమాత్మనుకూడా తెలుసుకొనుచున్నది.ఏప్రకారమైతేతత్వవిదులలో అగ్రేసరుడయినప్రహ్లాదుడు తెలుసుకొన్నాడోఅట్లు. సర్వగత్వము వలనఅనంతునకుఅతడేనేననిఅవస్థితము లావలనసర్వము నేనుసర్వమునాయందుసర్వమని సనాతనము. ఇచట అతడేనేనను ఈశ్వరవాచి తచ్ఛబ్దమునకు జీవవిశేషవాచిఅహం శబ్దమునకు ఏకార్థవృత్తిత్వరూపసామానాధికరణ్యము నందు సర్వగతుడయిన అనంతుడగు ఈశ్వరునియొక్కసర్వవ్యాపిత్వము హేతువుచే చెప్పబడినది. వ్యాప్తియునిచటఆత్మచేతనేవివక్షితమయినది. దేవతలు మనుష్యులుపక్షిమృగసరీసృపములు ఈరూపముఅనంతునకు విష్ణునకు భిన్నమువలెనున్నది. దీనిచే ఈ ప్రకరణమునందే పూర్వముఈశ్వరునకు ప్రత్యాత్మతయొక్క సర్వమునకంతయుఈశ్వరునిఎడలశరీరతచే చెప్పబడినందువలనశరీరాత్మభావరూపతాదాత్మ్యముసామానాధికరణ్య నిబంధనమని ఫలించినది. అందువలన అతడేనేనని దానికి అఈశ్వరుడేనేనని మదంతరాత్మయగు అర్థముఫలించినది. దీనిచే స్వవాచ్య

మగు అహంశబ్దమునకు ఈశ్వరపర్యంతము అనుసంధానముచేసి నా వలన ఈసర్వము అనునది అనుసంహితము. అందువలన యథావస్థితాత్మస్వరూపానుసంధానమునందు పరమాత్మా పృథక్సిద్ధ విశేషణతచే తన ఆత్మయొక్క అనుసంధేయతచే ఉపాసకునిచే పరమాత్మ నేనేయని ఉపాసింపదగినది.

స్వాత్మైక్యముచే ఈశ్వరుడు పొందదగినవాడా? లేక తన కంటె అన్యత్వముచేత ఈశ్వరుడుపొందదగిన వాడా? అని భేదాభేద శ్రుతులకు సంశయమురాగా స్వాత్మైక్యమునే ఈశ్వరుడు పొందదగినాడు. స్వస్మాదన్యత్వముచే ఈశ్వరుడు పొందదగినవాడుకాడు అని ఈ సూత్రముచేసిద్ధాంతము చేయబడుచున్నది. ధ్యానముచేయువానిచే పరమేశ్వరుడు ఆత్మయనియుపొందదగినవాడనియుతెలియుచున్నది.అందువలననే ఆత్మత్వముచేతనేజాబాలులు"త్వంవాఅహమస్మి భగవతో దేవతే" అను వాక్యముచే ఇతనినిచేరుకొనుచున్నారు. ఆత్మత్వముచేతనే ఈశ్వరునివేదాంతవాక్యములు గ్రహింపజేయుచున్నవి ఈ నీఆత్మయే సర్వాంతరము. ఆఆత్మతత్త్వమసి ఇత్యాదులని ఉక్త సూత్రార్థమనే వ్యాఖ్యానమయుక్తము. భేదశ్రవణము వలన తన కంటె అన్యుడగు ఈశ్వరుడు పొందదగినవాడనే పూర్వపక్షముయొక్క భేదశ్రవణమువలన స్వాత్మైక్యముచే పొందదగిన వాడు అను ఏతావన్మాత్రముచే నిరాసంభవమువలన. భేదాభేదముయొక్క రెండింటికి కూడా శ్రుతిసిద్ధత్వావశిష్టమునందు అభేదమేగ్రాహ్యము భేదముకాదు అనుచోట నియామకాభావముచే సిద్ధాంతాసంగతి ప్రసంగము వలన భేదశ్రుతి అనువాద రూపతచే తత్త్వావేదకత లేదనికొందరు. కానిఅభేద శ్రుతికివిధిరూపత్వమువలనతత్త్వావేదకత్వమనిఆరెండింటికి వైషమ్యస

సూత్రకారాశయమన్నచో అదిఅట్లుకాదు. ఇంచుములుకూడా అనుపపత్తి లేదు. అనుపపత్తి శారీరకమునకు కాదు. స్మార్తమత ధర్మాభిలాపము వలన శారీరమునకు కూడాకాదు. ఇతర పరామర్శముఅతడే అన్నచో అసంభవమువలన అతడుకాదు మొదలగు సూత్రములందు జీవాత్మ యందు అనుపపద్యమానముచే అభిహితములైన తద్విషయశ్రుతి వాక్యోక్తములగు ఈశ్వరధర్మములకు తన్నిబంధన జీవేశ్వరభేదమున కుకూడా ప్రత్యక్షాది ప్రమాణాంతరముచే ప్రాప్త్యసంభవముచె అట్టి విధవాదినులైన శ్రుతులకు అనువాదత్వయోగముచే సూత్రకారుల యొక్క ఉక్తాశయ కల్పనాఽయోగమువలన. ఏదైతే స్వతః నిర్విశేష మగు బ్రహ్మ. కాని. అపరమార్థతత్తదుపాధి సంబంధనిబంధనములు అపరమార్థవిశేషము. అవియును అట్లే అట్టి ఉపాసనార్థము ఉపదేశింప బడుచున్నవి. అందువలన భేదశ్రుతులు ఉపాసనార్థములు కానిఅభేద శ్రుతులు స్వరూపోపదేశపరములనిసూత్రకారులచేతనే ఉభయలింగా ధికరణములందుస్థాపితమయినది.అట్లేఆరంభణాధికరణమునందుసమస్త బ్రహ్మ వ్యతిరిక్తమునకు మిథ్యాత్వవ్యవస్థాపనము వలన జీవత్వము నకుకూడా మిథ్యాత్వము సిద్ధము. అందువలననే అపరమార్థ విషయా భేదశ్రుతులు. కాని అభేదశ్రుతులు పరమార్థ విషయములే అను ఇట్టి వైషమ్యముపొందిబేదాభేదములరెండింటికికూడా శ్రుతిసిద్ధత్వావిశేషము నందుకూడా అభేదమే పొందదగినది అను సిద్ధాంతకథనము అనుపప న్నమేయన్నచో అదియునుకాదు ఉభయలింగాధికరణనందు బ్రహ్మ కునిర్విశేషత్వాదులును ఆరంభణాధికరణమునందు బ్రహ్మవ్యతిరిక్తకృ త్స్న మిథ్యాత్వమునకు సూత్రకారుల వ్యవస్థాపితత్వమునకే అసిద్ధి.

అదివిట్లనగా మనుష్యాదిశరీరములందు అంతర్యామిత్వము నస్థితుడయిన ఈశ్వరునకు జీవునివలెనే తత్తద్దేహ సంబంధ ప్రయుక్తపురుషార్థ సంబంధము అవర్జనీయము. ఒకవేళఈశ్వరునకు ఆయాదేహాంతములందు ప్రవేశము స్వేచ్ఛాకృతము జీవునకువలె కర్మకృతము కాదు. అయినప్పటికి దేహమునకు నానావిధ అశుచిమయత్వముచే అత్యంత హేయతచే తదంతః ప్రవేశమునందు వస్తుస్వభావాయత్తమగు పురుషార్థసంబధము దుస్త్యజమే స్వేచ్ఛాకృతముకాక పోయినప్పటికి పూయ శోణితాది మజ్జనము అపురుషార్థము కొఱకు కాదనిపూర్వపక్షము ప్రాప్తించగా "నస్థానతోపి పరస్యోభయలింగం సర్వత్రహి" అను సూత్రముచే సిద్ధాంతము చెప్పబడినది. ఇచట "నస్థానతోపిపరస్యేత్యన్తరన దోషాః" అనేపదము అధ్యాహార్యము. పూర్వాధికరణములందుజీవులకు జాగ్రదాద్యవస్థాహేతుదేహ సంబంధ బంధనదోషములు నిరూపితత్వముచే వాటికే ఇచట నిషేధవివక్షత స్వారసత ప్రతీతి. అందు వలన పరబ్రహ్మయొక్క స్థానతకు కూడామనుష్యాది తత్తద్దేహము లందలి అస్థానములకుకూడా దోషములులేవు. తత్తద్దేహ సంబంధ ప్రయుక్త దోషములు కూడా అప్రసజ్యములగుచున్నవి. ఎందు వలనగా పరబ్రహ్మ అంతట శ్రుతిస్మృతుల ఉభయలింగముల దోష ప్రత్యనీకత్వ కల్యాణగుణాకరత్వోభయ లక్షణమును చెప్పుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- పరమాత్మ అపహతపాప్మడు విజరుడు విమృత్యుడు విశోకుడు విజిఘత్సుడు అపిపాసుడుసత్య కాముడుసత్య సంకల్పుడు. సమస్త హేయరహితుడగువిష్ణ్వాఖ్యముగు పరమపదమతడే సమస్తకల్యాణ గుణాత్మకుడగు ఇతడు శ్రుతిస్మృతులందు స్వయముగానిరస్తనిఖిల దోషముచే కల్యాణగుణకరముచే తెలియబడుచున్నాడు. అందు వలన

దేహసంబంధమున్నప్పటికి పరమాత్మ నిర్దోషుడే. ఒకవేళ దేహసంబధ నిబంధనమువలన పురుషార్థమునకు అవర్జనీయశంకచే ఈశ్వరునకు దోషప్రత్యనీకత్వరూపస్వభావ విశేషమునకే తత్పరిహార ఔపయికత లకు ఉభయలింగత్వము ఉక్తానుపయుక్తముల. అయినప్పటికి జ్ఞానశక్తి మొదలగు కల్యాణగుణములకు కూడా దోషప్రత్యనీకముచే వాటికికూడా దోషసంస్పర్శశంకా పరిహారౌపయికత్వంబస్తలేమనేతదుక్తి తెలుసుకోదగినది ఉభయ లింగత్వశ్రుతికి అన్యథాసిద్ధినాశంకించి "భేదాదితిచేన్న ప్రత్యేకమతద్వచవాదితి" అని పరిహృతముచేయ బడినది. భేదమువలన మనుష్యాది శరీరసంబంధ రూపావస్థా భేదము వలన పురుషార్ధ సంబంధము పరునకు అవర్జనీయమన్నచో దోషము కాదిది ప్రత్యేకముగా ప్రతివస్తువుకుఅతద్వచనమువలనదోషాసంస్పృష్ట త్వవచనముచే యని సూత్రార్థము.

తాత్పర్యము :- జీవాత్మకు కూడా ప్రజాపతి విద్యయొక్క అపహతపాప్మత్వాది ఉభయలింగత్వము పఠింపబడుచున్నది. అయినప్పటికి అతనికి మనుష్యాది దేహసంబంధిత్వరూపావస్థా భేదము వలన అపురుషార్థయోగము. అట్లే పరమాత్మకుకూడా శరీరసంబంధశ యందు వస్తుస్వభావప్రయుక్తమగుపురుషార్థయోగము దుర్వారమని శంకించరాదు. పరమాత్మకు పృథివ్యాది తత్తద్వస్తువులందు అంతర్యా మిచే అవస్థానదశయందుకూడా తత్తద్వస్తు సంబంధ ప్రయుక్తదోషా సంస్పృష్టత్వశ్రవణమువలన. అంతర్యామి బ్రాహ్మణమునందు "యః పృథివ్యాం తిష్ఠన్" అని ఆరంభించి ప్రతిపర్యాయము సత్ప్రధార్థమగు అంతర్యామి ఆత్మాఅమృతుడని పఠింపబడుచున్నది. ఇచట అమృత

శబ్దమునకు ప్రతిపర్యాయము అవృత్తిచే పరమాత్మకు ఆయా వస్తు సంబంధమున్నప్పటికి ఆయా సంబధ ప్రయుక్తదోషాభావవివక్ష తెలియుచున్నది. నిత్యత్వవివక్షయందు అసకృత్ప్రయోగ సైయర్థ్య ముండుటవలన. అందువలన పరమాత్మ విషయ ఉభయలింగత్వ శ్రుతి అవస్థాభేదము నిర్వహించుటకు శక్యముకాదు. కాని జీవాత్మకు కూడ కర్మవశముచే అపహతపాప్మత్వాదికము తదీయకర్మచే ఇచట పరాభిధ్యానమువలన తిరోహితమని చెప్పబడినది. అందువలనఅతనికి దేహసంబంధశయందే అపురుషార్థయోగము. దేహాదిసంబంధమునకు అపురుషార్థహేతుత్వముకూడా వస్తుస్వభావప్రయుక్తముకాదుమరియు నిది కర్మప్రయుక్తము. వస్తుస్వభావప్రయుక్తత్వమునందు ప్రతి వస్తువునకు ఎల్లప్పుడు సుఖహేతుత్వము లేక దుఃఖహేతుత్వమునియ మముచే ఉండవచ్చును. ఈ ప్రకారము కనబడదు అని తెలియు చున్నది. ఒక దేహమునందు రెండింటి అవస్థానమునకూడా జీవునకు దేహవియోగమున కూడా అపురుషార్థ యోగము. కాని పరమాత్మకు అపురుషార్థసంబంధగంధము లేకుండా అవస్థానమని శ్రుత్యంతరము నందుస్పష్టముగా చెప్పబడినదని చెప్పడమయినది. మరియు ఈ ప్రకారముగా ఒకరని తెలియుచున్నదిఒకశాఖకు చెందినవారు "ద్వాసు పర్ణాసయుజా సఖాయా సమానం వృక్షం పరిష్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి" అనుమంత్రమున ఈ అర్థమును చెప్పియున్నారని సూత్రార్థము. మనుష్యాది శరీర యోగులకు అపురుషార్థ సంబంధమగు కర్మాధీనము ఉండుగాక. అయినప్పటికి ఈశ్వరునకు జీవునివలె కర్మవశ్యత్వము కూడాఅవర్జనీ యము. జీవునకు బ్రాహ్మణక్షత్రియాది నామరూప విభజనము వలన బ్రాహ్మణుడు బృహస్పతి యోగముచేయవలయుననే విధినిషేధ విష

యితచే కర్మవశ్యత్వం బ్రాహ్మణక్షత్రియాద నామరూపములకు పర మాత్మపర్యంత నామరూప వ్యాకరణ శ్రుతి సిద్ధతచే పరమాత్మకుకూడా ఆయానామరూప విభజన విధినిషేధ విషయత్వము దుర్వారమను ఆశంక చెప్పబడినది "అరూపవదేవ హి తత్ప్రధానత్వాదితి"అబ్రహ్మ అరూపమువలె ప్రధానత్వమువలన రూపరహితతుల్యమేఅగుచున్నది. నామరూప నిర్వాహకత్వమువలన అని సూత్రార్థము. "ఆకాశోహవై నామ రూపయోర్నిర్వహితాతే యదన్తరే" అను శ్రుతిచేబ్రహ్మయొక్క నామరూప నిర్వోఢృత్వమగు నామరూప కార్యాస్పృష్టత్వమునకు అభిధానముండుటవలన అతనికి కర్మావశ్యత లేదు. పరమాత్మకుజీవుని వలన మనుష్యాది నామరూప విభజనముచే బ్రాహ్మణాది శబ్దవాచ్య త్వమునకూడా "బ్రాహ్మణోయజేతే" మొదలగు వాటియందు విధినిషేధ బోధ్యమ లగు ప్రవర్తనా నివర్తనములకు పరమాత్మయందు అన్వ యము సంభవించుటలేదు. ఎందువలననగా శాసనీయుడుప్రవర్తనా నివర్తనములకు విషయుడగుచున్నాడు. కాని సర్వశాసితుడగు పర మాత్మఎవరిచేతను శాసనీయుడుకాడు. అందువలన పరమాత్మయందు ప్రవర్తనా నివర్తనములకు అన్వయ యోగ్యతా విరహముచే పర మాత్మవిశేషణతచే బ్రాహ్మణాది శబ్దబోధ్యమునందు జీవాత్మయందే తదన్వయము అని జీవాత్మకే నామరూప సంబంధప్రయుక్తవిధిని షేధవశ్యత్వమని తెలియుచున్నది. తదభావమువలన పరమాత్మకు నామరూపరహితతుల్యత యనియు తెలియుచున్నది. ఈ ప్రకారము మూడు సూత్రములచే పరమాత్మకు జీవునకువలె అపహతపాప్మత్వా దుల అవస్థాభేదముచే తిరోభావావిర్భావ యోగ్యతచే అన్యథాసిద్ధిశంకా పరిహృతమయినది. కల్యాణగుణములయొక్క తాత్వికత్వముచేగుణ

శ్రుతియొక్క అన్యథాసిద్ధి శంకాపరిహారముకొరకు "ప్రకాశవచ్చా వైయర్థ్యాత్" అని చెప్పబడినది.

"సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ అను శ్రుతిలందు. ఈ ప్రకారము ఇచట నొకశంక బ్రహ్మకు జ్ఞానస్వరూపత్వము చెప్పబడుచున్నది అందువలన జ్ఞానస్వరూపుడగు బ్రహ్మకుసంకల్పాద్యాశ్రయత్వాభావ అర్ధసామర్థ్యసిద్ధి. ఎందువలననగా జ్ఞానమునకు సంకల్పాద్యాశ్రయత్వము యుక్తముకాదు. కాని సూత్రార్థము మాత్రము ప్రకాశము వలె జ్ఞానస్వరూపమువలె స్వరూపత్వమువలె అవైయర్థ్యము వలన శ్రుతివైయర్థ్యపరిహారము కొరకుసంకల్పాద్యాశ్రయత్వము కూడా బ్రహ్మకుఅంగీకరించవలయునని.

తాత్పర్యము :- ఏ ప్రకారమైతే బ్రహ్మకుజ్ఞానస్వరూపత్వము చెప్పబడుచున్నదో ఆదేవిధముగా జ్ఞానసంకల్పాద్యాశ్రయత్వముకూడా "యస్సర్వజ్ఞస్సర్వవిత్" సత్యకామస్సత్యసంకల్పః" అను శ్రుతు లందు కూడాచెప్పబడుచున్నది. అందువలన ఉభయశ్రుతి వైయర్థ్య పరిహారమునకై బ్రహ్మకు జ్ఞానస్వరూపత్వమువలె జ్ఞానసంకల్పాద్యాశ్రయత్వముకూడా స్వీకార్యమని తెలియుచున్నది. బ్రహ్మకుజ్ఞానస్వరూపోక్తిచే జ్ఞానసంకల్పాద్యాశ్రయత్వయోగము వలన, అందువలన అర్థసిద్ధిచే గుణనిషేధముచే సర్వజ్ఞత్వాది శ్రుతులకుఅతాత్వికగుణపరత్వము ఆశ్రయణీయము అను ఆశంకను పరిహరించుటకు "ఆహచ తన్మాత్ర మితి" అను సూత్రము చెప్పబడినది. "సత్యజ్ఞానమనన్తం బ్రహ్మ" అను శ్రుతిబ్రహ్మయొక్క జ్ఞానస్వరూపతా మాత్రమును ప్రతిపాదించుచున్నదే కాని జ్ఞానాద్యాశ్రయత్వమును నిషేధించుటలేదు, జ్ఞానస్వరూపతా మాత్ర ప్రతిపాదనముచే జ్ఞానాద్యాశ్రయత్వాభావసిద్ధిసువచము

కాదు. తేజోరూపమగు ఆదిత్యుని కాంతిరూపతేజో ఆశ్రయత్వమునకు వలె జ్ఞాన స్వరూపుడగు బ్రహ్మకు జ్ఞానాంతరాశ్రయత్వము నందు విరోధాభావమని సూత్రాశయము. ఈ విధముగా అర్థగుణనిషేధశంక నివారింపబడినది. శ్రౌతగుణనిషేధశంకను నిరాకరించుటకు "దర్శయతి చాథో అపిస్మర్యతే" అను సూత్రముచెప్పబడినది. ఇచట వేదాంతము అను పదమునుఅధ్యాహారము చేసుకోవలయును. వేదాంతము అథో కొర్తృష్వైమువే బ్రహ్మకు నిరస్తనిఖిలదోషత్వమును,కల్యాణగుణాకరత్వమును చూపుచున్నదిమరియుస్మరింపజేయుచున్నదికూడా.స్మృతులందునుకూడా ఈ రెండును ప్రతిపాదింపబడినవని సూత్రార్థము.

తాత్పర్యము :- ఒకవేళ నిర్గుణం నిరంజనము అనువాటి యందు గుణసామాన్యనిషేధము పఠింపబడుచున్నది. అయినప్పటికి "పరాస్యశక్తిర్వివిధైవశ్రూయతేస్వాభావికీజ్ఞానక్రియాచ" మొదలగు వేదాంతముగణముచే"సర్వజ్ఞుడు, సర్వద్రష్ట,సర్వశక్తిమంతుడు.జ్ఞానవంతుడుబలవంతుడుబుద్ధిమంతుడును" అను శ్రుతులచే బ్రహ్మకుజ్ఞానానందాదిస్వాభావికకల్యాణగుణాశ్రయత్వముయొక్క ప్రతిపాదనచేసామాన్యనిషేధమునకువిహితవ్యతిరిక్తహేయగుణవిషయత్వముఆశ్రయణీయమని భావము. ఈ ప్రకారము శ్రౌతార్థగుణనిషేధముల వలన గుణములకు అతాత్వికత్వముచే ఉభయలింగత్వశ్రుతికి అన్యథా సిద్ధతను నిరాకరించి దృష్టాంతవిశేషోపాదనచే బ్రహ్మగుణములకు అతాత్వికత్వసిద్ధిచే దానియొక్క అన్యథాసిద్ధత్వ శంకను నిరాకరించుటకు "అతఏవ చోపమాసూర్యకాదివత్" అను సూత్రముచెప్పబడినది.

ఇచట ఈ శంక వివక్షితమయినది. ఎందువలననగా ఆకాశ

మొక్కటియే ఏ ప్రకారమైతే ఘటాదులందు వేరువేరుగా కన్పించు చున్నదో, అట్లే సూర్యుడొక్కడైనను నదీనదకుల్యాదులందు అనేకులుగా కనిపించుచున్నాడు. ఈ విధముగా పరమాత్మకు కూడా జలగతసూర్య బింబమువలె దృష్టాంత మివ్వబడుచున్నది. ఆ దృష్టాంతము వలన ఏ ప్రకారమైతే జల ప్రతిబింబిత సూర్యునియందు జలగత చలనాదులు భ్రాంతిచే కనబడుచున్నవో అదే ప్రకారముగా పరమాత్మయందు పృథివ్యాదులందు ఆయావస్తువుల అను ప్రవేశములవలన ఆయ్యావి ధర్మ భ్రాంతిచే కనుపించు చున్నవని అందు వలన ఆయా ధర్మములకు అతాత్వికత్వమేయని తెలియుచున్నది. ఎందువలననగా పృథివ్యాది నానాస్థానములలో ఉన్నటువంటి పరమాత్మకు తత్సంబంధ ప్రయుక్తము దోషభాక్త్వము కాదు. అందువలన సూర్యకాదులవలె జలప్రతిబింబిత సూర్యులకువలె పరమాత్మయని పరమాత్మకిచట ఉప మానము చేయబడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఇచట జలసూర్యదృష్టాంతముచేత బ్రహ్మ గుణములకు అతాత్వికత్వము ప్రతిపాదింపబడుటలేదు. మరియు పృథివ్యాదులందలి ఆయాస్థానములందు పరమాత్మయున్నప్పటికీ జలాది ప్రతిబింబితసూర్యునకువలె తద్గత దోషములు అంటుకొనుటలేదు అని అర్థము చెప్పబడిన దృష్టాంతముచే ప్రతిపాదించబడుతున్న దని తెలియుచున్నది. ఇచట "అంబువదగ్రహణాత్తు న తథాత్వమ్" అనే ఆక్షేపణచేయబడినది. నీటివలెనీటియందు సూర్యాదులకు "ఇవ" గ్రహణము చేయబడినందువలన పరమాత్మకు పృథివ్యాదులందు గ్రహణవిరహమువలన తథాత్వము ధార్ష్టాన్తిక పరమాత్మకు కాదని. దృష్టాంత తుల్యత్వము అతనికి సంభవించుటలేదని తెలియు చున్నది.

తాత్పర్యము :- వస్తుతఃసూర్యాదులు జలములందులేనప్పటికి భ్రాంతిచే అచట ఉన్నట్లేస్వీకరింపబడుచున్నది. కాని పరమాత్మ వస్తుతః అచటచట ఉన్న. ట్లే"యఃపధివ్యాంతిష్ఠన్" శ్రుతులచే తథావగమమువలనస్వీకరింవబడుచున్నాడు అందువలనఇదివిషయదృష్టాంతము. సూర్యాదులకు జలగతదోషాస్పర్శవస్తుతః అచటచటస్థిత్యభావమున్నది. ఇచటనో పరమాత్మ అచటచటవస్తుతః స్థితిఉన్నది. అందువలన దృష్టాంత తుల్యతోపపత్తికై పరమాత్మకు అచటచటస్థిత్యభావముఅంగీకరింపదగినదేయనిఇచటసమాహితమైయున్నది."వృద్ధి హ్రాస భాక్త్వమన్తర్భావాదుభయసామంస్యాదేవందర్శనాచ్చ" అని పరమాత్మకు అంతర్భావముండుటవలన. పృథివ్యాదులకు అంతరవస్థానములవలన వృద్ధిహ్రాస విభజనము సూర్యదృష్టాంతముచే నివారకముగావివక్షింపబడినది. ఉభయసామంజస్యమునకువలనఆకాశసూర్యరూపదృష్టాంతద్వయ సామంజస్యము సిద్ధిబలముచే ఈ ప్రకారముగా ముందుచెప్పబడిన వివక్ష నిశ్చయింపబడినది. దర్శనమువలన వివక్షితయత్కించి దంశమున సాధర్మ్య మాత్రముచే దృష్టాంతోపాదన దర్శనమువలన ఈ ప్రకారము నిశ్చయింప బడుతున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- ఆకాశమొక్కటే అనేపూర్వోక్తవచనమునందు పరమాత్మకు జలప్రతిబింబిత సూర్యదృష్టాంతోపాదానముచే పరమాత్మకు పృథివ్యాదులందు వస్తుతః స్థిత్యనభ్యుపగమమునందు అచట ఉపాత్తమైన ఆకాశదృష్టాంతము ఘటించుటలేదు. ఎందువలననగా వస్తుతః ఆకాశము కడవగిన్నె, మొదలగు వాటియందు ఉన్నట్టిదే. అందువలన దృష్టాంతద్వయోపాదనస్వారస్యమువలన ఉభయాను

గత ఒకానొక ఆకారముచే తదుభయ సాదృశ్యమే పరమాత్మకు వివక్షితమని తెలిసుకోదగినది. ఆయా ఆకారము తద్గత దోషాస్పర్శమే. వస్తువులకు ఆయా వస్తుసంసర్గకృతతదీయ దోషసంబంధము దేశకాలసన్నికర్షమునందు దోషలేపార్హస్వభావమునందు ఉంటున్నది. ఆకాశము యొక్క లేపార్హస్వభావవిరహమున ఘటకరకాదిగత వృద్ధిహ్రాసాది దోషాస్పర్శము. ఈదృష్టాంతద్వయముచే దేశకాలసంనికర్షదోషలేపార్హస్వభావములైన ఈ మూడునుకలిసి సంసర్గకృత దోషసంబంధమున హేతువు. అచటి ఏకైకాభావమునందునకూడా అసంబంధము లేదని తెలియుచున్నది. అందువలన పరమాత్మయందు లేపార్హస్వభావ విరహమువలన అసంసర్గకృత దోషాస్పర్శమని చెప్పబడినవచనము యొక్క అభిప్రాయము. "ద్వేవావబ్రహ్మణోరూపే"అను వాక్యముచే బ్రహ్మకు రూపద్వయమగు ఆకారవిశేషమును ఉపదేశించి "అధాత ఆదేశోనేతినేతి" అని పూర్వోక్త సర్వాకారనిషేధమువలన పరమాత్మ యొక్కరూపగుణాదుల సర్వమునకు అపరమార్థసిద్ధిచే మరలఉభయ లింగత్వశ్రుతి గుణములకు అతాత్వికముచే అన్యథాసిద్ధిశంకవచ్చుచున్నది. ఈ శంక ప్రకృతైతావత్వం హి ప్రతిషేధతి తతోబ్రవీతిచ భూయః" అను సూత్రముచే నివారింపబడినది. సూత్రము యొక్క అర్థము భావమును ముందుగనే వివరింపబడినవి. "ద్వేవావబ్రహ్మణోరూపే" అను వాక్యముచే బ్రహ్మకు రూపద్వయోక్తి అనువాద రూపమనే ఆశంకయందు"తదవ్యక్తమాహహి" అనిచెప్పబడినది. అవ్యక్తమగు బ్రహ్మప్రమాణాంతరముచే తెలియబడుటలేదు. ప్రమాణాంతర విషయమని శాస్త్రముచే చెప్పబడినది. ఆ బ్రహ్మము నేత్రముచే గ్రహింపబడుటలేదు వాక్కులచే గ్రహింపబడుటలేదని సూత్రార్థము.

బ్రహ్మకు ప్రత్యక్షాది ప్రమాణాంతరగోచరతచేమూర్తామూర్తాదుల బ్రహ్మ సంబంధిత్వమునకు ప్రమాణాంతర జ్ఞాతత్వసంభవముచే అనువాదత్వము ఉక్త శ్రుతికి సంభవించుట లేదనిభావము. పూర్వసూత్రముచే చెప్పబడినది. ప్రత్యక్షాది ప్రమాణాంతర గోచరత్వమే దృఢీకరించుటకు చెప్పబడినది. మరియు సంరాధన యందు ప్రత్యక్షానుమానములచే దృఢీకరణమునకు చెప్పబడినది. మరియు సంరాధనయందలి సమ్యక్ప్రీణనమునందుభక్తి రూపతాపత్తిచేపరమాత్మ ప్రీతిజనకము అనుదానివర్యంతముతథావిధఉపాసనచేసినట్లేపరమాత్మఉపలభ్యమానమగుచున్నాడు అను ప్రత్యక్షానుమానములవలన శ్రుతిస్మృతుల వలన తెలియుచున్నదని సూత్రార్థము. "యమేవైషవృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతేతనూం స్వామ్" మొదలగు శ్రుతులచే "భక్త్యాత్వనన్యయాశక్య అహమేవం విధోర్జున। జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుంచ పరంతప" మొదలగు స్మృతుల భక్తిరూపతాపన్నోపాసన లేకుండా ఏదోఒక ఉపాసనచే పరమాత్మపొందబడుటలేదు అను అభిధానమువలన పరమాత్మకు మూర్తామూర్తాది ప్రపంచ విశిష్టతయొక్క శాస్త్రైక సమధిగమ్యతచే "ద్వేవావ బ్రహ్మణోరూపే" అను శ్రుతియొక్క అనువాదత్వమసంభవమని భావము. బ్రహ్మరూపాది వైశిష్ట్యముయొక్క ప్రమాణాంతరముచే ప్రాప్తత్వమునందు అనువాదాయోగ్యము కాదు కాదనే గుణనిషేధకత్వము అనుపపన్నమని చెప్పబడినది. బ్రహ్మ ప్రపంచవైశిష్ట్యతాత్వికత్వమునకుకూడాకాదుకాదు అను తన్నిషేధము అనుపపన్నమను అర్థము చెప్పబడినది ప్రకాశమునకువలె అవైశేష్య ప్రకాశమును కర్మయందు అభ్యాసము అని. ఇచట బ్రహ్మసాక్షాత్కారమనునది అధ్యాహార్యము. బ్రహ్మసాక్షాత్కా

రమునందు ప్రకాశమునకు వలె జ్ఞానత్వాభిమానమున్నకువలె ప్రపంచ వైశిష్ట్యమానమునకుకూడా అవైశేష్యము,అవిశిష్టత పరింపబడుచున్న దని శేషము. ప్రకాశము మరియు జ్ఞాతిసాక్షాత్కారమును కర్మ యందలి ఉపాసనారూప కర్మయందు అభ్యాసమువలన అగుచున్న దని సూత్రార్థము. దాని అశయము "తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చ" అను వాక్యము వాయు దేవునిచే బ్రహ్మయందు సాక్షాత్క్రియమాణమగు బ్రహ్మకుజ్ఞానానంద త్వాది వైశిష్ట్యమువలె మన్వాది విభూతి వైశిష్ట్యముకూడా సాక్షాత్కృ తమనిపరింపబడుచున్నదిః అందువలననిధిధ్యాసనజనిత బ్రహ్మసాక్షా త్కారముచే- సాక్షాత్క్రియమానత్వము వలన ఏ ప్రకారము జ్ఞానా నందాదులకు పరమార్థతయున్నదో అదేవిధముగా దానిచేమన్వాది వైశిష్ట్యమునకుకూడా సాక్షాత్కృతత్వమువలనఅతనికిని పారమార్థ్యము అవశ్యము అంగీకరింపదగినది. లేకపోయినచో జ్ఞానానందాదులకు కూడా పారమార్థ్య ప్రసంగముఅనునదిఏదైతే బ్రహ్మకు కల్యాణగుణ విశిష్టత్వము ప్రతిజ్ఞాతమో అది "అతోఽనన్తేన తథాహి లింగమ్" అని ఉపసంహృతమో. అందువలన బ్రహ్మగుణవైశిష్ట్యమునకు అనన్య థాసిద్ధ ప్రమాణప్రతిపన్నత్వమువలన బ్రహ్మఅనంతగుణముచేవిశిష్ఠు డైయున్నాడు. అట్లులేకపోయినప్పటికి బ్రహ్మకు హేయప్రత్యని కత్వము కల్యాణగుణవిశిష్టమని ద్వివిధమగు లింగలక్షణము యుక్త మగునని సూత్రార్థము. ఈ ప్రకారముగా ఉభయలింగాధికరణము నందు బ్రహ్మకు నిర్విశేషత్వాదుల వ్యవస్థాపితత్వ సిద్ధతచే పైపెచ్చు బ్రహ్మకు అపహత పాప్మత్వాది సత్యసంకల్పత్వాది గుణములకు ఎల్ల ప్పడు అతిరోహితత్వ జీవసంబంధములకు వాటియొక్క ఒకొనొక తిరో

ధానమునకు అచటి వ్యవస్థాపనముచే ఎల్లప్పుడు అతిరోహిత స్వరూప మునకును ఐక్యాయోగముచే జీవబ్రహ్మలయోగమునకు పరమాత్మ యొక్క అనంతకల్యాణగుణత్వమునకును అచట వ్యవస్థాపనచేయుటచే ఉభయలింగాధికరణము పరపక్ష ప్రతిపక్ష భూతమేయని సిద్ధించు చున్నది.

ఏదైతే సర్వకర్మ సర్వకామ సర్వగంధము సర్వరసము మొద లగు కొన్ని శ్రుతులందు బ్రహ్మకు సవిశేషత్వము చెప్పబడుచున్నది కొన్నింటియందు స్థూలము, అనణు, హ్రస్వము అనువాటియందు నిర్విశేషత్వము. అచట ఉభయశ్రుతిబలమువలన బ్రహ్మసవిశేషత్వము నిర్విశేషత్వము రెండింటిని పొందుచున్నాడా? లేక ఇందులోఏదేనిఒక్క టియా, అన్యతరపరిగ్రహణమునకూడా సవిశేషత్వమా? నిర్విశేషత్వమా అనుసంశయమురాగా ఉభయశ్రవణమువలన ఉభయముగాబ్రహ్మమని పూర్వపక్షముకాగా "నస్థానతోఽపీతి" అను సూత్రముచే సిద్ధాంతము చెప్పబడినది. పరబ్రహ్మకు స్థానతః ఉపాధితః ఉభయలింగముస విశేషత్వ నిర్విశేషత్వమగు ఆకారములు రెండునుసంభవించుట లేదు. అందువలన నిర్విశేషత్వమే గ్రహింపదగినది. ఎందువలననగా "సర్వ త్రాశబ్దమస్పర్శమ రూపమవ్యయమ్" మొదలగువాటియందుఅపాస్త సమస్త విశేషమే బ్రహ్మగా ఉపదేశింపబడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- పరమాత్మకు స్వతః సవిశేషత్వము నిర్విశేష త్వము ఈ రెండును సంభవించుట లేదు. వాటికి పరస్పర విరుద్ధత్వ ముచే ఒకచోట సమావేశాయోగముండుటవలన. ఉపాధివలన కూడా

కాదు. ఎందువలనగా ఏకరూపమగు వస్తూపాధివలన అన్యరూపము కూడాలేదు. స్వచ్ఛ స్ఫటిక ఉపాధియోగములన అస్వచ్ఛము కాదు. అచటస్వచ్ఛతా ప్రతీతికిభ్రాంతిమాత్రత్వమువలన. అందువలన"అన్య తరస్మిన్గ్రాహ్యః శబ్దమస్పర్శమ్" అను శ్రుతులందు నిర్విశేషతచేఉప దిశ్యనమామగుట వలన నిర్విశేషతయేగ్రహింపదగినదని చెప్పబడిన సూత్రవ్యాఖ్యానము అయుక్తము. అంతటా అనే హేతువు యొక్క ఏకదోషోక్తిచే సాధ్యమునకు సర్వాత్మనానుక్తిచే ఉక్తరీత్యార్థవర్ణన మందు సూత్రమునకు న్యూనతాప్రసంగము. ఉపాధివలన కూడా పరునకు ఉభయలింగములేదను ఏతావన్మాత్రమునకు సూత్రమునకు లాభమున్నప్పటికీ అన్యతర పరిగ్రహము నందు నిర్విశేషత్వమే గ్రహింపదగినదను సూత్రముచే లాభముండుటవలన. అధ్యాహార ముచే అలాభము అన్నట్లయినచో సవిశేషమే గ్రహింపదగినదను అధ్యాహారము ఎందుకుండ కూడదు "సర్వత్రహి" అను నిర్విశేషత్వ శ్రుతికి హేతువుచే పొందబడిన తద్విరోధ ప్రసంగమువలన చెప్పబడిన ప్రకారముఅధ్యాహారప్రసంగముయుక్తము:కాదు. అన్యోన్యాశ్రయము యుక్తముకాదు. "సర్వత్రహి" అనుదాని యొక్క నిర్విశేష శ్రుతిపరత్వ నిర్విశేషమే సిద్ధియందు గ్రాహ్యమని సాధ్యాధ్యాహారసిద్ధి తత్సిద్ధియందు "సర్వత్రహి" అను దానికి నిర్విశేషశ్రుతి పరత్వసిద్ధి లేకపోయినచో "సర్వత్రహి" అను దానికి "సర్వత్రహి" అను సవిశేషశ్రుతి యందు బాధకాభావము. ఉత్తరసూత్రములందు నిర్విశేషతయొక్క ఉపపాదితత్వముచే దాని బలమువలన చెప్పబడ్డసాధ్యాధ్యాహారసిద్ధిచే అన్యోన్యాశ్రయముకూడా యుక్తమే. ఉత్తరసూత్రముల అనంతగుణవత్తా ప్రతిపాదకత వెంటనే చక్కగా నిరూపితమైనందువలన. కానివస్తుతఃఅనేకపూర్వాధికరణము

లందు బ్రహ్మకుశోకోత్తరగుణవత్తత యందే సూత్రకార తాత్పర్యావ ధారణవలన అట్టివిధమగు తాత్పర్యానుగుణ్యము చే సవిశేషమేపొంద దగినదను అధ్యాహారమే యుక్తము.కానినిర్విశేషమేపొందదగినదని కాదు. సూత్రకార తాత్పర్యమునకు విరుద్ధత్వముండుట వలన అట్లుకాదు.

అదిఎట్లనగాఅంతరాధికరణమునందు "సుఖవిశిష్టాభిధానాదేవచ" అను సూత్రమునందు బ్రహ్మకుసుఖవిశిష్టత్వము. "సర్వోపేతాచతద్ద ర్శనాత్" అను సూత్రమునందు బ్రహ్మకుసర్వశక్తిత్వాదివిశిష్టత్వము సూత్రితము వివక్షితగుణోపపత్తియును "సర్వధర్మోపపత్తేశ్చ" అను సూత్రములందు పరమాత్మకు ఆయాధర్మవైశిష్ట్యము ఉపపన్నమే యని చెప్పబడినది. "ధృతేశ్చమహిమ్నోస్యాస్మిన్నుపలబ్ధేః" అనుచోటశాసనముచే జగద్విధరణమునకు మహిమరూపత్వము ఆపరమాత్మధర్మత్వము సూత్రీకరించడమయినది.ఈ విధముగా ఇత రాధికరణములందు బహుతర గుణవైశిష్ట్య ప్రతిపాదనము చూడదగి నది. ఈ అధికరణములందు ఉపాసనార్థము అపరమార్థములైన గుణములే సూత్రకారులచే బోధింపబడినవని చెప్పుటంశక్యము కాదు. మానాభావముండుటవలన ఈఉభయలింగాధికరణమునందు బ్రహ్మకు నిర్విశేషత్వముసిద్ధాంతితమైనందునఅచటిఅపరమార్థధర్మములేఉపాస నార్థము ఉపదేశింపబడినవని నిశ్చయింపబడుచున్నదని అన్యో న్యాశ్రయగ్రస్తము. ఇచటనిర్విశేషత్వ సిద్ధాంతిత సిద్ధియందుపూర్వా ధికరణములలో చెప్పబడ్డ బ్రహ్మధర్మములకు అపరమార్థత్వసిద్ధిః ఆసిద్ధియందలి ఈ అధికరణము నందు నిర్విశేషత్వము సిద్ధాంతిత్వ సిద్ధియని తెలియుచున్నది. మరియు సత్యసంకల్పత్వాదులకు దోష

త్వము వలన నిషేధమా? లేకగుణత్వము వలననా? అన్న చోదోషత్వము వలన కాదని తెలియుచున్నది. సత్యసంకల్పాదులకు దోషతచే అప్రసిద్ధియేకాని గుణత్వము వలన కూడా కాదు. దోషత్వముచే లోకప్రసిద్ధములగు ధర్మములను బ్రహ్మయందు నిషేధించి గుణత్వముచే ప్రసిద్ధములగు ధర్మములను మహా సంరంభముచే తెలుపుచున్నాడనే దీనికి అత్యంతము అశ్రద్ధేయత్వము ండటవలన ఎందువలననగా సూత్రకారుడు సుప్రసిద్ధములయినవైషమ్యనైర్ఘృణ్యము లనుబ్రహ్మ యందు నిషేధించు చున్నాడు. వైషమ్యనైర్ఘృణ్యము సాపేక్షత్వము వలన నిషేధించుటలేదు. "సర్వోపేతాచ తద్దర్శనాత్" అనికల్యాణగుణములను ఇచ్చుచున్నాడు. పరాదేవత అందరిచే సర్వశక్తిత్వసంకల్పత్వాదిభిర్లోక విలక్షణ గుణములచే కూడుకొని యుక్తమై యున్నది. దాని దర్శనమువలన."పరాస్యశక్తిర్వివిధైవశ్రూయత"అన శ్రుతులచే అవిధముగాప్రదర్శించినందువలనఅనిసూత్రార్థముఅందువలనఈ సూత్రమునందు ఉభయలింగ పదమునకుసగుణత్వనిర్గుణత్వ ఉభయలింగపరత్వమునాశ్రయించిఅతనికినిషేధ్యసమర్పకత్వప్రకల్పనము అన్యతరగ్రాహ్యమునందునిర్గుణత్వమే గ్రాహ్యమను సూత్రకారులచే అప్రయుక్తమగుపదమునుఅధ్యాహారము చేసుకొనిగుణనిషేధప్రకల్పనము అయుక్తమే.అందువలనఏ ప్రకారము బ్రహ్మకుజగత్కారణత్వప్రయుక్త దోషనిరాకరణప్రకరణమునందు వైషమ్యనైర్ఘృణ్య దోషమునాశంకించి నిరాకృతము చేయుబడినదో అదేవిధముగా ఇచట కూడా జీవాత్మకు జాగ్రదాద్యవస్థలందు పరమాత్మకు ఆయా అవస్థల వలన శరీరావస్థాన దోషమునాశంకించి నిరాకరింపబడుచున్నదన్నదే యుక్తమయినది. అందువలన సూత్రమున "నస్థానతోఽపి పరస్యేత

నన్తరం దోషః” అను పదము నధ్యాహారముచేసుకొని స్థానము వలన కూడా పరునకు దోషములేదు అని చివరి ప్రతిజ్ఞాపరునకు. ఉభయలింగ మును “సర్వత్రహి” అను హేతుపరముగనే వ్యాఖ్యానింపదగినది. కేవలము చెప్పబడిన హేతువులచే చెప్పబడిన సూత్రము చెప్పబడిన విధముగా వ్యాఖ్యాసించకూడదు. “ప్రకృతైతావత్వంహి ప్రతిషేధతి తతోబ్రవీతి చ భూయ”అనుఉత్తరసూత్రముచేసమముగాఅవిరోధసిద్ధి యందును ఉక్తసూత్రము ఉక్తరీతిగా వాఖ్యానింపదగినది. అచటనే “అథాతఆదేశోనేతినేతి” అనే పూర్వవాక్యమునందు బ్రహ్మకు మూర్తా మూర్తాత్మక రూపద్వయాభిధానముచే ఏ ఇయత్త ప్రకృతమైనదో అదియే ప్రతిషిద్ధమగుచున్నది. బ్రహ్మకురూపవత్వమనిచెప్పబడలేదు ఈ పరిహారము “నస్థానతోపి” అనువాక్యముచే ఒక వేళరూపనిషేధము చేసినప్పటికి అది ఒకచోట శ్రుతులందు బ్రహ్మకు రూపనిషేధోక్తి మరొకచోట వాటియందు తన్నిషేధాభావోక్తియను విరోధముదురుద్ధర మగును. ఈ ప్రకారము “ప్రకృతైతావత్వమ్” అను సూత్రము నందలి “నేతి నేతి” అను నిషేధమునకు పూర్వవాక్య విహిత వ్యతిరిక్త విషయిత నాశ్రయించి విధినిషేధములకు ప్రామాణ్యమునాపాదించు సూత్రకారునిచే ఎచట విధినిషేధములకు విరోధమో అచట విషయవ్యవ స్థచే రెండింటికి ప్రామాణ్యమును ఆపాదించవచ్చునుఒకదానికప్రామా ణ్యమును మరొకదానికి అప్రామాణ్యమును ఆశ్రయణీయమని చూపించలేదు.

అట్లే బ్రహ్మాధికరణమునందు “బ్రాహ్మేణ జైమినిరుపన్యాసా దిభ్యః” అను సూత్రముచే ముక్తోపహత పాప్మత్వాది సత్యసంకల్ప

త్యాంత గుణాష్టక విశిష్టాత్మగా ఆవిర్భవించుచున్నాడు. ప్రజాపతి విద్యయందు ఆత్మకు అపహతపాప్మత్వాది గుణాష్టకశ్రవణము చేతద్విశిష్టమే ఆత్మయొక్క స్వరూపావగమము వలన జైమిని మతమును చెప్పి "చితితన్మాత్రేణతదాత్మకత్వాదిత్యౌడులోమిః" అను అనంతర సూత్రముచేఅతడే ప్రకారము సైంధవఘనోఽనన్తరోఽబాహ్యఃకృత్స్నో రసఘన ఏవ ఏవం వాఽరే అయమాత్మానన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ విజ్ఞాన ఘనఏవ" అనుశ్రుతియందు విజ్ఞానఘనమే అను అవధారణచే జ్ఞానమాత్రమే ఆత్మయొక్క స్వరసము అను అవగమమువలన చైతన్యమాత్ర స్వరూపముచే ఆవిర్భవించుచున్నదను ఔడులోమి మతమును తెలిసి "ఏవమప్యుపన్యాసాత్పూర్వ భావాదవిరోధం బాదరాయణః" అనుసూత్రముచే ఆత్మయొక్కజ్ఞానస్వరూపమునకువలె గుణాష్టక వైశిష్ట్యమునకు కూడా శ్రుతిప్రతిపన్నతచే రెండింటికికూడా తుల్యప్రమాణకత్వముచే ఒకదానిచే ఇతరబాధకు అయుక్తమగుటవలన రెండింటికే ఆత్మయొక్క స్వరూపము ఉభయరూపముచే ఆవిర్భవించుచున్నదను స్వసిద్ధాంతము చెప్పబడినది. దీనిచేకూడారెండింటి ప్రమాణములకు విరోధమునందు అవిరుద్ధ అర్థాంతరాశ్రయముచే రెండిటికీప్రామాణ్యము సంపాదింపదగినది ఒకదానికే ప్రామాణ్యమని చెప్పబడలేదు. అందువలన విధినిషేధములకు ఎచట విరోధముండునో అచట విషయభేదముచే ప్రామాణ్యోపపాదనకే సూత్రకారుని అసమ్మతిచే ప్రకృతమునందు "సర్వగంధస్సర్వరసః తథాఽరసం అగంధవచ్చయత్, యస్సర్వజ్ఞస్సర్వవిత్ నిర్గుణం నిరంజనం" అనెడి విధినిషేధములకు విషయవ్యవస్థతకు ప్రామాణ్యమే ఉపపాదనీయము. ఒకదానిచేమరియొక దానికి బాధయుండకూడదు

రెండింటికి విషయభేదముచే అవిరోధము సంభవించుటలేదు. "అరస మగంధవత్" అను నిషేధమునకు ప్రాకృతరసగంధాది విషయము. "సర్వగంధ సర్వరస" అనునాటికిఅప్రాకృతరసగంధాదులుఅప్రాకృ తమునకు రసగంధాదుల అప్రామాణికతలేదు. పర్యంక విద్యయందు "తం బ్రహ్మగంధః ప్రవిశతి బ్రహ్మరసః ప్రవిశతి" అను వాక్య ముచే పరజ్యోతిఉపసంపన్నముకాగా బ్రహ్మగంధరసాదిశ్రవణముచే తత్సిద్ధికి నిర్గుణమనుదానియొక్క నిషేధమునకు హేయగుణావిషయ ములు, గుణవిధాయినులకు కల్యాణగుణములని తెలియుచున్నది. ఈ ప్రకారము సూత్రకార సమ్మతిమార్గమునసర్వశ్రుతికిని ప్రామాణ్య నిర్వాహ సంభవమునందు రూపరసగంధగుణాదుల విధాయకశ్రుతు లకు ఉపాసనార్థమారోపింపబడిన రూపాదివిషయత్వకల్పనచే సార్థ క్యోపపాదనము సూత్రకారాభిప్రాయ విరుద్ధమే.

దీనిచే "అరూపవదేవహి తత్ప్రధానత్వాత్" ప్రకాశవచ్చావై యర్థ్యాత్" "ఆహచతన్మాత్రమ్" "దర్శయతిచాథో అపిస్మర్యత" అను సూత్రచతుష్టయమునకుపరకీయార్థవర్ణనము చెప్పబడినది. సూత్రా క్షరానను గుణత్వమువలన అనుపపన్నమువలన. అదివెట్లన అరూప మునకువలె రూపాదిరహితమే బ్రహ్మఅప్రధానత్వమువలన. అస్థూల మనణుమొదలగువాటికినిష్ప్రపంచబ్రహ్మత్మత్వప్రధానత్వమువలన విరోధమున్నప్పటికితత్ప్రధానఅన్యతత్ప్రధానములకుబలీయమైనటతి హ్యరూపవత్వమునకే తత్ప్రధానత్వము అనిదీనికి అర్థము వర్ణిత మయినది. ఇచట బ్రహ్మకునిరూపత్వ వివక్షయందు అరూపమేతత్ప్ర ధానత్వమువలనగాని "ఇవ" వాచ్యము అరూపత్వమువలెకాదు. మతవ్ యొక్క అవ్యర్థత్వమువలన "యస్సర్వజ్ఞస్సర్వవిత్" మొదలగుగుణ

శ్రుతులేక అతత్పరత్వ అసిద్ధము. సర్వజ్ఞత్వాదులకు "తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నంచ జాయత" అనుసమనంతర వాక్యము చే చెప్పబోవు వివిధ విచిత్ర సృష్ట్యుపయోగితచే. అచటి తాత్పర్యాభావము చెప్పుటకు అశక్యమగుటవలన. ఏ ప్రకారము వ్యాపకునకు కూడా సూర్యప్రకాశోంగుల్యాది ఉపాధి సంబంధము వలన ఆట్టిబుజువక్రాదిభావము పొందు చున్నదో అదేవిధముగా బ్రహ్మకూడా ఆయా ఉపాధిసంబంధము వలన ఆయా ఆకారతను పొందుచున్నదానివలె తద్విషయములగు ఆకారశ్రుతులు తదుపదేశమును ఉపాసనార్థమైయున్నది. అందువలన వాటికి అవైయర్థ్యమని "ప్రకాశవచ్చావైయర్థ్యాత్" అను సూత్రము నకు అర్థము వర్ణించబడినది. ఇచట ప్రకాశమునకు అవైయర్థ్యము నందు దృష్టాంతతచే అన్వయసూత్రవాక్యము వలనస్వరసత ప్రతీయు మానమగుచున్నది. కాని ఇతరులచే ఔపాధికాకారయోగమునందు దృష్టాంతతచే యోజనయుండుటవలన స్వరససిద్ధార్థపరిత్యాగము అధ్యాహారము వాక్యభేద కల్పనము అనేదోషములు స్పష్టములు. సర్వజ్ఞత్వాదులు ఉపాసనార్థము అసిద్ధములు. తత్ప్రకరణమునందలి ఉపాసనాశ్రవణమువలన ఉపాసనార్థమై ఆఉపదేశము ఉండనిమ్ము గాక. అంతమాత్రముచేతనే పారమార్థ్యసిద్ధియెట్లు? ఉపాసనార్థములకు అపరమార్థత అనే నియమములేదు. అట్లయినప్పటికి ఆత్మనే ఉపాసించుడు అను ఉపాస్యత ఉపదిష్టమైన అత్మైకత్వముయొక్క పారమార్థ్యప్రసంగమువలన, అపరమార్థోపాధికృతత్వ అపరమార్థత వాటికని చెప్పడం యుక్తముకాదు. స్వాభావికము జ్ఞానక్రియులు నిస్వాభావికత్వోపదిష్టములకు వాటియొక్క ఉపాధితృతత్వ అసిద్ధి. అతడు ఈ జగతికి నిత్యముగా ఈశ్వరుడు. ఈశ్వరుడుతప్ప వేరొక హేతువులేదు.

ఈశనాయ అను పరమాత్మయొక్క ఈశనమునకు నిరుపాధికత్వ శ్రవణమువలనసర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాదికములేకుండా ఈశనాసంభవముచే ఈశనముయెడల అవశ్యాపేక్షితములగు సర్వజ్ఞత్వాదుల నిరుపాధికత్వమునకు దానివలననేసిద్ధి.ఈ ప్రకారం సూత్రస్వరస సిద్ధార్థమును వదలి సూత్రకారాప్రయుక్త వాక్యభేదాపాదక పదాధ్యాహారముచే నిరుపాధికమువలన ప్రతిప్రమితములగు సర్వజ్ఞత్వాదులకు అపరమార్థోపాధికృతత్వముచే అపపార్థత్వం సూత్రకారులచే చెప్పబడినదను వర్ణనం ప్రమాణ శరణము లచే విశ్వసనీయముకాదు. అతడే ప్రకారము సైంధవఘనమను శ్రుతిప్రతన్యమాత్రము నిర్విశేషమగు బ్రహ్మయని చెప్పబడియున్నాడని తన్మాత్రము అనే సూత్రార్థము వర్ణితము. ఆపరమాత్మయు "ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాద విరోధం బాదరాయణః" అనుసూత్రమునందు "సఃయథా సైంధవఘనః" అను శ్రుతియందు విజ్ఞానఘనమే అను అవధారణము నందుకూడా "అప హతపాప్మ"అను శ్రుతులందుఅపహతపాప్మత్వాదుల అభిధానము వలన అతడుకూడా ఉంటున్నాడని చెప్పెడి సూత్రకారుని చేతనే బదులు చెప్పబడినది. "దర్శయతి చాథోఅపిస్మర్యత" అనుసూత్రము కూడా "అథాత అదేశోనేతి నేతి"మొదలగు శ్రుతియు "నసత్తన్నాస్మదుచ్యత" మొదలగుస్మృతియు పరరూప ప్రతిషేధముచేతనేబ్రహ్మను చూపించుచున్నది. అందువలని నిర్విశేషము బ్రహ్మయనివ్యాఖ్యానించబడినది. పరరూప ప్రతిషేధముచే బ్రహ్మప్రతిపాదనమునకు పరగత రూపాది విరహాభిప్రాయకత యొక్క ఉపపన్నతచే తావన్మాత్రమునకు నిర్విశేషత్వ సాధకత్వాసంభవమువలన అదికూడా అనుపపన్నము. అందువలననే ఉపమాసూర్యకాదివలె ఈ పరమాత్మ చైత

న్యరూపమగు నిర్విశేషము. అందువలననే ఉపాధినిమిత్తమును అపారమార్థికమగు విశేషవత్వమును పొంది జలసూర్యకాదులవలె అను ఉపమానము ఇవ్వబడుచున్న మోక్ష శాస్త్రములందు "ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్, యథాహ్యయం జ్యోతిరాత్మా వివస్వానపో భిన్నా బహుధైకోనుగచ్ఛన్ ఉపాధినా క్రియతే భేదరూపో దేవః క్షేత్రేష్వేవమజోఽయమాత్మా" మొదలగునవి. కాని నీటివలె అనుగ్రహణము వలన తథాత్వము లేదు. మూర్తమగు సూర్యునివలన నీరు విప్రకృష్టముగా గ్రహింపబడుచున్నది. కాని బ్రహ్మమూర్తము కాదు. దేహాది ఉపాధియును కాదు. అందువలన బ్రహ్మకు తథాత్వము లేదు. జలప్రతిబింబిత సూర్యాది తుల్యత్వము కూడా లేదని సూత్రార్థము.

తాత్పర్యము :- సూర్యాదుల మూర్తమునకు స్వస్మాద్విప్రకృష్ట జలమునందు ప్రతిబింబోదయము యుక్తము. కాని అమూర్తము సర్వవ్యాపియునగు బ్రహ్మకు దేహాద్యుపాధియందు ప్రతిఫలనము అయుక్తము. అచటనున్న వానికి అచట ప్రతిఫలనా యోగమున్నది. అందువలన బ్రహ్మకు జలసూర్య దృష్టాంతతుల్యత్వము లేదను ఈ శంకను తొలగించుచున్నాడు. "వృద్ధిహ్రాస భాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవమితి," ఉపాద్యంతర్భావము వలన వృద్ధిహ్రాస భాక్త్వము. ఇచట దృష్టాంత దార్ష్టాంతికముల సారూప్యము వివక్షితము. ఈ విధముగా ఉభయసామంజస్యము వలన దృష్టాంత దార్ష్టాంతిక సామంజస్యము వలన అవిరోధము అని సూత్రార్థము.
తాత్పర్యము :- దృష్టాంత దార్ష్టాంతికములకు అన్ని విధముల సారూప్యము ఒకప్పుడును సంభవించుట లేదు. అందువలన వివక్షిత

మైకయత్కించిదంశమే వాటికిసారూప్యముచెప్పదగినది. ప్రకృతము నందును ఏప్రకారము జలప్రతిబింబిత సూర్యుడు జలగత వృద్ధి హ్రాసాదులను సేవించుచున్నట్లు అగుపించుచున్నాడో, అదేవిధముగా బ్రహ్మకూడా దేహాద్యుపాధ్యంతర్గతమగు తద్గత వృద్ధిహ్రాసాదులను సేవించునట్లుగా ఉంటున్నాడు. ఈ ప్రకారము వృద్ధిహ్రాసాదిభాక్త్వ మాత్రమువే సారూప్యవివక్షితత్వ బ్రహ్మకుజలసూర్యతుల్యత్వ మొప్పుచున్నది. "ఏవేత్యతఏవ" మొదలగు సూత్రత్రయమ్మునకు అర్థము వర్ణితమైనది. అదియును అయుక్తము. జలసూర్యాది దృష్టాంతముచే ఏ ప్రకారము జలగత దోషములచే సూర్యుడు అంటుకొనుట లేడోఅదే విధముగా బ్రహ్మకూడా పృథివ్యాదితత్తత్ స్థానగత దోషములచే స్పృశ్యింపబడకున్నాడు అను ఏతావన్మాత్ర లాభమునందును ఉపాధి నిమిత్త పారమార్థిక విశేషవత్త్వవలన స్వతః నిర్విశేషత యొక్క అలాబమువలన సూర్యునకు జలాద్యసంబంధముచే తద్గతదోషాసంస్పర్శ మునకూడా బ్రహ్మకు పృథివ్యాది తత్తత్స్థానస్థితత్వమువలన తత్తద్దోషాసంస్పర్శము అనుఆశంకోదయముచే "తస్యా అవశ్యనిరసనీయతయా అంబునద గ్రహణాత్" అను సూత్రద్వయమునకు అట్టిశంక తత్పరిహార పరత్వమునకే ఉచితత్వముండుటవలన. ఈ ప్రకారము ఉపాధిగత దోషసంస్పర్శమునందుదేశసంన్నికర్షమునకువలెలేపార్థక్త్వ రూపస్వభావ సంన్నికర్షమునకుకూడా అపేక్షితతద్విరహముచే బ్రహ్మ దోషస్పర్శలేదనురీతిచే "నిరుక్త శంకాపరిహా రౌపయికతయావృద్ధి హ్రాసభాక్త్వమ్" అను సూత్రమునందు "ఉభయసామంజస్యాత్" అను ఉభయపదమునకు సూర్యాకాశరూపతాదృశదృష్టాంతద్వయ పరతకు ఉచితత్వముండుటవలన. ఈ ప్రకారము ఉదాహృతసూత్ర

ములకు పరోక్తార్థానుపపన్నతచే ప్రాగుక్తార్థపరతకే అవశ్యము ఆశ్ర యణీయత ఉండుటవలన "భేదాదితిచేన్న ప్రత్యేకమత ద్వచనాత్ అపిచైవమేకే" అను సూత్రములకు కూడా పూర్వాపరానుగుణ్యముచే పూర్వోక్త అర్థమే గ్రాహ్యముగాని పరోక్తముగాదు. ఈ ప్రకారము ఉభయలింగాధికరణము నందు భేదశ్రుతులకు ఉపాసనార్థత్వముచే పరమార్థ విషయత్వము వ్యవస్థాపితత్వము అసిద్ధమని సిద్ధించినది.

ఆరంభణాధికరణమందు బ్రహ్మవ్యతిరిక్తకృత్స్నమిథ్యాత్వ వ్యవస్థాపితత్వము అసిద్ధము. అచటనే కార్యకారణములకు అభేదము నందు కార్యోత్పాదనార్థం కార్యవ్యాపారవైయర్థ్య ప్రసంగమువలన కారణభిన్నమే కార్యమని పూర్వపక్షము ప్రాప్తించగా "తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః" అను సూత్రముచేసిద్ధాంతము చెప్పబడినది. ఇచట కార్యస్యఅనుపదమును అధ్యాహారముగా తెచ్చుకోవలయును. అన్యముకానిది అనన్యము దాని వలన అనన్యము తదనన్యముదాని యొక్క భావము తతన్యత్వము తదభిన్నత్వము అని అర్థము. ఆరంభణశబ్దము మొదలుగా కలిగిన వేవోఅవి ఆరంభణశబ్దాదులు. వాటివలన అని అర్థము. అందువలన ఆరంభణశబ్దాదివాక్యములవలన కార్యజగత్తుకు కారణభూత బ్రహ్మభిన్నత్వము అవగతమగుచున్నదని సూత్రార్థము. చాందోగ్యము నందలి సద్విద్యా ప్రకరణము నందు "వాచారంభణం వికారోనామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అని పఠింపబడుచున్నది. ఇచట "మృత్పిండేన" అను పూర్వవాక్యము అనుషజ్యమానమగుచున్నది. వాచా అనుచోట వాక్అనుపదము అజ హల్లక్షణముచేత వ్యవహారావ్యవహార ఉభయార్థకము. వాచాఅనునది హేత్వర్థమున తృతీయావిభక్తి. హేతుత్వాధ్యయనముచే నివసించు

చున్నాడు అనుదానికివలె ప్రయోజనత్వముచేనున్నది. ఆరంభణము అనుచోట "శరీరస్యమధ్యాత్" అనువాటికివలె "రల" అనుఅక్షరములకు అభేదము. ఆలంభమే ఇచటస్పర్శము అందువలన ఆరంభణము స్పృశ్యమానమని అర్థము. వికారః = కంబుగ్రీవాదుల అవస్థ. నామధేయము అనుదాని అనంతరము సముచ్చేతవ్యవస్తుద్వయోక్తిచే సముచ్చయార్థమునకు అశబ్దార్థసిద్ధి. అందువలన మృత్పిండముచే వ్యాహార వ్యవహారోభయ పదార్థము ఘటత్వాద్యాకారము ఘటము అను సంజ్ఞయుస్పర్శింపబడుచున్నదని వాక్యార్థము.

తాత్పర్యము :- మృత్ద్రవ్యమే తనయొక్క కంబుగ్రీవాది ఆకారయోగము లేకుండా జలాహరణాది వ్యాపారౌపయిత్వముయొక్క సంభవముచే తదర్థము అట్టి ఆకారబాహ్యమగుచున్నది. అందువలన ఘటము మొదలగు సంజ్ఞాంతరమును పొందుచున్నది. దీనిచే ఘట మృత్పిండాదుల అభేదమునందు ఘటోత్పాదనార్థకారక వ్యాపారపైయర్థ్యమను సంజ్ఞాభేదమువలన ఆరెండింటికి అభేదము లేదనుశంకా ద్వయము సమాహితము. అయినప్పటికి వాటియొక్కఅబేదమునందు మానమేమి? అను ఆశంకను ఉపశమింపచేయుటకై "మృత్తికేత్యేవ సత్యమ్" అనిచెప్పబడినది. ఇచట మృణ్మయమని పూర్వవాక్యము వలన అనుషజ్యమగుచున్నది. మణ్మయమ్ = మృద్వికాభూతమగు ఘటశరావాదులు. మృత్తికేత్యేవ = మృద్ద్రవ్యమనునదే సత్యమని ప్రమితమని అర్థము. ఈ ఘటము మట్టిదను ప్రత్యభిజ్ఞా ప్రత్యక్షముచే మృద్ఘటముల అభేదగ్రహణవలన అలాంటి ప్రత్యక్షమే అచట ప్రమాణమనిభావము. అట్టిఈ ప్రకారమైన వాచారంభణ వికారము

మొదలైన దర్శితశ్రుతిచే కార్యకారణముల ఘటమృత్పిండములకు అభేదోపాదాన ప్రకృతి యందు కార్యకారణముల జగద్బ్రహ్మలకు కూడా అభేదసిద్ధియని సూత్రాశయము. ఒకవేళ మృద్వికారభూత మైన ఘటమునకు మృదభిన్నత్వము సంభవించుచున్ననూ ప్రకృతమున బ్రహ్మకు అపరిణామితచే జగత్తుయొక్క వికృతిత్వాసంభవముచేవాటికి కార్యకరణభావతన్నిబంధనమగు అభేదము సంభవదు తర్కం కాదు. అయినప్పటికీఏప్రకారము శరీరగతములగు బాల్యత్వయువత్వములకు శరీరముద్వారా శరీరికిఅన్వయము నాశ్రయించిబాలుడై నాడు యువకుడై నాడుఅనేవ్యవహారబలమువలనశరీరికి కూడా కార్యకారణభావమో అదే ప్రకారముగా ప్రకృతము నందు కూడా జగన్నిష్టత్వములగు వీటికి ఏకత్వ బహుత్వావస్థలకు వాటిద్వారా తత్ శరీరకము నందు బ్రహ్మయందు అన్వయముచేతనే తన్నిబంధన బ్రహ్మకు కార్యకారణ భావాభేదము యుక్తమే. స్వాశ్రయాపృథక్సిద్ధి సంబంధముచే ఏకత్వావస్థా విశిష్టమగు బ్రహ్మకారణము. అసంబంధముచే బహుత్వా విశిష్టమగు అదేకార్యమని తెలియుచున్నది, అదేయిది. "సదేవసోమ్యే దమగ్ర ఆసీదేకమేవా ద్వితీయమ్। తదైక్షత బహుస్యాం ప్రజాయే యేతి" అను శ్రుతిచే తెలియుచున్నది. ఇదియే వాక్యము. ఈవాక్యము ఘటశరావాది సర్వము పూర్వాహ్ణమునందు ఒక మృత్పిండముగా నుండెడిదనే తుల్యత్వమును పొందుచున్నది. అందువలన జగత్కార ణావస్థ ప్రతిపాదన పూర్వక కార్యోత్పత్తి ప్రకారము అనునీవాక్య ముచే ప్రతిపాదింపబడుచున్నది అని స్పష్టసతగా తెలియుచున్నది. ఈ కనిపించెడి నానాకారమగు జగత్తు సృష్టికన్నాముందర ఒకఅద్వితీ యమగుత్పదార్థముగానేయుండెడిది. అది ఒక్కటియె అద్వితీయమగు

సత్పదార్థము. "బహుస్యామిత్యైక్షత" సంకల్పము చేసుకొనెనని నిరుక్త ప్రత్యర్థము. అందువలన ఇచట ఒకటియను జగత్తు యొక్క కారణావస్థ అనేకవిధముగా ఉండెడిదననే కార్యావస్థకూడా ప్రతిపాద్యమానమగుచున్నది. అచట ఏకత్వమనునది వియత్పవనదేవమనుష్యాది నామరూపశూన్యత్వము. అట్టివిధమైననామ రూపత్వమనునది బహుత్వము. "తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్. తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" అను సమాన ప్రకరణము నందలి వాక్యాంతరము వలన తెలియుచున్నది. ఏకపదస్థానమునందు అవ్యాకృతమని బహుపదస్థానమందు నామరూపములచే వ్యాక్రియమానమగుచున్నదని అచట పఠించుటవలన ఆఈజగన్నిష్ఠమగు అవస్థాద్వయము "తదైక్షతబహుస్యామ్" అనువాక్యముచేబహుభవన సంకల్పమునుఅట్టిమగువిధ సంకల్పానుగుణ సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాది విశిష్టచేతనవిశేషమునకే సంభవించుచున్నది. అచేతనమునకుకాదు. పరిమితజ్ఞానశక్త్యాదియుతుడగు జీవునకుకూడా కాదు అతడే చేతన విశేషుడు పరబ్రహ్మ. అతనికి "నిష్కలం "నిష్క్రియం శాంతం నిరవద్యంనిరంజనమ్" అను శ్రుతులచే నిరవయవత్వ నిర్వికారత్వ అవగమమువలన జగన్నిష్ఠములు బహుత్వైకత్వ రూపములునగు కార్యకారణావస్థలకు బ్రహ్మయందు సాక్షాత్తు అన్వయాసంభవ జగదాకారముచే మార్పునొందెడి ఒకానొక వస్తువుద్వారానే తదన్వయము అంగీకరణీయము. ద్వారద్వారిణుల సంబంధముకూడా "యఃపృథివ్యాం తిష్ఠన్" అను అంతర్యామి బ్రాహ్మణముచే శరీరాత్మభావరూపము ఉపదిష్టమయినది. అందువలనఆ సంబంధముచే బహుత్వరూప కార్యావస్థావిశిష్టమగు అదేకార్యమని "సదేవసోమ్యేదమగ్రఆసీత్" అను శ్రుతివాక్యముచేతనే అవగమ్య

మానమగుటచే కార్యకారణములగు జగద్బ్రహ్మలకు అనన్యత్వము యుక్తమే. అట్టిదినినిపొందిసూత్రమునందుఆదిపదముపొందదగినది. ఈ ప్రకారము ఆరంభణాధికరణమునందు కార్యకారణములకు జగద్బ్రహ్మలకు అభేదమే వ్యవస్థాపితముగాని బ్రహ్మవ్యతిరిక్తమిథ్యాత్వముకాదు.

ఆపరమకారణమువలన బ్రహ్మకు అనన్యత్వము పరమార్థముగావ్యతిరేక భావమై కార్యమునకు శబ్దాదులవలన అవగతమగు చున్నదని సూత్రార్థము. తాత్పర్యము చాందోగ్యమునందలి సద్విద్యాప్రకరణమునందు ఒక విజ్ఞానముచేసర్వవిజ్ఞానతను ప్రతిజ్ఞ చేసి అచట దృష్టాంతాపేక్షయందు "యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాద్వాచారంభణం వికారోనామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అని చెప్పబడినది. వికారః=ఘటశరావాదులు వాచారంభణము = వాక్కుచే కేవలమారంభింపబడినదిఘటశరావములు ఉదంచనమునుఅనిచెప్పబడినది వస్తుతఃవికారమనగా ఏదియును లేదు. నామధేయ సూత్రమగు నిది అబద్ధము. మృత్తికయన్నదేసత్యమనిశ్రుత్యర్థము. ఘటశరావాది వికారములకు మిథ్యాత్వముండుట వలన మృత్తికకు ఒక్కదానికే సత్యత్వముండుటవలన ఘటశరావాదులకు మట్టియేతత్వమని, మట్టివలన జ్ఞాతమగు ఘటశరావాదులమొత్తం తత్వతః జ్ఞాతమగుచున్నదని "యథాసోమ్యైకేనమృత్పిండేన" అని శ్రుతి యొక్క అభిప్రాయము. చెప్పబడిన దృష్టాంతమునందు బ్రహ్మజ్ఞానముచే జగత్తువలన తెలియబడు ఉపపాదన వలన దార్ష్టాంతికమునందు బ్రహ్మమొక్కటియేసత్యమని తద్భిన్నమైనదంతయుమిథ్య

యని తెలియుచున్నది. అందువలనే బ్రహ్మయే జగత్తుయొక్క తత్వము జ్ఞాతమగుచున్నదను అర్థలాభము వలన బ్రహ్మవ్యతిరేకముచే పరమార్థతః జగత్తుయొక్క అభావము అవగతమగుచున్నదని వ్యాఖ్యానము, అది లెక్కింపదగినదికాదు. ఉక్త శ్రుతి సూత్రములచే ఉక్తార్థమునకు అలాభము అదియెట్లనగా వాచారంభణమను శ్రుతియందు వాచారంభణమను శ్రుతియందు వాక్కుచే ఆరంభింపబడుచున్నదను ఈ అర్థమునకు లాభమున్నప్పటికీ మిథ్యాత్వ లాభము లేదు ఆపదము నకు ఆ అర్థమునందే వ్యుత్పత్తి విరహము. వాచా అను పదానంతరము కేవలముఅని ఆరంభణము అని కలదు. వస్తుతః వికారమునగా ఏది యును లేదని యుఅధ్యాహారముచే మిథ్యాత్వలాభోపపాదనయందు స్వాచ్ఛంద్యతచే అధ్యాహారదోషముచే స్పష్టము. తత్పదాధ్యాహారము లేకుండా వాక్యమునకు అపూర్ణతలేదు. దానిచే అధ్యాహారావశ్యకత ఉండవచ్చును. అధ్యాహారము లేకుండగనే వాక్యార్థమునకు ముందే చక్కగా ఉపపాదితమైనది. ఈ ప్రకారము వాచారంభణము అను దానికి మిథాత్వార్థకత్వము నందు నామన్వయమనుదానికిపునరుక్తతా దోష ప్రసంగము. దానికి కూడా తదర్థకత్వమునకే అంగీకృతత్వము ఈ ప్రకారము వికార మిథ్యాత్వమునకు మృత్తికామాత్ర సత్యత్వము నకునువివక్షితత్వమునందు మట్టియేసత్యము అను వక్తృవ్యతచేమట్టియే సత్యము అనుచోట "ఇతి" పదమునకు వైయర్థ్యముకూడా. అందు వలన ఇచట మిథ్యాత్వవివక్షయే సువచము.

మరియు "యథాసోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" అనుఏకవిజ్ఞానముచే అంతయును తెలిసికొన్నందున

నిదర్శనముగా చెప్పబడిన ఏకమృత్పిండజ్ఞానముచే సర్వమృణ్మయ త్వము తెలిసియున్నందున దాని ఉపపాదనకొఱకు వాచారంభణము అను ఈ వాక్యారంభము సర్వసమ్మతము. అందువలన తదుపపాద కార్థ ప్రతిపాదకత్వమగు వాక్యము అందరిచేత అంగీకరింపదగి నది. తదుపపాదకార్థం ఘటశరావాదుల మిథ్యాత్వమా? లేక వాటి యొక్క మృత్పిండమునకు ఏకద్రవ్యత్వమనెడి ఇది వివేచనీయ మా? అచటఘటశరావాదుల మృత్పిండమునకు ఏకద్రవ్యత్వమేతదుప పాదకమని ప్రకృత్యధికరణమునందు అవగమ్యమగుటలేదు.

అదిఎట్లనగాభగవంతుడగు సూత్రకారునిచే "ప్రకృతిశ్చ ప్రతి జ్ఞదృష్టాంతానుపరోధాత్" అను సూత్రమునందు "యేనా శ్రుతం శ్రుతం భవతి" అను ఏక విజ్ఞానముచే సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞ "యదా సోమ్యైకేన మృత్పిండేన" అచటదృష్టాంతము అను ఈ రెండుశ్రుత్యు క్తములచే బ్రహ్మకు ఉపాదానత్వము అవగతమగుచున్నదని పలికి మరల కూడా "తదేవోపాదానత్వం సోఽకామయత బహుస్యాం ప్రజా యేయ" అని ఆరంభించి "సచ్చత్యచ్చాభవత్" అను వాక్యముచే బ్రహ్మయే జగద్రూపత్వముచే పరిణామ శ్రవణమునకూడా సిద్ధించు చున్నదని పరిణామమువలన అను తదధికరణ సూత్రాంతరముచే చెప్పబడినది. ఇచట ప్రతిజ్ఞాదృష్టాంతములచే అవగమ్యమానమగు ఉపాదానత్వమునకు పరిణామశ్రవణమువలన కూడా అవగమ్యమాన త్వోక్తిచే పరిణామి ఉత్పాదనత్వమే దృష్టాంతావగత ఉపాదానత్వ మని స్ఫుటముగా తెలియుచున్నది. అందువలన ఘటములయెడల మృత్పిండమునకు పరిణామి ఉపాదానత్వమేయను సిద్ధికిమృత్పిండ జ్ఞానముచే ఘటాదులకు ఏకద్రవ్యత్వమేయని అదే వాచారంభణమను

ప్రత్యర్థమని వికారమిథ్యాత్వము కాదని తెలియుచున్నది. మరియు మృత్పిండజ్ఞానముచే ఘటాదులకు జ్ఞాతతచే మిథ్యాత్వోపపాదకతా సంభవము కాదని తెలియుచున్నది.శుక్తిజ్ఞానముచే తదధ్యస్తమైనరజతజ్ఞాతతకు అదర్శనమున్నది.శుక్తిరజతాధ్యాసస్థలమునందు.శుక్త్యతిరిక్తమునకు రజతము యొక్క అభావముచే శుక్తియే రజతమునకు తత్వమని శుక్తిని తెలుసుకున్నట్లయితే రజతత్వము తెలియుననియు శ్రుత్యర్థము అని అన్నట్లయినచో అదియుక్తము కాదు.పరమార్థశుక్తికి అపరమార్థ రజతత్వరూపమునకు అయోగమున్నది. శ్రుతియందు తత్వపదాధ్యాహార ప్రసంగమువలన. వికారమిథ్యాత్వమునకు వాచారంభణ శ్రుత్యర్థత్వమునందు మట్టియన్నదేసత్యమను వాక్యార్థమునకు అసంగతి యున్నది. బ్రహ్మకార్యమునకు మిథ్యాత్వము నందుఘటాదులకువలె మట్టికికూడా బ్రహ్మకార్యత్వా విశేషముచేమిథ్యాత్వమునకు ఆవశ్యకతకు సత్యత్వాయోగముండుటవలన. వ్యావహారిక సత్యతా వివక్షణయందు దాని మట్టియొక్క ఘటాది సాధారణ్యముచే మట్టియే సత్యము అను అవధారణాసంగతి. ఈ ప్రకారము దార్ష్టాంతికము నందలి బ్రహ్మకార్యమునకు జగత్తుయొక్క మిథాత్వమునకు వివక్షితమందు "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేయ" అనుస్వాత్మయొక్క బహుభవన సంకల్పపూర్వకముగా "తత్తేజోఅసృజత" అను వాక్యముచే బ్రహ్మయొక్క తేజః ప్రభృతిసృష్ట్యుక్త్యసంగతి వస్తుతఃతేజః ప్రభృతి సృష్టికి అభావముదృష్టియన్నచో అట్టియెడల ఆర్జవముచే "తత్తేజోఅపశ్యత్" అని చెప్పదగినది.తత్త్వోపదేశమునకై ప్రవృత్తమయిన శ్రుతిచే ఆవిధముగా చెప్పక "తత్తేజోఅసృజత" అను అభిధానము వలన పరమార్థ సృష్టియే వివక్షితమయినదని నిశ్చయింప

బడుచున్నది. ఈ విధముగా దృష్టాంత దార్ష్టాంత వాక్యపర్యాలోచనచే బ్రహ్మవ్యతిరిక్తమునకుపరమార్థతఃఅభావము అను శ్రుతివాక్యము లభించడం లేదనిసిద్ధించినది. ఈ ప్రకారము సూత్రాక్షరములచే గూడా ఉక్తార్థలాభము లేదు. తదనన్యత్వం అనుచోట దానికంటెవేరైనది. తదన్యత్ తస్యభావః = దానిభావము తద్దనన్యత్వము అని విగ్రహవాక్యము. అచట "అన్యశబ్దభిన్నము" అను అర్థమున వ్యుత్పన్నతచే"వృక్షాదనన్యాశింశుప" అనుదానియందు ఏప్రకారము కారణవాచితచ్ఛబ్ద ఘటితమువలన దానికంటె అనన్యమైన కార్యము అను వాక్యమువలన కార్యమునందు కారణాభిన్నత్వమునకు బోధనము సంభవించుచున్నదేకానికారణవ్యతిరేకముచే పరమార్థతఃకార్యమునకు అభావముకాదని అర్థము. ఆనంతరము "రజ్జోరనన్యస్సర్పః" అను వాక్యమునందు సర్పమిధ్యాత్వ బోధనకువలె ప్రకృతమున కూడా కార్యమిథాత్వబోధము సంభవదుక్తికమే యన్నచో అట్లుకాదు.అచట అనన్యపదారోపితము నందలి లాక్షణికతచే సర్పమిధ్యాత్వబోధము ప్రకృతము నందలి అనన్యపదమునకు ముఖ్యార్థ పరిగ్రహము నందు బాధకాదర్శనముచే లక్షణయొక్క అన్యాయ్యతచే మిధ్యాత్వలాభసంభవములేదు.

మరియు బ్రహ్మవివర్తవాదమునకు సూత్రకారాభిప్రాయవిరుద్ధత్వమునకు కూడా చెప్పబడినరీతిచే సూత్రార్థవర్ణనము అయుక్తము. అదిఎట్లన ప్రకృత్యధికరణమునందు పరిణామమువలన అను సూత్రముచే బ్రహ్మకు జగదాకారముచే పరిణామము అనిచెప్పబడినదేకాని వివర్తముకాదు. అందువలన వివర్తవాదముసూత్రకారాభిప్రాయము

కాదని స్ఫుటముగా తెలియుచున్నది. ఈవిధముగా ప్రయోజనత్వాధికరణమునందు బ్రహ్మయొక్క జగత్సృష్టియందు ఎవనికిని ప్రయోజనముయొక్క అసంభవము వలన ప్రయోజనము లేకుండా సృష్టి అసంభవమని బ్రహ్మకుజగత్స్రష్టృత్వము యుక్తముగాలేదని "న ప్రయోజవత్వాత్" అను సూత్రము చే ఆక్షేపించి "లోకవత్తు లీలాకైవల్యమ్" అను సూత్రముచే కేవలలీలయే బ్రహ్మయొక్క జగత్సృష్టియందు ప్రయోజనమను పరిహారవర్ణనవలనకూడా వివర్తవాదము సూత్రకారునిచే అనభిమతమని నిశ్చయింపబడుచున్నది. జగత్తుకు బ్రహ్మయందు అధ్యస్తత సూత్రకారుని అభిమతమయినచో అధ్యాసమునకు నిష్ప్రయోజనత్వము దోషముకాదు. ఇద్దరు చంద్రులుఅలాతచక్రము గంధర్వనగరము మొదలగు అధ్యాసస్థలము నందు ప్రయోజనము లేకుండగనే అధ్యాసదర్శనము అనునదిపరిహరించవలయును కాని అట్లు పరిహరించలేదు. మరియును లీలయే సృష్టికి ప్రయోజనము అనునదిపరిహృతమయినది.జగత్సృష్టికి తదధ్యాస రూపత్వమునందు ఉక్తపరిహారము ఘటింపబడుట లేదు భ్రాంతియొక్క లీలా ప్రయోజనము అను ఉక్తికికూడా అయుక్తత్వమున్నది.ఈవిధముగా అచటచే "వైషమ్యనైర్ఘృణ్యేవ సాపేక్షత్వాత్" అనుసూత్రముచేబ్రహ్మయొక్క జగత్స్రష్టృత్వ సృష్టియందు వైషమ్య దర్శనముచే విషమసృష్టికరణముచే అతనికి పక్షపాతము నిర్దయత్వము అను దోషద్వయము ప్రసజ్యమగునుకదాఅని ఆశంకచేసి విషమసృష్టియొక్క సృజ్యమానఆయాజంతువులపుణ్యపాపరూపకర్మ నిబంధనత్వమువలన ఉక్తదోషద్వయ ప్రసంగమనుపరిహారకథనము వలనకూడావివర్తవాదమునకు సూత్రకారునిఅనభిమతత్వమునిర్ణయింపబడుచున్నది. సృష్టి

యొక్క అభ్యాసరూపత్వ స్వప్నమునందును కొందరు సుఖసంప న్నులు కొందరు దుఃఖితులగు అనేక ప్రాణులుగను స్వప్నదృశ్యము లకువలెఆయా ప్రకారముగా భ్రమించెడి బ్రహ్మకుకూడా వైషమ్యనైర్ఘృ ణ్య ప్రసంగ విరహముచే తద్దోషశంకాపరిహారముల యొక్క అయోగ మువలన ఏదైతే సూత్రకారకృత ప్రయోజనవత్త్వాధికరణమునందు వైషమ్యనైర్ఘృణ్యశంకను తత్పరిహారమగు సృష్టియొక్క తాత్త్విక త్వమును పొందిపరమార్థతః సృష్టియొక్క మాయికత్వమే అభిమత మన్నచో అది అట్లుకాదు. సృష్టియొక్క అపరమార్థత్వమే సూత్ర కారాభిమతము అనుచోటఅనన్యథా సిద్ధిజ్ఞాపక సూత్రానుప లంభముచే వైషమ్యాది శంకాపరిహారముల అంగీకారవాదత్వోక్తికిఅశ్రద్ధేయత్వ ముండుట వలన, ఇట్టి వివర్తవాదనమునకు సూత్రకారాభిప్రాయ విరు ద్ధత్వము వలన తదన్యత్వము అనుసూత్రమునకుప్రపంచ మిథ్యాత్వ పరత్వ వర్ణనము అయుక్తమని సిద్ధించినది. మరియు "నాభావ ఉపలబ్ధేః" "వైధర్మ్యాచ్చనస్వప్నాదివ" అనుసూత్రములచేబాహ్యార్థ నామసత్వమును నిరాకరించి తత్సత్యతకు సూత్రము యొక్క ప్రపంచమిథ్యాత్వపరత్వవర్ణనముఅప్రామాణికమేఅనిచెప్పుచున్నాడు

అదిఎట్లనగా విజ్ఞానమేతత్వము. తద్వ్యతిరిక్తమగుఅబాహ్యార్థము ఏదియునులేదు. కాని బాహ్యార్థాభావమునందు నీల పీతాది జ్ఞానము లకు నిర్విషయత్వము ఉండవచ్చునని శంకించరాదు. జ్ఞానములకే నీల పీతాది ఆకారత్వము. ఎందువలననగా నీలజ్ఞానము పీతజ్ఞానము స్తంభజ్ఞానము కుంభజ్ఞానము అనురూపజ్ఞానమునకు విషయ విశేషా సాధారణ్యము జ్ఞానగతం విశేషాంతరమః చే ఒప్పుటలేదు. అందువలన

జ్ఞానమునకు విషయసారూప్య అవశ్యాభ్యుపగమ గంతవ్యమునందు అవశ్యాభ్యుపగంతవ్య జ్ఞానాకారముచేతనేసర్వవ్యవహారోపపత్తియందు బాహ్యార్థ కల్పన వ్యర్థము. మరియు ఏ ప్రకారము స్వప్నాదిప్రత్యయములులేకుండా బాహ్యార్థము సంభవించున్నవో అదే ప్రకారముగా జాగరిత ప్రత్యయములు లేకుండాబాహ్యార్థములగుటకుతగియున్నవి. అందువలన బాహ్యార్థములు లేవుఅనెడియోగాచార పూర్వపక్షమునందు "నాభావ ఉపలబ్ధేః" అని సిద్ధాంతముచెప్పబడినది. బాహ్యార్థములకు అభావము చెప్పడం శక్యముకాదు వాటియొక్క ఉపలభ్యత్వమానము వలననే అని సూత్రార్థము. తాత్పర్యము :- ఉపలభ్యమానత్వమువలననే జ్ఞానమునకుసద్భావమని అంగీకరింపబడుచున్నది. అందువలన జ్ఞానమునకు వలె ఘటాదులకు కూడా ఉపలభ్యమానతావశిష్టతచే అతనికిని సద్భావము అవశ్యము అంగీకరింపదగినది. లేనిచో అజ్ఞానమునకు అపలాపప్రసంగము. ఉపలబ్ధి వ్యతిరేకముచేజ్ఞానము యొక్క సద్భావము నందు ప్రమాణము లేదు ఉపలబ్ధియును నేను ఘటమునుతెలుకొనుచున్నానుఅనురూపముగలది అచట ఘటాదికర్మతచేఅహమర్థకర్తృకతచేఉపలభ్యమానముగుజ్ఞానము నందు ఆఉపలబ్ధిచేత జ్ఞానమునకు పరమైన సద్భావవర్ణనము ఉపలబ్ధి విరుద్ధము. జ్ఞానమునకు ఆయా అర్థాసాధారణ్యమును ఆయా అర్థ సంబంధ నిబంధనముమేకాని తత్సారూప్య నిబంధనములేదనితెలియుచున్నది.

చెప్పబడిన దాని ప్రకారము స్వప్న సంబంధమయిన జాగరిత ప్రత్యయముకూడా విషయశూన్యమే అగుటకు తగియున్నదనిఅచట

సమాధానము చెప్పబడినది. వైధర్మ్యమువలన స్వప్నాదులకు వలె కాదనియుజాగ్రత్ప్రత్యయము.స్వప్న సంబంధమయిన ప్రత్యయము నకువలె విషయ శూన్యమగుటకు తగియున్నదికదు. జాగ్రత్ప్రత్యయమునకు స్వప్న సంబంధమయిన ప్రత్యయవైధర్మ్యము వలన తద్విసదృశత్వమువలన అనియు సూత్రార్థము. తాత్పర్యము ;-

స్వప్న దృష్ట్యా ఏదేశమునందు ఏకాలమునందు ఏ అర్థముస్వప్నము నందు కనబడుచున్నదో ప్రబుద్ధమగు దానిచేఆదేశమునందు అకాలము నందు తదభావము గ్రహింపబడుచున్నది అందువలన బాధితార్థకత్వమువలన స్వప్నమునకు విషయశూన్యత్వము.కాని జాగ్రత్ప్రత్యయమునందు ఇలాంటిబాధకన్పించుటలేదు. అందువలనస్వప్న విసదృశత్వము వలన జాగ్రత్ప్రత్యయమునకు విషయ శూన్యత చెప్పడం యుక్తం కాదు. ఈ సూత్రమునకు ఇట్టి అభిప్రాయమే ఇతరులచే వర్ణింపబడినది. ఇట్లనియే తదీయభాష్యము కూడా నిర్ధారించుచున్నది.స్వప్నాది ప్రత్యయములవలెజాగరిత ప్రత్యయములు కూడా బాహ్యార్థములేకుండా ఉండజాలవు. ప్రత్యయత్వావిశేషము వలన అని ఏదైతే చెప్పబడినదో అచట ఈ ప్రకారము పలికియున్నాడు. “వైధర్మ్యాచ్చనస్వప్నాదివత్” స్వప్నాదులకుజాగరిత ప్రత్యయములు అగుటకు అర్హములు కావు. ఎందువలన అన్నచో వైధర్మ్యమననేమి?అనగాబాధ.మేల్కొన్నవాడినిస్వప్నమునలభించిన వస్తువు బాధించుచున్నది. మిథ్యయే స్వప్నమున నాచేపొందబడిన మహాజన సమాగమము. మహాజన సమాగమము లేనేలేదు.నిద్రకంటె తక్కువగా నామనస్సు ఉండెను దానివలన ఈభ్రాంతిగలిగినది.ఈ విధముగా మాయాదులందును యథాతథమగు బాధ యుండును. జాగరితోపలబ్ధమగు స్తంభాదులు ఒకానొక అవస్థనందును ఈ ప్రకా

రముబాధింపబడుటలేదు. అచట ఈ విధముగాచెప్పడం శక్యముకాదు. మిథ్యాజాగరితోపలబ్ధి ఉపలబ్ధిత్వము వలన స్వప్నోపలబ్ధికివలె వాటి యొక్క అంతరము స్వయముగా అనుభవమగుచున్నది. స్వానుభవాలాపము ప్రాజ్ఞమానులచేచేయుటకు యుక్తముకాదు. అందువలన విజ్ఞానవ్యతిరిక్తము.బాహ్యార్థాబాధితము తెలుసుకోదగినది అనితెలుయుచున్నది. ఈ ప్రకారము ఈ సూత్రమునందు జాగ్రద్దశయందలి ఉపలబ్ధ బాహ్యార్థములకుఅబాధితత్వరూపము స్వప్నసంబంధమయిన పదార్థముల వైలక్షణ్యమునుసూచించు భగవంతుడగుసూత్రకారునిచే బాహ్యార్థముల మిథ్యాత్వ వ్యాపక బాధ్యత్వ నిరాకరణముచే మిథ్యాత్వము నిరాకృతమయినది. పూర్వసూత్రమునందు అసత్వమును నిరాకరించి సత్యత్వమే వ్యవస్థాపితము చేయబడినది. అందువలన సూత్రకారుల ప్రపంచ మిథ్యాత్వాభిప్రాయ కల్పనము చెప్పబడ్డ సూత్రద్వయ విరుద్ధమే. ఈ విధముగా ఉభయలింగాధికరణమునందు బ్రహ్మనిర్విశేషత్వమునకు అరంభణాధికరణము నందు బ్రహ్మవ్యతిరిక్త మిథ్యాత్వమునకు వ్యవస్థాపితత్వము యొక్క అసిద్ధతచే భేదశ్రుతులకు ఉపాసనార్థతచే అభేదశ్రుతులకు స్వరూపోపదేశపరతకును ఎచటకూడా సిద్ధాంతతత్వాసిద్ధికి అపరమార్థవిషయాభేదశ్రుతులు కాని అభేదశ్రుతులు పరమార్థవిషయములు అనునిట్టివైషమ్యమునకు సూత్రకారాభిప్రేతత్వ కల్పనాసంభవముచే భేదాభేదములరెండింటికినికూడా శ్రుతిసిద్ధత్వా విశిష్టమునకూడా జీవబ్రహ్మలకు అభేదమే పొందదగినది అనుచోట "నియామకాభావేనాత్మతూ పగవచ్ఛన్తిగ్రాహయన్తిచ"అను సూత్రముచేఅట్టివిధమగు సిద్ధాంతము యొక్కఅసంగతి ప్రసంగముదుర్వారమే. అందువలన తత్సూత్రమునకు ముందుచెప్ప

బడినదియే సూత్రకారాభిమత అర్థమని అచట కూడా జీవబ్రహ్మల స్వరూపైక్యమునకు సిద్ధాంతిత్వసిద్ధిలేదు. అందువలన ఈ శాస్త్రము నందు "జీవేశ్వరయోస్స్వరూపైక్యపరస్య కస్యాప్యనన్యథాసిద్ధస్య సూత్రస్యాను పలంభేనాధికం తు భేద నిర్దేశాత్" అనుసూత్రమునందు ఆరెండింటికి కల్పితభేదము ప్రతిపాదికపబడుచున్నది అనుచోటగమక లేశాభావమువలన పైపెచ్చు వాటి యొక్క స్వాభావికభేదమే ప్రతి పాదింపబడుచున్నది. అనుచోట ముందుచూపబడిన అనన్యథాసిద్ధ బహుతర హేతూపలంబమువలన వాటికి స్వాభావికభేదమే అచట సూత్రకారులచే సూత్రీకరించడమైనదని అకామముచే కూడాస్వీక రింపదగినది. అందువలన అచట "తత్త్వమసి" అను శ్రుతివలన జీవే శ్వరుల స్వరూపైక్యపరతను నిరాకరించు సూత్రకారునిచే "అవిభాగేన దృష్టత్వాత్" అను సూత్రమునందు ఆశ్రుతివలన వాటియొక్కస్వరూ పైక్య పరత్వాభిధానా యోగముచే ఆసూత్రమునకు పరోక్తార్థము అనుపాదేయమే.

ఇది ఇచట గమనింపదగినది. తదేకపారార్థ్య తదేకపారతంత్ర్య పర్యవసిత బ్రహ్మపృథక్సిద్ధ విశేషణతచే స్వాత్మానుభవము ఇచట సూత్రకారులచే ప్రతిపాదింపబడుచున్నది. స్వాత్మయాథాత్మ్య సాక్షా త్కారనిబంధన స్వాత్మానుభవ విశేషమునకు సూత్రణము చేయుట వలన, స్వాత్మయాథాత్మ్యమునకువాసుదేవాఖ్య పరబ్రహ్మైకపారార్థ్య పారతంత్ర్యరూపత్వముండుటవలన "పతిం విశ్వస్యాత్మేశ్వరమ్" య ఆత్మానమంతరోయమయతి" అను శ్రుతులవలన ప్రత్యగాత్మ స్వరూ పమే శేషభూతము తదేకపరతంత్రమును అని తెలియుచున్నది.

విశ్వస్యపతిమ్=శేషుని అని యేదాని యర్థము. పతిశబ్దము నకు శేషియందు రూఢత్వముండుటవలన. ఈ ప్రకారము ఇట్టి స్వాత్మయాథాత్మ్యసాక్షాత్కార మూలకమగు ఈవిభాగముచే అనుభవము తదేకపారార్థ్యముచే దేకపారతంత్ర్యముచే స్వాత్మానుభవ రూపమే పర్యవసానమగుచున్నది. ముక్తిదశయందు ఇట్టి స్వాత్మానుభవప్రదర్శనమును ముక్తులకందరికీ వ్యాపారానిరూపాధికి స్వామిభూత పరమాత్మప్రీత్యేక ప్రయోజనోద్దేశ ప్రవర్త్యమానతచే తత్పరిచర్యారూపమని జ్ఞాపనము చేయుటకు. ఎవడును స్వాత్మకు పరశేషత్వైకస్వరూపతను సాక్షాత్కారము చేసుకొనుచు స్వార్థోద్దేశముచే ఎచటను ప్రవర్తించుటలేదు. అందువలనస్వాత్మలకుపరమాత్మ శేషత్వైకస్వరూపతను సాక్షాత్కారము చేసుకొనెడి ముక్తులందరి వ్యాపారము పరమాత్మప్రీత్యుద్దేశముచేతనే యని తెలుసుకొనుటను సాధ్యమే. దీనిచేముక్తవ్యాపారము సర్వము భగవత్పరిచర్యారూపము అని జ్ఞాపకముచేయబడుచున్నది. "స ఏకధా భవతి త్రిధా భవతి. స యది పితృలోకకామో భవతి సంకల్పాదేవాస్య పితరస్సముత్తిష్ఠంతి యత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణస్స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" అను వాటియందు ఆమ్నాతము లైనవాటికి ఉత్తర సూత్రములందు నిరూపయిష్యమాణములకు శరీర పరిగ్రహ పితృలోకాదికామనా సర్వలోక కామచారాది ముక్తవ్యాపారములకుసాంసారిక వ్యాపారసజాతీయములకు సాంసారిక ఫలత్వాశంక నిరాకృతమయినది. పుణ్యాపుణ్యరూప కర్మఫల భోగార్థములకే అట్టివ్యాపారములకు సాంసారిక ఫలత్వముండుటవలన. ముక్తవ్యాపారములకు పరంజ్యోతిరుపసంపత్తిచే కర్మబంధనివృత్తిరూప స్వరూపావిర్భావానంతరము సాక్షాత్కృత

పరమాత్మకు శరీరాత్మ భావరూపమగు తాదాత్మ్యమే నిబంధనమేశ్రుతి అభిప్రేతము. అందువలననే శ్రుత్యభిప్రాయవిదుడగు భగవంతుడగు సూత్రకారునిచే శరీరాత్మ భావమువలననే జీవునకు బ్రహ్మకు సామానాధికరణ్యనిర్దేశమని "అవస్థితేరితి కాశకృత్స్నః" అని సూత్రీకరించబడియున్నది. అవస్థితే = జీవాత్మయందలి అంతరాత్మచే పరమాత్ముని యొక్క అవస్థానముచే జీవాత్మ పరమాత్మవాచిశబ్దములకు సామానాధికరణ్యమని సూత్రార్థము.

తాత్పర్యము :- "య ఆత్మనితిష్ఠన్" అను శ్రుతులందు పరమాత్మకు జీవాత్మయందలి అంతరాత్మచే అవస్థాన శ్రవణముచే జీవాత్మకు పరమాత్మశరీరత్వమువలనశరీరవాచి శబ్దములకుశరీరిపర్యంతవాచకత వలనచరాచరవ్యపాశ్రియస్తుస్తాత్తద్వ్యపదేశోభాక్తస్తద్భావభావిత్వాత్ అను సూత్రముచే సమర్థయిష్యమాణతచేజీవవాచి శబ్దములకుతచ్ఛరీరక పరమాత్మ పర్యన్తవాచకత్వము వలన జీవాత్మ పరమాత్మ వాచి శబ్దములకు ఏకార్థవృత్తిత్వరూప సామానాధికరణ్యోపపత్తియనితెలియుచున్నది. ఒకవేళ ఇది కాశకృత్స్నమతమని సూత్రమున చెప్పబడినప్పటికి అదే సూత్రకారుని మతమని తెలియుచున్నది. చెప్పబడిన సామానాధికరణ ఉపపాదనకై ప్రవృత్తములైన వాటిలో "ప్రతిజ్ఞాసిద్ధేర్లింగమాశ్మరథ్యః ఉత్క్రమిష్యత ఏవం భావాదిత్యౌడులోమిః. అవస్థితేరితి కాశకృత్స్నః" అని సూత్రీకరించిన పక్షములలో పూర్వపూర్వోపమర్థముచే ఉత్తరానుత్థానచతుర్థపక్షముయొక్క ఉపన్యాసము వలన చివరిదైన కాశకృత్స్నమతమే సూత్రకారాభిమతమని నిశ్చయించబడినది. అది శరీరాత్మభావ నిబంధనమగు సామాన్యాధి

కరణ్యము పరమాత్మకు బ్రహ్మాదుల ఎడల అంతరము ఘటిరమట లేదని అతనికి వాటిఎడల ఆత్మత్వ విధానమునకై ప్రవృత్తమయిన "తద్విశ్వముప జీవతిపతింవిశ్వస్యాత్మేశ్వరమ్" అనుపూర్వవాక్యసందర్భము అని తెలియుచున్నది. ఆత్మత్వం అనునది నియమముచే ధారకత్వమునందు నియంతృత్వమునందును ఉన్నట్టి శేషిత్వము. అచట "తద్విశ్వముపజీవలి" అను వాక్యముచే కృత్స్నధారకత్వము చెప్పబడుచున్నది. "యత్కించిజ్జగత్యస్మిన్" అను వాక్యముచేత నియంతృత్వము. అచట చెప్పబడువ్యాప్తికి నియమార్థత్వము. "పతిం విశ్వశ్చ" అను వాక్యముచే బ్రహ్మాదులయొక్క అచిత్సంసృష్టచేతన శేషిత్వము "ఆత్మేశ్వరమ్"అనువాక్యముచే ముక్తాత్మశేషిత్వమువిధింప బడుచున్నది. పతిశబ్దమునకువలె ఈశ్వర శబ్దమునకు కూడా శేషివాచకతవలన "స్వామీత్వీశ్వరః పతిరీశితే" అని అనుశాసన సిద్ధత్వము. ఒకవేళ "ఆత్మేశ్వరమ్" అనువాక్యముచే అనీశ్వరత్వ విధికూడా ప్రతీయమానమగుచున్నది అయినప్పటికి తత్పరత్వాంగీకారమునందు అపేక్షితవిధాన అనపేక్షితవిధానములకు ప్రసంగము. "సోక్షరః పరమస్వరాట్" అనుచెప్పబోవు సామానాధికరణ్యోపపాదకతచే ముక్తాత్మశేషిత్వవిధానమును అపేక్షితము కాని అనీశ్వరత్వము "అనేనసర్వగతత్వమాయా శబ్దాదిభ్యః"అను సూత్రోక్తన్యాయముచే "యచ్చకించి జ్జగత్యస్మిన్దృశ్యతే శ్రూయతేపివా। అంతర్బహిశ్చతత్సర్వంవ్యాప్య నారాయణస్థిత"॥ అను ప్రాకఃటికన్యాయ వాక్యాంతరముచే సిద్ధత్వము వలనఅనపేక్షి విధానము. ఆయామశబ్దాదులకు వ్యాప్తివాచిశబ్దాదులకు అవగమ్యమానము ఈ బ్రహ్మచే సర్వగతత్వము సర్వమునకు వ్యాప్తత్వము ఈ బ్రహ్మవలన ఉత్కృష్టమగు తత్త్వములేదని తెలియజేయు

చమసవద్ది సూత్రార్థము.

తాత్పర్యము :- "యచ్చకించిజ్జగత్సర్వమ్" అను వాక్యముచేత జగత్తుకంతటికిని నియంతృత్వముచేత పరమాత్మవ్యాప్తి ప్రతిపాదింపబడుచున్నది. దీనిచే అంతటను నియంతృత్వవ్యాప్తి వచనముచే ప్రకృతపరమాత్మకంటె ఉత్కృష్ట తత్త్వములేదనియు తెలియుచున్నది. పైదానికంటెను ఉత్కృష్టతత్త్వాంతర సత్త్వము నలేదను తన్నియంతృత్వాభావముచే అంతటా నియంతృత్వముచే వ్యాప్త్యయోగమున్నది. ఈ ప్రకారముగా అనేకములచేతనే ఈశ్వరాంతరరాహిత్యరూప అనీశ్వరత్వసిద్ధికి ఆత్మేశ్వరమను చోట తద్విధానాపేక్షలేదు. ఆత్మేశ్వరమనుదానికి ప్రకృతమగు ఈశ్వరునికి ఈశ్వరాంతర నిషేధమే ఉండనిమ్ముగాక అయినప్పటికి "సోऽక్షరః పరమస్స్వరాట్" అనువాక్యమునకు సామానాధికరణ్యోపపాదనకై పరమాత్మకు ముక్తాత్మ ఎడల ప్రాప్యత్వముయొక్క ఆత్మకు విధేయతచే తత్సిద్ధికొరకు అతనియెడల శేషత్వమునకు కూడా ప్రాకరణికవాక్యముచేత విధేయమున్నది. అందువలన "పతిం విశ్వస్య" అను వాక్యమే అసంకోచముచే ముక్తుని ఎడల కూడ శేషిత్వవిధాయకమును అంగీకరింపతగినది. ఈ ప్రకారము అతడు స్వరాట్ అగుచున్నాడను శ్రుతి విరోధము కూడ శంకింపకూడదు. "సోऽక్షరః పరమస్స్వరాట్" అను వాక్యమునందు స్వరాట్ అను పదముచేత "స స్వరాడ్భవతి" అను శ్రుత్యుక్తమే ప్రత్యభిజ్ఞాపనచేసి అతని యెడలకూడా పరమాత్మకు ఆత్మోక్తిచే అతనియొక్క స్వతంత్ర సిద్ధివలన "సస్వరాట్భవతి" అనువాక్యమునందు స్వరాట్ అనుపదమునకు అన్యథానేయత్వముండుట వలన. అందువలన స్వరాట్ అను

షాదముచే సంసారదశ యందు అనువృత్తమగు కర్మవశ్యత్వం ముక్తి దశయందే నిషేధింపబడుచున్నదన్నదే అంగీకరణీయము. ఉదహృత ప్రమహాభారతాది వచనమునందలి స్వతంత్రశబ్దమునకు ఈ అర్థమేఅను దానియందు విరోధమేమియులేదు. "అతఏవచానన్యాధిపతిః" అను సూత్రమునందు అనధిపతియనిఃఅనభిధాయానన్యాధిపతియను చెప్ప బడుచున్న సూత్రకారునికూడా పరమాత్మకంటె అన్యాధిపతిముక్తునకు లేడనే ఈ అర్థమునందేతాత్పర్యము గమ్యమానమగు చున్నది.ఏదైతే చెప్పబడ్డఈశ్వరపారతంత్ర్యాభ్యుపగమమందుముక్తునకుసత్యసంకల్పత్వభంగప్రసంగమన్నచో అదికానే కాదు. ఈశ్వరపారతంత్ర్యమున కూడాముక్తునకు ఈశ్వరునిచే తదిచ్ఛాప్రతిఘాతమునకుఎప్పుడైనను అకరణమంచే అతనికి సత్యసంకల్పత్వ ఉపపత్తియున్నది. ముక్తుని యొక్క పారతంత్ర్యము సత్యసంకల్పత్వము అనురెండింటికి కూడా ప్రమాణ ప్రతిపన్నత్వమునందుచెప్పబడినవిధముగనే సత్యసంకల్ప త్వము ఉండుటవలనే పారతంత్రశేషవృత్త్యలకు లోకమునందు దుఃఖ హేతుత్వదర్శనమువలన తన్మాత్రత్వమందు ముక్తికి అపురుషార్థత్వ ప్రసంగమని ఏదైతే చెప్పబడినచో అదియునుకాదు. కర్మాధీనము లగు పారతంత్ర్య శేషవృత్తులకే దుఃఖ హేతుత్వముచే స్వరూపాను బంధినులగు ఆరెండింటికి దుఃఖహేతుత్వాయోగముండుట వలన.ఆత్మా భిమానాను గుణ్యముచేతనే పురుషార్థము వ్యవతిష్ఠమానమగుచున్నది. అదిఎట్లనగా దేహాత్మాభిమానులకు పశుమనుష్యాదులకు వేరువేరుభోగ్య మును భావించుచున్నారు. భగవచ్ఛేషత్వమే తనయొక్క స్వాభావిక రూపమును సాక్షాత్కృతవస్తువు నిరుపాధిక స్వశేషిభూత భగవచ్ఛేష వృత్తియే భోగ్యతమమను తడియున్నదేకాని స్వాతంత్ర్యము కాదు

ఎందుకనగా దానికి స్వరూప విరుద్ధత్వముండుటవలన. ఎప్పుడైతే పరమాత్మ శేషత్వమే ఇతనిశరీరమున్నచో శేషివిషయమునందు కించిత్కారము లేకుండా శేషత్వసిద్ధిలేదు.అప్పుడు అతనియందు శేష వృత్తి లేకుండా ఎట్లస్వరూపలాభముండును. స్వరూపలోపకారియందు ఎట్లు రుచి ఉదయించును. అందువలన భగవంతునియందు పారతంత్ర్య శేషవృత్తులకు దుఃఖ హేతుత్వము లేదు. పై పెచ్చు నిరతిశయభోగ్యత యొక్క ఆనంద హేతువే ఉన్నది. మరియు శేషవృత్తినిరతిశయ ప్రియత్వమునందుఅతనిసంబంధులకు స్వాభావికశేషిత్వమొక్కటియే చాలుగదామరలఅతనియొక్కస్వరూపరూపగుణవిభూతులచేనిరతిశయ భోగ్యతాప్రకర్షమిశ్రిణమెందుకు? పైనచూపబడినసర్వప్రకారనిరతిశయ భోగ్యము బ్రహ్మయే అనితెలియుచున్నది."తదేతత్ప్రేయఃపుత్రాత్ప్రేయోవిత్తాత్ప్రేయో న్యస్మాత్సర్వస్మాత్ ఏషాస్య పరమాగతిరేషాస్య పరమాసంపత్ఏషోఽస్యపరమోలోకఃఏషోస్యపరమఆనందః ఏతస్యైవా నందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి. రసోవై సః. రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి.కం బ్రహ్మఖంబ్రహ్మయత్రనాన్యత్ప శ్యతినాన్యచ్ఛృణోతినాన్యద్విజానాతిసభూమా. తస్యయథాకప్యాంసం పుండరీకమేవాక్షిణీ. యత్తేకల్యాణతమం రూపం భారూపస్సత్యకామ స్సత్యసంకల్పః మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతిర్నా రాయణః"అనువాక్యములందుసరప్రకారనిరతిశయభోగ్యముబ్రహ్మమే. అందువలన నిరుపాధికశేషియందు సర్వప్రకారనిరతిశయ భోగ్య మగు పరమాత్మయందు శేషవృత్తిలాభమొక్కటియే పరమార్థమగు పురుషార్థము, ఎందువలననగా భగవంతునియందలిశేషవృత్తిలాభము నకు నిరతిశయానంద హేతుత్వమున్నది. అందువలననే ముక్తునకు

భగవంతునియందు శేషవృత్తిలాభముచే ఆనందసాగర నిమజ్జనము పరించడం యుక్తముగానేయున్నది.ముక్తునకుభగవదనుయాత్రాది శేషవృత్తిలాభముచే నిరతిశయానందము వినిపించుచునేయున్నది తైత్తిరీయోపనిషత్తుయందలి భృగువల్లిలో "స య ఏవం విత్।అస్మా ల్లోకాత్ప్రేత్య। ఏతమానందమయమాత్మానముప సంక్రమ్య। ఇమాన్ లోకాన్ కామాన్నీ కామరూప్యను సంచరన్। ఏతత్సామగాయన్నాస్తే హావు హావు హావు।అహమన్నమహమన్నమహమన్నమ్। అహమన్నాదో హమన్నాదోహమన్నాదః।అహగ్గ్ శ్లోకకృదహగ్గ్ శ్లోకకృత్అహగ్గ్ శ్లోకకృత్ అహమస్మి ప్రథమజా ఋతస్య.పూర్వందేవేభ్యో అమృతస్యనాభా ఇ।యో మా దదాతి స ఇదేవమావాః। అహమన్నమన్నమదంతమద్మి। అహం విశ్వం భువనమభ్యభవాం।సువర్ణజ్యోతీః"అనిచెప్పబడినది. అర్థము:- ఎవడైతే పూర్వోక్త ప్రకారముచే ఆనందమయమగు ఆత్మనుపాసించు చున్నాడో అతడు ఈలోకమునుపొంది ఇచట అవిద్వాంసుడు ఈలోక మును పొంది ఒకానొకడు వెళ్ళుచున్నాడను ప్రశ్నవాక్యమునందలి ఈలోకము అనునది అనుషజ్యమానమగుచున్నది. అందువలన ఈ లోకమునుండి ఈలోకమును పరమ వ్యోమమగు లోకమును సమస్త కామములతో పొందుచున్నాడు. "సోశ్నుతే సర్వాన్కామాన్ సహ" అనువాక్యమునందలి పూర్వోక్త పరమవ్యోమశబ్దితము అర్చిరాదిమార్గ మున భగవల్లోకమునకు వెళ్ళి అను అర్థముసిద్ధించినది. అనియమాధి కరణమునందు బ్రహ్మవిదులందరికిఅర్చిరాదిమార్గమే అని నిర్ణయమై నందువలన.' ఈ పూర్వోక్త మహామహిమ యుక్తమగుఆనందమయం అపరిచ్ఛేద్యానందగుణ విశిష్టమగు ఆత్మ అందరికిని ధారకము నియంతయు శేషియునగు పరమాత్మను సంక్రమించి అతని సాన్ని

ధ్యమును పొంది అని అర్థము. "కామాన్నీ కామాః సోశ్నుతే సర్వకామాన్" అనుమందుచెప్పబడిన కమనీయమగు కల్యాణగుణములు అదేవిధమగు అన్నమును నిరతిశయభోగ్యము అందున్నది కావున "కామాన్నీ" అనియువిగ్రహము. నిరతిశయభోగ్యభూతములనుభగవత్సంబంధములనుభవించుచూ కామరూపమగు కామరూపములు తదీయకల్యాణ గుణముల అనుభవజనిత నిరతిశయ ప్రీతికారిత ఆయా అవసరోచిత నైకవిధస్వామి పరిచరణోచితములు."స ఏకధాభవతి త్రిధా భవతీత్యాది శ్రుత్యంతరామ్నాతాని స్వేచ్ఛాసిద్ధాని దివ్యరూపాణి తద్వాన్ ఇమాన్ లోకన్। సోకామయత। బహుస్యాం ప్రజాయేయేతి। సతపో అతప్యత। సతపస్తప్త్వా। ఇదం సర్వమసృజతేతి స్వలీలార్థం భగవతా తయోక్తానన్యాంశ్చనిత్యసిద్ధాన్భగవద్విభూతానఖిలాన్‌లోకాన్ అనుసంచరన్ యేనయేన ధాతాగచ్ఛతి తేనతేన సహగచ్ఛతితద్యథా తరుణ వత్సావత్సం వత్సోవామాతరం ఛాయావాసత్వమనువ్రజేత్ తథేతి 'శ్రుత్యంతరోక్త ప్రక్రియయా భగవతి లీలారసవశేనతత్తల్లోకేషు సంచరతి తమనుసంచరన్ తదనుయాత్రాం కుర్వన్" ఇచటభగవదను ధావనమునందుప్రథమ దృష్టాంతముచేభగవంతునియందునిరతిశయ స్నేహము ద్వితీయ దృష్టాంతముచేతద్విశ్లేషాసహిష్ణుత్వం తృతీయ దృష్టాంతముచే "స్థితస్సితాముచ్ఛలితఃప్రయాతాం" అను ఉక్తరీతిచే త్పారతంత్ర్యమును తెలియుచున్నది. చెప్పబడునట్టిది సామములను గానముచేయుచునుండెను సర్వకాలము చెప్పబడునట్టి సామగానముచే సంతసించుచున్నాడని అర్థము. హావు హావు హావు అహో అహో। అత్యల్పుడయిన నాయందు ఏమి ఈ భగవంతుని ప్రసాదము. దేనిచే నిత్యసూరివలెనున్న ఇట్టి భగవంతుని యొక్క పరిపూర్ణాను

జపమును పొందుచున్నాను అని విస్మయము నొందుచున్నాడు. విస్మయమునకు అపరిమితత్వద్యోతనకై ప్లుతోక్తి. "అహమన్నమ్..." అను దానినిగురించి, భోగ్యభూతమగు అన్నమునునేను. పరమాత్మచేస్వభోగ్యార్థ పరిగ్రహముచే నేన దీనియొక్క భోగ్యభూతుడనయితిని అని తనయొక్క కృతార్థతను అనుసందానముచేయుచున్నాడు. ఇచట కూడా అహో అహో అని అనుషజ్యమగు ఉన్నది. ఈ విధముగా ఉత్తరానుషంగములలోను చూడదగినది. నేను అన్నాదుడను భగవద్రూపమగు ఈ అన్నమునకు నిరతిశయభోగ్య వస్తువుకు అహంకర్తాసంవృత్తమను అసంభావితార్థప్రాప్తిచే ఆనందసాగరమునందు మునుగుచున్నది. అహంకృత్ "తద్విప్రాసోవిపన్యవో జాగృవాం సస్సమింధత" అను ఉక్తరీతిచే నేను ఇతనియొక్క శ్లోకను అయిఉన్నాను అని ఆత్మను ధన్యముగా భావించుకొనుచున్నాను "అహమస్మి ప్రథమజాఋతస్య" ఆదరణీయ భగవంతునినుండి మొట్టమొదటగాజన్మించితిని అగ్రగణ్యుడనై యున్నాను అని అర్థము. పూర్వదేవేభ్యః ఎచ్చట పూర్వము సాధ్యులగు దేవతలున్నారో వారినుండి అని అర్థము. శ్రుత్యుక్తములయిన ఏదేవతలున్నారో ఆసూరులు అని అర్థము. వారికంటెముందు పూర్వుడనై యున్నాను. దివ్యసూరి పరిషత్తునందు ప్రథముడనునేనే అనిఅర్థము. అమృతమునకుఅమృతత్వమునకుఆశ్రయుడనునేనై యున్నాను. ఏ ఆచార్యుడు నన్ను భగవంతునికి సమర్పించుచున్నాడో ఆ ఆచార్యుడునన్ను చెప్పబడిన విధముగా రక్షించినాడు. చెప్పబడిన విధముగా పరిపూర్ణ బ్రహ్మానుభవమును పొందింపజేసి రక్షించినాడని అర్థము. "అహమన్నమన్నమదంతమాద్మి" అనితనకు పరమాత్మయందు భోగ్యభోక్తృత్వాభావముచే అవస్థానమును మరల

మరల అనుసంధించి తృప్తినొందుచున్నాడు. ఇచటనే స్తుత్యనుయాత్రాది భగవచ్ఛేష వృత్తిలాభముచే ముక్తునకు నిరతిశయానందానుభవముస్ఫుటము. అట్టి విధముగా భగవంతునియందు శేషవృత్తిలాభమునకు నిరతిశయానందహేతుతచే తన్మిశ్రముక్తికిపురుషార్థత్వశంకావకాశములేదు.

భగవంతునియందుశేషవృత్తిలాభమునకుపరమపురుషార్థత్వము ఉండనిమ్ము అన్నచో "జక్షత్క్రీడన్రమమాణ స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నయదిపితృలోకకామోభవతి" అను శ్రుత్యుక్తములకుస్త్రీలతో కూడిన ఆటలకు ఎట్లు భగవచ్ఛేష వృతరూపత యన్నచో సమాధానము చెప్పబడుచున్నది. ఏద్దైతే ఈ జక్షణక్రీడనాదివ్యాపారవిషయమున్నదో దానిని గూర్చి పఠింపబడుచున్నది. ఇది విషయభోగోపరూపముకాదు. కాని ఇది బ్రహ్మానుభవ పరివాహభూత వ్యాపారము. అదియుక్తమే. ముక్తుడు స్వరూపరూపగుణ విభవములచే నిరతిశయప్రియమగు పరంబ్రహ్మను పరిపూర్ణముగా అనుభవించుచు తదనుభవజనిత హర్షప్రకర్షముచే సంకల్పముచే సంకల్పమాత్రసిద్ధములచే శుద్ధసత్వమయములగు శరీరనర్తనాది సంభ్రమక్రీడను ఆడుచు సంకల్పమాత్రములచేజనించు బాంధవులతోకలసి సంకల్పమాత్రసిద్ధానౌపచారిక సాంస్పర్శికాభ్యవహారికాది భోగములను భగవంతునికి ఉపసంహరించుచూ భగవద్భుక్తోజ్ఝితమును భక్త్యతిశయముచే అభ్యవహరించుచున్న వేరొకటికూడా మనోరథానురూప సపర్య సర్వకాలము క్రీడించుచూ రమించుచున్నది. అచట ఈ శ్రుతిఇట్లు పలికియున్నది."స ఏకధాభవతి త్రిధాభవతి। స యదిపితృలోకకామోభవతి

స యద్యన్న పానకామోభవతి సయది స యదిగంధమాల్య కామోభవతి] స యది గీతవాదిత్రకామో భవతి] జక్షత్క్రీడన్రమమాణ స్త్రీభిర్వా యానైర్వా జాతిభిర్వేత్యాదికా" అని. అందువలన ముక్తవ్యాపారములన్నియు భగవదనుభవజనిత ప్రీతి పరివాహభూతములగు తత్పరిచర్యావిశేషములే యని తెలియుచున్నది. అవిభాగాధికరణమునందు కర్మకృత స్వరూపతిరోధాననివృత్తిచే తదేకపారార్థ్యపారతంత్ర్య సర్వవసితపరబ్రహ్మఅపృథక్సిద్ధివిశేషణచేస్వాత్మానుభవము సిద్ధాంతితమనిసిద్ధించినది. దీనిచేముక్తునకుపరమాత్మాపృథక్సిద్ధ విశేషణతారూపస్వాత్మయాథాత్మ్యనుభవవ్యవస్థాపనచే అన్నివస్తువులకుఅపృథక్సిద్ధవిశేషణతారూపయాథాత్మ్యనుభవము యొక్కన్యాయతౌల్యమువలన. కర్మకృత తిరోధానముచేతనేసర్వవస్తుయాథాత్మ్య అననుభవము తిరోధాయకకర్మ నివృత్తియందును వస్తువులన్నింటికిపరమాత్మాపృథక్సిద్ధవిశేషణత్త్రైకస్వరూపత్వరూపయాథాత్మ్యమునకు దృష్టత్వముచే వాటికిని అట్టి అనుభవావశ్యంభావముండుట వలన కంఠతః స్వాత్మయాథాత్మ్యనుభవప్రదర్శనము మరల ముందు చెప్పినవిధముగా ఉత్తరసూత్రములందు నిరూపింపబడెడి ముక్తవ్యాపారములకు భగవత్పరిచర్యారూపత్వజ్ఞాపనముచే సాంసారిక ఫలత్వశంకావ్యావర్తనమునకై ఉన్నది. అందువలన ఇచట బ్రహ్మవ్యతిరిక్త సర్వవస్తువులకుబ్రహ్మాపృథక్సిద్ధ విశేషణముచేముక్తానుభవ గోచరత్వ ప్రదర్శనచే ముక్తునకుసకలకల్యాణ విభూతి విశిష్టబ్రహ్మాను భవరూపపరిపూర్ణ బ్రహ్మానుభవము ఇచట సూత్రకారులచే వ్యవస్థాపిత మైనదని ఫలించినది. ఈ విధముగా అవిభాగాధికరణము

మొదలగు అధికరణములచే ముక్తునకు నిరతిశయ ప్రియ బ్రహ్మాను భవజనిత ప్రీతికారిత నిరతిశయ భోగ్యభూత సర్వవిధ పరిచర్యా పర్యంత పరిపూర్ణ బ్రహ్మానుభవమునుచెప్పి జగద్వ్యాపార వర్జాధికరణమునందు బ్రహ్మతో సమముగా భోగసామ్య ప్రతిపాదనముచే ముక్తికి బ్రహ్మసాయుజ్యరూపత వ్యవస్థాపితమైనది. ఆ విధముగనే తదధికరణము నందలి "భోగమాత్రసామ్యలింగాచ్చ"అనిసూత్రము. ముక్తునకు కూడా బ్రహ్మకువలె జగత్సృష్ట్యాది ఉన్నదా? లేదా? అను సంశయమురాగా "యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తార మీశం పురుషం బ్రహ్మయోనిమ్! తదావిద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి" అను వాక్యములందు ముక్తునకు పరబ్రహ్మచే పరమసామ్యాపత్తి శ్రవణమువలన జగత్సృష్ట్యాది వ్యాపారవిరహమునందు పరమసామ్యా యోగమువలన ముక్తునకు జగద్వ్యాపారమున్నది అని పూర్వపక్షము ప్రాప్తించగా జగత్సృష్ట్యాది వ్యాపారమునకు ముక్తసాధారణత్వము నందు అతనికి బ్రహ్మలక్షణత్వా యోగముచే జగజ్జన్మాది కారణత్వమునకు బ్రహ్మలక్షణత్వాభిధాయి శ్రుతివిరోధప్రసంగముచే ముక్తునకు జగద్వ్యాపారము లేదుఅని "జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ" అను సూత్రముచే సిద్ధాంతమును పలికి పరమ సామ్యశ్రుత్యుపపత్తి ఎట్లన్నచో శంకానివారణార్థము "భోగ మాత్రసామ్య లింగాచ్చ" అను సూత్రము ఇంతకుముందే వ్యాఖ్యాతమైనది.

ఈ విధముగా ముక్తికి పరిపూర్ణ బ్రహ్మాను భవరూప పరబ్రహ్మసాయుజ్య రూపతను వ్యవస్థాపించి ఆ విధముగా సాయుజ్య

ము పొందిన వానికి మరల ఎన్నటికిని సంసార ప్రాప్తి లేదని "అనావృత్తి శబ్దాత్" అను సూత్రముచేపలికి శాస్త్రము ఉపసంహరింపబడినది. అందువలన ప్రకృతమండలముపైన అప్రాకృత దేశ విశేషమునందు పరబ్రహ్మసమాన భోగత్వరూప తత్సాయుజ్య ప్రాప్తియే అపునరావృత్తి లక్షణ మోక్షపురుషార్థమని శారీరమీమాంసా ప్రణేతయయిన భగవంతుడగు వేదవ్యాసుని యొక్క సిద్ధాంతమని సిద్ధించినది.

వ్యాస సిద్ధాంత మార్తాండమునందు రెండవ పరిచ్ఛేదము సమాప్తము

శ్రీ వ్యాససిద్ధాంత మార్తాండమునందు

తృతీయ పరిచ్ఛేదము

గడచిన రెండు పరిచ్ఛేదములచే శ్రియః పతియగు నారాయణుడు పరం బ్రహ్మ అని అప్రాకృత దేశవిశేషమునందు తత్సాయుజ్య ప్రాప్తియే అపునరావృత్తి రూపలక్షణ మోక్షపురుషార్థమని శారీరక మీమాంసా ప్రణేతయగు భగవంతుడగు వేదవ్యాసుని యొక్క సిద్ధాంతము అను అర్థము అతనికే సూత్రాక్షర స్వరసలభ్యత్వనిరూపణచే సమర్థితమైయున్నది. ఇప్పుడుతత్ప్రణీత స్ఫుటార్థప్రబంధాంతర సంవాదము వలన ఇతనికే తత్సిద్ధాంతమని నిరూపింపబడుచున్నది. శారీరక మీమాంసాప్రణేతయగు భగవంతుడగు వేదవ్యాసునిచే మహాభారతమునందు అచటచటశ్రియఃపతియగునారాయణుడే పరతత్వమను న్యాయానుగృహీతవేదాంతవాక్యములచే నిర్ణయింపబడుచున్నాడని అప్రాకృత దేశవిశేషావస్థితునకు తత్ప్రాప్తి పూర్వక తత్సాయుజ్య ప్రాప్తియే మోక్ష పురుషార్థమని స్ఫుటముగా ప్రతిపాదించి యున్నాడు. అదిఎట్లనగా మోక్షధర్మపర్వమందు 357 వఅధ్యాయమునందు భగవంతుడగు వేదవ్యాసుడు "తత్వం జిజ్ఞాసమానానాం హేతుభిస్సర్వతోముఖైః। తత్వమేకో మహాయోగీ హరిర్నారాయణ పరః" అని పలికి యున్నాడు. ఇచట తత్వపదము జగత్కారణ పరతత్వపరము. పూర్వశ్లోకమునందు కారణవాక్యములన్నింటికి నారాయణుడే తాత్పర్య పర్యవసాన భూమియని ప్రతిజ్ఞచేసి ఆ అర్థోపపాదనకే ఈశ్లోకమును చెప్పియున్నాడు ముందుగా నుండెడి "ప్రధానం కారణం యేషాం పురుషశ్చాపి కారణం, స్వభావశ్చైవ కర్మాణి

దైవంచై వాత్ర పంచమమ్। పంచకారణ సంఖ్యాతో నిష్ఠా సర్వత్ర వై హరిః” అను శ్లోకమున ప్రధానాదికారణవాదుల మతమునుచెప్పి “నిష్ఠా సర్వత్ర వై హరిః” అని చెప్పబడినది. ఆయావాదుల కించిద్వాక్య పర్యాలోచనచే ప్రధానాదులయొక్క కారణత్వాభ్యుపగమమునందును సమస్త వేదాంతవాక్యములందును తాత్పర్య పర్యవసానభూమి నారాయణుడేయని దానియర్థము. అందువలన పరత్వము తెలుసు కొనగోరెడివారికి సర్వతోముఖములగు హేతువులచే న్యాయములచే నారాయణ ఏకతత్త్వమే నిష్పాదింపబడుచున్నదని శ్లోకార్థము.

తాత్పర్యము :- జగత్కారణవాది వేదాంత వాక్యములందు ఏదైతే జగత్కారణముచే వివక్షితమైనదో అదే పరతత్త్వము. కారణ వాక్యములకు అనేక విధత్వముండుటవలన న్యాయసంచారములేకుండా అర్థము నిర్ణయించుటకు శక్యము కాదు. అది ఎట్లనగా కారణవాక్యము లందు కొన్ని అనువాదరూపములు కొన్ని సాధారణ శబ్దములచే కారణవస్తు అభిధాయకములు. ఇతరములైన విశేషమునందు ప్రసిద్ధ శబ్దములచే అభిధాయకములు మరికొన్ని మరల చేతన విశేషము లందు ప్రసిద్ధశబ్దతద్వాచ్యములు. ఉదా॥ యతోవా ఇమాని భూతాని జాయన్తే యేనజాతానిజీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ” మొదలగు అనువాదరూపములు ఏదైతే జగజ్జన్మాది కారణమున బ్రహ్మఅనే కారణము చెప్పబడినదో ఆ బ్రహ్మత్వ విధా యకములకు “సదేవ సోమ్యేదమగ్రఆసీత్,” “బ్రహ్మవా ఇదమగ్ర ఆసీత్” “ఆత్మావా ఇదమేకఏవాగ్ర ఆసీత్” మొదలగు సాధారణ శబ్ద ములచే కారణవస్తు అభిధాయకములు సద్బ్రహ్మాత్మాది శబ్దములు అనే

కార్థములందు ప్రయుజ్యమానమగుటవలన "సర్వాణిహవా ఇమానిభూతా న్యాకాశాదేవసముత్పద్యంతేఆకాశం ప్రత్యస్తంయన్తి" మొదలగు చేతన విశేషమునందు భూతాకాశాదులందును ప్రసిద్ధములగు ఆకాశాది శబ్దములనే కారణవస్తువును చెప్పుచున్నాడు. ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మా మాయురమృత మిత్యుపాస్వ" అను ఇంద్రవాక్యము కారణత్వవ్యాప్యము ముముక్షూపస్యత్వ ఇంద్రునకువలె ఇంద్రుడు జగత్కారణముగా చెప్పబడియున్నాడు "యదాతమస్తన్న దివానరాత్రి ర్నసన్నచాస చ్ఛివఏవ కేవల" మొదలగు శివరుద్రాదిశబ్దములచే రుద్రునందు ప్రసిద్ధములయిన కారణవస్తువున చెప్పబడుచున్నది. "ఏకోహ వై నారాయణ ఆసీన్న బ్రహ్మనేశాన్" మొదలయిన పునర్దేవతా విశేషాసాధారణ నారాయణశబ్దముచే జగత్కారణమును ఉపదేశించుచున్నవి.

అట్టి విధమగు కారణవాక్యములకు అనేకరూపతచే న్యాయసంచారములేకుండా వాటియొక్క అర్థ నిర్ణయాయోగమువలన న్యాయానుగృహీతములచేతనే వాటి అర్థము నిర్ణయింపదగినది. ఆన్యాయము ఈ విధముగా ఉన్నది. ఏకారణవాక్యములయితే నిరాకాంక్ష ప్రతిపత్తి జనకతా సిద్ధికై ఏవాక్యములు కోరబడుచున్నవో అవియే తదేకార్థతనుపొందుచున్నవి. అచట అనువాద రూపములు ప్రాపక వాక్యము అనుపొందుచున్నవి ప్రాపకములందునుసామాన్యశబ్దఘటితములు విశేష సమర్పక వాక్యమును కోరుచున్నవి. ఏమైతే మరల "సర్వాణిహవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంత" మొదలగు వాక్యములు ఆకాశాది విశేష సమర్పకతచే ప్రతీయ మానములగు కారణవాక్యము

లున్నచో అవి ఆకాశాదిశబ్దములకు రూఢ్యర్థ పరిగ్రహము నంపు ఆకాశాదుల భూతశబ్దోపస్థాప్యచిత్సంసృష్ట చేతనకారణత్వాద్యనుపపత్తి చేబాధితార్థకత్వ ప్రసంగముచే రూఢినివదలి యౌగికత్వమునే ఆశ్రయించుటవలన విశేషసమర్పణ క్షమములుకావు. అయినను "మాము పాస్వ" అను ఇంద్రవాక్యము అతని కారణత్వాక్షేపకము. అదియును విశేషణసమర్థస్థాపనము కాదు. "ప్రజాపతి రింద్రమసృజత" అను వాక్యములందు నశ్జసత్వముచే బ్రహ్మహత్యాది అబ భూతత్వముచే అవగతమగు ప్రసిద్ధేంద్రునకు పరమకారణత్వ మోక్షోపాయోపాసన విషయత్వాసంభవముచే వాక్యమునకు తాత్పర్యావసితను చెప్పుటకు అయుక్తము. ఇచట విశేషమిదియే ఆకాశకారణతాది వాక్యము నందు ఆకాశశబ్దమునకు రూఢ్యర్థబాధచే రూఢిపదలగినదేకాని ఇంద్ర వాక్యమునందు ఇంద్రశబ్దమునకు రూఢిపదలి వేయదగినదికాదు. త్వాష్ట్రవధాదుల "త్రిశీర్షాణంత్వాష్ట్రమహనమ్" మొదలగు ప్రాకరణిక వాక్యావగత ఇంద్రశబ్దరూఢ్యర్థవాదమునకు ఇతరత్ర వేరొక యోగ ముండుటవలన దానికినిరూఢ్యర్థమునందు శక్తి లేదు. మోక్షోపాయోపాసనవిషయత్వాదులకు అచట బాధయుండుటవలన. కాని రూఢ్యర్థము ద్వారా వేరొకచోటనే ఒకానొకచో విశ్రాంతిని అంగీకరించి త్వాష్ట్రహననాదుల విశేషణమునందు ముముక్షూపస్యాదులకును విశేషించి అన్వయము అంగీకరింపదగినది. ఈ ప్రకారము "నన్నుపాసించుము" అను ఇంద్ర వాక్యమునకు కూడా అపేక్షిత విశేషోపస్థాపకతలేదుఏమైతే "హిరణ్యగర్భ స్సమవర్తతాగ్ర" మొదలగు చతుర్ముఖరూఢిహిరణ్య గర్భాదిపద ఘటితములగు వాక్యములు ఉన్నచో వాటియందుహిరణ్య గర్భాది పదములకు రూఢ్యర్థాంగీకారమునందును "యో బ్రహ్మాణం

విదధాతి పూర్వంయో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై” అనువాటి యందు కార్యత్వముచే అవగతమగు హిరణ్యగర్భాదిపదరూఢ్యర్థము నకు పరమకారణత్వానుపపత్తిచే వాటికి రూఢిని వదలి యౌగికతనే ఆశ్రయించుటచే వాటికికూడా విశేషబోధకతా సంభవములేదు. “యదా తమస్తన్న దివానరాత్రిర్న సన్న చాసచ్ఛివ ఏవ కేవల” మొదలగు నవేవైతే రుద్రరూఢిమత్వములగు శివాది పదచిహ్నితములగు వాక్యములున్నవో వాటియందును శివాదిశబ్దములకురుద్రాఖ్యరూఢ్యర్థ స్వీకార సంభవములేదు. “అధపునరేవ నారాయణస్సోఽన్యత్కామో మనసాధ్యాయత తస్యధ్యానాంతస్యలలాటా త్ర్యక్షశ్శూల పాణిః పురుషోఽజాయత,నారాయణాద్రుద్రోజాయతే” అను వాక్యములందు సృజ్యత్వముచే ప్రతిపాదితమైన అతనికి పరమకారణత్వా యోగ ముండుటవలన. అందువలన యోగ్యార్థాంతర పరతయే స్వీకర్తవ్య మగుటవలన వాటికికూడా విశేషస్థాపకతలేదు. మరియు “ఏకోహవై నారాయణ ఆసీన్న బ్రహ్మేన్నేశాన” అను ఈ వాక్యమునకే అపేక్షిత విశేషోపస్థాపకత యుక్తము. అయోగ్యతావిరహమువలన. అందు వలన కారణవాక్యములన్నియు నిరాకాంక్ష ప్రతిపత్తి సిద్ధికైతత్సా కాంక్షతచే తదేకార్థములు ఉన్నవి. అవి నారాయణునే జగత్కారణ మని చెప్పుచున్నని అతడే పరతత్వమనియు చెప్పుచున్నవి. ఇచట బ్రహ్మ విష్ణురుద్రులకు “హిరణ్యగర్భస్సమ వర్తతాగ్రే” ఏ కోహ వై నారాయణ ఆసీత్, యదా తమస్తన్న దివా న రాత్రిర్న సన్న చాసచ్ఛివ ఏవ కేవలమ్” మొదలగు వాటిచే కారణత్వమున దు “సర్వమిదం బ్రహ్మ విష్ణురుద్రేంద్రాస్తే సర్వే సంప్రసూయన్తే” అను అధర్వశిఖా వాక్యముచే కార్యత్వమునందు అవిశేషముగా శ్రూయమానమగుకారణ

వాక్యములకు నారాయణుని యందే పర్యవసానం ప్రదర్శించుచు బ్రహ్మరుద్రుల ఉత్పత్తి వాక్యములకు ఆరెండింటి పరమకారణత్వ బాధకతను, తర్వారా కారణవాక్యములందున్న వాటికి హిరణ్యగర్భ శివాదిపదముల రూఢికి పరిత్యాజ్యతను అట్లే కారణవాక్యములందలి నారాయణ పదమునకు రూఢి యొక్క అపరిత్యాజ్యతను భగవంతుడగు వేదవ్యాసుడు అంగీకరించుచున్నాడు.

ఇచట దీనియభిప్రాయమిది. అదర్వశిఖయందు "సర్వమిదం బ్రహ్మ విష్ణురుద్రేంద్రాస్తే సర్వే ప్రసూయన్తే,సర్వాణిచేంద్రియాణి సహభూతైః" అనుచోట బ్రహ్మాదులకు ఉత్పత్తి విధింపబడుటలేదు. ఆ వాక్యమును "కారణం తు ధ్యేయః" అను ధ్యేయ ప్రశ్నోత్తరధ్యేయ విధివాక్యశేషముచే అచట ఒకనొక అర్థమునకువిధానాయోగమున్నది దానివలననే శ్రుత్యంతసిద్ధమగు బ్రహ్మాదుల ఉత్పత్తి చెప్పబడుచున్నది.తదనువాదమును ధేయత్వముచేవిహితకారణవస్తు స్తుత్యర్థమే అని ఆశ్రయింపదగినది. అందువలన అనంతరము పురుషుడగు నారాయణుడే ప్రజలను సృష్టించవలయునని తలంచెను. నారాయణుని నుండే ప్రాణము పుట్టుచున్నది. మరియు నారాయణునినుండియే బ్రహ్మ పుట్టుచున్నాడు.నారాయణునినుండియేరుద్రుడుపుట్టుచున్నాడు నారాయణుని నుండియేఇంద్రుడు పుట్టుచున్నాడు.నారాయణుడొక్కడే మునుపు ఉండేవాడు. బ్రహ్మగాని శంకరుడుగాని లేరు, అతడు మునియై ఇట్లు ఆలోచించెను. అతనినుండియే ఈ విశ్వము నందు హిరణ్యగర్భుడు అగ్నియమవరుణ విష్ణురుద్రేంద్రాదులు జన్మించిరి అని శ్రుతులందు ఉపదిష్టమయిన బ్రహ్మాదుల ఉత్పత్తి ఇచటసంక్షే

పముగా అనూద్యమానమైనదిఅని అంగీకరింపదగినది. నారాయణోప నిషదాదులందు ఉపదిశ్యమ లయిన బ్రహ్మరుద్రేంద్రాదులవిష్ణువ్యతి రిక్తుల ఉత్పత్తి కర్మకృతమే తదుత్పత్తి యొక్క ఐచ్ఛికత్వమందు ప్రమాణాభావముచే ఉత్సర్గతః ప్రాప్తమయిన కర్మమూలకతకుదురప హ్నవత్వముండుటవలన విష్ణువుయొక్క ఉత్పత్తి ఐచ్ఛికము "తస్య యథాకంప్యాంస పుండ రీకమేవమక్షిణీతస్యోదితి నామసఏషసర్వేభ్యః పాప్మభ్యఃఉదితః" "అప హతపాప్మాదివ్యోదేవఏకో నారాయణ"అను వాక్యములందుఅతనికికర్మవశ్యత్వాభావశ్రవణముచే ఉత్సర్గతః ప్రాప్త మయిన కర్మమూలకతకు తదుత్పత్తియందు అకర్మ వశ్యత్వ శ్రుతి నివారణమగుట వలన అదివిష్ణువుయొక్క అవతారమునకు అకర్మ కృతత్వమును శ్రుతిచేతన స్పష్టీకృతముచేయబడినది. అజాయమానో బహుధావిజాయతే, తస్యధీరాః పరిజానన్తి యోనిమ్"అని శ్రుతి. ఇచట భగవంతుని యొక్క జన్మకునిషేధవిధి పఠింపబడుచున్నది. అచటవిధి నిషేధములకు ఒక విషయమునందు అసంభవముచే లోకప్రసిద్ధము నకు జన్మనిషేధము తద్విలక్షణమగు అతనికి విధియని అవసీయమాన మగుచున్నది. లోకప్రసిద్ధమగు కర్మకృతముతత్ఫలభోగార్థమును త్రిగుణద్రవ్యారబ్ధశరీర సంయోగరూపము. అందువలన తద్విలక్షణ కర్మకృతమును అతత్ఫల భోగార్థమును అప్రాకృత సంబంధ రూప మన్నదే విధివిషయమని, అందువలననే "తస్యధీరాః పరిజానన్తియో నిమ్" అను ఉత్తర వాక్యముకూడా ఒప్పుచున్నది. అతని పగపదీయ జన్మకు కారణమును బ్రహ్మవిదులగు వారు తెలుసుకొనుచున్నారని తదర్థము. భగవజ్జన్మకు అస్మదాదిజన్మకు విలక్షణత్వాభావమునందు తత్కారణము ధీరులచేతనే తెలుసుకొనబడుచున్నదన్న ఉక్తిఅయు

క్తమై యుండవచ్చు కదా! అందువలన భగవజ్జన్మకు స్వేచ్ఛామూల కత్వముచే అస్మదాది జన్మకంటె వైలక్షణ్యమును అంగీకరించుట చేతనే "తస్యధీరాః పరిజానన్తి యోనిమ్" అను ఉక్తియని అట్టివిధ విలక్షణ జన్మయే విధివిషయమని తెలియుచున్నది. ఒకవేళ విష్ణూత్పత్తికి ఐచ్ఛికత్వమునందు "బ్రహ్మావిష్ణురుద్రేంద్రాస్తేసర్వే సంప్రసూయన్తే" అనుచోట బ్రహ్మరుద్రాదులకు ఉత్పత్త్యనువాదమునకుమహా మహిమ వంతులగు బ్రహ్మరుద్రాదులకు ఉత్పాదకము అదే అనియు వాటికంటె అతిశయిత మహిమవత్తా ద్యోతనముచే ధ్యేయవస్తుస్తుత్యుప యోగిత్వము నందును విష్ణూత్పత్త్యనువాదనమునకు అట్టిస్తుత్యుప యోగితలేదు. అయినప్పటికి ఐచ్ఛికమగు తదుత్పత్తికి ఉపాసకాను జిఘృక్ష మూలకత్వముచే ధ్యేయ వస్తువుయొక్క ఉపాసకులందు అపారకారుణ్య సౌశీల్యసౌలభ్యాదిలోకోత్తరగుణవ్యంజకతచేఅస్తుత్యుప యోగిత చూడదగినది.

ఈ ప్రకారము బ్రహ్మరుద్రాదుల ఉత్పత్తికి కర్మకృతత్వముచే స్వాతంత్ర్య భంజకతచే దానికే పరమకారణత్వబాధకత. కాని విష్ణూ త్పత్తికి స్వేచ్ఛాకృతత్వముచే స్వాతంత్ర్యభంజకత్వాభావము వలన దానికిపరమకారణత్వబాధకత లేదు. ఈశ్లోకమునందు "హేతుభిస్సర్వతో ముఖైః" అనుచోట హేతువులచే అను భగవత్ప్రాప్తి యోగముచే హేత్వంతరములతో కూడా కారణవాక్యలందుండెడి హిరణ్యగర్భశివాది శబ్దములకు నారాయణేతర విశేషసమర్పణాక్షమతను నారాయణశబ్దము నకే విశేష సమర్పణక్షమతను అభిసంధానముచేయుచున్నదని అవ గమ్యమానమగుచున్నది. అదియుక్తమే. అంభస్యను వాకము నందలి

"అద్భ్యః సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టౌ" అను వాక్యముచే "హిరణ్య గర్భస్సమవర్తతాగ్రే" అను అష్టర్చ్యమునకు "అద్భ్యః సంభూతః" అనుఅనువాకమునకు తత్పూర్వత ప్రతీయమానమగుచున్నది.అందు వలన అద్భ్యస్సంభూత అను అనువాకఘటిక "వేదాహమేతం పురుషం మహాన్తం" అను వాక్యమునందలి, ప్రథమ శ్రుతత్వ లక్ష్మీపతిత్వ లింగసహకృతత్వముచే ప్రబల పురుషశ్రుతి చరమశ్రుతత్వముచే దుర్బలమయిన హిరణ్యగర్భ శ్రుతికి బాధితత్వముచే అపురుషశ్రుత్యను రోధముచే తీసికొనుబోవు చతుర్ముఖ ప్రతిపాదన క్షమతకాదు. ఈప్రకా రము యదాతమస్తన్న దివాన రాత్రిర్న సన్న చాసచ్ఛివఏవ కేవలః" అను మంత్రము నందలి శివశబ్దమునకుకూడా రుద్రసమర్పకతాసంభ వములేదు. అది ఎట్లన ఎప్పుడైతే అతనికి తమస్సనెడి యదృత్తఘటి తత్వముచే అను వాదరూపకతకు ప్రళయావస్థయందలి ప్రాపకవాక్య మిచ్చుట పురోవాదమని ఆశ్రయింపదగినది. అది సుబాలోపనిషద్వా క్యమే. అచటనే "మహానవ్యక్తేలీయతే, అవ్యక్తమక్షరేలీయతే, అంత రిక్షమపిలీయతే తమః పరేదేవ ఏకీభవతి పరస్తాన్న సన్నాసన్న సద సద్" అను ప్రళయావస్థయందుండెడి ప్రతిపాదన చేయుటవలన. ఆ ఉపనిషత్తు నందు ఇచట ఏమియు ఇంతకు ముందులేకుండెడిది ఒక్కనారాయణుడే ఉండెడివాడు అనువాక్యముచే సకలేతరప్రపంచా భావదశయందుఒక్కనారాయణునకేఅవస్థానప్రతిపాదనచే తమస్సుకు పరమందు దేవుడొక్కడే యగుచున్నాడను తమోలయస్థానముచే చెప్పబడుచున్నాడు పరమగు దేవుడు నారాయణుడే అని స్ఫుటముగా ప్రతీయమానమగుటచే నారాయణునికే లయస్థాన లాభముండుటచే అతనికే కారణత్వమును తదుపనిషత్ప్రతిపాద్యమని సిద్ధించినది.

అందువలన తాత్పర్యార్థ అనువాదరూపమునందలి ఈ వాక్యము నందు పురోవాదప్రాప్త దేవతావిశేషాత్మక కారణావరుద్ధ కాలవిశేష మందు రుద్రునకు కారణతచే అవస్థాన ప్రతిపాదనాసంభవముచే అచటనుండెడి శివశబ్దమునకుపురోవాదానురోధముచే నారాయణపరత్వ మేయతచే రుద్ర ప్రతిపాదన క్షమత కాదు మరియు మహోప నిషత్తుయందు "ఏకోహ వై నారాయణఆసీన్న బ్రహ్మానేశానః"అనియు పైంగిరహస్యమునందు "ఏకోహ వైనారాయణ ఆసీన్న బ్రహ్మాన చ శంకరః" అనియు బ్రహ్మరుద్రాదులకు ప్రళయకాలము నందు సత్తా నిషేధముండుటవలన "యదాతమః" అనుచోట రుద్రునకు ప్రలయ కాలమునందు సత్తావిధానాంగీకారమందు శ్రుతులందొకచోట అతనికి ఆకాలమునందు సత్తావిధియను విప్రతిషిద్ధార్థ కథనముచే శ్రుతులకు అసామంజస్య ప్రసంగము మహోపనిషదాదులందునుసత్తానిషేధము, కార్యశివ విషయము "యదా తమః" అనుచోట సత్తావిధి పరమశివ విషయముకాదని విప్రతిషేధమని చెప్పడం యుక్తముకాదు. పరమ శివుడు కార్యశివుడని శివద్వయసద్భావమునందు ప్రమాణాభావ ముండుటవలన ప్రలయదశయందు శివసద్భావగ్రాహకదర్శిత శ్రుతియే అచట ప్రమాణమని చెప్పుట యుక్తముకాదు. "ధర్మికల్పనాతోవరం ధర్మకల్పనమ్" అనున్యాయముచే అప్రసిద్ధపరమశివాఖ్య ధర్మ్యంతర కల్పనను అపేక్షించి ప్రళయకాలవర్తిత్వముచే శ్రుత్యంతర ప్రతిపాది తమైన నారాయణాఖ్య ధర్మియందు తత్కాలావస్థితదేవతావిశేషబోధక దర్శిత శ్రుతివాక్యము నందలి శివపదార్థత్వ కల్పనకు ఉచితత్వ ముండుట వలన. వస్తుతః "శాశ్వతగ్ం శివమచ్యుతం నారాయణంమహా జ్ఞేయమ్" అను వాక్యములందు శివశబ్దమునకు నారాయణుని యందు

ప్రయోగదర్శనముండుటవలన "శుద్ధేత్రిషు శివాక్రోష్ట్యో" మొదలగు అభిధాన కోశావగత శుద్ధిమచ్ఛక్తికమగు శివశబ్దమునకు "నిష్కల జ్కోనిరంజనో నిర్వికల్పోనిరాఖ్యాతశ్శుద్ధోదేవ ఏకోనారాయణః" అను నారాయణోపనిషత్తునందు నిత్యశుద్ధత్వముచే అమ్నాతమగు నారాయణుని యందు శుద్ధత్వరూప ప్రవృత్తినిమిత్తపురస్కారముచేవ్రయోగోపపత్తి పురోవాదభూత సుబాలోపనిషత్ప్రాప్తతమ శబ్దిత ప్రకృతి లయస్థానత్వ శంకిత వికారాది అశుద్ధివ్యావర్తనముచే నిత్యశుద్ధత్వ జ్ఞాపనముకై శివశబ్దముచే జగదుపాదానభూత నారాయణ నిర్దేశమునకు ప్రయోజనవత్తరత్వమువలన చెప్పబడిన శ్రుతివాక్యమునందలి శివశబ్దమునకు నారాయణ పరత్వమునందుఎవ్వరికిని ధర్మముయొక్క కల్పనీయతలేదు. అందువలన ప్రకృతశివ శబ్దమునకు రుద్రప్రతిపాదకతాసంభవములేదు.

మరియు కారణవస్తు ప్రతిపాదికా శ్రుతములకు ద్వైవిధ్యముపలభ్యమానములగుచున్నవి. అందులో కొన్ని నారాయణపదఘటితములు మరికొన్ని శివాది పదఘటితములు రెండింటికి కూడా వాక్యముల ఏకార్థ పర్యవసాయిత్వముఅవశ్యముఅంగీకరింపదగినదిలేనిచో కారణవస్తువుకుద్విత్వాపత్తి ఇష్టాపత్తిలేదు. కారణమునకునిష్పమాభ్యధికత్వ శ్రుతి విరోధముండుటవలన ఏక విజ్ఞానముచేసర్వవిజ్ఞాన ప్రతిజ్ఞా విరోధముండుటవలన. వాటియొక్క ఏకార్థపర్యవసానమునకు శివాది శబ్దములచే నారాయణ శబ్దమునకు స్వార్థమువలన లేక ప్రచ్యావనముచేగాని యుండవచ్చును. అచటనారాయణ శబ్దమునకు బలీయస్త్వముండుటచే అదియే శివాది శబ్దములకుస్వార్థమువలనప్రచ్యావనము

వలన ప్రభవమగుచున్నది. శివాదిశబ్దములకు నారాయణపదమునకు స్వార్థప్రచ్యావనమునందు ప్రభవించుటలేదు. వాటికి దుర్బలత్వ ముండుటవలన. అదియుక్తమే. నారాయణపదమునిరవకాశత్వము వలనబలీయము. నారాయణదపమునకు యోగముచేకాని రూడిచేగాని నారాయణునికంటె ఇతరత్రవృత్తి సంభవించుటలేదు. కేవలావయవ శక్తిచే వృత్త్యంగీకారమునందు ణత్వానుపపత్తి "పూర్వపదాత్ సంజ్ఞాయామగః" అను సూత్రముచే సంజ్ఞయందే ణత్వవిధానముండుట వలన. రూఢియన్నది అర్థాంతరమున సంభవించుట లేదుఅనుశాసన విరహము వలనఅందువలన నారాయణ పదార్థాంతరమున ఎట్లయిన కూడావృత్తిసంభవమువలన దానికినిరవకాశమే కాని శివాదిశబ్దములు సావకాశములే వాటికినానార్థములందు అనుశాసనముండుటవలన. "శుద్ధే త్రిషుశివాకోష్ట్రేమ్" అని "ఈశేశ్వరౌ ప్రభౌరుద్రే" అనియు "హర రుద్రాగ్ని గర్ధబాః"అనువాటియందు అను శాసింపబడుచున్నది. రుద్ర శబ్దమునకుకూడా ఏడిపించుచున్నాడు అనువ్యుత్పత్తిచే అర్థాంతరమున కూడా శంభు శబ్దమునకు వృత్తిసంభవించుచున్నది. "శంభు స్స్వయంభూర్ద్రుహిణః" అని అర్థాంతరము పఠింపబడుచున్నదిఅందు వలనయథాయోగము శుద్ధ్వాంతరకప్తరూడిచేగాని ! యోగముగానిచే శివశంభ్వాదిశబ్దములకునారాయణునియందు వృత్తిసంభవముండుట వలన "విశ్వాక్షం విశ్వశంభవమ్ శివమచ్యుతమ్" అనువాక్యము లందు ప్రయోగదర్శన ముండుటవలన అవి సాధారణములు అందువలనఅసాధారణత్వముచేనిరవకాశమునుబలీయమగుకారణవాక్య స్థముచేనారాయణపదముచేసాధారణతవలన సంభవదర్థాంతరవృత్తులు కారణవాక్యస్థమగుశబ్దములురుద్రునినుండిప్రచ్యావ్యమై నారాయణుని యందువ్యవస్థాప్యమానములగుచున్నవి.అందువలనకారణవాక్యస్థము

లకుశివాదిశబ్దములకురుద్రాఖ్యదేవతావిశేషసమర్పకతాసంభవములేదు. ఈవ్యంజనముచేతనే ప్రకృత శ్లోకమునందు "తత్త్వమేకోమహాయోగీ హరిర్నారాయణః" అనునారాయణ పదోపాదనము హరిపదముచేతనే దేవతావిశేషలాభముచేనారాయణ పదోపాదానమునకు ప్రయోజనాంతరానుపాలంభముండుటవలన. ఈ ప్రకారము కారణ వాక్యములందలి శివాదిపదములకు రుద్రపదత్వాంగీకారమునందు కారణవాక్యమునందుండెడి నారాయణపదమునకు అచట లక్షణా కల్పనప్రసంగము ప్రకారాంతరముచే అచట వృత్త్యసంభవమునకుఉపపాదితత్వముండుటవలన. కానివాటికి నారాయణపరత్వాంగీకారమునందు ఏదియును లక్షణాప్రసంగములేదు అందువలన లక్షణములేకుండగనే సర్వ కారణ వాక్య నిర్వాహానురోధముచే వాటికి నారాయణపరత్వాంగీకారమే న్యాయముఅని అన్నప్పటికీ వాటికిరుద్రసమావకతాసంభవములేదు. ఈ ప్రకారము "హేతుభిస్సర్వతోముఖైః" అనుచోట వివక్షితములగు హేతువులందు దిఙ్మాత్ర ప్రదర్శితముఇదివిస్తారముగా ఇతరత్రచూడదగినది.ఈశ్లోకమునందు,తత్త్వంజిజ్ఞాసమానానాం" అను వాక్యముచే "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను సూత్రమునందలి బ్రహ్మజిజ్ఞాసాపదమునకు అర్థతః శబ్దతః ప్రత్యభిజ్ఞానముచే "హేతుభిస్సర్వతోముఖైః"అను దానిచే "ఈక్షతేర్నాశబ్దమ్" అని ఆరంభించి దానిచే సర్వేవ్యాఖ్యాతాః అను అంతశ్శారీరక సూత్రోక్తన్యాయకలాపమునకుప్రత్యభిజ్ఞానముచె శారీరక మీమాంసా సమన్వయాధ్యాయ సిద్ధాంతితార్థము ఈశ్లోకముచే సంగ్రహముగా ప్రదర్శితమైనదని స్ఫుటముగా ప్రతీయమానమగుచున్నది. ఆదేవిధముగా నారాయణుడేసర్వపరవిద్యలందు ఉపాస్యుడని మహాభారతమునందు నిర్ణయించినప్పటికి అచట అతనికే పరతత్వభూతతా నిర్ణయముసిద్ధించినది. పరవిద్యోపాస్యత్వమునకు కారణత్వ

వ్యాపృతచే తన్నిర్ణయమునందలి కారణత్వనిర్ణీతతాసిద్ధి కారణమునకే పరతత్వపదార్థత్వముండుట వలన.

అది యుక్తమే. మహాభారతమునందలి అనుశాసనపర్వము నందు సర్వశాస్త్రసార నిర్ణయాధ్యాయమునందలి శ్లోకము "ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్యపునః పునః ఇదమేకం ధ్యేయోనారాయణస్సదా" అని సర్వశాస్త్రములను అన్వేషించి లెస్సగా ఆలోచించి మరల మరల విచారించి నారాయణుడే ధ్యేయుడు అనిఇది ఒక్కటియే సునిష్పన్న మని శ్లోకార్థము. న్యాయానుగృహీతవేదాంతవాక్యములచే నారాయణు నకే సర్వపరవిద్యోపాస్యత్వం ముముక్షుకమృత్వం సిద్ధమైనదనిచెప్ప బడుచున్నది. అందువలన మాటిమాటికి ఆలోచించి అను వాక్యముచే తతు "ఈక్షతేర్నాశబ్దమ్" అను వాక్యముచేతను ఆయాఅధికరణము లందు ప్రవర్తితమగు విచారము ప్రత్యభిజ్ఞాప్యమానమగుచున్నది. ఉత్తరార్థముచే విచారఫలము ప్రదర్శితమైనది. విచారఫలభూత నిర్ణయమునకు అవిచాల్యత్వోద్యోతతచే సునిష్పన్నమని ఇచట సూప సర్గముచే అతనియొక్క విచాల్యత్వశంకా తత్పరిహారములకు వివక్షి తత్వముగమ్యమానమగుచున్నది.అచటఈఆశంకచే వివక్షితమయినది. అధర్వశిఖయందుఎవడు ధ్యేయుడు అనిరాగా సామాన్యతఃధ్యేయుడు అను ప్రశ్నకు శంభువు ధ్యేయుడు అను సమాధానమిచ్చుట వలన శివునకే సర్వపరవిద్యోపాస్యత్వ ప్రతీతికి చెప్పబడ్డ నిర్ణయము యుక్తమైనదికాదు అనునది యుక్తమే. అధర్వశిఖయందుపఠింపబడు చున్నది, దేవ! మొట్టమొదట ప్రయుక్తమగుధ్యానము ధ్యేయము ఏమి?ఏమాధ్యానము:ఎవరాధ్యాత?ఎవరుధ్యేయము?అని ప్రశ్నలురాగా

అధర్వుడిట్లుప్రశ్నించెను "ఓమ్" అనుఈఅక్షరమే మొదటప్రయుక్తమగు ధ్యానముధ్యాయితము. సర్వకరణములను మనస్సునందు సంప్రతిష్ఠ చేసి ధ్యానము విష్ణువు అనియు ప్రాణము మనస్సు నందు సహకరణ ములచే సంప్రతిష్ఠాపనచేసి ధ్యాతను ప్రాణమును మనస్సునందు సహకరణములచే నాదాంతమున పరమాత్మయందు సంప్రతిష్ఠానము చేసి ఈశానుని ధ్యానించుమని సర్వమును ప్రధ్యానముచేయదగిన దనియుతెలియుచున్నది. ఇదియంతయును బ్రహ్మవిష్ణురుద్రేంద్రులు అందరుసంప్రసూయమానమగుచున్నారనితెలుపుచున్న దిసర్వేంద్రియ ములు సహభూతములచేకారణములుకావు. కారణములకుధాతధ్యాతకార ణముకానిధ్యేయుడుసర్వైశ్వసంపన్నుడునుసర్వేశ్వర్యదగుశంభువుఆ కాశమధ్యమునందుఅనిఆరంభించిశివుడొక్కడేధ్యేయుడనిశిపంకరమగు ఇతరమైనది పరిత్యాజ్యమని తెలుపబడినది. ఇచట ఎవరుధ్యేయుడు? అను నాలుగవ ప్రశ్నకు "ధ్యాయీతఈశానమ్" అనువాక్యముచేసమా ధానము చెప్పబడుచున్నది. అచట ఈశానుడు అని ధ్యేయనిర్దేశము చేయబడినది. తాచ్ఛీల్యార్థకచానంశతమగుయోగరూఢమగుఈశానశబ్ద ముచే స్వాభావిక నిరతిశయ ఐశ్వర్యవంతుడగు పరమశివుడే బోధింప బడుచున్నాడు. ప్రధ్యాయితవ్యమనిఅతనిఆధిక్యతచే ధ్యానార్హత్వము దర్శితము. ఇతరులకుఅతాదృశ్యత్వజ్ఞాపనమునకై ఇదంతయుబ్రహ్మ విషురుద్రేంద్రాదులకు సామానాధికరణ్యముచే బ్రహ్మవిష్ణ్వాదులగు నలుగురికి ప్రపంచనిర్వాకత్వముచే ప్రాముఖ్యమును తెలిపి "తేసర్వే సంప్రసూయన్తే" అను వాక్యముచే "సహభూతైః" అనుచివరిపద ముచే భూతేంద్రియాదితుల్యతచే వారికి ఉత్పత్తిని తెలిపి దానిచే వారియొక్క ఐశ్వర్యపరిచ్ఛిన్నతను స్ఫురింపజేసి "నకారణం కార

ణానాం ధాతాధ్యాతా" అనువాక్యముచే పరమశివునియొక్క ఉత్పత్త్య భావోక్తిచే తదైశ్వర్యము యొక్క అపరిచ్ఛిన్నత వ్యంజితముచేయ బడినది. ఇచట పూర్వవాక్యమువలన "ప్రసూయత" అనువచన విప రిణామము అనుషజ్యమానమగుచున్నది. కారణపదముచే బ్రహ్మాదు లకు ప్రసూతత్వోక్తిసామర్థ్య సిద్ధం ఏదైతే ఉన్నదో అదివారికి కార ణముగా చెప్పబడుచున్నది. అతడు పూర్వ ప్రకృతుడైన ఈశానుడే అతనికిధ్యేయతను విధించి బ్రహ్మాదులకు ధ్యేయత్వవ్యవచ్ఛేదమునకై వారియొక్క ఉత్పత్తిమత్వరూప దోషమును చెప్పిచేయబడుఉత్పత్తి నిషేధమునకు ధ్యేయతగా చెప్పబడు ఈశానునియందే తద్దోషవ్యావ ర్తనార్థతచే తద్విషతయే ఉచితత్వమగుటవలన దానికి ఆ అర్థము. కారణములగుబ్రహ్మాదులకు ధాత ధారకుడు ధ్యాత సృష్టిసంకల్పకర్త బ్రహ్మాదులకు కారణమగుకారణభూత ఈశానుడుమరెక్కడినుంచిపుట్టుట లేదని "కారణంతుధ్యేయః" అను వాక్యముచే ఉపాస్యుని యొక్క స్థావము చెప్పబడుచున్నది. సర్వైశ్వర్యసంపన్నుడును సర్వేశ్వరు డను పేరుగల కారణభూత శంభువు ఆకాశమధ్యమునపరమాకాశరూప పరమశివలోకమునందు ధ్యేయుడు తల్లోకవర్తిచే ధ్యాతవ్యుడని అర్థము. ఈవిధముగా పైనచెప్పినవిధముగా సిద్ధమగుచున్నది.ఏదైతే సకలేతరపరిత్యాగ పూర్వకము పరమశివునకు ధ్యేయత్వమోఅది ఆద రాతిశయముచే కంఠోక్తిచేకూడా శివుడొక్కడేధ్యేయుడు అనువాక్యము ద్వారా ఇచట శివునకే సర్వపరవిద్యోపాస్యత్వ ప్రతీతి స్ఫుటమని తెలియుచున్నది.

ఈ పరిహారమచట వివక్షితమయినది. న్యాయనిరూపణచేయు

బడుచున్నదానిచే నారాయణుకు మరొకరికెవ్వరికి ధ్యేయత్వలాభము లేదు. అదియుక్తమే. ఎవడుధ్యేయుడన్న నాలుగవ ప్రశ్నకు "ధ్యాయీత ఈశానమ్" అనునది పూర్వప్రశ్న సమాధానముకాజాలదు. ప్రశ్న వైరూప్యమువలన పూర్వప్రశ్నలకు సరూపమైనదానికి సమాధానమున్నందువలన. ఇచటకూడా సరూపమున్నప్పటికి ఉత్తరవాక్యమునందు విరూపమునకుకూడా అట్టివిధమగు అశ్నయణత్వమునకు అయుక్తత్వముండుట వలన మరియు "కారణం తు ధ్యేయః" అనునదియే సమాధానము. అచటను కారణము చెప్పి అతనికిధ్యేయత్వం విధింపబడుచున్నది. చెప్పబోవు కారణమును నారాయణుడే. పురోవాదములగు నారాయణోపనిషత్తులందుఅతనికే కారణత్వ విధానముండుట వలన "ఈశానంప్రధ్యాయితవ్యమ్" అనువాక్యమునందుపూర్వసందర్భమేమో తదుపోద్ఘాతరూపము. "ప్రాణంమనసి సహకరణైర్నాదాన్తే పరమాత్మని సంప్రతిష్టాప్యధ్యాయీత" అనుపూర్వవాక్యము పూర్వప్రస్తుతమైన ధ్యాతకు విశేషణ విధానపరము. "ఈశానం ప్రధ్యాయితవ్యమ్" అనువాక్యాంతరము ఈశానం సర్వేశితృవస్తువు ప్రధ్యాయితవ్యమనితెలియచేయుచున్నది. అతనికేమోక్షప్రదానసామర్థ్యమున్నదనిభావము. సర్వమిదమ్ అనే వాక్యముచే అతనికే సర్వేశ్వరత్వము పొందింపబడుచున్నది. బ్రహ్మరుద్రాదులకు ప్రపంచనిర్వాహకులకు కూడా ఒకానొకచో ప్రసూతత్వముండుటవలన వారియొక్క ఐశ్వర్యమునకుపరిచ్ఛిన్నత్వముండుట వలనవారికి కూడాదేనివలన ప్రసూతియో అదే పరిచ్ఛిన్న ఐశ్వర్యమని భావము. అతనికూడా ఎక్కడనుండియో ప్రసూతత్వమున్నచో సర్వేశ్వరత్వము తొలగిపోవుననుట వలన అతనికి "సకారణం కారణానామ్" అనువాక్యముచేప్రసూతత్వాభావము

ప్రదర్శించబడుచున్నది. ఇచట ప్రసూయత అనునది వచన విపరిణామముచే తెలుపబడుచున్నది. అందువలన కారణములగు బ్రహ్మాదులకు కారణమగు ఉత్పాదయిత ధాత ధారయిత ధ్యాతసృష్టిసంకల్పకర్త ప్రసవించుటలేదని అర్థము. అందువలన సర్వేశ్వరునకే మోక్ష. ప్రదాన సామర్థ్యముండుటవలన పరమకారణమునకే సర్వేశ్వరత్వముండుటవలన అదియే పరమకారణము. ముముక్షువులచే "కారణం తు ధ్యేయః" అనువాక్యముచే ధ్యేయుడను ఆశయముచే పలుకబడియున్నది ఈ ప్రకారము కారణానువాదముచే ధ్యేయత్వ విధాయకమునందు ఈవాక్యమునందు కారణపదమునకు నారాయణోపనిషదాది ప్రాప్తనారాయణాత్మక కారణపరతచే అట్టివిధకారణపద సమానాకధిరణశంభ్వాదిపదములకునారాయణేకారణముపరదేవతాపరత్వమునకు ఎట్లయినను అసంభవముండుటచే ప్రాకరణిక ఈశాన శంభ్వాది పదములునారాయణునకే వర్తింపజేయదగినవి. ప్రకృత కారణపదము కూడా నారాయణోపనిషదాది ప్రాప్తకారణానువాదకమే మరియు "తే సర్వే సంప్రసూయన్తే" అను ప్రాకరణికవాక్యమునందలి బ్రహ్మవిష్ణ్వాది ప్రసూతి విధాన సామర్థ్యసిద్ధ కారణానువాదకము. అందువలననే ప్రకృతఈశాన శంభ్వాదిపదములకు శివపరత్వము నందు ఏ మాత్రము బాధకము లేదనిశంకించ రాదు. "సర్వమిదం విష్ణురుద్రేంద్రాస్తే సర్వేసంప్రసూయన్త" అనువిధివాక్యశేషతచే అతనికి స్వాంతత్ర్యముచే కించిదర్థ విధాయకత్వాయోగముండుట వలన విధాయకత్వాంగీకారమునందు వాక్యశేషముండుటవలన. అందువలన వాక్యభేదప్రసంగ పరిహారమునకై అనువాదత్వమునకే ఆశ్రయణీయతచే "అథపురుషోహ వై నారాయణోఽకామయత ప్రజాస్సృజే

యేతి నారాయణాత్ప్రాణో జాయతే మనస్సర్వేంద్రియాణిచ ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ, నారాయణా ద్బ్రహ్మాజాయతే నారాయణాద్రుద్రోజాయతే నారాయణాదింద్రోజాయతే, అజాయమానో బహుధా విజాయత" అను శ్రుత్యంతర సిద్ధమగు బ్రహ్మవిష్ణ్వాదుల ఉత్పత్తియు ఇచట "తేసర్వే సంప్రసూయన్తే" అనువాక్యముచే సహభూతములచే చివరఅనూద్యమగుచున్న దనియు తెలియుచున్నది. "న కారణం కారణానామ్" అనుచోట కారణములకు కారణము అనుదానిచే నారాయణుని వలన బ్రహ్మాదులుపుట్టుచున్నారనిసిద్ధించినది. "బ్రహ్మాదీనాం కారణానాం కారణత్వంధ్యాతా" అను వాక్యముచే నారాయణుని నుండి ప్రవర్తించుచున్నారనే ఉక్తిసిద్ధించినది. "ధారకత్వంధ్యాతా అను వాక్యముచేత నారాయణుడు కోరెను అను ఉక్తిసిద్ధించినది. సృష్టిసంకల్ప కర్తృత్వమును ఉపస్థాపించి అట్టివిధమగు నారాయణునకు పుట్టుకలేనివాడను శ్రుతిసిద్ధలోక ప్రసిద్ధ జన్మాభావము "న ప్రసూయత" అను వాక్యముచే చెప్పబడినదని తెలుసుకోదగినది. ఒకావేళ మోక్షప్రదత్వోపయిక సర్వేశ్వరత్వ ఉపపాదకతచే బ్రహ్మాదులకు నారాయణుని నుండి ప్రసూతత్వమున్నందువలన అనువాద ఫలమది. విష్ణ్వాత్పత్త్యనువాదములేదు. అతనికి సర్వేశ్వరత్వోపపాదకతా విరహముండుట వలన. అట్లయినప్పటికి విధిత్సితధ్యేయత్వోపాయిక సౌలభ్య సౌశీల్యపరమ కారుణికత్వగుణ పుష్కలత్వా విష్కారణకై అట్టివిధగుణ పౌష్కల్యనిబంధనావతారము వలన అతడేయని తత్సాఫల్యమునుతెలుసుకోదగినది. ఈ ప్రకారము "కారణంచధ్యేయః" అను చోటకారణపదమునకునారాయణోప నిషదుక్త కారణానువాదకతచేత ప్రకరణమునందలిఈశానశంభ్వాది శబ్దములకు

అర్థాంతర పరత్వమును శంకించుట శక్యముగాదని ఈశానుని లెస్సగా ధ్యానించుము అనువాటికి యదోక్తార్థమేన్యాయము. ఒకవేళ "ఈశానం ప్రధ్యాతవ్యమ్" అను ఉపోద్ఘాతమునందు సర్వేశ్వరత్వవివక్షతచే ఈశానుడే లెస్సగాధ్యానింపదగిననాడు అను నిర్దేశమున్నప్పటికి పుంలింగముచే ఈశానశబ్దో పక్రమమున అతనికి దేవతాంతరవాచ్యత్వమున్నప్పటికి సంభవముచే తత్పరత్వ భ్రమయుండవచ్చును. అతడుకాకూడదు అను ఆ అర్థము నపుంసక ఈశానశబ్దముచే ఉపక్రమము చేయబడినదని తెలియుచున్నది. ఈ విధముగా ఇతరములైన పరిహార ప్రకారములుకూడా చూడదగినవి. ఈ విధముగా ఉదాహృత శ్లోకద్వయమునందుకూడా నారాయణుడే జదత్కారణభూత పర తత్వమను ఈవిధమగు రూపమునందు శారీరకమీమాంసాసమన్వయాధ్యాయసిద్ధాంతమునందు మహాభారతసంవాదము ప్రదర్శితమయినది జగచ్ఛరీరకుడు నారాయణుడే జగదుపాదాన కారణమని అదే వ్యాస సిద్ధాంతమని మహాభారతమున ప్రతిపాదించినందునకూడాఅదేశారీరక మీమాంసా సిద్ధాంతమనిసుస్పష్టముగాతెలియుచున్నదిమహాభారతమునందును మోక్షపర్వమునందలి 360అధ్యాయమునఈ విధముగా ప్రతిపాదించబడినది. ఆత్మైక్యము తాత్వికమా? లేక ఆత్మబహుత్వమా? ఎప్పుడైతే ఆత్మబహుత్వము తాత్వికమో అప్పుడు ఏది శ్రేష్ఠమగు ఉపాదానకారణభూతమని జనమేజయుడు వైశంపాయనునిఅడుగగా కాపిలులకు హైరణ్యగర్భులకుఆత్మబహుత్వముఇష్టమే అనివైశంపాయనుడు చెప్పియున్నాడు ఈ ఇరువురును ప్రధానభూతమగు ఒకానొక పురుషుని అంగీకరించుటలేదు. అనేక పురుషులకు ఏక యోనిత్వముచే చెప్పబడుపురుషునిగూర్చి చెప్పుచున్నానని ప్రతిజ్ఞచేసివక్ష్యమాణార్థము

నందు పురుషసూక్తము ప్రమాణమని సూచించి కపిలాదులగు అధ్యాత్మ శాస్త్ర ప్రవర్తకులచే ఉన్నదున్నట్లు చెప్పబడినదికాని వ్యాసునిచేపురు షైకాత్మ్యము చెప్పబడినది. అదినేను నీకు చెప్పగలనని పలికిఆ విష యము బ్రహ్మరుద్రసంవాదమునుండి గ్రహించి వైజయంతాఖ్య పర్వతమునందు ధ్యానయోగమునాశ్రయించిన బ్రహ్మఅనుకో కుండా అచటకివచ్చిన ఏకాగ్రమనస్సు నందున రుద్రునిచూచి నీచేధ్యానించ బడునది ఎవరు? అని ప్రశ్నింపబడుచు నాచిత్తమునందు ఆలంబము నొందుచున్న ఒక పురుషుని యొక్క స్వరూపమును నేనుచెప్పగల నని ఆరంభించి అనేక పురుషులకు అతడొక్కడే కారణమగుచున్నాడని చెప్పియున్నాడు. ఈపురుషుడు వృద్ధిక్షయాదిరహితుడును సర్వ వ్యాప్తుడునుఅయినీచేతను నాచేతను ఇతరులచేతను చూచుటకుశక్యము గాని వాడైయున్నాడు అనియు చెప్పియున్నాడు. ఇతడు అందరి శరీరములలో నివసించు చున్నప్పటికి కర్మలచే స్పృశింపబడుటలేదు. నేను నీవుఅను బేదములేకుండా అందరిలోను నివసించుచున్న ఈఅంత రాత్మ విశ్వమూర్ధముననున్నవాడై క్షేత్రమను సంజ్ఞగల శరీరములకు తద్బీజభూతములయిన శుభాశుభకర్మలను తెలుసుకొనుటవలన ఇతడు క్షేత్రజ్ఞుడని వ్యవహరింపబడుచున్నాడు అతని గతి ఆగతులు తెలిసి కొనుటకు శక్యముగానివి అతనియొక్క మహత్వముపురుషత్వమునుతెలిసి కొనుటకుశక్యముగాదు. అందువలనఅతడొక్కడే మహాపురుష సంజ్ఞను ధరించియున్నాడు. ఈ ఒక్క పురుషుడే విశ్వరూపముగలవాడు. అని తెలిపియున్నాడు. ఈప్రకారమగుపరమాత్మనే ఉపనిషత్సంబంధ పురుషులు కోరుచున్నారు. కాని కొందరు ఇతరులగు సాంఖ్యా దులు ప్రత్యగాత్మను కోరుచున్నారు. వారిలో పరమాత్మఎల్లప్పుడు

సత్త్వాది గుణత్రియ వర్జితుడని కర్మఫలములచే అంటుకొనుట లేదని అతడే పరమాత్ముడగు నారాయణుడని అతడే సర్వాత్మపురుషుడని కాని ఇతరమయిన ఆత్మకర్మవశత్వముచేబంధమునుపొందుచుముక్తిని పొందుచున్నదని తెలియుచున్నది. పాకృతశరీరముచే లెస్సగా సృష్టింపబడుచున్నాడని ఈ ప్రకారము బహువిధమగు పురుషుడునీకు చెప్పబడియున్నాడు. అట్టి ఈ మహాపురుషుడే బ్రహ్మాదులను సృష్టించుచున్నాడు. వాసుదేవాది రూపముచే తన ఆత్మను నాలుగు విధములుగా విభజించి తనయిష్టమువచ్చినట్లుఆడుకొనుచున్నాడని చెప్పితిని అని వైశంపాయనుడు జనమేజయునకుబదులుపలికెను. ఇచట అనేక పురుషులకు ఒకడే కారణం అనిచెప్పబడు పురుషునిగూర్చి చెప్పబోవుచున్నాననే వైశంపాయనుని ప్రతివచనచేయగా వచనభంగీస్వారస్యమువలన ఉత్తరత్ర ఒక పురుషునకు శ్రేష్ఠపర్యవసిత ప్రతిపాదనమువలన పురుషబహుత్వమునకు నిగమనము ఉండుటవలన జనమేజయుడడిగిన రెండు ప్రశ్నలలో రెండవదియైన అనేకాత్మలలో ఎవడు శ్రేష్ఠుడు? ఏదికారణము? అను ప్రశ్నకు ప్రతివచనము ఇదియని స్పష్టముగా తెలియుచున్నది. అందువలన ద్వితీయ ప్రశ్నకు ఆత్మబహుత్వపక్షముండుటచే తత్ప్రతివచన భూతమైనదానికంతటికి సందర్భ ఆత్మబహుత్వవిషయమేయని నిశ్చయింపబడుచున్నది. ఈ ప్రకారముతదంతర్గతమగువ్యాసోక్తముగాచెప్పబడుపురుషైకాత్మ్యం పరిగృహీతపక్షవిరోధమువలనఆత్మైక్యరూపము కాదు మరియు పురుషులకుఒకే ఆత్మచే విశిష్టత్వము. ఏకఃఆత్మఏషాంతే.ఏకాత్మనఃతేషాంభావ ఐకాత్మ్యం పురుషాణామైకాత్మ్యమ్ పురుషైకాత్మ్యమ్ అను ఉత్పత్తిచే ఉక్తార్థలాభము. అందువలన పురుషులకు కారణభూతమగు ఆత్మను

గూర్చి చెప్పబోవుచున్నానని ప్రతిజ్ఞచేసి ఇట్టిపురుషైకాత్మ్య కథనము వలన అందరికీ ఆత్మభూతుడైన పురుషుడే కారణమని చెప్పబడుచున్నది. కారణత్వమే ఇచట ఉపాదానత్వము. దీనిచే జగచ్ఛరీరకుడు పరమాత్మ జగదుపాదాన కారణమని ఫలించినది. ఆట్టి ఈ విషయము నందుదాహృతమయిన బ్రహ్మరుద్ర సంవాదరూప ఇతిహాసముచే విశదముగా తెలియుచున్నది. అచటనే "బ్రహ్మణాబహూనాం పురుషాణాం స యోని ః ఉచ్యత" అనువాక్యముచే తనచే ఆలోచింపబడుపురుషునకు జగదుపాదానతనుపలికి అతనికి నిర్వికారత్వకథనముచే స్వరూపము వలన ఉపాదానత్వానుపపత్తిని స్ఫురింపజేసి సర్వవ్యాప్తత్వకీర్తనచేఅతనికినియమనార్థవ్యాప్తి అందరికీఅంతరాత్మత్వోక్తిచే ఉపాదానతా నిర్వాహకమునునియమనార్థవ్యాప్తికృతమగుజగత్తునకు అతనికిని శరీరాత్మభావసంబంధమును విశ్వమూర్ధత్వాది ఉపవర్ణనచే జగదుపానత్వానుగుణజ్ఞానశక్త్యాది పుష్కలతను ఆయాక్షేత్ర హేతుభూత శుభాశుభకర్మవేదితృత్వ ఉక్తిచే దేవాదివిచిత్రసృష్టి హేతుత్వమునా విష్కరించి అతడే దేవమనుష్యాది విశ్వరూపముచే అవస్థితుడైయున్నాడు అనుఉక్తిచే జగచ్ఛరీరకుడగు అతడేకారణము కార్యమని స్ఫుటీకృతమయినది. ఈ ప్రకారము ఉదాహృతబ్రహ్మరుద్ర సంవాదమందు జగదుపాదాన భూతమగు పరమాత్మను కొందరు కోరుచున్నారు. మరి కొందరుప్రత్యగాత్మనుకోరుచున్నారనిపలికిపరమాత్మప్రత్యగాత్మలకు అకర్మవశ్యత్వరూపమైధర్మోక్తిచేవాటి స్వరూపభేదమును పరమాత్మ యొక్క విశ్వమూర్ధత్వ మహాపురుషత్వాది కథనముచే సర్వవేద సారభూత పురుషసూక్త ప్రతిపన్నత్వముచే అతనికి దురవహ్నవతను దేవతావిశేషరూపతను చతుర్ముఖాదులకుతత్సృష్టిత్వమునుఉపదేశించి నాలుగు విధములయిన వ్యూహస్వేచ్ఛావిహారవర్ణనచేజగద్వ్యాపారము

నకు లీలా రూపత్వమునుచూపించడమైనది. అందువలన కూడవ్యాసో పదిష్టత్వముచే చెప్పబడ్డ పురుషైకాత్మ్యం ఆత్మైక్యరూపము కాదు, పూర్వోక్తరూపమేయని స్పష్టముగా తెలియుచున్నది. తద్విషయక ముగా ఉదాహృతమయిన దర్శిత బ్రహ్మరుద్ర సంవాదము నందు జీవాత్మ పరమాత్మకు బహువిధమైధర్మైక్య ప్రతిపాదనముండుట వలన జగద్వ్యాపారమునకు క్రీడారూపత్వకథనముచే భ్రాంతికల్పితబేదాను వాదము అను ఉక్తికి అయోగముండుటవలన, భ్రాంతవ్యాపారము నకు క్రీడారూపత్వము అంగీకరింపబడుటలేదు.అట్టి జగచ్ఛరీరకుడగు నారాయణుడే జగదుపాదాన కారణమని వ్యాససిదాంతమను నేయర్థము మహాభారతమున ప్రతిపాదింపబడినదని సిద్ధించినది.

ఇచట "ఉత్సర్గేణాపవాదేన ఋషిభిఃకపిలాదిభిః। అధ్యాత్మచింతా మాశ్రిత్యశాస్త్రాణ్యుక్తాని భారతే"అనివలికి "సమాసేవ తు యద్వ్యాసః పురుషైకాత్మ్యముక్తవాన్" అను అబిధానమువలన కపిలాదులచే ఆత్మ బహుత్వవిషయము శాస్త్రమువలె వ్యాసునిదే చెప్పబడిన సిద్ధాంత విషయము కించిచ్ఛాస్త్రముగా రచింపబడినదని తెలియుచున్నది. ఆశాస్త్రము బ్రహ్మమీమాంసాశాస్త్రమైయుండవచ్చునుఇతరులచేరచింప బడ్డ తద్విషయశాస్త్రము అనుపలంభమగుటవలన బ్రహ్మమీమాంసా శాస్త్రమునకువలె ఈ సిద్ధాంతము అను అకామముచేతనే స్వీకరింప దగినది అందువలననే లక్ష్మీకాంతుడగునారాయణుడు పరతత్వముఅను నీఅంశమునందు మహాభారత సంవాదముకూడా చూపించబడినది. ఇప్పుడు అప్రాకృత దేశవిశేషావస్థితునకు తత్ప్రాప్తిపూర్వక తత్సా యుజ్య ప్రాప్తియే మోక్షపురుషార్థమన్న చోట అసంవాదము చూపించ

బడుచున్నది. బ్రహ్మవిద్యాఫలము పరమాత్మాధిష్ఠిత స్థానవిశేష ప్రాప్తి.ఆస్థానము అప్రాకృతమైనది.నిత్యమైనది. సకలేతరవిలక్షణమ యినది. పరమాత్మాసాధారణమైనదికూడా. దానినిచేరుకొనుటప్రకృతి మండలముఅతిక్రమణమైనతర్వాతఆమార్గశేషాధిగమ్యముతత్స్థానస్థిత వాసుదేవప్రాప్త్యనంతరభావినిముక్తిముక్తుడునుబ్రహ్మసాధర్మ్యమును పొందుచున్నాడు ఆనంద విశేషమునను భావించు చున్నాడు అతడు మరలతిరిగిరాడనిమహాభారతనిర్ణయముఅదియుక్తమే.మోక్షధర్మపర్వ మందు శుకానుప్రశ్నయందలి 264 అధ్యాయమునశుకునిగూర్చివ్యాస వచనము ఇట్లున్నది."విద్యయాతదవాప్నోతి యత్రగత్వానశోచతి। యత్రగత్వానమ్రియతే యత్రగత్వానజీర్యతే నపున ర్జాయతేయత్ర। యత్రగత్వానవర్తతే। యత్రతద్బ్రహ్మపరమమవ్యక్తమచలంధ్రువమ్। అవ్యాకృతమనాయాస మమృతం చావియోగిచ। ద్వంద్వైర్యత్రన బాధ్యంతే మానసేనచ కర్మణా। సమాస్సర్వత్రమైత్రాశ్చ సర్వభూత హితేరతాః॥" అని ఇచట పరమాత్మా ధిష్ఠితస్థాన విశేషప్రాప్తి విద్యా ఫలమని స్పష్టమైనది. అతని స్థానమునకు అప్రాకృతత్వాది చెప్ప బడినది. అచటనే మోక్షధర్మ పర్వమందు జాపకోపాఖ్యానమున 199వ అధ్యాయము నందు ధర్మరాజు యెడల భీష్మవచనము "అయాని యానిస్థానాని దేవానాం అమలాత్మనామ్। నానాసంస్థాన వర్ణానినానా రూపఫలానిచ। దివ్యాని కామచారీణి విమ నాని సభాస్తథా। ఆ క్రీడా వివిధారాజన్ పద్మిన్యశ్చామలోదకాః।చతుర్ణాంలోకపాలానాంశుక్రస్యాథ బృహస్పతేః" అని ఆరంభించి "ఏతేవై నిరాయాస్తా తస్థానస్యపరమా త్మనః।అభయంచానిమిత్తంచనతత్క్లేశసమావృతం।ద్వాభ్యాంముక్తం త్రిభిర్ముక్తంఅష్టాభిస్త్రిభిరేవచ। చతుర్లక్షణవరంతచ్చతుష్కారణవర్జితం అప్రహర్షమనానందమశోకం విగతక్లమమ్। కాలంసంపచతే తత్రన

కాలస్తత్ర వై ప్రభుః। సకాలస్య ప్రభూరాజన్ సర్వస్యాపి తధేశ్వర ఆత్మా కేవలతాం ప్రాప్తస్తత్ర గత్వా న శోచతి। ఈదృశం పరమం స్థానం నిరయాస్తే చ తాదృశాః" ఇచట త్రిభిర్ముక్తమను వాక్యముచే గుణత్రయవర్జితత్వకధనము వలన "అప్రాకృతం న కాలస్తత్ర వై ప్రభుః" అను వాక్యముచే కాలకృతపరిణామాద్యభావాభిధానము వలన నిత్యత్వమును "ఏతే వై నిరయాస్తాతస్థానస్య పరమాత్మనః" అను వాక్యముచే అతిరమణీయ బోగభోగోపకరణ భోగస్థానసమృద్ధ ములగు లోకపాలాది స్థానములకుకూడా తదపేక్షమగు నిరతిశయోక్తి చేతను అభయత్వాదుక్తిచేతను సకలేతర లక్షణత్వమును "ఆత్మా కేవలతాం ప్రాప్తస్తత్రగత్వానశోచతి" అను వాక్యముచెముక్తిస్థానత్వ మును చెప్పబడినది. తదారోహమునకు ప్రకృతిమండలాతిక్రమణా ననంతర భావిత్వము చెప్పబడినది. ఆ మోక్షధర్మపర్వమందు 307 అధ్యాయమునందు "ప్రకృతిం చాప్య తిక్రమ్య గచ్ఛత్యాత్మాన మవ్యయం। పరం నారాయణాత్మానం నిర్ద్వంద్వంప్రకృతేః పరమ్। విముక్తః పుణ్యపాపేభ్యః ప్రవిష్టస్తమనాయం।పరమాత్మానమగుణం న నివర్తతిభారత" అని ఇచట ప్రకృతిమతిక్రమ్య ప్రకృతేః పరం పరమాత్మానం గచ్ఛతి" అను ఉక్తిచే ఆదిత్యవర్ణం తమసస్తుపారే, అదిత్యవర్ణం తమసః పరస్తాత్, క్షయన్తమస్యరజసః పరాకే, అని చెప్పిన రీత్యా పరమాత్మయొక్క ప్రకృతిమండలమునకు తర్వాత నుండెడి ప్రకృతి మండలము నతిక్రమించి అతనికి దగ్గరకు వెళ్ళు చున్నాడను అర్థలాభము వలన పరమాత్మాధిష్టిత స్థానారోహణము నకు ప్రకృతి మండలాతిక్రమణానంతర భావిత్వము స్పష్టమయి నది. తదధిగమమునందలి మార్గవిశేషమునకు అచటనే మోక్షధర్మ

పర్వమందు 207 అధ్యాయమునందు "తరన్తియతయస్సిద్ధాజ్ఞాన యోగేన భారత। తే తీర్త్వాదుస్తరం జన్మవిశంతి విమలం నభః॥ తత స్తాన్ సుకృతీన్సర్వాన్ సూర్యోవహతి రశ్మిభిః। పద్మతంతువదా విశ్య ప్రవహన్విషయాన్నృప। తత్రతాన్ ప్రవహోవాయుః ప్రతిగృహ్ణాతి భారత। వీతరాగా న్యతీన్సిద్ధాన్వీర్యయుక్తాంస్తపోధనాన్। సూక్ష్మశ్శీత స్సుగంధిశ్చ సుఖస్పర్శశ్చభారత॥ సప్తానాం మరుతాంశ్రేష్ఠోలోకాన్న చ్ఛతి యశ్శుభాన్॥ సతాన్వహతి కౌంతేయనభసః పరమాం గతిమ్ నభోవహతి లోకేశరజసః పరమాం గతిం॥రజోవహతి రాజేంద్రసత్వస్య పరమాంగతిం॥ సత్యంవహతిశుద్ధాత్మా పరం నారాయణం ప్రభుం॥ ప్రభుర్వహతి శుద్ధాత్మాపరమాత్మానమాత్మనా॥ పరమాత్మానమాసాద్య తద్భూతాయతయోఽమలాః॥ అమృతత్వాయకల్పన్తే న నివర్తంతిచా భిభో॥పరమా సాగతిఃపార్థనిర్ద్వంద్వానాంమహాత్మనామ్" అని చూపించ బడినది. ఇచట భక్తియోగముచే దేహమునువదలి పరమునకు వెళ్ళెడి విద్వాంసుడు మొదటసూర్యునిచేరుకొను. అటుతర్వాతవాయు వునుపొందును తదనంతరముమనస్తత్వాధిష్టాతయగు ప్రద్యుమ్నుని పొందును. ఆ తర్వాత తమశ్శబ్దవాచ్యుడు ప్రకృత్యధిష్ఠాత మహదాది సర్గకర్తయైన అనిరుద్ధునిపొందును. ఆ తర్వాత ప్రవృత్తి శక్తియుక్త తచే రజశ్శబ్ద నిర్దిష్టుడును జీవాధిష్ఠాతయగు సంకర్షణుని పొందును తదనంతరము శుద్ధసత్వాధిష్ఠాతయైన వాసుదేవునిపొందును ఆతర్వాత పరవాసుదేవ ప్రాప్తినిచెప్పి అతనిప్రాప్తిచే అమృతుడై మరల తిరిగి రాడు అనిచెప్పబడుచున్నది. ఈ అభియుక్తులచే వ్యాఖ్యానింప బడెడి తదగుణ పారముచే కావచ్చునని నిశ్చయింపబడుచున్నది. మోక్షధర్మపర్వమందునారాయణీయమున 354అధ్యాయమునందుఇట్లు

చెప్పబడినది. "యేతు దగ్ధేంధనాలోకే పుణ్యపాప వివర్జితాః తేషాం క్షేమమధ్వానం గచ్ఛతాం ద్విజసత్తమ। సర్వలోకతమోహంతా ఆదిత్యోద్వారముచ్యతే। ఆదిత్య దగ్ధసర్వాంగా అదృశ్యాః కేనచిత్క్వచిత్। పరమాణు భూతా భూత్వాతు తదేవం ప్రవిశంత్యుత। తస్మాదపి వినిర్ముక్తా అనిరుద్ధతనౌస్థితాః। మనో భూతాస్తతో భూత్వా ప్రద్యుమ్నం ప్రవిశంత్యుత। ప్రద్యుమ్నాచ్చాపి నిర్ముక్తాజీవం సంకర్షణం తతః। విశంతి విప్రప్రవరా స్సాంఖ్యాభాగవతైస్సహ। తతస్త్రైగుణ్యహీనాస్తే పరమాత్మానమంజసా। ప్రవిశంతి ద్విజశ్రేష్ఠాః క్షేత్రజ్ఞం నిర్గుణాత్మకమ్। సర్వావాసం వాసుదేవం క్షేత్రజ్ఞం విద్ధి తత్వతః। సమాహితమనస్కాశ్చ నియతాస్సంయతేంద్రియాః। ఏకాంత భావోపగతా వాసుదేవం విశన్తితే" అని ఇచట విధూతపుణ్యపాపములగు మోక్షమార్గమునందుండు విద్వాంసులకు మొదట ఆదిత్యమండలమును అటు తర్వాత అనిరుద్ధుని అటు తర్వాత మనోధిష్ఠాత ప్రద్యుమ్నుని ఆతర్వాత జీవాధిష్ఠాతసంకర్షణుని ఆ తర్వాత వాసుదేవుని ప్రాప్తియు చెప్పబడినది. మోక్షపర్వమునందలి నారాణీయమునందు 347 వ అధ్యాయమునందు ముక్తునకు వాసుదేవ ప్రాప్త్యనంతర సంభావిత్వము చెప్పబడినదిః "యం ప్రవిశ్యభవన్తీహముక్తా వై ద్విజసత్తమాః స వాసుదేవోవిజ్ఞేయ. పరమాత్మాసనాతనః" అనియున్నది. ఇచట "యం ప్రవిశ్యముక్తా భవన్తి" అను ఉక్తిచే యచ్ఛబ్ద నిర్దిష్టమయినది ముక్తుడును వాసుదేవ సాధర్మ్యమును పొందుచున్నాడని మోక్షధర్మపర్వమందు వశిష్ట కరాళ జనకసంవాదమందు 313వ అధ్యాయమందు చెప్పబడినది. "ఏవమేష ప్రముచ్యేత నాన్యథేతి వినిశ్చయః। పరేణ పరధర్మాచభవత్యేష సమేత్యవై॥ విశుద్ధధర్మా శుద్ధేబుద్ధేనచసబుద్ధిమాన్। విముక్తధర్మాము

క్తేనసమేత్యపురుషర్షభ। వియోగధర్మణా చైవ వియోగాత్మాభవత్యపి।
విమోక్షిణావిమోక్షీచసమేత్యేహతథాభవేత్।శుచికర్మణాశుచిశ్చైవభవత్య
మితదీప్తిమాన్ విమలాత్మాచభవతిసమేత్యవిమలేనవై। కేవలాత్మాతథా
చైవ కేవలేన సమేత్యవై। స్వతంత్రశ్చస్వతంత్రేణ స్వతంత్రత్వమవా
ప్నుయాత్" అని యున్నది. ఇచట "పరేణపరధర్మాచ భవత్యేషసమే
త్యవై" అను వాక్యముచే పరబ్రహ్మచే పొందినది పరధర్మాః పరస్య
ఇవధర్మోయస్యసః పరధర్మాః అని వ్యుత్పత్తి. పరబ్రహ్మసమానధర్మ
ములు కలవానివలె అగుచున్నాడు అని తెలియుచున్నది. సామాన్య
ముగా పరబ్రహ్మ సాధర్మ్య ప్రాప్తిని తెలిపి విశేషముగా అవిద్యా
రహితత్వసర్వసాక్షాత్కర్తృత్వ సంసార బంధరహితత్వ దుఃఖ వియు
క్తత్వ మహానందవత్వ అకర్మకమూల వ్యాపారవత్వ సత్వాది గుణ
రహితత్వ ప్రాకృకదేహేంద్రియాది సంబంధ వర్జితత్వ అకర్మవశ్య
త్వములచే పరమాత్మసాధర్మ్యప్రాప్తి చెప్పబడినది. ఇచట "విశుద్ధ
ధర్మాశుద్ధేన" అనుచోట శుద్ధాది శబ్దము నిత్యశుద్ధాదిపరము ఏ ప్రకా
రము "సిద్ధే శబ్దార్థసంబంధే" అనుచోట సిద్ధపదము నిత్యసిద్ధపరము
దానివలె ఇది అందువలన ఇచట ఉపాత్తములయిన రెండింటిలో
ఒకటి నిత్యశుద్ధ్యాదిమత్త్వము. వేరొకటి స్థానవిశేషావస్థిత తత్ప్రాప్త్యధీ
నశుద్ధ్యాదిమత్తతచేఆగంతుక శుద్ధ్యాదిమత్వముఅనిచెప్పబడుచున్నది.
"విమోక్షిణా విమోక్షీ" అనుచోట విమోక్ష శబ్దములు "ముక్తిర్మోక్షో
మహానందః" అను అనుశాసనమువలన ఆ రెండును మహానందార్థక
ములు. అందువలన మహానందవత్వముచేసాధర్మ్యలాభమునుచూడదగి
నది. దీనిచేఉపాసకునకుపరబ్రహ్మసాధర్మ్య ప్రపంచనముచే పూర్వా
ధ్యాయమునందు సంసార నిర్విణ్ణునకు మనోరథవిషయతచే అభిహిత

మైన సామ్యశబ్దార్థము వివృతమగుచున్నది. అచటనే "యదా తు గుణ జాలం తత్ప్రాకృతం విజుగుప్సతే। పశ్యతేచ పరమ్పశ్యం తదా వశ్యంన సంత్యజేత్" అని అరంభించి "అనయాఽహం వశీభూతః కాల మేతన్న బుద్ధవాన్, ఉచ్చమధ్యమనీచాంతాం తామహం కథమావసే" అను వాక్యముచే నిర్వేదప్రకారమును తెలిపి "అపేత్యాహామిమాం హిత్వా సంశ్రయిష్యేనిరామయం అనేనసామ్యంయాస్యామి నానయా ఽహమచేతసా, క్షమం మమ సహానేన హైకత్వమనయాసహ" అనిచెప్ప బడినది ఈ ప్రకృతిచే అవశీభూతుడనగు నేను వశీకృతుడనై ఈ కాలమును తెలిసికొనలేక పోయితిని. ఇంతకాలము వ్యర్థముగనే గడ చినదని తెలిసికొనలేకపోతిని. ఉచ్చమధ్యమ అధమ నీచతమమగు దేవమనుష్యాది శరీరభేదముచే ఉత్తమ మధ్యమాది రూపావస్థితమగు ఆప్రకృతి ప్రదేశమును ఎట్లు ఆశ్రయించి ఉండగలను. ఈ ప్రకృ తిని వదలి దూరముగావెళ్ళి నిరామయమును హేయప్రత్యనీకమునై యున్న పరమాత్మను ఆశ్రయించగలను. ఈ పరమాత్మచే సాధర్మ్య మును పొందగలను. అచేతనమును జడమును అగు ఈ ప్రకృతితో సామ్యమగు జడత్వమును పొందబోవుటలేదు. ఈ పరమాత్మచే ఏకత్వ మును సామ్యమును నాకు యుక్తము. ఈప్రకృతిచేసమమగు ఏకత్వ సామ్యము నాకుయుక్తము కాదని శ్లోకార్థము. ఇచట ఏకత్వము అను పదమునకు అత్యంతసామ్యముఅను అర్థమేతీసికొనవలెను కాని స్వరూ పైక్యము తీసికొనరాదు. ఎందుకనగా మొదట తత్సామ్యమునకే ప్రస్తుతత్వముండుటవలన. ఉత్తరాధ్యాయమున ముందుచెప్పిన విధముగా సాధర్మ్యప్రాప్త్యభిధానముచే సాధర్మ్యరూపమగుఏకత్వమే ఇచట మనోరథ విషయమని స్పష్టముచేయుటవలన. ఈ విధ

మగుసాధర్మ్యప్రాప్తికి నిరతిశయానందానుభావము పునరావృత్త్య భావమును మోక్షధర్మపర్వమందు వార్ష్ణేయాధ్యాత్మయందు 219 వ అధ్యాయమునందు ప్రతిపాదితమయినది. "భగవంతమజం దివ్యం విష్ణుమవ్యక్త సంజ్ఞితం. భావేన యాన్తి శుద్ధాయే జ్ఞానతృప్తానిరాశిషః జ్ఞాత్వాత్మస్థం హరిం చైవ న నివర్తన్తి తేఽవ్యయాః। ప్రాప్యత త్పరమం స్థానం మోదన్తేఽక్షరమవ్యయమ్"అనియున్నది.అక్షరమును అవ్యయమును అగు పరమగుస్థానమునుపొంది తిరిగివచ్చుటలేదు అని అన్వయము. ఇచట "మోదంత" అనువర్తమానవ్యపదేశముచే ఆనందమునకుఅవిచ్ఛేదము సూచితము,ఇచట ముక్తునకు ఆనందానుభవము అను కంఠోక్తిచే "విమోక్షిణా విమోక్షీ" అనిముందు ఉదాహరించిన శ్లోకమునందువిమోక్షశబ్దముచేఆనందము "వివక్షితమైనదని నిశ్చయింపబడు చున్నది. వాసుదేవునిపొందిన వాడికి పునరావృత్త్య భావమనిముందుపేర్కొనబడిన అనేకాధ్యాయములలో ప్రతిపాదితమైనది చూడదగినది. ఇచట "యం ప్రవిశ్య భవన్తీహ ముక్తా వై ద్విజసత్తమాః।సవాసుదేవోవిజ్ఞేయః పరమాత్మా సనాతనః" అనుచోట "యం ప్రవిశ్యముక్తాభవన్తిన వాసుదేవః" అనువాక్యముచే ముక్తులగు చున్నారను శబ్దనిర్దిష్టస్వరూపావిర్భావ పూర్వభావిప్రాప్తి కర్మభూతమగు వస్తువు వాసుదేవుడనిజ్ఞాపనముచేయుటచే పరం జ్యోతిని పొంది తనరూపముచే అభినిష్పన్నుడగు చున్నాడను శ్రుతియందు పరంజ్యోతి శబ్దనిర్దిష్టుడు వాసుదేవుడనిజ్ఞాపకము చేయబడుచున్నది. అచట పరంజ్యోతి స్వరూపావిర్భావ పూర్వభావ్యుప సంపత్త్యపరాభిధాన ప్రాప్తికర్మతచే నిర్దిష్టమగు ఇట్టి విద్వాంసుని శరీరమునుండి ఉత్క్రాంతమైనదాని మార్గవిశేషముచే ప్రకృతిమండలోర్ధ్వదేశవర్తి పరమ పదాఖ్యస్థానవిశేషావస్థిత వాసుదేవప్రాప్తిచే స్వరూపావిర్భావ రూపముగుముక్తి అగుచున్నది. ముక్తుడను వాసుదేవునిచే సమానా

నందవత్స్వరూపసాయుజ్యమును పొంది తిరిగివచ్చుటలేదను శారీరక మీమాంసయందలి ఉత్క్రాన్తిపాదాది ప్రతిపాద్యర్థము ఇచటవివరించ బడినది. ఇచటగల భేదమిది. శారీరక మీమాంసయందు అర్చిరాదిచే గతి చెప్పబడినది.ఇచటమార్గాంతరముచే చెప్పబడినది. ఆవిధముగ శ్రియఃపతి నారాయణ దే పరం బ్రహ్మ. ఆ ప్రాకృతదేశ విశేషము నందు తత్సాయుజ్య ప్రాప్తియే మోక్షపురుషార్థమని మహాభారతము నందు ప్రతిపాదించబడినదని సిద్ధించినది.

ఏదీ మహాభారతము నందలి వాసుదేవావతార రూపమగు కృష్ణునకు శివపూజనముచే సకలవరలాభోక్తిచే సాక్షాత్ప్రతిపాదిత నిర తిశయ ప్రభావశాలి సాక్షాత్తుపరంబ్రహ్మయని సంభావ్యమానమగుట వలనఅంతకంటెపూజ్యునకుఏపారమ్యమువ్యంజనావృత్తిచే ప్రతీయమా నమగుచున్నదో అదేమహా భారతవాచ్యనారాయణచరిత్రద్వారావ్యజ్య మానమగుప్రధాన ప్రతిపాద్యము మహాభారతమున గొప్ప ఉత్కృష్ట మయిన కావ్యము. ఈ ఉత్తమ కావ్యమునకు వాచ్యాతి శాయియైన ఏ వ్యంగ్యమున్నదో అదే ప్రధానము. వాచ్యముకాదు.ఇచట వాచ్యము పరబ్రహ్మత్వ సంభావనావహమగు నారాయణుని యొక్క నిరతిశయ మహిమ. అతనికికూడాపూజ్యతచే అంతటనిబద్ధమయిన శివునకుతద తిశాయిసగుణ పరబ్రహ్మ భావరూపమగు మహి మావ్యజ్యమానమగు ఇదియే వస్తుధ్వనిరూపము. అతడు అచట వ్యజ్యమానములగు భావ రసధ్వని అలంకారాదులచే ఉపస్కృతుడు. ప్రబంధువు యొక్క ఆశ యస్థుడై పైకి తీసికొని పోబడుచున్నాడని మహాభారతసార సంగ్రహ స్తోత్రకారునిచే ఉత్ప్రేక్షచేయబడిది. అదిఅబద్ధము మహాభారతమున నారాయణునికే అందరి కంటె పరత్వము వ్యవస్థాపితము

చేసినందువలన అతనికి శివపారమ్య ప్రతిపాదన పరతకు ఎట్లోదుర్వ చత్వముండుట వలన. మహాభారతమునందే మోక్ష ధర్మపర్వమందు భగవంతుడగు నారాయణునకు పరబ్రహ్మత ఆరోపించి అదియే మరల మరల అభ్యసించి అతనికంటె పరమగు వస్తువుని నిషేధించి తదుపాస కునకు అపునరావృత్తి లక్షణ మోక్షాఖ్య పరమ ఫలావాప్తిని చెప్పి అతనికే బ్రహ్మపరతను న్యాయాను గృహీత వేదాంతవాక్య సిద్ధత్వ మును చెప్పి తదుపపాదకతచే అతనికి బ్రహ్మరుద్రాది సకల జగత్సృష్టత్వం బ్రహ్మరుద్రాదులకు ఆయా అధ్యక్షతను బ్రహ్మరు ద్రాదులచే ఉపాస్యత్వం వాటికి జగత్పూజ్యత్వ జగదర్థిత వరప్రద త్వావరదాతృత్వమునుముముక్షువులచేఉపాస్యత్వమునుముక్తప్రాప్య త్వమునుసత్వోత్కర్షాదాయకజాయమానపురుషవిషయదృష్టికత్వమును బ్రహ్మరుద్రాదులచే దుర్దర్శత్వమును బ్రహ్మరుద్రాది సకలచేతనాంత రాత్మత్వమునుఅకర్మవశ్యత్వమునుసర్వశ్రేష్ఠత్వమును అనితరసాధార ణ్యముచేమహాపురుషశబ్దవాచ్యత్వమునుసాంఖ్యయోగపాశుపతాదిపంచ సిద్ధాంతపర్యవసానత్వభూమిత్వము మొదలగునవినారాయణునకుసర్వో త్కృష్టతా సాధకమునుపదేశించి బ్రహ్మరుద్రాదులకు తదాదిష్టమార్గముచే సృష్టిసంహారకర్తృత్వమునువాటికచటనిమిత్తమాత్రత్వమునుముముక్షు వులచే అనుపాస్యత్వమును పరిమితఫల ప్రదత్వమును రజస్తమోభి భూతమనస్కత్వావహజాయమానపురుషవిషయదృష్టికత్వమును మొద లగు నారాయణాదపకృష్ట సాధకమునుచెప్పి ఉపసంహారముచేయుడ మైనది. అదియుక్తమే మోక్షధర్మపర్వమందు మనుబృహస్పతిసంవా దమునందు304వఅధ్యాయమున "పృథివీరూపమపామిహమహత్తరం. అద్భ్యోమహత్తరం తేజస్తేజసః పవనోమహాన్. పవనాచ్చమహద్భ్యోమత

స్మాత్పరతరం మనః। మనసోమహతీ బుద్ధిర్బుద్ధేఃకాలోమహాన్స్మృతః। కాలాద్ధి భగవాన్విష్ణుర్యస్యమిదం జగత్. నాదిర్న మధ్యం నైవాన్త స్తస్యదేవస్యవిద్యతే.అనాదిత్వాదనంతత్వాచ్చసోఽవ్యయః తద్బ్రహ్మ పరమం ప్రోక్తం తద్ధామపరమంపదం. తద్గత్వాకాల విషయాద్వి ముక్తా మోక్షమాశ్రితాః అని అచటనే 210 వ మనుస్మృత్యధ్యాయ మున” శ్రీవత్సాంకం జగద్బీజ మనన్తం లోకసాక్షిణమ్. పురా నారా యణం దేవం నారదః పర్యపృచ్ఛత. అక్షరం పరమం , బ్రహ్మ నిర్గుణంతమసఃపరమ్” అని అచటనే 212 వ అధ్యాయమునగురుశిష్య సంవాదమందు “యత్తదక్షరమవ్యక్తమమృతం బ్రహ్మశాశ్వతమ్. వదన్తిపురుషవ్యాఘ్రకేశవంపురుషర్షభమ్” అనిఅచటనారాయణీయము నందలి 349 వ అధ్యాయమునందు “ఏవమేష మహాభాగపద్మనాభ స్సనాతనః” అని ఆరంభించి “ఏష వై తత్పరం బ్రహ్మవిజ్ఞేయోన చక్షుషా. ఏవమేతత్పురాదృష్టం మయా వై జ్ఞానచక్షుషా” అనువాక్య మునందు నారాయణునకు పరబ్రహ్మత్వము రెండు మారులుగా చెప్పబడినది అదే ప్రకారముగా నారాయణున కంటె పరమగువస్తువు లేదని నారాయణీయమునందలి 347 వ అధ్యాయమున “అవ్యక్తం పురుషేబ్రహ్మ నిష్కలే సంప్రలీయతే, నాస్తితస్మాత్పరతరః పురుషా ద్వైసనాతనాత్. నిత్యం హి నాస్తి జగతిభూతం స్థావరజంగమమ్. ఋతేతమేకం పురుషం వాసుదేవం సనాతనమ్” అని చెప్పబడినది. తదుపాసకునకు మోక్షాఖ్యమగు పరమ ఫలావాప్తి మోక్షధర్మమునందలి 219 వ అధ్యాయమునందు “భగవంతమజం దివ్యం విష్ణుమవ్యక్త సంజ్ఞితం.భావేనయాంతిశుద్ధాయే జ్ఞానతృప్తా నిరాశిషః। జ్ఞాత్వాత్మస్థం హరించైవ న నివర్తంతి తేవ్యయాః। ప్రాప్యతత్పరమం స్థానం

మోద స్తేక్షర మవ్యయమ్" అని చెప్పబడినది. అట్లే శాంతి పర్వము నందలి నారాయణీయమున 350వ అధ్యాయమున "చతుర్విధా మమ జనాభక్తా ఏవ హి యే శ్రుతం. తేషామేకాన్తిన శ్శ్రేష్ఠాస్తేచైవానన్య దేవతాః। అహమేవగతిస్తేషాంనిరాశీఃకర్మకారణామ్. యేతుశిష్టాస్త్రయో భక్తాః ఫలకామాహి తే మతాః॥ సర్వేచ్యవన ధర్మాణః ప్రతిబద్ధస్తు మోక్షభాక్" అని ఇచట అర్జునుని ఎడల భగవద్వచనమున నాలుగు విధములగు భగవద్భక్తులలో నాలుగవవాడైన ప్రతిబుద్ధశబ్దనిర్దిష్టు లగు జ్ఞానులకు మోక్షఫలావాప్తి స్పష్టమయినది. నారాయణునకే పర తత్వరూపతచే న్యాయానుగృహీత వేదాంతవాక్యసిద్ధత్వము చెప్పబడి నది. మోక్షధర్మపర్వమునందలి347వ అధ్యాయమున "తత్వంజిజ్ఞాస మానానాం హేతుభిస్సర్వతోముఖైః। తత్వమేకోమహా యోగీహరిర్నా రాయణః ప్రభుః" అని అతనికే పరబ్రహ్మత్వోపపాదనకై అతనికి బ్రహ్మరుద్రాది సకలజగత్స్రష్టృత్వము చెప్పబడినది. నారాయణీయ మునందలి 350వ అద్యాయములో "నమోఽతియశసే తస్మై దేవానాం పరమాత్మనే. నారాయణాయ విశ్వాయ నిర్గుణాయ గుణాత్మనే. యస్య ప్రసాదజో బ్రహ్మరుద్రశ్చ క్రోధసంభవః॥ యోసౌ యోనిర్హిసర్వస్య స్థావరస్యచరస్యచ. అష్టాదశగుణం యత్తత్సత్వం సత్వవతాం వర. ప్రకృతిస్సా పరామహ్యం రోదసీయోగధారిణీ. ఋతుసత్యాఽమరాఽజ య్యాలోకానామాత్మసంజ్ఞితా. తస్మాత్సర్వాః ప్రవర్తన్తే సర్గప్రలయ విక్రియాః తపోయజ్ఞశ్చయష్టాచ పురాణపురుషోవిరాట్. అనిరుద్ధ ఇతి ప్రోక్తోలోకానాం ప్రభవాప్యయః బ్రాహ్మేరాత్రిక్షయే ప్రాప్తేతస్య హ్యమితతేజసః ప్రసాదాత్ప్రాదురభవత్పద్మం పద్మనిభేక్షణ. తతో బ్రహ్మాసమభవత్సతస్యైవ ప్రసాదజః। అహ్నః క్షయేలలాటాచ్చతతో

దేవస్య వై పథా. క్రోధావిష్టస్య సంజజ్ఞే రుద్రసంహారకారకః" అని అర్జునుని గూర్చి కృష్ణునివచనము. అట్లే అచటనే 357 అధ్యాయమున వైశంపాయనవచనము-"యత్కించిదిహలోకేవై దేహబద్ధం విశాంపతే. సర్వం పంచభిరావిష్టం భూతైరీశ్వరబుద్ధిజైః ఈశ్వరోహి జగత్స్రష్టా ప్రభుర్నారాయణో విరాట్‌భూతాన్తరాత్మవరదస్సగుణో నిర్గుణోఽపిచ. భూతప్రలయమత్యంత శృణుష్వ నృపసత్తమ. ధరణ్యామథలీనాయామ ప్సువైకార్ణవేపురా. జ్యోతిర్జ్యోతే జలేచాపి లీనేజ్యోతిషిచానలే. వాయౌ చాకాశసంలీనే ఆకాశేచమనోఽనయే. వ్యక్తేమనసి సంలీనేవ్యక్తేచావలీ క్తతాంగతే. అవ్యక్తే పురుషం యాతే పుంసి సర్వగతేఽపిచ. తమ ఏవాభవత్సర్వం నప్రాజ్ఞాయత కించన. తమసోబ్రహ్మసంభూతం తమోమూలామృతాత్మకం. తద్విశ్వభావ సంజ్ఞాతం పౌరుషీం తను మాశ్రితమ్. సోనిరుద్ధఇతిప్రోక్తస్తత్ప్రధానం ప్రచక్షతే. తదవ్యక్త మితిజ్ఞేయం త్రిగుణం నృపసత్తమ. విద్యాసహాయవాన్దేవో విష్వ క్సేనో హరిః ప్రభుః అప్స్వేవ శయనంచక్రే నిద్రాయోగముపాగతః. జగతశ్చింతయన్ సృష్టించిత్రాంబహుగుణోద్భవామ్. తస్యచింతయత సృష్టిం మహానాత్మ గుణస్స్మృతః అహంకారస్తతో బ్రహ్మసతుచతు ర్ముఖః హిరణ్యగర్భో భగవాన్సర్వలోకపితామహః" అని ఇచట ఆది సృష్టికర్తృత్వం నారాయణునికేయని స్పష్టముగా చెప్పబడినది. ఈ ప్రకారమిచటకూడా జగత్స్రష్టుత్వాభిధానము చూడదగినది. ఈజగత్స్ర ష్టృత్వవచనముచే జగత్కారణత్వ రూపబ్రహ్మలక్షణయోగముచూపించ బడినది. బ్రహ్మరుద్రాదులకు మోక్షధర్మపర్వమునందలి 206 వ అధ్యాయమునందు అయా అధ్యక్షప్రదత్వము చెప్పబడినది "తతః కృష్ణోమహాభాగః పునరేవయుధిష్ఠిర" అని ఆరంభించి "స ఏవం చతురో

వర్ణాన్ సమః త్వాద్యమహాతపాః। అధ్యక్షం సర్వభూతానాం ధాతార మకరోత్స్వయం. వేదవిద్యా విధాతారం బ్రహ్మాణమమితద్యుతిం.భూత మాతృగణాధ్యక్షం విరూపాక్షం చ సోఽసృజత్.శాసితారంచ పాపానాం పితౄణాం సమవర్తినమ్.అసృజత్సర్వభూతాత్మా నిధిపంచ ధనేశ్వరం యాదసామసృజన్నాథం వరుణం చ జలేశ్వరం. వాసవం సర్వదేవా నామధ్యక్షమకరోత్ప్రభుః" అని ఉన్నది. ఇచట ఉపక్రమమునందు "అధ్యక్షం సర్వభూతానాం ధాతారమకరోత్స్వయమ్" అని చివర "వాసవం సర్వదేవానామధ్యక్షమ కరోత్ప్రభుః" అనియు బ్రహ్మ వాసవుల కచట అధ్యక్షీకరణ శ్రవణమువలన మధ్యమమున కూడా అధ్యక్షుని సృజించినాడను వాక్యముచే అచట చట అధ్యక్షీకరణమే వివక్షితమైనదని నిశ్చయింపబడుచున్నది. నారాయణునకు బ్రహ్మ రుద్రాదులచే ఉపాస్యత్వము నారాయణీయము నందలి 350 వ అధ్యా యమునందు చెప్పబడినది."సబ్రహ్మకా స్సరుద్రాశ్చ సేంద్రాదేవాస్స మహర్షిభిః, అర్చయంతి సురశ్రేష్ఠం దేవంనారాయణం హరిమ్ భవి ష్యతాం వర్తతాం చ భూతానాం చైవభారత. సర్వేషామగ్రణీర్విష్ణు స్సేవ్యః పూజ్యశ్చ నిత్యశః" అనిపూర్వోక్తాధ్యయనమున చెప్పబడినది ఇచట సురశ్రేష్ఠుడని అందరికీ అగ్రణి యనే విశేషణద్వయముచే నారాయణునికి బ్రహ్మరుద్రాదులచే సేవ్యతయందు అందరికంటెశ్రేష్ఠ త్వమే నిమిత్తమనివ్యంజితమయినది. బ్రహ్మాదులకు జగత్పూజ్యత్వ జగదర్థితవరప్రదత్వము మొదలగు వరదాతృత్వము అచటనే 357 అధ్యాయమునందు భగవద్వచనమునందు చెప్పబడినది అందువలన "మయాసృష్టః పురా బ్రహ్మ మాం యజ్ఞమయజత్స్వయం। తత స్తస్మైవరాన్ప్రీతో దత్తవానస్మ్యనుత్తమాన్। మత్పుత్రత్వంచ కల్పాదౌ

లోకాధ్యక్షత్వమేవచ. అహంకారకృతం చైవ నామపర్యాయవాచకం. త్వయా కృతాం చ మర్యాదాం నాతిక్రంస్యతికశ్చనత్వంచైవ వరదో బ్రహ్మన్ వరేప్సూనాంభవిష్యసి. సురాసురగణానాం చ ఋషీణాం చ తపోధన. పితౄణాం చ మహాభాగ సతతం సంశితవ్రత. వివిధానాం చ భూతానాం త్వముపాస్యోభవిష్యసి. ప్రాదుర్భావగతశ్చాహం సురకార్యేషు నిత్యదా. అనుశాస్యస్త్వయా బ్రహ్మ న్నియోజ్యశ్చ సుతోయధా. ఏతాంశ్చాన్యాంశ్చ రుచిరాన్బ్రహ్మణేఽమిత తేజసే. ఏవం రుద్రాయమనవేఽన్యాయామిత తేజసే. అహం దత్వావరాన్ప్రీతో నివృత్తిపరమోఽభవమ్" అని.యున్నది. అట్లేఅచటనే 349 వఅధ్యాయమున దేవతలనుద్దేశించి భగవద్వాక్యము "ఏషలోకగురుర్బ్రహ్మ జగదాది కరః ప్రభుః। ఏషమాతాపితాచైవ యుష్మాకంచపితామహః మయానుశిష్టోభవితాసర్వభూతవరప్రదఃఅస్యైవచానుజోరుద్రోలలాటా ద్య స్సముత్థితః। బ్రహ్మానుశిష్టోభవితా సర్వభూత వరప్రదః" అనియున్నది. ఇచట భగవదనుశాసనముచే బ్రహ్మకు సకలభూత వరప్రదత్వము స్పష్టమయినది. కాని నారాయణునకు ముముక్షూ పాస్యత్వము నారాయణీయమునందలి శ్వేతద్వీపవాసి వృత్తాంతాదు లందు ప్రపంచితమయినది. ముక్తప్రాప్యత్వము ముందుఉదాహ రించబడినమోక్షధర్మపర్వాంతర్గతమయిన 302 వఅధ్యాయమునందలి "పరమా సాగతిః పార్థనిర్ద్వంద్వానాం మహాత్మనామ్" అనువచనము నందు స్పష్టముచేయబడినది. సత్వోత్కర్షాధాయక జాయమానపురుష విషయ దృష్టికత్వము 350 వ అధ్యాయమున చెప్పబడినది. "జాయ మానం హి పురుషంయంపశ్యేన్మధుసూదనః। సాత్వికస్సతువిజ్ఞేయో భవేన్మోక్షార్థచింతకః" అను వాక్యముచే బ్రహ్మరుద్రాదులచే దుర్దర్శ త్వము బ్రహ్మరుద్రాదిసకల చేతనాంతరాత్మత్వముఅకర్మవశత్వము,

సర్వ శ్రేష్ఠత్వ అనితరసాధారణ్యముచే మహాపురుషశబ్దవాచ్యత్వమును 361 అధ్యాయమునందు "న స శక్యస్త్వయా ద్రష్టుం మయా న్యైర్వా ఒపిసత్తమ. సగుణైర్నిర్గుణైర్విశ్వో జ్ఞానగమ్యోహ్యసౌస్మృతః మమాంతరాత్మాతవచయే చాన్యేదేహి సంజ్ఞితాః। సర్వేషాం సాక్షి భూతోఽసౌన గ్రాహ్యః కేనచిత్క్వచిత్।వసన్నపి శరీరరేషు న సలిప్యతి కర్మభిః। తస్యైకస్య మహత్వం హి స చైకః పురుషస్మృ తః।మహా పురుష శబ్దం సబిభర్త్యేకస్సనాతనః" అని రుద్రునుద్దేశించి చతుర్ము ఖోక్తిస్పష్టమయినది. సాంఖ్యయోగపాశుపతాది పంచసిద్ధాంతపర్యవ సానభూమిత్వం 359 వ అధ్యాయమునందు ప్రతిపాదితమయినది అచటనే సాంఖ్యయోగ పాంచరాత్ర వేదపాశుపతరూపములగు శాస్త్ర ములు ఏకతత్వ ప్రతిపాదన పరములా? లేక భిన్నతత్వ ప్రతిపాదన పరములా? అను జనమేజయుని ప్రశ్నకు సమాధానము చెప్పెడి వైశంపాయనునిచే చెప్పబోయెడి అర్థమునకు తనఆచార్యునిచే ఉపదే శింపబడిన పరమరహస్యద్యోతనకై తనఆచార్యుడగు భగవత్స్వరూ పుడగు వ్యాసునకు నమస్కార పూర్వకముగా "సాంఖ్యం యోగః పాంచరాత్రం వేదాః పాశుపతం తథా. జ్ఞానాన్యేతాని రాజర్షేవిద్ధి నానామతాని వై"అని ఆరంభించి "సర్వేషుచ నృప శ్రేష్ఠజ్ఞానేష్వేతేషు దృశ్యతే. యథాగమం నిష్ఠానారాయణః ప్రభుః" అని చెప్పబడినది ప్రతివచనశ్లోకమునకుగలఅర్థమిది. సాంఖ్యయోగాదులగు శాస్త్రములు ఆయా శాస్త్రప్రణేతృబుద్ధిచే భిన్న భిన్నతత్వప్రతిపాదన పరములే. కాని న్యాయానుగృహీత ఆయా ఆగమపరామర్శమునందు అపౌరు షేయత్వముచే నిత్యనిర్దోషముచే ప్రబలతమములగు వాటియందు "సర్వంఖల్విదం బ్రహ్మ" "విశ్వమేవేదం పురుషః" "నారాయణ

పీవేదం సర్వమ్" మొదలగు శ్రుతులందు సాంఖ్యాది ఆయా ఆగమ ప్రతిపన్నములగు ప్రధాన పురుష పశుపతులకు పరబ్రహ్మ భూత నారాయణాత్మకత్వ ప్రతిపాదన దర్శనముచేత కపిలహిరణ్య గర్భ పశుపతి ప్రణీతత్వముచే పౌరుషేయతచే దుర్బలములగు ఆయా ప్రతిపాద్య ప్రధానాద్యాత్మ భూతమునందు నారాయణుడే పర్యవ సానమను ఐదు సిద్ధాంతములకు కూడా నారాయణుడే పర్యవసాన భూమియని తెలియుచున్నది. బ్రహ్మరుద్రులకు నారాయణ ఇష్ట మార్గముచే సృష్టిసంహార కర్తృత్వము ఆరెండింటికి అచట నిమిత్త మాత్రత్వమును నారాణీయము నందలి 350వ అధ్యాయమునందు "తతో బ్రహ్మసమభవత్సతస్యైవ ప్రసాదజః| అహ్నః క్షయే లలాటాచ్చ సుతో దేవస్య వై తథా. క్రోధావిష్టస్య సంజజ్ఞే రుద్రస్సంహారకారకః| ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ. తదాదర్శిత పంథానౌ సృష్టి సంహారకారకౌ. నిమిత్త మాత్రం తావత్ర సర్వప్రాణివరప్రదా" అను వాక్యమునందు స్పష్టము చేయబడినది బ్రహ్మరుద్రులకు ముముక్షువులచే అనుపాస్యత్వం పరిమిత ఫలప్రదమనియు ఆ అధ్యాయము నందలి "బ్రహ్మాణం శితికంఠంచ యాశ్చాన్యా దేవతాస్స్మృతాః| ప్రతిబుద్ధా న సేవేతం యస్మాత్పరిమితం ఫలమ్" అను వచనముచే స్పష్టము చేయబడినది. బ్రహ్మరుద్రాదులకు తమోభిభూత మనస్కత్వావహ జాయమాన పురుష విషయదృష్టికత్వము 358 వ అధ్యాయమున "పశ్యతే న జాయమానం బ్రహ్మరుద్రోఽథవాపునః| రజసాతమసాచైవ మానసం సమభిప్లుత" అని చెప్పబడినది, ఉదాహృతవాక్యములందు నారాయణుని ఉద్దేశించి ప్రతిపాదితమయిన ధర్మములలో ఒక్కొక్కటి కూడా అన్నిటికంటె పరత్వసాధనమునందు పర్యాప్తము, ఎందుకు

మరల కలిగినది. అట్లే బ్రహ్మరుద్రాదుల నుద్దేశించి చెప్పబడిన వాటిలో ఒక్కొక్కదానికి కూడా పరత్వవ్యావర్తనచే తదాశ్రయము లయిన బ్రహ్మరుద్రులన్నింటికంటె పరత్వాభావముసిద్ధము. అందు వలనచెప్పబడినరీతిగనే నారాయణునికి అందరికంటెపరత్వముశివునకు అతనికంటె అవరత్వమును ప్రతిపాదించి నారాయణుని యొక్క అవ తార విశేషమునందలి శివపూజనమునందు ప్రతిపాద్యమానమయిన ఇది నారాయణునకు శివపూజనము ఎట్లుప్రమాణవిరుద్ధంని.నారాయణు కంటె అవరత్వం శివునకు పరత్వమును వ్యంజితము కాగలదు. ఒక వేళవారిద్దరకు పరావరభావము చెప్పక పూజ్యపూజకభావము ప్రతి పాదించినచో వ్యజ్యమయినప్పటికి అప్పుడు పూజ్యునకు సరత్వం పూజకునకు అవరత్వమువచ్చును. ప్రకృతమునందు ఈ ప్రకారము కాదు. ఉపదర్శితరీతిచే నారాయణునకు అన్నివిధముల అందరికంటె పరత్వము ప్రతిపాదించుటవలన ఇచటపరబ్రహ్మత్వ సంభావనావహ మహిమ ప్రతిపాదనమాత్రము కాదు. కాని వస్తుతః అతనికి పర బ్రహ్మత్వమని చెప్పుటకు శక్యముగాదు. "తత్వం జిజ్ఞాసమానానాం హేతుభిస్సర్వతోముఖైః। తత్వమేకోమహాయోగీ హరిర్నారాయణః ప్రభుః" అని ముందు ఉదాహరించిన వచనమునందు నారాయణుడే పరతత్వమని న్యాయానుగృహీత నిఖిలవేదాన్తములచే నిష్పాదింప బడియున్నాడని స్పష్టముగా ఉపదేశించినందువలన. ఇచట ఈ వచనమునందు హేతుపదముఅనుమాపకహేతుపరం కాదు జగత్కా రణ భూతమయిన పరతత్వమునకు శాస్త్రైకప్రమాణకతవలన శాస్త్ర యోనిత్వాధికరణమున సమర్థితమై యున్నందువలన. మరియు న్యాయపరమైయుండుట వలన. న్యాయమునకు ప్రమాణాను

గ్రాహకతచే అర్థసాధకత్వం అంతియే కాని స్వయముగా లేదను హేతు పదముచే ఇచట వేదాన్తాఖ్య ప్రమాణసిద్ధము అను ఉక్తవచ నార్థము నిష్పద్యమానమగుచున్నది. అందువలన నారాయణుడే పర తత్త్వమను నీ అర్థమునందు ప్రబలప్రమాణ ఉపపత్తి ఇచట ఉప దిశ్యమాన మగుటచేనారాయణునకు పరబ్రహ్మత్వ సంబావనావహ మహిమ ప్రతిపాదన మాత్రమే కాని అతనిపరబ్రహ్మత్వమను ఉక్తి మహాసాహసమేకాదు.

"తత్వంజిజ్ఞాసమానానామ్" అనుఅంశమిచట గమనించవదగినది. "ఆలోడ్య సర్వశాస్త్రాణి" అను ఉదాహృత శ్లోకద్వయముచేనారాయణు నకే పరతత్వతచే అతని ధ్యేయతకే విచారనిష్పన్నతను చెప్పెడి భగవంతుడగు వేదవ్యాసునిచే నారాయణ పరత్వమునందు వివదమా నములగు వాటికి తదన్యపరత్వవాదులకు ప్రతివాదిత్వమును చెప్పి తదుత్ప్రేక్షిత హేతువుకు ఆభాసతాసూచన పురస్సరము తదీయకోలా హలము నంతటికి కూడా నిరస్తమనునది మాకు ఇచట కొంచెము కూడా బదులుచెప్పుటకు మిగులకున్నది. వేయిమాటలేల? విశేషించి పశుపతియొక్క జగత్కారణతను ప్రతిపాదించుచున్న పాశుపతాగమ మునకు కూడా నారాయణునియొక్క నిష్టకు నిష్టానిర్ణయాధ్యాయమున ముందు ఉదాహరింపబడిన ప్రతిపాదించిన వేదవ్యాసునిచే శివునకు పరత్వకధ దూరముగా తొలగించదగించదగినదే. మరియు భగవంతు నకే చెప్పినప్పటికీ అపూజ్యత్వమగువాచ్యముచే దానివలన శివునకు పరత్వవ్యక్తి ప్రత్యాశ సుదూరనిరస్తము. మహాభారతము నందలి శాంతిపర్వగత నారాయణీయ 350 అధ్యాయమున కృష్ణునిచే చేయు

బడిన శివపూజ శివాంతరాత్మయగు తనకే ఆ పూజ అని చెప్పబడినది. అచట అర్జునుని ఉద్దేశించి భగవంతుని వాక్యము లిట్లుయున్నవి. "కపర్ది జటిలో ముండః శ్మశానగృహసేవకః। నారాయణాత్మకో జ్ఞేయః పాండవేయ! యుగేయుగే. తస్మిన్ని పూజ్యమానే వై దేవ దేవే మహేశ్వరే. సంపూజితో భవేత్పార్థదేవో నారాయణః ప్రభుః। అహమాత్మా హి లోకానాం విశ్వేషాం పాండునందన. తస్మాదాత్మానమేవాగ్రే రుద్రం సంపూజ యామ్యహమ్. యద్యహం నార్చయే యం వై ఈశానం వరదం శివమ్. ఆత్మానం నార్చయేత్కశ్చిదితిమేభావితం మనః. మయా ప్రమాణం హి కృతం లోకస్సమనువర్తతే. ప్రమాణాని హి పూజ్యాని తతస్తంపూజయామ్యహమ్.న హి మే కేనచిద్దేయో వరః పాండవనన్దన. ఇతిసంచిన్త్యమనసా పురాహంరుద్రమీశ్వరమ్. పుత్రార్థమారాధితవానహ మాత్మానమాత్మనా. నహి విష్ణుః ప్రణమతికస్మైచిద్విబుధాయవై.ఋతే ఆత్మానమేవేతితతోరుద్రంభజామ్యహమ్. స బ్రహ్మకాస్సరుద్రాశ్చ సేంద్రాదేవాస్స హర్షిభిః।అర్చయన్తి సురశ్రేష్ఠం దేవం నారాయణం హరిం. భవిష్యతాం వర్తతాంచ భూతానాంచైవభారత.సర్వేషామగ్రణీర్విష్ణుస్సేవ్యఃపూజ్యశ్చ నిత్యశః" అనియున్నది. ఇచటి ప్రకరణము నందు అర్జునుడు భగవంతుని నామములకు నిరుక్తి అడుగగా భగవానుడగు కృష్ణుడు అతనికి తన పేర్లనిరుక్తిని చెప్పుచూ మొదట తనకు బ్రహ్మరుద్రాది సకల జగత్స్రష్టృత్వమును చెప్పుకొనెను. అట్లు చెప్పుకున్నచో ఒకవేళ నీవు రుద్రాదులకు స్రష్టవైనచో అప్పుడు నీవు పుత్రునికై శివారాధన ఎందుకు చేసితివిఅని అర్జునునికి శంకకలుగకూడదనిదానిని పరిహరించుటకై తానుచేసిన శివారాధనతత్వమును "కపర్ధిజటిలోముండః" అను

శ్లోకముచే చెప్పెను. అవాప్తసకలకాముడనైన నేను ఎవనిచేతను వరము ను గైకొనపనిలేదు. అయినప్పటికి ఒకవేళ నేను శివుని ఆరాధించి అతని నుండి నేను ఒకానొక వరమును తీసుకొనక పోయినచో అప్పుడు శివుని ఆరాధించి లోకము గ అతనినుండి ఎవడును వరమును కోరలేడు. నన్ను నుసరించి యే కదా? లోకము ప్రవర్తిల్లుచున్నది. అందువలన లోక ప్రవర్తనార్థమైముందుగనేనేను శివునారాధించి యున్నాను. నాచేచేయ బడిన ఈ ఆరాదనము శివాంతరాత్మయ ప నా ఆరాధనమే. ఎందువలననగా ఇతడు బ్రహ్మరుద్రాదులకందరికీ నే ఆరాధ్యుడను నాకెవ్వడును ఆరా ధ్యుడులేడు. అందువలన అందరికీ అంతరాత్మనైన నేను శివుని అంత రాత్మను నా అంతరాత్మగనే భావించి ఆరాధించుచున్నాన అని తాను చేసుకొన్న శివారాధనతత్వము భగవంతునికే చెప్పబడినది. "అహ మాత్మానమేవాగ్రేరుద్రం సంపూజయామ్యహమ్" అను శ్లోకమునందు రుద్రాత్మ అను పదమునకు రుద్రశరీరమగునన్ను అని అర్థము. "అహ మాత్మా హి లోకానాం విశ్వేషాం పాండునన్దన" అను ఆ పూరా ర్థమునందు భగవంతుని సర్వాంతరాత్మత్వమునకు సర్వశరీర కత్వ పర్యవసితము చెప్పబడియున్నది. ఈ ప్రకారముగా మహా భారతమువ ప్రతిపాదింపబడిన శివపూజనం శివాంతర్యామి స్వపూజ నమేఅని ఆశివపూజచే శివునకు భగవదపేక్షపరత్వసిద్ధిఎట్లు? అనగా ఇచట పుత్రార్థము నేను ఆరాధించినవాడను ఆత్మను ఆత్మచే అనెడి ఈ అన్యా ర్థముకూడా భగవత్కృతమగు ఏ శివారాధన యున్నదో అది యంతయు అతని ప్రదర్శనార్థమే అని తెలియుచున్నది. "న హిమే కేనచిద్దేయో వరః పాండవనన్దనేతి" "న హి విష్ణుః ప్రణమతి కస్మైచిద్విబుధాయచ" అను వీటికి సర్వత్రసమత్వముండుట వలన. దీనిచే ఆదిపర్వము నందలి సుభద్రాపరిణయప్రస్తావమునందలి కైలాస యాత్రయందును

మైనాకుని యందు ఇతరత్ర అచటచట మహాభారతమున ప్రతిపాదిత మైన భగవంతుడగు కృష్ణుని యొక్క పూర్వావతారములచే చేయబ బడిన శివపూజనము తత్ స్తోత్రముయొక్క తత్వము వాఖ్యాతమైనదని వాటిచేత శివునకు పరమాత్మ కంటె పరత్వసిద్ధిలేదనియు తెలియు చున్నది. ఇచట భగవంతుని శివారాధనయందు లోకముల ప్రవర్తనం ప్రతిపాద్యమానము శివునకు భగవంతుడిచ్చిన వర విశేషపాలనా ర్థమనియే నిశ్చయింపబడుచున్నది. శివునకు భగవంతుడిచ్చిన వర దానం నారాయణీయమందలి 357 వ అధ్యాయమునందు "ఏవం రుద్రాయ మనవే ఇన్ద్రాయామిత తేజసే అహం దత్వావరాన్ప్రీతో నివృత్తి పరమోఽభవమ్" అనిచెప్పఁడివది. ఒకవేళ ఇచటభగవంతుడు శివునకు వరమిచ్చియున్నాడు అను ఈ మాత్రముచెప్పినప్పటికీ ఇలాంటివరములు ఇవ్వబడలేదు అయినప్పటికి శ్రీవారాహరుద్ర గీత లందు "ఏవముక్తే పునర్వాక్యమువాచో మావతిస్తదా. అన్యం దేహి పరం దేవప్రసిద్ధం సర్వజంతుషు. మర్త్యోభూత్వా భవాన్దేవమామారాధయ కేశవ. మాంవహస్వచ దేవేశ వరం మత్తోగృహాణచ. యేనాఽహం సర్వదేవానాంపూజ్యాపూజ్యతమోభవే శ్రీభగవానువాచ :-దేవకార్యావ తారేషు మానుషత్వముపాగతః। త్వామేవారాధయిష్యామిత్వ మేవవరదో భవ" అనుచోట నా యొక్క సర్వలోక పూజ్యతాసిద్ధికై ఆయాఅవ తారములందు నీచే నాపూజనకార్యము నా వలన వరమును పొంద వలసినదని భగవంతుని వరదాన ప్రతిదానమిచట సామాన్యముగా పఠించిన వరమునకు అట్టి విశేషము నందు పర్యవసానమై నందున న్యాయమువలన అట్టివరమే రుద్రునకు భగవంతునిచే ఇవ్వబడి నదని తెలియుచున్నది. అందువలన తనచే యివ్వబడిన అట్టివరపాల

నార్థమే భగవత్కృతమని లోకముల శివపూజనమునందలి ప్రవర్తన మని చెప్పడముయుక్తము. దీనివలన భగవంతునిస్వానుష్ఠానముచే లోకముల శివారాధనమునందలి ప్రవర్తనము వస్తుతః శివునియొక్క విశ్వారాధ్యత్వ విశ్వాధికత్వఖ్యాపనమనునది తొలగింపబడినదిఅట్లుయి నచో "న హివిష్ణుః ప్రణమతి కస్మైచిద్విబుధాయ వై" అనియుండుట వలన ఆత్మనందలి ఆత్మనుపుత్రార్థమై నేను ఆరాధించితిని అనుఉక్తికి విరోధముండుటవలన అది తొలగింపబడినది. ఒకవేళమహాభారతము నకే శివునకు పరభావచ్ఛాయానుసారములగు కొన్నివాక్యములు లభించుచున్నప్పటికీ అవి నారాయణ పరత్వప్రతిపాదక వచనా విరోధముచేతనే తీసికొనదగినవి. దానికన్న విపరీతముఏమియుఉండ రాదుకదా! అని శంకించరాదు. నారాయణ పరభావ ప్రతిపాదనవచ నములకు పరతత్వనిర్ధారణ తాత్పర్యముచే ప్రవృత్తమగు వాటికి బలీయస్త్వముచేత తదవిరోధముచే ఇతరవాక్యముల నేతవ్యతయే న్యాయముగా ఉండుటవలన అవి అట్లు తీసికొదగినవి. అట్లయినచో తత్త్వం జిజ్ఞాసమానానామ్" మొదలగు ముందు చెప్పబడినవచనము లకు అట్టి పరత్వ నిర్ధారణ పరత్వము సువ్యక్తమే. అట్లే మోక్షధర్మ పర్వమునందలి నారాయణీయము నందలి 306 వ అధ్యాయము నందలి "బహవః పురుషా బ్రహ్మన్నుతాహో ఏక ఏవ తు. కోహ్యత్ర పురుషశ్శ్రేష్టః కోవాయోనిరిహోచ్యతే" అనుజనమేజయుని ప్రశ్న నారంభించి "బహూనాంపురుషాణాం చ యథైకాయోనీరుచ్యతే. తథా తం పురుషం విశ్వమ్యాస్యామి గుణాతిగమ్" అని వైశంపాయనుని ప్రతివచనమును పురస్కరించుకొని "తత్రయఃపరమాత్మాహి ససిత్యో నిర్గుణస్మృతః। సతునారాయణో జ్ఞేయస్సర్వాత్మా పురుషోహి సః" అను

ప్రతివచన ప్రకారము బ్రహ్మరుద్ర సంవాదముఖముగా చూపబడి నది. వీటి యొక్క ప్రశ్న ప్రతివచనముల అర్థము ముందుగనే వివరింపబడినది. ఇచట తత్త్వబుభుక్షచే సామాన్యముగా ప్రవృత్త మయిన ప్రశ్నకు నారాయణాఖ్య విషయము సమాధానము చెప్ప బడినది. అందువలన పరతత్త్వ నిర్ధారణ తాత్పర్యముచే ప్రవృత్త మయిన సందర్భము వ్యక్తమయినది. అట్లే అచటనే 359 వ అధ్యా యమునందు "సాంఖ్యయోగః పాంచరాత్రం వేదారణ్యకమేవచ. కిమే తాన్యేకనిష్ఠానిపృథఙ్నిష్ఠానివామునే" "అనుజనమేజయ ప్రశ్నసామా న్యమునకు "సాంఖ్యయోగః పాంచరాత్రం వేదాః పాశుపతంతథా జ్ఞానాన్యేతానిరాజేన్ద్ర విద్ధినానామతాని వై. యథాగమం యథా న్యాయం నిష్ఠానారాయణః ప్రభుః। నచైనమభిజానన్తి తమోభూతా విశాంపతే. తమేవ శాస్త్రకర్తారః ప్రవదన్తిమనీషిణః। నిష్ఠా నిరాయణ మృషిమ్ నాన్యోస్తీతిచ వాదినః।" అని విశేషవిషయ వైశంపాయన ప్రతివచనముచే సర్వశాస్త్రములందును నారాయణ నిష్ఠత్వము ప్రదర్శింపబడినది. ఇచటయును తత్త్వబుభుక్షామూలక సామాన్య ప్రశ్న విశేషవిషయ ప్రతివచనములచే తత్త్వనిర్ధారణతాత్పర్యము స్పష్టీకృత మయినది. అదే విధముగా "మత్తోన్యానిచతేజన్ను పాఖ్యానశతానివై. యానిశ్రుతాని సర్వాణితేషాం సారోఽయముద్ధృతః। సురాసురై ర్యథారాజన్నిర్మథ్యామృత ముద్ధృతమ్. ఏవమేతత్పురావిప్రైః కథామృతమిహోద్ధృతమ్" అను భీష్మవచనములచే "ఇదం శత సహ స్రాద్ధి భారతాఖ్యాన విస్తరాత్. ఆమధ్యమతిమంథేనజ్ఞానోదధిమనుత్త మమ్. నవనీతం యథా దధ్నో మలయాచ్చందనంయథా. ఆరణ్యకం చ వేదేభ్య ఓషధీభ్యోఽమృతం యథా. సముద్ధృత మిదం బ్రహ్మ

న్కథామృతమనుత్తమమ్" అను జనమేనజయ వచనములచే మహాభారతసారత్వముగా చెప్పబడిన నారాయణీయోపాఖ్యానమునందు "గృహస్థో బ్రహ్మచారీవా వానప్రస్థోఽథభిక్షుకః య ఇచ్ఛేత్సిద్ధిమాస్థాతుం దేవతాం కాంయజేతసః ముక్తశ్చకాం పతింగచ్ఛేత్ మోక్షశ్చైవ కిమాత్మకః" అనియుధిష్ఠిరునిచే ముముక్షువులదేవతఎవరు? ముక్తునిచే పొందదగినదేది? అను తత్త్వబుభుక్షుచే సామాన్యముగా ప్రశ్నింపబడిన ఉపరిచరవసుశ్వేతద్వీపవాసివృత్తాంతాదులచే "తతస్త్రైగుణ్యహీనాస్తే పరమాత్మానమంజసా. ప్రవిశంతిద్విజశ్రేష్ఠాః క్షేత్రజ్ఞం నిర్గుణాత్మకమ్. సర్వావాసం వాసుదేవంక్షేత్రజ్ఞం విద్ధితత్త్వతః. యం ప్రవిశ్య భవన్తీహ ముక్తా భారతసత్తమ సర్వాసుదేవో విజ్ఞేయః పరమాత్మాసనాతనః" అనువచనములచే ముముక్షువుచే యజనముచేయుబడువాడును ముక్తప్రాప్యుడును వాసుదేవుడను ప్రతివచన దర్శనమున కూడా పరతత్త్వనిర్ధారణమనునదిపరత్వం. ఈఉపాఖ్యానమునకు ఇదిదుష్ప్రకమ్మమే. ఈవిధముగా మోక్షధర్మపర్వమునందలి212వ అధ్యాయము నందలి గురుశిష్యసంవాదమున "కుతశ్చాహం కుతశ్చత్వం తత్సమ్యగ్బ్రూహి తత్త్వతః" అనిశిష్యుడు సామాన్యముగా అడుగగా "శృణుశిష్యమహాప్రాజ్ఞ బ్రహ్మగుహ్యమిదం పరమ్. అధ్యాత్మసర్వ విద్యానామాగమానాం చ యద్వసు. వాసుదేవస్సర్వమిదం విశ్వస్య బ్రహ్మణోముఖమ్. పురుషంసనాతనం విష్ణుం యం తం వేదవిదోవిదుః। సర్గప్రలయకర్తార అవ్యక్తం బ్రహ్మశాశ్వతమ్" అని గురువుచే ప్రతివచనము చెప్పబడినందున ఈసంవాదమునకుఅనన్యపరత్వదురపహ్నవత్వమున్నది. ఈ విధముగా ఇతరములయిన సామాన్యప్రశ్న విశేషోత్తర రూపములగు సంవాదములు కూడాఇచట

గమనించవదగినవి. వీటికి సామాన్యముగా పరతత్త్వప్రశ్నయందు విశేషోత్తర రూపతచే పరతత్త్వనిర్ధారణ తాత్పర్యము అకామముచే కూడా స్వీకరింపదగినది. కాని ఇట్టి విధములయినవి శివపరభావప్రతిపాదనచ్ఛాయానుసారములు. అందువలన నారాయణ పరభావ ప్రతిపాదకవచనములకు అనన్యపరత్వముచే ప్రబలముగా శివపర భావప్రతిపాదనచ్ఛాయానుసారములగు వచనములు తదవిరోధములు తీసికొనదగినవికావు. అందువలన శివునకు పరబ్రహ్మత్వసంభావనావహమాహాత్మ్యవిశేష ప్రతిపాదనముచేతత్స్తుతి పరకములగునవి అవచనములని తెలుసుకోదగినది. అందు వలననే మహాభారతమునందు ఆయా చరితములచే ప్రసక్తమగు భగవంతుని అపకర్షమునకు పరిహార వర్ణనము శివాపకర్షము యొక్క ఆ అవర్ణనమును పొందుచున్నది. ఉద్యోగపర్వము నందలి 67 అధ్యాయమునందు భగవంతుని యొక్క అపకర్షాశంకావహములకు ఆచరితములకు అసుర మోహనార్థత్వోపదేశముచే భగవదపకర్షశంకా పరిహారమున్నది. "కాలచక్రం జగచ్చక్రంయుగచక్రం చకేశవః॥ ఆత్మయోగేన భగవాన్పరివర్తయతేఽనిశమ్. కాలస్యహి చమృత్యోశ్చ జంగమ స్థావరస్యచ ఈశతే భగవానేకస్సత్య. మేతత్బ్రవీమితే ఈశన్నపిమహాయోగీసర్వస్య జగతోహరిః।కర్మాణ్యారభతేకర్తుంకీనాశ ఇవ దుర్బలః. తేనవంచయతే లోకాన్ మాయాయోగేన కేశవః. యే తమేవప్రపద్యన్తే నతే ముహ్యన్తిమానవాః" అని వర్ణింపబడలేదు అందువలన శివతరభావమునకుతాత్పర్యవిషయత్వమునందుశంకించబడిన తదపకర్షపరిహారముయొక్క అవశ్యవక్తవ్యతచే తదనుక్తికి భగవంతుని యొక్క శంకితాపకర్షపరిహారోక్తికి భగవత్పర భావమే మహాభారత తాత్పర్యమని సుదృఢముగా తెలియుచున్నది.

మహాభారతమునందలి ఆత్మాద్వైతమ నకే వ్యాసాభిమతోక్తి యుండుటవలన ఆత్మభేదము యొక్క ఆత్మలందు నారాయణునకు అందరికంటె పరత్వము అను మహాభారతము యొక్క తాత్పర్య విషయత్వో_ ఎట్లుకుదురుచున్నది? అని ప్రశ్నించినచో "బహవఃపురుషా బ్రహ్మన్నుతాహో ఏకఏవ తు" అనుజనమేజయుని ప్రశ్నయందే "బహవః పురుషారాజన్ సాంఖ్యయోగ విచారిణామ్. నైత ఇచ్ఛన్తి పురుషమేకం కురుకులోద్వహ" అను పరమతమును ఉపన్యసించి "బహూనాం పురుషాణాం హి యధైకాయోనిరుచ్యతే. తథాతంపురుషం విశ్వమాఖ్యాస్యామి గుణాతిగమ్" అనుశ్లోకముచే "సవాఏష పురుషోఽన్నరసమయః" అను శ్రుతిదర్శనము వలన పురుషశబ్దాభిలిప్యమానములగు శరీరములకు ఏ ప్రకారముగ ఒకే పృధివీయోని యున్నదో అదే సర్వశరీరభావముచే అవతిష్ఠమగుచున్నది. అట్లే ఒకే పురుషునికి విశ్వమునకు సర్వజీవ భారముచే అవతిష్టమానమును చెప్పుచున్నానని స్వమతమును తెలిపి "సమాసతస్తు యద్వ్యాసః పురుషైకాత్మ్యముక్తవాన్ తత్తేహంసం ప్రవక్ష్యామి ప్రసాదాదమితౌజసః" అను శ్లోకముచే తనచే ప్రతిజ్ఞాతమయిన మతమునకు వ్యాసమతత్వము ప్రదర్శితమయినది.

ఈశ్లోకమునందు "పురుషైకాత్మ్యమను చోట ఐకాత్మ్య శబ్దమునకు ఏకశ్చాసౌవాత్మాన ఏకాత్మా, తస్యభావః ఐకాత్మ్యమ్ అను వ్యుత్పత్తిచే ఏకాత్మత్వము అని అర్థము. అందు వలన పురుషులయొక్క ఐకాత్మ్యము అనుదానిచే సమస్త ఆత్మల యొక్క ఏకాత్మత్వ ప్రతిపాదనమువలన ఆత్మాద్వైతమే పురుషైకాత్మ్యశబ్దా

ర్థముకాని ఇతర ఆత్మలయొక్క అంతర్యామిత్వం కాదు. ఎందుకగా ఇచట అడుగబడని ఉత్తరత్వాపత్తి యున్నది కావున. మరియు ఆత్మ బహుత్వమునకు పరమతత్వోక్తి విరోధ ప్రసంగముండుటవలన. అందువలన కొన్ని కోశములలో పురుషైకత్వం చెప్పియున్నాడు అను పాఠమేకనుపించుచున్నది. పురుషైకత్వమును దానికి పురుషుల యొక్క ఏకార్థవత్వ అను అర్థముసంభవదుక్తికసు కాదు. అందువలన ఒకానొక పాఠానురోధముచేత పురుషైకాత్మ్యమను పాఠము నందు కూడా ఆత్మైక్యమే తదర్థమనిఆశ్రయింపదగినది. "మమాన్తరాత్మా తవచ" అను ఉత్తరశ్లోకమున అంతరాత్మపదం స్వరూపపరమనితెలు సుకోదగినది. అందువలన ఆత్మాద్వైతమే వ్యాసాభిమతమను ఉదా హృతప్రతివచనముచేసిదించినదన్నచో ఇచటమేమిట్లుచెప్పుచున్నాము ఇచట కేవలము ఆత్మైకత్వబహుత్వ మాత్ర విషయప్రశ్న యేకాదు. మరేదియనగా ఇచట జగదుపాదాన పురుష విశేషవిషయముకూడా యున్నది. ఏ యోని ఇచటి చెప్పబడినదను ప్రశ్నవాక్యమునందు దర్శనమువలన అతనికి ఈ ఉపాదానకారణము అను పురుషప్రశ్నకు ప్రతివచనమువలననే ప్రశ్నయంతకు సమాధాన మీయబడుచున్న దని తెలిసికొని ఆ ప్రశ్నను తిరిగి పలికెడి వైశంపాయనునిచే"బహూ నాం పురుషాణాం హి యథైకాయోనిరుచ్యతే. తదాతం పురుషంవిశ్వ మాఖ్యాస్యామిగుణాతిగమ్" అను శ్లోకముచే దేనిచే అకారణోపాదాన కారణ భూతుడగు ఏ పురుషుడున్నాడో ఆఆకారముచే ఆ పురుషునిచెప్ప బోవుచున్నాను అని ప్రతిజ్ఞచేసి ఆ ఆకారము విశ్వశరీరత్వమని విశ్వ మని విశేషముగా తెలిపి తనఉక్తియందు ఉపాదానకారణము యొక్క విశ్వశరీరకత్వమునందు ప్రమాణ సంప్రదాయ ప్రదర్శనచే అతనికి

ప్రామాణికతను ఆవిష్కరించుటకు ఇది చెప్పబడినది. "ఇదం పురుష సూక్తం హి సర్వ వేదేషువర్యతే.ఋతంసత్యంచవిఖ్యాతమృషిసింహేన చింతితమ్" అని ఆరంభించి సంక్షేపముగా వ్యాసుడు పురుషైకత్వ మును చెప్పుచున్నాడని తెలియుచున్నది. పురుషసూక్తము నందు "పురుష ఏవేదంసర్వమ్" అను సామానాధికరణ్యముచే జగదుపాదాన పురుషునకు విశ్వశరీరకత్వము చెప్పబడినది. దీనిచే తనచేచెప్పబడిన అర్థమునందు ప్రమాణం చూపించబడినది."సమాసతస్తుయద్వ్యాసః" అచటసంప్రదాయము ప్రదర్శించబడినది. అందువలనపురుషైకాత్మ్య శబ్దమునకు పూర్వోక్తార్థకత్వముచే అపృథ్త్వోత్తరత్వ ప్రసంగమున్నది. ఆత్మబహుత్వమునకుపరమతత్వోక్తివిరోధప్రసంగమునులేదు."బహవః పురుషారాజన్ సాంఖ్య యోగవిచారిణామ్" అనుచోట స్వతంత్ర పురుష బహుత్వమునకే సాంఖ్యాది అభిమతత్వోక్తియున్నది. అట్టి విధముగ పురుషబహుత్వమునకు పరాభిమతమును "బహూనాం పురుషాణాంహి యథైకాయోనిరుచ్యతే తథాతం పురుషం విశ్వమాఖ్యాస్యామి" అను చోట చాలమంది పురుషులకు ఏదేని ఒక పురుషకార్యతయొక్క స్వమత త్వముచే తెలియుచున్నది. అట్టి విధమగు ఉక్తిచేతనే కారణపురుషు నకు స్వతంత్రత్వం కార్యభూతములగు పురుషులకు తత్పరతంత్రత్వ మును సిద్ధించుచున్నది.

అనేకమంది పురుషులకు అను అర్థాంతరకల్పన అయుక్తమని కొందరు చెప్పెదరు. "బహవః పురుషా బ్రహ్మన్ బహవఃపురుషారాజన్" అను శ్లోకమందు ముందు వెనుకలనున్న పురుషశబ్దమునకు చేతన పరత్వదర్శనముచే మధ్యనుండెడిపురుషశబ్దమునకు కూడాతత్పరతయే

న్యాయముగానున్నందువలన "యద్వైకయోని రుచ్యత" అనుచోట పృథివీపదాధ్యాహార ప్రసంగముండుటవలన అది అయుక్తము. మరియునిచట చెప్పదగిన దంతయు ముందుగనే చెప్పబడినది "అందువలన సమాసతస్తు యద్వ్యాసః" అను శ్లోకమునందు పురుషైక త్వమనికాదు. "యదిచ తస్మిన్నాపేపాహ్య గ్రహః తదా బహవః పురుషా బ్రహ్మన్" అను ప్రశ్న శ్లోకమునందు పురుషపదం స్వతంత్ర పురుష పరము. అందువలన అనేకులుస్వతంత్రులా? లేకఒక్కడే స్వతంత్రుడా? ఒక్కనికే స్వతంత్రమన్న పక్షమున అతడెవరు? అని ప్రశ్న శ్లోకా ర్థము. "బహవః పురుషాః రాజన్" మొదలయినది ఇచట సమాధాన ముగా యున్నది. సాంఖ్యాయోగములు అనేక మంది పురుషులకు స్వతంత్రత్వమునురుకోచుకొన్నవి. ఒకనికిస్వతంత్రత్వము ఇతరులకు పరతంత్రత్వము కాదని వారిభావము అనేకమంది పురుషులకు కారణ భూతుడైన ఏపురుషుడున్నాడో ఏ ఒక్కడు స్వంతుడుగా ఉన్నాడో ఇతరులు ఎవరికి స్వతంత్రులుగా ఉన్నారో అట్టి పురుషుని గూర్చి చెప్పబోవుచున్నానని ప్రతిజ్ఞాశ్లోకార్థము. ఈ విషయమునందుసాంఖ్యా దులకు వ్యాసునికి విప్రతిపత్తిని చూపించుచూ "ఉత్సర్గేణాపవాదేన" అను వాక్యముచేతను "సమాసతస్తుయద్వ్యాసఃపురుషైకత్వముక్తవాన్" అనుశ్లోకముచేత సిద్ధాంతముచెప్పబడినది. అందువలన స్వతంత్ర పురుకత్వైం వ్యాససిద్ధాంతమత ప్రతివచనార్థము. అనేకమంది పురు షులలో ఒకడుస్వతంత్రుడు ఇతరులు అతనికి పరతంత్రులు అనే అర్థ మును దృఢీకరించుటకు స్వతంత్రదేవతా విశేషమును నిర్ధారించుటకు బ్రహ్మరుద్రసంవాదోదాహరణమున్నది. అచట "మమాన్తరాత్మాతవ" అనువాక్యముచే బ్రహ్మరుద్రాదులకు ఏకపురుషనియామ్యత్వ యుక్తిచే

అతనికి నారాయణాఖ్యదేవతా విశేషరూపత్వమును స్పష్టమని ఉక్తార్థ దృఢీకరణ సిద్ధియనుటలో విరోధమేదియును లేదు. లేక అంతట పురుష పదం చేతన మాత్రపరమే. ప్రశ్నయును ఆత్మనానాత్వైకత్వాది విషయమే. ప్రతివచనమునందును "బహవః పురుషారాజన్" అను శ్లోకముచే సాంఖ్యాదులయొక్క పురుషనానాత్వాభ్యుపగమం యోని భూతశ్రేష్ట పురుషానభ్యుపగమమును ప్రదర్శించి "బహూనాం పురుషానామ్"అను శ్లోకముచే ఆత్మనానాత్వమునకు స్వమతత్వప్రదర్శన పూర్వకముగా అనేక మంది పురుషులకు దేవాదిభావమును పొందు వారలకు ఒకే యోని శ్రుతులందు చెప్పబడుతున్నది ఏ ప్రకారము చెప్పబడుచున్నదో అదే విధముగా ఆయోనిభూతమగువిశ్వము దేవాది రూపముచే అవస్థితమని తెలియుచున్నది. అట్లయినప్పటికీ గుణము లనతిక్రమించెడి సత్వాదిగుణత్రయరహితమగు పురుషుని చెప్పబోవు చున్నానని ప్రతిజ్ఞచేసి పురుషనానాత్వమునందు దేవాది భావాపన్న పురుషునికి యోనిభూత పురుషునకు పరస్పరభేదముచే "పురుషం విశ్వమ్" అని ఎట్లసమానాధికరణ నిర్దేశము? ఆ ప్రకారమగు నిర్దేశము వాటియొక్క ఐక్యమునిందు ఎట్లుపొసగును? అని జిజ్ఞాసరాగా "సమాసతస్తుయద్వ్యా సః పురుషైకత్వముక్తవాన్ తత్తేహం సంప్రవ వక్ష్యామి" అనుశ్లోకవాక్యముచే పురుషుడేవిశ్వం, విశ్వమేపురుషుడు, పురుషుడే ఈసర్వం అను సమానాధికరణ నిర్దేశవిషయమగు యోని భూతపురుషైకత్వం వ్యాసునిచే ఏ ప్రకారము చెప్పబడినచో అదే చెప్పబోవుచున్నాను అని ప్రతిజ్ఞచేసి పురుషుని చెప్పబోవుచున్నాను అని ప్రతిజ్ఞాత పురుషవిశేవ్యక్తీకరణకొఱకై అతనిని నీకునేనులెస్సగా చెప్పబోవుచున్నాను అని ప్రతిజ్ఞాత సామానాధికరణ్యోపపాద వ్యక్తీ

కరణమునకై బ్రహ్మరుద్రసంవాదమునుచెప్పి "మమాంతరాత్మాతవచయే చాన్యేదేహసంజ్ఞితాః" అను బ్రహ్మవచనముఖముగా అంతటా అంతరాత్మత చేఅవస్థానమేఆయాసామానాధికరణనిబంధనముచెప్పబడినది. అందు వలన అన్నివస్తువులకు అంతరాత్మ యెడల ప్రకారతచే ప్రకారవాచి శబ్దములకు ప్రకారిపర్యంతతచే ప్రకార్యైక్య విషయములు ఆయా సామానాధికరణ నిర్దేశములని సామానాధికరణ్యోపపాదకమగు యోని భూత పురుషునకు సర్వాంతరాత్మత్వమును ఉపదేశించి "సతునారాయణో జ్ఞేయః" అనువాక్యముచే యోనిభూత పురుషవిశేషముపదేశింపబడి యున్నదనుటలో విరోధమే లేదు. ఒకవేళ "మమాంతరాత్మా తవచ" అను శ్లోకవాక్యముచే అంతరాత్మత్వం పరత్వముగా ఉపదేశింపబడినదేగాని అతనికి సామానాధికరణ్యోపపాదకత్వం లేదు. అట్లయినప్పటికీ ఈ ప్రబంధమునందే స్థలాంతరమున అంతరాత్మత యొక్క అవస్థానము వలనే పరమాత్మకు ఆయావస్తుసామానాధికరణవస్తు నిర్దేశమనిస్పష్ట ముగా చెప్పబడినప్పటికి ఇచటకూడా సామానాధికరణ్యోపపాదకోక్తిని ప్రతిజ్ఞచేసి అంతరాత్మత్వోక్తిచే అతనికి సామానాధికరణ్యోప పాద కత్వం వివక్షితమని నిశ్చయింపబడుచున్నది. అది ఎట్లనగా మోక్ష ధర్మపర్వమునందలి 313 వఅధ్యాయము నందలి జనకయాజ్ఞవల్క్య సంవాదమునందువిశ్వావసువుఎడలయాజ్ఞవల్క్యవచనము లిట్లున్నవి. "యదాతు మన్యతేన్యోఽహమన్యఏష ఇతిద్విజః, తదా స కేవలీభూతష్ష డ్వింశమనుపశ్యతి అన్యశ్చరాజన్నపరస్తథాన్యః పంచవింశకః తత్స్థ స్థత్వాదను పశ్యన్తి ఏకఏవేతి సాధవః। తేనైతన్నాభినందన్తి పంచ వింశజమచ్యుతమ్. జన్మమృత్యుభయాద్భీతా యోగాస్సాంఖ్యాశ్చ కాశ్యప. షడ్వింశమను పశ్యన్త శ్శుచయస్తత్పరాయణాః। యదాప

కేవలీభూతషడ్వింశమను పశ్యతి. తదాసద్ నిష్ప్రాద్యాన్నా ప్రసజ్జన్ని విన్దతి. ఏవమప్రతి బుద్ధశ్చ బుధ్యమానశ్చ తే౽నఘ. బుద్ధశ్చాక్ర్తోయధా తత్వం మయా౽శ్రుతి నిదర్శనాత్" అనియున్నది. ఇచట యదా తు మన్యతేన్యో౽హమ్" అను శ్లోకముచే ప్రకృత్యాత్మ వివేకానంతరము జీవవిలక్షణ పరమాత్మ దర్శనమును పలికి జీవపరములకు అభేదనిర్దేశముండుటవలన ఎట్లు పరునకు జీవవిలక్షణము అను శంకనుతొలిగించుటకు వాటియొక్క అభేదనిర్దేశమును "అన్యశ్చ రాజన్న పరః" అను శ్లోకముచే అన్యథాసిద్ధిచెప్పబడుచున్నది. జీవుడు పరమాత్మా పరస్పరము భిన్నములే. అయినప్పటికి పరమాత్మకు జీవాత్మయందు అవస్థియున్నప్పటికి తత్వవిదులుపరమాత్మను జీవుడనుగానే చూచుచున్నారు. అభేదముగనే వ్యవహరించుచున్నారనియర్థము. ఇచట "తత్స్థత్వాత్" అను వాక్యముచే వివక్షితమైన జీవాత్మయందు అవస్థానము తదన్తరాత్మయే యుని వ్యక్తీకృత ఉదాహృత బ్రహ్మరుద్రసంవాదమునందు "మమాన్తరాత్మా తవ చ" అను బ్రహ్మవచనముచే తెలియుచున్నది. అందువలన జీవాత్మయందు అంతరాత్మచే అవస్థానము పరమాత్మకు తదభేదముచే వ్యవహారనియామకము అనువచనముచేస్వీకృతమయినది. అటుతర్వాత "తేన తస్మాధీనసన్తత"అను శ్లోకమునందు దానిచే తదంతరవస్థితత్వముచే అచ్యుతుని షడ్వింశపరమాత్మనుపంచవింశజీవాత్మనుఅభిసందించుటలేదు. వాటియొక్క స్వరూపైక్యం అంగీకరింపబడలేదు అని వాటిస్వరూపైక్యమునకు తత్వవేత్తయొక్క అనభిమతత్వం చెప్పబడినది. అచిజ్జీవపరమాత్మలకు పరస్పర విలక్షణత్వం శ్రుతిసిద్ధమనియు ఈ ప్రకరణ అప్రతిబుద్ధశ్చ" అను ఉపసంహార గ్రంథముచే ప్రదర్శింపబడినది. అందువలన ఇచట జీవపరుల

స్వరూపైక్యమునకు తత్త్వవిదనభిమతత్వమును తెలిపి ప్రాదికలౌకికము లకు వాటియొక్క అభేదవ్యవహారమునకు అంతరాత్మతచే తదంతర వస్థితినిబంధనమును తెలిపి ప్రకార్యైక్యవిషయాభేదవ్యవహారము లను స్పష్టముగా తెలిపియుండుటచే చూపించబడిన బ్రహ్మరుద్రసంవా దమునందు పరమాత్మ జీవాంతరాత్మత్వకథనము పూర్వప్రస్తుత జీవ పరసామానాధికరణ్యోపపాదక వివరణార్థమేయని నిర్ణయింపబడు చున్నది. ఇచట "అన్యశ్చరాజన్సపరః" అను సందర్భముచే"అధికం తుభేదనిర్దేశాత్" అను సూత్రముచే అభిప్రేతార్థమెయున్నది."తత్సస్థ త్వాదనుపశ్యన్తి" అనుదానిచే అవస్థితియని కాశకృత్స్నయనిసూత్రా భిప్రేతార్థము వివృతమైనదని తెలుసుకోదగినది. లేక "పురుషైకత్వ ముక్తవాన్" అనుదానికి ఒకనికే నిరుపాధిక పురుషత్వము చెప్పబడిన దని అర్థము. అందువలననే తద్విషయము చెప్పబడిన బ్రహ్మరుద్ర సంవాదమునందు "తస్యైకస్యమహత్త్వంహి స శ్చైకఃపురుషస్స్మృతః" అని చెప్పబడినది. ఇచటనే"తస్యైకస్య మహత్త్వమ్"అనువాక్యముచే తదితరులకు మహత్త్వవ్యావర్తనమునకు వలె స చైకః పురుషస్స్మృతః అను వాక్యముచే పురుషత్వవ్యావర్తనము తెలియుచున్నది. వ్యావర్త్యా మానమగు పురుషత్వం నిరుపాధిక పురుషత్వమే. అంతేగాని పురుషత్వ మాత్రముకాదు ఎందువలననగా ఇచట పురుష బహుత్వాభ్యుపగమ విరోధముండుటవలన అదేవిధముగా "సమాసతస్తు యద్వ్యాసః" అను శ్లోకమందు పురుషైకాత్మ్యమను చెప్పియున్నాడు లేక పురుషైకత్వమును చెప్పియున్నాడు అనే పాఠము ఉండనిము ప్రకారద్వయమునందును ఆత్మాద్వైతము తదర్థము కాదు. చూపించబడిన ఉపక్రమోపసంహార విరోధ ప్రసంగమువలన

ప్రకృతి పురుషేశ్వరుల పరస్పర వైలక్షణ్యమునకు శ్రుతిసిద్ధత్వ ప్రతిపాదక గ్రంథాంతరవిరోధ ప్రసంగముండుట వలన మరియు ముందుచెప్పబడినదే దాని అర్థమని అన్నివిధముల స్వతంత్రి పరతంత్ర భావాపన్న పురుషనానాత్వమే ప్రఘట్టకార్థము. అందువలన నారాయణ పరభావమే మహాభారతతాత్పర్యమనినిర్ధారించుటలో విరోధ మేదియునులేదు. దీనిచే సిద్ధించినదేమనగా శారీరక మీమాంసా ప్రణేతయగు భగవంతుడగు వేదవ్యాసునిచే మహాభారతమ నందు శ్రియః పతినారాయణుడే పరతత్త్వమని అప్రాకృతదేశవిశేషావస్థిత తత్ప్రాప్తిపూర్వక తత్సాయుజ్యప్రాప్తియే అపునరావృత్తి లక్షణ మోక్షపురుషార్థమనియు అదే ఇచట ప్రతిపాదింపబడినదనియు తెలియు చున్నది.

శ్రీ వ్యాససిద్ధాంత మార్తాండమునందు తృతీయపరిచ్ఛేదము సమాప్తము.

శ్రీ వ్యాససిద్ధాంత మార్తాండమునందు

చతుర్థ పరిచ్ఛేదము

గడచిన మూడు పరిచ్ఛేదములచే శారీరక మీమాంసా ప్రణేత యొక్క పరతత్త్వ పరమపురుషార్థ విషయసిద్ధాంతము నిర్ధారింపబడినది. అచట ప్రథమ పరిచ్ఛేదమునందలి శారీరక మీమాంసయందు సమన్వయాధ్యాయమున కారణ వాక్యములందు పఠింపబడిన వాటిచే పురుషసూక్తసుబాలోపనిషదాది శ్రుతి పురుషవిశేష ప్రత్యభిజ్ఞాపక లింగములచే వాటికి నారాయణునియందు సమన్వయము ప్రదర్శించినందున పరతత్త్వవిషయ సిద్ధాంతము నిర్ధారింపబడినది. రెండవ అధ్యాయమగు అచటి ఫలాధ్యాయమున ఉత్క్రాన్తిపాదాది త్రిపాదియందుండెడి సూత్రములకు స్వారసలభ్యార్థ నిరూపణచే పరోక్తములగు అర్థములకు క్లిష్టకల్పనాను పపన్నతా వ్యాఘాతము మొదలగు దోషగ్రస్తతా నిరూపణచేతను పురుషార్థ విషయసిద్ధాంతము నిర్ధారింపబడినది. తృతీయాధ్యాయమునందు శారీరకసూత్రకారునిచే రచితమగు మహాభారతమునందు మోక్షధర్మపర్వమునందు మహాభారత సారభూతమగు నారాయణీయమునందును పరతత్త్వ పరమపురుషార్థ నిర్ధారణ తాత్పర్యముచే ప్రవృత్తములగు అనేక సంవాదములందు అట్టివిధములగు వాటికే తత్త్వపురుషార్థములకు నిర్ణేతృత్వముచే ఆ సంవాదమున కూడా అతడే శారీరక సిద్ధాంతము నిర్ధారింపబడినది. అందువలన శ్రియఃపతియగు నారాయణుడే పరమగు తత్త్వమనియు అప్రాకృతదేశవిశేషమగు సాయుజ్యప్రాప్తియే అనగా

వృత్తి లక్షణ మోక్షపురుషార్ధమని అదియేభగవంతుడగు వ్యాసునిసిద్ధాంతమని సిద్ధించినది. దీనిచే ఏదైతే చెప్పబడినదో వ్యాసతాత్పర్య నిర్ణయకారునిచే భాష్కర యాదవప్రకాశాది పైయాసక సూత్రములు తమతమ అభిమత మతానుగుణ్యముచే వ్యాఖ్యానించి ఆయా మతములకు వ్యాసతాత్పర్యవిషయత్వ వ్యవస్థాపనచే ఆమతములకు పరస్పర విరుద్ధత్వముచే అమతములన్నింటికి తాత్పర్య విషయత్వా యోగముచే వాటియందు ఒకనికే తాత్పర్య విషయత యొక్క అవశ్యము అంగీకర్తవ్యముచే వాటియందు ఎవరికి తాత్పర్య విషయత్వముకలదు ఎవరికిలేదు? అను సంశయము రాగా మధ్యస్థులచే వ్యాసమతత్వము చేత ఏదైతేచెప్పబడినదో అదేవ్యాస తాత్పర్య విషయమనే నిర్ణయము యుక్తము. ఈ ప్రకారము ద్వైతాద్వైత భేదాభేదాది వేదాంతి మతాభిమాన శూన్యత్వముచే అసంభావనీయ పక్షపాతముచే సంభవించెడి మాధ్యస్థముచే కపిలమహర్షిచే స్వదర్శనమునందు స్వమత ప్రతిష్ఠాపనకై పరమతానువాదపూర్వకతన్నిరాకరణానసరమునందు అద్వైతమే వ్యాసమతము అనిచెప్పి దానినిరాకృతచే అద్వైతమే వ్యాసతాత్పర్య విషయమని నిర్ణయింపబడుచున్నది. అది ఎట్లన సాంఖ్యదర్శనమునందు పారమర్షసూత్రములు ఈ ప్రకారముగానున్నవి. ప్రథమాధ్యాయము. 201 నా విద్యాతోఽవ్యవస్తు నాబంధాయోగాత్ 21 వస్తుత్వేసిద్ధాంతహానిః 22 విజాతీయద్వైతాపత్తిశ్చ 154 నా ద్వైతశ్రుతి విరోధోజాతి పరత్వాత్. పంచమాధ్యాయమునందు 13 నా విద్యాశక్తి యోగోనిస్సంగత్వాత్,54 నా నిర్వచనీయస్య తదభావాత్ 61నాద్వైత మాత్మనో లింగాత్తద్భేద ప్రతీతేః. 65 నాత్మావిద్యానోభయం జగదుపాదాన కారణం నిస్సంగత్వాత్. షష్ఠాధ్యాయము నందు 46ఉపా

ధిశ్చేత్తత్సిద్ధౌ పునర్ద్వైతమ్ 52 జతత్సత్యమదుష్టకారణ జన్యత్వాద్బాధకాభావాత్" అను ఈ సూత్రములకు అద్వైతమతానువాద పూర్వకముగా తన్నిరాకరణపరత్వము స్పష్టముచేయబడినది. విశేషముగా ఆ సూత్రవ్యాఖ్యాతచే "అనిరుద్ధేనా నిర్వచనీయస్యతదభావాత్" అని తెలుపుచూ వేదాంతమతమునుదూషించుటలేదని తెలియుచున్నది. అట్లే "నాద్వైతమాత్మనో లింగాత్" అను సూత్రావతరణిక యందు ఆత్మ ఒక్కడే అనునంశమును నిరాకరించుటలేదని చెప్పబడినది. అట్లే 'నాత్మాఽవిద్యే" అను సూత్రావతరణ గ్రంథమునందు ఏకాత్మ వాదులకు జగదుపాదానకారణము లేదని చెప్పబడలేదు. జగత్సత్వమను సూత్రమును "జగత్ మిథ్యాత్వాత్కథమన్యథాసిద్ధి"అనుచోట "ఆహ" అని అవతారితమయినది. అందువలన ఈ మంత్రములతో ద్వైతమతమ్మును చెప్పి దాన్నిని దూషించినందువలన అద్వైతమే వ్యాసమతమని తెలియుచున్నది. ఈ సూత్రము లందు అద్వైతాను వాదమునకు దూషణము ఉండనిమ్ము. అంత మాత్రముననే దానికి వ్యాసమతత్వసిద్ధి. సూత్రమునందు కాని వాఖ్యానముచేగాని వ్యాసమతము చెప్పబడలేదే అన్నచో అది అట్లుకాదు. ఉదాహరింపబడిన కపిలసూత్రములలో అద్వైతానిర్వచనీయనాదాద్యుల అతిస్పష్టతచే ప్రతీయమానను గుటచే అట్టి వీధవాద్యాకాంక్షయందువతంజలిజైమిని గౌతమకణాదాది సూత్రకారుల యొక్క పాశుపతాది తాంత్రికమత ప్రవిష్టులకు బాహ్యమత ప్రవిష్టులకు అద్వైతానభ్యుపగమము మొదలగు వాటి సంభవముచే పరిశేషము వలన గౌతమకణాదులు మొదలగు సూత్ర కారమత నిరాకరణ ప్రాయ పాఠానురోధముచే వేదాంత సూత్రకారమత నిరాకరణోచితత్వముచే వ్యాసునకంటె అన్యునకు ఒకానొక వేదాంతసూత్రకారుని యొక్క అనుపలంభత్వముచే వలన

వ్యాసుడే వాదియని నిశ్చయింపబడినందున అది నిరస్తమయినది. అన్యాదృశమైన వ్యాససిద్ధాంతమునకు సోపపత్తికం ప్రదర్శితమయి నందువలనవ్యాససూత్రతాత్పర్యసంశయమునందు తదీయగ్రంథాంతరముచే తన్నిర్ణయమునకుఉచితత్వముచే పురుషాంతరీయానువాదబలముచే అనిర్ణయముఅనుక్తమగుటవలన.నిరస్తమయినది.అదిఎట్లనగాఏకకర్తృకములకుఏకగ్రంథవిషయములకుఒకచోటతాత్పర్య సంశయమునందుసుస్పష్టమగు ఇతరతాత్పర్యముచేఅనిర్ణయమేన్యాయము,అంతేగానిసుస్పష్టతాత్పర్యకతదీయగ్రంథవిరుద్ధానువాదక పురుషాంతరీయానువాదముచేగాదు. తత్పురుషీయ పురుషాంతరీయ వచనములమధ్యమందు తత్పురుషీయవచన అంతరంగత్వముచే ప్రబలత్వముండుటవలన. అందువలన ప్రకృతమునందు భగవద్వ్యాస ప్రణీతములలో పరతత్త్వపురుషార్థ విషయములకు శారీరకశాస్త్ర మహాభారతముల మధ్య శారీర శాస్త్రతాత్పర్య సందేహమున అసందిగ్ధతాత్పర్యక మహాభారతముచే తత్తాత్పర్య నిర్ణయము న్యాయము కాని కపిలాది పురుషాంతరీయానువాదముచేకాదు. ఈ ప్రకారము మహాభారతమునందు "తత్త్వం జిజ్ఞాసమానానాం హేతుభిస్సర్వతోముఖైః తత్త్వమేకోమహాయోగీ హరిర్నారాయణః పరః" అనువాటియందు పరతత్త్వమునకుతృతీయపరిచ్ఛేదోదాహృతమోక్షధర్మవచనములందు పరమపురుషార్థతత్ప్రాప్త్యుపాయతత్ప్రాప్తిక్రమములకు అసందిగ్ధావగమ్యమానముచేశారీరకశాస్త్రమునకు కూడావాటియందే తాత్పర్యమను నిర్ణయము యుక్తము. మరియు కపిలానువాదానురోధముచే శారీరకశాస్త్రాద్వైతమున తాత్పర్యపగమమునందు భగవంతుడగు వేదవ్యాసునకు స్వయముగా అన్యథాన్యాయములచేఅర్థనిర్ణయములేనిచో తత్త్వబుభుక్షువుల వలన

ఉపదేశము అనెడి ప్రతారకత్వ ఉన్మత్తత్వ అపరిహార్యము వచ్చి పడును. శారీరకన్యాయము లందు ఉపనిషదర్థము నిర్ణయింపబడు చున్నది. మహాభారతమునందు ఉపనిషదర్థము ఉపదేశింపబడు చున్నది. అందువలన వాటికి భిన్నార్థమునందు దర్శితదోషము దుర్వారమే కాగలదు. మహాభారతమున అద్వైతమునందు తాత్పర్యము ఎట్లయినను దుర్వచమే అచట ఆత్మనానాత్వమునకు చిద చిదీశ్వర భేదముచే తత్వత్రైవిధ్యమునకు జీవాత్మలకు ముక్తిదశయందు పర మాత్మ సాధర్మ్యప్రాప్తికిని విశదముగా ఉపదేశదర్శనముండుట వలన. కాని పరమాత్మోపదేశ ప్రకరణములందు అతనికి నిర్గుణత్వో క్తి సత్త్వాదిగుణత్రయ రాహిత్యాభిప్రాయముచేతనే యని అప్రకరణ పూర్వాపర పరామర్శశీలురకు సువచమున్నది. మహాభారతమున వ్యావహారికభేద ఉపాసనవిధానార్థము చెప్పబడుచున్నది. కాని శారీ రకమున పారమార్థికమద్వైతము న్యాయములచే నిర్ధారింపబడినదని ఇచట ఉక్తదోషప్రసంగములేదన్నచో అది అట్లుకాదు. "బహవః పురుషా బ్రహ్మన్ ఉతాహో ఏకఏవతు" అను శ్లోకవాక్యమునందు తత్త్వ బుభుక్షామూలక ప్రశ్న ప్రతివచన ప్రకరణములందు ఆత్మబహుత్వోక్తి యందు తత్త్వోపదేశ రూపముచే అపర్జనీయతచే ఉక్తదోషమునకు దురుద్ధరత్వముండుట వలన. వేయిమాటలేల? "నమ స్యేనతు యద్వ్యాసః పురుషైకాత్మ్యముక్తవాన్ తత్తేహం సంప్రవక్ష్యామి ప్రసాదాదమితౌజసః" అను వాక్యముచే సాక్షాత్తువ్యాస శిష్యుడగు వైశంపాయనునిచే స్వేతరసకలాత్మలకు ఒకానొక ఏకాంతరాత్మయని అది వ్యాససిద్ధాంతమని పురుషైకత్వము చెప్పియున్నాడను పాఠమున కూడా వేరవాటలు పెటభిన్న ప్రకారవిశిష్ట ప్రకారైక్యం వ్యాస

సిద్ధాంతమని "బహుషుపురుషేషు ఏకః స్వతంత్రః అనునది తత్సిద్ధాంత మని నిరుపాధిక పురుషత్వము ఒక్కనికే అని అదే తత్సిద్ధాంతముఅని కంఠరవముచే చెప్పబడియుండుటచే తద్వైపరీత్యముచే ఉదాసీన కపిలానువాదసిద్ధ పరిశేషానుమానముచే అద్వైతము వ్యాససిద్ధాంతము కాదనేనిర్ణయం అత్యంతానుచితమేయనివిద్వాంసులచేవిభావనీయము. ఇచట "పురుషైకత్వముక్తవాన్" అనుపాఠమున ఒకవేళ "బహవః పురుషా బ్రహ్మన్నుతాహో ఏక ఏవ" అను ప్రశ్న ఉన్నప్పటికీ పురుషైకత్వపక్షమునవలంభించి ప్రతివచనరూపత అతనికిస్వభావముగనే తెలియుచున్నదిఅట్లయినప్పటికిస్వారస్యలాభవముచేఅతనికిఆత్మాద్వైతపరత్వాభుపగమము తద్విషయతగనే అవతారితమయిన బ్రహ్మరుద్ర సంవాదమున అనేకాత్మలందుఒకనికి మహమహ పురుషసంజ్ఞాభాక్త్వ సర్వచేతనాన్తరాత్మత్వాదిప్రతిపాదనచేవ్యాసునిచే చెప్పబడ్డఈపురుషైకత్వమునకు తద్విషయతచే అవతారితమయిన బ్రహ్మరుద్రసంవాదమునకు పరస్పరసంబంధాభావ ప్రసంగముచే "బహూనాం పురుషాణాం హి యథైకాయోనిరుచ్యతే" అని పూర్వప్రతిజ్ఞా విరోధ ప్రసంగముచేత తత్పరిహారమునకై ఆపాతప్రతిపన్న స్వారస్యపరిత్యాగముచే బ్రహ్మరుద్రసంవాదాది అనురోధ్యర్థవర్ణనకే న్యాయముండుటచే ఇంతకుముందు మాతో చెప్పబడిన విధమునకే ఆ అర్థము వర్ణనీయమని సూక్ష్మేక్షికచే తెలుసుకోదగినది. వ్యాస సూత్ర తాత్పర్యసంశయమునందు తత్సమాన కర్తృక సమాన విషయకాసందిగ్ధ మహాభారతముచే ఆతాత్పర్య నిర్ణయమే ఉచితముగాని కపిలానువాదము తన్నిర్ణయము కాదని తెలుసుకోదగినది. సిద్ధించినది. ఇదియు కపిల సూత్రములందు వ్యాసమతమే చెప్పబడినదనిఅంగీక

రించి చెప్పబడినది. వస్తుతః కపిలసూత్రములందు వ్యాసమతమునకు అనూదితత్వమే అసిద్ధము. కపిలసూత్రములందు చెప్పబడిన "అవిద్యాతోబన్ధః" మొదలగు వాటికి వ్యాససూత్రములందు ఎచటను అనుక్తత్వముండుటవలన. అది ఎట్లనగా అవిద్యవలనకూడా వస్తువుచే బంధాయోగములేదు. వస్తుత్వమున సిద్ధాంతహాని విజాతీయ ద్వైతాపత్తియని సూత్రములందు అనూదితమయిన ఏవస్తుభూతావిద్యచే బంధమైనదిఅనిఏదిఉన్నదోఅదియేవ్యాససూత్రములందుఎచటనుఉపలభ్యమగుటలేదు. పై పెచ్చు బ్రహ్మమీమాంసాతృతీయాధ్యాయద్వితీయ పాదమునందలి సంధ్యాకరణమునందలి "పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్య బన్ధవిపర్యయౌ" అను తదీయసూత్రమునందు తద్విరుద్ధమే ఉపలభ్యమగుచున్నది. అచటనే బంధమోక్షములకుపరమాత్మనిగ్రహానుగ్రహమూలకత్వము చెప్పబడినది. అది బంధమును పారమార్థికత్వసాధకతచే తదపారమార్థికత్వసాధకమగు అపరమార్థభూతావిద్యామూలకత్వమునకు విరుద్ధమే. అందువలన ఇది వ్యాసమతానువాదముకాదు మరి ఇది ఎవరిమతానువాదము అని అన్నట్లయినచో "ఉగస్య" అని గ్రహించవలయును అతనిమతమునందు సంపృక్త పరాభిధాన వస్తుభూతావిద్యామూలకతచే శ్రుతిదానికి సావృతికత్వము అంగీకరింపబడుచున్నది. అందువలన బంధమునకు కూడా అవిద్యామూలకత్వము అని తన్మతసిద్ధము ఇచట పట్టి నిరాకరింప బడుచున్నదని చెప్పడం యుక్తము. అవశ్యముగా ఇది ఈ ప్రకారమే అని అంగీకరింపదగినది వస్తుత్వమునందు సిద్ధాంతహాని విజాతీయ ద్వైతాపత్తియనే ఉత్తర సూత్రము చే చెప్పబడ్డ అవిద్యాపక్ష పరమార్థ పక్షము నందు విజాతీయ ద్వైతాపత్తియను దూషణము నకు సాగతుల

ఎడలనే సంగతియున్నది. అద్వైతవేదాంతులమతమునందుసజాతీయ ద్వైతమునకు అనిష్టసిద్ధిచే వారియొక్క ప్రతివాదిత్వ సూత్రమునందు విజాతీయ పద వైయర్థ్య ప్రసంగముండుట వలన. కాని సౌగతుల ప్రతివాదిత్వము యందు క్షణిక విజ్ఞాన సంతానమునకు అమతము నందు అంగీకారముచే సజాతీయద్వైతము యొక్క ఇష్టతచే తద్వ్యావర్తకతచే జాతీయపదసార్థక్య ఉపపత్తియని తెలియుచున్నది. "ఉపాధిభేదేప్యేకస్య నానాయోగ ఆకాశస్యేవ ఘటాదిభిః" అనుకపిల సూత్రములచే చెప్పబడిన ఔపాధిక భేదమునకు "అతఏవచోపమా సూర్యకాదివ ఆభాసఏవచ" అను బ్రహ్మసూత్రము లందుపలభ్యమానములగు అతనికే ఈ అనువాదమనియు తెలియుచున్నది. అది అసదనువాదము 'అతఏవమాసూర్యకాదివదిత్యస్మిన్" బ్రహ్మమీమాంసా తృతీయ పాదమునందలి ఉభయలింగాదికరణ సూత్రమునందలి జలప్రతిబింబిత సూర్యదృష్టాంతముచే ఏప్రకారము జలమునందలి ప్రతిబింబిత సూర్యుడుతద్గత చలనాది దోషములచే ఎట్లు నిర్లిప్తుడుగా ఉన్నాడో అదేవిధముగా పరమాత్మకూడా పృథివ్యాదులగు ఆయా స్థానములందున్నప్పటికీ తద్గతదోషములచే అతడు స్పర్శింపబడుట లేదను ఈ అర్థమేవివక్షితముకాని ఆయా ఉపాధిప్రతిఫలన ప్రయుక్తా పరమార్థ గుణవత్త్వమని ముందుచెప్పబడిన ద్వితీయ పరిచ్ఛేదము నందు చక్కగా నిరూపించుటచే పరమాత్మ యొక్క ఔపాధికభేదమునకు ఆసూత్రోక్తతకే అసిద్ధిలేదు. ఒకవేళ అట్లయినప్పటికి బ్రహ్మ మీమాంసా ద్వితీయాధ్యాయ తృతీయపాదమునందు అంశాధికరము నందలిదానిచే"ఆభాసఏవచ"అను సూత్రముచే బ్రహ్మకుప్రతిబింబము జీవుడు అను అర్థముచే ఔపాధిక భేదప్రతిపాదనమువలన అతనికే

ఈ అనువాదము అన్నచో అదియుసముచితముకాదు "అంశోనానా వ్యపదేశాదన్యథాచాఽపిదాశకితవాదిత్వమధీయతఏకే" అనుసూత్రము నందు జీవునకు బ్రహ్మాంశత వ్యవస్థాపనచేయుటచే మరల అతనికి ఆభాసమే అని ఈసూత్రమునందు బ్రహ్మబింబత్వాభిధానమునందు తద్విరోధ ప్రసంగముచే ఈసూత్రమునకు తదర్థకవితయొక్క అయు క్తత్వము వలన ఇది అసదనువాదము. బ్రహ్మసూత్రోక్తోక్తి యొక్క బ్రహ్మాంశత్వారుచిచే బ్రహ్మప్రతిబింబత్వము ఈ సూత్రముచేచెప్ప బడలేదఅన్నచో విరోధము లేదనిచెప్పకూడదు. 'అంశోనానా వ్యపదేశాద న్యథాపి" అను మొదటి సూత్రముచే జీవునకు బ్రహ్మాంశత్వము ను చెప్పి అచట "మంత్రవర్ణాల్" "అపిస్మర్యతే" అను తదనంతర సూత్ర ములచే"పాదోఽస్యవిశ్వాభూతాని మమైవాంశో జీవభూతః సనాతనః" అను శ్రుతిస్మృతి ప్రమాణోపన్యాసముచే "ప్రకాశాదివత్తునైవంపరః" మొదలగు తదనంతర సూత్రచతుష్టయముచే అచట ప్రసక్తాక్షేప పరిహారముచే జీవబ్రహ్మాంశయొక్క అప్రామాణికత్వానుపపన్నత్వ ములకు పరిహృతతచే అచట అరుచి బీజాభావముచే అంశత్వమును వదలి ప్రతిబింబత్వము అనునీసూత్రమునే చెప్పబడుచున్నది. అను దానికిశ్రద్ధేయత్వము లేనందువలన. నీరూపమగు బ్రహ్మకు బింబాయో దము చే ప్రతిబింబత్వము నకు అనపన్నత్వము ండుటవలనను.అట్లయి నచోఆభాసమేది?సూత్రార్థమేది? అన్నచో దానికి తెలిపెదను .అంశ సూత్రమున శ్రుతులందునుజీవబ్రహ్మలకు ఒకచోటభేదవ్యపదేశము మరొకచోట అభేదవ్యపదేశము అని ద్వివిధవ్యపదేశముఖ్యత్వ సిద్ధ్య న్యథానుపపత్తిచే జీవునకు బ్రహ్మాంశత్వము ను ప్రసాధించి "ప్రకా శాదివత్తునైవం పరః"అను సూత్రముచే ఆ బ్రహ్మాంశత్వం ప్రకా

దులకు ప్రభావదాదంశత్వమువలె విశిష్టవస్తువునందు పృథక్సిద్ధ విశేషణాంశత్వ రూపవంతునకు విశేషణవిశేష్య జీవబ్రహ్మలకు స్వరూపభేదమువలన స్వభావసంకరము లేదనిచెప్పిజీవ బ్రహ్మలకు జీవులకు పరస్పరం స్వరూపభేదానంగీకార పక్షమున వాటికి భోగవ్యతికరాభావముచెప్పబడినది. "అసంతతేశ్చావ్యతికరః" అనుసూత్రముచే అంతట సంతతివ్యాప్తినొందినది విభుత్వము అని చెప్పబడినది. తదభావమే అసంతతి అణుత్వము అనియు చశబ్దముచే అన్యోన్యభేదమని తెలియుచున్నది. అందువలన జీవులకు అన్యోన్య భేదమువలన అణుత్వమువలన అవ్యతిజణము భోగవ్యతికరాభావము కుదురుచున్నది సూత్రార్థము.

తాత్పర్యము :- జీవాత్మలకు ప్రతిశరీరముపలన అణుత్వము వలన భోగవ్యవస్థ యొక్క ఉపపత్తియున్నది. జీవబ్రహ్మలకు జీవులకు స్వరూపభేదమును అంగీకరించక ఆత్మైక్యాభ్యుపగమమునందు భోగవ్యవస్థానుపపత్తిదుర్వారమేయనితెలియుచున్నది. ఇప్పుడుపోక్తము వలన ఆత్మలయొక్క స్వాభావిక భేదమువలన అన్యస్యావ్యతి కర హేత్వాభాసము "అభాసమేయని" అని చెప్పబడుచున్నది. ఆత్మలకు స్వాభావికభేదమువలన అన్యఔపాధిక భేదాది భోగవ్యతికరానుపపాదకమే అని అర్థము.

తాత్పర్యము :- ఉపాధుల యొక్క భేదమునకూడా వాటికి భోగాశ్రయతచే భోగాశ్రయ ఆత్మ యొక్క ఐక్యము వలన అపతద్భోగ సాంకర్య ఉపాధిభేదము పరిహరించుటకు సాధ్యముకానిది. ఈ ప్రకా

రము "ఆభాసఏవచ" అను సూత్రముయొక్క ఔపాధిక భేదార్థకత్వ విరహముచే పైపెచ్చు ఔపాధికాత్మభేదపక్షము యొక్క ఉక్తరీతిచే దూషితత్వముచే బ్రహ్మమీమాంసయందు చెప్పబడిన ఆత్మభేదసాంఖ్య సూత్రమునచెప్పబడినదన్నచో అది అయుక్తమే. ఒకవేళ "నాఽత్మా విద్యానోభయంజగదుపాదాన కారణం నిస్సంగత్వాత్" అను సాంఖ్య దర్శన పంచమాధ్యాయగత ౭౩ వ సూత్రముచే బ్రహ్మమీమాంసా సమన్వయాధ్యాయము నందలి "ప్రకృతి ప్రతిజ్ఞాదృష్టాంతాను పరోధాత్" అను సూత్రమునందుచెప్పబడిన బ్రహ్మయొక్క జగదుపాదాన కారణత్వం దూషింపబడుచున్నదని స్ఫుటముగా తెలియుచున్నది. అచట కేవలం ఆత్మకారణమా ఏమి? ఏకాంతావిద్యయా? లేక రెండునా? అని మూడురకముల వికల్పములుచేసి దూషణాపసరమునందు అవిద్యాశబ్దముచే ఆ ప్రకారమగు సాంఖ్యాభిమత ప్రకృతి చెప్పబడినదని చెప్పుటను శంకించరాదు, సాంఖ్యమతమున దానికే జగదుపాదాన కారణత్వాభ్యుపగమముచే దానికి నిరాకరణాయోగముండుట వలన. మరియు "నాఽవిద్యాతోప్యవస్తునాబంధాయోగాత్" అను సాంఖ్యదర్శన ప్రథమాధ్యాయము నందలి సూత్రోపాత్తావస్తు భూతా విద్యయే చెప్పదగినది. ఈ ప్రకారము అపరమార్థ భూతావిద్య విశిష్టబ్రహ్మకు జగదుపాదాన కారణత్వము ప్రకృతియుని మొదలగు ఉదాహృత సూత్రమునందు వివక్షితమని చేసి సాంఖ్యసూత్రము నందు అనిరాకరణముచే అపరమార్థ భూతమాయా పరపర్యాయావిద్యావిశిష్ట బ్రహ్మకు జగదుపాదానత్వమే వ్యాసాభిమతమను సిద్ధిచే అంగీకృత అద్వైతవాద మాత్రసిద్ధతచే అద్వైతమే వ్యాసతాత్పర్య విషయమని అదేనిర్ణయింపబడినదన్నచో అది కూడా అసదనవాదమే. బ్రహ్మమీమాంసయందు అపరమార్థభూతావిద్యకు ఒకచోట కూడా జగదుపాదానత్వము చెప్పబడకుండుటచే పరబ్రహ్మ

జగదుపాదానమని అనిర్ణీతార్థమునలదు ఆత్మనా? అవిద్యయా? లేక ఆ రెండును జగదుపాదానమను వికల్పమునకు అవకాశవిరహముచే ఉదాహృత సాంఖ్య సూత్రమునకు తన్నిరాకరణ పరత్వాయోగ ముండుటవలన అద్వైత మతసిద్ధ వివర్తోపాదానత్వమునకు వ్యాస తాత్పర్యము నందు ప్రకృత్యధికరణము నందు "పరిణామాత్" అనే సూత్రప్రణయనమునకు అనుచితత్వముచే దర్శిత సాంఖ్యసూత్రకృత వివర్తోపాదానత్వము వ్యాసతాత్పర్య విషయము అను అభిప్రాయా సంభవముచే చెప్పబడిన సాంఖ్యసూత్రమునకు బ్రహ్మమీమాంసా సిద్ధాంత నిరాకరణ పరత్వాయోగముండుటవలన, ఉదాహృతసాంఖ్య సూత్రముచేకూడా అద్వైతమే వ్యాసతాత్పర్యవిషయమనే నిర్ణయము యుక్తము కాదని సిద్ధించినది "నాత్మావిద్యానోభయం జగదుపాదా నమ్" అను సాంఖ్యసూత్రముచే ఒకవేళ వ్యాసమతము నిరాకరింప బడక పోయినచో ఆత్మయొక్క జగదుపాదానత్వవాదులకు ఇతరమైన ఒకానొక దర్శన ప్రవర్తకాదర్శనముచే ఈ సూత్రమునకు ప్రవృత్తియే కుదురుటలేదన్నచో ఇచట ఇట్లుచెప్పబడుచున్నది. వేదాంతము లందు వచ్చిపడుచున్న ప్రతీయమానములగు ఆత్మాద్వైత పంచ మిథ్యాత్వోపాధిక భేదావిద్యోపహిత బ్రహ్మోపాదానత్వాదులుఈశాస్త్రము నందువాటియందుతాత్వికత్వ బుద్ధివారణయందునిరాకరింపబడుచున్నవి అదెట్లనగా-"తత్త్వమసి" "అయమాత్మా బ్రహ్మ" "నాన్యతోఽస్తి ద్రష్టా" "నేహనానాస్తికించన"అనువాక్యములుకలవు.ఆకాశమొక్కటియే ఏప్రకారముఘటాదులందువేరుపడుచున్నదోఅట్లే ఆత్మయొక్కటేఅనేకచోట్ల ఉంటూ జలాధారమునందలి సూర్యునివలె మనలనుఈవిశ్వముమాయ చేయుచున్నది. మొదలగు వాటియందు వచ్చిపడుచున్న ఆత్మైకాత్మ

దులు తెలియుచున్నవి. అవి ఇచట నాద్వైతమాత్మనో లింగాత్తద్భేద ప్రతీతేః (5-61) జగత్సత్యత్వమదుష్టకారణజన్యత్వాద్బాధకాభావాత్ (6-52) ఉపాధిభేదేఽప్యేకస్య నానాయోగ ఆకాశస్యేవ ఘటాదిభిః (1-150) నాత్మావిద్యానోభయం జగదుపాదానం నిస్సంగత్వాత్ (5-65) మొదలగు సూత్రములచే నిరాకరింపబడుచున్నవి. విజ్ఞానయతిచే సాంఖ్య ప్రవచన భాష్యకారునిచే నాత్మావిద్యానోభయం అను సూత్రభాష్యమున "ఇచట బ్రహ్మమీమాంసా సిద్ధాంతము దూషింపబడుట లేదు. మరియు వేదాంతమున వచ్చుపడుచున్న సంభావితార్థమే నిరాకరింపబడుచున్నదని స్మరింపదగినదని ఈప్రకారము ఉత్తర సూత్రము లందు కూడా చెప్పబడినది. ఇది యుక్తమే. బ్రహ్మమీమాంస యందు ఆత్మాద్వైతజగన్మిథ్యాత్వావిద్యోపహిత బ్రహ్మోపాదానత్వాదులకు ఒకానొకప్పుడును సూత్రీకరించనందున పై పెచ్చు అచట కూడ అత్మాద్వైత జగన్మిథ్యాత్వాదుల నిరాకరించుటచే ఆత్మాద్వైతాది నిరాకరణపరములగు సాంఖ్యసూత్రములకు వైయాసక సూత్రార్థ నిరాకర్తృత్వాసంభవముచే పరిశేషము వలన ఉపనిషత్ప్రకాశిత ప్రక్రితార్థ నిరాకరణపరతయే ఇష్టవ్యత్వమువలన ఇది యుక్తమే. ఎట్లనగా సాంఖ్యదర్శనమున "నాత్మాద్వైతమాత్మనో లింగాత్తద్భేద ప్రతీతేః" అను సూత్రముచే ఆత్మాద్వైతం నిరాకరింపబడినది. అట్లే వైయాసక దర్శనమునందు కూడా ఇతరవ్యపదేశాద్ధితాకరణాదిదోషప్రసక్తిః" అను సూత్రముచే ఆత్మాద్వైతమునాశంకించి అధికంతుభేద నిర్దేశాత్" అను సూత్రముచే అదినిరాకరింపబడినది. ఏవిధముగానైతే సాంఖ్య దర్శనమునందు "జగత్సత్యత్వమదుష్టకారణ జన్యత్వాద్బాధకాభావాత్" అను సూత్రముచే జగత్తు యొక్క మిథ్యాత్వం నిరాకరింపబడినది.

అక్లిష్టవైయాసకధర్మమునందుకూడా "వైధర్మ్యాచ్చన స్వప్నాదివ" అనే సూత్రముచే జగత్తుయొక్క మిథ్యాత్వము నిరాకృతమయినది. దీనిచే జగత్తు యొక్క అవిద్యోపహిత బ్రహ్మోపాదానకత్వముకూడా "నాత్మా విద్యానోభయం జగదుపాదానం అను సాంఖ్యదర్శనమువలె నిరస్తమగుచున్నది. అవిద్యోపహిత బ్రహ్మోపాదానత్వమునందు మిథ్యాత్వ ప్రసంగమువలన ఈ ప్రకారమగు నాటికి వ్యాససూత్రముల అభిప్రాయాంతరమును క్లిష్ట కల్పనచేసి సూత్రస్వరస విరుద్ధమగుఆత్మాద్వైత జగన్మిథ్యాత్వాది పరత్వంసూత్రములందు బలముగాఆరోపించిఅదియే వ్యాసదర్శనమని అదే సాంఖ్యసూత్రములందు చెప్పబడి నిరాకరింపబడినదనే కల్పనము అత్యంత హేయమే. మరల వీటికి ప్రధానము యొక్క స్వరూపమునందుపరిణామ ప్రకారమునందు వివాదమున్నది. బ్రహ్మాత్మకమగు ప్రధానము అనీదృక్ప్రధానమని స్వరూపమునందు ఈశ్వరాధిష్టితము పరిణమించుచున్నది. స్వతః పరిణమించుచున్నదని పరిణామమునందు అదియిది ఆయా సూత్రముచే తెలియుచున్నది. అదెట్లనగా బ్రహ్మమీమాంసా సమన్వయాధ్యాయ చతుర్థపాదమున చమసాధికరణమునందు "జ్యోతిరుపక్రమాత్తు తథాహ్యధీయతఏకే" అను సూత్రముచే జగదుపాదానమగు ప్రధానమునకు బ్రహ్మాత్మకత్వము నిర్ణీతమయినది. ఇచట "అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః| అజో హ్యేకో జుషమాణోనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోన్యః" అని శ్వేతాశ్వతర మంత్రమునందుఅజాశబ్దముచేకపిల తంత్రసిద్ధమగు అబ్రహ్మాత్మిక ప్రకృతిచెప్పబడుచున్నదా? లేకబ్రహ్మ కార్యతచేఅదిబ్రహ్మాత్మకమా? అనుసంశయమురాగా "జ్యోతిరుపక్రమాతు తథాహ్యధీయత ఏక" అనిసిద్ధాంతము చెప్పబడినది. ముందుచూప

బడిన అజామంత్రమునందలిఅజశబ్దముచేజ్యోతిరుపక్రమమగుప్రకృతి చెప్పబడుచున్నది. జ్యోతిః పరబ్రహ్మ జ్యోతిషాంజ్యోతిః మొదలగువాటి యందు జ్యోతిశ్శబ్దమునకు పరబ్రహ్మయందు ప్రయోగదర్శనముండు వలన. ఆ ఉపక్రమమేకారణముగా ఏదికలదో అదిజ్యోతిరుపక్రమమగు బ్రహ్మకార్యభూతమని అర్థము. ఒకతైత్తిరీయశాఖకు చెందినవారు అదే విధముగా బ్రహ్మకార్యత్వమునందు ఈ ప్రకృతి తెలియబడుచున్నదని సూత్రార్థము.

తాత్పర్యము :- తైత్తిరీయోపనిషత్తునందలి అంభస్యను వాకము నందు "అణోరణీయాన్మహతో మహీయానాత్మా సహాయాః నిహితోన్య జంతోః" అని పరమాత్మను ప్రకృతముగాచేసి "సప్తప్రాణాః ప్రభ వన్తి తస్మాత్" అనుదానిచే ప్రాణాదులకు దానియొక్క ఉత్పత్త్యభిధాన ప్రకరణమునందు ఈ అజమంత్రము పఠింపబడుచున్నది. అందు వలన అన్నింటికి పరమాత్మసకాశమువలన ఉత్పత్త్యభిధాన ప్రకరణ పఠిత నిరుక్తమంత్రోక్తమగు అజాశబ్దవాచ్య ప్రకృతికూడాపరమాత్ముని యొక్క ఉత్పన్నమేఅనినిశ్చయింపబడుచున్నది. అందువలన తత్స్వ రూపమునందు శ్వేతాశ్వతర మంత్రమునకూడా అదేబ్రహ్మాత్మకమగు ప్రకృతి చెప్పబడుచున్నదని నిర్ణయింపబడినదని తెలియుచున్నది. ఈ జగదుపాదానభూతమగు ప్రకృతి యొక్క బ్రహ్మాత్మకత్వం కాపిల తంత్రము నందలి ఈశ్వరప్రతిక్షేపముచే నిరాకరింపబడినది. అట్లే సాంఖ్య దర్శనమునందు ప్రథమాధ్యాయమునందలి సూత్రము "ఈశ్వరాసిద్ధః" (1-92) యని సన్నికర్షజన్యత్వ ఘటిత ప్రత్యక్ష లక్షణముయొక్క ఈశ్వరప్రత్యక్షమునందు వ్యాప్తిశంకా పరిహారము నకై ప్రవృత్తమైనఈ సూత్రం ఇచట పూర్వసూత్రము వలనదోషముఅని

అనుషజ్యమగు చున్నది. అట్లే నిత్యైశ్వర్యవత్వమునందు ప్రమాణా భావముచే తదసిద్ధికి ఉక్తదోషము లేదనిసూత్రార్థము. అటే జగదు పాదాన భూతమగు ప్రకృతికిఈశ్వర ప్రవర్తనచేతనే మహదాద్యాత్మచే పరిణామము బ్రహ్మమీమాంసా ప్రథమాధ్యాయ చతుర్థపాదమునందు ఆనుమానికాధికరణమునందు తదధీనత్వం వలన "అర్థవత్" అను సూత్రముచే సమర్థితము. ఇచట "సూక్ష్మంతు తదర్హత్వాత్" అను సూత్రమువలన సూక్ష్మము అను పదము అనువృత్తమగు చున్నది. దానికిని అవ్యక్తమని అర్థము, ప్రధానమనది కూడా ఇదే. అందువలన ప్రధానము తదధీనత్వమగుట వలన పరమాత్మాధీనత్వ మగుటవలన పరమాత్మాధీన స్వరూపస్థితి ప్రవృత్తికత్వము వలన అని అర్థము. అర్థవత్వమువలె ప్రయోజనవత్వమువలె స్వకార్యమహ దాది జనకమగుచున్నదని అర్థము.

తాత్పర్యము :- పరమాత్మ వ్యతిరిక్త వస్తువులన్నింటికి స్వరూ పస్థితి ప్రవృత్తములకు పరమాత్మాధీనతచే తత్ప్రవర్తనము చేతనే ప్రధానంమహదాద్యాత్మచే పరిణామము నొందుచున్నది. కాని తత్ప్ర వర్తన విరహమునందు స్పందించుటకు కూడా సాధ్యము కానున్నది. ఈ సూత్రము వేదాంతమతమునందు ఒకచోట ప్రధానాభ్యుపగమము మరొకచోట ప్రతిషేధమని వ్యాఘాత శంకాపరిహారార్థము ప్రవృత్త మయినది. అందువలన బ్రహ్మాధీనస్వరూప స్థితి ప్రవృత్తికత్వ విర హముచే సాంఖ్యాభ్యుపగతమగు దానికి ప్రతిషేధము తదధీనస్వరూ పాధికమునకు దానికి అంగీకారమని వ్యాహతి కాదని సూత్రార్థము. ఇది ప్రధానమునకు బ్రహ్మాధీన ప్రవృత్తికత్వం సాంఖ్యదర్శనము నందు అచేతనత్వం నందునుకూడా పాలవలె చేష్టితమగు ప్రధానము

నకు అని తృతీయాధ్యాయ 59 వ సూత్రముచేత దూషితమయినది. ఇచట ఈ విధముగా భాష్యమున్నది. అచేతనమగు ప్రధానమునకు స్వతః ప్రవృత్త్వమే కుదుదుటలేదన్న చోరథాదులకు పరప్రయత్నము చేతనే ప్రవృత్తిదర్శనముండుటవలన అని ఉన్నది. అచట అచేతనత్వమని చెప్పడమయినది. ఏ ప్రకారమైతే పాలు పురుష ప్రయత్న నిరపేక్షముచే స్వతః పెరుగుగామారుచున్నదో అదేవిధముగ అచేతనత్వమున కూడా పరప్రయత్నములేకుండా మహదాది పరిణామము ప్రధానమునకు అగుచున్నదని అర్థము. దీనిచే వ్యాస సూత్రములందు గౌవ్వత ప్రయత్నముచే అసాధారతణచే కపిలాచార్యునే లక్ష్యముగాచేసి తన్మతనిరాకరణచే అట్లే కపిలసూత్రములందు కూడా వ్యాసునేలక్ష్యము-గా చేసుకొని అతనిమతమును నిరాకరించుట వలన కాపిలమతమునందు చెప్పినటువంటి వాది వాద్యంతరాభావమువలన వ్యాసుడే అచట వాదిత్వముచే పర్యవసానమగుచున్నాడనే కల్పనం తొలిగించబడినది. చూపింపబడిన వ్యాససిద్ధాంతా సాధారణములకు ప్రధాన స్వరూపతత్పరిణామ ప్రకారములకు నిరాకృతత్వసిద్ధియంద. వ్యాసమత నిరాకరణసిద్ధ్యర్థం ఆసూత్రములందు సూత్రితమైనవ్వటికి అద్వైతాదులకు వ్యాసమతత్వమును పరికల్పించి అతని వాదిత్వముచే పర్యవసానకరణమునకు అత్యంతానుచితత్వముండుటవలన ఇదిమరల, ఇచట ఇట్లు తెలిసికోదగినదిగాయున్నది. ఆనందమయాధికరణమునందు "ఆనందమయోభ్యాసాత్" అను సూత్రముచే తైత్తిరీయోపనిషత్తునందలిఆనందవల్లియందు "తస్మాద్వాఏతస్మాత్ విజ్ఞానమయాత్ అన్యోంతర ఆత్మానందమయః" అనుచోట పఠింపబడిన ఆనందమయుఁడు పరబ్రహ్మయని భగవంతుడగు వేదవ్యాసునిచేనిర్ణయింవ

బడినది. దీనిచే అద్వైతవేదాంతమతము వ్యాసునియొక్క అనభిమత మని నిరూపకులకు సుగమము అని తెలియుచున్నది తన్మతము నందేఆనందమయునకు బ్రహ్మత్వము సుగమమని తెలియుచున్నది. కాని అద్వైత వేదాంత స్వమతమునకు సూత్రార్థత్వ సంపాదనకై బ్రహ్మసూత్రములను వ్యాఖ్యానించుచూ "ఆనందమయోఽభ్యాసాత్" అని ఈ సూత్రమునిట్లు వ్యాఖ్యానించియున్నారు. "ఆనందమయ ఆత్మా" అనుచోట "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అను వాక్యమునందు ఉపదిష్టమయిన బ్రహ్మ ఆనందమయావయవత్వముచే వివక్షితమా? అనుసంశయముకలుగగా "ఆనందమయోభ్యాసాత్" అని సిద్ధాంతము చెప్పబడినది. ఇచట ఆనందమయుపదము బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" అను వాక్యమునందు చెప్పబడిన బ్రహ్మ లక్ష్యమగుచున్నాడు అది ప్రధానత్వముగా వివక్షితమైయున్నది. దానికే "అసన్నేవసంభవతి" అను అనంతర శ్లోకమునందు "అభ్యస్యమానత్వాత్" అని సూత్రార్థము. ఇచట ఇట్టి అర్థవివక్షయందు ఆనందమయుని పక్షనిర్దేశము సూత్రమునందుచేయబడిన ప్రమాదోస్మిదజ్ఞానా శక్తియా? అని వారినే అడుగవలయును "ఆకాశస్తల్లింగాత్ "జ్యోతిశ్చరణాభిధానాత్" "ప్రాణస్తథానుగమాత్" అను సూత్రములందు సాక్షాత్తు స్వశబ్దముచే పక్షమును నిర్దేశముచేయువారికి ఇచట పరమానందమయ లాక్షణిక పదముచే తన్నిర్దేశము నందే కారణాంతరమును పొందలేక పోవుచున్నాము. ఇతర సూత్రములుకూడాయథాసంభవము పుచ్ఛవాక్యనిర్దిష్టుడగుబ్రహ్మకే ఉపపాదకములుగా చూడదగినవని ఉపసంహారగ్రంథమునందు యథాసంభవమని చెప్పుచుండెడి వారిచేతనే సూత్రస్వారస్యోల్లంఘనము స్ఫుటీకృతమయినది.

ఈస్థాలీ పులాకన్యాయముచే ఇతరులకు అచటచట సూత్రము నందు సూత్రాభిప్రాయ సంవరణం స్వాభిప్రాయ నివేశనము చూడ దగినది. ఈప్రకారముఅద్వైతమతసిద్ధార్థమునకుశారీరకశాస్త్రమునందు ఒకచోటకూడాసూత్రీకరించనందువలననుపై పెచ్చు సూత్రస్వరసపర్యా లోచనయందు అతనికిసూత్రకృతఅనభిమతత్వావగమమువలన "నాఽవిద్యాతోఽపి" మొదలగు కాపిలసూత్రములందు వ్యాసమతమునే చెప్పి దూషించుచున్నాడను కల్పనము కుత్సితకల్పనమే. అందువలన్నఇచట సిద్ధించినదేమన్నగా సూత్రార్థస్వారస్యమువలనమహాభారతైకార్థ్యము వలన శ్రీయఃపతి నారాయణుడు పరతత్త్వమనియు అప్రాకృత దేశవిశేషమునందు తత్సాయుజ్యప్రాప్తియే అపునరావృత్తి లక్షణ మోక్షపురుషార్థమని శారీరకమీమాంసా ప్రణేతయునగు భగవంతుడగు వేదవ్యాసుని సిద్ధాంతము.

సమాప్తము.



పేజినెం.	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
1	వాక్యలన్నియు	వాక్యములన్నియు			
1	ప్రవర్తిచున్న	ప్రవర్తించుచున్న	2	నాన్యస్థా	న్యాన్యఃపన్థాః
2	సన్థాః	పన్థాః	3	ప్రత్యర్ధము	శ్రుత్యర్థము
4	సమవాప్స్యతి	సమవాప్స్యతి	4	ప్రకరాణాను	ప్రకరణాను
5	వ్యాకర్త్రి	వ్యాకర్తృ	7	సిద్ధిచే	సిద్ధియని
7	ఆనందసుయ	ఆనందమయ	8	గేష్టా	గేష్ఠా
9	ఏనిర్ముక్తము	వినిర్ముక్తము	10	సర్వేనిమేషా	సర్వేనిమేషా
10	అధ్యైః	అక్ష్యైః	13	పరింన	పరింప
13	ప్రత్యస్తం	ప్రతస్తం	13	పడుచున్నది	బడుచున్నది
14	శయోత్కర్ష	శమోత్కర్ష			
14	వాయుర్జ్యోతిపరాః	వాయుర్జ్యోతిరాపః	16	పద	పదం
17	నిర్దేశింవ	నిర్దేశింప	19	పలన	వలన
20	అవహత	అపహత	22	సాక్షాత్కర	సాక్షాత్కార
26	అనిత్యాహం	అనిత్యోహం	26	న్వస్థానము	స్వస్థానము
27	బడినది	బడినదో	29	యున్నాం	యున్నాము
29	చేతని	చేతన	29	తత్త్వద్విద్యా	తత్తద్విద్యా
29	త్వాన్వయ	త్వాన్వయ	29	ఉపానన	ఉపాసన
31	సమర్ప	సమర్పక	32	తస్ఛబ్ద	తచ్ఛబ్ద
32	ఖిఖాయాః	శిఖాయాః	32	పిబస్తొ	పిబన్తొ
34	సారథి	సారధి	41	వెజరో	విజరో
42	నేచనము	సేచనము	43	జహాతిః	జహాతి
43	శోదతి	శోచతి	45	అక్షంతర	అక్ష్యంతర

పేజినెం.	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
45	తద్ధర	తద్ధర్మ	46	బ్రాహ్మణము	బ్రాహ్మణమున
47	పన్మడే	పన్నడే	47	పురుషుడే	పురుషునే
48	ఈపోవ	రూపోప	48	మూర్ధైవ	మూర్ధేవ
49	దీనిని	దీనికి	49	పత్వతము	పరత్వముగా
50	వదములలో	పదములలో	51	వరుస	పురుష
51	రుద్రః	రుద్రః	52	నిరతిశయె	నిరతిశయ
52	చాంతదిక్ష	చాంతరిక్ష	52	నర్త్వై	సర్త్వై
53	అరంభించి	ఆరంభించి	53	పాచ్చుడగు	వాచ్చుడగు
55	హ్రస్య	హ్రస్వ	55	కశ్పనేతి	కశ్యనేతి
56	న్యంతర	యదంతర	57	గహరాకాశ	దహరాకాశ
57	వర్యాప్త	పర్యాప్త	57	లేదు	లేదో
60	వరమే	పరమే	61	వదలి	వదతి
63	ప్రాగుప్త	ప్రాగుక్త	64	వత్	యత్
64	ధ్రవం	ధ్రువం	64	పోధ్వనః	సోధ్వనం
65	ప్రాసదుదాహృత	ప్రాగుదాహృత	66	స్పష్ఠీకరించి	స్పష్టీకరించి
67	సిద	సిద్ధ	68	వ్యాక్రియతే	వ్యాక్రియతే
70	యేవాహం	యేనాహం	71	నిమిత్వతము	నిమిత్తత్వము
71	ప్రాయ	ప్రాయం	72	వలవ	వలన
72	స్పష్ఠము	స్పష్టము			
73	తత్సిద్ధాంతమని	తత్సిద్ధాంతమును	74	సంషద్యా	సంపద్యా
74	నదు	నందు	75	అది	ఆది
75	తయోద్ధ్వ	తయోర్ధ్వ			
75	ఊర్ధ్వక్రమణము	ఊర్ధ్వోత్క్రమణము	75	నుంటి	నుండి

పేజినెం.	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
77	కర్మాగుణము	కర్మానుగుణము	77	వెదింటిలో	ఐదింటిలో
77	అగ్రహముఃలు	అగ్రహమ:లు	79	సంశ్లిష్ట	సంశ్లిష
79	కాణ్య	కాణ్వ	80	ఆస్త్రకామ	ఆప్తకామ
80	ఆది	అది	81	ప్రాణయయ	ప్రాణమయ
81	వానేభ్యో	వాన్యేభ్యో	83	శాఖానంతరము	శాఖానంతరము
84	పరమేయకు	పరమేయను	86	ప్రవసక్తమగు	ప్రసక్తమగు
87	శమధిగమ్యుడు	సమధిగమ్యుడు	83	షష్ఠ్య	షష్ఠ
93	హ్యాన్యయాత్మా	హవ్యయాత్మా			
94	దుఃతామయుత్క్యర్థైతై	దుత్కామత్యర్థై			
96	నిష్పత్యనంత్తరము	నిష్పత్యనంతరము			
97	చాసృత్యుప	చాసృత్యువ	101	నంభవించు	సంభవించు
102	అర్చిలాది	అర్చిరాది	102	ఎచట గాని	ఎచట
103	కాదు	లేదు	104	జుష్ఠం	జుష్ట
105	చున్యాడు	చున్నాడు	105	ఆక్షేపింవ	ఆక్షేపింవ
105	సంవర్గ	సంసర్గ	106	సువర్ణా	సుపర్ణా
108	పానుదేవే	వాసుదేవ	109	ముక్తైః	ముక్తైః
109	శుద్దేశుద్ద	శుద్ధేశుద్ధ	111	కామన్	కామాన్
114	సాధ్వ్రత	సాధ్యత	116	వలెనది	వలెననునది
117	సమానానా	సమానాచా	118	సంసక్ష్యే	సంపక్ష్యే
118	నంవత్తిని	సంపత్తిని	121	మయదర్ధ	మయడర్థ
121	అయినమా	అయిననూ	122	వరింప	పఠింప
122	యున్నది	యున్నాడు	124	వచ్చుకాదా	వచ్చునుకదా

పేజినెం.	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
125	చున్నాడు	చున్నాడో	130	చున్నాడు	చున్నాడు
131	ఛాందోన్యము	చాందోగ్యము			
131	తేదన్నచో	లేదన్నచో	134	గుణకు	గుణ
135	మమవపన్నము	మనువపన్నము			
136	అయావస్తువు	ఆయావస్తువుయొక్క			
137	మవపన్నమే	మనువపన్నమే	139	చున్నది	చున్నదో
140	ఇయతా	ఇయత్తా	142	విదైకమే	విద్యైక్యమే
145	ఉండు	ఉండుట	146	విషత్వా	విషయత్వా
147	శ్లోకముల	శ్లోకములలో	149	న్వరూవము	స్వరూవము
150	సాధాణి	సాధారణి	150	సిద్ధంచిన	సిద్ధించిన
152	గత్యపునస్మృతి	గత్యనుస్మృతి	154	స్వాత్మను	స్వాత్మను
154	కార్వ	కార్య	155	సందు	నందు
155	ప్రవకారము	ప్రకారము	156	నుకడి	నుండి
157	ప్రళయం	ప్రళయం	158	ఉపపత్తిన	ఉపపత్తిని
167	సకలేతత	సకలేతర	169	పాసీనులలే	పాసీనులనే
171	ప్రత్యభిజ్ఞ	ప్రత్యభి	172	ప్రజాపతేః	ప్రజాపతేః
173	చున్నది	చున్నది	173	ద్యోతకము	ద్యోతకములు
174	సపూర్ణ	సంపూర్ణ	175	తృయము	త్రయము
176	పరమ	పరము	177	బహ్మపాసము	బహ్మోపాసము
178	శేషత్వాజ	శేషత్వా	179	విశేష	విశేషి
181	ఆత్మయొక	ఆత్మయొక్క	182	వినిద్వోక	వినిర్మోక
183	యుతనాది	యతనాదులు	184	పర్యంతార్థ	పర్యంతార్థ
185	జ్యోతి	జ్యోతిని	186	కాకాజారము	కాకారము

పేజినెం	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
187	ఉపసపన్న	ఉపసంపన్న			
188	జకత్కారణత్వము సందు	జగత్కారణత్వమునందు			
188	ఇతరలు	ఇతరములు	190	చున్నది	చున్నదో
191	జీవైశ్వరుల	జీవేశ్వరుల	191	బింబకువలె	బింబములకువలె
192	విపర్యయావితి	విపర్యయమనెడి	194	రజస్తమః	రజస్తమో
195	ఆపరమాత్మ	అపరమాత్మ	197	చెప్పబదు	చెప్పబడు
198	అపైచిత్ర్యము	ఆపైచిత్ర్యము	199	ఆని	అని
200	యందుండెటి	యందుండెడి	201	రూపము	రూపములు
201	నున్నది	నున్నవి	203	కరణ	కరణము
204	సేత్యస్తరన	సేత్యసన్తరం	204	విష్ణ్వాఖ	విష్ణ్వాఖ్య
205	యుక్తముల	యుక్తములు	206	కూమ	కూడ
206	అవురు	అపుర	209	వేదాంతము	వేదాంత
211	పరమాత్మ	పరమాత్మకు	211	సామం	సామ్యం
214	శిష్ట్యము	వైశిష్ట్యము	215	చున్నది	చున్నదో
215	కొన్నింటి	అదికొన్నింటి	217	సిద్ధిః	సిద్ధి
222	యన్నది	యున్నవి	223	యున్నాడని	యున్నాడోఅది
223	సూత్రార్థము	సూత్రార్థముచే	225	అంబునద	అంబుదకద
227	సముచ్చేతవ్య	సముచ్చేత్తవ్య	227	ఆభేదము	అభేదము
231	వాక్యార్థమునకు	వాక్యార్థము	233	మిధాత్వము	మిధ్యాత్వము
239	సూత్రకరించు	సూత్రీకరించు	240	ప్రవలిపాదికప	ప్రతిపాదింప
245	మువజీవలి	ముపజీవతి	246	ముసుచోట	మనుచోట
258	సమర్వాజ	సమర్పక	259	నర్జసత్వముచే	సృజ్యత్వముచే
262	సాప్మభ్యః	పాప్మభ్యః	264	త్ప్రతిపాద్య	త్ప్రతిపాద్య
265	తాత్వార్థ	తత్త్వార్థ	266	వ్చచును	వచ్చును
267	దవమునకు	పదమునకు	267	ఘర	హర
271	స్థావము	స్థానము	273	వచస	వచన

పేజినెం.	తప్పు	ఒప్పు	పేజినెం.	తప్పు	ఒప్పు
275	ఉపాదాఉ	ఉపాదాన			
277	ప్రతివచనచేయగా	ప్రతివచనమివ్వగా			
277	ఏకఃఅత్వ	ఏకఃఆత్మ	279	సిద్ధాంతముఅను	సిద్ధాంజమును
280	అతికక్రమణ	అతిక్రమణ	280	పద్మిన్య	పద్మిన్య
282	నభః	నభః	282	చేరుకొను	చేరుకొనును
283	తదగుణ	తదనుగుణ	285	అపేత్యాహ	అపేత్యాహ
287	ఏది	కొందరు	290	నిర్దిష్టులగు	నిర్దిష్టుడగు
290	జ్ఞానులకు	జ్ఞానికి	303	దుష్ప్రకమ్పృమే	దుష్ప్రకమ్పమే
304	ప్రతితాదక	ప్రతిపాదక	307	పర్యతే	పర్యతే
308	రుకోనున్నవి	కోరుకొనుచున్నవి			
308	పురుకతష్వైతం	పురుషైకత్వం			
308	దృడీకరింనుటకు	దృఢీకరించుటకు	309	నిందు	నందు
314	లభ్యార	లభ్యార్థ	317	నిరస్తమయినః	నిరస్తమయినది
321	అంశాధికరము	అంశాధికరణము	322	లేదఅన్నచో	లేదన్నచో
322	వర్ణాల్	వర్ణాత్			
330	నిరాకరణచేఅట్లే	నిరాకరణచేసినట్లే			
331	సూతారూఢత్వ	సూత్రారూఢత్వ			
331	స్వశబ్టము	స్వశబ్దము	332	శ్రీయఃపతి	శ్రియఃపతి